SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

పట్టాభిరామశాస్త్రి, జానపాటి

స్వర్ణకారవ్యవహారము

గుంటూరు, 1918

Record no. 265

Paṭṭābhirāmaśāstri, Jānapāṭi

Svarṇakāravyavahāramu

Guṇṭūru, 1918

Record no. 265

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

పట్టాభిరామశాస్త్రి, జానపాటి.
స్వర్ణకారవ్యవహారము / ఇయ్యది జానపాటి పట్టాభిరామశాస్త్రిచే వ్రాయబడినది.- గుంటూరు : జానపాటి పట్టాభిరామశాస్త్రి, 1918.
iv, 310, 8, 4 p. ;20 cm.
Record no. 265

Paṭṭābhirāmaśāstri, Jānapāṭi.
Svarṇakāravyavahāramu / iyyadi Jānapāṭi Paṭṭābhirāmaśāstricē vrāyabaḍinadi.- Guṇṭūru : Jānapāṭi Paṭṭābhirāmaśāstri, 1918.
iv, 310, 8, 4 p. ;20 cm.
Record no. 265

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

Bound with the Assistance of
Raja Ram Mohun Roy Library Foundation.
Calcutta.

Bound with the Assistance of
Raja Ram Mohun Roy Library Foundation
Calcutta.

అభినవసరస్వత్యనుబంధము.

శ్రీ

స్వర్ణకారవ్యవహారము.

894.8131
PAT-5

ఇయ్యది

గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా

జానపాడు నామక గ్రామ నివాసియును

నభినవసరస్వతీ పత్రికాధిపతియు నగు

జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

వ్రాసి ప్రకటింపఁబడినది.

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

1918 సం॥ జులై

వెల 1—12—0

పీఠిక.

స్వర్ణకారవ్యవహారమని కొందఱీ గ్రంథమునెడల ననాదరముం జూపుచున్నవారు. పుణ్యాజనంమన్యులగు మఱికొందఱచేఁ బుణ్యామా పురుషార్థమా యని యేతద్గ్రంథరచన నిరర్థకప్రయోజనము గఁగూడఁ బరిగణింపఁబడుచున్నయది. వీని కన్నింటికింగల కారణములు పరశ్రేయోఽసహనము పండితంమన్యత్వము మొదలగునవి యగుటట్లుండ నవిమర్శకత్వంబ యాదిమంబైయలరారెడిని. శ్లో॥ శక్తోయ స్సాపితుంధర్మ ముపేక్షాం కురుతే నరః। సోఽపిపత్రివనం నామ నరకం ప్రతిపద్యతే॥ యను సూతసంహితోక్తిం బట్టి ధర్మచ్యుతిగలుగునెడల నుపేక్షవహించుట నరకహేతువై యున్నయది. ఇదిధర్మ మిదియధర్మ మని కించిద్జ్ఞులమగు మనము నిర్ణయించుకొనవలసిన పనిలేకుండ శ్రుతిస్మృతిపురాణాదులే విడఁదీసియున్నయవి. ప్రతిమనుష్యుఁడును స్వస్వవర్ణోచితధర్మములు చెడకుండఁ గాపాడుకొనుట ముఖ్యకర్తవ్యము. కాని ప్రస్తుతము పలుమంది యందులకు భిన్నముగనే ప్రవర్తించుచున్నవారు. సకలజనులచేతను స్వస్వవర్ణోచితధర్మము లనుష్ఠింపఁజేయ నిగ్రహానుగ్రహ సమర్థుఁడగు ప్రభువునకుఁదప్ప నన్యున కశక్యమైన పని. అనేకు లధర్మమార్గగాములగుట చూచుచుండియు నస్మదాదుల మన్యథాచేయుట కశక్తులమై యున్నవారము. కాని యధర్మమని యనుకొనకకాని ప్రసక్తివచ్చునప్పుడు వాదింపకకాని తద్వాదమే ముదిరినయెడల వ్యవహరింపకకాని యుండము. అందులోఁ దనసంఘమునకుఁగాని తనగ్రామమునకుఁగాని సంబంధించినప్పు డూరకుండుట సమర్థునకు లక్షణమేకాదు. పలుగ్రామములలోనుండు కమసాలులు బ్రాహ్మణంమన్యులై బ్రాహ్మణులతో వితండవాదములుచేయుచు బ్రాహ్మణధర్మము లనుష్ఠింపఁ బ్రయత్నించుచున్నవారు. అది ప్రాభవవిహీనుల కనివార్యమే యగుఁగాక. అట్టికర్మము మాయూర మాసముక్షములోనే జరుగుట సంభవించినందున నేను సాధ్యమయినంతవర కిందువిషయమై వ్యవహరించి తుద కీచరిత్రము వ్రాయవలసివచ్చెను. ఈచరిత్రయొక్క సంగ్రహ మేమనఁగాఁ గాలవిపర్యయముచే బ్రాహ్మణులు బ్రాహ్మణధర్మము లనుషింపక యన్యధర్మము లనుష్ఠిం

చుచున్నట్లే శూద్రాదులుకూడ స్వకులోచితధర్మములఁ బరిత్యజించి
బ్రాహ్మణధర్మము లనుష్ఠింపవలెనని ప్రయత్నించుచున్నవారు.
ప్రయత్నింతురుగాక. ఆ బ్రాహ్మణులపై ద్వేషముకూడ వహించుచు
న్నవారు. ఈరీతి స్వభావముగనే బ్రహ్మద్వేష ముదయించుచున్న
యీకాలమున మాయూరి యవరజులకు వైదికులపై వ్యవహారసంబం
ధమైన ద్వేషముకూడఁ బ్రవృద్ధమగుటఁ దన్మనంబులకుఁ బరితాపముం గ
లిగించుటకై గ్రామదేవతాప్రతిష్ఠ కమసాలులచేఁ జేయించిరి. వైది
కులకును దనకునున్న వ్యావహారికవిరోధముచే బ్రాహ్మణత్వా
భిమానము సహితము వదలి మాయూరికరణము తచ్ఛూద్రుల
తో నేకీభవించెను. ఈరీతిఁ గరణము మున్సిఫుఁ బెద్దకాపు
మొదలగు పలుమంది యేకమయి కమసాలులచే నీ గ్రామదేవతా
ప్రతిష్ఠ జరిపించుటయు గ్రామదేవతా విగ్రహములు బ్రాహ్మణుల
చేఁగూడఁ బూజనీయములని పురాణాదులలోఁ జెప్పఁబడుటవలనను
దదాచార మనేకస్థలముల నుండుటవలనను నితరత్ర యెట్టులున్నను
మద్గ్రామమునఁ దాతలనాఁటినుండియు మేము గ్రామదేవతలఁ బూజిం
చుచుండుటవలనను బ్రాహ్మణేతరులుప్రతిష్ఠించిన విగ్రహములు
బ్రాహ్మణులకుఁ బూజానర్హములగుటవలనను శాస్త్రవిరుద్ధముగా
జరిగిన యిక్కార్యమునకై పరితాపపడుచుండిన నేను మద్గ్రామస్థు
లగు కొందఱుబ్రాహ్మణుల ప్రోత్సాహముచే నట్లనాచారపఱచిన
కమసాలులను నందులకుఁ దోడైన శూద్రులను శిక్షింపవలసినదని
గురిజాల స్టేషనరి సబ్ మేజస్ట్రేటుకోర్టులో ఫిర్యాదుచేసి తత్ప్రకారము
ఋజువుచేసితిని. ముద్దయి లందుపై మత్ప్రభృతిబ్రాహ్మణుల యంగీ
కారముతోనే యీపని సలిపితిమని వాదించి యాకోర్టువారి నెట్లో
ప్రసన్నులఁ జేసికొని శిక్షితులుగాకయే తద్వ్యవహారమునుండి విముక్తు
లైరి. తరువాతఁ దద్దేవతాశిలలు పునఃప్రతిష్ఠితములైనఁగాని బ్రాహ్మ
ణులకుఁ బూజార్హములుకావుగనుక తత్ప్రతిష్ఠకగు వ్యయమా కమసా
లులచే నిప్పించుచు నెన్నఁడు నిట్టిపనిచేయకుండ శాశ్వతమైన యింజ
క్షన్ దయచేయవలసినదని నర్సారావుపేట డిస్ట్రిక్టుమునిసిఫుకోర్టులో
దావా వేసితిని. ఆదావా యచటనే రెండుమూడువత్సరములవరకు

విచారింపఁబడక యుండియుండి తుదకు గుంటూ రడిషనల్ డిస్ట్రిక్టు
మున్సిఫుకోర్టునకుఁ ట్రాన్స్ఫరై క్రమముగా విచారింపఁబడెను. విచా
రణలోఁ బ్రతివాదులు "వాదివర్ణస్థులే బ్రాహ్మణులుకారుకాని
మేము బ్రాహ్మణులమేయని వాదించుటయేకాక గ్రామదేవతలు
బ్రాహ్మణపూజ్యములుకావనియు వాదిమొదలైన బ్రాహ్మణులెల్లరుం
దత్ప్రతిష్ఠాకాలమందుండి యిష్టపడుటచేతనే చేసినామనియు నింకను
నేమేమో కొంత పరస్పరవిరోధముతోఁగూడిన తప్పుసాక్ష్యముం
బోగుచేసిరి. అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫుగా రాబాలగోపాలము స్పష్ట
మైన "బ్రాహ్మణులెవ"రను నంశమును జాలదూరము చర్చించి
తద్బ్రాహ్మణత్వమును బుట్టుకను బట్టికాక గుణములవలననే నిర్ధారణ
చేయుచు జనులందఱుమట్టుకు వాదిసంఘమువారిని బ్రాహ్మణులుగా
నెంచుచుఁ బ్రతివాదిసంఘమువారి నట్లెంచకపోవుటయేకాక నీచము
గాఁగూడఁ జూచుచున్నారనియు గ్రామదేవతలు బ్రాహ్మణార్చ్యములు
కావుగనుక తత్పునఃప్రతిష్ఠ యనవసరమనియు నందువలన వాదికిఁ
దత్ప్రతిష్ఠావ్యయ మిప్పింప నక్కఱలేదనియుఁ దీర్మానించెను. తదుపరి
జిల్లాకోర్టులో నపీలుచేయఁగా జడ్జిగారు వాదిసంఘమువారే బ్రాహ్మ
ణులనియుఁ బ్రతివాదిసంఘమువారు సంకీర్ణసంకరులైన రథకారు
లనియుఁ దీర్మానించుచు గ్రామదేవతలు బ్రాహ్మణపూజ్యములు
కావనువిషయములో మట్టుకు క్రిందికోర్టువారితో నేకీభవించి తత్పునః
ప్రతిష్ఠావ్యయాదికము నాకీయఁ జేసినవాఁడుకాఁడు. స్వర్ణకారవ్యవ
హారమనఁగా నిది. ఇక్కార్యము ప్రతివాదులు సంకల్పించినది మొదలు
జడ్జికోర్టు తీర్మానముపర్యంతము జరిగిన యావద్వృత్తాంతమును విచా
రణక్రమము,నుభయపక్షముల సాక్ష్యములు నుభయన్యాయస్థానముల
తీర్పులు మొదలైనవి చేర్చి స్వర్ణకారవ్యవహారమనుపేర నొకచరిత్ర
పద్యశైలిలో లిఖించితి. ఇది మతసంబంధమైన వ్యవహారమై
బ్రాహ్మణ్యమునుగూర్చి పోరాడఁబడినదగుటవలనఁ బ్రతివాదులు
తమరు బ్రాహ్మణులనుటకును నాసంఘమువారు కారనుటకును
ననేకగ్రంథాభాసములఁ గనఁబఱచుటయుఁ దద్విషయములన్నియు ననే
కశ్రుతిస్మృతిపురాణేతిహాసయుక్త్యనుభవహేతుచరిత్రప్రదర్శనపురస్స

ంబుగ్గ ఖండింపవలసివచ్చె. ఇంకను బ్రస్తావానుగుణముగ నానాధర్మ రహస్యములు దెలుపంబడియె. కనుక నీగ్రంథము కేవలము కమసాలులకును నాకును నడచిన వ్యవహారక్రమమునే తెలుపునదికాక యనేక ధర్మసూక్ష్మములఁ దెలుపునదికూడ నైయున్నది- ఇందుఁ గేవలాసత్యముతో నిండియున్న కమసాలులయొక్కయుఁ దత్సహాయులయొక్కయు వాక్యములు ఖండింపఁబడుటయేకాక ధర్మవిరుద్ధములైనప్పుడు న్యాయాధికారులతీర్మానములు సైతము విమర్శింపఁబడియున్నయవి. కమసాలులు మేము బ్రాహ్మణులమని ప్రతిగ్రామమందును బ్రతివానితోడను వృథా కలహములాడు నీకాలమునఁ దద్వాదములు శ్రుతిస్మృతిపురాణేతిహాసయుక్త్యనుభవహేతుచరిత్రప్రదర్శనపురస్సరంబుగ ఖండింపఁబడియున్న యస్మత్పద్యంబులతోడను వీరు బ్రాహ్మణులు కారనియు సంకీర్ణసంకరులైన రథకారులనియుఁ జేయఁబడిన జడ్జితీర్మానముతోడను గూడియున్న యీగ్రంథము ప్రతిగ్రామమందును బ్రతిమనుజుచేతను నుండువరుసకు లీలమైఁ దత్స్వర్ణకారవాగ్బంధము చేయుటకేకాక యనేకధర్మసూక్ష్మములఁ దెలుపుటకుఁగూడ సాధనమగుచున్నయది. ఇట్టియుపయోగకరమైన యీగ్రంథము సరిగాఁజదువకయుఁ జదివియు నవిమర్శకులును నసూయాగ్రస్తులును నయియు ననాదరముఁజూపు పండితంమన్యుల కనేకవందనములాచరించి యన్యవిషయమును ముచ్చటించుచున్నవాఁడను. మఱియు నీగ్రంథమునఁ బ్రథమాంశము స్వర్ణకృద్బ్రాహ్మణ్యఖండనమైనను బ్రస్తావానుగుణముగ నార్యసామాజికులు బ్రహ్మసామాజికులు మొదలైన సంఘసంస్కారులమనుకొనువారి వాదములుకూడ రజస్వలావివాహఖండనాదిరూపమున నిరస్తములైయున్నయవి. చరిత్రయంతయుఁ బద్యములతో వ్రాసి పద్యస్థవిషయముల ఋజువుచేయుటకుఁ గ్రిందఁ జిన్నయక్షరములలో శ్రుతిస్మృతిపురాణేతిహాససూత్రభాష్యార్యోక్తిచరిత్రనిఘంటువులు పెద్దమనుష్యుల యుత్తరములు ధర్మాధికారుల తీర్మానములు తత్సముఖమునఁ జెప్పబడిన సాక్ష్యములు మున్నగునవి యుదాహరింపఁబడియున్నవి. ఏవిషయము నేదిఋజువుచేయవలెనో యావిషయమునకును దానికిని బెట్టఁబడిన సమమైనగుర్తులను జూచుకొని చదువరు లిందలియభిప్రాయమును గుర్తెఱుంగుదురుగాక.

గ్రంథకర్త.

శ్రీసోమేశ్వరాయనమః

స్వర్ణకారవ్యవహారము—ప్రథమభాగము.

శ్లో॥ రాజానో ర్థపరాయణాః కపటినో, విప్రా వికర్మస్థితాః
భార్యా భర్తృషుబద్ధవైరనిరతాః, పుత్రాః పితృద్వేషిణః
నిస్సారా పృథివీ నిరౌషధిలతా, నీచా మహత్త్వంగతాః
ఇత్యేవంసముపస్థితే కలియుగే ధర్మో వనాంతంగతః (ఆర్యోక్తిః)

ఉ॥ *అంతయునొక్కటే, సుఱియు, నంపఱు నీశుపరావతారులే
వింతప్రపంచనాటకము వేయఁగఁబడ్డది యంతెకాని యా
వంతయుఁ గానరాదుభిద యాత్మవిచారణచేసిచూడఁగా
నింతటిదానికేలా మన కెక్కువతక్కువలంచుఁ జోరుటల్॥ 1

ఉ॥ నాటకవేషధారులకు నాటకకర్తవిధించినట్టి యా
బాటనవెళ్ళుచుంటుటది పథ్యము, జానకివేషమూనుచుఁ
దాటకచైదముల్ సలిపి తద్జ్ఞులసంతసపెట్టుచుంట యె
చ్చోటనుజూచియుండము వసుంధరలోపల నెన్నఁడేనియుఁ॥ 2

ఉ॥ వేషమునిర్ణయించి యటువెన్కను దానికినుండదగ్గవా
భాషలుభూషలుఁ మొదలు ప్రాజ్ఞులుచెప్పిరి యంతెకాని యా
భూషణభాషణంబులనె పూర్వముచెప్పి తదర్హవేషానటుల్
వేషమువేయనౌనమట విన్నదికన్నదికాద యెందునేఁ॥ 3

ఉ॥ ఇత్తెఱఁగాది వర్ణభిదయేర్పడి యూపయి వర్తనంబు లు
త్పత్తినిజెందియుండుటది తథ్యముగాఁగను, బ్రస్తుతంబునఁ

---

* శ్లో॥ మృత్పిండమేకో బహుభాండరూపః స్వర్ణమేకం బహుభూషణాని
గోక్షీరమేకం బహుధేనుజాతమేకః పరాత్మా బహుదేహవర్తీ
(ఇత్యభియుక్తాః)

(1) వృత్తులుముందుపుట్టి యటువెన్కను జాతులుపుట్టినట్లుగాఁ
బొత్తములన్ లిఖించుటకుఁబూనిరి బుద్ధిమదగ్ర్యులెందఱో॥ 4

క॥2మనుధర్మశాస్త్రవాక్యము జనులకు విశ్వాస్యమంట,సత్యమఁటయిహీ
తనధర్మశాస్త్రవాక్యమె కనుఁ డాంధ్రచరిత్రకారు ఘనమగునుక్తిన్

ఉ॥ ఇంతియెకాక వర్ణభిదలేలయటంచు వివాదసల్పుచున్
బంతముమీఱఁ బంచములఁ బంక్తినునుంచి భుజించుచుండి రీ
యంతకమేమనందుఁ " గలియైదుసహస్రములేగుమీఁద నా
నంతయువర్ణసంకర " మటన్నది నిశ్చయమైకనంబడెన్॥ 5

ఉ॥*ఇట్టివిపెక్కులున్న వవియెందుకుఁ ద్రవ్వఁగ నేనువ్రాయను
న్నట్టిచరిత్రకున్ వలయునంతయెకావలెనాకు*సీమహా

---

(1) హిందూదేశకథాసంగ్రహము, ప్రథమభాగము ౭౧ పుట

బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులను నాలుగుజాతులీకాలమునందే యేర్పడినవి వేదమంత్రములరచించినఋషులసంతతివారును వేదాధ్యయనముచేసి యజ్ఞయాగాదిక్రతువులుచేయువారును, జేయించువారును, అరణ్యములలోనివసించి పరతత్త్వవిచారముచేయువారును బ్రాహ్మణులయిరి. దస్యులుమొదలగుశత్రువులదండించి రాజ్యములుస్థాపించినవారు క్షత్రియులయిరి. వ్యవసాయము మొదలైనవృత్తులలోనున్నవారును, వాణిజ్యముచేయువారును నగు నితరార్యులందఱును వైశ్యులైరి. ఆర్యులవలనోడిన యనార్యులందఱును శూద్రులుగా నెంచఁబడిరి, ఇట్లు మొట్టమొదట గుణకర్మములననుసరించి వర్ణవిభేదమేర్పడినది.

2 ఆంధ్రులచరిత్రము, ప్రథమభాగము ౧౩౬—౧౩౭ పుటలు.

...వృత్తులనుబట్టి కులభేదములేర్పడినవిగాని కులభేదములనుబట్టి వృత్తులేర్పడి యుండలేదు.... మనుస్మృతియందుఁ జెప్పఁబడినభేదకారణములు కేవలము కల్పితములుగాని స్వాభావికములుగావు గనుక నవి యెంతమాత్రము విశ్వసింపఁదగినవికావు.

* శ్రీప్రౌఢసరస్వతీనిరూఢము.

క॥ ప్రాచీనసదాచార స । మాచారప్రవణతనిట నని యెదసుడి వి
ద్యాచాతుర్యాచితధీ । సాచివ్యముగాఁగ దీనిఁజదువుఁడు సదయుల్!॥ 8

ఘట్టులవ్రాఁతలన్నిటికిఁ దగ్గజవాబిడఁగా నలంపురిన్

చ॥ " కలిమిఖులాలమిండఁ " డని వ్రాలెడివానుడి నేఁడు రేఁపు ని
ట్టలముగ బట్టబైలగుచు డంబడరెం బహుభంగులం బ్రచా
రలలితి వర్ణసంకరపు రాణ ధనాధికరాజకీయకా
ళులలగు నాంధ్రవిప్రముఖజాతులనీతుల యీతి పెంపునన్॥ 4

క॥ కొందఱుమాగ్రాజ్యేటు ల । మందాజ్ఞత సంస్కృతాంధ్రమానముగన కం
దండవిధుల నచ్చొత్తిం । పం దలరిరి, వారికొఱకుఁ బట్టితిఁగలమున్ 5

మ॥ స్వసదాచారములెల్లమానికొని విప్రవ్రాత మంతోర్థ్వత్త దు
ష్టసమాజాంబుధిబ్రుంగి శాస్త్రిముల నిచ్ఛాయుక్తిసర్ధింప రా
జసమంచద్గతి యెట్లుకల్గునొ సుధీసామ్రాజ్యధారేయతా
ప్రస్ఫుతింగాంచరు గ్రాజ్యుయేట్లు,తలవోవం బాహువుల్ నిల్చునే 6

మ॥ విడోమ్యారేజుసొసైటి కాంగ్రెసును కాన్ఫ్రెన్సస్సొసేషన్ సహో
సెడిషన్ బాంబును సీవయేజికృతి నిస్సీహిందులాయర్సు హై
రెడుకేషన్ గని తేటిహూణకలలం దెంతేని ద్రవ్యంబు జా
తి డుబాయిం చెడిచెడ్డత్రోవనిడ నేదీ ధర్మకర్మం బిటన్॥ 7

సీ॥ విధవావివాహంబు విధిబోధితంబఁట, స్త్రీవిద్య పూర్వసంభావితమఁట
ఋతుమతీసతిపెండ్లి స్మృతిచోదితంబఁట, స్త్రీస్వతంత్రత శాస్త్రసిద్ధమంట
నౌయాన మాద్యులుచేయుచుండిరఁట, హూణమ్లేచ్ఛదేశాటనము తగునఁట
జాతినీతిభిద దురీతులకిక్కఁట, ఏకమత్యము దానఁ జేకురదఁట
ఇట్టిదుష్టోహ—ధిపులకెఱుకపఱచి । శాసనంబులకై పోరసాఁగెదరఁట
బ్రాహ్మణబ్రువగ్రాజ్యుయేట్పరితతిలోనఁ గొంద అస్మజ్జనులు,వీరిగొనముగనుఁడు 8

క॥ అటువీరియభిప్రాయము । తటుమననంగీకరించ్రెతేధర్మప్రభు,ల
క్కట యేమిబుద్ధియిది,వా । రటశాస్త్రజ్ఞులఁబిలచియడుగ,రగు,బలే॥ 9

క॥ గమగచ్ఛటుగోగ్రిజ్యే । ట్లు మహాశాస్త్రజ్ఞులగతి లూలాఁ మాలా
లమురింప రాజూలే వా । నిమదింగ్లీకొందురే,గణింపుఁడుధీయుల్! 10

బట్టెఁ బ్రతిజ్ఞ యొక్కరుఁడు “ప్రౌఢసరస్వతి” యన్ బుధుండహో! 19

ఉ॥ జాతిని నీతి నేకముగ సల్పిన నైక్యము హిందు మండలీ
ఖ్యాతిఁ బ్రవృద్ధమౌఁ గటా, యహో! మన వర్ణము నాశ్రమంబు వి
ద్యాతతి వావులున్ వరుస లంతము నొందును దాన, గ్రాజ్యుయే
ట్వ్రాతము శాస్త్రభీతిదగ శ్రాద్ధములన్ విడిపింప నింపగున్॥ 20

ఉ॥ “స్త్రీలకు విద్య నీయఁదగు స్త్రీలకు స్వేచ్ఛత సిద్ధిగాఁదగున్
స్త్రీలకు షోడశాబ్దములఁ జేయఁదగుం గరసంగ్రహంబు నున్
స్త్రీలకు, బెక్కు పెండిలులు స్మృత్యుదితంబు” లటంచు ధర్మతిన్
గ్రాలిరి గ్రాజ్యుయేట్ద్విజులు కాలవిపర్యయ మేమి చెప్పుదున్॥ 21

క॥ పేడయు బెల్లము నేకం । బై డంబడరిన విధంబు నమ్మయుఁ బెండ్లా
మోడక యొజ్జైన కరణిఁ । బ్రోడలు గ్రాజ్యేట్లు గనిరి పుంస్త్రీ విభిదల్ 22

పృథ్వి॥ స్వమాతృపితృదూషణాస్పదత భూసుర గ్రాజ్యుయే
ట్సమాజ మిటు సంచరించ నృపగౌరవంబింక నే
క్రమానఁ గనుగొందు, రోర యిది గాన లేరన్న! పూ
ర్వమౌనివిధినిగ్రహోగ్రహులకేడ జ్ఞానస్థితుల్ 25

క॥ దుర్గతి నీ గ్రాజ్యేట్లు ల । నర్గళతఁ గురాను బైబిలాద్యాచారో
న్మార్గతులైనఁ ద్రిశంకు । స్వర్గ మెకదవీరికింక వలయు నవనిలోన్॥ 26

ఉ॥ తాము కులాదినిష్ఠలను దత్తజలాంజలులొట చాలదా
యేమిటు గ్రాజ్యుయేట్లగుణ మిట్లు, పురోహితముఖ్యవిప్రులన్
వేమరుఁ గూట్మికిం బిలచి వేడిఘమే షనుభీతిజూపు, టౌ
రా! మఱి రాజు లేకనరొ భ్రష్టనవీనకృతిప్రకాండముల్ 27

ఉ॥ బొంబయి యాంధ్రపత్రిక “విభూతికరం” బని రండపెండ్లి నా
లంబనఁ జేసి స్త్రీవిషయలంపటతం బళి! గ్రాజ్యుయేటు వ్యా
సంబుల భక్తియుక్తసరసంబుగ నట్టివకొన్ని యన్నముల్
కుంబిన వేడ్క సెల్లపుడు బ్రాసెడిఁ గంటిరె, యుద్దియద్దియే 28

తే॥ మఱియు నీ నూత్నమతముల మార్పుకొఱకు

ఉ॥ వీనిన గ్రాజ్యుయేటు లతివిస్మయచర్యల నైక్యమాట లో
కానకు రాజ్యపద్ధతికిఁ గళ్మలముల్ ఘటియించు నందు దు
ర్మానవివాహరభంగముగ రాజులు శాసనభక్తి శాంతి నెం
తేనొ నరింతు, రద్దియును దెల్వికిఁ దేరిది యేమి శౌర్యమో॥ 31

శా॥ మీ యుద్యోగధనాలు నిత్యములె యేమీ గ్రాజ్యుయేట్లూ! మహా
న్యాయోపాయత “జైలునందిడుడు” మంత్రా? బాఁపలన్ శ్రాద్ధజ
ధ్యాయత్తేతరులైనయంత, నివియేనా యైకమత్యస్ఫుర
ద్వ్యాయామంబులు? బోడబాఁపలను ద్రెంపం బల్కుటల్ చుల్కయే? 32

క॥ మ్యారేజాక్టరుపూర్యుబ । గ్రీ రామాయణమునిటఁ గడిందిమగఁటిమిన్
వేరచియించిరి మదరా । శిరస వాల్మీకిజాతిసిద్ధులు? గంద్రే? 33

క॥ తమ కేదియవసర మో శ్రుతి । సుమహితులుగ దానిఁ గొంద్రు సూపాదముకై
గమనింపుఁడు, వేదము శా । స్త్రము నీ గ్రాజ్యేట్లు మానధనులైకంద్రే? 34

సీ॥ ఇంగ్లీషు సంస్కృతము మెఱిఁగినవారలు దెలియుఁడీ గ్రాజ్యుయేటుల తెలువులు
“డ్యూరింగు బుతు” యను సార్థ మొకట వివాహకాలమనని వలుకునంట
మెన్ స్ట్రుయల్ డిస్చార్జి మీనింగు సంస్కృతభాషను రజసినాఁబరఁగునంట
“చంద్రగంధర్వవైశ్వానరాంతము సతిబుత్వంత” మని శాస్త్రతత్త్వమంట
అగ్నిసంతతి సంపదలమరినట్టి చెలిని వరునకుఁ బెండ్లికై చేర్చునంట
ఇదియ గృహ్యార్థమఁట వీర లెఱిఁగినదియ, మ్యారిజాక్టరుపూర్యుబర్టి మానమునను 35

సీ॥ విధవాబుతుమతీ వివిధవివాహాల ధర్మముగూడఁ బెట్టిరి గ్రాజ్యుయేట్లు
స్త్రీస్వతంత్రతఁ గలాభాస్వరతను నర్థరతిఁ జూడఁ బట్టిరి గ్రాజ్యుయేట్లు
చంద్రగంధర్వవైశ్వానరకామపుత్రతఁ గూడఁ బుట్టిరి గ్రాజ్యుయేట్లు
దేశాంతరవిహారధీస్థితి స్వర్గమార్గముగూడఁ గొట్టిరి గ్రాజ్యుయేట్లు
వేదశాస్త్రపురాణహననాది గీర్వాణ శేషభాషాంతరీకరణాకలితత
లలిఁ జతుర్విధపురుషార్థములఁ దరించి ప్రాజ్యసామ్రాజ్యపతులైరి గ్రాజ్యుయేట్లు 36

క॥ పారస్కరహరిహరమత । మేనూఢిఁ జతుర్థరాత్రిమిథునకృతికి ధీ
సారార్థము విప్రులకు స । మీరితమగు కతన గ్రాజ్యుయేటులకాదవుణ 37

ప్రతిష్ఠాపనమెచేయఁ బాటుపడెడి

క॥ మానవసూత్రం బెట్టులు మానంబగు? నేమిఁ దిగ మతియు మనుస్మృ
త్యానయనము ధర్మస్థితి మానును గలి, గ్రాజ్యోయేడను నాకాంతుల్ 38
క॥ బౌధాయనముల్ సూప్వరియు సై ధారుణి గ్రాజ్యోయేట్లకలరెడి వికటా
సాధారణతత్త్వజ్ఞా నాధారముగాఁగఁ జూడుఁడా తత్త్వజ్ఞుల్ ! 39
చ॥ కులములు గోత్రపంక్తు లనుకూలముఁ జేయుచు లోక మెల్ల నా
కులములనార్చి "వావు"లను క్రూరపథంబులుమాపి శ్రాద్ధపీ
డలఁ దోలఁగించి దీక్షలవిడంబితచర్యల వేదదేవళ్ళం
ఖలములనూడఁగొట్టెదరు గ్రాజుయెటు ల్పరమోపకారులై 40
క॥ "సోషల్ రిఫార"మని యింగ్లీషుఁ జదివినట్టివిప్రకీర్తులిటం గాం
తైషణనష్టతచర్యల నీషల్లజ్జ నెడదనిడ నెంచ, రయారే 41
క॥ కాస్మోపొలిటన్ క్లబ్బున బిస్మిల్లాలగుచు ధర్మవిరహితులగు వి
ప్రస్మయయుగ్రాజ్యేటు లపస్మారముగొనిరి బుద్ధిబలము దలఁగఁగన్ 42
క॥ ఇట్టిసమాజంబులు బలు పట్టుగ సమజంబులగతిబరఁగఁగ ధర్మం
బెట్టగుఁ దుదముట్టక, మన పుట్టుకలకుఁ గారణంబుఁ బొడఁగనుఁడార్యుల్ ! 43
ఉ॥ ఎవ్వఁడ నెట్లువచ్చితిని, యెచ్చటనుండి యిదేమి దృశ్యమౌ
టెవ్విధి నైహికంబరయ నెచ్చటికింకను నేఁగఁగావలెన్
దవ్వదియెంత యేపథము దానిని జూపెడివారలెవ్వరం
చివ్వమువొంగనాక వృథ నేఁగుచునుండిరి గ్రాజ్యోయేద్విజుల్ 45
శా॥ శ్రీవిద్యాదికకర్మలంబడినవారిన్ లెక్క సేయంగ నా
రా వేలుందురు గ్రాజ్యోయేణ్ముఖులు దుర్వారార్థసామర్థ్యసం
భావస్థైర్యత, నైనిటొక్కఁడను, నా వారివ్వరేనుందురో
నావాదంబును నిల్వఁద్రొక్కుటకు శ్రీనారాయణుండే నోకా? 46
ఉ॥ ఒక్కఁడనంచు నేభయమునొందను, భూమికి నాథుఁ డొక్కఁడే
పెక్కురుగారు, దద్విధిగ విశ్వసృజిస్థితినాశుఁ డొక్కఁడే
నిక్కము, సత్యపద్ధతికి నెమ్మి సహాయముదేల, బేలలై
తిక్కతనాననన్నటులఁ దెల్వినిబూనిరి గ్రాజ్యోయేద్విజుల్ 47

ప్రాజ్ఞులైనట్టి మల్లాది రామకృష్ణ

ఉ॥ "ఇక్కవితాచమత్కృతుల నీశ్వరసంస్తుతిభవ్యకావ్యమం
దక్కట వేదదేవవిషయామలభక్తిగ నేర్చి కూర్పరా
దొక్కొ"యటంచుఁ గొందఱు మనోంబుజముల్ గమలింత్రు కాంత్రె, నా
కెక్కువ వేదశాస్త్రమతమే స్థిరమౌటను దీనినూనితిన్ 48
సీ॥ వేదశాస్త్రపురాణవిహితాచరణలేక ధర్మంబుగూడు నే కర్మతునకు
విద్యావినయనయవృత్తపత్యము లేక యర్థంబు వొసఁగునే వ్యర్థగతికి
రూపయౌవనధనరూఢాంగములులేక కామమొప్పారునే పామరునకు
పరసాధనచతుష్టయసంపదలు లేక మోక్షంబు దొరకునే రూక్షమతికి
వీనిలోపల నాద్యంతమూనలేక మధ్యమునఁ జిక్కియేద్త్రు రమేధ్యభుజులు
గ్రాజ్యోయేట్పదవులె శాశ్వతేజ్యములుగ నైకమత్యార్థతత్త్వంబు నరయలేక 49
శా॥ తత్త్వజ్ఞానముఁ బొందె ధర్మములసంధన్ గ్రాజ్యోయేట్ప్రసిద్ధభో
క్తృత్వాదిన్ విడిపింప సంఘమున నర్థింబల్కి యన్యోన్యచో
రత్వప్రక్రియఁ గూల్చకేగిరఁట, యౌరా "బ్రాహ్మణానామనే
కత్వ"న్యాయము సార్థకంపడఁగ నిక్కర్ణులు దుర్వ్యాజముల్ 50
క॥ వేదగురున్నృపాచార సమాదరణము లేనివారి కలరు నెమానం
బేదాటినైనఁ బ్రాహ్మ్యాదాతిక్రమణతగు నె గ్రాజ్యేటులకున్ 52
క॥ బంధురధీసింధువు లను, బంధాంతముగాఁగ దీని పరమార్థము పు
ష్పంధయసమసంధ మురసముం ధరియింపఁ జదివి గొనముననుగొనుఁడీ 54
క॥ మెదలితిరా గ్రాజ్యేట్లుగఁ బొదలితిరా జాతినీతిఁ బూర్ణము సేయన్
బ్రదిలితిరా మాటమునుం,డి దయామయులార! కరుణనిల్పుఁడు మాపైన్ 55
శా॥ గ్రాజ్యేట్లటులసంస్కృతోద్ధతిని సగ్రత్వంబునూనంగ ము
త్ప్రాజ్యత్వంబువహింతు రేని తమశాస్త్రార్థంబు మాతోడ వి
ద్వజ్యేష్ఠత్వముఁ బొందె సల్పుటకు నిల్వన్ రండు మీమీపదా
గజ్యోత్స్నల్ దళదిక్కులంబలుప, వ్యర్థప్రజ్ఞ లిక్లేటికిన్ 56

సోమయాజులు గుంటూరుసీమయందు 8

సీ॥ సంస్కృతశాస్త్రవచఃప్రౌఢిఁ బ్రౌఢసరస్వతీపదవి దగ్గంగను గని
యార్యసమాజి దయానందు వాదాన నుంకించు సద్యశోయుక్తిని ఘని
బ్రహ్మవిద్యాపత్రపతివిజృంభణము నల్లనఁ జల్లపఱచెడులాగును గొని
కోమటిముస్సీభుకోలాహలము వైదికాచారవిషయాన నార్పఁగఁజని
వేదశాస్త్రపురాణవివాదగరిమ మఱి ధియాసఫిబ్రహ్మసమాజగులను
జఱచి శ్రీకుమారస్వామిశాస్త్రియనఁగ నిట నలంపురి ధర్మకర్మహానిలతు 57

శా॥ ఇంగ్లీషర్వము దెన్గు సంస్కృతము నా హిందీమరాటుల్ గణిం
పం గ్లానింబడి తేటి సద్గురుకృపామాత్రాశ్రయైకాప్తి నే
నాంగ్లో సాక్సను లాటినుల్ స్వమహిమోద్యచ్ఛక్తి సాధించి పే
ర్మిం గ్లాసాహ్యము నుర్వి విప్రకులవార్ధింగంటి, నట్టింటికే 58

శా॥ టీగ్రాజ్యేటులఁజూచి కోమటులు నట్లే కంసలుల్ రెడ్లు గ్రా
మగ్రీవుల్ మఱి సాలెజాండ్రులును నెవ్వారెవ్వరో వేదము
ష్టిగ్రాహంబున వార బ్రాహ్మణులకంటెన్ దొడ్డవారౌటకై
వ్యగ్రోత్సాహతనొందు దుశ్చరణకృత్యంబుల్ ప్రపంచింతురా 59

క॥ ఈవాదముఖండించుటకై వినుఁ డీభారతమునఁగా దిఁక నింగ్లం
డో వేల్సో పోవఁగయును, గావున సన్మార్గమురయు గ్రాజ్యేణిమిత్రా! 51

మ॥ ఇది మీబోధకవ్రాసినాఁడనుసుడీ యేగ్రాజుయేట్లూ! గుణా
స్పదులై యింతట సంఘసంస్కరణలంజాలించి సద్బుద్ధి శో
చదయామైత్రులఁ జిత్తమందు సుకృతిన్ సాధింపఁగోలించి భూ
విదితంబై తగు వేదశాస్త్రమతమున్ విద్వద్గతిం గాంచుఁడీ 52

క॥ మంగళములు గ్రాజ్యేటులకుం గలుగుత మంచిగ్రోవగాని పూర్వాచా
రేంగితము సెలంగ నడచు,చుం గురుదేవకరుణను విశుద్ధివడయుంటన్ 53

శ్లో॥ మ్యాకేజాప్టరుప్యూబర్టీఖండనంతనుతే సుధీః
శ్రీకుమారస్వామిశాస్త్రీ త్వహంప్రౌఢసరస్వతీ
అథ కథావిధి మవధారయంతు సుధియో యద్యేకేచన పరేజ్యాశీలలాలసాః

క॥ కావున నావలికథకుఁ

గ్రాజ్యుయేడభిధాననిధానాః క్షితిదితిసుతానా మృతుమతీసతీపరిణయనం నయాభి నయవతయా బంహిష్ఠయా వాచా తత ముదితవంతః ప్రత్యవతిష్ఠంతే......మ్యాకేజాఫ్టరుప్యూబర్టీనామకేన పుస్తకేన,తత్ర*“సోమఃప్రథమోవివిద”ఇతిమంత్రస్థవిద్యారణ్యభాష్యమేవగృహీత్వా “మనుజాయభర్త్రే ధనపుత్రైస్సహితా మిమా మగ్నిః ప్రాయచ్ఛ” దితివాక్యాత్ “రజస్యగ్ని”రి త్యత్రివచనస్యచ, Menstrul, discharge, ఇత్యర్థం కృత్వా యథాకథంచిదపి స్వమతం సిసాధయిషంతశ్చ-తత్ర యద్యాచార్యభాష్యస్యాశయో ఋతుమతీవివాహపరస్స“న్నగ్ని ర్ధనపుత్రైస్సహితా మదా”దిత్యభవిష్య త్తదా పురుషస్య వివాహోనావశ్యం భావేన సంస్కారా న్నాభవిష్యత్-ప్రథమే వివాహ ఏవ పుత్ర ఉపస్థితే పున్నామనరకనివృత్త్యుద్దేశక ఋణమేవ నాసేత్స్యత్- తథా సంస్కారపరిగణనే గర్భాధానపార్థక్యమపి నాభివిష్యత్-అపిచ,రజస్వలాందత్వా శారవ మిత్యా ద్యర్థవాదఏ”వే త్యేతేషాం మనీషా నవైవిదుషాం......మీయతే- తథాచేద్బహుసూత్రమంత్ర,భాష్యవ్యాకోపప్రసంగః-అర్థవాదస్యానైకత్వం, తస్య...బహుధా శాస్త్రైరభిహితత్వాత్- కోసా వమీషా మర్థవాదోఽ ప్యత్ర? “శాస్త్రంచాత్ర ప్రవృత్తం స త్ప్రవృత్తింకురుతేద్విధా విధానేన నిషేధేన శృంగగ్రాహికయాస్తుత” దితి- “సత్యే కస్మిన్నపిబాధకే సాధకసహస్రస్యా ప్యకించిత్కరత్వా” దిత్యాదిన్యాయేన బహువ్యభిచారదర్శనా దేతేషాంమతం నవిద్వన్మనీషితం, శిష్టాచారోరరీకృత న్యాయమార్గదుష్టత్వాత్-క్వచి దుదీచీనేషు శిష్టాచారపారంపరీణో ప్యాంధ్రాదిపంచద్రావిడే ష్వననుభూయమానత్వాచ్చ- తత్తేషామేవ దత్తసూత్రమంత్ర భాష్యాణాం తుష్యతుదుర్జన,న్యాయే నాంగీకృత్య విఖండయంతః పండితమండలీ మభిమండయామో యథార్థసంభావ

......*“సోమః ప్రథమోవివిదే, గంధర్వోవివిదఉత్తరః, తృతీయోగ్నిష్టేపతి స్తురీయస్తే మనుష్యజాః” ఇతిమంత్ర......అర్థః-సోమః ప్రథమః త్వాం వివిదే లబ్ధవాన్ తతః ఉత్తరో గంధర్వో విశ్వావసుః వివిదే,తృతీయ స్త్వగ్ని స్తేపతిః;మనుష్యజాత స్త్వహంతే తురీయః పతి రితి.

“సోమో దదద్గంధర్వాయ గంధర్వో దదదగ్నయే, రయించ పుత్రాగంశ్చా దాదగ్నిర్మహ్య మథోఇమా”మితిమంత్ర......అర్థః-సోమః గంధర్వాయ, అదదత్... గంధర్వః,అగ్నయే,అదదత్-అగ్నిః,అథో;అథ,రయించ పుత్రాంశ్చ,ఇమాం త్వాంచ మహ్య మదదాత్...

నేన......రజోదర్శనానంతర వివాహవిధిస్తు క్షత్రియ......శూద్రాదీనామేవేతి ప్రకృత్య కించి త్తత్తదవసరఏవ నిగసన మతిసంగృహ్య క్రియతే, తథాహి......

(4) సూ 2-1-10 «అగ్నేరుపసమాధానా ద్యాజ్యభాగాంత» ఇతి "సోమః ప్రథమోవివిద» ఇతిమంత్రభాష్యే కన్యాయాః హ్లాదకత్వ మోహనత్వ తేజస్త్వవర్ణన రూప సోమగంధర్వాగ్ని నామగ్రహణపరమేవ, నైవక న్యాయాః పూర్వపతిపరిగణనపరం తత్ర రూపకాలంకారస్య ప్రమేయత్వాత్, తథాహి, «నహి వేదే సర్వేశబ్దా రూఢా» ఇత్యారభ్య «తాస్తా హ్లాదిన్యో మోహిన్య స్తేజస్విన్యః కలా స్సోమగంధర్వాగ్నిరూపిణ్యః స్త్రీ ష్వావిశేవ మధీ'' త్యాది నిరుక్తవచః ప్రామాణ్యస్య సిద్ధత్వాత్, సోమస్య హ్లాదకత్వం గంధర్వస్య "గంధమామోద మర్వ'' తీతి వ్యుత్పత్త్యర్వధాతో రచి«గంధస్యార్వో గంధర్వ» ఇతి షష్ఠీతత్పురుషసమాసే కృతే శకంధ్వాదిగణస్యాకృతిత్వా త్పరరూపం మోహనత్వ మగ్నే స్తేజోవత్వంసుప్రసిద్ధమేవేతి, యత్కించిత్ «తుష్యతుదుగ్జన» న్యాయగ్రహణేనాపిప్రకృతే నకించిదపి ఫలం భవద్రజోవతీవివాహవాదబలపరమిత్యలం,

(5) సూ 2-1-11 «అథాస్యైదక్షిణే» నేతి «గృభ్ణామిత» ఇతిమంత్రభాష్యే కన్యాహస్తంగృహీత్వా వరవచనపరం «మహ్యం త్వా పూర్వోక్త సోమగంధర్వాగ్నయో న్యేదేవావా గార్హపత్యార్థం భోగార్థంవాదు''రిత్యేవ- గార్హపత్యకృత్యే కింభవస్మత్తరుమ త్యభీష్టా

(8) సూ 3-8-9*"తయోశ్శయ్యామంతరేణ» ఇతి, ఉదీర్ష్వాతో విశ్వావసు'' వితి మంత్రభాష్యే దండరూపగంధర్వేణసహాఽనునయసంభాషణం-తత్తు వివాహసమయే తథేదృగుత్సవాదిషు మోదసంపాదకమితి నజానీషే? తదప్యత్రాథైకశయ్యాయాం బహ్వీషుసుమంగలీ షూపస్థితాసు బహుసంబంధిబాంధవేషుచ సత్సుకిల? సత్యేకాంతే- తథా సుత్రా పృథ్ఛ్యుష్టచరత్వా త్తదానీం కథంకారంభో స్సమావేశనం సిధ్యతి?

(9) సూ 3-8-10 «ఉత్తరాభ్యాం యథాలింగ» మితి «అపశ్యం» త్వేతి మంత్రభాష్యే వధ్వా వరంప్రతి «మాంగృహీత్వా పుత్రా దైశ్వర్యవాన్భ» వేతి «సమంజం

* 8 «తయోశ్శయ్యామంతరేణ దండో గంధలిప్తో వాససాసూత్రేణవా పరివీత స్తిష్ఠ''తీతిసూత్రం- తదర్థః-తయో ర్వ్రతస్థయోర్దంపత్యో శ్శయ్యామంతరేణ శయ్యాయా మధ్యభాగే, దండః గంధలిప్తః, చందనాదిలిప్తస్సన్ వాససా సూత్రేణవా పరివీత స్తిష్ఠతి, స్థాపయితవ్యః...

త్వేతిమంత్రభాష్యే «పరస్పరప్రేమాస్పదభావణం సరస్వతీకారయ» త్వేత్యేవ, నభవదభ్యుపేతాసభ్యవ్యవహారపరం

తత్రైవ «వోత్తరా స్తిస్రోజపి» త్వేతి «ప్రజాపత''ఇతి మంత్రభాష్యే జపోఽభిప్రేతః సర్వా వివాహసిద్ధి సంపాదకదేవతా ద్వావపివధూవరౌ ప్రార్థయేతే, అన్యోన్యదర్శనోత్తర భావిసంయోగార్థ స్పర్శనాద్యానందసంపదృద్ధ్యై, నైవ భవదధిగతగతిసిద్ధ్యై

తత్రైవ «శేపగ్ం సమావేశన» ఇ«త్యారోహో రు'' మితిమంత్రభాష్యే «ప్రహరామశేఫ» ఇతిమంత్రవాక్యం తూష్ణీంగృహీత్వా «మేఢ్రో మేహనశేఫసీ»త్యమరంసంస్మృత్య గ్రాజ్యుయేట స్త్రూపరిసూత్రస్థ లింగశబ్దేనసాకం యథాభిమతం పంటింగర్థం నిష్కంటకతయోచ్చావచంకృతవంతః కచ్చిత్' అలము నేనాజ్ఞాన విజృంభణేనానాచారసమాచార నిబంధనప్రబంధాలంభ నేన, ఇత్థమేవఖలుభవంతో విధవావివాహాది శాస్త్రార్థంసర్వంత ఉజ్జృంభంతే- "భాషితంయథాభిజనం జనస్యకర్మాపిహై యథావృత్తి వృత్తిరపియథాజ్ఞానం»......"అస్వర్గ్యం లోకవిద్విష్టం ధర్మమప్యాచరేన్న" త్వితిమనువచనమపి నాశ్రుణోః? «శ్రుణుతాయంతు శేపగ్''మితిగర్భాధానకాలపరః-తథానచే త్పతుద్వయావలంబనం సూత్రమంత్రభాష్యకారయో స్తదుపష్టంభకానాం వచనానాం గతిరపి క్వ? (1) "సర్వాణ్యుపగమనాని మంత్రవంతి భవంతి (2) యచ్ఛాదా యచ్ఛస్త్రావితి శాలికిః (3) రాగప్రాప్తేఽరాగప్రాప్తఇతి (4) ఏతచ్ఛ రాగప్రాప్తసమావేశనాశ్రితం వివాహకర్మార్థం క్రమజపయోర్విధానం (5) సమావేశనకాలః (6) బోధాయనస్తు వికల్పంసమావేశనం?» ఇత్యాదీనా మన్యేషాంచ వక్ష్యమాణానాం- అనేనైవ భవద్భృతుమతీవివాహవిస్తరస్తు నిరస్తో స్తవ్యస్తగ్రస్తతయా, కథమితి చేత్పునశ్శృణుత, "అన్యోవైనా మభిమంత్రయే'' తేత్యత్ర§సమావేశన మస్యే న కథంకారం? "యదాతుమాలవద్వా'' నేత్యాదివాక్యైః కాలాంతరభావిసమావేశనరూపవ్యా

§ రాగప్రాప్త మరాగప్రాప్తమితి సమావేశనం ద్వివిధం, తత్ర వివాహశేషహోమానంతరక్రియమాణస్య, అరాగప్రాప్తస్య సమావేశనస్య, ఉత్సర్గశాస్త్రత స్సామాన్యతో జపార్థత్వమేవ- రాగప్రాప్తస్యతు ఋతుకాలికస్య సమావేశనస్య అపవాదశాస్త్రతో గర్భాధానార్థమి త్యస్యత్రవిస్తరః

హారదత్తసుదర్శనార్యభాష్యేష్వయమావేత్స్యయథామతిప్రకాశం
వ్యలిఖ న్గురుమూర్తిశాస్త్ర్యభిఖ్యో ఽపవృతిం ప్రౌఢసరస్వతీయవాచాం

గావించెం బ్రపంచసృష్టి కళుఁజిత్రముగన్॥ 9

పారస్య బలీయస్త్వాత్ తథోత్సర్గశాస్త్రస్య వివాహశేషహోమానంతరం క్రియమాణస్య జపరూపసమావేశనపక్షస్య కాలాంతరద్యోతక "శేషగ్ంసమావేశన" ఇత్యాభిమంత్రణ రూపవాదశాస్త్రస్యచపరస్పరగందండాపూపాయితత్వాద్భవదభిలషితం ముషితనిర్విశేషం

(10) సూ 3-8-12,13 "అగ్నేహోరు" మితి "యదామలవద్వా" సేతిచ రజసః ప్రాదుర్భావాదితి మంత్రభాష్యేణగర్భాధాన పరతావసీయతఏవ, యదిచతుర్థి సంవేశన మృతుసంవేశనంచ యుగపత్ప్రాప్యేతే త"దాగ్నేహోరు" మిత్యాదినా-తస్మా"త్సంవత్సరే ప్రాప్తేదశమే" ఇత్యాదివక్ష్యమాణత్వాత్ దశమేవర్షే తూపస్థాయాం కన్యాయా రోమశత్వం నసంఘటతే, తతో మైథునంనిషిద్ధ" మిత్యాద్యలం భవత్కల్పితవ్యాఖ్యావద్యప్రలపనేన,

(a) ఇతోఽధికభవత్ప్రథమానుబంధే ప్రలపితబోధాయనవచనానినభవదనుగ్రాహకాణి సమూహతామన్యదేహం,

(b) తథాశ్వలాయనాద్యర్షివచనానివా నకామ ప్యుపపత్తి మనుసందధతే భవద్ద్వితీయానుబంధే,

(c) తథైవ భవత్తృతీయానుబంధేచ బోధాయనాది లఘువిష్ణ్వంతానివాక్యాని నసుతరాం భవదిష్టాధాయకాన్యపిత్వనిష్టాధాయకాని

అన్యదపి కించిదుక్త్వా లేఖినీం విశ్రామయామః

అత్రికశ్యపౌ పితుర్గేహేచయాకన్యా రజఃపశ్య త్యసంస్కృతా సాకన్యా వృషలీజ్ఞేయా తత్పతి ర్వృషలీపతిః॥ యస్తుతాముద్వహేత్కన్యాం బ్రాహ్మణో జ్ఞానదుర్బలః అశ్రాద్ధేయ మపాంక్తేయం తంవిద్యా ద్వృషలీపతిం॥ మనుః॥ ఉత్కృష్టాయానురూపాయ వరాయ సదృశాయచ అప్రాప్తవయసంకన్యాం దద్యాదేవ యథావిధి॥ స్మృత్యంతరే- ప్రాప్తేచదశమేవర్షే వివాహ్యా కన్యకాబుధైః ప్రదాతవ్యా ప్రయత్నేన నదోషః కాలదోషతః॥...... మాతాచైవ పితాచైవ జ్యేష్ఠభ్రాతా తథైవచ త్రయస్తేనరకంయాంతి దృష్ట్వాకన్యాం రజస్వలాం॥ హేమాద్రౌ ప్రాయశ్చిత్తకాండే మార్కండేయః యాకన్యాపితృవేశ్మస్థా యదిపుష్పవతీభవేత్ అసంస్కృతాపరిత్యాజ్యా నపశ్యేత్తాం కదాచన॥ వివాహేచ నయోగ్యాసా లోకద్వయవిగర్హితా। ఏనాంపరిణయన్విప్రో నయోగ్యో హవ్యకవ్యయోః॥ నతస్యాంజనయేత్పుత్రం కానీన స్సహికథ్యతే మాతా పితాచ పుత్రశ్చ త్రయస్తే వృషలాస్మృతాః॥ యదాపుష్పవతీకన్యా తదైవ

* తే॥ అట్లుకావించుసృష్టియం దతనియొక్క
వదనబాహూరు పదములవలననుండి
బ్రాహ్మణక్షత్ర విట్ఛూద్రవర్ణజనులు
వరుసదప్పకప్రభవించి వరలిరప్పుడు॥ 10

త్యక్తుమర్హతి నతత్రదోష స్తస్యాస్తి గేహస్థాచేత్సదోషభాక్॥ గౌతమః॥ యదారహః పుష్పవతీ ద్విజస్తా ముద్వహేద్యది। కాలాంతరేపివాజ్ఞాతా తదాచైవ పరిత్యజేత్। యదీచ్ఛేదాత్మ నశ్శుద్ధిం తదా చాంద్రాయణంచరేత్ కామాతుర స్తదావర్తేత్స చండాలసమోభవేత్॥ పుత్రోత్పత్తిర్యదిభవే త్తథాపతితఏవసః॥ ఇత్యా ద్యలంకురుతఖలు? యద్యపిసిద్ధం లోకవిరుద్ధం నాచరణీయం నాదరణీయం, ఉక్తోహి ధర్మవ్యతిక్రమః, యా న్యనవద్యానికర్మాణి తానిసేవితవ్యాని నో ఇతరాణి యాన్యస్మాకగ్ం సుచరితాని తాని త్వయోపాస్యానీతి, ఏతాదృశాంశివాక్యాన్యుపేక్ష్యవాఽనాదృత్యవా యద్భవ ద్భవాదృశప్రతారకైర్నోపన్యసనం అజ్ఞాతసంస్కృతవిలసనంకృతవిద్వద్వరప్రహసనం, అశక్తదౌర్జన్యయుక్తివికసనం స్త్రీపరవ్యసన మతితరాం జరీజృంభంతాం, పునఃపున రనాచారవిచారమారంభంతాం,భవ దర్థవాదాదికానాదివాదస్త్వనర్థవాద స్సుతరాం వ్యర్థవాదఏవేత్యల మత్యంతానంత జల్పనకల్పనేనోంనమశ్శివాయ,

...శ్లో॥ మంగళం గ్రామ్యయేడంగసంగదోషవిభంగినే
సంఘుసంస్కారణోల్లంఘనం ఘనం ఘటతే యతః

* సాయణాచార్యప్రణీతభాష్యోపేత పురుష సూక్తమ్-సప్తమమంత్రమ్
బ్రాహ్మణోఽస్యముఖమాసీ ద్బాహూ రాజన్యఃకృతః
ఊరూతదస్యయద్వైశ్యః పద్భ్యాంశూద్రో అజాయత

......అస్యప్రజాపతే స్సృష్టిహ్మణో బ్రాహ్మణత్వజాతివిశిష్టఃపురుషో ముఖమాసీన్ముఖాదుత్పన్న ఇత్యర్థః- యోఽయంరాజన్యః క్షత్రియత్వజాతివిశిష్టః స బాహూకృతో బాహుత్వేననిష్పాదితో బాహుభ్యా ముత్పాదితఇత్యర్థః- తత్తదానీ మస్యప్రజాపతే ర్యద్యావూరూ తద్రూపో వైశ్యః సంపన్న ఊరుభ్యా ముత్పాదితఇత్యర్థః, తథాస్య పద్భ్యాం పాదాభ్యాం శూద్రః శూద్రత్వజాతిమాన్పురుషోఽజాయత

శ్రీ భాగవతము. తృతీయస్కంధము. 138 వ పుట.

క॥ ధరణీదివిజులు శ్రుతులును, నరవర! యమ్మేటి ముఖమునం బొడముటఁ భూ
సురుఁ డఖిలవర్ణములకున్ గురుఁడున్ ముఖ్యుండునయ్యె గుణరత్ననిధీ! 216

♦ ఉ॥ వారికియాజనాదిక మహార్హ వృత్తి విధింపఁగాఁబడెన్
♦వారలనుండియే యితరవర్ణశతంబు ప్రభూతమై బహి

క॥ ధర బ్రాహ్మణాదికము ద,స్కగబాధలఁబొందకుండఁ గైకొనికావన్
బురుషోత్తముబాహువులన్ నరనాథకులంబుపుట్టె నయతత్త్వనిధీ! 217

క॥ గణుతింపఁగఁ గృషిగోర క్షణవాణిజ్యాదికర్మకలితంబుగ నా
గుణనిధియూరువులందున్ బ్రణుతింపఁగఁ వైశ్యజాతి ప్రభవంబయ్యెన్ 218

తే॥ తివిరి సేవకధర్మలై దేవదేవు, పదములను శూద్రసంతతు లుదయమైరి

♦మాధవీయయుక్త పరాశరస్మృతిఆచారకాండ

ప్రథమాధ్యాయము యాజనప్రకరణము.

......యాజనేతువిధిశ్శ్రీయతే, ద్రవ్యమార్జయన్ బ్రాహ్మణః ప్రతిగృహ్ణీయా ద్యాజయే దధ్యాపయేద్వా......జీవనోపాయత్వేన యాజనస్య ప్రాప్తత్వాత్తద్ధేతుత్వంచ మార్కండేయపురాణేదర్శితం- యాజనాధ్యాపనేశుద్ధే తథా శుద్ధప్రతిగ్రహః ఏషా సమ్యక్సమాఖ్యాతా త్రితయంత్వస్యజీవికేతి॥......బ్రాహ్మణస్య యాజనాదినా వైశ్యస్య కృష్యాదినేతి నియమః......సర్వథాప్యస్తి బ్రాహ్మణానాం జీవనహేతు ర్యాజనం......

వైశ్యధర్మప్రకరణమ్

మూ॥ ౬౧॥ లాభకర్మ తథారత్నం గవాంచ పరిపాలనమ్
కృషికర్మచ వాణిజ్యం వైశ్యవృత్తి రుదాహృతా

శూద్రధర్మప్రకరణమ్

మూ॥ ౬౨॥ శూద్రస్య ద్విజశుశ్రూషా పరమోధర్మఉచ్యతే
అన్యథాకురుతేకించి త్తద్భవే త్తస్య నిష్ఫలమ్

మూ॥ ౬౩॥ లవణం మధు తైలంచ దధి తక్రం ఘృతం పయః
నదుష్యే చ్ఛూద్రజాతీనాం కుర్యా త్సర్వేషువిక్రయమ్

అ॥ శూద్రస్తు యదా ద్విజశుశ్రూషయా జీవితుంనశక్నోతి తదా కింకుర్యాదిత్యత ఆహ॥ లవణమితి॥ యది శుశ్రూషయా జీవితుంనశక్నోతి జీవనాయ లవణాదివిక్రయం కుర్యాత్- నతు లవణాదీని విక్రీయమాణాని విక్రేతు ర్దోషమావహంతి......

మూ॥ ౬౪॥ వేదాక్షరవిచారేణ శూద్రఃపతతి తత్క్షణాత్।

♦ప్రతిలోమానులోమజాతి నిరూపణప్రకరణమ్

ప్కారమునూని♦శిల్పములు స్వప్రియవృత్తులుగాఁగమీఱె నీ
తీరు జనం బనంతమయి తేజరిలెన్ భువి భూరిభారమై॥ 11

చ॥ తమతమవర్ణధర్మములఁ దప్పక పూర్వికు లాచరించి ర
శ్రిమమున, ప్రస్తుతంబునను సర్వమునుం దలక్రిందులయ్యె,న
క్రమముప్రవృద్ధమయ్యె,నిటు కాలము సర్వము మాఱిపోయి సే
మమె కడుదూరమైచనియె మంచిపథంబుననుంనువారికిన్॥ 12

తే నలదుకుయ్యొ మొఱోమాకునల"దటంచు,బ్రాహ్మణుల్ బ్రాహ్మ్యము
న్వీడఁబాలుపడిరి,"మాకుఁగావలెఁగావలెమా"కటంచు,నన్యజనమం
దుకై పాకులాడఁదొడఁగె॥ 13

మ॥ అదియట్లుంటనె చాలమందియును బ్రహ్మద్వేషభూయిష్ఠులై
పదరన్ సాగి రగౌరవంపునుడు, లావాక్యారులందున్ మఱిన్
ముదరంజొచ్చెను గొంతమందికదియేమో, పెక్కు రవ్వారలే
కద మాగ్రామమునందుఁ బెద్దతలలై క్రాల్బుద్ధిమంతుల్ కనన్॥ 14

......యాజ్ఞవల్క్యః॥ సవర్ణేభ్య స్సవర్ణాసు జాయంతేహిసజాతయః।......సజాతయో మాతాపితృసమానజాతీయాః॥బ్రాహ్మణదంపతిభ్యాముత్పన్నో జాత్యా బ్రాహ్మణోభవేత్- ఏవం క్షత్రియాదిష్వపి......తేషుచజాతివిశేషే షూత్తమాధమభావం వివినక్తి దేవలః॥ తేషాం సవర్ణజాశ్శ్రేష్ఠా స్తేభ్యోన్వ గనులోమజాః అంతరాళా బహిర్వర్ణాః పతితాః ప్రతిలోమజా ఇతి॥ విజాతీయా న్మిథునా దుత్పన్నా అంతరాళాః- తేచ ద్వివిధాః- అనులోమజాః ప్రతిలోమజాశ్చ,తత్రానులోమజా స్స్వవర్ణేభ్యో హీనా అపి న వర్ణబాహ్యాః మాతృసమా న ప్రతిలోమజాస్తు వర్ణబాహ్యత్వాత్ పతితా అధమాః......విప్రాన్మూర్ధావసిక్తాఇ త్యానులోమ్యేన వర్ణసంకరజా దర్శితాః- బ్రాహ్మణ్యాంక్షత్రియాత్సూతఇతి ప్రాతిలోమ్యేన వర్ణసంకరజా దర్శితాః- మాహిష్యేణ కరణ్యాంతు రథకారః ప్రజాయతఇతి సంకీర్ణసంకరజా దర్శితాః......ఉక్తత్రైవిధ్య వర్ణసంకరం చాశ్రిత్యోత్పద్యమానా వర్ణాభాసా షష్టిర్భవంతి- సంకీర్ణసంకరమాశ్రిత్యోత్పద్యమానా జాత్యాభాసా అనంతాః॥

♦ శబ్దరత్నాకరము 1046 వ పుట.

శిల్పము. సం. వి. అ. న. 1 చిత్తరువువ్రాయుట లోనగు శిల్పులపని 2 నృత్తగీతవాద్యాది చతుష్షష్టి బాహ్యక్రియలు...

1912 వ సంవత్సరము ఫిబ్రవరి, అభినవసరస్వతి.

తే॥ బ్రాహ్మణ్యమున్ సుదలనొప్పి బ్రాహ్మణులను,నొందఁజూచుచునున్న నారొరులుదాని
బ్రాహ్మణుండయిపుట్టుటె ప్రథమకష్ట,మందు వైదికుఁడైపుట్టు టధమమిపుడు

ఉ॥ వైదికుఁడయ్యుఁ గాలమునుబట్టి యొకించుకలౌకికప్రథన్
బోఁదొడఁగంగఁ గొందఱకుఁబుట్టెనసూయ మదగ్రజన్ముపై
భేదములం గురించియిటు పెద్దపెటుంగఁ గ్రమక్రమమ్ముగన్
వాదములాడఁజొచ్చి రిరువాగునఁ గొంతజనంబు తోడుగాన్॥ 15

మ॥ మును పేముక్కిడిగాఁగఁ బైని బడి సెమ్మింగల్గిన ట్లంత నీ
యనయవ్యూహము నైజమై వెలయు బ్రహ్మద్వేష మత్యంతమై
తనర్చం దానికిఁ దోడుగాఁగఁ గలిగెం ద్వాష్టాప్రిసఖ్యంబునున్
గనుగో నెట్టిరి కట్టివారిపయి నే కల్గుంగదా కూరుముల్ 6

క॥ ఈమాడ్కి మామకీయగ్రామస్థితులుండియుండి కడకొకపటి దు
ష్ప్రామాణ్యమైన కార్యము కామించి యొనర్చిరకట కలిమహిమమునన్

♦ ఉ॥ ఏగురమేముగూడికొని యీశుప్రతిష్ఠయొనర్చి పూజలన్
బాగుగఁజేసి సంతసిలుభాగ్యము నేటికిఁగల్గెఁగాని ము
న్నే గుడియుం బ్రసిద్ధమయి యుందలరాదదు, గ్రామశక్తులే
మాగురుపూజలందుకొని మన్నుచునుండినయట్టి దేవతల్ 18

♦ శివప్రతిష్ఠాహ్వానపత్రిక.

క॥ పదివేలనమస్క్రియలన్ బదఁపడియొనరించి మిగులఁ బ్రియముదముగదురన్
దదనంతరమున నెదకతి విదితంబుగ వ్రాయువార్తవిధ మేమనినన్॥

క॥ త్ర్యాజ్యాదిక విగహితమై యిజ్యాదిసుశేటవృత్తినెన్నఁ దగినదౌ
యీజ్యేష్ఠబహుళపంచమిఁ బూజ్యంబగు సింహలగ్నమున మాయూరన్

క॥ మేముపినిర్మించిన మా (శ్రీ) మనన్నాత్నాలయమున శివునిప్రతిష్ఠన్
గామించిసలుపుటన్నై, నేమించితి వేదవిదులనిజముగఁ గాన్

క॥ శివి సతీసంతయుతముగ నావేళకునరుగుదెంచి యత్యనురక్తిన్
సేవించియాయుమేశుని పోవలెఁ గైకొంచుమాదుపూజ లొకింతన్

సాధారణసంవత్సరజ్యేష్ఠ శు ౧౫
భానువాసరము

విధేయులు
జానపాటి వెంకటప్పయ్య
ఈ పట్టాభిరామశాస్త్రి
ఈ చినప్పయ్య
ఈ పురుషోత్తం
పప్పు సీతారామశాస్త్రి

అ॥ అందు, పాతపాటియమ్మయన్ పేరునఁ
దనరు నొక్కదేవతాలయము
ఇంకనొక్కయామె యొసఁగుఁబోలేరమ్మ
యనెడిఖ్యాతమైనయాఖ్యగలిగి 19

సీ॥ బాగుగా వేయంగఁబడినట్టిమోకొండు
లలిని దిరుగఁదగ్గలాభ్రుకలిగి
చేకొద్దివిసరినచిన్నిరాతికిఁగూడ
గోచరింపనియట్టి కొనలుగలిగి
దశదిశల్ వ్యాపించి దట్టమైకన్పట్టు
నురుతరశాఖాళిభరముగలిగి
వేజనంబులకేని విశ్రామహేతువై
నీరంధ్రమైనట్టి నీడగలిగి
తే॥ గీ॥ పెక్కుజాతులపులుగులుం బ్రీతినెపుడు
కోరివసియింపఁదగినన్ని గూళ్లుగలిగి
పాతపాటమ్మగుడికిలోపల నొకండు
వెలసియుండెననాదిగా వేఁపమ్రాను 20

సీ॥ నికటపుంబెదబావి నీటకేతెంచెడి
మానవుల్ నిలుచుంట దీనిక్రింద
సామాన్యజనులెల్ల సందడుల్ సేయుచు
తీరికూర్చుండుట దీనిక్రింద
చుట్టుప్రక్కలయిండ్లశూద్రాదిపశుతతుల్
తిన్నగాఁబడుకొంట దీనిక్రింద
బ్రాహ్మణాదిజనంబు పారలౌకికవిధుల్
తీర్చియేగుచునుంట దీనిక్రింద
తే॥ గీ॥ జాతరల్ సాగునప్డెల్లజనులుగూడి
దేవతం గొల్చుచుండుట దీనిక్రింద

నిన్ని విధముల మాయూరి గొల్లజనుల
కుపకరించుచునీవృత్తి నుండెఁ జిరము 21

మ॥ ఇదమూఁగూర్చుచునుండియుండియిటు, పెన్మాళ్లంబుతోఁగూడ నా
పెదనింబద్రుపు నేలఁగూలి గుడి నిర్భేదంబుగావించుచున్
బదుగుర్గూడి పౌనర్పుఁజేసిమరలం బ్రాసాదనిర్మాణమున్
మది సంప్రోక్షణకుం బ్రయత్నపరులై మంత్రంబుగావించుచున్ 22

ఉ॥ "ఉండెను వాఁగునావలను నొండొకదేవత, దానికొల్పులన్
బండికిఁబోవరామిఁ గడుబాధగనున్నది, కాన నూరిలోఁ
గొండొకచోటనిల్పుదము, కోరియయుంటి మొకండుసల్పగన్
రెండవదీప్రతిష్ఠ" యని ప్రీతినొనర్చిరి తత్ప్రయత్నముల్ 23

వ॥ ఇట్లొనర్చుచు

చ॥ "వెనుకటిదేవతాశిలల విగ్రహరూపమె లేకయుండెఁ గా
వున నవవిగ్రహమ్ములకుఁ బోవలె దుగ్గ" కటంచుఁ బోయి యా
పనినెఱవేర్చి యాజకుని బ్రాహ్మణుఁ జేయుటకున్ సహింప కొ
క్కని రథకారుఁ దెచ్చుటకుఁగా జతనంబులు సేయుచున్నెడన్ 25

ఉ॥ అప్పని మత్సహోదరునియాత్మకు నిష్టముగాకయున్కిఁ దాఁ
జెప్పిన శత్రుభావమునఁ జేకొనరంచుఁదలంచి చప్పునన్
బప్పుసుదర్శనాఖ్యబుధుపాలికి నేగి యుదంతమంతయున్
విప్పివచించి యాబుధుని వేగమపంపఁగ వారిమ్రోలకున్ 26

క॥ ఆపండితుండు కరణము
ప్రాపుననున్నట్టి కాపువారినిగని తాఁ
గోపంబురానియటు వివి
ధోపాయముల న్వచించె "నుడుగుం" డనుచున్ 27

వ॥ ఇది యునుంగాక

చ॥ కరణముగారియింటను నొకానొకరుండుటసంభవించి యా
పురుషుఁ "డిసీ" యనం బెదరి పూనికమాసికొనంగనయ్యె, నే

నరునకుఁగూడనింద్యమయి న్యాయముదప్పినయట్టికార్య మా
సరసునకెట్టునిష్టమగు, సభ్యుఁడతండు, యథార్థవాదియున్ 29

ఉ॥ తంగెడరామకృష్ణకవి తత్క్షణమప్పనినుండి వారి ని
ర్భంగిమరల్చి చెప్పిచనె "వ్రత్తిలునొక్కరుఁడల్ల తొండపిన్
లైంగుఁడు బ్రాహ్మణుండును గలావిదుఁ డాగమవేత్త" యంచు, నా
సంగతివిన్నమీఁద నటుసల్పిరి తోడ్కొనిరా బ్రయత్నముల్ 30

ఉ॥ అప్పుడు మత్పితృవ్యునకు నాత్మజుఁడైన చినప్పయాఖ్యుతోఁ
జెప్పి సహాయుఁగాఁగఁగొని శీఘ్రముతొండపికేగి యాద్విజున్
గొప్పగఁదోడితెచ్చుటయు నూతన విగ్రహసంస్థ యాబుధుం
డొప్పినరీతిఁ జేసి తమయూరికిఁ దాఁ జనె నొందిసత్కృతుల్ 31

క॥ అంతయుసక్రమముగ నే। సాంతంబుం బొందెఁగాని చతురుఁ డొకండీ
యంతరమున నొనరించెన్ । సుంతయకృత్యంబు, దాని జెప్పెమనిన్

ఉ॥ "బ్రహ్మకులంబుమాది" యనుభ్రాంతివసించెడిస్వర్ణకారుఁ డా
బ్రహ్మము గిన్నెలాన్వయుఁడు పన్నినప్రప్రథమంపుఁ గుట్రచే
బ్రాహ్మణయాజనంబునకు భంగమువాటిలకున్కిఁ గ్రూరమా
జిహ్మగమట్లు మర్వకయ చిత్తమునం బగఁబూనియుండఁగన్ 33

చ॥ పిలువఁగనయ్యె నాతనిని విగ్రహఘట్టనమాచరింపఁగన్
"సలిపెద నాకుఁగాఁదగిన సత్కృతియియ్యెడిచో" నటంచు నా
ఖలుఁడువచించె, "చూచెదము కార్యముసాఁగఁగని" మ్మటంచు న
న్నలుగురుపల్కి, రప్డు బహునాయకమాట నెవండొసంగెడున్ 34

ఆ॥ అంతమీఁద నాతఁ "డదుదెంతు నదుదెంతు"
ననుచు నేగి రాక యట్టెయుండ
దూరదృష్టిలేని మోటకులైన మా
వారు మరలఁ బిల్వఁగోరరైరి 35

చ॥ అదిగనిపల్కె యాజకుఁ "డహో! యిది యేమిటి, యంత్రియుం కమె
నది మఱి హేమపుంబనిక, యయ్యది యేరుహరింత్రొ, కావునన్

గుడఁ దగఘట్టితంబగుటఁ గూడును విగ్రహ"మంచు మాటికిన్
సదయత నాడఁగాని యటు సల్పకయే చని రెల్లవారలున్ 36

క॥ అయ్యోడనటు లేగిన బ్రాహ్మయ్యకు దయయుదయమై తనంతటఁ దానే
"అయ్యా! బిగియింతమురండయ్యోడ"కని కొన్ని దినములరిగిన మీఁదన్

ఉ॥ కాపులు దోడికొంచుఁ జని ఘట్టన సేయక యున్న వున్నటుల్
లేపెను విగ్రహంబులను రేకులయున్కి పరీక్ష సేయఁగన్
జూపడవయ్యె యంత్రములు, చూపఁ అయ్యాగ్రహమందుచుండఁగన్
"బాపఁడు తీసి"రన్నటుల బ్రహ్మము తేల్చె స్వయుక్తి చాతురిన్ 38

ఆ॥ అందుమీఁద మూర్ఖులైనట్టి యువరజుల్
"యాజకుఁడు చినప్పయయును గలిసి
తీసి"రనుచు మిగులఁ దిట్లు సాగించిరి
యచ్చటచట దౌష్ట్యమతిశయిల్ల 39

తే॥ పండితారాధ్యమతమున ప్రబలియున్న
యట్టిముదిగొండవంశ మయ్యాజకుఁ డది
వీరభద్రయ్యయను పేర వెలయువాఁడు
పెద్దమానిసి యిటువంటి సుద్దియున్నె 40

చ॥ కరణము గ్రామమున్న ప్రభును గాపులు తక్కు జనంబు లెందఱో
యరిగిరి దేవు పెండిలికి నందఱు పెత్తనగాండ్రె యాటచే
నరిగిన యప్పయాఖ్యుఁడును నయ్యయి కార్యభరంబు పూనియున్
దిరిగెను, నాతఁడే యెటులఁ దీసెడి? నన్యులు తీయరెట్టులన్? 41

ఆ॥ అరయ గ్రామబాహ్యమందు నాగుడులుంట
ఒకటఁ దలుపులున్న నొకట లేవు
ఎవరునున్ హరింపకే యూరకుంటకు
నంత ధర్మకాలమా? గణింప॥ 42

ఉ॥ విగ్రహమున్ బిగింపకయె వేగమ యేగుటయేల తా మొదలె
నిగ్రహముం ద్యజించి కడునేర్పున వచ్చుటయేల క్రమ్మఱన్

విగ్రహ మున్న దున్నటులఁ బెట్టి బిగింపక యెత్తులేల? యీ
వ్యగ్రత చూడ నంతయును బ్రహ్మమయంబ యటంచుఁ దోఁచెడిన్

*చ॥ అతివినయాన్వితంబులగు నాతని మాటలకున్ భ్రమించి మూ
ర్ఖత మహీదేవయుగ్మము నెకమ్మమహాప్రజ తిట్టిపోయఁగన్
మతిరహితోక్తులం గసలమానిరి మామకు లేమనాక, దు
ష్కృత మొనరించియున్నఁగద చింతిలి రోసము దెచ్చికొంటకున్

§ఉ॥ తిట్టుట మాఱుమాటయిడ దెబ్బలు గొట్టుట మాదు గ్రామమున్
గట్టిన నాఁటినుండియును గన్మకులస్థుల కుగ్గుపాలతోఁ

---

* అతివినయం ధూర్తలక్షణం.

§ (1) డిక్రిని అమలు జరవేర్చునిమిత్తము మనిషినిపట్టుకోవడమునకు వారంటు. సివిల్ ప్రొసీజరుకోడుయొక్క 232 డో శక్షను నర్సారావుపేట డిష్ట్రిక్టుమున్సబుకోర్టు ఆన 1900 సంవత్సరపు 26 నవంబరు సివిల్ వ్యాజ్యము.

వాది. యక్కలపిచ్చయ్య సా॥ గుండ్లపల్లి, ప్రతివాది. వున్నం చంద్రయ్య సా॥ జానపాడు, ... ఆన 1901 సంవత్సరం ది 10 నవంబరు తేదీన పగలు 8 గంటలకు జానపాడు గ్రామములో ప్రతివాది కరణం యింట్లోయుండగా వాది కనుపర్చినాడు. నేను సదరు ప్రతివాదిని పట్టుకున్నాను. పట్టుకోవడముతో నామీదతిరుగబడి తనచేతిలోయున్న కర్రతో కొట్టవచ్చినాడు. నేను కొట్టవచ్చినకర్రనుపట్టుకున్నాను. ఆకర్రనువదిలి నెట్టి నన్ను నెట్టి వుడాయించి పరిగెత్తినాడు. అప్పట్లో గ్రామమునసబు కరణంగారు చూచుచుండిన్ని నేను రిపోర్టుయివ్వమంటే యివ్వక నిరాకరించి ప్రతివాదికి కుమ్మక్కుగా మాట్లాడినారు...ప్రతివాదికొట్టవచ్చినకర్రను యిందుతో దాఖలుచేసుకున్నాను...

13-11-1901 (Sd) K. V. Narasimha Rao,
Process server.

ప.రా.—ఈపైదోషికి గురిజాల సబ్ మేజస్ట్రేటుకోర్టువారిచే 15 దినములు శిక్ష విధింపఁబడినది.

బెట్టిన, దద్ది యొక్కరిపేరఁ బ్రయోగము చేసినప్పుడ
టిట్టులు చేయు, నొక్కయెడ నేమియుఁ జేయకె పోవుచుండెదుర్ 45

---

(2) మ...గురిజాల స్టేషనరి సబు మేజస్ట్రేటుకోర్టు వారిసముఖమునను.

ఫిర్యాది. నందా...నరసింహ్వము సా॥ జానపాడు.	ముద్దయిలు. I. పున్నము చినవీరన్న. II. జానపాటి శీతారాముడు, III. జానపాటి రంగయ్య. సా॥ జానపాడు.

448-323 సెక్షన్ ప్రకారము వార్లుయుంచి దాఖల్ చేసుకున్న చార్జీ...

నేరము జరిగిన తేది—28-1-03......

సదరు తేది సాయంత్రము 6½ గంటలప్పుడు ముద్దయిలు శివద్రవ్యమును అపహరించినట్టు తమను నేను అన్నానని నాయింటికి......వచ్చి నన్ను 1 టో ముద్దయి జుట్టుపట్టివంగతీసేసరికి 2-3 ముద్దయిలు గుద్దినారు......1 టో ముద్దయి కమ్మకుల స్తుడున్ను 2-3 ముద్దయిలు అన్నదమ్ములున్ను 3 వ ముద్దయి కరణమున్ను అయియున్నాడు. ఆరోజు ఉదయమున నీరుకట్టుగింజలవిషయములో నేను 1టో ముద్దయి వివాదలుపడుతూవుంటే పయిగా 2-3 ముద్దయిలు కుమ్మక్కుగావచ్చె......సదరు 1 టో ముద్దయి మిగులప్రసంగములుతిట్టుతూవుండేసరికి పయిగా 2-3 ముద్దయిలు నన్ను కొట్టినారు......

☞ షరా:—ఈ కేసు విచారించిచార్జీ చేసినతర్వాత కాశీరాజు గోపాలకృష్ణయ్యగారి ద్వారమున ఫిర్యాదికి ఖర్చులిచ్చి రాజీపడిచుకొన్నారు.

(3) ......తీర్పు.

ఫిర్యాది.	ముద్దయిలు.	
జానపాటి పట్టాభిరామశాస్త్రి-జానపాడు	కాటూరు నారాయుడు. వడ్లవెల్లి కోటయ్య	జానపాడు

నేరము—తిట్టవలెననితిట్టుట, గుడ్డము నక్రమముగాఁబట్టికొనుట, ఇం॥ పి॥ కో 504 వ సెక్షనుక్రింద, 1871, 1 ఆక్టు 21 సె॥ క్రింద శిక్షింపఁదగినది.

ఎట్లుకనుగొనఁబడినది—నేరస్థులని.

శిక్ష—ముద్దయి లొక్కొక్కరు, రు 15 లు జరిమానా యీవలసినదనియు, లేనియెడల 15 దినము లొక్కొక్కరు కఠినశిక్షయనుభవింపవలసినదనియు, కోర్టుఫీజాక్టుక్రింద ముద్దయిలిద్దఱు రు 2-8-0 లు సమానభాగములుగా ఫిర్యాదికీవలెననియు......

గురజాల 31—1—13 (Sd) పి. యమ్. సోమయాజులు, స్టేషన్ మేజస్ట్రేటు

మత్తకోకిల॥ అప్రతిష్ఠకుమూలమైయిటు లాప్రతిష్ఠ సమాప్తికా
విప్రవర్యులమీఁది ద్వేషము వేర్లుపెట్టెఁ బ్రవృద్ధమై
యీప్రకారమయొక్కవత్సర మేగుపై దురదృష్టతన్
స్వప్రతాపముఁజూపెగ త్తర జానపాటఁ బ్రవేశమై 46

ఆ॥ అప్పుడొడలు పెరిఁగెనఁట కొంతమందికి
అమ్మవారుపూనెనంట లెస్స
యంత్రహారణమైనయక్కారణంబునఁ
దొలఁగెసత్తయనుచుఁ బలికిరంట 47

చ॥ నుడియఁగ గ్రామమందు బలుమంది ప్రజల్ కలరాగుణంబునన్
గడగడలాడఁగం దొడఁగి గ్రామణియున్ మునిసీభు కాపులున్
ముడుపులుకట్టి శక్తులకు మ్రొక్కి యొకింతశమించినంతనే
తడయకజాతరల్ సలుపఁ దామొదలొనఁదలంచి యంతటన్ 48

ఉ॥ "మేలొనగూడఁగం బ్రజకు మేమొనరించెదమిప్డు కొల్పులన్
జాలధనంబుకావలెను జాగొనరింపకయుం"డటంచుఁ జం
దాలువసూలుచేసి యొకతక్షకుఁడొడ్డనివచ్చిరప్డు యం
త్రాలనువేయఁగన్ మరలఁ దద్దుఁడొకండును లేకయుండుటన్ 49

ఉ॥ వచ్చినతక్కలాదు నొకవాసరమందట రాజవీధిఁ దో
డ్తెచ్చినవారలై చదురుదీర్చెడిపట్టున నేను నెందుకో
యచ్చటఁబోఁదటస్థమయి యందఱకోరికెఁగూరుచుండియున్
దచ్చరితంబుసర్వమును దాలిమితోడుత నాలకించితిన్ 50

చ॥ అడిగిరి "న్యేమితీసుకొనె"దంచుఁగలాదునినందఱప్పు, డా
తఁడనిగభూములేమొదలు, దానికినొప్పమినూఱులాఱులే
యడిగెను, మాయుదారులకు నయ్యదియున్ భరమై పదింటికే
యొడఁబడ వేఁడి,రప్పుడొకయుక్తియుబల్కఁగఁదోపకుంటి నేన్ 51

మ॥ ఎఱుఁగన్ రామిసిగాదు బ్రాహ్మణ్యమె మహిన్ హెచ్చైనవర్ణంబటం
చెఱుఁగన్ రాసదికాదు తక్షకకులం భేదానికిం దక్కువం

చెఱుకైకూడ మదీయవర్ణజనులం దీరీతి ద్వేషించి యీ
నరుఁ బూజింపఁగనున్న వారి యెడలన్ నానాల్కయే మూఁడెడిన్ 52

ఉ॥ చూపితి వ్యంగ్యపున్ నుడుల సుంతయు నిష్టము లేని భావమున్
నాపలుకుల్ గ్రహింపఁగలనాథుఁడు లేఁడట, నింతకన్న నున్
గోపవిఘూర్ణితాక్షులయి కొట్టుట కేనియు జంకకుండు నా
పాపులలోన నేమియని బైటికి రాఁగలవాఁడ నయ్యెదన్ 53

చ॥ ఇదియును గాక యంత్రములె యీతఁడు స్థాపనఁ జేయునన్నటుల్
పదుగురు నోళ్లనుండియును బల్కఁగఁబడ్డది కాని, యయ్యెడన్
విదితము కాదొకింతయును విగ్రహసంస్థయుఁ జేయునంచు నా
కెద కదియే యెఱుంగఁబడ నేమిన చింతునొ యెట్టులుండునో 54

మ॥ ధరణిన్ వేర్చిరి శాబరాదికము తాంత్రాల్ ద్విజన్మేతరుల్
మెఱయంగూర్చుచు వాని బీజములచే మేలైన యంత్రంబులన్
దిరుగం జొచ్చిరి, కొంతమందిజను లీధిమత్కమంత్రంబులన్
బరమోత్కృష్టతఁ జూచుచుండిరి మహామంత్రాభిజ్ఞాత్మతన్ 55

తే॥ అట్టులేయీతఁ డెవ్వోని యంత్రములను
స్థాపనము జేయు విగ్రహాధఃప్రదేశ
మందటంచును నెంచితి నంతె కాని
య ప్రతిష్ఠకు సిద్ధమౌ నంచెఱుంగ 56

మ॥ "ప్రతిమందీయక యంత్రసంస్థయెటులం బ్రాప్తించు" నంచందురేని ?
క్షితిఁ బెక్కండ్రిటు చేయుచుంట కలదే, సిద్ధాంతమీమాట, "యీ
కృతి శాస్త్రోక్తమ?" యన్న; తత్కుకునకీకృత్యం బదే శాస్త్రసం
తతియందున్నదియో వచింపవలెగా? తత్పృచ్ఛకుల్ ముందుగన్ 57

తే॥ అచటనూ యనుకరణమున నుజుఁడైన
సీతయాహ్వాయుఁ డొక్కింత నీతియుతుఁడు
కక్షయున్నను బండితపక్షపాతి
కానన్నాపైని స్నేహంబుగలిగియుండు 58

క॥ అదికారణముగ నాతనిఁ
గదిసి రహస్యముగ నేను "గమసాలెలక
న్న దొరకకుండిరె, నీవి
య్యదియొప్పితె బ్రాహ్మణుండవయ్యు" నటన్నన్ 59

తే॥ "క్షుద్రజాతులు చను దెంచి రౌద్రముగను
జేయుచుండెడి పశుహింసచేఁ జెలంగు
గ్రామదేవతతో మన కేమి కార్య
మద్ది నీచులు పోయెడి యాలయంబు 60

చ॥ కనుకను నెవ్వఁడేసలుపుఁగాక, తదిష్టము, వాండ్రగోలతో
మనకిపుడేల యంచుఁ గడుమంచిగ నుత్తరమున్ వచించినన్
మనమున నేదితోఁప కటు మౌనముదాల్చితి, నిన్ని హేతువుల్
కనఁబడు నప్డు "కూడ" దని ఖండితవాదము చేయకుంటకున్ 61

తే॥ అంతఁ దప్పించుకొని యెట్లో యచోటునుండి
యివలఁబడఁగల్గి యొక్కింత యెడకు, నాదు
భ్రాతకును మఱికొందఱు బ్రాహ్మణులకుఁ
జెప్పితిని జూచివచ్చిన చిత్రమెల్ల 62

ఉ॥ భ్రాతవచించె నంతపయి బాగుగఁ జర్చయొనర్చి తెల్పుచున్
"సీతయ నమ్రభావమునఁ జేతులు మోడ్చి వచించినంత నే
యాతని మాటనమ్మితివి, యయ్యది పోలునె? గ్రామదేవతల్
మాతలు కారె యెల్లరకు, మాన్యలుగారొకొ బ్రాహ్మణాళికిన్ 63

క॥ కొలుపులలోపల బ్రాహ్మణు
లల పోలేరమ్మగుడికి నరిగి సపర్యల్
సలుపుచునుండుట లెఱుఁగవె
కులహీనులె కొలుతురనుటకున్ భ్రమియంగన్ 64

చ॥ నిశిసమయంబునం జరుగు నీచపుభాగవధాదికంబు, లా
పశువధతోడ నేమిపని బ్రాహ్మణజాతికి, వారలేగుచో
విశదముగానె యుండు, నవివేకులె మామకు లాదినుండి యీ
దృశమగు పూజనంబునకు దేవతసన్నిధి కేగుచుంటకున్ 65

చ॥ కడఁగినదిట్టిమిషప్రకృతికిఁ గమ్మమహాప్రజ, వారికిం దగన్
నుడువఁగలేక త్రొక్కినిటు నూతనపద్ధతి, తానెముందుగా
బుడిబుడిఁగొంచుఁబోవఁడొకొ పూర్వమునందు బజంత్రిమేళపు
గడబిడతోడభోనమును, గాదనిసీతయ యిట్లుచెప్పఁగన్ 66

చ॥ "వల"దని చెప్పిమాత,మదివార్వనిరేన్ గడుమంచిదేయగున్
దెలిపినమీఁదఁగూడఁ దమద్వేషముఁ నీవిధిఁదీర్చికొంటకున్
దలఁచి వినూత్నయంత్రములస్థాపన బత్తునిచేతనే యటుల్
సలుపఁగఁజేసినం గుడులచక్కికిఁబోవుట మానికోఁదగున్ 67

చ॥ కొలుపులు రేపె, భోనములుకొంచుఁ జనంగమదిందలంపనే
నలుకులుముగ్గులున్ సహిత మస్మదగారమునందుఁ జేయ, మీ
పలుకులుఁ నచ్చినన్ నిలుఁడు బ్రాహ్మణులందఱు, నచ్చకుండినన్
వలసినరీతిగం జనఁగవచ్చును, నామతమిద్ది రూఢిగన్" 68

ఆ॥ ఖండితముగ నిట్లుశాసించు మాయన్న
మాప్రసంగ మందఱాలకించి
సంశయములువీడి చనవయ్యె నిండ్లకుఁ
దాము నిశ్లై చేయఁదలచి మదిని 69

ఉ॥ ఒప్పిపదింటికేయచట నుత్తరపుంగ్రియచూచికొంచు నా
గొప్పకలాదుఁ డుండుటయుఁ గూడిరిరాత్రికి బ్రహ్మమాది మా
యప్పలుకొంతమంది,యపు డాయన యెవ్వరొ కొన్నిఘుచ్చటల్
చెప్పుచుఁగూరుచుండుతఱి చేసిరివారొకప్రశ్న మాతనిన్ 70

క॥ "ముందఱమీ ర్చేసెడిపని
యందమదెట్టిదియొ వినఁగ నభిమతమయ్యెన్
సందియమందక చెప్పఁ డ
మందానందంబుగలుగ మాకందఱకున్" 71

ఉ॥ ఈవిధిఁ జేయుప్రశ్నమున కిట్టులనాతఁడిడెంజవాబుదా
నావల, "యంత్రముల్ సలిపి యయ్యవి స్థాపనచేయుమాత్రమే
నావిధియంతకెక్కువగ నాకేదియుం దెలియంగరాదు,మీ
భావమదేమొ,యెందుకనిప్రశ్నముఁ జేసితిరో వచింపుఁడీ" 72

చ॥ అనుటయు వారలిట్లనిరి,"యయ్యదిచాలదుకీర్తి రాకకున్
మనకుల మెట్లొ వృద్ధియగుమార్గమొకండుతటస్థమయ్యెఁ,గా
వున మన మిప్డెపోవలయుఁ బోనెడిపోకడయెల్ల,నందుకై
యొనరుపనౌఁ బ్రతిష్ఠయును,నొప్పఁడు మీరలుకూడదానికిన్ 73

చ॥ ఎది తెలియంగరావలెను, నేరు పరీక్షయొనర్చువారునిన్
జదివియెదో యొకండు వరుసన్ మునుభూమిసురప్రతిష్ఠయం
దెదియెదియాచరించిరొ యదేయొనరింపఁ బ్రతిష్ఠకాదొకో
పనుగురముల్ సహాయముగవర్తిల నేమిభయంబు నీకిఁకన్ 74

క॥ వెనుకటిసంప్రోక్షణమే
మనచేనొనరింపనున్న మధ్య నెవండో
యనఘుండుపుల్లవేసెను
బొనరింపఁగఁ జేసిరంత భూమిసురునిచేన్ 75

తే॥ వారువేసినయాత్ర మేటిరుగాను
మనయదృష్టమువలననే మాయమయ్యె
పిలిచిరీసారిమననె,యిప్డెకద మనదు
నాటసాఁగించుకొనుటకు నవసరంబు 76

క॥ "ఇల మేమె బ్రాహ్మణుల"మని
బలిమిన్ వాదించి భంగపఱతురుగానన్
సలిపి ప్రతిష్ఠాకృత్యము
తలవంపులు చేయవలయుఁ దద్విప్రులకున్" 77

ఆ॥ ఇటులనూఱిపోసి యేమేమొ, చివరకు
మెడలువిఱిచి యెట్లొ యొడఁబడంగఁ
జేసిరపుడు రాత్రి చెఱిసగమగువేళ
కల్పవిద్యఁడైన యక్కలాదు 78

ఉ॥ చేసి తదాలయంబునకుఁ జేరిచినూతసినర్ధరాత్రియే
బాసటగన్ మెలంగ నటుపైని బురశ్చరణాదికం బెదో
చేసెడివానిచందమునఁ జే రుదురాకలపేరుఁబూస యూ
పూసలుద్రిప్పికొంచు రవిపొడ్చుడిదాఁకవసించె నాతఁడున్ 79

ఉ॥ “సత్తెలింగి శోభయను బాలకయున్నదియమ్మవారు, బల్
వేత్తయితండు, గాన సలిపించుటబాగు పునఃప్రతిష్ఠ,, యం
చత్తఱి మాదుసంవసథమందలి యాకమసాలెలేగి యా
పెత్తనగాండ్రతోనుడువఁ బ్రీతిస“మంచి”దటంచుఁబల్కుడున్ 80
తే॥ వెళ్లియచ్చటినుండివే విగ్రహములఁ
బెద్దబావిజలంబులోఁ బెట్టిసరిగఁ
దిరుగఁజొచ్చిరి యందఱుకెలుకగాఁగ
నూరనాయాయికార్యంబు లొనరుచుటకు 81
చ॥ సకలజనుల్ ప్రబుద్ధులయి సాఁగిరి వీధుల సంచరింపఁగన్
బ్రకటితమయ్యె గ్రామమున బాగుగ“నౌను ప్రతిష్ఠ”యంచు,సం
చకితమనస్కులై ద్విజు లసమ్మతిఁజాటిరి నాల్గువైపులన్
వికటముగం బ్రసంగములు వేమఱుసల్పిరి కాఁపులెల్లెడన్॥ 82
క॥ ఈమాదిరినుండునెడన్
ధీమంతులుకొంతమంది తేలి మదీయ
గ్రామసభాపతియగు నా
రామయధామంబు ముందరం గూడిరొగిన్ 83
ఉ॥ ఆయెడఁ బెద్దకాఁపునకు నాగమనంబుతటస్థమైన నా
ధీయుతుఁగాంచియిట్లనియె దిట్ట మదీయసహాయుఁ డుండు“నీ
వే యిటుసల్పఁబూనితొకొ యెవ్వఁడొ యల్పుఁడుచేయఁదగ్గ ...
హేయపుఁగార్యమున్ వినిన నేమనియందురు నీమబాదుగుల్ 84
సీ॥ బ్రాహ్మణసంతృప్తి బహురీతిఁగావించి
సన్నుతుల్ గాంచె నిన్గన్నతండ్రి
బ్రాహ్మణుం బొడఁగన్న భక్తివిశ్వాసముల్
దద్దఁజూపించె నీపెద్దతండ్రి
బ్రాహ్మణముఖముగా బహుపురాణంబులఁ
దావినె నీపెదతండ్రికొడుకు
బ్రాహ్మణుచే నడ్డఁబడి యథాశక్తిపై
నిచ్చెడివాఁడవే యీవుకూడ

అట్టినీకిప్పు డేలొకో యకటయిట్లు
బ్రాహ్మణద్వేషమేర్పడె బహుళముగను
గాకయుండిన నీరీతిగం గలాదు
చేఁ బ్రతిష్ఠలుచేయింప సిద్ధమగుదె ? 85
తే॥ భువి ద్విజాతులతర్వాతఁ బూజ్యమైన
కమ్మవంగడమున జన్మగాంచినావు
ఊరిలోఁ బెద్దకాఁపువైయుండినావు
కానికార్యముచేయింపఁ గడఁగినావు 86
క॥ మాకున్ మీకున్ బార్టీ
యేకాలమునుండియొ కల,దిందులకై మీ
రీ కమసాలెలచేతన్
బీకింతురె? ద్విజులునిల్పఁబెట్టిన ప్రతిమల్ 87
ఉ॥ కమ్మలులేరొకో యెచటఁ? గత్తులులేవొకొ బ్రాహ్మణాళితో
సమ్మతిచేయుచుండిరొకొ సల్పఁగ నిట్టివినింద్యకార్యముల్
కమ్మకులానకంతటికిఁ గట్టితిరీరపకీర్తి, కమ్మలే
కిమ్మననీరుమి న్నెచటికిఁజనినం గనుఁ డింకమీఁదటన్ 88
ఆ॥ బ్రాహ్మణులకుమీకుఁ బగయున్న వ్యవహార
సరణిలోనఁ జూపఁజనునుగాని
బ్రహ్మకర్మనిట్లు పరులచేఁ జేయింప
బ్రాహ్మణులు జయింపఁబడిరియొక్కొ 89
క॥ మనధర్మశాస్త్రమునకీ
పనికూడనిదగుటటుండఁ బ్రభుశాసనమున్
గనుగొనినంగూడనిదే
యనుమానమువలదు “నేర”మనుటకు నింకన్ 90
క॥ ఉండినకర్మంబుండఁగ
వెండియుపాకర్మమొందు వెంటఁబడెదున్
గొండొకవడి యోచించుకొ
నుండందఱుఁగూడి యొకట, నుడివితిఁగానన్” 91

క॥ అనవుడు "మావాండ్రతనిన్
గొనివచ్చి మతేదో మిడుకుకొనుచున్నా"రం
చనుచును నటనుండక యింకఁ
జనియెన్ మెలమెల్లనతఁడు స్వస్థలమునకున్ 92

ఉ॥ నాకగపడ్డవారలకు "నాయుముకా,,దని యెంత చెప్పినన్
జేకొన కమ్మరుదూర్తులను "శిల్పి ప్రతిష్ఠయొకర్ప నర్హుఁ,,డం
చాకమసాలెవర్ణమునె యాదృతినై నుతియింపఁబూని య
స్తోకవితండవాదములతో నెదిరింపఁగఁబూని రయ్యెడన్ 93

చ॥ అచట జలాధివాసమఁట, యంత నెదో యధివాసమంట, యా
కుచరితు లాచరించుచును గుంపయియుండిరి, రంగవల్లికల్
రచితములై యెసంగె గృహరాజములందును, బిండివంటలున్
బచనముసేయఁగాఁబడియెఁ బల్వురయిండ్ల నివేదనార్థమై 94

ఉ॥ భోనములిచ్చివచ్చుటకు భూసురులేరుఁ దలంపరైరి, యా
ప్రానికఁజూచి వైశ్యులును బో విరమించిరి, "వీరలేరునున్
భోనపుడెట్టులన్ మనము పోవుద"మంచు విశంకితాత్ములై
మానిరి తాముకూడ నెటో మాకరణాల్ భయమంది యాంతకున్

ఉ॥ మానినవారుమావలెను మానియెయుండక యిండ్లవెల్పులన్
లోన నలంకరించి పెసలున్ మినుముల్ ఘృతముఖ్యవస్తువుల్
దేనియమించి యప్పము లుదీర్ణముగన్ సలిపించుచుండి, రే
రే నరుదేరరంచు మదినెంతయు సంశయమందకుండఁగన్ 96

క॥ ఆతఁడెఁ*గరణముశిష్యుఁడు
సీతారామయగృహంబు చెంతకు మరలన్

* అస్మద్విరచిత చెన్నకృష్ణచారిత్రము 8 దవపద్యము.

సీ॥ అకలంకహృదయుండు సకలగుణాభిరాముఁడు వెంకటప్పందు మొదటివాఁడు
కరణికమొనరించి ఘనుఁడునాఁబడిమించురంగయాఖ్యుండు తర్వాతవాఁడు
వ్రాఁతపూఁతలలోన ఖ్యాతుఁడౌనరసింహరావగుఁ దదనంతరంబువాఁడు
నాలవవాఁడు సంచాలితశత్రుహృత్స్థలుఁడు సీతారామసచివవరుఁడు
బలమునందల భీమునిపాటివాఁగఁ, జెలఁగు చినవెంకటప్పయ్య చిన్నవాఁడు
గాఁగఁ దనయుల నేవురఁ గరముప్రీతి, సాఁకెనీ చెన్నకృష్ణయ్య జానపాట

బోతినినే నాతనిమది
యేతీరుననున్న యదియొ యిప్పుడటంచున్ 97

తే॥ పోయికూర్చుండి యొక్కింత, యాయుదారు
కడకునరుదెంచిపోయెడిఘనులనెల్లఁ
బిలిచి "యగసాలెయడుగు లేకొలువ్రఁడింక"
ననుచు నేమేమొ యాక్షేపమాచరింప 98

ఉ॥ సారెకు స్వర్ణకారజనసంస్తవముంబొనరింపఁబూని య
వ్వారలపక్షమూనినటు వారికిదోఁచెడిలాగు, వారినే
కేరడమాడినట్లు మదికిం బొడఁగట్టెడిలాగునాకు, నీ
తీరునసీతయాహ్వయుఁడు ధీరతమైఁ జరియించె నయ్యెడన్ 99

ఉ॥ "భూసురులేగనప్పు డటుపోయినఁ బిమ్మట వారు యుష్మదా
వాసపుఁగార్యముల్ జరుపవత్తురె"యం చెవరేని ప్రశ్నమున్
జేసిన సీతయాహ్వయుఁడు చెప్పినదుత్తరమేదో దేవతా
భ్యాసముఁ జేరువాసివలె నయ్యయి చేతలఁ దానటించెఁగా 100

క॥ రూఢిగ మాయూర్కరణాల్
గాఢముగన్ మందలింపఁగడఁగక యీదృక్
ప్రౌఢిమగలవారగుటనె
మూఢజనుల్ గలముతాకు మొనగాండ్రగుటల్ 101

క॥ వారలననువర్తింపక
యేరీతినోయుండు నెడల నేగుదు రవలన్
వారే లేకుండినఁ దమ
నేరుపొకింతయును సాఁగనేరద యూరన్ 102

ఉ॥ అక్కడఁ బెద్దబావిదరి నందఱుఁగూడి సువర్ణఘాతకుల్
చక్కనివిగ్రహంబులకుఁ జందనకుంకమసారభాదులన్
మిక్కిలిపూసి యొజ్జనగు మేల్వసనంబులుకట్టి బండిపైఁ
బెక్కురుపట్టి పెట్టి యటఁ బెద్దలుకొందఱు కూరుచుండియున్

ఉ॥ "బాగుగనున్నదిప్పు"డని పల్మరుపొంగుచునాత్మలందు నూ
రేగఁగఁదీయునప్పటికి హేళి యనిష్టతఁ జండుఁడయ్యెనో

నాఁగ ఖమధ్యఁ జేరి కిరణంబుల తైక్ష్ణ్యము నెల్లఁ జూపఁగన్
సాఁగెను, కాల్యకృత్యములు సల్పి భుజింపఁగ లేచి రగ్రజుల్ 104

మ॥ బహువాద్యంబులు మ్రోయ దిక్కుల ద్రువన్ బాజారు బాజారునన్
గృహముల్ గల్గినచోట నెల్ల నిలువం బెట్టించుచుం బాడి భూ
ద్రహితార్థంబుగ నృత్యముల్ సలుపుచున్ గ్రామంబునందంతటన్
బ్రహరార్థంబు చరించి రుత్సవముతో బత్తుల్ ప్రమోదంబునన్।

చ॥ "పరిభవకారి యాతనిది బ్రాహ్మణజాతిక" టంచు నెంచి యే
జరిపిరి నారలా మహము, సత్యము గానది మాదుజాతికిన్
బరిభవకారి యేయగుచుఁ బాగుగ నుత్సవవేళ వీధికిన్
మురియుచు రాగ లజ్జయయి మూలలయందె వసింపఁగాఁబడెన్ ॥106

ఉ॥ భాసురకీర్తియైన యొక పాటివకీలు మదీయ బాంధవుం
డాసమయాన వచ్చుటయు నాతనిఁ గూడి మదగ్రజుండు నేఁ
జేసితిమప్డు భోజనము, చేసెడిపట్టున నార్యకర్ణసం
త్రాసకరంబులైన పలుతప్పెటచప్పుడు లాలకించుచున్॥ 107

ఉ॥ "ఎక్కడిదింత పాడురొద?" యిట్టులఁ దప్పెట బ్రద్దలయ్యెనున్?
దిక్కులు పిక్కటిల్లగ నుదీర్ణమనుష్యగళస్వనంబులున్
మిక్కిలియౌచునున్నయవి మీనిలయంబుల పజ్జనే మఱిం
తెక్కువ సే" యటంచు నతఁ డీవిధిఁ బ్రశ్నము సేయ మమ్ములన్।

ఉ॥ ఉన్న చరిత్రమంతయును నొయ్యనఁ జెప్పినవారమైతిమే
మన్నుడువుల్ వినంబడినయంతనె యాతఁడు విస్మితాత్ముఁడై
"మొన్న దుఁజూడ మిట్టిపని, యియ్యది మొంతయొ గొప్పతప్పు, మీర్
క్రన్నన నేగి చార్జియిడఁ గార్యము సర్వము చక్కనయ్యెడున్"॥ 109

క॥ అని యేమేమో సంగతు
లనుకూలముగన్ వచింప నందఱమున్ భో
జనముం జేసితి, మంతటఁ
జని హూరేగించుకొనుచుఁ జయ్యన బత్తుల్॥ 110

మ॥ చనిపోలేరమ పాతపాటమలకున్ సంప్రోక్షణంబన్న పే
ర నమాంగల్యపుఁ గృత్యముల్ సలిపి యూరం దార ప్రఖ్యాతినిన్
గొనఁగం జాలిరి, యంత బోనములనుం గొంపోవఁగన్ వేళగా
గనరారందుకు ముందుకేన్ ద్విజుల నొక్కండేని, కోమట్లనున్॥111

చ॥ వరకులజాతులైన యొక బ్రాహ్మణవైశ్యులు దప్ప భక్తిమై
నరిగిరి చాలమంది వృషలాదులు లోకులొక్కరు బోనమూని, మా
కరణముగారు "వత్తు" మని కాఁపుల సంతసపెట్టి పెట్టి కు
మ్మరికిఁ జేఁదండులమ్ములొక మానెఁడొ తవ్వెఁడో నండి పెట్టఁగన్॥

క॥ ఈవిధిఁ గమసాలెలచేఁ గావింపంబడఁ బ్రతిష్ఠ గష్టంబయ్యెన్
భూవిబుధులకందఱకున్ బోపిల్గాకుంట శక్తిపూజనమునకున్॥113

చ॥ తదుపరి నర్సరాట్పురికిఁ దానొక రెండుదినంబులేగు పై
నెదియొ స్వకార్యముండి చని యిచ్చటి ప్లీడరు చెప్పినట్టి య
య్యది మది నమ్మఁజాలకయ యచ్చటి పెద్దవకీలు మ్రోల నే
తుదవఱకున్ మదగ్రజుఁడు తుందునకంతయు విప్పి చెప్పినన్॥ 114

చ॥ "నిజముగనిద్ది పెద్దదగు నేరమె, మీ యధికారియుండరన్
విజయము కాదు మీ, కతఁడు వేలకు వేల్తినును, మీదు శాత్రవ
ప్రజ బలవంతమైనయది, పాఱఁగవై ఛెద రెన్నియైనన్
గజిబిజియై చనుం దుదకుఁ గార్యము మీయది వెంకటప్పయా! ॥ 115

క॥ అందున నే మేమందఱ మొందేన్ గురిజాల ప్రక్కకేగక యూటల్
వందలు వదలంగల వరిబృందమునకు మీరు చార్జిపెట్టిన యెడలన్"॥

a సీ॥ విద్వత్కవీణ్ముఖవివిధార్యసన్మాన
కరణసంపాదితఘనయశుండు

---

a తిరుపతి వెంకటేశ్వరుల గుంటూరుసీమ ఉత్తరరంగము

క॥ ఊరుకీర్తి నరసరాట్పురవరవాసుఁడు పంగనామవంశ్యుఁడు సుగుణో
ద్ధురుఁడు నరసింగరావప్పారమునకున్ మమ్మును స్వయముగఁ దాఁ బిలిచెన్ 118

అన్నవస్త్రప్రదానాద్యాదృతానేక
బాడబవిద్యార్థిబాలకుండు
ఇంగ్లీషువారు నెంతే మెచ్చ మాట్లాడు
హూణభాషాప్రౌఢి నొప్పుజాణ
వాదవైదుషి నెంతవ్యవహారమైనను
గెలిపింపఁజాలిన బలువకీలు
గీ॥ పంగనామాల శ్రీ నరసింగరావు
తత్త్వమీరీతినుడువ మద్భ్రాతియంతఁ
"జూఁత" మనియనుకొంచు స్వచేతమందు
పచ్చిమాగ్రామమున కొకవారమునకు॥ 117
తే॥ వచ్చి ప్లీడరునుడివినవార్తయెల్ల
నాకువినిపించి తా మున్న నేకములగు
వ్యాజ్యములలోనఁ దిరిగినవాఁడగుటను
"బూర్వపుంబగదీర్చికోఁబూనె" ననుచు॥
చ॥ తలఁచి విమర్శకుం డెదియొదారికి లాగఁగలాఁడటంచు నా
వలనని చార్జిచర్య జరుపంబడు టుత్తమమన్న భావము
న్దెలుపుట యేవిలంబముగ నేనును దానికిసిద్ధమైతి, నీ
సలిపినయట్టిపాడుపని సహ్యముగామిని నంతరాత్మకున్॥ 118
క॥ ఇరువురముం గురిజాలకు। మఱుదినమున వెళ్ల నచట మాట్లాడుటకే
సరియైనయట్టిప్లీడరు। కఱవై పని సుంత యేని కాకుండుటయున్॥

శా॥ "ఊరేగింపొనరించి తెచ్చితిమి మీమోమ్మహో యనన్, నేఁడు నిం
పారంబం పెదమల్లె" యంచు నరసింహారావులోనైన యా
ధీరుల్ పల్కఁ దొడంగి రెట్లొ యలసద్ధీమంతులన్ మాన్చి కా
ర్యారంభంబునఁజేసి యేగితిమి మేమానాఁడు గుంటూరికిన్॥ 119

ఆ॥ వె॥ జానపాటమాకుఁ "జార్జినినిం"డంచు
నాదియంద చెప్పి యరిగినతఁడు
లావరి చిలుకూరు లక్ష్మినారాయణ
దాచెపలివసింపఁ దడయకరిగి॥ 120
క॥ వ్రాయించినరిగఁజార్జి। యాయన ద్వారమున వెళ్ళి యయ్యదిదాఖల్
చేయఁగ నెంచిన రాసీ। డాయెనునధికారియతనినంతికమునకున్॥ 121
సీ॥ ఏదియోయొకనెపంబిడి త్రోసివేయక
తిన్నగాఁజార్జినిదీసికొనఁడు
ప్రైవేటుప్లీడర్లుపట్టువకాల్తులన్
స్థిరబుద్ధి దాఖలుచేసికొనఁడు
దండిప్లీడరు నేని దాలత్యపెట్టక
క్రాసుచేసినను షుల్ వ్రాసికొనఁడు
కోర్టునకరుదెంచు పార్టీలనెల్లరం
బ్రువ్వఁదిట్టగ నోరుమూసికొనఁడు
గీ॥ ఇన్నికళలుగలిగియున్న మేజస్ట్రేటు
పల్లెనాటిజనుల భాగ్యగరిమ
రాఁ దటస్థమయి బిరానట్రాన్స్ఫరు గాక
యొక్కనాలుగేఁడు లుండనయ్యె॥ 122
మ॥ అపుడేయొక్కటి కోర్టులేనిదినమై యందందు వెళ్ళించి యా
విపరీతాత్మునిదృష్టియందుఁబడఁగన్ "వీల్గాదుపో"మ్మంచు చేదో
నెపముం బెట్టిమరల్చె నొండహమునన్, నేనంతమర్నాఁడుపో
యిపుడన్ ముందర నేదియో నెదకెగా యేమందునాదోసమున్॥ 123
క॥ వెదకి యెదియేటొ చెప్పఁగ। వదియుదినేదిద్దికొనుచు నాచార్జిన్
దుద కెట్లొ పెట్టఁగలిగితి। వదల కతనికన్న మొండివాఁడనగుటచే॥

చ॥ అదియదియన్నియుంగలిసి యయ్యెనుఛార్జియొసంగునాటికిన్
బదియయిదుందినంబులిటు, పల్వురెఱింగినకొట్టుతిట్టువం
టిది యిది కాకయుండుటను నిల్కడయయ్యెనునింతకాలముల్,
దూదకిది యొక్కహేతువయి తోడ్పడెమాయధికారిగారికిన్॥ 125
చ॥ అయియయియన్నియుం దుదకు వ్యర్థమయయ్యెనుచార్జి, యేమనన్
స్వయముగనే విమర్శనముసల్పక యాతఁడు పిడ్గురేలకున్
రయముగఁజేసెఁదారిఫరు "రమ్మటన్యాయముకల్గకున్న నే
న యిదివిమర్శచేతు"ననినాదగుకన్నులనీళ్లు తుడ్చుచున్॥ 126
ఉ॥ పోయితినంతనేమగునొ పూన్కియటంచును, పిడ్గురాళ్లలో
నాయకుఁగప్పుస్టేసనున నాయఁడుగారొకరుండ్రఁ గమ్మమా
నాయనలేగిపిల్పుటయు న్యాయము తేల్చుటకేగుదెంచెఁదా
నాయనగారు, ప్రప్రథమ మయ్యెనుగోష్ఠియొకండు వారికిన్॥ 127
క॥ కృపలేక తఱిగికోళ్ళన్
గపటాత్మత మెసవి త్రావి కల్లున్ సారాయ్
త్రపవిడిమాయుర్కమ్మలు
కుపథమునందిరుగుచుంద్రుగోష్ఠియటంచున్॥
క॥ ఆగోష్ఠులకనుకూలురు। రాగనె యాపహ్నాతిసలిపి రయమునదమకున్
లోఁగొన్నిమొదరెంతటియు। ద్యోగినినేన్ న్యాయమెట్టులుండెడినింకన్॥
ఉ॥ కేసువిమర్శకుంగడఁగి క్రిందికివీఁదికిఁజేసి స్టేషనా
ఫీసరుగారుపోవుటయుఁ బెట్టితినేను బిటీషనొండు "పి
ర్యాసిరిన్యాయమార్గమును గ్రమ్మఱ సొంతగ మీర్విమర్శకున్
దీసికొనుఁ"డటంచుఁ బయిధీరునకున్ మదిఁ దత్తరంబునన్॥ 130
తే॥ ఆపిటీషనుజూచి ధర్మాధికారి
యప్పుడిడి పైలులో "నింకదప్ప"దనుచు

ముందుగా న్యాయపక్షమేపూని కేసు
చాలవఱకువిచారించి చార్జిచేసె 131
క॥ "పండితుఁడవీవు, నీసరి
దండిమగల్ లేరుచూడఁ దక్షులలో"నం
చొండొక స్తోత్రముచేయుచు
నుండంగన్ మొదలువెట్టె నొక్కొక్కయెడన్ 132
క॥ నాదియు బ్రాహ్మణవర్ణమె
యేదీ దేల్పంగవలయు నిందె"యటంచున్
నాదగుపక్షముఁబూనిన
మాదిరిమాట్లాడె మధ్యమధ్యను నాతోన్ 133
చ॥ ఇదిసకలంబు ముద్దయిలకెక్కువభీతిజనించి యేగియో
కుదురుచుకోఁ బ్రయత్నపడుకోసముగాని కనంగ నాదుపై
నొధవుకృపావిశేషముయియుండదు, వంచకులిట్టిలేకదా
మెదలుట లోకమందుఁ దమమిత్రతఁజూపుచుఁ గొన్నిఘస్రముల్
ఉ॥ ముద్దయిలందఱుం దమది మూర్ఖత సుంతయుఁ గాదటంచు మే
మద్దెసనుంశిక్షూడఁ దమయాపనికిష్ఠులమైతిమంచు నీ
విద్దె కలాదులున్ సలుప వేమఱుచూచుచునుంటిమంచుఁ దా
మొద్దియొచెప్పికొంచు నపు డిందుకుఁదెచ్చిరి కొంతసాక్ష్యమున్ 135
క॥ క్షమసాలెలుకొందఱు సా। క్ష్యము చెప్పిరి వారికద్ది క్రమముగఁగా క
క్రమముగవచ్చిరికొందఱు। కమసాలెలపక్షమూని గ్రామణిముఖ్యుల్
చ॥ ధరణిసురుండుతానగుచుఁ దక్షకవర్ణజు లప్పొతిష్ఠలన్
జరుపుటకున్ సహాయమును జాలనొనర్చినయట్టిప్రౌఢు మా
కరణముగారి ముద్దయినిగానట్టఁజేర్చుట యుక్తమైనన్
భారపడివిడ్చితిం దుదకు బోనముదాఁ గొనిపోఁడటన్నధీన్ 137

చ॥ విడిచిననాకుఁ బాచితము వెంటనెచేసె, నదెద్దియంచనన్
వడివడిసాక్ష్యముల్ నుడువవచ్చెను బంధులఁగూడి "నీకునీ
నడవడికూడ"దంచును ఘనంబుగ నెందఱుబోధచేసినన్
విడువఁడు తానుబట్టిన విసిందృపుఁబట్టుదలన్ మనంబునన్ 138

క॥ "మునిసీభుల్ ముద్దయిగా
నొనరించితిరీరు కానసుప్పితి సాక్ష్యం
బున"కనుచును నేమేమో
యనుకూలతనన్నుఁగూర్చి యతఁడువచించెన్ 139

ఉ॥ ఇద్దఱిదొక్కగ్రామమయి యెవ్వియొవైరగములుంటఁ జేసి యా
కొద్దిపనింబొనర్చుటకుఁ గోర్టునకెక్కెను నీతఁడిట్టులన్
బెద్దమనుష్యుఁ డుత్తముఁడు వేత్తయుఁ దంగెడ వీరయాహ్వయుం
డద్దిర సాక్ష్యముంబలుక నాయనకుల్ మనసెట్టులొప్పెనో 140

ఉ॥ ఉత్తరసాక్ష్యమందుఁ దమకున్నయపాండితిఁజూపి యెవ్వియో
బత్తులు వాదముల్ సలుప "బాగుగలేదిది"యంచు నెంతయో
మొత్తుకొనంగనే నపుడు మోసముచేసెను "గోర్టుపక్షమై
యెత్తురు ప్రాజ్ఞులొక్క"రనిపల్కులు నాయధికారిచెప్పుచున్ 141

క॥ శ్రీనాభివంశపంకజ। భానుండగు రామమూర్తిపంతులుగారిన్
నేనందుఁ గోరసాక్ష్యము।"నానధికవ్యయముకోర్టు"కనియుడిగించెన్

తే॥ అందుపైనేను దాడెపల్యంజనేయ
శాస్త్రిగారినిగోరిన సమ్మతింపఁ
కెవరొవత్తురువత్తురం చెన్నొదినము
లచటఁ బడవేసియుంచె మ మ్మకటయతఁడు 143

ఉ॥ బాగుగనేర్చి హూణకలఁ బండితులైసురభాష నున్నతో
ద్యోగముసేయుచుండిన మహాహాన్నతులేయరుదేర సాక్షులై

సాఁగదు స్వప్రతాపమని సాకునెదొకలిపించి వారిదా
యాగమనంబునొప్పకయ యాతఁడు దుష్పథముల్ విధించెఁగా 144

చ॥ గడపఁగనేమొచెప్పుచును గాలమునీవిధి ముద్దయిల్ భయం
పడి పదిమందిగూడి పలుపాట్లకులోనయి వర్తమానముల్
నడిపిరి యయ్యగారికిఁ, గనంబడెనెద్దియొలాభ, మందుపై
విడుదలచేసెనందఱిని వేగమ కేసును గొట్టివేయుచున్ 145

ఉ॥ "మీకరణాలెచేసిరిసుమీ యిటు బ్రాహ్మణులయ్యుఁదాము, నే
నేకరణిన్ విధింతునిఁక నియ్యది నీకుహితంబుగాను, కై
కోకిదియాత్మలోన సివిలుకోర్టున కేగినఁ గల్గు న్యాయ"మం
చాకులపాటునన్ మరలనాదృతిచూపియె పంపెనాపయిన్ 146

---

a ముద్దయిలు

I. వోలేటి లక్ష్మయ్య
II. నందిగామ కాశీపతి
III. సిరిపురపు భిక్షాపతి
IV. నందిగామ చినబ్రహ్మయ్య
V. జొజ్జూరి మల్లయ్య
VI. వున్నము చినవీరయ్య
VII. వున్నం చంద్రయ్య
VIII. బొగ్గవరపు శేషయ్య
IX. కాటూరు నారాయుడు
X కూరపాటి లచ్చన్న

ఫిర్యాదితరఫు సాక్షులు.

1. జానపాటి పట్టాభిరామశాస్త్రి
2. ముదిగొండ భద్రయ్య
3. జానపాటి రామయ్య
4. జానపాటి అచ్యుతరామయ్య.
5. నందా నరసింహము
6. రాంపల్లి మహాదేవశాస్త్రి
7. పట్టెల వీరాస్వామి

ముద్దయితరఫు సాక్షులు.

1. జానపాటి రంగయ్య
2. జానపాటి జానికిరామయ్య
3. ఏలూరు సర్వయ్య
4. వెల్లటూరు శేషావధానులు
5. సిరికొండ దశరథయ్య
6. తంగెడ వీరయ్య
7. వంటల వెంకయ్య

ఆ॥ *a* యాజనాధికారమగసాలె జాతికిఁ
"గలదు లేద"టంచు గట్టిచేయఁ
గాద యిది మదీయకార్యంబు కావునఁ
దద్విమర్శచేయఁ దలఁపలేదు" 147

క॥ అని యే మొఱ్ఱవాసి వెంటనె। కనఁబఱచెదనదు తెలివి"కమసాలెలకీ
పనియందర్హతకల"దని।"యనిరెవరో సాక్షు"లనుచు,హా యేమందున్

తే॥ చాలచోట్లఁ బ్రతిష్ఠలఁ జలిపిరంట
కాని మాదినపాటిలోఁ గరణమయ్య
యొకఁడు తేలెను సాక్షియై యుర్విపైకి
నదిశిలాక్షరమయ్యె ధర్మాధిపతికి॥ 149

ఉ॥ *b* మాదినపాటి బ్రాహ్మణులు మాదిప్రతిష్ఠకు నొప్పికొంచుఁ దా
మా దెసకేగి బోనములనర్పణ జేసిరటన్న దెంతయున్
గాదు నిజంబు,వీరయయు గ్రామణితమ్ముఁడు సీతయాఖ్యచే
శాఘితుఁడై యటుల్ పలికెఁ బాపము బంధుజనప్రియంబుగన్ ।150

---

a పై కేసుయొక్క తీర్పు. ఇంగ్లీషుకు సరియైన తెనుఁగు

(15) సివిల్ కోర్టుయొక్క యధికారములోవుండు పార్టీలహక్కును స్థిరపరచుటయను నది యీకోర్టువారివిధికాదు, కావున నాయంశమును విచారించఁదలఁపలేదు.

(17) 4-5-6-7 ముద్దయితరఫుసాక్షులవల్లఁ గమసాలెలు ప్రతిష్ఠలుచేయుటకష్టాలని యుఁ జాలగ్రామములలోను దాచెపల్లిమాదినపాడు గ్రామములలోనుజేయించిర నియుఁ దెలియవచ్చుచున్నది. అంగులో మాదినపాడుగ్రామములోఁ గొలదికాలములో జరిగినట్లు తెలియుచున్నది.

b తంగెడ వీరయ్య సాక్ష్యము.

ఇప్పటికి 10 సంవత్సరాలక్రిందట నాగ్రామములోవుండె మాదెమ్మ దేవతను నా గ్రామములోని యావత్తుమంది పెద్దఅగ్రహారంకాపరస్తుడయిన వకవిశ్వబ్రాహ్మణివల్ల ప్రతిష్టచేయించినారు సదరుదేవతకు బ్రాహ్మణులు బోనముయిస్తారు......బ్రాహ్మణులుకూడా విశ్వబ్రాహ్మణులవల్ల ప్రతిష్టచేయుటకు యిష్టపడినారు......ప్రతిష్టకాలమందు బ్రాహ్మణులుకూడా వచ్చియుండిరి...జానపాడుకరణం గంగయ్య నాకు బంధువుకాడు......

చ॥ తమకును మాకును గలుగు దారుణపుం బగ మాదుగ్రామణుల్
క్రిమకలిగించ్రుతుగాక కడుసాక్ష్యముపల్కఁగ,నింతమాత్రనే
విమనస్కుఁడై యిటుల్ పలుకు వీరయయోగ్యత యేమనన్వలెన్
దమకరణాలెపల్కె "రిదితే"ప్పని యెందఱో నిందసేయుచున్ 151

క॥ తనపితనుడియన్న"తముకా"దనుసుందరరామయాఖ్యుఁడను నేమో కా
తనకున్ మాకరణాలకు ఘనబంధుతయుండియుంట కల్లయటంచున్

* క॥ మాదినపాటిద్విజాతులు
మాదమసంప్రోక్షణంబుమాటె యెఱుఁగర్
"కాదెఱుగుదు" రనియే యనుఁ
డా దేవతగొల్వరంట యవ్వారెపుడేన్ 153

క॥ పెదయగ్రహారమందఁట
చదివినకమసాలెయంట సంప్రోక్షణమున్
గుదురుగఁ జేయించునఁట
య్యది యెంతయథార్థమగునొ యరయుఁడు ప్రాజ్ఞుల్! 154

క॥ ఉన్నవి నలుబదికొంపలు
ఎన్నడునట బత్తులుండు టెఱుఁగర యెవరే

---

*బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారి దివ్యసముఖమునకు,

విన్నపములు పల్లిలక్ష్మీనారాయణ కృతనమస్కారపూర్వకముగా వ్రాయు చున్నది.

అయ్యా! నాకు 50 సంవత్సరములవయస్సు వున్నది. నేనెరిగినతర్వాత మాగ్రామములో ఏదేవతనుగాని కమసాలచే ప్రతిష్టచేయించబడియుండలేదు. మాగ్రామములోమాదమ్మ యనునొక దేవత వున్నమాట వాస్తవము.ఆదేవతను కొలుపులలోగాని యితరసమయములలోగాని శూద్రులు బోనములుచెల్లించి కొలుచుటయె తప్ప బ్రాహ్మణులు కొలుచుట ఎన్నడును లేదు. బ్రాహ్మణులు తమయిండ్లలో తామె దేవతపేరుజెప్పి నైవేద్యములు పెట్టుకుందురు. ఇంతేసంగతులు, చిత్తగించవలయును.

పల్లి లక్ష్మీనారాయణ వ్రాలు.

నెన్నికగన్నకలాదునె
క్రన్ననవీరయ్యగారు కల్పించిరిగా

ఉ॥ వీరయగారికింజతగ వెంకయగారొకరేగుదెంచె "మా
యూర నెదో ప్రతిష్ఠ యయియుండెను బత్తులనుండి" యంచు, నా
పేరవరేని నెప్పుడును విన్నది కన్నదికూడఁగాదు, మా
వారికినెట్టులో దొరకె, వాసిగడించె వచించిసాక్ష్యముల్ 156

* ఉ॥ దాచెపలిం బ్రసిద్ధుఁడుకదా యరయంగను బిచ్చిరెడ్డితాఁ
జూచిన నింకనుంగలరు సుపౌత్రులెందఱొ, యిందఱుండ నే

---

* దాచేపల్లి పురవర్ణన.

చ॥ వరదాచేపలివంశ నాయక మహావారాశికిన్ నిండుచం
దురుఁడో వెంకటసుబ్బయాఖ్యుఁ డెపుడుం దోట్పాటుగానుండఁగాఁ
బరభీముండగు పేరిరెడ్డి యెదుటన్ భాసిల్లఁ గోలాకులాం
బురుహాదిత్యుఁడు పిచ్చిరెడ్డి నిరతంబున్ సల్పు దీనన్ సభన్॥ 66

క॥ వేంకటసుబ్బయమంత్రిఁ గ। శంకరహితుఁబొగడ నేను లావరినటవే...... 67

ఉ॥సంకటమొందునప్పుడును...పంకవిదగ్ధదేహులనుబాయకయుండిమెలంగునప్పుడున్
బొంకకయుండునీతఁడు......... 68

క॥ సత్యహరిశ్చంద్రుండని। నిత్యముబుధవర్యులెన్న నేర్పరియగుచున్
బ్రాత్యుల కతిదూరుండై। కృత్యము సలుపుచునితఁడు కుంభిని నిలిచెన్ 69

తే॥ ఇట్టికరణంబుతోఁగూడి రట్టులేక । పిచ్చిరెడ్డియు సల్పెడిఁ బెద్దసభను......70

క॥ దుష్టజననిగ్రహంబును । శిష్టజనానుగ్రహంబు సేయఁగనితనిన్....విధించె......71

సీ॥ హెడ్కలెక్టరుమొదల్ హిమాహెమీలకు సన్నైలొసర్చితా సైయనఁబడె
డిస్ట్రిక్టుబోర్డులో శీవిగుల్కచునొక్క మెంబరుతానయి మెప్పువడసె
కలవుల నిలుపేదనరులఁదానరయుచుఁ గబళముల్ వేయించి ఘనతగాంచె
సర్కారులోఁగూడ "సత్యవంతుఁ"డని క్యారక్టుపొందితాఁ గడుఁజెలంగె

గీ॥ దాచెపలిలోన చేర్మెను గా నెయగుచు। జనులకారోగ్యమిడి చాలఁ జతురతగను
రితపథవర్తులయినట్టి నరులపాలి। పిడుగనందగునట్టి యాపిచ్చిరెడ్డి॥ 72

నీచునిసాక్ష్యమో మనము నిశ్చయమం చెటునమ్మనౌనొ మీ
ర్యోచనసేయుఁడీ చదువరుల్ కడుబాగుగ మానసంబులన్ 157

ఉ॥ ఈతఁడెవోయకార్య మిహిహీయన నెల్లరు చేసెనంట యా
హేతువుచేత బ్రాహ్మణులనిష్టత నీతనియింటఁ బెండ్లిరా
నాతటి నేగకుండిరఁట, యప్పుకలాదులు వచ్చి కార్యమే
రీతినొ వెళ్లబుచ్చిరఁట ప్రీతియుఁ దప్పటినుండి వారిపైన్ 158

ఉ॥ ఇట్టిఘనుండితండగుట నీతని పేరు సమస్తదిక్కులం
దట్టచరించి సత్పురుషసంగముదాల్చి యజస్ర మీతనిన్
జుట్టివసించెనాఁగ రణశూరుఁడు దుష్కృతదూరుఁడైన తోఁ
బుట్టువు పేరిరెడ్డియును బూర్వజుఁ బ్రోలవసించు నెప్పుడున్॥ 73

చ॥ ......కవిజనసంచయంబునకు గౌరవమొప్పఁగఁజేయు నేర్చియున్
భువిమనెఁబేరిరెడ్డియిటఁ బూర్వజు నానతిమీఱకే రహిన్॥ 74

By command of His Excellency the Viceroy and Governor-General in Council this certificate is presented in the name of his most Gracious Majesty King Edward VII; Emperor of India, to M.R.Ry. Kola Pitchireddi Garu, son of Narisireddi Garu in recognition of his services as a Headman and as Chairman of the Dachepalli Union.

Madras
1st January 1903

(Sd) ....
Chief Secretary to the
Government of Madras.

(True Copy)

......George V., Emperor of India, on the occasion of His Majesty's Coronation Durbar at Dehli to M. R. Ry. Kola Pitchireddi Garu, son of China Narisireddi Garu; in recognition of his services on Local Boards.

Madras.
12th December 1911

(Sd) Hon. W. STUART.
ag. Chief Secretary to the
Government of Madras.

(True Copy)

ఉ॥ అందున నేగుదెంచె నితం, డయ్యది సత్యమె యైనఁ బెద్దలే
యెందుకు రాకయుండ్రు, నిజమే యగుఁ గావుత, నేరొ చేసినార
పందల కొంచు నందటికిఁ బథ్యము గాదది, యట్లు చూచినన్
గొంద ఱసుల్ హరింతు రదికూడఁ బవిత్రగ హాయోగ్యమే కదా 159

*ఆ॥ ఈయన నామధేయుఁ డిటు పల్కె తర్వాత
సత్యమరయఁగోరి జాబు వ్రాయ
జరుగలేదయుచట సంప్రోక్షణంబుచుఁ
ప్రీతి నిడెజ జాబు పిచ్చిరెడ్డి 160

ఉ॥ "ఆ మెం ప్రతిష్ఠ దా చెపలి నా మెను మాదిన పాటిలోన"నం
చీయుభయుల్ వచించినది యెంతయుథార్థము తేల్చినాఁడ మా
వ్రాయసకాండ్రు "బ్రాహ్మణులు వచ్చిరి యిష్టముతోడ"నంచు నే
మో యనుకూలతం బలికియుండిన సాక్ష్యమొకింత చూడనా 161

సీ॥ స్వర్ణకారులచేత సంప్రోక్షణంబులం
జేయింతమని మున్ను చెప్పలేదు
"అతనికీ కార్యంబు నాచరించుటలోన
సర్వాత్మకలదె"యం చడుగలేదు
అతనిఁదోడ్తెచ్చి బోవు నవసరంబునఁగూడ
నడిగియభీష్టంబు పడయలేదు
అతఁడయి దెచ్చిన యావల నైననుం
బిలిచియా సంగతి దెలుపలేదు

* శ్రీ జానపాటి పట్టాభిరామ శాస్త్రిలువారి సముఖమునకు.

వి. కోలా పిచ్చిరెడ్డి దండములు పెట్టి వ్రాసుకున్నది.

యీ గ్రామంలోవున్న ...అంకాళమ్మ అనే శిలను పూర్వము యెప్పుడు ప్రతిష్ట చేసినారో మాకు తెలియదు ...శిల శిథిలమయినందున క్రొత్తది వకటి షుమారు 15 సంవత్సరముల క్రిందట తెప్పించి తిర్గి స్థాపన చేయించినాము. వక యంత్రబిళ్ళ కంసాలి బత్తుడు చేతచేయించి దాని క్రింద వేసి విగ్రహమును నిలువబెట్టించినాముగాని శాస్త్రప్రకారము ప్రతిష్ట చేయించివుండలేదు.

చిత్తగించవలెను, విధేయుడు, కే. పిచ్చిరెడ్డి.

సర్వమై పోవుచుండెడి సమయమందు
గ్రుద్దులాటల కేగుటల్ కూడవనుచు
మంచిమాటలచే నుందలించినట్టి
బ్రాహ్మణుల్ దీనికిఁక నిష్టపడుటయెట్లు॥ 162

క॥ ఎందుకని యొప్పికొందు మొ
యెందులకని యప్రతిష్ఠ కేగుదుమో మే
మందఱ, మిదియాలించిన
మందున కేనమ్మకంబు మదిఁగలుగునొకో॥ 163

క॥ కులమున కధికుండఁగ నో
యలఘుక లాకలితుఁడని యొ యారథకారున్
బిలిపించి యప్రతిష్ఠలు
సలిపించుటకిష్టపడుట సకలమహీసురుల్॥ 164

సీ॥ చాలకాలమునుండి సంవర్థితంబైన
యస్మదగ్రజులమీఁది యాగ్రహంబు
వశులై మెలంగని వైదికజనులపై
నావిర్భవించు నీపాక్ష్యాతిశయము
మునినీభుఁ బెదకాఁపు మొదలౌ జఘన్యజుల్
తననుండి విడిపోదురను భయంబు
ఆజన్మసిద్ధమై యలరారుచుండెడి
యక్రమారంభ నిజాభిరుచియు
నిన్నియుం జేయసిది చాలహీనమనుచు
మదికిఁదోఁపక సాక్షియై మాకరణము
కోర్టునకు నెక్కి ముద్దయిల్ కోరినట్లు
పలికెఁ * బినతండ్రితోఁగూడి ప్రల్లదములు॥ 165

ముద్దయిలతరఫు 2వ సాక్షి జానపాటి జానకిరామయ్య కైఫీయ్యతు.

1టో ముద్దాయి ప్రతిష్టచేసినది నాకు యిష్టము. 1-3-4-5 పార్టీసిక్యూషన్ సా

* ఉ॥ మూడవసాక్షి వర్తకుఁడు, మున్నిభు గ్రామణి పెద్దకాఁపునుఁ
గూడి "వచింపుసాక్ష్య" మనిగుబ్లలుమంగనె భీతినంది యీ
పాడునుడుల్ వచించుటకుఁ బాల్పడె, తానుబ్రతిష్ఠయానెడ
న్బోఁడట, యిష్టమేయఁట, కనుండు తదుక్తుల నేమియర్థమో॥ 166
ఉ॥ గడ్డియుఁ గంఠయుఁ దిని విగర్హ్యపు వృత్తిగడించియర్థముఁ
వడ్డికిసిచ్చిబీదల దివాలసిపించునుగాసి యారిలో
హేడ్డుల బాకిమాత్రిముర కేవిడునుందుద, పెక్కులేల, పైఁ
బెడ్డలువేయువారలకె పెట్టెడుసీతఁడువంకదండముల్॥ 167
తే॥ అంతియేకానియరయంగసుంతయేని

---

*ఇలుకూడా 1టో ముద్దాయిలో ప్రతిష్టలుచేయించను వొప్పుకున్నారు ప్రతిష్టకాలమందు నేను వుండినాను......నారెండవకుమారుడు నాగ్రామంలో చదువులబడి వుంచినాడు. 6వ ముద్దాయి తాలూకు కొమారులు బడికిచదవనువస్తారు......1డి షెన్సు సాక్షి రంగయ్య నాఅన్నకొమారుడు, శీతారామయ్య, నరశింహాయ్య నాకు అన్నకొమారులు. కమ్మరవానికి బియ్యముయిచ్చి భోనము యివ్వమని చెప్పినారు.

* 8వ సాక్షి యేలూరు సర్వయ్య కైఫియ్యతు.

...కోమటి......నాగ్రామంలో పోలేలమ్మ పాతపాలెమ్మ దేవతలువున్నవి సదరీ దేవతలు యిప్పటికి రెండునెలలకిందట పునహా ప్రతిష్టచేయించబడినవి. 1టో ముద్దాయి ప్రతిష్టలు చేసినాడు. ప్రతిష్టలకుగాను గ్రామంలో యావత్తుమంది చందాలేసుకున్నమాట నిజము. ప్రతిష్టలుచెయ్యను నాగ్రామంలోవుండేవాండ్లు యావత్తుమంది వొప్పుకున్నాము......1-5 సాక్షులు 1టో ముద్దాయి ప్రతిష్ట చెయ్యను వొప్పుకొన్నారు. 1టో ముద్దాయి ప్రతిష్టచేసినపుడు నేను పోలేదు......నాకొమారునిమీదవచ్చిన తప్పుస్రుష్టి కేసులో 6వ ముద్దాయి 5వ ముద్దాయితండ్రి 8వ ముద్దాయితండ్రి......సాక్షులుగావచ్చినారు. 6వ ముద్దాయిమీద వచ్చినకేసులో నేను సాక్షిగావచ్చియుంటిని. 6వ ముద్దాయి నాకు బాకీయుండేమాటనిజము......నేను భోనముచెల్లించలేదు. యితరులు యెవరెవరు భోనము చెల్లించినది నాకు తెలియదు. నాగ్రామంలో పెద్దకాపు 6వ ముద్దాయి......1టోముద్దాయివల్ల ప్రతిష్టచేసినందుకు నాఆక్షేపణ యేమిలేదు......

పిన్న పెద్దవివేకంబుసున్నయచట
అతఁడు కాఁపులఁ గరణాలసందఱవిడి
నిజముపల్కుట కేకీర్తినిల్వఁగలఁడు॥ 168
తే॥ వారికాతఁడు నతనికి వారలెపుడు
సాక్ష్యముల కేగుచుండెడిసరణిజూచి
యతనిసాక్ష్యపుయాదార్థ్యమరయుభార
మీరలే వహియింపుఁడో యిద్ధమతులు! 169
సీ॥ పసిపూర్తి మాటాడి కపటతెంచుటె తప్ప
సంతతాశ్రయణంబు సల్పఁబోను
తీరియున్నను నాదు ద్వారసీమనె తప్ప
నరకవీధుల నూనుచుండఁబోను
ఉండినయాదార్థ్యమచ్చరించుటె తప్పఁ
బహుప్రీతి కసృతంబుఁ బల్కఁబోను
రసికుఁడై వినఁగోరి రాఁ వచించుటె తప్పఁ
జేరి మూర్ఖుల కేను చెప్పఁబోను
జుట్లజుట్లకుముడి వెట్టిచూడఁబోను
వెకిలిమిడిమి (యభాండముల్) వేయబోను
అరయనీకన్నెట్టి లేలూరిసరసయాహ్వ
యుఁడు మదిష్టప్రకారంబు నుడువఁగలఁడు
ఉ॥ కారణమేదో యుండవలెఁ గాపున వ్రాసెను "వీరిసాక్ష్యమీ
ధోరణిరున్న" దంచుఁ గడుదూఁకుడుమైనధికారి, నేరమే
తీరునఁబోవనౌనో యదెతీరునఁబోయెనుసశ్చయాన, కే
ఘోరము చేయఁగాఁబడదు? కుత్సితమైనఘనాశ యున్నచోన్ 171
ఆ॥ "మాకు లెక్కఁజూచి మైలేజిలిం" డంచు
నస్మదీయసాక్షులందఱపుడు
పోయియడిగిరతనిఁ బోలీసుకేసాట

సదరుఁగొట్టిపంపె నతఁడువారి

ఉ॥ పూర్ణయగారిసన్నిధికిఁబోయి వకాల్తునొసంగిరంత, సం
పూర్ణకృపామతిం గదలిపోయి కలెక్టరుత్రోవచించె,నా
కర్ణనచేసియాఘనుఁడు గ్రక్కునవారిసెనుగిందికోర్టు కా
దుర్ణయుఁడిన్నియైనతుద దూఁకుడణంగి యిడెన్ వ్యయంబులన్

తే॥ కోర్టులో ధర్మశాస్త్రముల్ కొన్నినావి
దాఖలైయుండ నిప్పింపఁదలఁపఁడయ్యె
తిరిగితిరిగియు వేసారితిం దదర్థ
మింతకన్నను దౌర్భాగ్య మేమి కలదు 174

చ॥ జరిపియెటొయతండు గురిజాలవసించెడికాపుమొల్లశ్రీ
హరికరుణావిశేషమున నావలనేగుటసంభవించి స
త్పురుషుఁడొకండు గాఁ జనినతోడనెయిచ్చెను ధర్మశాస్త్రముల్
సరసుఁడతండు వైశ్యకులచంద్రుఁడు వెంకటరామసెట్టిసూ 175

ఉ॥ ఆవిధిఁగేసుకొట్టుపడి యామహనీయుని బారినుండి నే
నేవిధిగానొతప్పుకొని యింటికిఁ జేరుదు నూరిలోని మా
యావిదులాచరించుపరియాచకమెక్కువమైమదాననం
బీవలవెళ్లఁబెట్టుటకు హ్రీజనియించె నిఁకేమిచేయుదున్ 176

ఉ॥ "మాయది బ్రాహ్మణత్వమన, మాది ప్రతిష్ఠయొనర్చుకార్యమున్
మాయది సృష్టికార్యము,సమస్తముమాయది"యన్ ప్రసంగముల్
చేయనుపక్రమించి పనిచేయుటమానిరి బ్రాహ్మణాళి, "క
య్యో" యని వార * లర్జియిడిరొక్కటిపైయధికారిసన్నిధిన్ 177

---

* మహారాజశ్రీ జగ్గయ్యపల్నాడు తాలూకా తహశీలు దార్లువారి సముఖమునకు.
తాలూకాయిలాకా జానపాటికాపురస్తుడు జానపాటి రామయ్య వ్రాసుకున్న
మనవి. అయ్యా

1 గ్రామంలో వ్యవసాయకులందరికి చక్కగాపనులుజరుగగలందులకు వడ్లక
మ్మర్లకు చాకిరియినాములుయేర్పడి య96-81ట్లువున్నది, భుక్తపరుచుకుంటూ యిం
కా మామూలు మేరలుపుచ్చుకుంటూ వడ్రంగం కమ్మరం పనులుచేయుచున్నారు.

శా॥ ధన్యుండౌ తహశీలుదారుఁ డనుపం బావచ్చియొక్కండు "మేల్
మాన్యాల్ తీంచుఁ గృషిక్రియల్ సలుప కేమార్గంబుమీరావటుచో
నన్యుల్ వేనియమించి యిత్తుమవిమే మవ్వాని"కంచన్నపై
"నన్యాయం బనలేదు"చేయ"మనిమే"మంచున్ వచింపంబడెన్ 178

---

2 యీసంవత్సరం గ్రామంలోనుండు ప్రోలేరమ్మ పాతపాటిఅమ్మఅను దేవ
తలను వూడపెరికి తిర్గి ప్రతిష్టఅని వడ్రంగులు కమ్మర్లు కంసాలులు కొందరురయితులను
కుమ్మక్కు చేస్కుని సదరు దేవతలను సదరుగుళ్లలో నిలిపినారు

3 అప్పుడు నామొదలగు బ్రాహ్మణులు అట్లుచేయకూడదనిచెప్పినను వినకుం
డాచేసినారు.

4 అదరిమిలా జానపాటి పట్టాభిరామశాస్త్రిలవారు వారందరిమీదను గురి
జాల స్టేషనరి సంమ్మెస్రీటుకోర్టులో చార్జిపెట్టి వడ్లకమ్మరకంసాలవాండ్లకు దేవతాప్ర
తిష్టచాయను ప్రతిష్టచేసిన దేవతను తగలను కూడదనింన్ని తగిలినందుకు బ్రాహ్మణు
లుమొదలగువారు పూజించుటకు కనర్హములయినవని చెప్పి వ్యవహరించినారు.

5 ఆవ్యవహారములో నేనుంన్నూ సాక్ష్యమిచ్చినాను- అందున మాగ్రామములో
గల వడ్రంగులు కంమ్మర్లు బ్రాహ్మణులు మేముతగిలిన ప్రతిష్టచేసిన దేవత పూజా
ర్హమయినదికాదన్నారుగనుక బ్రాహ్మణులకు వ్యవసాయము మొదలగు వడ్లకమ్మర
పనులు చాయమని చెప్పి మావద్ద మామూలు మేరలుపుచ్చుకొనిచేయుచుంన్న వడ్రంగి
శివిపురపు భిక్షాపతి కంమ్మరి స్వర్నా అప్పయ్య చాయకపోగా వడ్లకంమ్మర్లు అందరు
సమ్మెచేసినారు.

6 అప్పుడు నాకును నందా నరసింహయ్యకును వ్యవసాయపుపనియుట్లు బాగు
చాయ నవసరమయి యిబ్బంధికలిగి ఆయాసపడుచుండగా కొందరు నందిగామ సుబ్బ
య్యఅనే వడ్రంగు కంమ్మరం పనిచేయువారితో సదుపాయముగా చెప్పి ఆతూచిపను
లుచేయించినారు.

అట్లు మాకుపనులుచేసినందుకుగాను వడ్రంగులు కంమ్మలున్ కంసాలలు
సదరు నందిగామ సుబ్బన్నను అక్రమములయిన అనేక హ్యేచివ్యవహారములలో
దించ్చినారు.

చ॥ ఇఁకఁ బ్రతిదేవతావసతి నేము ప్రవేశముచేసి పూజనా
దిక మొనరింతుమంచు "మముధిక్కృతిమెవ్వరుచేతు"రంచునుర్
వికటపుభాషణంబులను వేమఱు పల్కఁగసాఁగిరెవ్విరో
యొకడనియావచింప నిటనుండుకలాదుల దుష్ప్రసంగముల్ 179

---

8 గ్రామములో అనాదిగనుండు పార్టివిరోధములచేత కర్ణం రంగయ్య ఆయన తమ్ములు, వున్నం చినవీరయ్య మొదలగు ఇంకాకొందరు మాకిట్లాన్నికూడా కొంతన ష్టముకలుగవలెనని యిబ్బందిపడవలెనని నావగయిరా బ్రాహ్మణులకు పనులుచాయవద్దని ప్రోత్సాహపెట్టుచున్నారు.

9 వడ్లకంమ్మర్లు చాకిరియినాములు అనుభవింపుచు వ్యవసాయకులవల్ల మామూలుగా వేరే మేరలుపుచ్చుకుంటూ యితరకార్ణములమీద యిట్లా వ్యవసాయకుల యిబ్బందిపర్చడము చాలా అక్రమము.

10 యిప్పటిషుమారు 16 సంవత్సరంలక్రిందట రయితుల్లో కొంధరిని యిబ్బంది పర్చగా వారపుడు కొత్తగా సదరునందిగామసుబ్బన్నను యేర్పరచుకొన్నారు. సదరు సుబ్బన్న వడ్లకంమ్మరపనులురెండున్ను చాయగలడు.

11 కాబట్టి వడ్లకమ్మరచాకిరి యినాములు అనుభవించుచు యింకా వేరే మేరలు చక్కగా పుచ్చుకొనుచు మధ్య మధ్య వ్యవసాయకుల వృథాగా ఆయాసపర్చుచున్నందుకు వడ్లకంమ్మర్లుఅయిన్ని 1 శిరిపురపుభిక్షాపతి 2 నందిగామ చిన్నబ్రహ్మం 3 శిరిపురపు కోటయ్య 4 నందిగామ వీరయ్య 5 నందిగామ అంన్నమ్మతరపు ఆమె తమ్ముడు స్వర్ణాఅప్పయ్య 6 శిరపురపువీరయ్యలను విచారించి పింమ్మట వారిట్లాజరిగించుచున్నందుకు సాక్షులవిచారించి వారివద్దనుండి చాకిరీయినాము అంత్తగాని కొంతగాని తీసి గ్రామచాకిరియినాము అనుభవములేకుండా చాకిరిచేయుచున్న సుబ్బన్నకుగాని లేదా మరివకరికిగాని యిప్పించి వ్యవసాయకులకు పనిపాటలు చక్కగాజరుగులాగు యేర్పరచగలందులకు తమ్మఘనమును మిక్కిలిప్రార్థిస్తూ వున్నాను. దివ్యచిత్తము నకు తేవలయును. ది 30-11-06 సం॥

జానపాటి రామయ్యవ్రాలు

ఉ॥ పాపయశాలెఘుందున్నొక పాడువివాదముసంభవించి ఘో
రాపదగల్గెబ్రాహ్మణుల కప్పుడె బత్తులమూలకంబుగా
నీపగిదిన్ వివాదయుగినేర్పడఁగంజయమాత్మపక్షమం
దాపనశక్యమైచెలఁగెనక్కట వైరిజనప్రగల్భముల్ 180

చ॥ బలవదపాయహేతువగు పాపయపాలెపువార్తయేమనన్
గలదొకదేవళం బదియొకానొకబత్తుఁడుద్రవ్యమిచ్చితాఁ
దొలుతసృజింపఁజేసెనఁట,ధూర్వహులచ్చటభూమిదేవులున్
గలరు,తదర్చకుండుగ నొకానొకనంబి విధింపఁగాఁబడెన్ 181

క॥ గుడికట్టించినయాతని కొడుకునకున్ భూమిసురులకుం బడ కొక్కప్పుడు స్వామికి నైవేద్యము పడిపోయెడినంతస్థితియె పట్టెనఁటచటన్ ।

చ॥ భయపడకక్కలాదుఁ డటుపైని రమేశుగుడిం బ్రవిష్టుఁడై
స్వయమని వేదనాదికముసల్పుచు నందొకధర్మకర్త తా
న్రయమున నేగిచార్జియిడ నాది తదాలయమంచుఁజెప్పుచున్
జయమునుగాంచెవర్ధకి ప్రసన్నుఁడుకా నధికారి యెట్టులో 183

ఆ॥ అంతవారిమీఁద నాయూరిబ్రాహ్మణుల్
దండివైరమూని యుండనయ్యె
దిటము చెడక యతఁడు దేవతాకార్యంబు
లను గ్రమముగ జరుపుకొనుచునుండె 184

క॥ జరుగగనిటుకొన్నిదినా లరుదెంచెనునుట్లపంచు వపుడాకరణాల్
మఱియొక దేవునియుత్సవ మురుతరముగనాచరించి యూరంతటనున్

చ॥ ఒసఁగుచుహారతుల్ మనుజు లుండిరిస్వామినిజుట్టుముట్టి య
ట్టిసమయమందుబత్తులును దివిమెయిం దమదేవునుత్సవ
మ్మునసలుప వీథిఁదీయుచు సమూహముగాఁబదిమందికూడి రే
రసికుఁడుకూడ సన్నిధికిరాఁ డగసాలెలదేవుఁడంచ ఘోషా 186

చ॥ జనులుతమంతఁదామయుట సన్నిధికేగకయున్న బత్తులే
చని శతగోపమిచ్చుటకు సాహసముంబొనరించిరంట,ఆ
ట్లొనరించుచేరికిష్టమయియుండక దెబ్బలుకొట్టిరంట, వా
రినినటుకొట్టుటం ద్విజులప్రేరణయున్నదియంట పూర్తిగన్ 187

క॥ అంతటఁబోనీయకద్విజు లంతఃక్రోధములతోడనరిగిరడోకః
ప్రాంతంబున కచటిగరు త్మంతునివాహనముదెచ్చి తమగుడిలోనన్

ఉ॥ పెట్టి స్వకీయదార్ఢ్యమున భీతిలఁజేయఁగలాదవర్యు వా
దట్టుఁడుపోయిచార్జియిడె, ధర్మసభాపతి“యద్దిచౌర్య„మన్
పట్టుదలం గరంబుచలపట్టివిధించెనుశిక్షవారికిన్
రట్టడికార్యముల్ సలుపరా దెవరైననునేమి యావిధిః 189

ఆ॥ వడినపీలుచేసి వారుతర్వాతను
విగతదోషులగుచు విలసిలినను
కర్మవశత ముందు కారాగృహంబునఁ
గుందవలసివచ్చెఁ గొన్నినాళ్లు 190

క॥ ఇవియిటులగుటనెబత్తుల యవినయసంభాషణంబు లధికంబయ్యెన్
దవిలియవివిన్నకొలఁదినినవసిసురల్ క్రోధమూర్ఛనందిరిపెలుచన్

క॥ కోపముముదిరినకొలఁదిని బాపలుచనుదెంచి నాదుపాలికిఁబెక్కం
“డ్రేపగాగింపఁగవలెనీ పాపిష్ఠుల”కనుచు నేమొ పరిపరిగతులన్ 192

తే॥ ఎంతయోనాకురోషమెక్కించువారు
“సివిలునకుఁబోవలె”నంచుఁజెప్పువారు
“చేతురందఱుదీనికిం జేతనైన
యంతవఱకు సహాయ” మంచ నెడివారు 193

శా॥ ఐరి ట్లందఱిపేళ్లు విస్మృతములేమైపోయె,కొల్వాసిశ్రీ
సూరయ్యాఖ్యుఁడుమాత్ర మిప్పటికెదన్ శోభించుచున్నాఁడు,మా
యూరన్ వైశ్యులకాయిదాను, ద్రవిణంబుంగొన్ విశేషంబుగా
నారూప్యంబులనీయఁజేతుఁబడి”యంచంపెన్ ఘనోదంతమున్ 194

ఉ॥ ఈనుడివిన్నమీఁదనె మఱింతమొడందకునూతచిక్క నే
బూనితివ్యాజ్యమాడఁగను,పూని మొదల్ జమచేయఁగావలెన్
గానఁదదర్థమావ్యయము కామితముం బ్రతివానిఁగూర్చియున్
నేనువచింపఁజాలక యనింద్యపుమార్గమొకండుత్రొక్కితిన్ 195

చ॥ (a) ప్రకటనపత్రికాశతముపంచుటె యా యనవద్యమార్గమా
నొకరునువానిఁజూచి యిడియుండినవారలులేరు రూకయే
నిఁకమనసూరయాహ్వయున కేనె స్వయంబుగఁ బత్రమీయఁగా
సకలముపాఠమున్ సలిపి సన్నుతిచేసెను బెక్కుభంగులన్ 196

(a) శ్రీరామాయనమః

సుజనులారా!

బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణములు ప్రధానవర్ణములనియును తదితరములయిన సర్వవర్ణములును సంకరములనియును నెల్లరులనుం దెల్లమేకదా. అందులో, అగసాలెవాండ్రును వడ్ల కమ్మర కంచర కాసెవాండ్రును సంకీర్ణసంకరులగు రథకారజాతివారైయున్నారు. వారు తమలోఁ దమరెంత యెక్కువజాతివారమని యనుకొనుచున్నను నితరు లందఱిచేతను హీనజాతిసన్మానమునే వడయుచున్నారు. ఇట్లుండఁ గల్రిప్రేరితులయి మాయూరఁ గొందఱుచతుర్థులు బ్రాహ్మణప్రతిష్ఠితములఁ బూజించు నధికారము తమకుతేదనియో యేమొ వీరిచేగ్రామదేవతలకుఁబునస్సంప్రోక్షణఁజేయించిరి. అందుమీఁదఁ దద్రథకార చతుర్థసముదాయముపై గుడుజాల సబుమేజస్ట్రీటుకోర్టులో నేను ఫిర్యాదుచేయగాఁ గోర్టువారు క్రమముగా విచారించి కేసు చార్జిచేయుటయు ముద్దయిలకు భారముతోచి పైవెచ్చములుకాకయే జుట్టుకు రు 30 ల చొప్పున, జందావేసికొని రు 300 లు కృష్ణార్పణము చేసినందునఁ గేసు త్రోసివేయఁబడినది. ఈ కేసు సివిలుకూటనుకారణముచేఁగొట్టుపడుటయు సత్తెనపల్లితాలూకా పాపయఘా

ఉ॥ అంతియెకాని దమ్మిడియు నాతఁడొసంగినకిల్బిషానఁబోఁ
ద్రాతటఁబోయినన్ వేరమె యాఱునెలల్ కొవిమోసపత్రికన్
గుంతయుసీయకే యెదియొశుష్కహితంబులు చెప్పివచ్చె, ఈ
ప్రాంతమునంగలారె యిటువంటివదాన్యులు పుణ్యమూర్తులున్ 197

ఘుందుండెడి బంగారు వెంకటప్ప యను నగసాలె తెచ్చినచార్జీలోఁ దరువాత నపీలులో నిర్దోషులయినను ప్రథమమందాయూరినియోగి బాలవులు కొందఱు మ॥ సత్తెనపల్లి సబుమేజస్ట్రీటు కోర్టువారిచే శిక్షితులగుటయు నీరెండుకారణములనుబట్టి రథకారులీయురువురు మేజస్ట్రీటులు తమకు బ్రహ్మత్వమును స్థిరీకరింపజేసిరను నుల్లాసముతో గల్లా కెక్కుచున్నవారు. ఇట్లల్లా కెక్కి యగ్రకులముంగూర్చి దుష్ప్రసంగములు చేయుచున్న యీహీనజాతివిషయమై యుపేక్షించి యూరకొంట యుచితంబుకాదని కొందఱుబుద్ధిమంతులప్పుడప్పు డెచ్చరించు మండుటచేత నేమి ప్రకృత మేను దెనుగించుచున్న శంకరవిజయమం దీలాగుననే ప్రబలించిన దుర్మతములను బూర్వము శంకరాచార్య ప్రభృతులు పోకార్చిన గాథలయుద్బోధవల్ల నేమి సాకీజాతిపైనున్న క్రోధము కించదవశిష్టమై నశించినప్పటికి మరల యథాపూర్వమై యీవ్యవహార మింతటితోఁ బోనీయక ధర్మాధికారుల ముందర సాధ్యమయినంతవఱకు పెనగులాడఁ బ్రేరేపించుచున్నయది. క్రిమినల్ చర్యలోఁ గనుక రు 20 లు ఖర్చుపెట్టి ముద్దయిలకు రు 400 లు వదిలించితిని గాని సివిల్ చర్యలోఁ దరువాతిసంగతి యేమొకాని మొదలు చేతినుంచి ఖర్చుపెట్టుచుండవలెఁగదా వ్యాజ్యవృత్తము వేయుటకే రు 25 లగుచు నేను శ్రీమంతుఁడఁగాని హేతువుచే నిందువిషయమై కొంతచందాధనము పోగుచేయుట యావశ్యకమైయున్నయది. గొప్పగొప్పస్థలములలోనే యస్మద్విద్యాతిశయముంజూపి బహుమతులందు సామర్థ్యమీశ్వరుఁ డిచ్చియున్నందున నీసెపముతోనే నందిగామ కాశీపతి వగయిరాలవలె విత్తమార్జించి కుటుంబభరణము చేసికొనవలసిన యవసర మెంతమాత్రమును లేదు. ముందుముందీ వ్యాజ్యపుఖర్చు లీష్టుకూడఁ బ్రచురింపఁబడఁగలదు. కావున బుద్ధిమంతులగు రథకారేతర సర్వవర్ణజనులును నగ్రవర్ణోచితములగు షట్కర్మలలో నంతర్భూతమగు యాజనమందీ హీనజాతి కధికారములేదను నంశమును స్థిరపఱచుటకు నాకు సహాయులయి చందాదారులుగాఁ జేరుమందురుగాత.

ఇట్లు,
7—5—07 } జానపాటి పట్టాభిరామశాస్త్రి,
జానపాడు, పల్నాడుతాలూకా, గుంటూరుజిల్లా.

ఆ॥ అటులరెచ్చఁబెట్టి యీవ్యాజ్యపుంగోతి
కనిపి కొందఱోమహానుభావు
"లురుకుమురుకు"మనెడి నరులెకానిధరిత్రిఁ
గూడనురుకునట్టికొడుకుగలఁడె 198
క॥ కరపత్రములంగొల్ల గ॥దారత్తొరనూరూరఁబంచితోఁకముడియుటల్
పరువనిపింపక దిగితిని॥జిరకాలమునకును దెగని చెడువ్యాజ్యమునన్॥
తే॥ ఎవరొచేసిరిసాహాయ్య మింతొ యంతొ
చాలుఁజాలును నదెనూఱువేలునాకు
పరులపిల్లల బావిలోఁపలనుదింపి
యిటుతమాషాలెచూతురా యెల్లవారు॥ 200
చ॥ అరిగితినర్సరాట్పురికినంతట, పూర్ణయగారు శ్రద్ధమై
సరిగలిఖించి (a) ప్లెయింటు తనసన్నిధికంపఁగ నంజనేయశా

(a) అ-నెం 984-07 రు
మహారాజరాజశ్రీ నరసరావుపేట డిస్ట్రిక్టుమునసబు
కోర్టువారిసముఖమునకు.
వాది-జానపాటి పట్టాభిరామశాస్త్రి-ప్రతివాదులు-వోలేటిలక్ష్మయ్య॥ వ సివిల్
ప్రొ॥ 50 శెక్షన్ ప్రకారము వాదితరఫు దాఖల్ చేయఁబడిన ప్లెయింటు-

3. పల్నాడు తాలూకా జానపాడు గ్రామములోఁ బోలేరమ్మ పాతపాటమ్మల యాలయములు రెండున్నవి. ఆయాలయములలో మూలవిరాడ్విగ్రహములు చిరకాలము క్రింద బ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠింపఁబడి తత్కారణముచే నన్ని వర్ణములవారిచేతను సేవించుటకు యోగ్యములై యట్లుసేవింపఁ బడుచుండెను. తద్విగ్రహములు శిథిలములై పూజానర్హములై యుండఁగానిప్పటికి షుమారు 4 యేండ్లక్రిందట వాదివగయిరా బ్రాహ్మణులును వైశ్యాదులును దదాలయములలో శాస్త్రప్రకారముగాఁ దిరిగి విరాడ్విగ్రహముల బ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠింపఁజేసియున్నారు. అందువలనఁజతుర్వర్ణముల వారిచేతను సేవింపఁబడుచుండెను. ఐతే 1906 సంవత్సరము జూలై 22 వ తేదీని ప్రతివాదులుకొందఱుఁ జతుర్థాదులను దోడ్పాటు చేసికొని తదాలయములోని దేవతలకుఁ దిరిగి సంప్రోక్షణలను నెపముతో నమాంగల్యములుజరిపి యిందుమూలముగా బ్రాహ్మణ క్షత్రియ వైశ్యవర్ణములకుఁ దదాలయము లసేవ్యములుగాఁజేసి సదరు 3 వర్ణములవారికిని నష్టముగలిగించిరి.

స్త్రీ రహిసి దిద్దుబాటులను జేసిమరల్చెను, అందుమీఁదట
మఱియొకప్లీడరుంగనె, క్రమంబుగ దాఖలుచేయఁగాఁబడెఁ ॥ 201

---

4. అటుపైని వాదిగ్రామములోని బ్రాహ్మణబృందముతరఫున గురిజాల స్టేషనరి సబ్ మేజస్ట్రీటుకోర్టులోఁ బ్రతివాదులు వగయిరాలమీఁదఁ జార్జిదాఖలు చేయఁగాఁ జార్జిచేయఁబడి కొన్నికారణములచే సివిల్ తగాదాయని ముద్దయిలు విడుదలచేయబడిరి.

5. ప్రతివాదులు ద్విజాతులలోఁ జేరని యగసాల వడ్రకంచర కమ్మర కాసె వృత్తులు గలవారిలోని వారు. సంకీర్ణ సంకరజాతివారైనందున యాజనాది కర్మల కధికారములేదు. ప్రతివాదులు జరిపిన యశాస్త్రీయచర్యవలనఁగలిగిన నష్టమును నివర్తి చేయుటకుఁ బరిహారముఁ బొందుటకు దావా తేఁబడినది.

6. వ్యాజ్యకారణము. ప్రతివాదులు సంప్రోక్షణఁజేయుటమూలముగా బ్రాహ్మణాదులు సదరు దేవాలయములయందుఁ బూజలు బోనములు చేయకుండఁ జెల్లించకుండ Profane చేయఁబడిన 1906 వ సం॥ జులయి 22 వ తేదీని సదరు దేవాలయములును 2-3-4-5 ప్రతివాదులును నుండిన తమకోర్టులాకా జానపాటిలోఁగలిగినది.

7. దావావివరము ప్రతివాదులక్రమముగాజరిగించిన 4వ పేరాదాఖలా చర్య వలన వాదివగయిరాలకయిన నష్టము(అనఁగాఁదిరిగి 2 ఆలయములయందుఁ బ్రతిష్టసకగు ఖర్చులు) రు 190-0-0 లును దావా దేవాలయములలోఁ బ్రతివాదులు సంప్రోక్షణ వగయిరాలు తాముగాని తమజాతివారితోఁగాని చేయించకుండ శాశ్వతమయిన యింజక్షన్ పరిహారమునకుఁ గిమ్మతు రు10-0-0లును వెరసి 200-0-0లు సదరు రు200-0-0 లకుఁ గ్రమమైన స్టాంపుడ్యూటి దాఖలుచేయఁబడినది.

కాఁబట్టివిమర్శించి

(a) దావా దేవాలయములయందు విగ్రహ ప్రతిష్ఠాదులకు వాదివగయిరా బ్రాహ్మణులకే హక్కు గలదని నిర్ధారణఁజేయించుటకును బ్రతివాదులు తాముగాని తమజాతివారితోఁగాని ప్రతిష్టలు చేయించుటకు హక్కుగలవారుకారని తీర్మానించుచు వాదికి 4వ పేరా దాఖలాయయిననష్టము రు 190-0-0 లు ప్రతివాదులనుండి వాదికిప్పించుటకును దావా దేవాలయములలోఁ బ్రతివాదులు సంప్రోక్షణ వగయిరాలు తాముగాని తమజాతివారితోఁగాని చేయించకుండ శాశ్వతమైన యింజక్షన్ దయ చేయించుటకును.

(b) ఈదావాఖర్చులిప్పించుటకును

(c) ఇంకనుగోర్టువారికి యుక్తమనియును న్యాయమనియునుదోఁచెడి సకలేతర పరిహారములుం దయచేయించుటకును సదరుప్రకారము వాదికి బ్రతివాదులమీఁద డిక్రీ దయచేయించవలయునని వాది మిక్కిలి ప్రార్థించుచున్నాఁడు.

వరా:—గ్రామములోని బ్రాహ్మణ బృందము తరఫున వాది యొక్కఁడే యీదావా తెచ్చుటకు బర్మిషన్ పిటీషన్ దీనితో దాఖలుచేయుటయైనది. 24-9-07

తే॥ +"జానపాటిని వసియించు సకలవిప్ర
జనులతరఫున దావానుసలుపనయ్యెఁ
గాన నుండిన నాక్షేపకారణములు
చెప్పఁదగు"నంచుఁ బ్రచురమ్ముసేయఁబడియె ॥ 202
ఆ॥ చేయఁబడకమున్నె శ్రీవిరూపాక్షపీ
ఠాధిపతులచెంత కరిగినేను
ఆఱునెలలదాఁక నానిజాందేశంబు
నందు తిరుగుచుంటి నచ్చటచట ॥ 203
ఉ॥ మున్ను జిలాగెజెట్టునను ముద్రితముంబొనరింపఁ గర్చుకా
నున్నది యెంతయో తెలియకుండుటఁ జేసి యొకండొ రెండొ యా
సన్నతలంపుతోడ నపుడంతయె సేనిడి వెళ్ళిపోయితిన్
జన్నయనంతరంబునను జాలకపోయెను రెండురూప్యముల్ ॥ 204

+ గుంటూరు డిస్ట్రిక్టు గెజెట్ 1908 సం॥ జనవరినెల 2 తేది గురువారము

నోటీసు. ఆర్జి నెం. 984/1907.

వాది జానపాటి పట్టాభిరామశాస్త్రిర్లు. ప్రతివాదులు వోలేటిలక్ష్మయ్య వగైరా.

పల్నాడుతాలూకా జానపాటిలో పోలేరమ్మ, పాతపాటమ్మ అను దేవతల విగ్రహముల ప్రతిష్ఠాదులకు తానువగైరా బ్రాహ్మణులకే హక్కుకలదనియు, బ్రతివాదులకు తాముగాని తమజాతివారితోగాని ప్రతిష్టలుచేయించుటకు హక్కు లేదనియు, తీర్మానించుటకును తనకు పునస్సంప్రోక్షణమూల్యము రు 190 లు యిప్పించుటకును దదాలయములలో బ్రతివాదులు సంప్రోక్షణాదికమును దాముగాని తమ జాతివారితో గానిచేయించకుండశాశ్వతమైన యింజెక్షన్ జేయించుటకును + ఉండుట చే నిట్టివాఅందరితరఫున దానొక్కఁడే దావా తెచ్చుటకు బర్మిషనిప్పించుఁడని యీవాది చే పిటిషన్ దాఖల్ చేయబడెగాన జానపాటిలోని బ్రహ్మ క్షత్రియ, వైశ్య, శూద్రుల కాక్షేపణములున్నయెడల ది 14-12-07 తేదినాటికి నర్సారావుపేటడిస్ట్రిక్టుమునసబ్ కోర్టులో ఖుద్దునగాని క్రమమైన యధికారముపొందినవారిద్వారాగాని యట్టియాక్షేపణములు తెలియపర్చుకొనవచ్చునని యేతన్మూలముగా తెలియజేయడమైనది.

పులిపాక పూర్ణయ్యగారు.
కొండుభొట్ల గోపాలకృష్ణయ్యగారు.
తాడేపల్లి ఆంజనేయశాస్త్రిగారు,

చ॥ A "ఇరువదియొక్క-రాప్యముల నిందుకుఁ గర్చువిధించి"రంచు ను
త్తరములువచ్చె, పంపితిని, తద్రవిణంబటఁ జేరి దానిలో
న్నరిగఁ బ్రకాశితంబగు దినంబునకుం గతియించి వాయిదా
మరలఁ బ్రకాశ్యమయ్యెనఁట మామకవార్త జిలాగెజెట్టునన్॥ 205

సీ॥ B "క్రమ్మఱ గెజెటునం బ్రచురంబుసేయ ని
ర్వదియొక్క-రూపికల్ పనుపు"మనుచు
C "బత్తులు నీపైని బ్రబలమా పిర్యాదు
నాచరింపఁగ సిద్ధమైరి"యనుచు

జానపాటి వెంకటప్పయ్య ఆశీర్వచనములు. 12-12-07

A...దేశాభిమానిలోను, జిల్లా గెజిటీలోను,ఇంకా ప్రచురముచాయలేదు, అందుకు ర 21 లు అగునట, పంపుమన్నారు. యెవరు పంపలేదు. "లంజబిడ్డకు తండ్రియెవ్వడన్నట్టు వున్నది...ఇదట్లుండగా క్రిమినల్ చార్జి నీమీద దాఖలుకాబోవుచున్నది. నీవు నాకు సైకముపంపిస్తాననికూడ పంపలేదు. మ॥ పూర్ణయ్యపంతులు గారికి కర్చులనిమిత్తం పయికము పంపుతామని పంపలేదు. కర్చులు పెట్టేవారు యిక్కడ యెవరులేరు. గనుక తక్షణం. మ॥ పూర్ణయ్యపంతులు గారి పేర గాని, గోపాలకృష్ణయ్య గారి పేర గాని ఖర్చుదేశాభిమాని జిల్లా గెజిటెనిమిత్తం 25 రూపాయలు పంపవలసినది. జరూరు. మేజస్ట్రీటుసమక్ష అక్కడికేవచ్చునట, యింతేవిశేషాలు, గ్రహించవలెను.

B వి. మేళ్ళచెర్వుకామయ్య నమస్కారములు......

మీదావాలో 1-5 ప్రతివాదులకు తిరిగి నోటీసుకు వుత్తర్వుచేస్తూనున్నా, దేశాభిమాని, జిల్లాగెజిటీలలో వేయుటకున్నూ, ది 17-3-1908 తేదికి వాయిదావేసినారు. ఇదివరల్లో వేయించినది వకవాయిదాకు సొమ్ముపంపవలశినది. వాయిదాగతించి నపిమ్మట పంపబడినది. అందువల్ల అదిపనికిరాలేదు. తిరిగివేయించమని వుత్తరువుఅయినది. సొమ్ముపంపవలెను......పూర్ణయ్యగారికిపంపినసైకము ముట్టినది.

సహోదరా? ది 19-12-07 మల్లవోలు.

C...యింతేగాక నీమీద నర్సారావుపేట హెడ్డశిస్టాంటు కలెక్టరువారివద్దకాశిపతివగైరాలు చార్జిదాఖలుచేసినట్టు యీరోజు విన్నాను. నిన్న పేటలో వెంకటప్పయ్య కనుపించినాడుగాని నాతోచప్పలేదు. ఆయనకు తెలిసినయడల తప్పీలుసంగతు

+ "ఎన్ని కార్యములున్న నిప్డీవురాకున్న
దావా నిజంబుగం బోవు"ననుచు
"ఇంతపర్యంతంబు నితరదేశంబున
నివసించు టదియేటి నీతి"యనుచు

నన్నుఁగూర్చియిట్టు లెన్నియో యుత్తరాల్
బంధుజనులఁచేతఁ బంపఁబడఁగ
నెట్టకేలకప్పు డే నిర్గతుండనై
వచ్చితిఁ మదీయవసతిఁ జేర॥ 206

తే॥ వచ్చి క్రమ్మఱ వృథగ నిర్వదియొకండు
రాప్యముల్ పెట్టి గెజెటునం బ్రచురపఱుప
శక్తిచాలకయుంటచే జానపాటి
బ్రాహ్మణుల యభిడవెటులం బడయనెంచి॥ 207

లు మీకు వ్రాస్తాడని తలుస్తాను. ...మీరు ఇంతకాలవిరామంగా వుత్తరంవ్రాసినందుకు చాలా విచారపడుతూయికముందిట్లుచేయకుండుటకు వేడికాను...జానపాటి చెర్వుక్రింద సాగుచేస్తున్నారు.రాత్రి జానపాడువెళ్లినాను. మీమాగాణీవిషయమ యిరేమిరేర్పాటుచెసితిరో తెలియదు. తు॥ సూర్యనారాయణ.

+ మీదావాసంగతులుఇంతవరకు గెజటీలో అచ్చుకాలేదు. అందునిమిత్తంసొమ్ముదాఖలుచేయుటకు యిదివరకు రెండువాయిదాలుగతించినవి. తిరిగి 28-4-1908 తేది వాయిదా అయివున్నది. గనుక యీవుత్తరం అందినవెంటనే బయలుదేరివచ్చి పనులు జరిగించుకోవలెను. లేనియడల యికను వాయిదాయివ్వరు. దావాపోతుంది. అపవాద వచ్చును. పయికంసహాబయలుదేరి రావలెను. రానియడల నష్టంకల్గును. మీకుమాత్రజానపాటిలోనేవున్నది....మీరువస్తారనే యింతకాలం అక్కడవుంచినాము. యీవుత్తరం అందినవెంటనే కార్యములమాటఅవున్న వ్యవహారవిషయములో తప్పకరావలెను. రానియడల దావాపోతుంది. గనుక తెలియపర్చుకున్నాను. చిత్తగించవలెను.

నర్సారావుపేట 7-4-08 కామయ్యవ్రాలు

క॥ ఒక్కొకరి మ్రోలకరిగినఁ,
బెక్కండ్రటదస్కతులను బెట్టిరికానీ
వెక్కసమున నొకయిర్వురు,
చిక్కులుకడుఁబెట్టిరకట చేయక వ్రాళ్లన్॥ 208

క॥ అన్యులు గార్వారలుమఱి,
మాన్యులునా కైననేమి మతిశూన్యులు త
ద్ధన్యులనామంబులు సా
మాన్యముగా బైటఁబెట్టి మనుటక్రమంబా॥ 209

సీ॥ అభిడవెట్లను వ్రాళ్ల నాచరింపక చిక్కు
లొందఁజేసినవారు నొరులుకారు
వ్యవహారమునదింపి "వాఁడె చచ్చుత"మంచు
నూరకుండినవారు నొరులుకారు
సాక్ష్యంబురానైన సాహసింపఁగలేక
యరిభీతి మనువారు నొరులుకారు
కమసాలపక్షంపుఁ గమ్మపౌరోహిత్య
ముడుగకుండినవారు నొరులుకారు
అందఱునుమామకీనులే, యైననేమి
అక్కరకువచ్చువా రొక్కరైనలేరు
ఎవరికో యొక్కరికిఁదప్ప నిట్టిపట్ల
స్వాభిమానమ్ముసున్న మాయయ్యలందు॥ 210

ఆ॥ అట్టు లభిడవెట్ల నెట్టొ యార్జించి
సివిలు కోర్టులోనఁ జేర్ప నచట
"దస్కతులు నిజముగఁ దత్తదాఖ్యాకుల
వంచు నెట్లునమ్మనా"నటంచు॥ 211

క॥ పడవేసియుంచి తుదకీ,
"బెడిదపువ్యాజ్యంబునందుఁ బెక్కుటుక్కాకొ

క్కఁడుకూడ నర్హుఁడగు"నని,
వడిమున్సిభుగారు త్రోసివైచెఁ బిటీషన్॥ 212

చ॥ ఇటులొకవత్సరంబువఱకీయకపర్మిష నుంచియుంచి య
ప్పటికి "విమర్శచేతు"నని ప్పైలునఁ దద్వ్యవహర్త వేసెఁదా
నెటులనో, అంతకుమును పె యేయనృతంబులోనింపి పూర్తిగా
నటఁ బ్రతివాదులందఱును +నాన్సరుదాఖలుచేసి రుద్ధతిన్॥ 213

+ ఆన్సరు.

సివిల్ ప్రొ॥ కో॥ 110 శె॥ ప్రకారం ప్రతివాదులుదాఖలుచేసిన స్టేటుమెంటు.

1. దావాంశములలోఁ గొన్నికల్పితములు- దావాశాస్త్రప్రకారము నిలువఁజాలదు.

2. జానపాటిగ్రామములోని బ్రాహ్మణులందఱికి నీదావాతో సామాన్యసంబంధ జోక్యములు (Same interest) లేవు. అట్టిచో వారందఱినిమిత్తము వాదియొక్కఁడే దావాతెచ్చుట కర్హుఁడుకాఁడు.

8. ప్రోలేలమ్మ పాతపాటమ్మలు బ్రాహ్మణార్చ్యములుకావు. ఆదేవతలకు నిత్యనైవేద్య దీపారాధనలులేవు. కొలుపులయందుమాత్రము శూద్రులాదేవతల నమంత్రకముగ నర్చింతురు. దావాయాలయములయందలి దేవతలకు సంప్రోక్షణచేయులేదు. విగ్రహములు శిథిలమగుటచే గ్రామస్థులకోరిక ననుసరించి ప్రతివాదులు నూతనవిగ్రహములను బ్రతిష్ఠించిరి. వానిని ప్రజలు యథాప్రకారము సేవించుచున్నారు.

4. విగ్రహప్రతిష్ఠగాని తక్కిన యాజనాదికర్మలుగాని చేయుటకు బ్రతివాదులకు సంపూర్ణమయినహక్కుగలదు. ఇందుఁగూర్చి ప్లయింటు 6వ పేరాలో వాదివ్రాసుచ్చిన నీచవచనముల నిందు ఖండించుట యప్రస్తుతముగావున విస్తరించలేదు.

5. దేవాలయములయందుఁ దిరిగి ప్రతిష్ఠలజరుప నవసరములేదు. ఆవసరమున్నట్లు కోర్టువారభిప్రాయపడినను నందుకు రు 190 లు ఖర్చుకాదు.

6. వాదికిఁగాని తక్కినబ్రాహ్మణులకుఁగాని లేశమయినను నష్టముకలుగలేదు. వాది కోరిన యింజంక్షన్ గాని యేయితరపరిహారముఁగాని వాదిపొందఁ దగఁడు.

కాబట్టి వాదిదావాఖర్చులు పరిహరింపవలయునని ప్రతివాదులు ప్రార్థించుచున్నారు.

ప్రతివాదుల సంతకములున్నవి.

చ॥ ఇదియిటులుండ మొట్టమొదలే ప్రచురించిన యట్టిపత్రికన్
జదివి సువర్ణఘాతుకులు చాలనమర్షమువూని యెవ్వరో
వదరెడివారు లేఖలను+వ్రాసెడివారును బందుబూతులన్
బదఁపడితిట్టువారునయి పైత్యవిశిష్టతనుండి రల్లెదన్ ॥ 214

+ (ఇంగ్లీషుకపనకలు)   పొన్నప్పసెట్టివీధి- సావుకారుపేట
మదరాసు- 20 వ జనవరి 1908

...... విశ్వబ్రాహ్మణులని సాధారణముగాఁ బిలువఁబడుచున్న శిల్పశాస్త్రజ్ఞుల స్వాభిమానసూచకములగుతలంపులను భంగపఱచుటకై మీచేఁబ్రచురింపఁబడినకరపత్రము గుంటూరునివాసులగు బ్రహ్మశ్రీ వడ్డెపాటి కోటయ్యాచార్యులు మొదలగువారిచే వా కండింపఁబడియె, దానియం దమరసింహునివలె మీరును "రథకార" యను దానినిగుఱించివ్రాసినది చూచితిని, రథకారశబ్దవిషయమైన యమరసింహునభిప్రాయ మెంతమాత్రము సరియైనదికాదు. ఏలయన? తలిదండ్రులైన కరణీమాహిష్యులశరీరములలో విశ్వబ్రాహ్మణరక్త మెంతమాత్రము మిళితముకాలేదు. "వర్షాసురథకారోగ్నీ నాదధీత" అను ప్రఖ్యాతుఁడగు జైమినిమహామునివ్రాసినశాస్త్రమున బహుశః మీ కాదరభావ ముండకపోవచ్చును. ప్రస్తుతపు స్వదేశీయకష్టములలో జాతీయము నిలుపఁజాలినవారని యేకగ్రీవముగాఁ బ్రజలచే నమ్మఁబడిన విశ్వబ్రాహ్మణుల యసంతృప్తి కేలపాలయితిరి? ఈరాజధానిలో నుత్తరమున వేమనచేతను దక్షిణమునఁ గపిలునిచేతను నిష్పక్షపాతముగా విశదీకరింపఁబడినసంగతులుచూచిన సిగ్గుగలుగదా?

ద్విజులైనమీరు "గాజుఇండ్లలోనివసించువారు పరులమీఁద రాళ్ళు వేయరాదు" అనుసామెతను ముఖ్యముగా జ్ఞాపకముంచుకోవలెనుగనుక మీరు జనులముందరఁ బెట్టఁదల్చఁచినటువంటియు నసంభావ్యమైనటువంటియుఁ గరపత్రములోవలెఁగాక శాంతము నెలకొల్పఁగలరని నమ్ముచున్నాను నేనుజెప్పినసంగతులు నిజమనుటకుఁ బ్రమాణము లనేకములుగలవుకాని ముఖ్యముగా బ్రహ్మాండపురాణము దైవజ్ఞస్మృతి స్కాందపురాణముసాగరఖండములలోని కొన్నిప్రమాణముల నీక్రింద వివరించుచున్నాను

బ్రహ్మాండపురాణము.

బ్రహ్మణోవదనాజ్జాతో బ్రాహ్మణః పరికీర్తితః। బ్రహ్మణోనిర్మితశ్చైవ బ్రాహ్మణో బ్రహ్మకర్మణః॥ బ్రహ్మవంశో బ్రాహ్మణశ్చ నాన్యథా బ్రాహ్మణోభవేత్॥

ఉ॥ అందుకె చాగ్జియిచ్చుటకునై ప్రయత్నించిరి మాదుమండలం
బందలివారుకొందఱు, (A) "ప్రయాసమెకాని ఫలంబులే"దటం
చెందఱొప్లీడరుల్ నుడువ నేమియొనర్పఁగఁదోఁపకాత్మలన్
మందమనీషనుండిరి స్వమందిరసీమలఁ దిట్టిపోయుచున్ ॥ 215
ఉ॥ వీరలకన్ననించుక వివేకముగల్గినవారలాటచేఁ
దూరుపునాటివారలకుఁ దోఁచెను బత్రికయొండు
ద్వారమునన్ శపించుటకు, దానఁబ్రధానుఁడు దుగ్గిరాలలోఁ
జేరి నిరంజనాఖ్య (B) నిరసింపఁగసాఁగెను భూమిదేవులన్ ॥ 216

దైవజ్ఞస్మృతి.

ప్రథమం సృష్టికర్మాణి ద్వితీయం శాక్యమేవచ। సదాచారం తృతీయంచ బ్రాహ్మణస్యవిధిట్టాస్మృతః   స్కాందపురాణము.

ఏకఃపంచాననో విశ్వకర్మాజజ్ఞే షడాననః। ముఖేభ్యస్తస్యపంచభ్యః కుమారాః పంచజజ్ఞిరే॥వదనేభ్యోభవంస్తేషాం పంచపంచకుమారకాః।శతంచవింశతిఃపంచ వంశజావిశ్వకర్మణః॥ మనుర్మయస్తథాత్వష్టా శిల్పీవిశ్వజ్ఞఏవచ। పంచైతేదేవఋషయో విశ్వకర్మముఖోద్భవాః॥

ఇట్లు
మీ ద్వేషరహితమైనజాబునకై నిరీక్షించు
యమ్. అప్పకణ్వాచారి.
ది 8-8-08.   జానపాడు.

(A)......రథకారకులు నీమీద క్రిమినల్ చర్యజర్గించటం లాభంలేక మానుకున్నట్లు సూచించుచున్నది......   జానపాటి వెంకటప్పయ్యవ్రాలు.

(B) 1907 వసం॥ అగష్టు, సెప్టెంబరు, నవంబరు నెలల ప్రబోధినినుండి

క॥ బనగానిపల్లెనానొక । యనవద్యంబైననగర మలరు నదియుఁ స
జ్జనశోభితమై కడుదు । ర్జనదూరీకృతమై యపారశాస్తి వెలుంగున్ ॥ 8
సీ॥ ఆపురమందుఁ గాపురము నర్మిలిఁజేయును తత్త్వబోధనా
జ్ఞాపరతంత్రుఁ దూర్జితసనాథుఁ దహంకరణేతరక్రియుం
డై పటువేదసారపు రహస్యము శిష్యులఁగూర్చి చెప్పుచున్
దీపితభంగి వీరవరశేశిక నామునితోడ నెమ్మెయిన్ ॥ 6

క॥ ఆ పరమగురుపదాంబుజ । మేపట్టున హృదయసీమ నిమిడిచి శిష్య
త్వాపాదుండయి యొకతతిఁ । బ్రాపుగ సిద్ధాఖ్యుఁడొకడు భక్తిన్ జేరెన్ ॥ 12
క॥ అతులమతి నతని విశ్వా । సతఁగని పింజారియనక ఛాత్రత నంగీ
కృతమొనరించియు శిష్యుల । తతిలో నెల్లఱులకున్ బ్రధానిన్ జేసెన్ ॥ 13
శా॥ ఆ పింజారితనూభవుం డతులవేదాంతప్రచారాది వి
ద్యాపారుండయి నిర్మలాత్ముఁడయి యుద్యత్తత్త్వబోధాధురీ
ణాపాదుండయి దేశికాంఘ్రియుగళిన్ స్వాత్మన్ సదా నిల్పి స
ద్వ్యాపారుండయి సర్వదేశములఁ బ్రోద్యద్భక్తిఁ బూజింపగన్ 14
చ॥ తిఱుఁగుచుఁ బెద్దలన్ గని విధేయతతోడ సపర్యజేయుచున్
దురితజనాళిద్రోయుచును దుష్పథవృత్తులఁ దూలనాడుచున్
బరిపరిరీతులన్ దనదుభావము మిత్రులతోడఁ జెప్పుచున్
గురుతరభక్తి సద్గురునిగూర్చితలంచుచు నిశ్చలాత్ముఁడై॥ 15
వ॥ పోయిపోయి పుష్పగిరియను నొకయగ్రహారగ్రామంబుజేరుతతి॥ 33
క॥ వెనువెంటఁదవులుశిష్యుల ఘనతరనిగమార్థసారకల్పులఁజేయన్
గని యోర్వలేక పల్లియజనులందరువచ్చి చలముసాధింపంగన్ 54
వ॥ సిద్ధప్రముఖాంతేవాసులన్ జూచి 55
శా॥ ఓరీ! మ్లేచ్ఛకుమార! నీవిటుల నోహో! సాహసంబూని ని
స్సారంబొందఁగ వేదశాస్త్రము లనాచారంబుగాఁబాడఁగా
నారా! నీగురువైన నియ్యది యసాధ్యంబంచు నూహింపలే
దే? రాణింపదురోరి వాకొనకు సందేహమ్ములే కెమ్మెయిన్॥ 56
సీ॥ బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రులటంచుఁ గులచతుష్టయము పేర్కొనఁగఁ దనరు
నందులో నాదిత్రయంబువారికి వేదపఠనాధికారంబు పరగుచుండు
పెఱవారికెప్పుడు వేదపాఠనమును గూడదంచార్యులు వాడుకొంద్రు
చిత్తవిభ్రమమునఁ జెడిశూద్రుఁడెవ్వఁడు సదువఁగబూను నజ్జడునిఁగూర్చి
గీ॥ జిహ్వకనుగోసి విననేని చెవులనిండ సీసముఁగఱంగిపోయఁగఁ జెల్లనను చు
స్మృతులువచియింప నవియెల్లఁగ్రందుజేసి యకట! వేదముజదువనౌనటర! మీరు॥
చ॥ అనియిటులాడి పుష్పగిరియందువసించెడి విప్రసంఘముల్
గినుకపడంగఁజూచియును గేవలమందులువీరటంచు న
జ్జనుల జడాంతరంగముల శాస్త్రియొనర్పఁదలంచి సిద్ధుఁడి
ట్లనియె గభీరవాక్యముల నందఱు సందియమందుచుండఁగన్॥ 62

ఉ॥ కొన్నిదినంబులీవిధిని గొండొకఛద్మలిఖించి యంతటన్॥

శా॥ బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులను నీ వర్ణంబులన్నాల్గిటిన్
బ్రాహ్మీయంబగు సృష్టి కాద్యమని యార్భాటంబుగాఁజెప్పుచున్
బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రవిధులన్ వర్ణింపఁగాలేని మీ
బ్రహ్మత్వం బభిధేయహీనమయి శూద్రప్రక్రియన్ గన్పడెన్॥ 80
ఉ॥ ఆదిజగన్మయుండగు మహాయతతత్త్వమునన్ సమస్తలో
కోదయమైనకాలముననుండియు భిన్నపథంబుఁద్రొక్కకే
ప్రోదిదనర్చి బ్రహ్మకులపుత్రులుగాఁదనరారుచున్న యా
యాదికులస్థులెవ్వరని యాత్మ దలంచకపోతి రెమ్మెయిన్॥
మ॥ నిగమాధీనులు నిర్మలాత్ములు జగన్నిర్మాణచాతుర్యధు
ర్యగరిష్ఠుల్ స్వకులానురంజనల సద్వ్యాపారధారేయు లీ
జగతిన్ బ్రహ్మకులస్థులెవ్వరన విశ్వబ్రాహ్మణుల్ గారె నే
బొగడంగాబనియేమి మాగురుని దాభూర్యన్వయంబేకదా॥ 82
ఆ॥ వాదభేదమొదవ వసుమతిఁగొందఱు। బ్రాహ్మణాఖ్య విదితపరపుచుండ
బ్రథమజాతి చూడ్కివగడఁగ విశ్వ। బ్రాహ్మణాఖ్యజెందె వీరియన్వయంబు॥ 83
శా॥ మీకున్ మాకు జగంబునందతికి సామీచీన్యమై యుత్తమ
శ్లోకంబై తగునన్వయం బిదికదా చూపట్టదేమీకు నీ
రాకాచంద్రికవోలుకీర్తిగల వీరబ్రహ్మమున్ జూడరే
మీకున్ సజ్జనభావమున్ గలుగదే మేలౌనె యిట్లాడఁగన్॥ 84
తే॥ చదివినందుకు నుత్తమజ్ఞానవృత్తిఁ గూర్ప లేకిట్టులాడుటకును మదీయ
మానసాబ్జము చింతతో గ్రుఁదుచుండెఁ జెనటిమార్గంబు నెపు డభ్యసించినారొ॥ 85
శా॥ అజ్ఞుల్ మీరలు త్వద్వచఃప్రకరదృష్టాంతంబెకన్పట్టె మీ
యాజ్ఞాశీలురు మీరలున్ గలిసియేకాంతంబుగన్ సత్కళా
ప్రజ్ఞాసింధువు నిర్మలాత్ముఁడగు వీరబ్రహ్మమున్ జేరి స
ద్విజ్ఞప్తిన్ బొనరించిరేని సుగమాభిజ్ఞానమున్ బెంపగన్॥ 86

వ రా:— ఇట్లు కల్యంధకౌముది పేర నొకగ్రంథమే వ్రాయఁబ
డినది. దీన నింకను దురుసుగా బ్రాహ్మణనిందఁ జేయఁబడియున్నది.

నన్నుగుఱించి వ్రాసెను మనంబుననుండిన క్రోధమంతయుం
దిన్నఁగ వెళ్లఁగ్రక్కుచోఁ గ? తిట్టులవ్యాసము న్యాయవాదిపే

? 1908 సంవత్సరం, ఏప్రియల్, ప్రబోధిని

వితండపువాది; విరుద్ధపువ్యాజ్యము

.... నిరర్థక వాచాటుఁడును విద్యాగర్వదురహంకారియు నగు నొక మహాపురుషుఁడు గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా జానపాటిగ్రామమున నేతద్గ్రామనామమే గృహనామమేర్పఱచుకొని పట్టాభిరామశాస్త్రినామమునఁ బ్రబలి యేవేవో కొన్ని చదువులుచదువుకొని తానుచదివినచదువునకుఁ బ్రయోజనము బ్రహ్మకులదూషణచేయుటయే సార్థకంబుగా నూహించి లోకనిందితకార్య మొకటి తలపెట్టెను. అదియెద్దియన జానపాటిగ్రామములో గ్రామదేవతలుకొన్ని కలవు. వానిని బ్రతిష్ఠించుటకు నేతచ్ఛాస్త్రివంశీయులచే ముందుగ యాజకత్వ మొనర్చుకొని తరువాత వారిని సంకీర్ణసంకరజాతీయులని తెలుసుకొనికాఁబోలు నాగ్రామవాసులు విగ్రహములకు మూర్తిత్వము రాకున్నదని పూర్వయాజకుల యాజనాధికారమున కనర్హులగాఁ బరిత్యజించి,సకలదేవతాప్రతిష్ఠాపనార్హులును, వైదికబోధితులును, బ్రహ్మకులసంభూతులగు కొందఱివిశ్వబ్రాహ్మణులచేఁ బునస్సంప్రోక్షణచేయించి యథావిధిగా వారినిగౌరవించిరి. అదిచూచి యాశాస్త్రిగా రోర్వలేక తాను సర్వకాలసర్వావస్థలయందు భైక్షుకజీవికుఁడును బరద్రవ్యాపేక్షకుఁడు నగుటచేఁ బ్రథమసంప్రోక్షణ్వ నపహరించినద్రవ్యమువలె ద్వితీయసంప్రోక్షణయందుఁగూడ తనసంఘమునకు ద్రవ్యార్జన లభించలేదని విచారపడి ద్వితీయసంప్రోక్షణకర్తలగు విశ్వబ్రాహ్మణుల నిందితులని కొందఱికి దుర్బోధలొనర్చి వశపఱచుకొని గురిజాలసబుమేజస్ట్రీటుకోర్టులో వ్యాజ్యము తెచ్చెను. కాని తాను తెచ్చినయాక్షేపణములను దుదకు తానే సశాస్త్రీయముగ ధృవపఱచలేక, విదేశీయులగు శ్వేతముఖులనాకారమును బొందవలసివచ్చెను. తజ్ఞులగు నాకోర్టువారును వ్యాజ్యమునుద్రోసివేసిరి. ప్రతివాదులైన విశ్వబ్రాహ్మణులును నిర్హేతుకవ్యాజ్యముఁదెచ్చిన యావ్యర్థవాదశాస్త్రిగారినిమాత్రము దయదలచి తమకైన మానసష్టమునకు దిరుగవ్యాజ్యము దేక యంతటితోవిడచిపెట్టిరి. ఆవిడచిపెట్టినకతమ్మున నాశాస్త్రిగారల్లాకెక్కుచుఁ దనపాండిత్య ప్రకర్షనంతయు బ్రహ్మకులదూషణచేఁ బరిణమింపఁ జేసుకొనవలెనని, యత్నించి ప్రకటనపత్రిక నొకటి ప్రచురముచేసెను. దానివలననే యీవ్యర్థవాది పాండిత్యమున సర్వోత్కృష్టుఁడనని దురహంకారమూనినట్లు తోఁచఁగలదు.

రన్నిజవర్ణ్యులంద "అపురా"యనియాత్మలఁ బొంగిపొర్లఁగ॥217

కులీనులగువిశ్వబ్రాహ్మణుల నగ్రజాతీయులుకారనియు, యాజనాధికారమున కనర్హులనియు వారినిబోకార్ప దుర్మతములబోకార్ప శంకరాచార్యులవతరించినట్లు తానవతరించెననియు, తనకెన్నాళ్ళనుండియో యీవర్ణముమీఁద ద్వేషమునుండెననియు, ఏమేమో వినరాని కొన్ని దుష్ప్రసంగములఁ బ్రచురింపుచుఁ దుదకు నీవ్యాజ్యమునకు ద్రవ్యసహాయమొనర్పవలెనని తనకు పారంపరీకముగావచ్చు భైక్షుకాచారమునకుఁదగినట్లు లోకులనువేఁడుకొనెను. అదియు బాగుగానేయున్నది. ఏదోయొక మిషవలన ద్రవ్యమార్జింపవలెనుగాని ప్రతిదినముజచ్చువారి కెవ్వరేడ్చెదరను లోకోక్తిననుసరించి ప్రతిదినముయాచించు పరపీడాధురంధరుల నెవ్వరుభరించెదరు? పాప మావ్యర్థవాదశాస్త్రిగారు పసితనమునుండి యభ్యసించిన విద్యాగరిష్ఠతచే లోకుల ననేకుల నాశ్రయించి ద్రవ్యమార్జించియు, గుక్షింభరత్వమునకుఁజాలమిచే నెవ్వియోకొన్ని వితండపువాదములుప్రచురించిన నగ్రకులమునుగూర్చి యనూయపడుమానవులు కొందఱైననుండరాయనియు నీమిషచేతఁ గొందఱయినద్రవ్యమొసంగరాయనియు నూహించెనుగాని, తానుజేయుమోసమునకు లోకు లెన్నాళ్లులోనగుదురు? అయినను దుదకుఁ బ్రతిజ్ఞాభంగమువచ్చుననికాఁబోలు నీమధ్యకాలమున నర్సారావుపేటడిస్ట్రిక్టుకోర్టులోఁ బునస్సంప్రోక్షణవ్యయమునకు వ్యాజ్యమొకటిదెచ్చెను. ఇదియె వితండపువాదితెచ్చిన విరుద్ధపువ్యాజ్యము. ప్రస్తుతము విచారణలోనున్నది. విచారణవంతయు సక్రమముగా ముందుఁబ్రచురించుచున్నాము. వ్యాజ్యవిధానమెట్లుండినను వ్యాజ్యకర్తనుగూర్చి మాత్రము మేము ప్రశంసింప నుద్యమించితిమి. తమవిద్యావైభవమునంతయు వ్యర్థవాదములచేతను, బరనిందలచేతను, వెళ్ళబుచ్చు నోపట్టాభిరామశాస్త్రిగారూ! బాల్యాదారభ్య విద్యాభ్యాసమొనర్చినప్రతిఫల మిట్లుపరిణమించినదా? లేక సహజసిద్ధమా? వేదవేదాంగబోధితులై సానగాదిపంచవింశత్యుత్తరశతబ్రహ్మర్షిగోత్రజులగు విశ్వబ్రాహ్మణులనా తమరు నిరాకరించుట, పూర్వమునిరాకరించిన కుంభసంభవామరసింహాదులేమైరో స్పృహకుఁదెచ్చుకొనుఁడు. పండితజనైకవేద్యములగు వేదములఁబరికింపుఁడు. సర్వజనోపకారములగు నుపకరణములరచించి నాస్తికులనిరాకరించి, వేదశాస్త్రశిల్పాగమములచే నిర్ధారణచేయఁబడిన దేవతావిగ్రహనిర్మాణములనొనర్చి సమస్తమానవులకు నైహికాముష్మికములొసంగు మహాకులీనులకా యాజనాధికారములేదనుట.

తే॥ ఆ విశుద్ధపువ్యాసంబుతో విరాజి
ల్లెడి ప్రబోధిని నాకంటబడియె నొకట
వ్యాజ్యెపుంబనిమీఁద నే యరిగి నేను
నరసరాయనిపేటలోఁ దిరుగునపుడు॥ 218

తే॥ అధికనుంగొనినంత మదంతరంగ
బబ్జినీదళగతజలంబట్టులగుచు
ననుభవించుచుఁదాపంబు నధికముగను
గొంతవడి నేదిత్రోఁపకే కూరుచుండి॥ 219

చ॥ పటుమతులైన ప్లీడరులపాలికిఁబోయి పఠించివ్యాసమే.
నట్టిడిభమేమనుందునొకొ”యంచదుగన్ విని“యుండు లేదటం”
చటునిటు కానివా ... నందులకుత్తరమిచ్చి యింకనొ
క్కటి యుపదేశమున్ సలుపఁగాఁ బ్రయతించిరివార లీవిధిన్॥ 220

ఉ॥ “హీనులతోడివాదముల కేగఁగరాదు భవాదృశుత్తముల్
దాన యశంబు వారలకె తప్పకచేకుఱు, మీదుకీర్తికిన్
హానిఘటిల్లు నెల్లపుడు వ్యాజ్యములాడుచు సంచరించుచో
మానముఁబూని యుండుటయ మంచిదియయ్యెడనంచుఁ దోఁచె
[డిన్॥ 221

ఉ॥ పేపరులోనెతిట్టిరని పేరలుకన్ వహియింపఁబోకుఁడీ

సరే, కానిమ్ము తమపూర్వోత్తరముల దామెకని పెట్టవలెను. ఆచరిత్రలన్నియు మాకుఁదెలియదనిమాత్ర మనుకొనవలదు. అమ్మపుట్టినిల్లు మేనమామయొద్దనా పొగడుకొనుట! నీవువిద్యాధికుడవుకావచ్చునుకాని, ఈపాజ్ఞ సేనురాయాదులవర్జించి, సత్యాసత్యములెఱిగించెడి జ్ఞానమొకటిమాత్రము తమకుశూన్యమని చెప్పఁదగియున్నది. పాపము లన్నూదిపోయినదని సోదెఁకుబోతే ప్రాతఅంకులు బైటపడెన,,న్నట్లు వ్యాజ్యఫలితమెట్లు పరిణమించునోకాని, తమపూర్వవృత్తాంతముమాత్రము వెల్లడికాగలదని మాత్రము నమ్ముడు. (అంతయు ముందుసంచికయందుఁ బ్రచురించుచున్నాము.)

(న్యాయవాది.)

పాపులు పెద్దపెద్దలనె పల్కుఱు తిట్టిలిఖించుచుందు రీ
శాపము లేమిచేసెడిని,సత్యమెఱుంగనివారు లేరు,సం
తాపమునొందకీక్రియకుఁ దాల్మివహించుటయుక్త మారయన్”॥

ఉ॥ ఈకరణిన్ వచించునుడు లేవిని కార్యము నిర్ణయించుకో
లేకవసించుచుండుతఱి లీలమెయిం బులిపాకపూర్ణయా
ఖ్యాకునియింట రాయసమునన్వయమందునఁబుట్టినట్టి సు
శ్లోకుఁడు రంగయాహ్వయుఁడు చూచివచించెను నీవిధంబునన్॥

సీ॥ “పత్రికారాజంబె పరమతంబులనెల్లఁ
దూఱుపాఱఁగఁబట్టఁదోడుపడెడు
పత్రికారాజంబె బహుదేశములనుండు
సంగతుల్ దెలుపంగ సాయపడెడు
పత్రికారాజంబె ప్రాచీనపుస్తక
ప్రకటనార్థంబయి పాటుపడెడు
పత్రికారాజంబె భాషాప్రపంచాభి
వృద్ధిగావింపంగ వీలుపడెడు
పత్రికారాజమిప్పట్లఁ బ్రజకుఁజాల
నుపకృతుల్ సేయఁగలదియై యుండెఁగాన
మీరునొకపత్రికంబెట్టి వారువ్రాయు
ప్రల్లదములెల్లనణఁచుట భావ్యమగును”॥ 224

ఉ॥ నావిని పత్రికార్జనమునం దిగుకోర్కిజనించియప్డునా
కీవిధమంతయుం దెలుప హెచ్చుముదంబునఁ బూర్ణయాఖ్యుతోఁ
“గేవల మీసదుద్యమము కీర్తికరంబగు”నంచు నా యశః
ప్రావరణుండు పల్కుటయుఁ బత్రికఁబెట్టఁగ నిశ్చయించితిన్॥ 225

ఉ॥ ఈవిధిమాసపత్రికగ నేఁబ్రచురింపను నిశ్చయించుకొం
చేవిఱొ నాదు గ్రంథములనే ప్రకటించుచునందు ముందుగాఁ

కేవల మీ కళాదజనకీర్తిని వెల్లడిచేయునట్టిదై
భావగభీరతన్ వెలయు? వ్యాసముకూడ నొకండు చేర్చితిన్ ॥ 226

? 1908 సం॥ జూను, అభినవసరస్వతి.

భరతఖండంబున రాను రాను నాగరికతబలిసి పెక్కుఋమానవులు తత్తద్విద్యాకౌశల్యముం బడసి మహోన్నతపదము నధిష్ఠించుచు నిజకీర్తివిశదీకృతదిగంతరాళురై వర్తిల్లుచున్నవారు. ఇట్లు మనదేశమంతయు విద్వద్భూయిష్టమై విలసిల్లుచుండినను గించిజ్జ్ఞుఁడనగు నేను మహాపండితసాధ్యమగు నొకకార్యభరము నాదలఁ దాల్పవలసివచ్చె తదుదంతమంతయు యథాక్రమంబుగ నెల్లరులకుం దెలుప నుపక్రమించుచున్న వాఁడను............దుగ్గిరాలాయనయొకఁడు బయలుదేరి స్వకులజులనే కొందఱ సహాయులనేర్పరచుకొని "ప్రబోధిని" యను పేర నొక మాసపత్రికం బ్రకటింపసాఁగె. లోకములో నెందఱెన్ని పత్రికలఁ బ్రచురించుచుండలేదు? అవిఅన్నియును గొన్ని కేవల ప్రబంధప్రాచుర్యముతో నొప్పునవియును, గొన్ని ప్రవృత్తినివేదకములును గొన్ని ధర్మోపన్యాసబహుళములును నై సకలజనులచేతను గౌరవింపఁబడుచున్నయవి. ఈనూతనసృష్టయగు ప్రబోధినియైతేఁ గేవల స్వర్ణకారమాననీయయును రథకారస్తుతిపరయును నిందితభూదేవయును నై తదఘశాలేతరుల కేరికిం జదువ ననర్హయగుటయేకాక యనవసరముగాఁ దమకు మామూలులేని యకృత్యమునకుం జొరఁబడి యస్మదాదుల కొకకొంత నష్టముగలిగించినందుకు వ్యవహరించుచుండెడి నా దూషణములతో నిండియు నుండఁ జొచ్చె.........యస్మద్విరచిత సంస్కృతాంధ్ర ప్రబంధములనేమి, ప్రాచీనకవిప్రణీతములనేమి, పురాణస్థములగు తత్తత్సర్వజనావశ్యంభావ్యవిషయములనేమి, ప్రచురించుచుండుటకయి యొకపత్రికను నిర్మింప యోజించుచున్నవాఁడను గానఁ దత్పత్రికయందే యేతద్రథకారవిషయమైకూడఁ గొంతకాలమువఱ కొకకొంత వ్రాయనిచ్ఛగించి ప్రకృతము చాలినంతపోషకసమూహ మేర్పడకుండినను నన్ను స్వాస్థానవిద్వత్కవినిగా ననుగ్రహించిన శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్షస్వాములవారి యాశ్రయపుబలముచేతను, బండితపక్షపాతులును, సత్కార్యనిర్వాహకులును, వదాన్యులును, నర్సరావుపేట డిస్ట్రిక్టుమునసబ్ కోర్టు ప్లీడరులును, నాకు బాల్యస్నేహితులు, నగు మహారాజశ్రీ పులిపాక పూర్ణయ్యపంతులుగారు గ్రమముగా

ఉ॥ ప్రాథమికంపుసంచిక యపారముదం బొడఁగూర్ప నెందఱో
మాధురి కిచ్చమెచ్చి బహుమానముగా లిఖియించి *యుత్తరాల్

దమమిత్రులనేమి పార్టీలనేమి సహాయులఁగాను జందాదారులఁగాను జేయఁగలనని వాగ్దానముఁజేసి కొంత ప్రోత్సాహపఱచుటచేతను బ్రబంధప్రకటనాభిలాషంగాని కులాభిమానముతోఁ బాటుపడుచు మోయలేనిబరువు నెత్తికొంటినను దయాళుతంగాని కొందఱు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రు[లస్మత్పత్రికాబాలికప్రవృద్ధికై తోడుపడుదురను నమ్మకముచేతను మాపత్రిక కీనెలలోనే ......"యభినవసరస్వతి"యను నామకరణము జేసితిమి.

---

* ప్రియమిత్రుఁడా! కంభంపాడు.
15-8-08

......తమచే బ్రచురింపఁబడుచున్న "అభినవసరస్వతి"యను మాసపత్రిక ముట్టినది. అపరిమితానందభరితుఁడనైతి......బ్రహ్మద్వేషకులైన వడ్లకమ్మరబత్తులపై మీరు దెచ్చినదావాకు మిగులసంతసించినాఁడ......యీసంకరకులముయొక్క ప్రగల్భాలు యణచుటకు మీరుప్రయత్నించుచున్నారు గాన యిక్కడ నా స్నేహితులవల్ల కొంత చందావసూలుపర్చి తమకుపంపుటకు ప్రయత్నించుచున్నాను......

మంచిళ్ల నారాయణరావు.

మిత్రరత్నమా! తుమ్మకోట
17-8-08

మీరుపంపిన "యభినవసరస్వతి"యను మాసపత్రిక నాకుచేరినది. దానిని కృతజ్ఞతాభివందనములతో నందుకొంటిని......మీరుచేయబూనిన యనన్యసామాన్యవిద్యుక్తకార్యనిర్వహణంబునకుం దోడ్పడ నేనెంతయు నసమర్థుండనయ్యు మీకు నాయెడల గల స్నేహవాత్సల్యంబును, నాకుమీయందుగల గౌరవాతిశయమును మీరుయుద్యమించిన కార్యభారంబును దలంచి మీమాసపత్రికకు నేను నొకచందాదారుగా నుండగోరుచున్నాఁడను.

సాధుత వెల్లడించుకోవసాగిరి, †తాండ్రనృసింహశాస్త్రి యొం
తే ధనలాభమాపనివిధించి గడించె యశంబు మెండుగన్ ॥ 227

సీ॥ స్వగ్రామమునయందు సభకూర్చి తొల్దొల్తఁ
జందాల్ వసూల్ చేసి స్వయముపంపె
అందందుఁగల సుహృద్బృందంబునకుఁ జెప్పి
తగినచందాదారులుగ నొనర్చె

మూర్ఖజనాళికాటపట్టనియెంచబడుచున్న మనపల్నాటిసీమయందుసహితము మీవంటిపండితోత్తములుండుటయు నిట్టివార్తాపత్రికలుబయలువెడలుటయు దేశాభిమానము, మతాభిమానము, వృద్ధిబొందుటయు చూచుటవలన నేను సంతోషసంభరితహృదయారవిందుండనైతి, మీ క్షేమంబు దెలుపగోరెద.

ఇట్లు, ప్రియమిత్రుడు, శా॥ కృష్ణారావు.

† అయ్యా! { దుగ్గిరాల. 5-8-08.

యిప్పటికి షుమారు పదిమాసములనుండి మాగ్రామకాపురస్తుడు......అగు వడ్డెపాటి నిరంజనం......ప్రబోధినిఅనుపేర నొకమాసపత్రిక ప్రకటనచేయను దానిలో నంతర్లాపికా బ్రాహ్మణదూషణ యుండియుండె......యీపత్రికలోనినిందార్థము తెలిసియు చేయునదిలేక తెలియనివానివలె నూరకుంటిని. నేటికి......భవత్ విరచితపత్రికాలోకనమువలన మాగ్రామవిలేజిమునసఫుగారగు 1 జంపాల వెంకటసుబ్బారాయుడుగారున్నూ 2 వెనిగండ్ల వెంకటసుబ్బయ్యగారున్నూ 3 జంపాల సంగయ్యగారి అప్పయ్యగారున్నూ 4 మాగ్రామకరణంగారగు మ॥రా॥ చైవం రామమూర్తిపంతులుగారున్నూ అస్మదాదులము మరికొంతమందిన్ని, అపరిమితానందభరితులమయినాము......యభినవసరస్వతికి సాయోపినకొలది అచ్చటచ్చట చందాదార్లనునిర్ణయించెద......అవకాశమున్నయెడల యొకపర్యాయము మాదుగ్గిరాలకు తామువిజయంచేసి తమవ్యక్తినికనుపరచి భవదీయవాక్ మృదుమధురకవితాలాపంబుల మమ్ముల సౌమ్యపిలచేయవలయునని ప్రార్థించెద......

భవన్మిత్రుడు,
తాండ్ర నృసింహశాస్త్రి.

నన్నుఁ దోడ్కొనిపోయి మన్ననల్ గావించి
కూర్చెసహాయులం గొంతమంది
తానెఱింగినయట్టి ధన్యాత్మునకునెల్ల
బోధచేసిమరల్చె బుద్ధినిందు

......నేను సంగం జాగర్లమూడి అనే గ్రామము వెళ్లినాను......ఆగ్రామములోని బ్రాహ్మణబృందమునందఱిని నొకచోటికిరప్పించి ప్రస్తుత మఘుశాలలుచేయుచున్న నిందయును దానికి తాముచేయుచున్న నిశ్చయప్రయత్నమున్ను ఒకగంట వెలువడించినాడ. తమప్రయత్నమునుగూర్చి యందఱు అనేకవిధముల కొనియాడిరి......ద్రవ్యసహాయమును చేయబూనిరి......త్వరకాలములోనే వారొనరించెడు సహాయద్రవ్యమును తమకు పంపించెదను. యింతియేకాక యీ తేదీననే మాగ్రామములోనుండెడు బ్రాహ్మణబృందమునందఱినిచేర్చి ప్రస్తుతము తమయుద్యమమునుగూర్చి వారితో ముచ్చటించగా వారందఱు అపరిమితానందము నొంది తమయుద్యమమును కొనసాగునట్లు వేవిధముల ప్రార్థించుటయేగాక వారు తమపత్రికకు చందాదారులుగాచేరుట కియ్యకొనిరి.

దుగ్గిరాల 13-9-08 } తాండ్ర నృసింహశాస్త్రి వ్రాలు

......చాలామంది......యేతీరునయినను ఒకపర్యాయము యీదుగ్గిరాలకువచ్చి తమ స్వరూపస్వభావమును కనుపరచి వెళ్లవలయుననిన్ని కోరుచున్నాను......యీఅయిదుగురు చందాదార్లకు గతించిన రెండుమాసముల పత్రికలున్ను కష్లయింటునకళ్లున్ను వీ, పీ, గాపంపిస్తే వెంటనే తమచందాధనము నంపెదమని నిన్నటిదినమున మంచికలపూడిగ్రామములో నాయెదుట కంఠరవేణా చెప్పినారు......తాము యెప్పుడు యీదుగ్గిరాలకు దయచేయునదిన్ని ముందుగా ఒకవుత్తరముద్వారా నాకు తెలుపవలెను......కొద్దిలో కొంతచందాధనము పోగుచేసి పంపుచున్నాను......

18-9-08 తాండ్ర నృసింహశాస్త్రి వ్రాలు

......తాండ్ర నృసింహశాస్త్రి..... ....ది 8-10-08

......యీపదిమందియొక్క చందాధనము ముందుగా తమకార్యస్థానమునకు......పంపుచున్నాను.

......మహారాజశ్రీ సంగంజాగర్లమూడి కాపురస్తులగు క్రొత్త శివలింగయ్యగారిపేర వారంరోజులక్రిందట నేను వ్రాసినవుత్తరములో పోషకులుగాగాని సహాయులుగాగాని యుండవలసినదనిన్ని యీఅభినవసరస్వతికి తమరందఱగానుండుడనిన్ని వ్రాసినాను.........

సలిపెనింకను నెన్నియో సాయములను
శ్రీకరుండగు తాండ్రనృసింహశాస్త్రి
చాలనటు కభినవసరస్వతికి మున్ను
వ్యాప్తిగలిగించినటువంటి యనఘుఁ డితఁడె. 228

క॥ ఈరీతి మొదటిసంచిక, సూరిజనస్తోమమునకు స్తుతిపాత్రంబై
మీరుచునుండఁ బ్రబోధిని, ప్రారంభము చేసె?దూఱ నత్యంతముగన్

తే॥ ఆప్రబోధినితిట్లకు నవలినెలల
*నుత్తరంబిడె నాపేప రుచితరీతి

? 1908 సం॥ జూన్, జూలై, ప్రబోధిని,

(అభినవసరస్వతి)

అవాచ్యప్రసంగములతో నీపత్రిక యభినవముగ బుట్టినది. పురిటిలోనుండి యనాఘ్రేయములగు నశుద్ధవాసనల జిమ్ముచున్నది చెడుగవులుతో నెలకొనిన యీపసికూనను పెద్దపురిటిలోనే వెన్నెమ్మ తన్నుకబోవునేమోయని సంశయించుచున్నాము కాని తాను చెప్పరాని వాని చేపట్టినను వెన్నెమ్మ యీపసిబిడ్డ తండ్రికి పెద్దాడుపడుచట! దయదలచునని తండ్రి యూఱుచున్నాఁడు! పాలకుమాత్రము దేవులాడుకొనుచున్నాఁడు. అయినను పసిబిడ్డలపాలిటి పెనిమిత్తియగు నీవెన్నెమ్మ మిన్నకుండునా? అయ్యో! పాపము పాలులేనియీపసిబాలయేవని పాలఁబడు నోకదా! ఉగ్గుపాలతోనే గొంతుపూడ వరిగింపవేయఁగలము గాని శిశుహత్యకు వెఱచి కొన్నిదినవారములవఱకు సైరించుచున్నాము. కష్టపడి కన్నతండ్రి జాగ్రత్తతో బోషించుకొనును గాక!

* 1908 సం॥ అక్టోబరు, అభినవసరస్వతి,

ఆర్యులారా! ప్రబోధినీకారుఁ డీపత్రిక 1వ సంచికపై నాక్షేపించి వ్రాసినమాట వింటిరా? పసిబిడ్డలపాలిటి పెనుమిత్తియై వెన్నెమ్మయని యొకరత యున్నదఁట! అది నెలబాలయైన యీయభినవసరస్వతిని దన్నుకొనిపోఁజూచుచున్నదఁట. ఆ వెన్నెమ్మ తానుజెప్పరానివానిఁజేపట్టినను నీపసిబిడ్డతండ్రియైన నాకుఁ బెద్దాడుపడుచఁట. అందువలన దయదలచునని నేనూరుచున్నానఁట......తాను బ్రాగ్దేశీయుఁడౌటఁ గడు నాగరికుఁడననియు, బుద్ధిశాలిననియు, నిందలియర్థము నందఱును గనుగొనలేరనియు నిట్లు వ్రాసినాఁడు.

ఎన్నాళ్ళనుండియో తనమనసునను కక్కసమంతయు వెళ్లిపోను నీముక్క వ్రాసినాఁడు. కానిండు, ఆ చెప్పరానివానిమాట ముందుయోజింతము. జగముపుట్టఁగాఁ బుట్టి చతుర్ముఖునకిల్లాలయి సకలదేవతా పూజనీయయయిన జగన్మాతయే నిరశనవ్రతుఁడ్నై శరత్త్రియ మొనరించ్చిన తపమునకు మెచ్చివచ్చి మాయింట నవతరించెఁగానివారిచిన్నదివరే నెన్నఁడేవ్వరిచే వినబడనిదై యొక్క వారికిమాత్రమేయూనసీయయగు సామాన్యకాదు. అట్టిదానిపయికి, దన్నుకొనిపో నొకవేళ శత్రుప్రేరితయయి వెన్నెమ్మవచ్చినను గంసప్రేరితయయి భగవదవతారమయినవెన్నునికిఁ జన్నియవచ్చినచెన్నమ్మగతియేపట్టును. ఇదియునుంగాక యభినవసరస్వతి పురిటిలోనే యవాచ్యప్రసంగములతో నశుద్ధములగుదుర్వాసనలతో బయలుదేరినదనియు నేను బాలకు దేవులాడుచున్నాననియు వ్రాసిరి. మాకుఁ బదిదినములవఱకే పురుడుండుమర్యాద గాని పదిదినములు గఁడచి నామకరణమయినతర్వాతఁగూడ నుండునదిలేదు......ఒకచెంప నభినవసరస్వతియని యుచ్చరించుచు మరలఁ బురుడనియనుట వారిబుద్ధికౌశల్యమునకేతగు, బురిటిలోమాత్రము లోకముతోపాటు మాపిల్లలకు దుర్వాసనయుండుమాట సత్యమే. వారంతేఁ బ్రజాపతులుఁగానఁ బురిటిలోఁగూడ వారిపిల్లల కత్తరువాసనయే పెట్టుకొనిరి. ఆ ఘుమఘుమాయింపులు మాపిల్లల కిప్పటికినివలదు. ఉన్నప్పటినుండి పరపురుషులువచ్చి పయినఁబడుచుందురు. ఉగ్గుబాలతోనే గొంతుపూడ వరిగింజవేయగలిగియుఁ బ్రకృతము శిశుహత్యకు వెఱచి కొన్నిదినములయినతుద స్త్రీహత్య గావింతురఁట......సాధ్యమైనచో శిశుహత్యకు వెఱవకపోవచ్చును, స్త్రీహత్యకు వెఱవకపోవచ్చును, గోహత్యకు వెఱవకపోవచ్చునుగాని, యభావమందు విరక్తిలేకున్ననెట్లు? గరుడధ్వజుఁడు కడుపునఁబడ్డదాదియే కంసుఁడు కసిమసంగి కావలసినన్ని కొనిపోనిఁచేతలు గావించెగాని కడకుఁ గాలుపురికి గమనముకట్టుట తనపాలే యైనది......మాసరస్వతి బాలయేయగుఁగాక, రాళ్లఁబొడచినను జావులేదు. అందఱును బాలలకు బాలకయియే దేవులాడుదురు గాని పాపాల కెవ్వరును దేవులాడరు. మాపత్రికయందలి ప్రసంగములు సత్కులప్రసూతులకును ఋజుమార్గపవిత్రకులకును వాచ్యములుకాని నాస్తికులకు......నవాచ్యములే, పదిదినములవఱకు పాలివారినే యశుద్ధులఁజేసెడి పసిపాప నశుద్ధవాసనల జిమ్ముటకాక్షేపించినయవివేకిని మరలనాక్షేపించుటకన్న నవివేకమేలేదని యిప్పటికింతటితో విరమింతును

1908 సం॥ అక్టోబరు ప్రబోధిని,
(అభినవసరస్వతి)

నీతిరహితములగు తుచ్ఛప్రసంగములే ప్రధానవ్యాసములుగాఁగలది యీపత్రిక యొక్కటియే పల్లెనాఁటిలోఁబుట్టి ప్రబలినది. ఇందలి యసంగతప్రసంగములకుఁ బ్రత్యుత్తరమిచ్చుటకు నించుకయయిన మాకవసరము గానుపించదు. ప్రపంచమునం దెన్నియో వార్తాపత్రికలు కలవు. అవియన్నియు నొకసంఘమునుగూర్చియో, యొకమతమునుగూర్చియో, యొకవిద్యనుగూర్చియో, యొకభాషనుగూర్చియో, యొకదేశమునుగూర్చియో, లేక యన్నిటిగూర్చియో, అభివృద్ధినిగోరి పాటుపడుచుఁ దమముఖ్యోద్దేశము ప్రధానవ్యాసములయందు వెల్లడించుచు నెట్లయినఁ బ్రజలనుద్ధతికిఁ దెచ్చుట స్వాభావికమైయున్నది. యీయభినవసరస్వతియో ప్రత్యేక మొకసంఘమునుదూషించుటయే ప్రధానోద్దేశముగ గానుపించుచు దుడుకు గన్నుగానక దన్నుదాఁ దిట్టుకొనుచున్నది. ఇట్టియున్మత్తప్రలాపములకొకవేళఁ బ్రత్యుత్తరమివ్వ నుద్యమించితిమేని ఱాఁగుబోతువానిఁ బలుకరించినట్లగును......మురికినీటిగుంటను కదిలించినకొలఁదిఁ దుర్వాసన హెచ్చుచుండును గాన నీతుచ్ఛపుఁబ్రాతల ఖండింపఁబూనుట యనర్హగ్రంథములకుఁ బ్రబలహేతువని విడిచెదము. అనేకులు స్వకులస్థులు చివాట్లుపెట్టి సవరింపఁబూని శ్రమపడి నిరర్థకమనివిడిచిన నట్టిదానితోడ మాకేమిప్రమేయము? వారిమాటఁ విని బుద్ధితెచ్చుకొనిన తెచ్చుకొననిండు లేకున్న తనదుర్మార్గముననే పడియుండనిండు.

ఏతద్విమర్శము.

1908 సం॥ నవంబరు డిశంబరు (అభినవసరస్వతి)

ప్రపంచమునఁ బ్రచురింపఁబడుపత్రికలు బహుజనసమ్మతములయి పలువిషయములఁ బ్రశంసించుచుండ నందుఁ బ్రబోధినిమాత్ర మొక్కకంసాలులయభివృద్ధిఁగోరియే వెలువడుచున్నయది...ఈప్రబోధిని వెలువడినను వెలువడకుండినను లోకమున నానాఁటికి నాగరికతబలియుచుండుటచేఁ గంసాలులు కళావంతులగుదురనుటకుమాత్ర మించుకంతయు సంశయముండదు. ఒక్క కులాధిపులుకారనియే నాయాశయముకాని తక్కినవిషయములలో "తుష్యతుదుర్జనః" అను న్యాయమున వృద్ధికివచ్చినవత్తురు గాక నాఁటి కల్లలాడి యొకయిల్లుజేయుమనినరీతి విద్యాదూరులయియున్న స్వకులజుల నుద్ధరించుటకై...చేసెడి యుద్యమముమాత్రము శ్లాఘ్యతమమే.

కులాధిక్యతంగూర్చి ...... పడెడిపాటుమాత్రము చివరకు జడమనీషుఁడగు చంటివాఁడు చందమామనుబట్టుటకై శయములుచాచుక్రియ ననుకరింపకపోదు. శ్లో॥ "స్వగృహేపూజ్యతేమూర్ఖః" అనున్యాయమున మూర్ఖుఁడితరస్థలములలో వాఙ్మాత్రముచేనైన సంభావింపఁబడకున్నను నింటమాత్రము పెండ్లముబిడ్డల నేడ్పించుకొనితినును. అటులనే ముఖ్యవర్ణులముచ్చటయటుండ హీనవర్ణులచేనైన నించుకంతపూజవడయనికంసాలులు తమలోఁదమ హోహో మీరుపెద్దలన్న మీరుపెద్దలని పరస్పరగౌరవములుపలుకుకొనుచు సంతోషపడినను నాలుగుముక్కలు చదువుకొనిమనపూర్వులు కొండమీఁదనుండి క్రిందఁబడిరనియు, మనపూర్వులు కడుపునిండ నన్నముఁదినిరనియు, మనపూర్వులు కొయ్యలు లెస్సఁ జెక్కఁగలిగిరనియు, వ్రాసికొనుచు మూర్ఖతముల మాడుభుజాలుగాఁ బొంగింపఁగలిగినను నెవ్వరిసొమ్మేమియుఁ గర్చుగాలేదు. తండ్రి కొడుకునెత్తికొనిముద్దాడునపుడు బంగారుఁబుకొండనియు, నన్నేలెడిదొరయనియు, నాపాలిటివేల్పనియు, నెన్నియోపలుకులుపలికి యాత్మను సంతృప్తిపఱచుకొనుఁగాని యాకొమరుఁడెన్నటికిని నితరులకడమాత్రము పైశబ్దములచే వాచ్యుఁడుకాఁబోఁడు. ......సీ॥ "జనియించితిమి సర్వజనవందనీయ సద్బ్రహ్మాన్వయపుఁ బయోరాశియందు" అనివ్రాసికొనుటకుసాహసించిన కంసాలి యెట్టియకృత్యమునకైన సాహసించును......బత్తులారా......అఖిలవేదశాస్త్రములను నాకాపుదిరుగ వేసి యఱువదిహాయనములు పరిశోధించినను విశ్వబ్రాహ్మణశబ్దముకాని, తదర్థవాచ్యులుమీరనికాని, తద్వాచ్యులకీయధికారముకలదనికాని, తేలదు. అట్లుతేల్చెడివిద్వాంసులు మీజాతినున్నవరుసకు విశ్వబ్రాహ్మణపౌరుషేయశబ్దములకు సరియైనవ్యుత్పత్తిఁజెప్పి సశాస్త్రముగ సయుక్తికముగ మీయందు సార్థకతపఱచి ముందునెలపత్రికలోఁ బ్రచురించునటులఁజేయుఁడు. ఇదియునుఁగాక పూర్వముమీరు దేవునకేమి దేవునకుందేవుఁడగు భూదేవునకేమి భక్తులరైవర్తిల్లినకతమ్మునఁ దచ్ఛబ్దతద్భవమగు బత్తులను ప్రతీతి వడసితిరి. "పోడుసుమీకీర్తికాంత పొందినపిదప" అనునీతికనుగుణముగ మధ్యమధ్య మీలోఁగొందఱు వివేకదూరులై దురహంకారమున వర్తించినను బత్తులన్నపేరుమాత్రము మాయలేదు......నిజాము దేశమందంతటను నగసాలులు బ్రాహ్మణులకుఁ బూజానమస్కారములుజరుపుచు విధేయులైయుండుట కనులారఁజూచుచున్నారము. అచ్చటియగసాలులొకబ్రాహ్మణులకేగాక శూద్రాదులకుసైతము భృత్యప్రాయులై వారిచే హీనసంబోధనచేసిపిలువఁబడుచుసుప్రసిద్ధముగమద్యపానాదిక్రియలనాచరించుచుండుట ప్ర

త్యతము. అట్టిత్రాగుఁబోతులను నాత్మీయులఁ 'అగ్రవర్ణులముమన,, మనియాసఁగొల్పుచు నసత్యాలాపములచేఁబత్రికనింపెడివానివిత్రాగుఁబోతుకూఁతలోఁ లేక నావిత్రాగుబోతుఁ కూతలో వేఱ చెప్పకొనవలసినపనిలేదు. పత్రికలేవ్రాయ మొదలిడి పండితుఁడనని పేరు బెట్టుకొన్నవాఁడు ప్రతిపక్షులఁవ్రాతలు శాస్త్రీయములగుయుక్తులచే ఖండింపఁబూనుగాని, "కూడనురుకలేక నాచుట్టుబలాదూరు,, అన్నట్లు లిందలియసంగతప్రసంగములకుఁ బ్రత్యుత్తరమిచ్చుట మాకనవసరమని యెన్నటికిని వ్రాయఁడు. ఇందుకేకాబోలు 'ఒకసిబోనియమ్మ మసిబూసుకొనె,, నన్నసామెతపుట్టినది. శ్లో॥ "విభూషణం మౌన మపండితానాం,, అవిద్వాంసులకు మౌనధారణమే భూషణము......ఐతేప్రబోధినియొక్కజాతిని వృద్ధికిఁదేఁ బ్రచురింపఁబడ నొకజాతిని దూషింప మాపత్రిక వెడలెననిక దాయాతఁడన్నది. కులములన్నియు నీశ్వరకల్పితములై కలిగినవికలిగినట్లె తత్తదుచితగౌరవములనందుచుండినవిగాని మధ్య వృద్ధికిఁదేఁబడునవికావు. ఇపుడువృద్ధికి రావలసినకులమున కిదివఱకు వృద్ధిలేవల్లెకదా. ఇకఁ గులాభివృద్ధికై నీచకులస్థులందఱు నొకపత్రికప్రచురించుకొనవలసినదే. వేదవేదాంగబోధితులేమ్మై తాము బ్రహ్మకులసంభూతులైయున్నప్పుడు మనమిట్టివారమని యొకరికొకరు దెలుపుకొనుచుఁ బత్రికలేల్వ్రాయవలె. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులును, దదితరులును, తమకులాధిక్యముఁదెలుపుకొనుచు బత్రికలుప్రచురించుచుండుటఁ గానము. అట్టిపత్రిక వైశ్యయొకటియున్నదన్న నది లోకమున నీచముగావ్యవహరింపఁబడుకులమున కుత్కృష్టతఁ దేవెడలినది మాత్రముకాదు మూఁడవవర్ణమై యేకారణముననో జనులు లుప్తనిజధర్ములయినత్రిణ్లుటచే యజనాధ్యయనదానాదులు మనకు స్మృతిసిద్ధములయియున్నవి కావునఁ దదాచరణ మర్హమని దానబోధింపఁబడుచున్నది. అట్లు లగసాలులును బ్రథమవర్ణులై ప్రప్రథమున శాస్త్రవిహితములగు సకలకర్మలును గలవారై క్షత్రియవైశ్యాదులచేఁగూడ వందితులై యున్నను మధ్యకాలమున నదియంతయు నంతరించి హీనస్థితికివచ్చినందున మరలమేము బుద్ధిమంతులమై తదున్నతస్థితికిఁదే నీపత్రికఁబ్రకటించుచున్నారమని యన్నచో శ్లో॥ 'సంధ్యాతిక్రమణం యస్య సప్తరాత్రమపిచ్యుతం, ఉన్మత్తదోషయుక్తో వా పునస్సంస్కారమర్హతి'॥ అను శౌనకోక్తి యేడుదినము లున్మత్తుఁడై సంధ్యవార్చకున్నను మగుడ నుపనయనార్హుఁడగునని యుండ నెన్ని వేలయేండ్లక్రిందనో సన్నికర్మలును నడుగంటి ప్రథమవర్ణులని యెవ్వరికిఁ దెలియబడకయుండ మరలఁ దద్బ్రహ్మత్వముఁ సాధించుకొనువారు మొదలే ప్రాయశ్చిత్తముచే శుద్ధులుకావలెనో యొకటివిమర్శింపవలె,

అంత?గామా-క్షి ప్రత్యక్షమయ్యేవారి,

ఒకమనుజుఁడు తనజీవితములోఁ గొన్ని దినములు దోషియైయున్నఁ బ్రాయశ్చిత్తశుద్ధుఁడగుఁగాని వంశములకువంశములే దోషపూరితములైయున్నఁ బ్రాయశ్చిత్తమే ధర్మశాస్త్రమందును విధింపఁబడియుండదు. దోషికిఁ బ్రాయశ్చిత్తమువినా శుద్ధిలేదు. కావున నీపత్రికమూలమున నగసాలులకుఁ గులాధిక్యమువచ్చుట గొడ్రాలికిఁ గొడుకు బుట్టుటవంటిదేకాని వేఱుకాదు. నిజమున కట్టియుత్కృష్టతవచ్చినను రాకున్నను దద్వర్ణుల మసిఁబూసి మారేడుగాయఁజేయు నేదియో యొక యంత్రమునుబన్నినవాఁడు స్వకులాధిక్యపువ్రాఁతలేవ్రాసికొనక మరలబ్రాహ్మణులపై రేలమెత్తవలె ఇరువర్ణములవారును బ్రాహ్మణులగుట యసంగతమని బ్రాహ్మణు న్నబ్రాహ్మణుఁజేసినఁ గాని తాముబ్రాహ్మణులముకామనియా? సరే శాస్త్రిచర్చయటులుంచి లోకానుభవమేమాత్రము. ఒకనిగృహక్షేత్రారామాదులు మఱియొకని యనుభవములో 12 వత్సరములున్నంతనే ప్రథమునికి వానివిషయమయినహక్కు దొలఁగిపోవుచుండ వేలవత్సరములనుండి వీరియధీనముయియున్న బ్రహ్మత్వము మరలఁదమకేరీతిలభింపనున్నదో యోజింపుడు.... మాపత్రికయొకసంఘమును దూషింపనే వెడలుగాఁక. ఒకసంఘమును భూషింపవెడలిన యాపత్రిక బ్రాహ్మణసంఘము నేమి సంఘకార్యమున సమర్పితసర్వస్వుఁడనైన నన్నేమి, మరల దూషింపదొరకొనుట చేటుకాలమువచ్చికాదా? ఇట్టియెడ నభినవసరస్వతితత్సంఘదూషణకై వెడలినను నొకతప్పుగాదు. ఐనను మత్పత్రిక యుక్తియుక్తముగను, శాస్త్రిసమ్మతముగను, బ్రబోధినిని బూర్వపక్షముఁ జేయుచున్నది కాని...... తిట్టుటలేదు........యెవరికులస్థు లెవరిఁ జీవాట్లుపెట్టి సవరింపఁబూనినిడిచినది గుంటూరువాణీప్రెస్సులోఁబ్రచురింపించిన తగాదానోటీసులుసంపాదించిచూచినవారికిఁ దెలియఁగలదు.

? 1908 సం॥ అక్టోబరు ప్రబోధిని,

కామాక్షి

(అభయవచనములు)

మద్భక్తిశీలురగు విశ్వబ్రాహ్మణులారా! అభయవిహితములగు మదుక్తు లాల కింపుఁ డాలకింపుఁడు!! మీసంస్కరణోద్రేక మభివృద్ధిసేయుఁడు! మీయూహలఁ బెనుపుఁడు! మీయుద్దేశముల నేకీభవింపుఁడు!

మీ యవ్యాజ కులభక్తి నపారముగ నొనర్పుఁడు! మీవిద్యాతేజస్సులఁ దేజరిల్లఁ జేయుఁడు! మీవిముఖులకు భీతిలకుఁడు! మీకపటసుముఖులతోఁ గలియకుఁడు! ప్రస్తుతము మీసంఘమునందుఁ గొందఱి కావంత మనస్తాప ముదయమైనది. అందులో దాని నగ్గలపఱచి మొగ్గరమునకుఁదే నూహించుచున్నారు. ఈయుద్దేశము వలదువలదు. ఎవ్వఁడో యొకమూర్ఖుఁడు త్రాగుబోతుమాతలతో నోటికివచ్చినట్లు విచ్చలవిడిగూసినంతమాత్రమున మీకు హెచ్చుదగ్గునా? మీకులాధిక్యత కొలఁదియగునా? కించిద్గుణాగుణమెఱింగినసభ్యులెవ్వరును మి మ్మనాదరణసేయరు, ఆబాలిశాధము గౌరవింపరు. అతఁడాక్షేపించినకొలఁది మీయంతరంగములఁ బ్రజ్వలింపుఁడు. ఆతఁ డధికప్రసంగముల కాలవాలము. అతఁ డున్మాదుఁడై కన్నుగానక తన్నుఁదాఁ దిట్టుకొనుచున్నాఁడు; క్రొత్తబిచ్చగాఁడనని కొట్టుకొనుచున్నాఁడు. జాతినీతిలేని యామాతలకు భీతివడి యాతని కదలించుట భావ్యమా? దురభిమాను లెవ్వరో వానిమాటలువినియు, వానిచేష్టలుచూచియు, సంతసించి మేనువెంచి మనశ్చంచలురై తిరుగుచుండినమాత్రమున మీకేమితొందర? వాఁ డెన్నియో వేసములు వేయఁగలఁడు, వేసినయన్నిటిని తెలిసి యూరకుండుఁడు! ఇటీవల నామూర్ఖుఁడు గూఢాకారంబున మీసంఘకార్యస్థానమునకు రాలేదా? వచ్చి తనపేరు వెళ్లఁబెట్టెనా? లేదులేదు. మాఱుపేరు పెట్టికొని తన యనామకత్వమే స్థిరపఱచెఁగదా! నామకుల కనామకునితోఁ బనియేమి? మీరభివృద్ధికి వచ్చుట యతనికులమున కనర్థదాయకమఁట! మీశోభ యతనికి రోగమఁట! వేయేల మీరెంతవైభవముతో విఱ్ఱవీగెదరో, అతఁ డంత కండ్లకుఁ గంపగొట్టుకొనునఁట! మీరు మనఃపూర్వకముగ శత్రుత్వముఁదీర్చుకొనఁగోరితిరేని విద్యాసంపదఁ బూర్వరీతి నభివృద్ధిసేయుఁడు. ఓర్వలేక కుళ్లికుళ్లి యతఁ డంతటితో నశించును, సత్యముగ నామాట నమ్ముఁడు! సంశయింపకుఁడు!! ధీరస్వాంతులుకండు!!!

కల్లె? మీనాక్షి ప్రత్యక్షమయ్యె మాకు॥ 280

1908 సం॥ నవంబరు, డిశంబరు (అభినవసరస్వతి)

మీనాక్షి (హితవచనములు)

ధర్మశీలురగు సుర్వీగీర్వాణులారా! ప్రబోధినీదుర్భాషాశ్రవణమున నిరుత్సాహులుకాకుఁడు. అది మొదలే యఘశాలప్రబోధిని; అట్టికల్పితాలయాల మేల్కొలుపు వచ్చినది యేమి మొఱుఁగ కెట్లూరకుండు? మొఱిగి మొఱిగి నోరు నొప్పిలేచి యదియే యూరకుండు. అంతియేకాని సంతతనిద్రాణులగు స్వర్ణకారుల మేల్కొలుపునని యనుకొనకుఁడు. ఒకవేళ మేల్కొలుపునే చూడుఁడు, మేల్కొని వారుచేయునది యేమి? కులాధికులగుదురనియా? కుక్కతోఁక చక్కఁగనిలిచినఁగదా కులాధికులు వీరలగుట? వాండ్రను గామాక్షి యభయమిచ్చి ప్రోచుననియా? కళవళమందుచున్నవారు. లేదులేదు; వట్టిమాట. వాండ్రల్పసంతోషులు గాన నట్టి హాస్యాస్పదములగు మాటలు వ్రాసికొనిరి. కామాక్షియన మద్భిన్న గాదు. భక్తవత్సలనగు నేన బహురూపధారిణినై యనేకదివ్యస్థలముల ననేక నామములతో వెలసియుందును. అట్లు కామాక్షి మద్భిన్నరాలై యావైదేయులకు వరప్రదాత్రియేయగువరుసకుఁ బ్రవిష్టతవాలయులై తద్వ్యక్తిం బూజింపరానిండు. వీరిగతి గనఁబడును......ఆ కలాదుఁ డెట్టువేసి చేపనుగుంజినలాగు ప్రబోధినీమూలమునఁ జల్లనిమాటలుచెప్పి బత్తుల సర్వస్వమును హరించుచున్నవాఁడు. తనూర్ఖశిరోమణుల కిప్పుడు జ్ఞానమురాదు. "తడిసికొని గుడిసెఁగప్పరు" "వెరుఁగుటవిఱుగుటకొఱకే" యని వాండ్రయూహలు. పెరిఁగినకొలఁది కడగాఁబోయుడిది మీఁదవేసికొని చివరకుఁజెడిపోవుటయేకాని లాభమేమియులేదు. చావుతెలివి లావుపుట్టునని వీండ్రు మీకుభీతిలక తిరుగఁబడుటమొల్ల నకర్థసంప్రాప్తికే కాని వేఱుకాదు. సూర్యోదయప్రభృతి సుత్తెదెబ్బ కిరవగు పనిదుకాణములే వాండ్ర సంఘకార్యస్థానములఁట, అచటికి మనవాఁ డెందుకో యరిగెనఁట, అంతమాత్రమున నే వాండ్రముల్లెయంతయుఁ గర్చాయెనఁట, ఒకవేళఁ దాఁ బైనుండివచ్చునెడ మార్గమధ్యమునఁ దటస్థించినను మనవాఁడాయిల్లు "దుష్టందూరేవివర్జయేత్" అని తొలఁగవేసియే రావలసినదికాని శ్లో॥ "అన్వీతుకీం చాత్మవిద్యాం వార్తారంభాంశ్చలోకతః। ఇంద్రియాణాంజయేయోగం సమాతిష్ఠే ద్దివా నిశం॥" అనునార్యోక్తి ||జ్ఞప్తికివచ్చి వార్తాభిజ్ఞానముకొఱకై లోపలం బ్రవేశించె. ప్రవేశించి తనపనిఁ దాఁ జక్కపెట్టుకొనెఁ గాని తత్పూర్వోత్తరము లడిగి తెలిసికొనకుండ నాయింటిదొడ్డయని [illegible] గట్టివేసెనా? లేదు.

అట్టిచో నది గూఢాకారమెట్లగును. ఐతే నావిద్యదూష్యసురుఁజూచినంతనే వెలవెలఁబోయికాబోలుఁ బాపమాగృహస్థుఁ డొక్కమాటయైన నడుగఁజాలఁడాయె. ఏదియడుగఁదోఁచకున్నను నొక్కపేరుమాత్ర మడుగఁదోఁచెఁగాఁబోలు. అడిగిన నుడువకుండుటకు మనవాఁ డెంతయు భయపడువాఁడుకాఁడు. భయపడువాఁడు పలుమందికమసాలులతో బద్ధవైరమేల పెట్టుకొను? పేరడిగినఁ బురుషోత్తముఁడని చెప్పెఁగాని మాఱుపేరుఁబెట్టుకొనలేదు. ఆప్పృచ్ఛకుఁ డితరసంగతు లెవ్వియు నడుగకున్కచే నన్నిటికిం గొలికిపూసవలె బహ్వర్థదాయకమగు నొక్కటేమాట జవాబుఁజెప్పెను. అర్థజ్ఞానశూన్యులగు నగసాలు లతిగసఁగొనలేక యభిధానము దాచెనని యభిప్రాయపడిరి. ఐనను నామనీషి యది భవనమని యంతఃప్రవిష్టుఁడయ్యెఁగాని నిజమున కట్లు పోఁగూడనిదే. శ్లో॥ "యన్మనీషిపదాంభోజరజఃకణపవిత్రితం తదేవభవనం సోచేద్భకార స్తత్రలుప్యతే"॥ పండితులపదధూళిపడి పవిత్రతమైనదే భవనముగాని లేనిచో నది భకారశూన్యంబగు. ఈపండితుఁడువచ్చినందు కింతకండ్లుమండి యిట్టిపిచ్చివ్రాఁతలువ్రాసికొన్నవాండ్రు మఱియొకపండితునిరాకమాత్ర మభిలషింతురా! పండితాగమములేని దానికి భవనత్వసిద్ధియెట్లగు? ఐతే నది కమసాలపండితులకే గమ్యముకాని యన్యులకుఁ గాదుకాబోలు నిజమునిజము. ప్రబోధినిలోఁ దమసభల కన్యులు రాఁగూడదనికూడ నొకచో వ్రాసికొనిరి. అన్యులరుదెంచినఁ దమగుట్టుబైటబడుననియో, లేక పరిహాసముఁ జేతురనియో, యెద్దియో పెద్దయనుమానమొక్క టున్నయది. ఎప్పటికిని గళంకులు వివిక్తస్థానమే వెదకుచుందురు. పోనిండు, మనవాఁడుగూఢాకారమునసే యుండెగ నందము. అట్లైనను దప్పుకాదు. పూర్వము సుప్రశిద్ధనామములగు పండితులును ప్రభువులును గూఢచారులై వర్తిలుచుంట సుప్రసిద్ధము. ఆధునికులగు నిజాం మొదలగు నవనీశులయందును దదాచారము గనుపట్టుచున్నయది. ఇతరవిషయములువ్రాయునపుడు క్రిందఁ దమపేరులుప్రచురించుకొనుచుఁ బరదూషణమువ్రాయునపుడు ప్రచురింపభయంపడువాండ్రు నామకులగుదురుకాని యింతమాత్రమున కాధీరుఁ డనామికుఁడగునా? రేమళ్లెగ్రామంబునఁ దమకుఁ దాంబూలప్రదానం బొనరింప నీయని విశిష్టాద్వైతవిద్వాంసునిపైవ్రాసినయాక్షేపమందేమి వితండపువాది విరుద్ధపువ్యాజ్యంబని వ్రాసినవిషయమందేమి మఱికొన్నిదూషణవ్యాసములయందేమి యేరిపేరులైన వెల్లఁబెట్టిరేమోచూడుఁడు.

చ॥ మతిచెడి కొన్నిమాసములుమాత్ర మెవ్వో లిఖయించి యంతటన్
ప్రతిపదఖండనల్ గలిగి భాసిలుచుండిన నాదువ్రాఁతకున్
ప్రతిలిఖియింపలేకొ, పెరభావమెకల్గియొ, తత్ప్రభోధినీ
పతి ననుగూర్చి యొక్కటియు వ్రాయఁడుపాపము, తిట్టువ్యాసమున్॥

శా॥ ఈశ్వర్యంఘ్రిసమర్చనాదరమతిన్ హేరాళమాధారలో

అందుపైవచ్చుపూర్వపక్షముల సమర్థించుకొనఁగలిగినఁగదా వేళ్లబెట్టుటకు? ఎవరితగాదా యేమిలేని స్వకులోద్రేకపువ్రాఁతలలోమాత్రము యల్లయాచార్యులనియుఁ, బుల్లయాచార్యులనియు నెవ్వియో వ్యర్థాభిఖ్యలు వ్రాసికొనిరి. మనసరస్వతిలో నెప్పుడయిన వ్యాసకర్తలపేర్లు దాఁచఁబడెనా? ......ఈప్రకార మనామకత్వము తమయందేస్థిరపడుచుండ మరల మనవాని ననామకుఁడనుటకంటె యున్మత్తప్రలాప మేమున్నది. ఉన్మత్తునిఁజూచి మంచివాండ్రందఱునవ్వ మంచివాండ్రనుజూచి యున్మత్తుఁడు నవ్వును. వీండ్రకు వాఁడున్మత్తుఁడు గాఁగనఁబడ వానికి వీండ్రున్మత్తులు గాఁగనఁబడుదురు. నీచవర్ణులకు బ్రాహ్మ్యధర్మములబ్బుట దేశమునకు క్షేమంకరముగాకునికి మనవాఁడు మదాజ్ఞచేఁ దద్గర్వనిర్వాపణమునకై కంకణముగట్టినాఁడు. తొల్లి యొక శూద్రుని తపశ్చర్యవలనఁ బ్రాహ్మణసూనున కకాలమరణము సంప్రాప్తముకా దాశరథి యాతనితలదునిమి బాలుని సజీవితుంజేసియుండఁడా? "విధవముండకు దండముఁబెట్టిన నన్నుఁబోలిబతుకు" మన్నట్లు వీండ్రకు విద్యాసంపదలు పూర్వముండినఁగదా యిప్పుడభివృద్ధియగుట. ఆహా! యిదిచూడ గగనారవిందమున సురభిత్వముఁ సాధించినట్లున్నది. మీరలెల్ల రాస్తికబుద్ధిచే స్వధర్మపరులగుచుఁ బరతత్వముంభజించుచుండుడు. అందుపై మీ కీదృగ్దుర్మార్గజయం బఱచేతిలోని యుసిరికాయయై యుండు. వెంటనే వీండ్రపొడ వడచివైవంజాలియు నీపొంగిపాటింక సెంతవఱకో చూతమని మిన్నకుంటిని. పొంగికాని క్రుంగదు. ఈజాల్ములు మేమయొక్కువని వాఁగినమాత్రమున మన కేమిలోటని మీలోఁ గొందఱుపేక్షసేయుచున్నట్లున్నారు. అట్లుచేయవలదు. ఉత్కృష్టవర్ణు లపకృష్టవర్ణధర్ములైనను నపకృష్టవర్ణు లుత్కృష్టవర్ణధర్ములైనను దేశమునకుఁ జేటువాటిల్లును. కావున నావిషయమున దిగి పనిజేయుచున్న మనవానికిఁ బదుగురును సహాయులై వర్తిలుచు జయమునకునిరీక్షించుఁడు. పట్టినపట్టువీడకుఁడు భగవన్నామమున్ మఱువకుఁడు

౯ విశ్వబ్రాహ్మణశబ్దఖండనమనఁ వేఱొక్క గ్రంథం బుపా

౯ 1909 సం॥ జనవరి, ఫిబ్రవరి, (అభినవసరస్వతి)

విశ్వబ్రాహ్మణఖండనం.

శ్లో॥ నటరాజమహం నత్వా భక్తానాం పరిపాలకం ।
సర్వేవాది విలాసార్థం విశ్వబ్రాహ్మణ ఖండనం॥

విశ్వబ్రాహ్మణఇత్యత్ర విశ్వశ్చాసౌబ్రాహ్మణశ్చ విశ్వబ్రాహ్మణఇతివా విశ్వం ప్రతిబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వేనబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మైబ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మాద్బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతి వా విశ్వస్య బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా విశ్వస్మిన్ బ్రాహ్మణః విశ్వబ్రాహ్మణఇతివా- నాద్యః కర్మధారయసమాసేన సముష్యమానయోః పదార్థయో రభేదసంసర్గ నియమస్య నీలోత్పలమిత్యాదౌ దృష్టత్వాత్ ప్రకృతే తద్రీత్యాబోధస్య బాధితత్వేన బాధితార్థ విషయకజ్ఞానజనకత్వా ద్విశ్వబ్రాహ్మణ ఇత్యస్యాప్రామాణ్యాపత్తేః- నద్వితీయః ప్రతిశబ్దసమభివ్యాహృతద్వితీయార్థీ భూతకర్మత్వస్య షష్ఠ్యర్థ సమానయోగక్షేమతయాషష్ఠీతత్పురుషే దాస్యమాన సమాధాన కత్వాత్ -నతృతీయః తృతీయా యాస్త్రయోఽర్థాః- "కర్తృకరణయో స్తృతీయా, ప్రకృత్యాదిభ్య ఉపసంఖ్యానం" మితిసూత్రవార్తికాభ్యాం కర్తృత్వం కరణత్వమభేదఇతి- ఏతేషాం మధ్యే కోఽర్థో యుష్మదభిమతః కర్తృత్వం వాకరణత్వం వాఽభేదోవా- నాద్యః విశ్వకర్తృకత్వస్య బ్రాహ్మణేబాధితత్వేన బాధితార్థవిషయకజ్ఞానజనకత్వాద్విశ్వబ్రాహ్మణ ఇతస్యా ప్రామాణ్యాపత్తేః నద్వితీయః పూర్వోక్తయుక్తేః నతృతీయః కర్మధారయస్థలీయ సమాధానే నైవదత్తోత్తరత్వాత్- నచతుర్థః సూ॥ చతుర్థీతదర్థార్థ బలిహితసుఖరక్షితైః రితిసూత్రోపాత్త పదాతిరిక్త పదానాం చతుర్థ్యాసమాసె కుండలాయాష్టాపదం కుండలాష్టాపదమితివ త్ప్రకృతివికారస్యకారణత్వేన ప్రకృతే ప్రకృతి వికారాభావాదశ్వఘాసాది స్థలఇవాత్రాపి చతుర్థీ సమాసస్యైవానుచితత్వాత్ నాపిపంచమః పంచమ్యాః॥ జన్యత్వార్థకత్వేన విశ్వజన్యత్వస్య బ్రాహ్మణేబాధితత్వాత్పూర్వోక్తరీత్యావిశ్వబ్రాహ్మణఇత్యస్యైవా ప్రామాణ్యాపత్తేః నషష్ఠోపి, షష్ఠ్యర్థాః। "కర్తృకర్మణోఃకృతి కృత్యానాం కర్తరివాషష్ఠీశేషష్ఠీ" సూత్రత్రయేణాగతాః కర్తృత్వం కర్మత్వం సంబంధసామాన్యం తేషాంమధ్యే కర్తృత్వంవా సంబంధసామాన్యంవా కర్మత్వంవా భవదభిమతః

త్ర శ్రీయుక్తులైన పప్పు పెదసీతారామశాస్త్రులచే

నాద్యః విశ్వకర్తృకత్వస్యబ్రాహ్మణే బాధితత్వేన పూర్వోక్తయుక్త్యా విశ్వబ్రాహ్మణఇత్యస్యైవా ప్రామాణ్యాపత్తేః కించ తవ్యతవ్యానీయర్ప్రత్యయయోగే కృద్యోగేవా కర్తరిషష్ఠీవిధానేన షష్ఠీసమాసస్యై వానుచితత్వాచ్చనద్వితీయః - సంబంధ సామాన్యమధ్యేజనకత్వంవా జన్యత్వంవా సంయోగోవా సమవాయోవా స్వరూపోవా ఽవ్యాప్యత్వంవా కాలికోవా స్వాంతర్గతబ్రాహ్మణవృత్తి బ్రాహ్మణత్వాభావవత్వంవా- నాద్యఃవిశ్వజనకత్వస్య బ్రహ్మభిన్న పదార్థేఽవిద్యమానత్వేన బాధితత్వాత్పూర్వోక్తత్వాఽప్రామాణ్యాపత్తేః- నద్వితీయః పూర్వోక్తయుక్తేః- యదివిశ్వమస్యాస్తీతి పరిపాల్యత్వేన విశ్వఃబ్రహ్మ, అర్శఆద్యజితిమత్వర్థీయోఽచ్ప్రత్యయఃతజ్జన్యత్వస్యబ్రాహ్మణే బాధితత్వా భావాన్నాప్రామాణ్య మిత్యుచ్యతే తదా ఇతరబ్రాహ్మణవ్యావృత్యర్థం విశ్వేత్యుపరిస్థాప్య విశ్వబ్రాహ్మణ ఇతి ప్రయోక్తుస్తవకోవాలాభఇతిస్వయమేవ విభావయ, ఇతరేష్వపితజ్జన్యత్వస్య-సత్వాత్ నతృతీయః పూర్వవదావ్యావృత్యసిద్ధేః ఇతరేష్వపి విశ్వసంయోగస్యసత్వాత్ - నచతుర్థః "శ్లో॥ ఘటాదీనాంకపాలాదౌ ద్రవ్యేషు గుణకర్మణోః తేషుజాతేశ్చసంబంధ స్సమవాయః ప్రకీర్తిత" ఇత్యనేనావయవావయవినోర్గుణగుణినోః క్రియాక్రియావతో ర్జాతివ్యక్త్యోర్విశేషనిత్యద్రవ్యయోశ్చ సమవాయ ఇత్యుక్తత్వేనసమవాయస్యవిశ్వాంతర్గత పదార్థప్రతియోగికత్వేపి యావద్విశ్వప్రతియోగిక సమవాయస్యైవా ప్రసిద్ధత్వాత్ -నాపిపంచమః అభావాదిస్థలఏవ తస్యనియమాత్ -నచషష్ఠోపి విశ్వత్వస్య కేవలాన్వయితయా విశ్వత్వావచ్ఛిన్న ప్రతియోగితాకాభావస్యైవా ప్రసిద్ధేః-యది విశ్వనిష్ఠప్రతియోగితా కాభావవద్వృత్తిత్వ మేవసంబంధ స్తథాచనా ప్రసిద్ధిరిత్యుచ్యతే తదానకోపిలాభస్తవ పూర్వవదావ్యావృత్యసిద్ధేః-వచసప్తమః బ్రాహ్మణస్యజీవాత్మత్వేన నిత్యేషుకాలికాఽయోగాదితి న్యాయేన కాలికసంబంధేన విశ్వవిశిష్టత్వస్యబ్రాహ్మణేఽ విద్యమానత్వేన పూర్వవదప్రామాణ్యాపత్తేః- నచబ్రాహ్మణఇత్యనేన బ్రాహ్మణత్వ రూపజాతివిశిష్టస్యైవబోధనా బ్రాహ్మణత్వమనుష్యత్వాదీనాం శరీరనిష్ఠత్వా చ్ఛరీరస్యానిత్య త్వేనకాలికసంబంధేన విశ్వవిశిష్టత్వస్య బ్రాహ్మణేబాధితత్వా భావాన్నా ప్రామాణ్యమితివాచ్యం జన్యమాత్రస్య కాలోపాధిత్వమిత్యస్యైకదేశిమతత్వాత్ - కించ- తాదృశరీత్యా విశ్వవిశిష్టత్వస్య శరీరేవిద్యమానత్వేపి తవనకోపిలాభః

నాశ్వారంభితమై ముగింపఁబడె శాస్త్రార్థస్వరూపంబునన్ 232

అపిచ, బ్రాహ్మణఇతివాక్యాన్నహిసమవాయసంబంధేన బ్రాహ్మణత్వాశ్రయబోధః-కింతు-స్వాశ్రయసుఖదుఃఖావచ్ఛేదకతాసంబంధేన తద్విశిష్టబోధః- అన్యధా బ్రాహ్మణస్యశరీరంబ్రాహ్మణస్యగృహమిత్యాదిప్రయోగాణామప్రమాణ్యాపత్తిస్తథాచ పూర్వోక్తరీత్యావిశ్వబ్రాహ్మణఇత్యస్యైవా ప్రామాణ్యపత్తేః-నాప్యష్టమఃప్రకారః భవత్సుబ్రాహ్మణత్వంసాధయితుంప్రవృత్తానాంభవతామనిష్టత్వాత్ - యదియుష్మాసువిద్యమానంషట్కర్మనిరత్వాదిరూపబ్రాహ్మణ్యంనాస్మాభిస్సాధ్యతే, కింత్వపూర్వమేవ, తత్రదేవాస్మాభిః ప్రబోధినీపత్రికాయాం యూయంయాచ్నాజీవినోవయంకష్టజీవిన ఇత్యనేనైవజ్ఞాపితం, తస్మాత్స్వాంతర్గతబ్రాహ్మణవృత్తిబ్రాహ్మణత్వా భావవత్వస్యాస్మాసువిద్యమానత్వే నాస్మాకమిష్టమేవేత్యుచ్యతే, తదావ్రీహిస్థతండులసదృశయుష్మదభిప్రాయానుసారేణ కష్టజీవినాం కులాలాదీనాం యాదృశంబ్రాహ్మణ్యం తాదృశమస్మాభిరంగీక్రియతఏవ-కిమర్థమయం కోలాహలః-తథాచైతాదృశ విశ్వబ్రాహ్మణశబ్దవాచ్యత్వస్య యుష్మాసువిద్యమానత్వేపి నాస్మాకంహానిః-నతృతీయః కర్తృకర్మణోః కృతీతిసూత్రే కృద్యోగ ఏవకర్మణి షష్ఠీవిధానా త్ప్రకృతేకృద్యోగాభావాత్ కర్మణిషష్ఠ్యాఏవానుచితత్వాత్-నచసప్తమః సప్తమ్యాఅధికరణత్వార్థకత్వేన విశ్వాధికరణకత్వస్య బ్రాహ్మణేవిద్యమానత్వేపి విశ్వేత్యస్యావ్యావర్తకత్వాపత్తేః-నాపి నవమఃపక్షః శ్వానశ్శునకాః వయశ్చశ్వానశ్చవిశ్వానః విశ్వానశ్చబ్రాహ్మణాశ్చ విశ్వబ్రాహ్మణా ఇతిద్వంద్వః-అల్పాచ్తర మితిసూత్రేణ విశ్వశబ్దస్య పూర్వనిపాతేపి తాపసపర్వతాతిత్యాకారకస్థలే దోషవారణాయప్రవృత్తేనాభ్యర్హితంచేతి విశేషశాస్త్రేణ బ్రాహ్మణశబ్దస్యైవ పూర్వనిపాతే బ్రాహ్మణవిశ్వాన ఇతిరూపాపత్తేః-యద్యస్మాస్వభ్యర్హితత్వం నాస్తి, కింతు, తేష్వేవాభ్యర్హితత్వం, తస్మాన్న బ్రాహ్మణశబ్దస్య పూర్వనిపాత ఇతి బ్రాహ్మణవిశ్వాన ఇతి రూపాపత్తిర్నాస్తీత్యుచ్యతే, తదా శునకపక్ష్యపేక్షయాన్యూనత్వస్యైవ యుష్మాసువిశ్వబ్రాహ్మణ ఇతిశబ్దప్రయోగాత్పర్యవసితత్వాపత్తేః-నాపి విశ్వబ్రహ్మణోపత్యంపుమానితి తద్ధితవృత్తిః-తథాసతి వైశ్వబ్రాహ్మణ ఇత్యేవస్యాన్నతు విశ్వబ్రాహ్మణఇతి-తథాచ భవత్సుతాదృశవ్యవహారాభావాపత్తేః-యూయంయాచ్నాజీవినో వయంకష్టజీవిన ఇతిలేఖనకర్తుస్తవ వయంబ్రాహ్మణాఃకష్టజీవిత్వాద్యూయమబ్రాహ్మణాః యాచ్నాజీవిత్వాదితిఖల్వభిప్రాయ స్సూచనసంభవతి

తే॥ బ్రాహ్మణంమన్యుఁడై యొకబ్రాహ్మణాగ్ర్యుఁ
బ్రతిఘటించిన కమసాలబత్తుచరిత
మల్లయాచార్యవిజయాఖ్య నలరునటుల
వ్రాసిప్రచురించితిని నంత వచనఫణితి॥ 233

తే॥ మఱియు బెల్లముకొండ రామరాయసుకవి
సలిపె * బ్రాహ్మణశబ్దవిచారమన్నఁగ

ప్రథమానుమానే కష్టజీవిత్వా దితిహేతో స్సాధ్యీభూత బ్రాహ్మణత్వా భావవత్కులాలాది వృత్తిత్వేన వ్యభిచారః-సాధ్యీభూత బ్రాహ్మణత్వాధికరణావృత్తిత్వేన సాధ్యాసామానాధి కరణ్యరూపవిరోధశ్చాపరోదోషః-సాధ్యీభూత బ్రాహ్మణత్వవ్యాపకీభూతాభావ ప్రతియోగిత్వ రూపాసాధారణ్యంచాన్యోదోషః- "వర్షాసురథకారోగ్నీ నాదధీ" తేతిశ్రుతిమూలక "వచనాద్రథకారస్యాధానేస్యసర్వశేషత్వా"దిత్యాది సూత్రవ్యాఖ్యానావసరే భగవతాభాష్యకారేణైతాదృశశ్రుతౌ విద్యమానరథకారశబ్దవాచ్యస్త్రైవర్ణికోవాఽన్యోవేతివిచార్య నబ్రాహ్మణః నక్షత్రియః నాపివైశ్యః నాపిశూద్ర ఇతిస్పష్టముక్తత్వేన సంకీర్ణసంకరజాతీయేషు రథకారేషు బ్రాహ్మణత్వరూపసాధ్యస్యా విద్యమానత్వేన బాధోపి-కించ-రథకారా అబ్రాహ్మణాః బ్రాహ్మణత్వవ్యాప్యషట్కర్మనిరతత్వాదిశూన్యత్వాదితి వక్తుంశక్యత్వేన సత్ప్రతిపక్షశ్చ-నచాస్మాకమపి షట్కర్మానివర్తంతే తస్మాద్యుష్మదుక్తబ్రాహణత్వాభావ సాధకహేతోస్స్వరూపాసిద్ధత్వేన నాయంసత్ప్రతిపక్ష ఇతివాచ్యం-యూయంయాచ్నాజీవినఇతి భవతాలిఖితత్వేన యాచ్నాప్రతిగ్రహయో ర్భేదాభావాత్ప్రతిగ్రహస్య షట్కర్మాంతర్గతత్వేన యుష్మదుక్తస్యైవాపలాపాపత్తేః-ద్వితీయానుమానే ప్యేవమేవబోధ్యం-యదిప్రజ్ఞావానస్యస్మదీయానప్రష్టవ్యాసమాధానంధేయం.

ఇతి ధూళిపాళ సూర్యనారాయణశాస్త్రిణామంతేవాసినా పప్పు సీతారామ
శాస్త్రిణాకృతం విశ్వబ్రాహ్మణశబ్దఖండనం.

* 1910 సం॥ ఏప్రిల్, మే, (అభినవసరస్వతి)
బ్రాహ్మణశబ్దవిచారము.

బ్రాహ్మణశబ్దవిచారము.

లోకే జాతిం క్రియాం గుణం సంజ్ఞాంవా ప్రవృత్తినిమిత్తీకృత్య ప్రతిపాద్యప్రతిపాదకభావసంబంధేన శబ్దా అర్థేషువర్తంతఇతి స్థితం-యథా-గౌరశ్వ ఇతిజాత్యా

పాచకః పాఠక ఇతిక్రియయా శుక్లోగుణ ఇతి గుణేన జయ్యటః కైయట ఇతిసంజ్ఞ
యాచ ప్రవృత్తిః-ఏవంస్థితే బ్రాహ్మణశబ్దః కింజాతివాచీ యద్వా క్రియావాచీ ఉతగు
ణవాచీ అథవాసంజ్ఞావాచీ ఇతి అయమంశ ఇహవిచార్యతే

నతావజ్జాతివాచీబ్రాహ్మణత్వజాతే ర్దుర్నిరూపత్వాత్-కుతోదుర్నిరూపత్వమి
తిచేదుచ్యతే-కింబ్రహ్మముఖజత్వంబ్రాహ్మణత్వం యద్వాబ్రాహ్మణేన విధివదూఢా
యాం బ్రాహ్మణ్యా ముత్పన్నత్వం యద్వాయజనాది షట్కర్మవత్వం అథవాబ్రహ్మ
జ్ఞానవత్వం- నతావదాద్యం ఇదానీం బ్రాహ్మణత్వే నవ్యవహ్రియమాణేషుబ్రహ్మముఖ
జత్వానుపపత్తేః-నద్వితీయం బ్రాహ్మణేనేతితృతీయాన్తశబ్దగత బ్రాహ్మణత్వస్య ప్రకృ
తస్య చైవైక్యేన ఆత్మాశ్రయాత్ - నతృతీయం అనుపనీతస్య అబ్రాహ్మణత్వాత్
శూద్రాదేరపి షట్కర్మాచరణేన బ్రాహ్మణత్వాపాతాచ్చ-నచతుర్థం బ్రహ్మజ్ఞానినాం
జనకాదీనాం క్షత్రియాదీనామపి బ్రాహ్మణత్వాపత్తేః-ఏతస్మాన్న జాతివాచీ బ్రాహ్మ
ణశబ్దః-నాపిక్రియావాచీ బ్రహ్మజ్ఞానస్యమానసిక క్రియాత్వేపి నబ్రహ్మజ్ఞానవాచీబ్రా
హ్మణశబ్దః-బ్రాహ్మోఽజాతావితి వ్యాకరణ విరోధాత్ - అజాతౌహి బ్రాహ్మ ఇతి
స్యాత్ - బ్రహ్మజ్ఞానిషుజనకాది క్షత్రియేష్వపి బ్రాహ్మణవ్యవహార ప్రసంగాచ్చ-
నచేతఃప్రభృతితథావ్యవహరి ష్యామ ఇతివాచ్య మనాదివ్యవహార స్యైవగ్రాహ్యత్వాత్
నాపిగుణవాచీ శుక్లాదిగుణేష్వనన్తర్భావా ద్బ్రాహ్మణత్వస్య - నాపిసంజ్ఞావాచీ,
నహికస్యచిద్వ్యక్తివిశేషస్యబ్రాహ్మణ ఇతి నామకృతం-ఇతిపూర్వపక్షే ప్రాప్తేబ్రూ
మః జాతివాచీబ్రాహ్మణశబ్ద ఇతి - బ్రాహ్మోఽజాతావిత్యనుశాసనాత్ బ్రాహ్మణో
స్యముఖమాసీ దితిశ్రుతేశ్చ-నచశ్రుతావపి బ్రాహ్మణశబ్దోనజాతి వాచీతివాచ్యం బా
హూరాజన్యఃకృత ఇత్యాదిక్షత్రియాదిపదసమభివ్యాహారసద్భావాత్ తర్హి కాబ్రాహ్మణ
త్వజాతిరితిచేదుచ్యతే బ్రాహ్మణేన విధివదూఢాయాం బ్రాహ్మణ్యాముత్పన్నత్వమితి-
నాత్మాశ్రయః తద్గతబ్రాహ్మణత్వస్యా ప్యేవంవిధత్వాదనాదిత్వాచ్చ ప్రవాహావతి-
హాంతర్హి అబ్రాహ్మణా ఏవవ్యాసశుక శౌనకఋశ్యశృంగాదయ ఇతిచేన్నైవంలో
కాతిగ ప్రాభవానాంస్వాతంత్ర్యేణకు తశ్చిన్నిమిత్తాచ్చ శరీరపరిగ్రహేణ కంకృతవతాం
దేహాన్యాత్మవిదాం వ్యాసాదీనాం చరితస్యయుగాంతరవిషయ స్యేహముదాహర
త్వాత్ - నహీదానీంతయోర్వి యోనేర్వాజాతో మనుష్య ఉపలభ్యతే ఉపపద్య
తేవా - భవంతుతే వ్యాసాదయో మహాత్మానః తథాపి కథంతేషాంబ్రాహ్మణత్వ
మితిచేద్బ్రాహ్మణ బీజప్రభవత్వాద్బ్రాహ్మణేన విధివత్సంస్కృతత్వా దీశ్వరేణాను
గ్రహీతత్వాచ్చ తేషాం బ్రాహ్మణత్వమితివిద్ధి - నచ యుగాంతరీయపురుషనిష్ఠమేవ
బ్రాహ్మణత్వం కలియుగేప్యాశ్రియత వ్యమితి వాచ్యంయుగాంతరీయధర్మాణాంకలి
యుగధర్మాణాంచపార్థక్యాత్.

పూర్వయుగేషుహిగురుదారగమనగోవధ విధవోద్వాహాదయో మనుష్యాణాం
ధర్మాఏవ కలియుగేత్వమీసుతరామధర్మాఏవయథా తథైవాయమపి- నహీదానీంబ్రా
హ్మణ బీజాచ్ఛూద్రాది యోన్యాముద్భూతో బ్రాహ్మణ ఇతివ్యవహ్రియతే- వ్యవహారా
శ్రయో హిబ్రాహ్మణత్వాదిః పరమార్థతోద్వైతస్యైవాభావాత్ - తస్మాత్కలియుగే
బ్రాహ్మణేన విధివదూఢాయా ముత్పన్నఏవ బ్రాహ్మణః సఏవ షట్కర్మాచరణయో
గ్య ఇతిసిద్ధం -ననుజన్మనాజాయతేశూద్రః కర్మణాజాయతేద్విజః. వేదపాఠేనవిప్రస్స్యా
ద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణ ఇతిస్మరణాత్ బ్రాహ్మణేనబ్రాహ్మణ్యాం విధివదూఢాయా
ముత్పన్నోనబ్రాహ్మణః కింతు శూద్రఏవేతిచే న్నైవం.- కింసర్వేమనుష్యాజన్మనా
శూద్రాజాయంత ఇతితవవాదః ఉతకతిచిత్ - నాద్యః చండాలాదీనామపి శూద్రత్వా
పత్తేః - ద్వితీయేపి - కింశూద్రాయా ముత్పన్నాఏవశూద్రా యద్వాక్షత్రియస్త్రీయా
దిషు - ఆద్యేబ్రాహ్మణ్యాంజాతస్యనశూద్రత్వం - ద్వితీయేతు వ్యవహారవిరోధాదిః-
నచైవంశూద్రాపుత్రశ్శూద్రఏవ బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణస్స్యాదితివాచ్యం-యదిశూద్రా
పుత్రః కర్మణాద్విజస్స్యా ద్వేదపాఠేనచ విప్రస్స్యాత్తర్హిజ్ఞానేన బ్రాహ్మణోపిస్యా
న్నతుతథా దృశ్యతే-కింతర్హి బ్రాహ్మణ్యా ముత్పన్నఏవ జన్మనా శూద్ర శ్శూద్రసమః
కర్మాభావాత్, కర్మణాతు సఏవద్విజః తస్యైవకర్మాధికారా ర్హత్వాత్ - వేదపా
ఠేనచ సద్విజఏవవిప్రః, జ్ఞానేనతు సవిప్రఏవబ్రాహ్మణ ఇతికృత్వా బ్రహ్మజ్ఞానప్రయుక్తం
బ్రాహ్మణత్వమపి బ్రాహ్మణ్యా ముత్పన్నస్య బ్రాహ్మణస్యైవ నాన్యస్య ద్విజత్వవిప్ర
త్వవదితిబోద్ధవ్యం - ననుయదిజన్మనైవ బ్రాహ్మణ్యాం బ్రాహ్మణా దుత్పన్నోబ్రా
హ్మణస్తర్హి కథంతస్యపునః బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణత్వం పిష్టపేషణవద్విరోధాదితిచే
దుచ్యతే - పుంలింగో నపుంసకలింగశ్చేతి ద్వివిధస్తావ ద్బ్రహ్మశబ్దః - తత్రపుంలింగా
ద్బ్రహ్మ శబ్దాచ్చతుర్ముఖవాచకా జ్జాతౌవాచ్యాయాం బ్రాహ్మణశబ్దో నిష్పన్నః -
సచదర్శితః - క్లీబాద్బ్రహ్మశబ్దాత్పరబ్రహ్మవాచకాత్ జ్ఞానేవాచ్యేన్నిష్పన్నో బ్రాహ్మ
ణశబ్దోఽన్యః - నాత్రబ్రాహ్మోఽజాతావితిసూత్ర ప్రవృత్తిః పుంలింగబ్రహ్మశబ్దస్యైవ
తత్రగ్రహణాత్ - సచ తావాన్వే దేషుసర్వేషుబ్రాహ్మణస్యవిజానత ఇతిగీతాభాష్యే
శ్రీ శంకరాచార్యైర్దర్శితః బ్రాహ్మణస్సన్యాసీతి - విదుషఏవసన్యాసాధికారా త్సన్య
స్తస్యైవబ్రహ్మజ్ఞానిత్వాచ్చ బ్రాహ్మణోబ్రహ్మజ్ఞానీ సన్యాసీత్యర్థః - నచక్షత్రియా
దీనాం సన్యాసాద్బ్రహ్మజ్ఞానలాభే బ్రాహ్మణత్వం స్యాదితివాచ్యం బ్రాహ్మణోనిర్వే
దమాయాదిత్యాదిశ్రుతే ర్బ్రాహ్మణస్యైవసన్యాసాధికారాత్ తస్మాత్, జాత్యా
బ్రాహ్మణః సఏవకర్మాచరణాదినాద్విజత్వాదికంసంపాద్య జ్ఞానేనాపిబ్రాహ్మణోభ
వతి నత్వన్య ఇతికృత్వానపిష్టపేషణవిరోధః - నాపిశూద్రాదీనాం జ్ఞానేనబ్రాహ్మణ
త్వాపాతః- వజ్రసూచ్యుపనిషత్తు క్రియావాచినంబ్రాహ్మణశబ్దంప్రగృహ్య బ్రాహ్మణ
త్వంనజాతిరిత్యుక్తవతి- నతుజాతివాచినం బ్రాహ్మణశబ్దం - తథాసతి శ్రుతిస్మృత్యా
దిబహువిరోధేన వజ్రసూచ్యుపనిషదోఽప్రామాణ్యప్రసంగాత్ - తథాహి వేదవిద్బ్రా

ఎల్ల రకుఁ దెల్లమారీతి సేనుదాని
* తెలుఁగు వ్రాసితి నితిహాసకలితముగను ॥ 234

హ్మణేవసంతి, బ్రాహ్మణోస్య ముఖమాసీత్ బ్రాహ్మణోనిర్వేదమాయా దిత్యాదిశ్రుతయః - గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత, బ్రాహ్మణస్యధనం భైక్ష్యం, బ్రాహ్మణక్షత్రియవిశాం స్వభావప్రభవైర్గుణైః, ఇత్యాద్యాస్స్మృతయః పురాణాదీనిచేహానుసంధేయాని - వ్యవహారస్తు సార్వజనీనః ప్రత్యక్షఏవ బ్రాహ్మణోయం క్షత్రియోయం వైశ్యోయం శూద్రోయమిత్యాదిః - బ్రాహ్మణశబ్దో జాతివాచీహి సర్వలోకవిదితః క్షత్రియాదిశబ్దవత్ - జ్ఞానవాచీ బ్రాహ్మణశబ్దస్తు విద్వద్వ్యవహారమాత్రగోచరః నసార్వజనీనఇతి సర్వమవదాతం. ఇతి బెల్లంకొండ రామకవికృతిషు బ్రాహ్మణశబ్దవిచారః.

* 1917 సం॥, జూన్, (అభినవసరస్వతి)

బ్రాహ్మణత్వవిచారము.

లోకమున జాతినో క్రియనో గుణమునో సంజ్ఞనో ప్రవృత్తికినిమిత్తముఁ జేసికొని ప్రతిపాద్యప్రతిపాదకతాసంబంధముతో శబ్దము లర్థములందువర్తించునని యున్నది. అర్థము ప్రతిపాద్యము శబ్దము ప్రతిపాదకము. ప్రతిపాద్యతాసంబంధముతో నర్థము శబ్దమందుండుననియుఁ బ్రతిపాదకతాసంబంధముతో శబ్ద మర్థమందుండుననియు శాస్త్రనియమము. గోవనుప్రవృత్తికి గోత్వజాతి నిమిత్తము. పాచకుఁడను ప్రవృత్తికిఁ బచనరూపక్రియనిమిత్తము. నీలఘటమనుప్రవృత్తికి నీలరూపగుణము నిమిత్తము-రాముఁడు కృష్ణుఁడనుప్రవృత్తికి రామకృష్ణరూపసంజ్ఞ నిమిత్తము. ఇట్లుండఁగా బ్రాహ్మణశబ్దము జాతివాచియా లేక క్రియావాచియా మఱిసంజ్ఞావాచియా గుణవాచియా యనుసంశ మిచటవిచార్యము.

ఐతే బ్రాహ్మణజాతి యిట్టిదని నిరూపింపవీలులేనందున బ్రాహ్మణశబ్దము జాతివాచికాదని కొందఱందురు. ఎందుచేతవీలులేదన్న వారిట్లుచర్చింతురు. ఎట్లనఁగా బ్రహ్మముఖమునఁ బుట్టినవాఁడు బ్రాహ్మణుఁడా? లేక బ్రాహ్మణుఁడు విధ్యుక్తముగఁ బెండ్లాడిన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినవాఁడు బ్రాహ్మణుఁడా? యిఁక యజనాదిషట్కర్మలుగలవాఁడు బ్రాహ్మణుఁడా? బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడా? ప్రకృతము బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడెడివారలలో సాక్షాత్తు బ్రహ్మముఖమునుండి పుట్టినవాఁడొక్కఁడును లేమిని బ్రహ్మముఖమునఁ బొడమినవాఁడు బ్రాహ్మణుఁడనుట యసంగతము. ఇఁక బ్రాహ్మణునకు వివాహితయగు స్వవర్ణస్త్రీయందుఁ గలిగినవాఁడు బ్రాహ్మణుఁడనుటకుఁ బ్రథముని బ్రాహ్మణత్వమును బ్రకృతుని బ్రాహ్మణత్వమును నెక్కుడేయగుటచే నాత్మాశ్రయంబనుదోషమాపాదించుచున్నది. ఆత్మాశ్రయమునగా స్వజ్ఞానాధీనజ్ఞానవిషయత్వము. మఱియజనాదిషట్కర్మలుగలవాఁడు బ్రాహ్మణుఁడనియందమా షట్కర్మాచరణాధికార

ములేని యనుపనీతుఁడు బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడక పోవలసివచ్చును. అనుపనీతుఁడు బ్రాహ్మణుఁడుగా వాడఁబడుట లోకానుభవమేకాక "గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత" ఇత్యాదిస్మృతులయందును సుప్రసిద్ధము. ఇదియునుంగాక షట్కర్మాచరణమున బ్రాహ్మణత్వము వచ్చెడిచో షట్కర్మలనాచరించిన శూద్రాదులును బ్రాహ్మణశబ్దవాచ్యులగుదురు. ఇఁక బ్రహ్మజ్ఞాని బ్రాహ్మణుఁడనుటకు బ్రహ్మజ్ఞానులయిన జనకుఁడు మొదలగు క్షత్రియులుగూడ బ్రాహ్మణులే కావలసియుండెనుగదా-కావున బ్రాహ్మణశబ్దము జాతివాచకమెంతయుంగానేరదు. బ్రాహ్మోజాతావను వ్యాకరణసూత్రమునకు వైయర్థ్యముసంభవించునుగావున బ్రహ్మజ్ఞానమును మానసిక క్రియగానొప్పుకొన్నను బ్రాహ్మణశబ్దము బ్రహ్మజ్ఞానరూప క్రియావాచియుంగాఁజాలదు. జాతివాచకముగానప్పుడు బ్రాహ్మయని కావలసియుండుఁగాని బ్రాహ్మణుఁడని కావీలులేదు. అట్లు బ్రహ్మజ్ఞానముగలవాఁడు బ్రాహ్మణుఁడయి బ్రాహ్మణశబ్దము క్రియావాచియైనచో బ్రహ్మజ్ఞానులగు జనకాదిక్షత్రియులయందును బ్రాహ్మణవ్యవహారప్రసంగ ముండనుండెను. ఇఁకనిప్పటినుండి బ్రహ్మజ్ఞానులను బ్రాహ్మణులుగా వ్యవహరింతమనుట కనాదివ్యవహారమునే గ్రహింపవలెను గాని యన్యముకాదు. మఱియు బ్రాహ్మణత్వము శుక్లాదిగుణములవంటిరూపాత్మకమయినది కాకునికి గుణవాచికూడఁగాదు. ఎవ్వరికిని బ్రాహ్మణుఁడని పేరుండనందున బ్రాహ్మణశబ్దము సంజ్ఞావాచియుంగాదని పెక్కండ్రు బుద్ధిమంతులు చేసెడిపూర్వపక్షములపయి బ్రాహ్మణశబ్దము జాతివాచియేకాని వేఱుకాదని నొక్కివక్కాణించుచున్నారము. "బ్రాహ్మోజాతౌ" వనుపాణినీయసూత్రమును "బ్రాహ్మణోస్యముఖమాసీ" త్తను శ్రుతియును నిందుకుఁ బ్రబలనిదానములు. ఈ "బ్రాహ్మణోస్యముఖమాసీ" త్తను శ్రుతియందును బ్రాహ్మణశబ్దము జాతివాచికాదని చెప్పఁగూడదు. అట్లు జాతివాచికానిచో వెంటనే "బాహూ రాజన్యఃకృతః" "ఊరూతదస్యయద్వైశ్యః-" అని క్షత్రియవైశ్యజాతుల యుత్పత్తి చెప్పఁబడదు. ఐతే బ్రాహ్మణజాతియేదియనిన బ్రాహ్మణునకు వివాహితయగు స్వవర్ణస్త్రీకిఁగలిగినకుమారునిదే కాని యితరముకాదు. మొదటి బ్రాహ్మణుఁడును నీలాటివాఁడయ్యె ప్రవాహరూపముచే ననాదిసిద్ధముగ వర్తిల్లుచున్నందున నాత్మాశ్రయరూపదోషముగూడ నాపాదింపదు. ఇందుమీఁదనే కొంద ఱవివేకిశిఖామణులు వ్యాసశుకశౌనకఋష్యశృంగాదిమహామును లబ్రాహ్మణులనివాపోవుచున్నారు. లోకాతిగప్రాభవులయి సర్వస్వాతంత్ర్యముఁ గవహించి యేదియో యొకనిమిత్తమున శరీరపరిగ్రహాదికం బొనరించి దేహాన్యాత్రవిదులగు వ్యాసాదుల యుగాంతరీయచరిత్రమును మనముదాహరణముఁ దెచ్చుకొనుటకంటె వేఱొండుమూర్ఖత్వముండఁబోదు. అట్లు కలమునకు వారిం బోల్చుకొనిన నన్నిటికిని బోల్చుకొనవలసియుండును. సద్యోగర్భమునఁ దపస్సిద్ధులైకాని మృగాదిమనుష్యేతరయోనులయందుఁగాని యయోనులయందుగాని జనించినవార లీశ్రౌత్తబ్రాహ్మణికము సంపాదింపఁజాలు వారలయందుండిన నావ్యాసాదులతో సరిపోల్చుకొనవచ్చును. వ్యాసులు క్షత్రియుఁడగు నుపరిచర

వసు మహారాజువీర్యముచే మత్స్యగర్భమున జనియించి యోజనగంధినాఁబడి దాశరాజుచేఁ బెంపఁబడుచు నావగడపెడి సత్యవతి సద్యోగర్భమున వేదవిభాగపురస్సరంబుగ జగదుద్ధారం బొనరింప నవతరించిన శ్రీమహావిష్ణువుకాని వేఱుకాదు. ఓకవంక లెన్నియైనది తెలియని తిష్ఠన్మాత్రులందఱును వ్యాసులయుత్పత్తి హేయమన్నట్లు ప్రలపించుచుందురు. ఎన్నిసంవత్సరములో మైథునముఁజేయఁజేయ యోనినిఁబడి నవమాసములపర్యంతము గర్భనరకమనుభవించి భూమికివచ్చినబహువత్సరములకు రెండుమూఁడు తొట్టిమొట్టికూఁతలు నేర్చుకొనినవైధవేయులు గ్రుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినరీతి వ్యాసులపై నాడిపోసికొనిన నామహానుభావుని యనూనప్రభావమున కేమిలోటు గలుగును. స్నానసమయమునఁగలిగిన యకస్మాన్మోహమునస్ఖలితమై సరఃపతితమగువిభాండకమునివీర్యముం బానము సేసినలేడికి లేడిపిల్లయేపుట్టక ఋష్యశృంగుఁడేలపుట్టవలె. మిత్రావరుణులు గంధర్వమిథునదర్శనముచేఁ స్ఖలితమైన స్వవీర్యమును గలశమునముంచినమాత్రమున నందు మహాతపశ్శాలులగు వసిష్ఠాగస్త్యులు జనింపవలెనా? స్వతంత్రులుగానిచో వీరియుత్పత్తులీరీతివిచిత్రకరములై యుండవు. ఏవిషయమునఁగూడవీరిందులదూఁగనిసామాన్యులువీరిజన్మలిట్టివగుటసంకరులనియుఁబ్రకృతముగౌరవభాజనులగు బ్రాహ్మణులేతద్గోత్రజులగుటవారుగూడనట్టి రేయనియు వాపోయినఁబోవనిండు! వీరిజననాదులిట్టియాశ్చర్యకరములైనవియగుటచే వీరుమహాత్ములైతేఁ గుదురుగాక, బ్రాహ్మణులుమాత్రముకానేరరని కొందఱభిప్రాయపడుదురేమో- బ్రహ్మబీజసంభూతులును బ్రాహ్మణునిచేవిధివత్తుగానుపనయనాదివిధులచే సంస్కరింపఁబడినవారలును నీశ్వరానుగ్రహము సంపూర్ణముగాఁబడసినవారలునునగుటవలనవారు బ్రాహ్మణులగుటకించుకంతయు సంశయముండదు ప్రకృతము బ్రాహ్మణత్వమునకాసించెడి బ్రాహ్మణేతరులొకవేళ మేమును బ్రాహ్మణబీజప్రభవులమేయనియనుకొన్ననుచౌర్యమునసుదయించియుందురుగాని ప్రత్యక్షముగా నుదయించుటకు నన్యవర్ణస్త్రీవివాహములేని యీకలికాలమున సంభవింపదు. అట్టికులటాపుత్రులకు బ్రాహ్మణులుబహిరంగముగా నుపనయనాదిసంస్కారములఁ జేయఁజాలరనుటకునిస్సంశయము. ఇట్టిబ్రాహ్మణేతరులకు వేదములందుఁ జెప్పఁబడియున్నదని యజనాదికర్మలఁజేయింపఁజూచుట యయ్యవారినిజేయఁబోయినఁ గోఁతియైనచందముకాని వేఱుకాదు. వర్ణచతుష్టయమునకుఁగూడ యజనాధికారమున్నదని వేదములేచెప్పినచోఁ దద్విభజనకర్తయగు వ్యాసులతండ్రి పరాశరులు శ్లో॥ కపిలాక్షీరపానేన బ్రాహ్మణీసంగమేనచ। వేదాక్షరవిచారేణ శూద్రశ్చండాలతాంవ్రజేత్, అని యేలచెప్పియుండును. శ్లో॥ కృతేతుమానవాధర్మా స్త్రేతాయాం గౌతమాస్మృతాః। ద్వాపరే శంఖలిఖితాః కలౌపారాశరాస్మృతాః, అని యున్నందునఁ గలియుగంబునకుఁ బరాశరస్మృతి ముఖ్యప్రమాణమైయున్నది. శ్లో॥ ధర్మంజిజ్ఞాసమానానాం ప్రమాణం ప్రథమం శ్రుతిః॥ ద్వితీయం ధర్మశాస్త్రంచ తృతీయం లోకసంగ్రహః॥ అను భారతవచనానుసరణిని ధర్మశాస్త్రములు ద్వితీయప్రమాణములై యున్నవి. ఈ భారతాదులలోఁ దమకనుకూలము

లగుస్థలములు ప్రమాణములుగా గ్రహించినపుడు సర్వముం గ్రహింపవలసియేయుండును గావున నందుకు బద్ధులయియే యుండవలయునుగదా. యుగాంతరీయపు రుపనిష్ఠమగు బ్రాహ్మణత్వమే కలియుగమందుఁగూడ నాశ్రయింపఁదగు ననుటకు నప్పటి ధర్మములకును నిప్పటిధర్మములకును జాలభేదముగనుపట్టెడు, పూర్వయుగముల గురుదారగమన గోవధవిధవోద్వాహాదులు ధర్మములై యున్నవి. కలియుగమందవి సుతరామధర్మములు ప్రకృతము బ్రాహ్మణబీజముచే శూద్రాదియోనులయందుఁబుట్టినవాఁడెవఁడును బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడుటలేదు. బ్రాహ్మణ క్షత్రియాదిజాతులు వ్యవహారాశ్రయములుగదా. పరమార్థముతోఁజూచిన ద్వైతమే యవసరములేక యిప్పటి మనవవాగరికుల యభిప్రాయముచొప్పున సగ్గజులు నంత్యజులు నేకమయియేయుండనగునుగావునఁ గలియుగమున బ్రాహ్మణునకు వివాహితస్త్రీయందుఁ గలిగినవాఁడే బ్రాహ్మణుడు. వాఁడే షట్కర్మాచరణ యోగ్యుఁడనుట సిద్ధము. శ్లో॥ జన్మనాజాయతే శూద్రః కర్మణాజాయతేద్విజః। వేదపాఠేనవిప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేనబ్రాహ్మణః॥ అనుస్మరణమున బ్రాహ్మణునకువివాహితయగు బ్రాహ్మణియం దుదయించినవాఁడు శూద్రుఁడుకాని బ్రాహ్మణుఁడుకాడని కొందఱుబుద్ధిమంతులుచ్చరింతురు. ఐతే వారివాదము సమస్తమనుజులును జన్మచేశూద్రులనియో లేకకొందఱనియో? సమస్తమనుజులును జన్మచేశూద్రులనినఁ జండాలులుగూడ శూద్రులుకావలసివచ్చును. లేకకొందఱేశూద్రులనియనినచో వారిలో శూద్రస్త్రీకిజన్మించినవారే శూద్రులా? లేకక్షత్రియాదిస్త్రీలయందుఁగలిగినవారుకూడనా? శూద్రస్త్రీకిజన్మించినవారుమట్టుకేశూద్రులైన బ్రాహ్మణస్త్రీకిజన్మించినవారుకానేరారు- లేక క్షత్రియాదిస్త్రీలకుఁగలిగినవారుశూద్రులన్నఁ బ్రకృతవ్యవహారమునకు విరోధమువాటిల్లును. శూద్రాపుత్రుఁడు ప్రథమముశూద్రుఁడేయై బ్రహ్మజ్ఞానసంపాదనానంతరము బ్రాహ్మణుఁడగునని యనఁజెల్లదు. శూద్రాపుత్రుఁడు కర్మచేద్విజుఁడై వేదపాఠముచేవిప్రుఁడయ్యెడిచో బ్రహ్మజ్ఞానముచే బ్రాహ్మణుఁడుగూడ నగునుగాని యక్కడను గనఁబడుటలేదు. ఇఁక బ్రాహ్మణస్త్రీకుదయించినవాఁడే కర్మశూన్యుఁడగుటవలన జన్మచేశూద్రుఁడు అనఁగా శూద్రసముండును నాశూద్రసముఁడే కర్మాధికారముగలిగినపుడుద్విజుండును నట్టిద్విజుఁడే వేదపాఠానంతరము విప్రుండును నావిప్రుఁడే జ్ఞానానంతరము బ్రాహ్మణుండును నని బ్రహ్మజ్ఞానప్రయుక్తమగు బ్రాహ్మణత్వముగూడ ద్విజత్వవిప్రత్వములవలె బ్రాహ్మణికిజనించిన బ్రాహ్మణునకేకాని యన్యునకుఁగాదని యెఱుఁగునది. బ్రాహ్మణస్త్రీకి బ్రాహ్మణునివలనఁగలిగినవాఁడే బ్రాహ్మణుఁడగుచుండఁగా మరలనతనికి బ్రహ్మజ్ఞానముచే బ్రాహ్మణత్వము పిష్టపేషణమువలె విరుద్ధమైయున్నదనికూడ నాక్షేపింపవలసినయంశమే. అందుకు బ్రహ్మశబ్దము పుంలింగమనియు నపుంసకలింగమనియు ద్వివిధమైయున్నయది. అందొక బ్రాహ్మణశబ్దము జాతివివక్షకై చతుర్ముఖవాచకమగు పుంలింగబ్రహ్మశబ్దమువలన నిష్పన్నమైనది. రెండవది జ్ఞానవివక్షకై పరబ్రహ్మవాచకమగునపుంసకలింగబ్రహ్మశ

బ్దయుగళలననిష్పన్నమైనది, బ్రాహ్మణజాతావనుమాత్రమురొుక్క ప్రవృత్తి పుంలింగబ్రహ్మశబ్దమునకే గ్రహించినందున నీనపుంసకలింగబ్రహ్మశబ్దమునం దనవసరము. అదియును శ్లో॥ తావాన్ వేదేషుసర్వేషుబ్రాహ్మణస్యవిజానతః, అని గీతాభాష్యమున శ్రీశంకరాచార్యులు బ్రాహ్మణుఁడనఁగా సన్యాసియనిప్రదర్శించిరి. విద్వాంసునకే సన్యాసాధికారమున్నందునను సన్యసించినవాఁడే బ్రహ్మజ్ఞానియగుటవలనను బ్రాహ్మణుఁడనఁగా బ్రహ్మజ్ఞానియనియు బ్రహ్మజ్ఞానియనఁగా సన్యాసియనియు నర్థముం జెప్పనగు. బ్రాహ్మణోనిర్వేదమాయాత్ అను శ్రుతియందు బ్రాహ్మణునకే సన్యాసాధికారమున్నందున క్షత్రియాదులు సన్యసించి బ్రహ్మజ్ఞానులై బ్రాహ్మణత్వముం బడయావీలులేదుకావున జాతిచేనెవఁడుబ్రాహ్మణుఁడో వాఁడే కర్మాచరణాదికముచే ద్విజత్వాదికముల్ సంపాదించి జ్ఞానముచేఁగూడ బ్రాహ్మణుఁడగుచున్నాఁడుకాని యన్యుఁడుకాడని శిష్టసంప్రదాయవిరోధము పరిహారణీయము. శూద్రాదులకుఁగూడ జ్ఞానముచే బ్రాహ్మణత్వలాభముకానేరదు. వజ్రసూచ్యుపనిషత్తు క్రియావాచియగు బ్రాహ్మణశబ్దముం గ్రహించి బ్రాహ్మణత్వము జాతికాదని చెప్పినదికాని జాతివాచకమగు బ్రాహ్మణశబ్దముం గ్రహించి కాదు. అట్లయినచో శ్రుతిస్మృత్యాదిబహువిరోధముచే వజ్రసూచ్యుపనిషత్తునకప్రామాణ్యప్రసంగమువచ్చును. వేదవిద్బ్రాహ్మణోవసంతి బ్రాహ్మణోస్యముఖమాసీత్. బ్రాహ్మణో నిర్వేదమాయాత్. ఇత్యాదిశ్రుతులును గర్భాష్టమే బ్రాహ్మణముపనయీత - బ్రాహ్మణస్యధనం భైక్ష్యం బ్రాహ్మణక్షత్రియ విశాంస్వభావప్రభవైర్గుణైః - ఇత్యాది స్మృతులును బురాణములును నిక్కడ ననుసంధేయములు బ్రాహ్మణుఁడనియు క్షత్రియుఁడనియు వైశ్యుఁడనియు శూద్రుఁడనియు నిత్యాదిసర్వజనవ్యవహారము ప్రత్యక్షమే - క్షత్రియాదిశబ్దములవలె జాతివాచియగు బ్రాహ్మణశబ్దము సర్వలోకవిదితము. జ్ఞానవాచియగు బ్రాహ్మణశబ్దము విద్వద్వ్యవహారమాత్రగోచరము గాని సార్వజనీనము కాదని సర్వముల్ సమంజసము.

ఈబ్రాహ్మణత్వవిషయమైనమెు భారతీయమగుగాథయొక్క డిక్కడ వక్కాణింతుము.

భారతము - అనుశాసనికసర్వము.

—— :o: ——

కం॥ అనినఁ బితామహుతోన। జ్జనపతి బ్రాహ్మణ్యమువలజాతులమాటల్। జనియించినవానికిదొరఁ। కొనునొకొ యతివిమలకర్మగుణయోగములన్॥ వ॥ అనియడిగిన నతం డతనికిట్లనియె॥ తే॥ బ్రాహ్మణత్వంబు కడుదుర్లభం బనేక। జన్మములఁబొంది తిరుగంగసంభవించునపుడుగనునది, యున్నతమైనయప్పదంబు, విను మెఱింగించెద దాని తెఱఁగు॥ వ॥ అది ఇంద్రమతంగసంవాదంబను నితిహాసంబాకర్ణించిననెఱుంగనగుంగావున నక్కథయుపన్యసించెద. నొక్కవిప్రునికొడుకు మతంగుండనువాఁడు యజ్ఞార్థంబైన పనికిఁ దండ్రిపనుపునం బోయిపోయి. క॥ మదమునఁ బెలుచన నొకగాడిదకొదమం గోలఁ

గొలియడిచె నడిచిన నో వ్వోదవి తనతల్లిజేరఁగ। నదిచని నన్నీతఁడడిచెనని చెప్పటయున్ వ॥ ఆగార్దభి తనకొదమతో వీఁడుచండాలుండు ప్రచండస్వభావుండు గావుండునోయనిన, బూర్వజన్మకర్మవిశేషంబునఁ దిర్యగ్జాతిభాషావిదుండగుట నవ్విప్రపుత్త్రుం డప్పల్కులు విని యిది దూషణంబుగాదు, నిరూపణాలాపంబైయున్నది. యటుగావున మాలతనంబు గలుగనేర్చునని నిశ్చయించి యగ్గాడిదకడకుం బోయి క॥ తనకుం జండాలత। వచ్చినకారణముడిగి దానిచేతం గం దర్పునిచెర్ది మంగలికిని నిజ। జనికిఁ బొందగుటవిని విషాదము తోడన్॥ వ॥ తనపోయెడు పనికిఁబోకమరలి సదనంబునకుం జని జనకునికత్తెఱంగెల్ల నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించినవాఁడు చండాలుండగుటకు సందియంబేమి గార్దభి శాపజాతగానూపు నది యున్నరూపపలికె, బ్రాహ్మణ్యంబు తపంబున సంపాదించెదంగాకయని పల్కివీడ్కొని వనంబునకుంబోయి క॥ పరమతపమాచరింపఁగ। సురపతి వొడచూపి యతుగు సువ్రత నీకున్। వరమిచ్చెదననిన ధరా। మరత్వమిమ్మనియెనతఁడు మదిముద మొదవన్ చ॥ అనవుడు బ్రాహ్మణత్వము మహత్వమెఱుంగవ? యన్యజాతికందునెయది, యొండువేఁడు మదిఁదోఁచినమేలనియెన్ బలారి, వాఁడనితరసాధ్యమైనతపస్స్థలితంబుగఁ జేయుచుండెదన్, జనుముమహాత్మ నీవనిన నస్మితుఁడై యతఁడెగ నేగినన్॥ వ॥ మతంగుండేకపాదంబున నూఱేండ్లుతపంబు చేసిన నింద్రుండు క్రమ్మరవచ్చి తే॥ ఏనువలదని చెప్పినమాన వెట్లు। పరమదుర్లభపదమాసపడికరంబు మేలితపమాచరింతె చండాలుఁడిట్టి। దానసళియించు నిదినీకుఁదగదువిడువు వ॥ విశ్వామిత్త్రెఱంగు తపంబునకుఁ బదిమడుంగులు చేసి చండాలుండు శూద్రుండగు నూఱుమడుంగులుచేసి శూద్రుండు వైశ్యుఁడగు, వేయిమడుంగులాచరించి వైశ్యుండు క్షత్రియుండగు నప్పుణ్యాచరంబునకుఁ బదివేలుమడుంగులు నిర్వర్తించి క్షత్రియుండుదుర్బ్రాహ్మణుండగు నానియమంబునకు లక్షమడుంగులుసల్పి శమదమసత్యాహింసలనమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులుగావించి దుర్బ్రాహ్మణుండు సద్బ్రాహ్మణుఁడగు నిట్లు బ్రాహ్మణ్యం బలఁతులంబడయవచ్చునే? పడసియు నదిచెడకుండ నడుపశక్యంబగునే, యనేకజన్మంబుల నొకప్పుడు బ్రాహ్మణజన్మంబు నొందియుఁ గొందఱుధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబుదిగ విడిచిచెడుదురిట్టిమహాపదంబుగోరి నిన్ను నీవయేలవినాశంబునొందించుకొనియెదవు, నీతపోనిష్ఠచాలించి తగునదియొక్క వరంబు వేఁడుమనియె ననినవాఁడూరకున్న నాఖండలుండరిగె వెండియు క॥ అంగుష్ఠమొకటిమోపి మ। తంగుడునూఱేండ్లుచే సెఁ దపము నియతిమై। నంగములో నస్థులతో। సంగతముగఁ దోఁప వెక్కసముగా నరముల్॥ ఆ॥ ఇట్లుచేసి శక్తియెల్లనుగడచన్న। నతడు నేలవ్రాలె నతిరయమున వచ్చియమఁబట్టి వాసవుఁడక్కట। నీకు జెప్పనయ్య నెమ్మినేను॥ వ॥ క్షత్రియాదులచేతం బుట్టువడని బ్రాహ్మణ్యంబసాధ్యంబు, బ్రాహ్మణ్యంబను శార్దూలంబుతోడి మేలంబుదక్కుము, నీకు నొక్కవరంబిచ్చెదఁ గైకొనుమని పల్కుటయు నతండొడఁబడినఁ బరమానందంబున ఆ॥ చండదేవుఁడనఁ బ్రశస్తి

వహించి ను। స్త్రీలుపూజనంబుసేయఁ గామరూపధారిణివై నిరూపింపవిహాగభా। వంబు గల్గి పరిమదవర్తిపగుము॥ క॥ అనిశరమిచ్చిమహేంద్రుఁడు। చనియెననిపవిని యజాతశత్రుఁడు గాంగేయునితో బ్రాహ్మణ్యము వెలి। జనములకుంబొందఁగా నశక్యంబేనిక॥

క॥ చిత్తూర్జిల్లాతీర్పును, పొత్తమునంగలిగినట్టి బూతులవ్రాఁతల్
దత్తోత్తరములు కాఁబడె, మత్తాత్కాలికపుగ్రోధమాహాత్మ్యమునన్

చ॥ ప్రకటనచేసిపీనినిటు ప్రప్రథమంబునఁగల్గినట్టి మా
మకరుష శాంత శాంతిలిన మానముదాలిచి పారకాళి కు
త్సుకమొనరించు గ్రంథములతోడనె పేపరునప్పుచుండుదున్
గకవికలేమిలేక యొకరైవడి నేగెను మూఁడువత్సరాల్॥ 236

* గద్య *

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్ష సంప్రాప్త కవితాసాహిత్య
నిధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబి
కా తనూభవ గర్భశుక్తిముక్తాయమాన విద్వత్సభా
విష్కృతావధానవిధాన జానపాటి పట్టాభి
రామాభిధాన విలిఖితంబగు
స్వర్ణకారవ్యవహారంబు నందుఁ
బ్రథమభాగము.

శ్రీ సోమేశ్వరాయనమః

స్వర్ణకారవ్యవహారము.

ద్వితీయభాగము.

తే॥ నరసరావ్‌పేటకోర్టులో నాదుకేసు
వడి విచారణచేయంగఁబడక మూఁడు
వత్సరంబులవఱ కనివార్యమైన
యంతరాయపరంపర నట్లయుండె॥

క॥ కడుఁబెరిఁగి ఫైలిదంవిధి। వడివడిగవిమర్శగాకవర్తిలదావా
లడిషనలుకోర్టునా। నేర్పడియెన్ గుంటూరఁ బ్రజలభాగ్యప్రగరిమన్

ఆ॥ అటకుఁ బ్రాన్స్ఫరగుడు నాకేస్ విమర్శకుఁ
దీసికొనిరి కొన్నిదివసములకు
దాఖలైనయట్టి దావాలయం దెట్లో
యేదొ తేల్పఁబడక యెట్టులుండు॥ 3

క॥ రంగావఝ్ఝులహనుమ। య్యం గాకాన్యన్వయాబ్ధి కబ్జుఁడనన్ ఖ్యా
తింగనిన పుండరీకా। ఖ్యుం గుదిరిచికొనినవాఁడఁ బ్లీడరులన్॥ 4

క॥ జరిగెవిచారణ క్రమముగఁ
బఱతెంచిరి చుట్టుపట్ల బ్రాహ్మణజనముల్
గురుముఖఋషివృషభాంచిత
సురపతిసభఁబోలి కోర్టు చూడఁగనయ్యెన్॥ 5

సీ॥ బీయ్యేబియల్లోనఁ బృథుకీర్తులైన కొం
దఱు జిల్లాకోర్టుప్లీడరులతోడ
హూణాంధ్రభాషల నూయాయనక వ్రాయఁ
జాలిన బలుగుమాస్తాలతోడఁ

గన్నన్న సకలకార్యాల్ తత్క్షణము సల్పఁ
బార్యస్థులైయుండు బంట్లతోడఁ
దమతమవ్యవహారతత్త్వముల్ గనిపెట్టు
హాళిఁ గూర్చుండు పార్టీలతోడ
నున్నతంపువేది నున్న యతలప్పట్టు
దిండ్లకుర్చీపైని దేజమెసఁగ
హేలఁగూరుచుండి యిల్లుమున్సీభ్ గారు
లలి సభాస్థలం బలంకరించె॥

చ॥ మతవిషయశ్రుతిస్మృతి విమర్శసమీక్షణభూరికౌతుకా
గతవివిధప్రజానికరకాంత మనంతదిగంతరాగతా
ద్భుతతరసుప్రమాణ పరిపూరితపుస్తకపేటికాసమా
చిత మగు నాఁటి తత్సభ విచిత్రతరంబయి చూడఁగాఁ దగెన్॥ 7

చ॥ వినయముమూర్తిదాల్చెనని విస్మయమందఁగఁ బ్రేక్షకాళి మె
ల్లనఁ దనహస్తమందలికలానఁ జెవిం గయిసేసి తీసిపె
ట్టెను మునిసీభుముందరను శీవి నొకించుక లేచి బెంచిక్లా
ర్కనుపమ మస్మదీయమగు నావ్యవహారపుఁ గాకితంబుఁ దెన్॥ 8

సీ॥ విద్యార్థులకుఁ దర్కవేదాంతశాస్త్రంబు
లెడఁదకెక్కుడిరీతి నుడివికొనుచు
విద్వద్గణంబుతో వేడుకలిగురొత్త
హేలాగతిఁ ముచ్చటించుకొనుచు
న్యాయవాదులతోడ నానాప్రకారపుం
జిత్రసంభాషణ చేసికొనుచు
బ్రాహ్మణాదిజనంబు భక్తినర్పించెడి
యభివందనంబుల నందికొనుచు
గాడర్రుదాక్ష లలరింపఁ గంఠసీమ
పాలుపైఁగప్పి బ్రహ్మతేజంబుతోడ

రహినిజనుదెంచి * మల్లాదిరామకృష్ణ
శాస్త్రియజ్వయె ప్రథమంపుసాక్షియయ్యె॥ 9

... The 24th day of August 1911.

... * My name is మల్లాది రామకృష్ణసోమయాజులుగారు, father's name లక్ష్మీనారాయణగారు Age 46 years. Caste బ్రాహ్మణులు Profession వ్యవసాయం Residence అమరావతి. దేవాలయములలో ప్రాణప్రతిష్ఠ వగైరా కర్మలు జరుపుట కధికారము బ్రాహ్మణులకువున్నది. దీనివిషయమై మనుస్మృతి, యాజ్ఞ, వల్క్యస్మృతి పరాశరమాధవీయము నిర్ణయసింధు వగైరా పుస్తకములలో చెప్పబడియున్నది. ప్రాణప్రతిష్ఠఅనగా విగ్రహములు తనకు పూజకు పనికివచ్చేటట్టు యితరహిందూజాతులవారికందరికి పనికివచ్చేలాగు ప్రతిష్ఠచేయుట అని నాఅర్థము. మనుస్మృతి 10వ అధ్యాయము 75 శ్లోకము మొదలు 97 శ్లోకములవరకు యీవిష యమై చెప్పబడియున్నది. 1 యీమనుస్మృతిలో నేనుపైనచెప్పిన అధ్యాయములోని శ్లోకములలో 76,77,95,96 to 97శ్లోకములు ముఖ్యమైనవి. ప్రతిష్ఠకర్మ యాజనములో చేరుతుంది. బ్రాహ్మణికివున్న 6 కర్మలలో యాజనకర్మవున్నది. 77వ శ్లోకములో క్షత్రియులకు సహితము యాజనకర్మకు అధికారములేదని చెప్పబడియున్నది Q. బ్రాహ్మణులనగా యెవరు? Answer యెవరిని లోకమంతా బ్రాహ్మణులని పిలుస్తు

---

1 మనుస్మృతి 10వ యధ్యాయము.

శ్లో॥ షణ్ణాంతుకర్మణామస్య త్రీణికర్మాణిజీవికాః
యాజనాధ్యాపనే చైవ విశుద్ధాచ్చప్రతిగ్రహః॥ 76
త్రయోధర్మానివర్తంతే బ్రాహ్మణాత్ క్షత్రియంప్రతి
అధ్యాపనం యాజనంచ తృతీయశ్చప్రతిగ్రహః॥ 77
జీవేదేతేనరాజన్య స్సర్వేణాప్యనయంగతః
నత్వేవజ్యాయసీంవృత్తి మభిమన్యేతకర్హిచిత్। 95
యోలోభాదధమోజాత్యా జీవే దుత్కృష్టకర్మభిః
తంరాజా నిర్ధనంకృత్వా క్షిప్రమేవప్రవాసయేత్॥ 96
వరంస్వధర్మోవిగుణో నపారక్యస్స్వనుష్ఠితః
పరధర్మేణజీవన్హి సద్యఃపతతి జాతితః॥ 97

క॥ వేదాంతశాస్త్రబోధన! మేదురయశముంగడించి మెలఁగినవాఁడీ
భూదేవాగ్రణి, వహవా! యేదేశముఁజనిన గారవింత్రు మనీషుల్ 10

న్నారో యెవరిని బ్రాహ్మణులగా భావించినారో వారె బ్రాహ్మణులు. యజనము, యాజనము దానము ప్రతిగ్రహము అధ్యాపనము అధ్యయనము అను షట్కర్మలు యెవరికి అనుశ్రుతముగా పూర్వమునుంచి వచ్చుచున్నవో వారె బ్రాహ్మణులు. అధ్యాపనమనగా యితరులకు వేదము చెప్పుట. అధ్యయనమనగా తాను వేదము చదువుట. యజనము తాను యజ్ఞాదులను చేయుట. యాజనము యితరులచేత యజ్ఞాదికర్మలు చేయించుట. దానమనగా వకరికియిచ్చుట. పరిగ్రహమనగా వకరివద్దపుచ్చుకొనడము. 75 శ్లోకములకు క్రిందవ్రాసిన తెలుగు అర్థముసరిగానేవున్నది. యీ 75 శ్లోకములకు చర్చవ్రాసియుండలేదు. యీఆరుకర్మలు. కర్మలలోయెవరైనా వకడుయేదైనా చేయకపోయినా, వాడిపూర్వులలో యెవరైనా యీఆరుకర్మలు చేసినవారుండిరా అతనుఆసంతతివాడుగాన బ్రాహ్మణుడని పిలువబడుతాడు. మూడుతరములవారువరకు యీఆరుకర్మలలో యజ్ఞము చేయకపోతె బ్రాహ్మణునికి యజ్ఞాదికర్మలు చేయుటకు అధికారముండదు. అధికారమువచ్చుటకు ప్రాయశ్చిత్తము చేసుకోవలెను. బ్రాహ్మణుని సంతతివారైతె కర్మచేయకపోయినా బ్రాహ్మణుడని పిల్వబడుతాడు. 1 మనుస్మృతి1వ అధ్యాయములో 88వ శ్లోకములో బ్రాహ్మణునికొఅను 6 కర్మలు చెప్పబడివున్నవి. 2 పరాశరమాధవీయములో ఆచారకాండలో 81 వ పేజిలో యాజనముకు అధికారము బ్రాహ్మణులకుమట్టుకు వున్నదని చెప్పబడివున్నది. Ex. C- 3 నిర్ణయశింధులో 192వ

1 మనుస్మృతి 1 వ అధ్యాయము.

శ్లో॥ అధ్యాపనం చాధ్యయనం యజనం యాజనంతథా
దానం ప్రతిగ్రహశ్చైవ బ్రాహ్మణానామకల్పయత్॥ 88

2 పరాశరమాధవీయము-ఆచారకాండము 81వ పేజి.

శ్లో॥ యాజనాధ్యాపనేశుద్ధే తథా శుద్ధప్రతిగ్రహః
ఏషా సమ్యక్సమాఖ్యాతా త్రితయం తస్యజీవికా

3 నిర్ణయసింధువు 192వ పేజి.

శ్లో॥ యశ్శూద్రేణార్చితంలింగం విష్ణుంవాప్రణమేన్నరః
నతస్యనిష్కృతిర్దృష్టా ప్రాయశ్చిత్తశతైరపి

సీ॥ ఎంతటిప్రాజ్ఞుండె యితఁడుగాకుండిన
సాక్ష్యముల్ వినమహాజనము రాదు

పేజిలో శూద్రుడుచేత ప్రతిష్ఠించబడిన విగ్రహమునకు పూజచేసిన అగ్రవర్ణములవారికి ప్రాయశ్చిత్తమునకు దోషముపోదు. విశ్వబ్రాహ్మణులనెజాతి ధర్మశాస్త్రములలో యెక్కడ చెప్పబడియుండలేదు. 10 జాతులబ్రాహ్మణ భేదములలోకూడా విశ్వబ్రాహ్మణజాతి చెప్పబడియుండలేదు. శాస్త్రములలో రథకారులకు యేర్పరచిన వృత్తులు యిప్పుడుమన దేశములో యెవరుచేస్తున్నారో వారిని కంసాలులుఅని అంటారు. శిల్పవృత్తులచేత జీవించువారు రథకారకులు. యిప్పుడు తెలుగుదేశములో కంసాలులు బత్తులు అనేవారు శిల్పవృత్తులతో జీవించుచున్నారు. యిప్పుడు కంసాలీలు అనేవారు రథకారకులకు నియమింపబడిన వృత్తులతో జీవిస్తున్నారు. గనుక యీకంసాలీలను రథకారకులని చెప్పుచున్నారు. 1 జైమినీయ న్యాయమాలావిస్తరముఅనే గ్రంథములో జైమిని మహారుషిచే 810 పేజిలో రథకారులనేవారు బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు కాక వేరుజాతివారు అని వ్రాయబడివున్నది. 2 యాజ్ఞవల్క్యస్మృతిలో 15 పేజిలో రథకారకుడనగా మాహిష్యునికి కరణికిపుట్టినవాడని చెప్పబడియున్నది. మాహిష్యుడనగా వైశ్యస్త్రీయందు క్షత్రియునకు పుట్టినవాఁడు. కరణిఅనగా శూద్రస్త్రీకి వైశ్యపురుషునకు జనించినది. రథకారకులలో రెండుతరగతులువున్నట్టు 3 ఔశనసస్మృతిలో వున్నది. దానిలో 22 వ పేజిలో రథకారకుడనగా బ్రాహ్మణస్త్రీయందు దొంగతన

1 జైమినీయన్యాయమాలావిస్తరము 810వ పేజీ.

శ్లో॥ విప్రాదిరేవరథకృదస్త్వావాద్యోస్తుయోగతః
రూఢేర్వర్ణాంతరం తస్యాధానే వర్ణస్తురుచ్యతే

2 యాజ్ఞవల్క్యస్మృతి 15వ పేజి.

క్షత్రియేణ వైశ్యాయాముత్పాదితో మాహిష్యః-వైశ్యేన శూద్రాయాముత్పాదితా కరణీ-తస్యాం మాహిష్యేణోత్పాదితో రథకారోనామ జాత్యాభవతి.

3 ఔశనసస్మృతి 22 వ పేజి.

శ్లో॥ బ్రాహ్మణ్యాం క్షత్రియాచ్చౌర్యాద్రథకారః ప్రజాయతే
వృత్తంచ శూద్రవత్తస్య ద్విజత్వంప్రతిషిధ్యతే

ఎంతటిధీరుండై యితఁడుగాకుండిన
సతము దానిలిఖించి చదువుకొనరు

ముగా క్షత్రియునకు పుట్టినవాడు రథకారుడనిన్ని అతనివృత్తి శూద్రునితో సమానమైనవృత్తి అనిన్ని ద్విజత్వములేదని చెప్పబడివున్నది. సూచకునకు బ్రాహ్మణకన్యకయందు పుట్టినవాడికి తక్షకుడని పేరు. వానివృత్తులు శిల్పాదులు యిది 1 ఔశనసస్మృతిలో 28 వ పేజిలో చెప్పబడివున్నది. సూచకుడనగా శూద్ర స్త్రీకి వైశ్యుడువిధివశుగా వివాహముచేసుకోగా పుట్టినవాఁడు. స్కాంధపురాణ 2సూతసంహిత 50 పేజిలో బ్రాహ్మణ స్త్రీయందు క్షత్రియునికి పుట్టినవాఁడు సూతుడు. సూతునకు బ్రాహ్మణ స్త్రీయందు దొంగతనముగా పుట్టినవాడు రథకారుడు అని చెప్పబడివున్నది. తక్షకుడని రథకారుడు లోహకారకుడని చర్మకారకుడని శిల్పి వర్ధకి అని వేరువిధములున్నట్టు చెప్పబడినవి.

... ... ?5-8-II:—యాజనము చేయించుటకు బ్రాహ్మణులకే అధికారమువున్నదని విషయములో 3 విష్ణుస్మృతిలో కూడావున్నది. దానిలో 10 పేజిలో చెప్పబడివున్నది. 4 మార్కండేయ పురాణము 58 వ పేజిలో యాజనము అధ్యాపనము ప్రతిగ్రహము యీమూడు బ్రాహ్మణకర్మలని చెప్పబడియున్నది. శిల్పాదులు శూద్ర

1 ఔశనసస్మృతి 28 వ పేజి.

శ్లో॥ సూచకాద్విప్రకన్యాయాం జాతస్తక్షక ఉచ్యతే
శిల్పకర్మాణి చాన్యాని ప్రాసాదలక్షణంతథా

2 సూతసంహిత 50 వ పేజి.

శ్లో॥ కరణాయాంతువిప్రేంద్రా! మాహిష్యాద్యోవిజాయతే
సతక్షారథకారశ్చప్రోక్తశ్శిల్పీచవర్ధకీ
లోహకారఃకర్మకారఇతివేదార్థవేదిభిః.

3 విష్ణుస్మృతి 10 పేజి

సూ॥...బ్రాహ్మణస్యయాజనప్రతిగ్రహౌ

4 మార్కండేయపురాణము 58 వ పేజి

శ్లో॥యాజనాధ్యాపనేశుద్ధస్తథాపుత్ర!ప్రతిగ్రహః
ఏతత్సమ్యక్సమాఖ్యాతంత్రితయంతస్యజీవికా
వ్యాఖ్యాతంశూద్రధర్మోపిజీవికాకారుకకర్మభిః

ఎంతటిచతురుండై యితఁడుగాకుండిన
వంచింపక వకీళ్లు వదలిపెట్ట

కర్మలని మార్కండేయ పురాణము 58 వ పేజిలోనె చెప్పబడివున్నది. 1 అమరనిఘంటులో 255 వ పేజిలో రథకారుడనగా యెట్టివాడో మాహిష్యుడనగా యెట్టివాడో కరణియెట్టిదో వ్రాశివున్నది. నేను పైనచెప్పినవిధముగానే వ్రాశివున్నది. Ex. K 2 నారదస్మృతిలో 62 వ పేజిలో యాజనము బ్రాహ్మణుని ధర్మమని చెప్పబడివున్నది. Ex. K. దీనిలో ఆపద వచ్చినప్పుడు తనకంటె తక్కువ కులవృత్తి ఆచరించమన్నాడు. 3మనుస్మృతిలో 10వ అధ్యాయములో 590వ పేజిలో 100 వ శ్లోకములో శిల్పాది వృత్తులు శూద్రుడికి యితర వృత్తులవల్ల జీవనము దొరకనప్పుడె ఆచరింప వలసినదిగా వ్రాయబడి వున్నది. 4 స్మృతిముక్తాఫలములో 52వ పేజీలో రథకారుడనగా యెవరో చెప్పబడి వున్నది. తక్ష, శిల్పి, వర్ధకి, లోహకార, కర్మకారులు రథకారులని చెప్పబడివున్నది ఆ పేజీలోనే రథకారులకు వాస్తుశాస్త్రముచదువడము దేవాలయములప్రాకారములు తయారుచేయ

1 అమరనిఘంటువు 255 వ పేజీ

శ్లో॥రథకారస్తుమాహిష్యాత్కరణ్యాంయస్యసంభవః

2 నారదస్మృతి 62 వ పేజీ

శ్లో॥ త్రైశేషికంధనంజ్ఞేయంబ్రాహ్మణస్యత్రిధంత్రిధా
ప్రతిగ్రహేణయల్లబ్ధంయాజ్యతశ్శిష్యతస్తథా
విపర్యయాదధర్మస్స్యాన్నచేదాపద్గరీయసి
ఆపత్స్వనంతరావృత్తిర్బ్రాహ్మణస్యవిధీయతే

3 మనుస్మృతి 10 వ అధ్యాయము 590 వ పేజీ.

శ్లో॥ అశక్నువంస్తుశుశ్రూషాంశూద్రః కర్తుంద్విజన్మనాం
పుత్రదారాత్యయం ప్రాప్తోజీవేత్కారుకకర్మభిః

4 స్మృతిముక్తాఫలము 52వ పేజీ.

శ్లో॥ మాహిష్యాత్కరణాయాంతు రథకారఃప్రజాయతే
అథపర్యాయనామాని తక్షాశిల్పీచవర్ధకీ
లోహకారఃకర్మకారో ...

రెంతటివేత్తయే యితఁడుగాకుండిన
మున్నీభు గూఢార్థములనునడుగఁ

దమానగలు వగైరాలుచేయడము నాగలి వగైరాపనులుచేయడము యజ్ఞపాత్రలు చేయడము వారివృత్తులుగా చెప్పబడివున్నది. 1వాచస్పత్యములో4791 పేజీలో రథకారుడనగా మాహిష్యునకు కరణికి పుట్టినవాడని చెప్పబడివున్నది. Ex. M. విశ్వబ్రాహ్మణుల శేషదము అమరములోలేకపోవుటేకాక వాచస్పత్యములోకూడా లేదు. అమరమునిఘంటువుగా ప్రతిచరిత్రకారులు వప్పుకున్నారు. 4 వేదములలో నేనుచూచినంతవరకు గాని పురాణములలోగాని స్మృతిశృతులలోగాని విశ్వబ్రాహ్మణుని పదము లేదు. నేను తర్కశాస్త్రము వేదాంతశాస్త్రము అలంకారశాస్త్రము చదివినాను. యజ్ఞము చేసినాను.

Cross Examination:—రథకారులకు యజ్ఞముఅధికారమున్నట్లు Ex. D,లో 807 పేజీలో చెప్పబడివున్నది. యాజనములోవారు ఆధానమనేకర్మచేయుట కు మాత్రమె అధికారమున్నదిగాని తక్కినకర్మలుచేయుటకు వీలులేదు అని చెప్పబడి వున్నది. రథకారుడు ఆధానకర్మ చేయవచ్చునని వేదములలో చెప్పబడివున్నది. ఆధానకర్మ బ్రహ్మ క్షత్రియ వైశ్యులు చేసేటప్పుడు వకమంత్రముతోను రథకారులు చేసేటప్పుడు వకమంత్రముతోను చేయవలసినదిగా చెప్పబడి వున్నది. యాజనమనగా యజ్ఞముచేయించుట అని సరిఅయిన అర్థము. యాజనమనగా యితరులచేత కర్మాదులు చేయించుట. దేవాలయప్రతిష్టలువగైరాలు యాజనముక్రిందికి వస్తుందని నాఅభిప్రాయము. దేవాలయప్రతిష్టలు యాజనములోకి వస్తుందని పురుషత్తుయిస్తే చూపించగలను. యాజనమనగా దేవాదులకు హావిస్సు యిచ్చుటకుగాను చేయించే కర్మ. హావిస్సు యిప్పించె అధికారములేనప్పుడు అట్టివారు చేయించిన కర్మ

వాస్తుశాస్త్రివిధియానః ప్రాసాదప్రతిమాదికం
యజ్ఞపాత్రం ద్విజాతీనాం హైమాన్యాభరణానిచ
కృష్యుపస్కరణంతేషాం కర్మాణ్యన్యోదితానిచ
1వాచస్పత్యము 4791 వ పేజీ.
రథకారః-పుం-రథంకరోతి-వర్ణసంకరభేదే
కరణ్యాం మాహిష్యాజ్జాతే

దరఁటిపండొల్చి చేఁబెట్టినటు సమస్త
శాస్త్రతత్వంబులం జెప్పి జనులచేత
సత్కృతుండగుచుండు నీశాస్త్రివర్యు
గరిమ యెంతని వర్ణింపఁగలను నేను॥ 11

చెల్లతగదు. ప్రతిష్ఠకున్నూ దేవాలయముకట్టుటకు విగ్రహముచేయించుటకు యేమి సంబంధములేదు. దేవాలయముకట్టించిపెట్టుకొని విగ్రహాలుచేయించుకొని సిద్ధముగా వుంచుకొన్నతర్వాత ముహూర్తము పెట్టుకొని ఆముహూర్తసమయమున గణాధిపతి పూజతో ప్రతిష్ఠఆరంభించి చివర విగ్రహమును గుడిలోనిలిపి హారతియివ్వడముతో అంతమవుతుంది. గణాధిపతిపూజ ధాన్యాధివాసముకంటే జలాధివాసముకంటే ముందే ఆరంభమవుతుంది. ప్రాణప్రతిష్ఠ యీ అధివాసములదరిమిలా జరుగుతుంది. ప్రతిష్ఠకర్మచేయించే ఆచార్యుడు దేవాలయముగర్భగుడిలోనికి శిల్పకారుడిని తీసుకొనివెళ్లి అక్కడ విగ్రహముచేసినందుకు అతనికి బహుమతియిచ్చిపంపించి అంకురార్పణ చేయవలసినది. ప్రతిష్ఠకర్మ యెట్లుచేయించవలసినది లీలావతిఅనేగ్రంథములో చెప్పబడియున్నది- ఆచార్యశబ్దమునకు ప్రపంచవ్యవహారములో ఇప్పుడు అయ్యాఅని అర్థము. దేవాలయముకట్టువిధము విగ్రహములనుచేయువిధము ఆగమములో ఉంటుంది. ఆ ఆగమములలో ప్రతిష్ఠవగైరాచేయించవలసినపద్ధతులు చెప్పబడియున్నవి. లీలావతి ఆగమములలోదే. గ్రామదేవతప్రతిష్ఠ శైవాగమములోచేరుతుంది. గ్రామదేవతలు తామసదేవతలని యెక్కడనైనా చూచినానేమో జ్ఞప్తిలేదు. శివార్చకులు బ్రాహ్మణులేకాని వారికి యాజనకర్మకధికారమున్నదేమో చూచిచెప్పవలెను. వారు బ్రాహ్మణకన్యకకు బ్రాహ్మణునికి పుట్టినవారు కనుక పంక్తిభోజనమునకు అర్హులుకారు. అని చెప్పబడియున్నది. వైష్ణవులకు మధ్వులకు వైఖానసులకు వైదికులకు నియోగులకు యాజనాధికారమున్నది. వాది బ్రాహ్మణులక్రిందికివస్తాడు; లోకులందరిచేత వాది బ్రాహ్మణుడని పిలువబడుచున్నాడుగనుక బ్రాహ్మణులని లోకులచేతపిలువబడే వారితో సంబంధబాంధవ్యమున్నది గనుక బ్రాహ్మణుడని చెప్పుతున్నాను. భోజన ప్రతిభోజనములు లేకపోయినా బ్రాహ్మణుడైనయెడల ప్రతిష్ఠాధికారమున్నది. శూద్రుడు చేయదగినకర్మలు అతనిచేతచేయిస్తే బ్రాహ్మణునికి యేమీ తప్పులేదు. శూద్రుడు చేయకూడనికర్మలుచేయించితే అబ్రాహ్మణ్యమువస్తుంది. చేయదగినకర్మలైనా యెల్లప్పుడూ వృత్తిగాచేయించుతుంటే అబ్రాహ్మణుడుకాడుగాని ప్రాయశ్చిత్తముచేసు

ఉ॥ చెప్పినవాక్యముల్ మరలఁజెప్పక మూడుదినంబు లట్టు లా
గొప్పబుధుండు సాక్ష్యము నకుంఠితశక్తివచించె బ్రాహ్మణుల్
కుప్పలుకుప్పలై యచటఁ గోరికఁ దీరిచికూరుచుండి క
న్నెప్పలు వేయకేకనుచు నెక్కొను ప్రేముడి నాలకింపఁగన్ ॥ 12

కొనవలెను. రథకారులకు షోడశకర్మాధికారమువున్నట్టు నేనుయెరిగినమట్టుకు యెక్కడా చెప్పబడియుండలేదు. విజ్ఞానేశ్వరీయములో రథకారులకు ఆధానమనేకర్మవున్నది గనక వుపనయనములేనిది అదిచేయుటకువీలులేదుగనుక వుపనయనముచేసుకొనవచ్చునని చెప్పబడియున్నది. జ్ఞానమహిమచెప్పుతూ బ్రహ్మజ్ఞానముకలిగినవాడే బ్రాహ్మణుడని వుపనిషత్తులలో చెప్పబడివున్నదిగాని అది కులాచారసంబంధముకు పనికిరాదు. ప్రతిష్ఠలో బ్రహ్మజ్ఞానఅవసరములేదు. కులాచారమేకావలసియున్నది. యీప్రపంచములో బ్రాహ్మణులను బ్రహ్మజ్ఞానమంటేనేకాని బ్రాహ్మణుడుకాడని చెప్పనవసరములేదు......

......26-8-11. వేదములలో బ్రాహ్మణజాతి సగుణబ్రహ్మయొక్కముఖము నుండి పుట్టినట్లు చెప్పబడియున్నది. సగుణబహ్మయొక్కశరీరములో ముఖమునుంచి బ్రాహ్మణజాతిపుట్టినట్టు చెప్పబడివున్నది. పరమాత్మకు ముఖముయేది అనేప్రశ్నకుజవాబుగా బ్రాహ్మణుడు పరమాత్మకు ముఖమని చెప్పబడివున్నది. అశ్లోకములోనే పరమాత్మకు పాదములుఁయేవి అనేప్రశ్నకుజవాబుగా పాదములయందు శూద్రులుపుట్టినారుఅని వున్నది గనుక యీజవాబునుపట్టి పైదికూడా బ్రాహ్మణులు పరమాత్మ ముఖమందుపుట్టినారని చెప్పవలసివున్నది. యీపురుషసూక్తభాష్యములో 15 పేజీలో ను 14 పేజిలోను 12-13 శ్లోకములకు చెప్పినభాష్యము సరిఅయిన్నభాష్యమే. ఇప్పటి బ్రాహ్మణులు పరబ్రహ్మముఖమందుపుట్టినబ్రాహ్మణ సంతతివారు. పోయిన మహాప్రళయముతరువాత యిప్పటివరకు ఆసంతతివస్తున్నది. ప్రథమమహాప్రళయము తరువాత తిరిగిస్పృష్టికి బ్రాహ్మణులు పరమాత్మముఖమునుండే పుడుతారు. ప్రతిమహాప్రళయము తరువాత యిట్లేజరుగుతుంది. కశ్యపప్రజాతిభార్య మనువుయందు నాలుగుజాతులవారు పుట్టినారని నేను యెక్కడ చదివినట్టుజ్ఞప్తిలేదు. కశ్యపప్రజాతికి 13 భార్యలువున్నారని యెక్కడనో చదివినానని జ్ఞాపకమువున్నదిగాని ఆపదముగ్గురిలో మనువున్నట్టు చెప్పలేను * అష్టోత్తరశతోపనిషత్తు 343 పేజీవినవజ్రసూచిలో వర్ణశబ్దముకు రంగుఅని అర్థము. ఆపేజీలోనే శరీరముబ్రాహ్మణుడుకాడనివున్నది గాని శరీరమునుబట్టి బ్రా

* అష్టోత్తరశతోపనిషత్తు 343 వ పేజీ

బ్రాహ్మణో శ్వేతవర్ణః క్షత్రియో రక్తవర్ణః వైశ్యః పీతవర్ణః శూద్రః కృష్ణవర్ణ ఇతి నియమాభావాత్ ...తస్మాన్న దేహో బ్రాహ్మణఇతి

శా॥ మత్పక్షంబున సాక్ష్యమున్నుడువ ధీమచ్ఛ్రేష్ఠులై పెక్కురున్
దత్పట్నంబున కేగుదెంచినిలువన్ దద్భోజనాద్యర్హవి
త్తోత్పత్తింగనఁజాలకేను మదినెంతో చింతనొందంగ నే
తత్పూజ్యం డొకదారిచేసిచనియెన్ దారిద్ర్యవిచ్ఛిత్తిగన్ ॥ 13

హ్మణుడుకాడు అని లేదు. యేబ్రహ్మముఖమునుంచి బ్రాహ్మణులుపుట్టినారో ఆబ్రహ్మకు అనేకవేలముఖములువున్నవని చెప్పబడివున్నవి. సగుణబ్రహ్మము శివుడైవున్నప్పుడు ఆయనకు 5 ముఖములువున్నవని చెప్పబడివున్నది. బ్రాహ్మణులు త్రిమూర్తులలోవున్నబ్రహ్మముఖమునపుట్టినవారుకారు. సగుణబ్రహ్మకు విశ్వకర్మఅని పేరు వర్తిస్తుంది. త్రిమూర్తులలో యెవరికైన ఆపేరువర్తిస్తుంది. సగుణబ్రహ్మకు విశ్వకర్మఅనే పేరు వర్తిస్తున్నట్టు పురుషసూక్తమువల్ల కనుపడుతుంది. * కృష్ణయజుర్వేదతైత్తిరీయసంహిత 85 పేజీలో విశ్వకర్మశబ్దము పరమాత్మకువర్తిస్తుందనిచెప్పబడివున్నది. పురుషసూక్తభాష్యపు 19 పేజీలోకూడా యీసంగతి చెప్పబడివున్నది. బ్రహ్మముఖమందు మొదటపుట్టినవారికి పేర్లు పురుషసూక్తములో చెప్పబడివుండలేదు. యితర గ్రంథములలో వున్నదేమో చెప్పలేను. చతుర్ముఖబ్రహ్మవలనగూడా కొందరు మహాపురుషులుజన్మించినట్టు పురాణములలో వున్నది. సనకసనందనాదులు బ్రహ్మమానసపుత్రులని చెప్పబడివున్నది. నవబ్రహ్మలు చతుర్ముఖబ్రహ్మవలనపుట్టినట్టు చెప్పబడివున్నది. వశిష్ఠుడు బ్రహ్మమానసపుత్రుడు. వజ్రసూచికోపనిషత్తునందు వశిష్ఠుడు ఊర్వశియందుపుట్టినట్టు చెప్పబడివున్నది. దేవతలసాని ఊర్వశిఅని వకఆమెవున్నది. యీవూర్వశికే వశిష్ఠుడు పుట్టినది లేనిది చెప్పలేను. వ్యాసులవారు కైవర్తకకన్యకకు

* కృష్ణయజుర్వేద తైత్తరీయసంహిత 85 వ పేజీ

శ్రు॥ విశ్వకర్మా మనసా య ద్విహాయా ధాతా విధాతా పరమోత సందృక్॥

భా॥ విశ్వవిషయాణికర్మాణి సృష్టిస్థితిసంహారరూపాణి యస్యాసౌ విశ్వకర్మా,తస్యచ తేషుకర్మసు సత్యత్వాదయఏవ సాధనం, సత్యసంకల్పత్వాత్, యద్యస్మాదయం మనసా సంకల్పమాత్రేణ విశ్వకర్మా తస్మాద్ధాతా విధాతా విహాయాఇతి చోచ్యతే, ధాతా ఉత్పాదకః విధాతా పోషకః విశేషేణజిహాతి పరిత్యజతీతి విహాయాః, సంహర్తేత్యర్థః ఉతాపిచాత్రఏవ పరమః సర్వేభ్యఉత్కృష్టః సమ్యక్పశ్యతీతిసందృక్ సర్వజ్ఞ ఇత్యర్థః॥

క॥ గుంటూర్పురసమీపు డీ
వెంటంగావ్యంగేటుడను వేత్రాక్కటి శ్రీ
యింటింటర్ వీడియుచు నొక
కంటంగని పెట్టియున్న కతముచ నార్యుల్॥ 14

పుట్టినట్టు * వజ్రసూచిలో చెప్పబడివున్నది............వశిష్టుడు అక్షమాలఅనే తక్కువజాతి స్త్రీని పెండ్లిచేసుకున్నాడనిన్ని ఆయన పెండ్లిచేసికొనుటచేత అక్షమాల తక్కువజాతి స్త్రీ అయినా గౌరవము వచ్చినదని † మనుస్మృతి 487 పేజీలో చెప్పబడివున్నది. మొదట పరమాత్మముఖమందుపుట్టినవారు బ్రాహ్మణులనిపిలువబడినారు కనుక యిప్పుడు బ్రాహ్మణులని పిలువబడినవారు వారిసంతతివారని చెప్పుతున్నారు. అదిగాక యిప్పుడు బ్రాహ్మణులప్రవరలో పూర్వపువారిపేర్లు చెప్పచుండుటచేతను యిప్పటిబ్రాహ్మణులు పరమాత్మముఖమందు పుట్టినవారిసంతతి అని చెప్పుచున్నారు. పరాశరుడు గోత్రఋషే. ఆపస్తంబప్రవరకాండ అనేగ్రంథము ప్రమాణగ్రంథమే. శక్తిఅనేఆయన వశిష్టునికొమారుడు. వ్యాసుడు పరాశరుని కొమారుడు. వశిష్టుడు పరాశరుడు బ్రాహ్మణులగోత్రకర్తలే. వేదవ్యాసులజన్మవిషయములో సంస్కృతభారతము ప్రమాణమే. పూర్వయుగములలో బ్రాహ్మణులు క్షత్రియకన్యకను పెండ్లిచేసుకుంటే వారికిపుట్టినవాడు బ్రాహ్మణుడుగా పరిగణింపబడేదిగాని యిది కలియుగములో నిషిద్ధమని చెప్పబడివున్నది. అధమజాతిపురుషులు స్త్రీలు తపస్సుచేత వుత్తమజాతిపురుషులు, స్త్రీలు కావచ్చును అని గ్రంథములలో వున్నది. ఇది విశ్వామిత్రచరిత్రములో వున్నది. యిది కలియుగములో పనికిరాదు. కలియుగమునకు పరాశరస్మృతి ప్రమాణము. మనుస్మృతి పరాశరస్మృతితో అనుకూలించేవరకు ఆధారము. వ్యతిరేకించేచోట ప్రమాణముకాదు ‡ మనుస్మృతి

* వజ్రసూచికోపనిషత్తు

వ్యాసః కైవర్తకన్యాయాం, శశపృష్ఠా ద్గౌతమః-వశిష్ఠ ఊర్వశ్యాం

† మనుస్మృతి 9 వ అధ్యాయము

శ్లో॥ అక్షమాలా వశిష్ఠేన సంయుక్తాధమయోనిజా
సారంగీ మందపాలేన జగమాభ్యర్హణీయతాం॥ 23

‡ మనుస్మృతి 581

శ్లో॥ శూద్రాయాం బ్రాహ్మణాజ్జాత శ్శ్రేయసాచే త్ప్రజాయతే
అశ్రేయాం శ్రేయసీంజాతిం గచ్ఛ త్యాసప్తమాద్యుగాత్॥ 64

సీ॥ లేక యేదేనొక ప్రాకటవ్యవహార
మెవమునుంగనుపట్టరీపురమున

581 పేజీలో వకబ్రాహ్మణుడు శూద్రజాతిస్త్రీని పెండ్లిచేసుకుంటే వాడికి వక ఆడపిల్లపుట్టి ఆపిల్ల బ్రాహ్మణునే పెండ్లిచేసుకొని యిట్లా యేడుతరములవరకు జరుగుతే యేడోతరము పిల్లకుపుట్టినవాడు కులభేదములేక బ్రాహ్మణజాతివాడు అవుతాడు. వాచస్పత్యములో వైదికబ్రాహ్మణుడనిలేదు. సంకరవర్ణములులేకపూర్వము శిల్పాదులు శూద్రజాతికి చెప్పబడివున్నవి. సంకీర్ణజాతులు యేర్పడినకాలదిని వారికి శిల్పాదులువదలి శూద్రులు ద్విజశుశ్రూషచుట్టును తాము వుంమకోవుండవచ్చును. స్మృతులలో శూద్రులనుట్టుకమాత్రమే వివరించినచోట శిల్పాదులుశూద్రులకు చెప్పబడివున్నవి. తప్పినలుగా సంకీర్ణధర్మములుచెప్పినచోట శిల్పాదులు సంకీర్ణవర్ణధర్మములుగా చెప్పబడివున్నవి. శిల్పాదులు శూద్రులకు మనుస్మృతిలో ఆపద్ధర్మములుగా చెప్పబడివున్నవి. దేవతలకు దేవలోకములో విశ్వకర్మఅని వక శిల్పకారుడు వున్నాడని చెప్పబడివున్నదిగాని ఆయన యేకులమువాడో నాకు తెలియదు. ద్విజేతరులైన యితరులకు వేదోక్తకర్మలులేవు- ద్విజేతరులైన యితరులలో రథకారులకు ఆధానకర్మకు అధికారమువున్నది- తక్కువజాతులవారికి వేదోక్తకర్మలు యెందుకులేవో యెక్కడ చెప్పబడివుండలేదు- భిక్షాటనము బ్రాహ్మణులకు వృత్తికాదు- వారికి పరిగ్రహఅధికారముమాత్రము వున్నది- అమరుడు రథకారులను సంకీర్ణులలోచేర్చినాడుగాని శూద్రులలో చేర్చలేదు- ముంగలవాండ్లు సంకీర్ణులు- యీశాస్త్రములన్ని భరతఖండమువారికే చెప్పబడివున్నవి- హిమాలయము మొదలు శేతువువరకును తూర్పుపశ్చిమసముద్రములకు మధ్యవున్నప్రదేశము భరతఖండమనిపే - అంబష్టుడు నిషాదుడు మాహిష్యుడు మొదలుగాగలవారు- * స్మృతిముక్తాఫలము 52 పేజీలో అనులోమసంకరులని చెప్పబడివున్నవి- వీరికి సమంత్రకకర్మలులేవు- సమంత్రకకర్మలు అనులోమసంకరులలో బ్రాహ్మణునకు

* స్మృతిముక్తాఫలము 52 వ పేజీ

శ్లో॥ బ్రాహ్మణా ద్వైశ్యకన్యాయా మంబష్ఠోనామజాయతే
నిషాద శ్శూద్రకన్యాయాం యఃపారశవఏవవా
క్షత్రియా ద్వైశ్యకన్యాయాం మాహిష్యోంబష్ఠఇత్యసౌ॥

పోక యేదేనొక భూరిసభాస్థలి
కెవరునుంగనుపట్ట రీపురమున

క్షత్రియకన్యయందుపుట్టినవానికిమట్టుకు చెప్పబడివున్నట్టుజ్ఞాపకము- సంకీర్ణజాతులు తల్లికులముకంటే తక్కువవారు కారని చెప్పబడివున్నది- చార్యమునపుట్టినవారు తల్లిజాతికంటె తక్కువవారు అవుతారు- క్రమప్రకారము పెండ్లిచేసుకున్నదానికిపుట్టిన అనులోమసంకరులు తల్లిజాతికంటే తక్కువవారు కారు అనులోమసంకరులకంటే సంకీర్ణసంకరులు తక్కువవారు అనులోమసంకరులు కొంచెము హెచ్చుతగ్గుగా శూద్రులలో చేరుతారు రధకారుడనగా రథముచేసేవాడని యౌగికార్థము-ఆధానకర్మకు బ్రాహ్మణులకు రధకారులకు వేరు వేరుమంత్రములు బ్రహ్మక్షత్రియవైశ్యులు చేసేఆధానకర్మ రధకారులుచేసే ఆధానకర్మ వకటే యీఆధానకర్మ పుణ్యముకొరకు చేస్తారుగాని బ్రాహ్మణాదిజాతులుచేసినప్పుడు రధకారులుచేసినప్పుడు క్రియభేదము-బ్రాహ్మణజాతివారు ఆధానముచేసేటప్పుడు వకమంత్రము క్షత్రియుడుచేసినప్పుడు వకమంత్రము వైశ్యుడు...చేసేటప్పుడు వకమంత్రము గధకారుడు చేసేటప్పుడు వకమంత్రము చెప్పమని * కృష్ణయజుర్బ్రాహ్మణము 10 వ పేజీలో చెప్పబడివున్నది- షోడశకర్మలకు నియమింపబడిన మంత్రప్రశ్నములోని మంత్రములు ప్రతిష్టకర్మకు పనికిరావు-ప్రతిష్ఠాసంకల్పముకు పూర్వము వేదమంత్రములు అవసరములేదు- దేవాలయము కట్టబోయ్యేముందు స్థలశుద్ధికి వేదమంత్రములుకలవు- ప్రతిష్ఠకుపూర్వము విగ్రహమునకుచేయవలసిన సంస్కారములు లేవు రధకారులను ఆంధ్రదేశములో రధకారులని వాడుటలేదు- కంసాలిబత్తుడు వడ్లబత్తుడు కమ్మర అని వాడుతారుగాని రధకారశబ్దము సంస్కృతముగనుక ఆంధ్రదేశములో వాడరు. మనుస్మృతి 22-23 పేజీలో విరాట్టువలన సృష్టిపుట్టినట్లు చెప్పబడివున్నది.

* కృష్ణయజుర్బ్రాహ్మణము 10 వ పేజీ

శ్రు॥ భృగుణాం త్వాంగిరసాం వ్రతపతే!వ్రతేనాదధామీతి భృగ్వంగిరసామాదధ్యాత్-ఆదిత్యానాంత్వా దేవానాం వ్రతపతే! వ్రతేనాదధామీ త్యన్యాసాం బ్రాహ్మణీనాం ప్రజానాం-వరుణస్యత్వా రాజ్ఞో వ్రతపతే!వ్రతేనాదధామీతి రాజ్ఞః ఇంద్రస్య త్వేంద్రియేణ వ్రతపతే!వ్రతేనాదధామీతి రాజన్యస్య-మనోస్త్వా గ్రామణ్యో వ్రతపతే!వ్రతేనాదధామీతి వైశ్యస్య-ఋభూణాంత్వా దేవానాం వ్రతపతే! వ్రతేనాదధామీతి రధకారస్య-

రాక యేదేనొకవీక ధనము ధాన్య
మెవరునుంగనుపట్ట రీపురమున
ఈక యేదేనొక లోకోపకృతి విత్త
మెవరునుంగనుపట్ట రీపురమున

విరాటువలన పుట్టినవారిలో భేదములేనట్టు చెప్పబడివున్నది. విరాట్టు...ముఖబాహూరుపాదములనుండియే బ్రహ్మక్షత్రియులు వైశ్యశూద్రులు పుట్టినారు- 10-12 యేండ్ల క్రిందటివరకు కంసాలులయిండ్లలో బ్రాహ్మణులుయాజనముచేయించేది. వైశ్యులకువేదోక్తమున్నది. వారియిండ్లలో యేలాజరుగుతూవున్నది నాకుతెలియదు. విష్ణుపురాణము బ్రహ్మాండపురాణము బ్రహ్మవైవర్తము స్కాందము 18 పురాణములలోవే. యిప్పుడువున్నబ్రాహ్మణులు పూర్వయుగ బ్రాహ్మణసంతతివారేఅని నాయభిప్రాయము. గతయుగములలో బ్రాహ్మణుడు పెండ్లిచేసుకున్న క్షత్రియస్త్రీకిపుట్టినవారికి తపస్సుచేసి ఆలోపము పోగొట్టుకుంటేనేగాని బ్రాహ్మణుడుగాడు. తండ్రి బ్రాహ్మణుడయితే తల్లి తక్కువజాతిదైనా తపస్సుచేతబ్రాహ్మణుడు అవుతాడు. వేదములలో చెప్పబడినఋషులు చెప్పబడనిఋషులకంటె యెక్కువకాదు.

(కోట్రప్రశ్న) యాజనకర్మ ధనముఆర్జించుటకుపుట్టినకర్మ అయివున్నది. యిది యిహలోకకర్మగాని డబ్బుతీసుకోకుండాచేయిస్తే కొంతపుణ్యమువున్నది. ప్రతిష్ఠచేసెడివాడు పరలోకముకొరకు యిహలోకముకొరకు చేస్తాడు. చేయించెడివాడు తనవిధికర్మగనుక చేయించుతాడు. ప్రతిష్ఠకర్మచేయించేవాడు పుట్టుక బ్రాహ్మణుడైమంత్రములువచ్చి శరీరపరిశుద్ధికలవాడై యుండవలెను. మంత్రములువచ్చినబ్రాహ్మణుడు ఆ మంత్రములు వల్లించుతూ ప్రాణప్రతిష్ఠచేస్తే ప్రాణప్రతిష్ఠఅవుతుందిగాని మహాఋషులుచేసినప్రాణప్రతిష్ఠకు ఆధిక్యమువుండవచ్చును. తక్కువజాతివారు బ్రాహ్మణులు అయితే మార్పుపొందునది దేహము-ఆత్మ మారదు-మార్పుపొందినదేహమునుధరించిన ఆత్మ బ్రాహ్మణుడయినాడు. నేనుపైనజెప్పినశరీరముమార్పు. స్థూలశరీరమునకే జ్ఞానాతిశయముగలవారు వారివెనుకటిజన్మయొక్క స్థూలశరీరములోని అణువులను తరువాతజన్మకు తెచ్చుకుంటారు. కులాతిశయముకు పుట్టుకే కారణము. బ్రాహ్మణులు పరాత్పరునిముఖమందుపుట్టినవారుగనుక వారికిఅతిశయమువచ్చినది. పుట్టుకచేతనే బ్రాహ్మణులకు ఆధిక్యతవచ్చినది. తక్కువజాతివారు బ్రాహ్మణకర్మఆచరించుటచేత ఆధిక్యతరాదు. మనుస్మృతి 37 పేజిలో 98 శ్లోకములో బ్రాహ్మణునికి జ్ఞానముచేత మోక్షము వస్తుందని చెప్పబడివున్నది. ముందు వర్ణములుయేర్పడి తరువాత వృత్తులు యేర్పడినవి. యెక్కువజాతివారు తక్కువజాతివారి వృత్తులు 7 పురుషాంతరములవరకు ఆచరించిన

గీ॥ తేక బలుకానుకల సుధీ లోకపతికి
నెవరునుం గనుపట్టర యీపురమున
కాకయుండిన నీరీతిగం బ్రసిద్ధి
కెక్కియేయుండ దీమాట నిక్కమరయ॥ 15

క॥ ఆపురిబ్రాహ్మణు లధిక। శ్రీపరిచితి వాక్ప్రయోధకీపరిచితియుఁ
బ్రాపించియుండుటేకా। కోపినయంతఁ జనోపయోగులుకూడన్ ॥16

తే॥ అట్టిబాహ్యకుండ దాసోమయాజినుడిని
వేదపుంముక్కలాగున విశ్వసింత్రు
యాయన కలామహాత్వమే యాయనకటు
జనవశీకరణాత్మక శక్తినియ॥ 17

యెడల తక్కువజాతివారవుతారు జ్ఞానముసంపాదించి మోక్షముపొందుటకు జాతి వృత్తులు అవసరములేదు. యేజాతివాడు వానికర్మలు చక్కగాజరుపుచున్నయెడల మోక్షమునుపొందవచ్చును.

రిమార్కు—వజ్రసూచికోపనిషత్తు పరమాత్మజ్ఞానమహిమమును తెలుపుటకు పుట్టినది. స్మృతులన్ని దేవఋషులు బ్రహ్మఋషులు చేసినవే. పురాణములు వేదవ్యాసుల వారు చేసినారు. బ్రాహ్మణుడు శ్వేతవర్ణుడని ప్రశ్నరూపములో వున్నది. బ్రహ్మజ్ఞానము హెచ్చుఅనిచెప్పుతూ చెప్పినాడు. వ్యాసునితల్లి క్షత్రియకన్యఅయినను దాశరాజు పెంచినాడు. దశవిధబ్రాహ్మణులలో విశ్వబ్రాహ్మణులులేరు. యాజనముచేయించేబ్రాహ్మణుడు డబ్బుపుచ్చుకుంటే తప్పులేదు. నిషాదుడయిన ప్రభువు (బోయవాడు) యకయిష్టిచేయుటకు అధికారమువున్నది. నిషాదుడు సంకరజాతిలోవాడేచేయవచ్చునది * జైమినీయన్యాయమాలావిస్తరము 810 పేజీలో వున్నది. యీయిష్టిశూద్రుడే నేదేవతకు పోవిస్సుయిచ్చేకర్మ-శివాలయాదులలోకి ప్రాణప్రతిష్ఠచేసినతరువాత విగ్రహమునుచేసిన ఆయన గర్భగుడిలోనికి రాకూడదు. బ్రాహ్మణుడు జాతిభ్రష్టుడయితే జాతితోపాటు కర్మాధికారము పోతుంది

విశ్వాసం, సరిగావున్నది

మల్లాది రామకృష్ణశాస్త్రిసోమయాజులువ్రాలు.

* జైమినీయన్యాయమాలావిస్తరము 810 వ పేజీ
శ్లో॥ కర్మధారయముఖ్యత్వా న్నిషాదో రౌద్రయాగకృత్॥

ఆ॥ వేలమూరికొలపుఁ బాలసంద్రమునకు
శుభ్రకిరణుఁడైన సుబ్బరావు
జెడ్జికోర్టులోనఁ జెలఁగుశిరస్థదా
ర్పదవినధిగమించి పరఁగుచుండె॥ 60

చ॥ అరితతిపట్ల భీమతయు నాగ్తులపట్లను శంకరత్వముఁ
సురుచిర రాజకీయసభఁజొచ్చెడిపట్లఁ దదష్టమూర్తితా
స్ఫురణయుఁ జర్చపట్ల రహిఁ జొప్పడి త్ర్యంబకతాప్రశస్తి యా
సరసు శిరస్థదారతను సార్థకముం బొనరించి మించెఁగా॥ 61

క॥ ప్రాతఃకృత్యము లెల్లను। నాతర్వాతఁ రయంబ యరిగితి నేత
త్ఖ్యాతునియింటికి, శిష్టా। సీతారామార్యుఁడు దయచేసెను నపుడే ॥62

క॥ దయచేసికూరుచుండుచు। నయభయములనొద్దఁ జేరునఁ గని "త్వష్ట్రి
స్వయజులగోత్రములోకకొ। న్ని.యెఱింగింపంగవలయునీ"వనియనుచున్॥

చ॥ సరియగుసాక్ష్యముఁ నుకువుచాప్పున నేమియొ మాటలాడ సం
బరపడి నేనుబోయితిని, భక్షణచేసి తదార్యుఁడంతఁ జె
చ్చెరఁ బదిగంటలౌసరికిఁ జేరి కచే రధికారిరాకకై
త్వరపడుచుం దదాగమన తత్పరుఁడై వసియించె వాకిటన్॥ 64

క॥ ఏతెంచెను మున్సిఫ్ గార్
తేతెమ్మని మారికార్డె తెప్పించెవెసన్
సీతారామబుధా! యని
స్ఫీతరవంబునజవాను పిలిచెన్ మున్మాక్॥ 65

క॥ చెచ్చెరసాక్ష్యస్థానము
చొచ్చి*తదార్యుండు స్వేచ్ఛచొప్పునఁబలికెన్
ఎచ్చివకీల్ ప్రశ్నించిన
హెచ్చెన్ ధోరణిమఱింత యేమనిచెపుదున్॥ 66

...... The 29th day of August 1911.
* .....శిష్టా సీతారామశాస్త్రిగారు......గుంటూరు.......

ఆ॥ *విశ్వకర్మయనఁగ వెలసి నవబ్రహ్మ
లందు నొక్కబ్రహ్మ యలరునంట
సృష్టికార్యమునకుఁ జేదోడుగా వారు
బ్రహ్మచే సృజింపఁబడిరియంట॥ 67

తే॥ §విశ్వకర్మాహ్వయంబున వెలయునతఁడు
వసువులందొకఁడైన ప్రభాసుకొడుకు
క్రతుభుజులశిల్పిగానితాఁ గాఁడుబ్రహ్మ
‡బ్రహ్మలుమరీచిముఖ్యులో బ్రహ్మసుతులు॥ 68

ఆ॥ భారతాదికములఁబఠియించు సామాన్య
జనులుకూడ నెఱుఁగుచరితమిటుల
మార్చి చెప్పునట్టి మహనీయుసాక్ష్యమం
దెంత సత్యముండ కేమియగును॥ 69

క॥ †కమసాలవాని గీర్వా
ణమునం బండితులువాడునామంబే యీ
సుమనీషి కెఱుక లేదఁట
క్రమమో యక్రమమొ దీనిఁగనుగొనుఁడుజనుల్ !॥ 70

వేదములో విశ్వబ్రాహ్మణులు అనే పదము యెక్కడ లేదు-*విశ్వకర్మఅని నవబ్రహ్మలలో ఒకబ్రహ్మవున్నాడు. ఆయన దేవతలకు శిల్పిఅయివున్నాడు. పూర్వము కంసాలీలు వడ్లవారు కంచర్లు అనేవారిని యిప్పుడు విశ్వబ్రాహ్మణులని పిలుస్తున్నారు. †యీకంసాలి వడ్ల కంచర్లను సంస్కృతములో యేపేరుచేత పిలువవలసినది

పురాణనామచంద్రిక 180 వ పేజీ.

§విశ్వకర్మ:— ప్రభాసునకు యోగసిద్ధియందుపుట్టినకొడుకు. ఇతడు దేవశిల్పి

130 వ పేజి.

‡బ్రహ్మ:—త్రిమూర్తులలో ఒక్కడు...ఇతనివ్యాపారముసృష్టిచేయుట. తొలుతఇతనికి అనేకులు మానసపుత్రులుకలిగిరి. వారిలో తొమ్మండుగ్రు ప్రజాసృష్టికి కారణభూతులు అయి నవబ్రహ్మలు లేక నవప్రజాపతులు అనబడిరి. వారు మరీచి, అత్రి, అంగిరసుఁడు, పులస్త్యుఁడు, పులహుడు, క్రతువు, భృగువు, వశిష్ఠుడు, దక్షుఁడు, అనువారు.

ఆ॥ చదివెనంట యీఱుశాస్త్రంబులందాను
అభినివేశమున్నదంట లెస్స
రామరామయితఁడు *రథకారశబ్దార్థ
మెఱుఁగఁడంట, యిద్దియేటివింత॥ 7

క॥ మొదటఁ §షట్కర్మలలో
నిదికాదుప్రతిష్ఠయని యనెన్ వెంట నెతా
నదియాజనముననుండెడి
పదియార్కర్మలనొకటయి పరఁగెడుననుచున్॥ 72

నాకు తెలియదు. రథకారులని ఒకశబ్దము వున్నది. అది వారికి చెందదని వారు అంటున్నారు. నాశాస్త్రజ్ఞానమునుబట్టి యిప్పుడు విశ్వబ్రాహ్మణులని పిలువ బడేవారికి *రథకారశబ్దము వుపయోగిస్తుందేమో చెప్పలేను. ప్రతిష్ఠకర్మ బ్రాహ్మణులే చేయించవలెనని శాస్త్రములలో చెప్పబడివున్నది. యిది ఆగమములలో చెప్పబడివున్నది. ప్రాణప్రతిష్ఠ §షట్కర్మలలోదికాదు. షట్కర్మలలోయాజనము జీవనార్థముపుట్టినదే. ప్రాణప్రతిష్ఠ యాజనములోవున్న 16 కర్మలలో ఒకటి-యాజనములో ధ్యానము ఆవాహనము మొదలైనవి 16 వున్నవి. ప్రాణప్రతిష్ఠ ఆవాహనముక్రింద చేరుతుంది. యిది ఆవాహనముక్రిందికి వస్తుందని ఆగమములలో చెప్పబడివున్నది. కలియుగమునకు పరాశరస్మృతి నిర్ధారణమైనస్మృతి. అందులో 6 కర్మలు బ్రాహ్మణునకు చెప్పబడినవి. యాజనకర్మ పరాశరస్మృతివలన బ్రాహ్మణునికే చెప్పబడివున్నది. ప్రాణప్రతిష్ఠ యితర్లుచేయడం గలదు. యితరకులస్థులు ప్రాణప్రతిష్ఠచేస్తే అట్టిదేవాలయములు ప్రాణప్రతిష్ఠచేసిన కులమువారికి వారికంటె తక్కువ కులమువారికి పూజకు అర్హములుకాని వారికంటే యెక్కువకులమువారికి అర్హములు కావు. బ్రాహ్మణుడు ప్రాణప్రతిష్ఠచేస్తే అన్నికులములవారి పూజకు అర్హములు. విశ్వబ్రాహ్మణులు ప్రాణప్రతిష్ఠచేసినగుడి వున్నదేమో నాకు తెలియదు. నాయెరుక పట్లచేయలేదు. షుమారు 20, 30 యేండ్లక్రింద కంసాలికుటుంబము ఆశేఆయన ప్రాతగుంటూరులో ఒక దేవాలయమును కట్టించి వారిలో ప్రాణప్రతిష్ట చేసేవారున్నను బ్రాహ్మణులచేత ప్రాణప్రతిష్ఠచేయించినాడు. యిప్పుడు బ్రాహ్మణపూజారి అర్చకుడువున్నాడు. Cross. క్షత్రియరుషులు క్షత్రియగోత్రములకును వైశ్యరుషులు

క॥ అన్యాయ్యములగుటయె కా।గన్యోన్యవిరుద్ధధర్మ ములవడియుఁ స
న్మాన్యములు కానినుడులీ।ధన్యుం డేమనినచింపఁదలఁచెనొ మదిలోఁ॥

వైశ్యులకు మూలపురుషులుగా వున్నారు. బ్రహ్మరుషులు బ్రాహ్మణులకు మూలపురుషులుగావున్నారు. విశ్వామిత్రరుషిగోత్రము క్షత్రియులలోను బ్రాహ్మణులలోను వున్నది. లోకకర్తఅయిన ఆదినారాయణమూర్తికి హిరణ్యగర్భుడైన చతుర్ముఖబ్రహ్మ పుట్టినాడు. ఆయనముఖమునుంచి బ్రాహ్మణులు క్షత్రియులు భుజమునుంచి వైశ్యులు తొడలనుంచి శూద్రులు పాదములనుంచి పుట్టినారు. అప్పుడు ముఖమునుంచి పుట్టినబ్రాహ్మణులందరు రుషులయినారు. యిప్పుడుబ్రాహ్మణులందరు వారిసంతతివారు. బ్రహ్మకు 5 ముఖములువుంటే ఒకముఖము సాంబమూర్తి తెగగొట్టినాడు. విశ్వకర్మఅని విరాటునకు పేరువున్నది. త్వష్ట నవబ్రహ్మలలో ఒకడైన విశ్వకర్మకుమారుడు. త్వష్టఅనగా చెక్కేవాడని అర్థము. శిల్పాదులనేవారందరు విశ్వకర్మసంతతివారు. చతుర్ముఖబ్రహ్మ తాను సృష్టించుట కష్టమని తనకు సహాయముచేయుటకు నవబ్రహ్మలను సృష్టించినాడు. బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులు హిరణ్యగర్భుడైన చతుర్ముఖబ్రహ్మవలన పుట్టినారు. అత్రి మరీచి విశ్వకర్మ అనిమొదలైనవి నవబ్రహ్మలపేర్లు. యీతొమ్మిదిబ్రహ్మలుకలిసి సృష్టిచేసినారుగాని వారిలో ప్రతివాడు వేరేవేరేజాతివారిని సృష్టించలేదు. విశ్వకర్మసంతతివారు చతుర్ముఖబ్రహ్మవలన పుట్టినవారిలో చేరరు. విశ్వకర్మసంతతివారు చతుర్ముఖసంతతివారికంటే యెక్కువవారనిగాని వారికంటే వీరుయెక్కువవారనిగాని యెక్కడ లేదు. సానగ, సనాతన, అహభూన, ప్రత్నస, సుపర్ణ, యీ 5 గురు వేదములో చెప్పబడినరుషులే. బ్రాహ్మణులకు చెప్పబడిన 8 మంది రుషులలో వారుచేరరు. విశ్వామిత్ర, జమదగ్ని, భారద్వాజ, గౌతమ, అత్రి, వశిష్ట, కశ్యప, అగస్త్య, యీ 8 మంది బ్రాహ్మణరుషులు. వీరు వీరిసంతతివారు మాత్రబ్రాహ్మణప్రవరలోవస్తారు. యీరుషులు యజుర్వేదములోవున్నారు. యీరుషులు కృష్ణయజుర్వేదములోవున్నారు. నాది తైత్తిరీయశాఖ. విశ్వకర్మ రుషియేమో నాకు తెలియదు. ఆయన బ్రాహ్మణరుషులలోలేడు. బ్రాహ్మణులకు 49 గోత్రములు. యీ 49 గోత్రములవారు నేనుపైనచెప్పిన 8 బ్రాహ్మణరుషులసంతతిలోనివారు. క్షత్రియులకు బ్రాహ్మణులగోత్రములుకొన్ని వున్నవి. శ్రీరాముఁ వారిగోత్రము వశిష్టగోత్రము. జనకులవారిది గౌతమసగోత్రం. ధర్మరాజులది ధౌమ్యసగోత్రము. క్షత్రియులు

ఆ॥ *ఆదికృతయుగమున నందఱుపురుషులే
స్త్రీలులేరటంచుఁ జెప్పెసితఁడు
ఏతదాదికంబు లీశాస్త్రిగారి సా
క్ష్యమునఁగలవు బూటకములు కొన్ని॥ 74

వారిపౌరోహితులగోత్రమును కొంతమందిపెట్టుకున్నారు. *ఆదికృతయుగములోఅంతా పురుషులు. స్త్రీలులేరు. వారంతా శ్వేతవర్ణులుగావుండేది. త్రేతాయుగమువద్దనుంచి స్త్రీవర్గము యేర్పరచినారు. ఆత్రేతాయుగమునుంచే పెండ్లిండ్లు కర్మలు ఆరంభమయినవి. ఆత్రేతవరకు వృత్తులులేవు. మొదటికృతయుగములో పనిపాటలజారిఅవసరము లేకపోయినది. వారు విశ్వకర్మసహాయమువలన అన్ని నిర్మించుకొనేదే. నేనుపైనచెప్పిన49 గోత్రములలో ఒకగోత్రముకలిగి వారప్రవరలో నేను చెప్పిన 8 మందిరుషులలో కొందరినిగలవారు యిప్పుడు బ్రాహ్మణులనిచెప్పవలెనుగాని వానికర్మలచేతగాని గుణములచేతగాని నిబదీయువీలులేదు. ఉపనిషత్తులు 10 ఉన్నవి. అందులో వజ్రసూచికోపనిషత్తు ఒకటికాదు. వజ్రసూచికోపనిషత్తులో ఆత్మనుబట్టిబ్రాహ్మణుడా దేహమునుబట్టిబ్రాహ్మణుడా అని ప్రశ్నవచ్చినది. అప్పుడు అది తత్వసంబంధమైనప్రశ్న కాదని కొట్టివేసినారు. జాతి లోకసంబంధమని చెప్పబడివున్నది. యీభరతఖండమునుమట్టుకే యీజాతిభేదము. యెందుకు చెప్పినారో చెప్పవీలులేదు. ఆదికృతయుగములో నాలుగు జాతులులేకపోయినా కొద్దిభేదముండేది. అప్పటికి కర్మలులేవు. త్రేతరాగానే కర్మపుట్టినది. కృతయుగములో పూజయే వారివృత్తి. ఆదికృతయుగములో మనుస్మృతి లేదు. త్రేతాయుగములో మనుస్మృతిపుట్టినది. మనుస్మృతిభృగుప్రోక్తము మనువు ధర్మములుచెప్పితే ఆయనశిష్యుడైనభృగువు శ్లోకరూపేణా చెప్పినాడు. పరాశరస్మృతి మొన్నపోయినద్వాపారములోపుట్టినద లేక మొదటిద్వాపారములోపుట్టినది చెప్పుటకు వీలులేదు. దానినిధారణపర్చుటకు సంస్కృతములో యేమి ఆధారములేదు. భారతము మట్టుకు వ్యాసులుచేసినారు. తక్కినపురాణములు యితరులుచేసి ఆయనకు చదివి వినిపించి ఆయనవల్ల ప్రోక్తములయినట్లు చేసినారు. భారతధర్మములు న్యాయప్రమాణములే అయివున్నవి. భారతము వ్యాసులవారు శ్లోకరూపముగ చెప్పినది యెట్లాచెప్పినది నిర్ధారణచేయుటకువీలులేదు. షట్కర్మలుద్విజేతరులకులేవు. ప్రాణప్రతిష్ఠకర్మ శ్రుతిస్మృతులలోనుఆగమములలోను చెప్పబడివున్నది. ప్రతిష్ఠాకల్పమనిఆగమములలో ఒక

అధ్యాయములో వున్నది. షోడశకర్మవిధానమునూత్రములలో వున్నది. గ్రామదేవతలలో బ్రాహ్మణులుపూజచేసేవికొన్ని వున్నవి. కొన్ని పూజచేయనివివున్నవి. బ్రాహ్మణులు గ్రామదేవతలనుపూజించుటను మానుకున్నారు. మాలమాదిగలువచ్చి బలులు యిచ్చుటవలన అక్కడికి పోవీలులేక మానుకున్నారు. బ్రాహ్మణులు బలులుచేయగూడదుగాని తక్కినజాతులవారు చేయవచ్చును. గ్రామదేవతలకు చాకలివాఁడు అన్నమువండుకునివస్తాడు. కుమ్మరి నైవేద్యము పెడుతాడు. గ్రామదేవతల ప్రతిష్ఠపట్టుకు బ్రాహ్మడేచేయవలెను. వుండిసీమలో బ్రాహ్మణులుప్రతిష్ఠచేసిన గ్రామదేవతలువున్నవి. యీ సీమలో వున్నవేమో నాకు తెలియదు. నేను గుంటూరుతప్ప యితరవూళ్ళకు వెళ్ళలేదు. అంటుజాడ్యములు వచ్చినప్పుడు ఆతూష్ణీకిగాను కొబ్బరికాయపెట్టిచేసేపూజలకు బ్రాహ్మణులే పూజచేస్తారు. మాది రేపల్లె. మావూళ్లో కుమ్మరివాండ్లు చేస్తారు. విశ్వబ్రాహ్మణులలో యెవరు యాజనముచేయించగా చూడలేదు. పులివర్తి వీరయ్య షోడశకర్మలు వారియిండ్లలో చేయించేవాడు. ఆయనచేయించడం 25 యేండ్లనుంచి యెరుగుదును. యింకొకఆయన పాతికమూరి సుబ్బారాయుడు చేయించేఆయనవున్నాడు. లింగప్రతిష్ఠచేయునపుడు లింగముకు సజ్జరసము వేసి బిగించకపూర్వము కొంతకర్మజరిగినా బిగించిన తరువాత శుద్ధిచేసి మళ్లీ ప్రాణప్రతిష్ఠచేస్తారు. స్థలకర్షణముకు బ్రాహ్మణులకు యేమిసంబంధములేదు. స్థలకర్షణము అయినతర్వాత వాస్తుపూజ గణాధిపతిపూజ చేస్తారు. వాస్తుపూజ డబ్బుబియ్యం బ్రాహ్మణుడుపూజచేయించి వడ్లబత్తుడికి యిస్తాడు. గణాధిపతిపూజకువచ్చే డబ్బు బియ్యం బ్రాహ్మణుడు తీసుకుంటాడు. విగ్రహమును మూడు సం॥లు చేయవలెను. ఆగమశాస్త్రములలో 9 నెలలు విగ్రహముచేయవలెనని చెప్పబడివున్నది. గర్భస్థమయినశిశువుకు 7 మాసములో ప్రాణివస్తుంది. అమరములో రథకారశబ్దము వడ్లవానికివర్తిస్తుంది. యీవిశ్వబ్రాహ్మణులకు రథకారశబ్దము వర్తిస్తుందని చెప్పలేను. లోహములపనిచేసేవారికి వేరువేరుపేర్లు చెప్పబడివున్నవి. త్వష్టఅని బ్రహ్మకు పేరువున్నది- లోహకారుడనగా గనులనుండిద్రవ్యి యినుముచేసేవానికి చెప్పబడివున్నది. గ్రామపౌరోహితము చేసేవారు బ్రాహ్మణులలోచివరవారని మనుస్మృతిలో చెప్పబడివున్నది గాని వారుబ్రాహ్మణులే. వాది వైదికబ్రాహ్మణుడు. నేను వైదికబ్రాహ్మణుడనే. నేను వాదిని యెరుగను. అతనివృత్తియేమో నాకు తెలియదు. శిష్టకరణాలని తూర్పున వున్నారు. అమరములో చెప్పబడిన సంకరజాతులు యిప్పుడు లోకములో యేజాతివారికి

క॥ చండాలి *యరుంధతియని ముండకొడుకు లెవ్వరేని మొఱగుతఁ
దానుద్దండుండని చెప్పందగు పండితుఁడైయిట్లు చెప్పఁబాల్పడెనరరే॥

క॥ ఘనకర్దమప్రజాపతి తనుజ §యరుంధతియనంగ, ధరఁ బ్రఖ్యాతిన్
గనినపతివ్రత, ఆమెనె మనసీతారామశాస్త్రి మాదిగదనియెన్॥

క॥ మాదిగలుం దత్సదృశులు వాదించుచునుండి రింతవఱకిద్దానిన్
భూదివిజుఁడయ్యునీతఁడు తాదిగె నివ్వాదమునకు, ధన్యుఁడుగాఁడే॥

వర్తించేది నాకు తెలియదు. కరణాలని చెప్పుకునేవారు యితరులువున్నారు. కరణంఅనేమాటకుఅర్థము వ్రాసేవాడని, శిష్టకరణాలుగాక కరణాలని చెప్పుకునేవారు, బ్రాహ్మణులలోలేరు. కరణముఅనేమాట దేశభాషలో గ్రామములోకరిణీకము లెక్కలువ్రాసేవానిని అంటారు. యెవరుకరిణీకపు లెక్కవ్రాస్తే వానిని కరణమంటారు. వశిష్టుని భార్య*అరుంధతి చండాలస్త్రీ. అరుంధతికుమారుడు శక్తి-శక్తికుమారుడు పరాశరుడు.

పురాణనామచంద్రిక 16 వ పేజీ

§అరుంధతి:— కర్దమునికూఁతురు. వశిష్ఠునిభార్య. మహాపతివ్రత. కనుక ఇప్పటికి పెండ్లినాటిరాత్రి ఔపాసనానంతరము నక్షత్రరూపమున ఉండునీమెను పాతివ్రత్యనిష్ఠకై పెండ్లికుమార్తెకు చూపుదురు.

41 వ పేజీ

కర్దమప్రజాపతి. బ్రహ్మచ్ఛాయయందు పుట్టినయతఁడు......

భాగవతము. తృతీయస్కంధము.

208 వ పేజీ

వ॥ అంత నా కర్దముండు కమలసంభవచోదితుండగుచు యథోచితంబుగా నాత్మీయదుహితలవివాహంబు సేయందలంచి మరీచికిం గళయనుకన్యకను, నత్రికి ననసూయను, నంగిరసునకు శ్రద్ధను, బులస్త్యునకు హవిర్భువును, బులహునకు గతిని, గ్రతువునకుఁ గ్రియను, భృగునకు ఖ్యాతిని, వసిష్ఠునకు నరుంధతిని, నథర్వునకు శాంతినింగా నిజకులాచార, సరణిం బరిణయంబుగావించిన......

తే॥ *శక్తిభార్య యదృశ్యంతి స్పష్టముగను
తాఁ బ్రమాణంబనిన భారతంబునందె
యుండెనిటుల,శ్వపాకియంచుండ దెచట
ఏమనివచించెనోయాతఁ డెఱుఁగ నేను॥ 78

---

*శక్తిభార్యపేరు శ్వపాకి-అనగా కుక్కమాంసముతినేది అని అర్థము-శ్వపాకిజాతి సంకీర్ణజాతులలో అధమాధమము. పరాశరుడికుమారుడు వ్యాసుడు- తపస్సేముఖ్యమని చెప్పటకుగాను వ్యాసులవారు తన కులసంగతి చెప్పినాడు. వాల్మీకి బ్రాహ్మణుడు-యిప్పటిబ్రాహ్మణులు ఆసంతతివారే. నవబ్రహ్మలలో దక్షుడు బ్రహ్మఅంగుష్టమువల నపుట్టినాడు. జాతులునాలుగుసమానమే. హెచ్చుతగ్గులులేవు. సంకరజాతులుతక్కువవి- భాగవతము ద్వాదశస్కంధములో చెప్పబడివున్నది. వేదములలో వైదికులు నియోగులని వేరువేరుశాఖలు చెప్పబడియుండలేదు. క్షత్రియబ్రాహ్మలులేరు. శాస్త్రములో దశవిధబ్రాహ్మణులులేరు. వృత్తులు జాతులు ఒకసారేపుట్టినవి. వృత్తులు జాతికంటే ముందుపుట్టినవనియు చెప్పవచ్చును. ఆదిత్రేతాయుగముదగ్గరనుంచి వృత్తులు అమలులోకివచ్చినవి. ఆదికృతాయుగములో జనులకు క్షుత్పిపాసములులేవుగనుక వృత్తులులేవు. నాకు అభిమానశాస్త్రములేదు. నేనుసంస్కృతముచదువుకున్నాను. నేను చదువుకున్నవన్ని అభిమానశాస్త్రములే- నేనుషట్శాస్త్రములు చదువుకున్నాను. నేను ఆరుశాస్త్రములు పూర్తిగా చదివినాను.

రిమార్కు—విశ్వబ్రాహ్మణఅనేపేరు కంసాలీలు కంచర్లు వడ్లబత్తులు వారికి వారు పెట్టుకున్నారుగనుక అట్లాపిలుస్తున్నారు. రథకారులలో రెండుజాతులున్నవి. ఒకటి దేవవాహనముచేసేవాడు రెండవది సంకరులలో రథకారులనివున్నారు. వారికి వృత్తి యేమి చెప్పబడివుండలేదు. గ్రామదేవతలప్రతిష్ఠమట్టుకు బ్రాహ్మడిదేగాని బ్రాహ్మణులుపూజవగైరా మాలమాదిగలువాడడమువల్ల నేనుయెరిగినచోట్లమానుకున్నారు.

పురాణనామచంద్రిక 9 వ పేజి.

*అదృశ్యంతి......శక్తి భార్య. పరాశరునితల్లి.

భారతము, ఆదిపర్వము, సప్తమాశ్వాసము, 185 వ పేజీ

వ॥ ......వసిష్ఠుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు దనపిఱుందవచ్చుకోడలి నదృశ్యంతియనుదాని శక్తిభార్య నప్పుడెఱింగి..... 124

ఉ॥ కొందఱు దీనికింగలదు కొండొకహేతువటంచు నేమియో
యందురుకాని వాదుమది కయ్యదినచ్చదు, స్వర్ణకృద్ద్విజా
బృందముమెచ్చుకోలుకయి చెప్పెపెలోఁబడి బ్రాహ్మణాళిచే
నిందితుఁడయ్యెనీబుధుఁడు నిశ్చయమియ్యది యెంచిచూచినన్॥ 79

సీ॥ చేసినాఁడుపకృతి చేతనైనంతలో
బ్రాహ్మణుల్ గాఁజూచు బత్తులకును
వేసినాఁడొకమాట వెలమాటమున్నీభు
"జాతులునాలుగుఁ సమము"లనుచు
కోసినాఁడెన్నియేఁ గొప్పవాసారకాయ
"లాఱుశాస్త్రిల్వచ్చు"ననుచుఁదనకు
పోసినాఁడువిషంబు పోయంగఁదగినంత
ఖలధిక్కృత ద్విజకాండమునకు
సంస్తుతించెను గమసాలజనముతనను
సంతసించెనుమున్నీభు చాలమదిని
విశ్రుతంబయ్యె షట్శాస్త్రవిత్త్వమవని
ఏమి బ్రాహ్మ్యంబుతోఁబని యీయనకిఁక॥ 80

నేను గోదావరిజిల్లా యెరుగుదును. విశ్వబ్రాహ్మణులని యిప్పుడు పిల్వబడే వారిని కరణాలనిపిలవరు- మహానుభావులయిన ఋషులసంయోగముచేత చండాలజాతి వాండ్లయినా అరుంధతిశ్వపాకులదోషము పోయినది. వారితపోబలము అట్టిదిగనుక పోగొట్టినది. వ్యాసులు పుట్టుటలోనే ఋషిగాపుట్టినాడు- 7 గడియలలో పుట్టడం పెరగడం సకలవిద్యలు నేర్చుకోవడము జర్గినది. విశ్వబ్రాహ్మణులకు వైదికబ్రాహ్మలకు పంక్తిభోజనములేదు. వైదికులు నియోగులు పెడితే వారుతినరు. విశ్వబ్రాహ్మణుల అన్నము యేజాతివారు తినరు. వీరు యేజాతివారియన్నము తినరు. విశ్వబ్రాహ్మణుల అన్నము రుంజలువాయించేవాండ్లు తింటారు. లింగబలిజాలు యితరజాతివారి యిండ్లలో భోజనముచేయరు. సాతానులు వైష్ణవులయిండ్లలో భోజనముచేస్తారు జంగాలు లింగధార్లయిండ్లలో భోజనముచేస్తారు. విశ్వబ్రాహ్మణులని పిలువబడేవారు అనాదినుండి బ్రాహ్మణులయిండ్లలో భోజనము చేయుటలేదు. లింగబలిజేల అన్నము సాతానులఅన్నము వారికంటె తక్కువజాతివారు పనిపాటలవాండ్లు అనగా చాకలి కుమ్మర మంగలివగైరావారు తింటారు- విన్నాను సరిగావున్నది.....

క॥ తదనంతరసాక్షి జగ। ద్విదితుండగు† చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి ల్
పదుగురిప్రార్థనచేన। య్యదనున నటువచ్చియుండె నవధానముకై॥

The 30th day of August 1911.

† చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ... ... బందరు—

బ్రాహ్మణశబ్దము జాతివాచకము- బ్రహ్మజ్ఞానముగలవారిని ఔపచారిక బ్రాహ్మణులంటారు-విశ్వబ్రాహ్మణశబ్దము గ్రంథములలో కనుపడదు-గ్రంథములనగా ప్రామాణికగ్రంథములలోలేదని నాయభిప్రాయము-వ్యాకరణశాస్త్రప్రకారము విశ్వ బ్రాహ్మణ అని వుండదు-వైశ్వబ్రాహ్మణ అని వుండవలెను-విశ్వబ్రహ్మ అనే శబ్దము సృష్టికర్త అయిన చతుర్ముఖబ్రహ్మను చెందదు-గోదావరిజిల్లాలో బంగారుపనిచేసే వారిని కంసాలి అని పిలుస్తారు- కొయ్యచెక్కడంపనిచేసేవారిని వడ్రంగులని యినుము పనిచేసేవారిని కమ్మరులని కంచుపనిచేసేవారిని కంచర్లని అంటారు-కంసాలీలను వడ్రంగులను కమ్మరులను కంచర్లను యీ పేరులు వృత్తినిబట్టి జాతినిబట్టి వచ్చినవి-వారందరు కలిసి భోజనముచేస్తారు-ఒకరిపిల్లను ఒకరు చేసుకుంటారు-వృత్తిలోమట్టుకే భేదము-హిందూదేవాలయములయొక్క గర్భగుడులలోనికి కంసాలిజాతివారిని రానివ్వరు. గ్రామదేవతలగుడులలో కొన్ని బ్రాహ్మణులపూజచేసేవి వున్నవి-కొన్ని యితర జాతులవారుచేస్తారు-గ్రామదేవతలప్రతిష్ఠ పట్కర్మాధికారముగల బ్రాహ్మణులే చేయించవలెను- ప్రతిష్ఠకర్మ బ్రాహ్మణత్వముసాధించుకున్న ప్రతివాడు చేయవచ్చును బ్రాహ్మణగోత్రములోపుట్టి శాస్త్రప్రకారము బ్రాహ్మణకన్యను పెండ్లిచేసుకోగా పుట్టినవాడు బ్రాహ్మణుడు- బ్రాహ్మణజాతి తెగలలో కంసాలీలుచేరరు. బ్రాహ్మణులను కంసాలీలను పెండ్లిండ్లుగాని పంక్తిభోజనములుగాని నాఅనుభవజ్ఞానములో యెక్కడ లేదు-కంసాలీలఅన్నము చండాలుడిదగ్గరనుంచి తినరు-మేముతినమని యితరజాతుల వారు అంటారు-మేముపెట్టమని కంసాలీలు అంటారు-నేను శ్రుతులు చదువుకున్నాను-వ్యాకరణశాస్త్రముచదువుకున్నాను-వేదములో 4 అట్టములుచెప్పుకున్నాను. తర్కశాస్త్రము ప్రకరణములుచదువుకున్నాను.

చ॥ గురుతరపాండితీకలిత కోవిదనుత్యకవిత్వులౌచుఁ ద
త్పురిప్రజ‡పిల్వ వచ్చి కడుఁబూన్కి నవధానములాచరించు శ్రీ

Cross—సృష్టిఆదియందే జాతులన్నివున్నవని కొన్నిపురాణములలో ఆదియందు అంతా బ్రాహ్మణులుగాపుట్టి కర్మభ్రష్టతచేత వేరువేరుజాతులవారయినారని కొన్నిపుస్తకములలోను మొదట అంతా శూద్రులుగాపుట్టిరనియు క్రమేణ తపస్సంపన్నతచేత బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులుగామారి కొంతకాలమైనతరువాత అదినిలువుకున్నారని కొన్నిపుస్తకములలోను చెప్పబడివున్నది. యెక్కువజాతులవారు తక్కువజాతులలోకి మారినకాలముగాని తక్కువజాతులవారు యెక్కువజాతులలోకి మారిన కాలముగాని నిర్ణయించుటకువీలులేదు. యెక్కువగ్రంథములలో జాతులసృష్టి ఆదియందేవున్నదని చెప్పబడివున్నది. యికముందు తక్కువజాతివారిని యెక్కువజాతిలోనికి రానివ్వకూడదని నిలుపుకున్నది యేకాలమందో నిర్ణయింపవీలులేదు-కలియుగములో యితరయుగములవలె యితరజాతులవారు బ్రాహ్మణులౌటకువీలులేదు.యెక్కువజాతివారు తక్కువజాతివారగుటకు కలియుగములో వీలువున్నది. తక్కువజాతివారు ఎక్కువజాతివారగుటకు వీలులేదు-బ్రహ్మక్షత్రియవైశ్యులకుతప్ప యితరజాతులవారికి వుపనయనాది కర్మాధికారములేదు-బ్రాహ్మణులుసహితము కృషిశిల్పాదులు ఆపద్ధర్మముగా అంగీకరించినా తరువాత ప్రాయశ్చిత్తముచేసుకుంటే మళ్ళీ బ్రాహ్మణత్వము నిలుస్తుంది, అట్లాచేసుకుంటే బ్రాహ్మణత్వమువస్తుందని యాజ్ఞవల్క్యస్మృతి ప్రాయశ్చిత్తకాండ 36 వ శ్లోకములో చెప్పబడివున్నది *Ex V.* ప్రతిష్ఠకర్మమును మంత్రములు వేదములలోనుండి తీసుకునవలెను-కర్మవిధానము ఆగమములలోవుంటుంది. షోడశకర్మల

గుంటూరు ది 12—8—11

‡ బ్ర॥...పట్టాభిరామశాస్త్రిలుగారికి......నమస్కారములు......బ్ర॥తిర్పతి వేంకటేశ్వరశాస్త్రిలుంగార్లయొక్క......శతావధానసభ రేపటి 19, 20, తేదీలలో జరుగునట్లిచ్చటిపెద్దలచే నిన్ననే ధృవపఱుపఁబడినది. రేపు బ్ర॥ శతావధానులుగార్లకు నాహ్వానపత్రికపోవును. తప్పకసభజరుగును. సందియములేదు......దయచేయుఁడు...

శిష్ట్లా హనుమచ్ఛాస్త్రి.

తిరుపతి వెంకటేశ్వర సుధీమణులం దొకరైవయట్టి యా
విరచితసత్ప్రబంధ ఘను వెంకటశాస్త్రిని నేను వేడిన౯॥ 82

కూడా మంత్రములు వేదములోచేరుతుంది. ప్రతిష్ఠ యాజనములో చేరుతుంది గనుక ప్రతిష్ఠ బ్రాహ్మణుడే చేయించవలెనని చెప్పినాను. బ్రాహ్మణులకుమట్టుకే షట్కర్మాధికారమువున్నది. దేవాలయ ప్రతిష్ఠకు బ్రాహ్మణునికిమాత్రమే అధికారమువున్నది: నేను గ్రామదేవతలప్రతిష్ఠ యెన్నడు చూడలేదు. నియోగిబ్రాహ్మణులని వైదికబ్రాహ్మణులని మధ్యపుట్టినవిగనుక యివి శాస్త్రములలోలేవు. కొన్నిచోట్ల కరణాలు అని మూఢత్వముచేత బ్రాహ్మణులలో ఒకశాఖగా చెప్పుతుంటారు-బ్రాహ్మణులుగానికరణాలు ప్రత్యేకకరణాలని వున్నారు-కరణమనగా చేయువాడనిఅర్థము-వృత్తినిబట్టి జాతి పుట్టలేదు-ఆదిపురుషునికి బ్రాహ్మణుడు ముఖమున్ను క్షత్రియులు బాహువులు వైశ్యులు తొడలు శూద్రులు పాదములై వున్నారని కొందరి అభిప్రాయము-బ్రాహ్మణులకు గోత్రములు వారి పూర్వరుషులను బట్టి వచ్చినది-వైశ్యులుకూడా వైశ్యరుషులసంతతివారే- వేదములోచెప్పబడిన రుషులంతా బ్రహ్మరుషులుకారు-వేదములో బ్రహ్మరుషులనిచెప్పబడినవారే బ్రహ్మరుషులు-నాలుగువేదములుచదువని నేను వేదములలో యేమిచెప్పివున్నది చెప్పజాలను. శాస్త్రములలో యెక్కడ కంసాలియిండ్లలో భోజనముచేయగూడదని చెప్పబడివుండలేదు. నేను ఆగమము చదువుకోలేదు- శిల్పశాస్త్రములు చదువుకోలేదు- పురాణములన్ని సూత్రప్రాయముగా వేదములలో యిమిడివున్నవి- భాగవతము కలియుగములో పుట్టినది. విష్ణుపురాణములో కురుపాండవులను మౌర్యవంశరాజులను యెత్తినారుగాని అది భారతయుద్ధముకు పూర్వమే పుట్టినది. 18 పురాణాలు భారతముకుపూర్వమే పుట్టినవి. వేదములునాలుగు-అవి అనాదిఅయివున్నవి-నేను కంసలివారియిండ్లలో పెండ్లిండ్లకు యెన్నడువెళ్ళలేదు- ఉపనయనముచేయకుంటేనేగాని బ్రహ్మత్వమురాదు- ఉపనయనము బ్రాహ్మణుడయినవాడేచేయవలెను- స్త్రీకూడా బ్రాహ్మణునిభార్య అవుటవల్ల బ్రాహ్మణిఅని చెప్పబడుతున్నది-మనువువల్ల మానవులు కద్రువవల్ల నాగులు వినతవల్ల

ఉ॥ సాక్షిగవచ్చితానుడివె శాస్త్రపథంబునుదొల్గకుండ మ
త్పక్షమునందు, దానిని నపహ్నుతిసేసి యథేచ్ఛఁ గ్రొవుం
బక్షపువారు వ్రాసిరిక్రియవాచ్యపువ్రాతలు కొంతమంది రూ

అనూరుడు గరుత్మంతుడు పుట్టినారుఅని చెప్పబడివున్నది. ఉపనిషత్తులు 10 ప్రమాణములు- శంకరాచార్యులవారు 10 వుపనిషత్తులమట్టుకే భాష్యములుచేసి తక్కినవి వదలినారుగనుక వాటిని గణనలోకితీసుకోరు. అష్టోత్తరశతోపనిషత్తులో 748, 749 పేజీలలో చెప్పబడిన 5 పేర్లు శివపరముగా చెప్పబడినవని నాఅభిప్రాయము. యీ 5పేర్లు శివునిముఖములపేర్లకు వర్తింపవు-పంచబ్రహ్మఅనగా 5గురు బ్రహ్మలని చెప్పవచ్చును. విస్తరించినబ్రహ్మలని చెప్పవచ్చును. వానిలో విషయమునుబట్టి అర్థనిర్ణయముచేసుకోవలసివుంటుంది. నేను వేదములోవుండే అర్థముమరిచిపోలేదుగాని కంఠోపాఠము మరిచిపోయినాను. శరీరముకు దహనముచేస్తేనేగాని కర్మపుట్టదు. శవమునుపాతిపెట్టేవారిని కర్మభ్రష్టులని ఆక్షేపించుతాము- లింగధారులు మహమ్మదీయులు క్రయిస్తవులు ఖననముచేస్తారు. కంసాలీలు ఖననముచేస్తారు. కరణశబ్దము యోగరూఢము-నియోగులలో కరణశబ్దముకు వేరేవుత్పత్తిచెప్పవలెను- బ్రాహ్మణులకు నియమింపబడిన షట్కర్మలు చేయకపోయినంతమాత్రముచేత బ్రాహ్మణుడుకాకపోడుగాని నామమాత్రబ్రాహ్మణుడవుతాడు- షట్కర్మలుచేసేవాడయితే ఆధిక్యతవస్తుంది- నామమాత్రబ్రాహ్మణునికి మంత్రములురావుగనుక చేయించవీలులేదు- వస్తేచేయించవచ్చును- గ్రామపౌరోహితం చేయించేవారు ప్రాయశ్చిత్తములేకుండా ప్రాణప్రతిష్ఠచేయించవచ్చును- వ్యవసాయమేవృత్తిగావున్నా చేయించగలశక్తివుంటే బ్రాహ్మణుడు ప్రతిష్ఠాదియాజనకర్మలు చేయించవచ్చును-కంసాలీలుఅనేశబ్దము వేదములలో తెనుగవుట లేదు.

చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, శతావధాని...

§ నవంబరు 16 వ తేది 1912 సం॥ (దర్బారు)

సీ॥ ......తెలశాని మావిరోధులమీది వ్యాజ్యెమ్మనను సాక్ష్యమునొసంగి నారటండు
తే.గీ॥ తారమహారైన వారి గుంటూరిశతవ, ధానమును మీరు పక్షపాతమ్ముచేత

హేతువులౌచు వారిపయి నిందను నాకభిమానమంచు చాహా॥ 83

క॥ భువనశ్లాఘ్యంబగు స
త్కవితాప్రాశస్త్యమునను గ్రాలెడి యేత
త్కవివరుల పేరు చెప్పుడు
చెవిఁబడె నభిమానమపుడె చిత్తమునఁబడెన్॥ 84

క॥ పదమూఁడేడుల క్రిందట। నెదియో సందర్భమందు నేనుడివినయ
ట్టిది గలదొక్కటి*పద్యం। బది చెప్పెడి వారిమీఁది యభిమానంబున్

తే॥ ప్రీతిఁ బత్రిక మొదలిడి రెండు నెలలు
చనినతోడనె వ్రాసిన ఘనతరంపు
†వ్యాసమే చెప్పఁజాలెడి వారిపైని
నాకుఁగల యభిమానంబు ప్రాకటముగ॥ 86

చెంతనుతియించినను నుతియింపవచ్చు, గాని నమ్మెడువారు లోకమున లేరు॥ 15
......................పోచిరాజు సీతారామయ్య, మన్నవ నరసింహము.

(హితకారిణి) 1913 సం॥ డిశంబరు నెల 14 తేది,

...... కే, గంగరాజు గారికి బ్రత్యుత్తరము...... యభినవసరస్వతిని ...... జానపాటి పట్టాభిరామశాస్త్రి యొక్క యనవసరపుఁ గేసులోఁ దనపక్షమునఁ గోర్టునందు సాక్ష్యము చెప్పినది మొదలు చెల్లపిళ్ల వెంకటశాస్త్రి గారిపక్షమై తద్విరోధులైన సోదర కవులను దిట్టుటకే యుపయోగించుచుండెను ......

పోతరాజు లక్ష్మీనరసింహము.

*శుభకృత్సంవత్సరమున, ఏకాగోపయ్య గారు నాచేఁ జేయించిన ప్రబంధము
క॥ తిరుపతి వెంకటకవికృత, వరశ్రవణానందపాక వైఖరి నాకే
ధర దుర్లభమనితలఁపను, మరయఁగ నెవ్వారికేని యది దుర్లభమౌ॥

†(అభినవసరస్వతి) 1908 సం॥ సెప్టెంబరు సంచిక, స్వవిషయము

......తమరొనరించు గ్రంథములఁ దక్షణము ప్రచురించుటకు సరస్వత్యాద్యుత్తమ పత్రికలె యుండినను శతావధానులగు తిరుపతి వెంకటకవులు తమకృపకుఁ బాత్రుఁడఁగా నుపాయనపూర్వకంబుగఁ దమసమ్ముఖమునకుఁ బంపుకొను నీసంచికల ననుగ్రహదృష్టిచేఁ గైకొనుచు ననన్యకవిసామాన్యమై మృదుమధురశైలిలోఁ గన్పట్టు స్వకృతప్రబంధ మేదయిన దయచేసి యభినవసరస్వతికి వస్నెఁజే సంప్రార్థితులగుచున్నవారు.

క॥ భారతనాటకములనున్, వారకనాకనుపుమనుచు వ్రాసినజాబే
యారూఢిఁ జెప్పఁగలదు। వ్వారలపై నెంతగౌరవం బున్నదియున్॥

చక్కని శైలిగల పెక్కు ప్రబంధములు ప్రచురింపించి సరస్వతిని గర మలంకరింపఁజేసిన మహాకవులు తత్కనిష్ఠయగు నభినవసరస్వతియెడల మాత్రము దయాళువులు కాకుందురు?

జానపాడు, 29—7—10

శ్లో॥ నమశ్శ్రీవెంకటాఖ్యాక విద్వదంఘ్ర్యంబుజన్మనే
వ్యాప్తరాజోత్తమాంగస్థ కిరీటమణిరోచిషే॥ 1

శ్లో॥ ఆరూఢః కవితారథం ఝడితి సర్వాశాసు సంచార్యచ
విద్వద్రాజసభాః ప్రవిశ్య నిజసద్విద్యాః ప్రదర్శ్యాధికం
హేలానిర్జితసర్వవిపక్ష దనఘో యః ప్రాప కీర్తింస్థిరాం
తం శ్రీ వెంకటశాస్త్రిణం ప్రతి నమస్కృత్య చెళ్లపిళ్లాన్వయం॥ 2

శ్లో॥ వక్త్రాన్నిర్యదశేషవాక్యనిచయే పద్యాత్మనావర్తతి
హ్యుద్గ్రంథేషు భృశంలసత్సు బహుశో యుష్మత్ప్రణీతేషువై
లేఖాః ప్రాహిణు మోస్మదాదయ ఇమే పద్యాత్మకా వః ప్రతి
నిర్లజ్జోయ మశేషలోక ఉతభో నీకాశరాహిత్యవాన్!॥ 3

శ్లో॥ విముఖా భవంతు భూయో విద్యావంతో భవంతు దాతారః
ఆగత్యభిక్షుకజనో పశ్చాత్తం నైవ సర్వదాపతతి॥ 4

శ్లో॥ తిరుపతి వెంకటకవ్యో ర్వ్యాణ్యాః పురుషావతారయో ర్భవతోః
ఖ్యాతిర్బహుకాలాదపి కర్ణపథం ప్రాప్య వర్తతేస్మాకం॥ 5

శ్లో॥ పతితశ్శ్రవణానందో పశ్చాచ్ఛ్రీబుద్ధచరితమపి దృష్టం
పాండవవిజయప్రముఖా బహుసద్గ్రంథాశ్చ బాఢముద్గీతాః॥ 6

శ్లో॥ కాంశ్చిదదృష్ట్వా గ్రంథాన్ గతసామ్యాబ్దేతు శ్రీనుదభ్యాశం
పత్రేలిఖితేస్మాభిః పాణిగృహీతాది ప్రేషితం ఖలు భో॥ 7

శ్లో॥ క్వయూయం భారతీరూపాః క్వాహ మల్పకలాయుతః
తథాపివీక్ష్యమల్లేఖాం ప్రేషితం పుస్తకత్రయం॥ 8

శ్లో॥ లేఖాం విలిఖ్యానుచిరాదపి నేతుమిచ్ఛన్ త్వన్నిధిం త్వదుపరిస్థితగౌరవేణ
ఈదృఙ్మహత్త్వకలితో బత మాదృశాంచ ప్రత్యుత్తరం నలిఖతీతి విశంకితోస్మి॥ 9

ఆ॥ రామకృష్ణకవుల రవ్వ యారంభమా
సమయమందు వారిసమ్ముఖమున
కనిపిసట్టిలేఖయును వచియించెడి
వారిమీఁదనాకు వరలుభక్తి॥ 88

శ్లో॥ అభినవసరస్వతీమహా మారభ్య ప్రేషయన్ త్వదభ్యాశం
యంకంవాత్వద్గ్రంథం ప్రకటీకర్తుంహి కాంతుమాణోస్మి॥ 10

శ్లో॥ అముద్రితగ్రంథవిహాపితాయ శ్రీమా ననుత్పన్నఘృణోపి బాఢం
ముముద్రితాన్ప్రీష్య సదాత్రదేశే సమస్తలోకైః పరిగీయసేభోః॥ 11

శ్లో॥ అపభ్రంశపద్యాన్ లిఖిత్వాస్మదాద్యైర్జనైః ప్రేష్యమాణే ఘనగ్రంథజాతా
భవంతంవినాకః ప్రకాశేతభూమ్యాం నిగర్వో దయావాన్ భవాన్ సత్ప్రయాంశ్చ

శ్లో॥ ప్రకృతంకవివర! దయయా పాండవజననాది చాశ్వమేధాంతం
శ్రీమత్కృతయోఽనేయా భో మత్స్వామిప్య మస్మదీయ ఇతి॥ 18

శ్లో॥ మత్ప్రిచరీక్రియమాణే మతవిషయే వ్యాసరూపవాచోవా
నహిదేయాఃకింశ్రీమన్! నానారసగుంభితా స్త్వదీయాభోః॥ 14

శ్లో॥ భవతిస్థితయాభక్త్యా పద్యానలిఖం కవీశ్వర త్వాన్న
తత్త్వంతవ్యాదోషా స్త్వత్పదపద్మం నమస్కరోమ్యార్య!॥ 15

జానపాడు 6—10—10

క॥ నిండుకృపన్ మీరనిచిన, పాండవవిజయాదికముల బహుభక్తిని నిం
దుండి పఠింపుచునుంటిమి, పండితజనవినతపాదపంకజయుగళా!॥ 1

తే॥ గ్రంథములఁబంపుటయె కాక కరుణతోడ, "వ్యాసము" విమర్శమో వ్రాసిపంపుదుగనని
వ్రాసినటువంటి యాయత్తురములపంక్తిఁ, జదివిపలుమారు సంతోషజలధిఁబడితి॥ 2

ఉ॥ నమ్మఁడు నమ్మకుండుఁ డఘనాతనపుత్కవులందె గాక పూ
ర్వమ్మున మేటిగ్రంథముల వ్రాసినవారలలోనఁగూడ ని
క్కమ్ముగఁ దృత్సమానులిలఁ గానఁగరారని నాదునిశ్చయం
బమ్మక చెల్ల యిట్లనియెనంచువచించినఁగాని కాకవుల్॥ 3

తే॥ భారతాదుల సరసపుంబద్యరచన, యసలెలేదనికా దచ్చటచటఁ గొన్ని
పద్యములుకానఁబడుచుండు, త్వత్ప్రబంధములను నన్నియు రసవంతములెపఠింప॥ 4

చ॥ విడిఁబడియేవొపద్యముల వేవచియించుచపాండితీప్రథన్
గడబిడపెట్టు సత్యవిముఖప్రజపొంతను నేఁగఁగాని పే
ర్వడసి సుపర్వభాష ఋతవర్తనగల్గినవిజ్ఞకోటి కే
నడుగులనొత్తుచుంట జననాదిగనున్నదె, యేలవిస్తృతిన్॥

ఉ॥ ఎన్నొదినాలనుండియును నేనిటు తిర్పతివెంకటేశులన్
సన్నుతిచేయుచుండఁగను శాఖను గౌరవమున్ గడించుకో
నున్న యశస్వులెల్లరును యోజనచేసి మదుత్తమాంగమం
దున్నలకొల్ప రొక్కమొగిఁ దోఁచినలాగపవాద లెన్నియేన్॥

ఉత్సాహము॥ తేనెఁబోసికలిపినట్టి తెల్లబియ్యపన్నమున్
మానకారగించినట్లు మంచిమీప్రబంధముల్
పూనిచదువునప్పుడుండుఁబో కవీంద్ర! యేరికిన్
నేనిఁకేమినుతియొనర్తు నేతుణా మీదుకైతమున్॥ 5

కం॥ అవతారపురుషులీరని।కవివర! నాకాశయంబుగల, ందున నే
భవదీయ నామమెపుడున్।శివనామమువలె ప్రసంశచేయుచునుందున్। 6

ఆ॥ ఇంచుకైన మీరలిడినజవాబు నా।తోడ శౌరి మాటలాడు టరయ
భాగ్యమునలభించు భగవత్ప్రసాదంబు।కరుణమీరలను ప్రగ్రంథసమితి॥ 7

తే॥ భగవదవతారములడేసఁ బ్రజ లనూయ।పడకయున్నాగలరె మీపయిననూయ
పడుచునుందురు మూర్ఖులిప్పట్ల। దానఁ నేమికాఁబోవుచున్నది యీరలకును॥ 8

కం॥ తిరుపతిశాస్త్రిలవారికి।మతివెంకటరామకవికి మరలనిప్రుడు వా 9
గ్వైరసతయేర్పడుటం జే।పరులం పఠియించుచుంటి బహుళంబుగ నే॥

ఉ॥ కావున వీరికివ్వైరముఁ కల్గినయట్టి వచోవివాదము
నీమ్మవలనన్ సకృత్స్ముగ నేవిని పేపరునన్ లిఖింపఁగన్
భావముగల్గియున్నయది, పంపుఁడనుగ్రహముంచియాక్రమం
బోవిబుధాగ్రగణ్య! యదియొక్క ప్రబంధముగాగ్రహించెదన్॥ 10

కం॥ సిగ్గిలక సుకవిరాజుల।దగ్గరకైనంగరంబు తార్మాలుగ నా
పగ్గెబయల్పడవ్రాసితి।నెగ్గుగమదిసెంచువార లీరలుగామిన్॥ 11

జా॥ పట్టాభిరామశాస్త్రి.

ఉ॥ నైల్యముమోపియీవిధిని నన్ జెడఁదిట్టెడివారిబోధలన్
బాల్యమునుండిమిత్రులయి భాసిలుచుండినవారుసైతము
న్గాల్యముఁబూని నేఁ బ్రచురణంబొనరించెడి పేప"రొల్ల"మన్
కల్యనుకూలలేఖల నెకాయెకిఁబంపి రిఁకేమిచెప్పుదున్॥

క॥ పులిపాకపూర్ణయాఖ్యుఁడు
తొలుతం బత్రికకుఁ జాలఁదోడ్పడి పదిము
ద్రలనొసఁగుచుండియుం మద
"నిలుపుఁడు పంపక" యటంచు నేర్పునవ్రాసెన్॥

Narasaraopeta
2-10-11

అయ్యా!

ఇప్పటినుంచి తమఅభినవసరస్వతికి చందాదారుగా వుండుటకు కొన్నియిబ్బందులవలన వీలుకలుగలేదు-కనుక పేరుతీసి వేయవలెను.

చిత్తగించవలెను.
రూ॥ హనుమంతరావు.

Narasaraopeta
2-10-11

అయ్యా!

ఇప్పటినుంచి తమయభినవసరస్వతికి చందాదారుగానుండుటకు కొన్నియిబ్బందులవలన వీలుకలుగలేదుగాన పేరుతీసివేయించవలెను.

చిత్తగించవలెను.
బెల్లంకొండ రామచంద్రరావువ్రాలు.

Dear friend,

Narasaraopeta.
2-10-11

ఇప్పటిసందర్భములనుబట్టి నేను మీయభినవసరస్వతికి పోషకుడుగానుండుటకు వీలుపడదు కాబట్టి దయచేసి నాపేరును తీసివేయించకోరినాను-నేను చందాదారుగానైననుండుట కిష్టపడను-కావుననీసంగతితెలియపరుచుచున్నాను-ఇంతేనమస్కారములు.

చిత్తగించవలెను.
వి॥ పులిపాక పూర్ణయ్యవ్రాలు.

వ రా:—ఇత్యాదులనేకములు.

క॥ పూర్ణయ్యగారిచరితము। దీర్ణప్రాభవముగలిగి దిగ్గజయానా
కర్ణావతంసమైనది। వర్ణింపఁగఁదగిన దతనివర్తన యరయన్॥

సీ॥ భూసురుఁబొడఁగన్నఁ బుచ్చునే యతఁడొక్క-
యహమేని తనపంక్తి నన్నమిడక
విద్వాంసుఁబొడఁగన్న విసుచునే యతఁడొక్క-
నెలయేని తనయింట నిలుపుకొనక
యాచకుఁబొడఁగన్న ననుపునే యతఁడొక్క-
మాసంపుబత్తెమున్ జేసియీక
ఆర్తునిఁబొడఁగన్న నరుగునే యతఁడొక్క-
యడుగేసి యాతని నరసికొనక
అన్నదాత విద్వదాదృతశీలుండు
అర్థికల్పశాఖి యార్తిహరుఁడు
పూర్ణయాభిధానుఁ బుడమి నేతన్మాత్రుఁ
డనుచుఁజెప్ప నెవరికాము నోరు॥

31st Day of August 1911 ...జానపాటి పట్టాభిరామశాస్త్రి-వాది.

ఈదావాలో నేను వాదిని. మాగ్రామములో పోలేరమ్మ పాతపాటమ్మ గుడులువున్నవి. యీగుడులు యిదివరకు బ్రాహ్మణప్రతిష్టఅయివుంటే గ్రామంలో పెద్దకాపు మునసబు బ్రాహ్మణులకుసరిపడక వారికి అవమానముకలుగచేయవలెనని ప్రతివాదులచే ప్రతిష్టచేయించినారు. కంసాలులుప్రతిష్టచేసినగుడులలోకి బ్రాహ్మణులు పూజచేయుటకు వెళ్లరు. నిర్ణయసింధులో*బ్రాహ్మణేతరులుప్రతిష్టచేసినగుడులలో బ్రాహ్మణులు పూజచేయకూడదని చెప్పబడివున్నది. కంసాలీలయిండ్లలో తక్కువజాతులవారు భోజనముచేయరు. యీప్రోలేలమ్మ పాతపాటమ్మదేవాలయములలోకి కంసాలీలు ఎప్పుడు పూజకురాలేదు. ప్రతివాదులుప్రతిష్టచేయుటకుముందు 28 యేండ్లక్రింద బ్రాహ్మణులు దావాగుళ్లలో ప్రతిష్టచేసినారు. బంగారపుపనిచేసేవారిని వడ్రంగంపనిచేసేవారినికమ్మ

* నిర్ణయసింధువు 192 వ పేజీ.

శ్లో॥ యశ్శూద్రసంస్కృతంలింగంవిష్ణుంవావినమేన్నరః
ఇహైవాత్యంతదుఃఖానిపశ్యత్యాముష్మికేకిము॥

సీ॥ బాల్యమిత్రుఁడటంచుఁ బ్రతివానికిం జెప్ప
నాఁటి యా స్నేహ మెచ్చోటఁ జనెనొ
వేడ్క మదుద్వాహవిధికివచ్చి సుభూష
లిడు నాఁటియౌదార్య మేడఁ జనెను
మేనల్లునింటికేఁ బోనీక బలవంత
పెట్టు నాఁటియపేక్ష యెట్టుచనెను
పత్రికవిషయమై పట్టిన భారంబు
గొను నాఁటి గురుత యేపనికిఁ జనెను
కాని శాఖాభిమానులగణముఁ జేరి
నేఁటికీ వాఁత వ్రాసె నన్నీతివిదుఁడు
ఇన్నిటికిమూలభూతమై యొసఁగిన దెది
యనినఁ గొ ప్రంపువారి యాసనపుఁ జర్చ॥

రంపనిచేసేవారిని కంసాలీలుఅని అంటారు. ప్రతివాదులుముగ్గురు నేను పైన చెప్పినవృత్తులలో తలావకవృత్తిచేసేవారు వున్నారు. దావాదేవాలయములలోతిరిగి ప్రతిష్ట చేయవలెనంటేహీనపక్షము రు200-0-0లు కావలెను. స్మృతిముక్తాఫలములో రథకారశబ్దమునకు తక్ష, శిల్పి, వర్ధకి, లోహకార, కర్మకార, అని పర్యాయపదములువున్నవి. ప్రతివాదులకులమునకు కమ్మరవారుఅనికూడా పేరువున్నది. బ్రౌన్ Dictionary లో విశ్వబ్రాహ్మణశబ్దములేదు. సూతసంహితలో * శివమహాత్మ్యఖండములో 44 పేజీలో సృష్టిచేయుటలో తనకుసహాయముచేయుటకు 9 మంది ఋషులను సృజించినట్టు చెప్పబడివున్నది.

* సూతసంహిత 10వ అధ్యాయము-44 వ పేజీ.

శ్లో॥ సృష్ట్వా వేదవిదాం ముఖ్యా స్స్రష్టకానసృజత్పునః
మరీచిమంస్య నేత్రాభ్యాం హృదయాద్భృగుమేవచ
శిరస్యాంగీరసం చైవ తథోదానాద్ద్విజోత్తమాః!
పులస్త్యం పులహంవ్యానాద పానాత్క్రతుమీశ్వరః
దక్షంప్రాణాత్తథైవాత్రిం శ్రోత్రాభ్యాం మునిపుంగవాః
సమానాచ్చవసిష్ఠాఖ్యం సంకల్పాద్ధర్మసంజ్ఞితం
ఏవమేవాసృజచ్ఛ్రీమాన సృజత్స్రష్టకోత్తమాన్

క॥ వీరందఱు వలదన్నను। నేరో మత్పత్రికం గ్రహించుచునున్నా
రీరోజుదాఁక నేలో। టారయఁగానంగరాదు హారికృపకలిమిన్॥
క॥ ప్రస్తావమువచ్చుటచే। వాస్తవముం దెలుపఁదలచి వ్రాయుచ్చితినే
ప్రస్తుతవిషయముగామిని। విస్తారం బేల యవల వెళ్లుదునింకన్॥

విశ్వకర్మ అష్టవసువులలో వకడయిన విభావసునికుమారుడని భారతము * ఆదిపర్వము 60 పేజీలో చెప్పబడివున్నది.

Cross. యీకేసుఆరంభించినదిమొదలు నాసాక్షులనువిచారించేటప్పుడు నేను కోర్టులోవున్నాను. అభినవసరస్వతిపత్రికాధిపతిని నేను. ఆపత్రికస్థాపించి 8 యేండ్లుఅయినది. నా ప్రతిపత్రికలో ప్రతివాదులకులమువారినిగురించి వ్రాసినాను-నేను దావాదాఖలుచేసినతరువాత ప్రతివాదులకులమువారు ప్రభోధినిఅని ఒకపత్రికప్రచురించి దానిలో యీవ్యాజ్యమునుగురించివ్రాస్తే నేనుదానికి ఖండనగా అభినవసరస్వతిలో వ్రాశినాను-ప్రభోధినిని ప్రతివాదులు ప్రచురించలేదు. నేను పెట్టినక్రిమినలుకేసులో ప్రతివాదులను మావూరిపెద్దకాపును మునసభును ముద్దాయిలనుగా చేర్చినాను-దావాదేవాలయములకు యీనాములుగాని ధర్మకర్తలుగాని లేరు-గ్రామమునసభు పెద్దకాపు ప్రతివాదులు ప్రతిష్టచేయుటకు సమ్మక్కి చేసినారుకనుక వారిని ముద్దాయిలుగాచేర్చినాను-22-7-1906 సంవత్సరము నేనుమావూరయినజానపాడులో వున్నాను- ప్రతివాదులలో 1 ప్రతివాది ప్రతిష్టకర్మజరిపినాడు. ప్రతిష్టకర్మచేయిస్తుండగా నేనుచూడలేదు-వూరిలో వూరేగిస్తుండగా చూచినాను. 1 ప్రతివాది నందిగామతాలూకావాడు. 1 ప్రతివాది చనిపోయినాడు-కాటూరి నారాయుడు జొజ్జూరు మల్లయ్య 1 ప్రతివాదినిపిలిపించినారు. కంసాలిఅనేపదమునకు వుత్పత్త్యర్థము చెప్పజాలను. బ్రాహ్మణుడుఅనగా బ్రహ్మయొక్క సంతానమని ఒకఅర్థము-బ్రాహ్మ అనే పదములో సంతానముఅని అర్థములేదు. నేను వేదము చదువలేదు-కంసాలులు యితరులయిండ్లలోభోజనముచేయడము నేనుచూడలేదు-కంసాలులు బ్రాహ్మణులయిండ్లలో నీళ్లుత్రాగరు-మాయింటికి దావాదేవాలయములకు ఫర్లాంగుదూరమువున్నది. దావాదేవాలయము పట్టాభూమో పోరం

* భారతము, ఆదిపర్వము 60 వ పేజీ.

వ॥ ప్రభాసుండను వసువునకు బృహస్పతి చెలియలైన యోగసక్తకు విశ్వకర్మపుట్టె
కం॥ అవిశ్వకర్మనిర్మిత। దేవవిమానుండు నిఖిలదివ్యాభరణ
శ్రీవిరచనపరితోషిత। దేవుఁడు శిల్పప్రజాపతియునై నెగడెన్॥

క॥ తదనంతరసాక్షిగనై। యెదిరోవచియించినాడ నేఁగూడనర్క
ఒదవెడిసీతారామా। భిధబుధునుడిఖండనంబు పెల్లుగ దానర్॥

బోనో నాకు తెలియదు-నేను సంప్రోక్షణసంగతి ఏగ్రంథములో వున్నది చెప్పలేను-లీలావతిగ్రంథములో వున్నది. లీలావతి ఆగమశాస్త్రము. స్మృతిముక్తాఫలము 1882 సంవత్సరములో అచ్చుపడినది- అంతకుముందు యిట్టిది అచ్చుపుస్తకము వున్నదేమో చెప్పజాలను-విశ్వకర్మశబ్దము పరాత్పరునకువర్తిస్తుంది-వేదములలో విశ్వకర్మశబ్దముపరాత్పరునికి చెప్పబడినది-దేవతలశిల్పి విశ్వకర్మ. ఒకటికాదు-నాది కృష్ణయజుర్వేదము-నాది హరితసగోత్రము-మాకు ఆంగీరస, అంబరీష,యౌవనాశ్వ అని ముగ్గురుఋషులు-నవబ్రహ్మలుఅనేది 9 మందిఋషులు-మాప్రవరలోనిఋషులు బ్రాహ్మణులే-ఋషులంతా బ్రాహ్మణులే-దావాప్రోలేలమ్మదేవాలయము నేనుఎరిగినప్పటినుండి వున్నది-పాతపాటమ్మగుడి నేనుఎరుగకమునుపునుంచి వున్నదిగాని 7,8 యేండ్లక్రింద అదివరకు వాగుఅవతలవుంటే వూళ్లోగుడికట్టి అక్కడ సంప్రోక్షణచేసినారు-వూళ్లో వారంతా చందాలువేసుకొనిప్రతిష్ఠచేసినారు-నేనుఎరుగకమునుపు ఆగుళ్లు ఎవరుకట్టినది నాకు తెలియదు. 5,6 ఏండ్లక్రింద ! బ్రాహ్మణులుప్రతిష్ఠచేసినప్పుడు ముదిగొండవీరభద్రయ్య చేయించినాడు-ఆవీరభద్రయ్య ఆరాధ్యుడు-నాతరఫుసాక్షులలో ఆరాధ్యులు వైఖానసులు లేరు-దావాకుపూర్వము యీగుంటూరుజిల్లాలో వైదికులుప్రతిష్ఠచేయించగా చూడలేదు-నైజాముయిలాకాలో చూచినాను-నేను అనేకపర్యాయములు యీదేవతలకు బోనము చెల్లించినాను-ఎప్పుడెప్పుడు చెల్లించినది చెప్పలేను-కూరపాటి వెంకన్న గొబ్బినాగన్న వగైరా చూచినారు-గుడికట్టేటప్పుడు బ్రాహ్మణులుచందాయిచ్చే ఆచారములేదుగనుక నేను చందాలుయివ్వలేదు-కొలుపులరోజులలో దేవతకుతీసుకొనిపోయినబోనము నైవేద్యము పెట్టిపమ్మరవాడికియిస్తారు-నిరుడు దావా దేవాలయములలో కొలుపులుజరిగినవి-అప్పుడు బ్రాహ్మణులుయెవరు పోలేదు-గ్రామకరణము పోలేదు-దావా దేవాలయములు గ్రామకంఠములోనేవున్నవి-దానిప్రక్కన వున్నంరామయ్యయిల్లువున్నది- గుడిపట్టుస్థలము వున్నంరామయ్య పట్టాభూమో కాదో నాకు తెలియదు- పాతపాటమ్మ యిప్పటిశిల క్రొత్తది తెచ్చినారు. దానిని దుర్గిలో కొని తెచ్చినారు-ఎంతకు తెచ్చినది నాకుజ్ఞప్తిలేదు. పాతపాటమ్మఅనేపేరు గ్రంథములలోలేదు-ప్రోలేలమ్మఅనేపదము లేదు-5 సంవత్సరములక్రింద ప్రాణప్రతిష్టచేసిన బ్రాహ్మణులమీద విరోధముచేత ప్రతిష్టచేయించినారుగాని బంగారురేకుపోయి సరిగానిలవకపోతే కాదు-ప్రతివాదులకు నాకు స్వయముగా వి

క॥ సామాన్యులుకొందఱు మ
ద్గ్రామనివాసులునుగూడఁ దత్తద్విషయా

రోధములేదు-నాకు యెవరితోటి విరోధములేదు. ప్రోలేలమ్మ అనే పేరునే సామాన్యజనులు పోలేరమ్మఅని వాడుకుంటారు-స్మృతులు నేను ప్రత్యేకముగా కంఠోపాఠముగా చదువలేదు-నేను పురాణములైనా స్మృతులయినా అవసరముబడ్డప్పుడుచూచుకోవలసినదే-మనుస్మృతిలో ప్రజాసృష్టికిసహాయకారులు 10 మందిగా చెప్పబడివున్నది-మాతండ్రి పౌరోహితముచేసేది. మేము అన్నదమ్ములము చేయడములేదు-నాకు పొలమువున్నది-అది పాలికియిచ్చి నేను అష్టావధానముచేస్తానుగనుక సభలుచేసి జీవిస్తాను...జానపాటి పట్టాభిరామశాస్త్రివ్రాలు...

The 31 st day of August I911...జానపాటి చినఅప్పయ్య... జానపాడు...

మావూరిలో ప్రోలేలమ్మ పాతపాటమ్మ దేవాలయములువున్నవి. ఆగుళ్లలో షుమారు 3,4 సంవత్సరములక్రింద కంసలబత్తులు ప్రతిష్టచేసినారు-అదివరకు యీదేవాలయములలో బ్రాహ్మణులుప్రతిష్టచేసినారు- కంసాలీలుప్రతిష్టచేయకపూర్వము 2,3 యేండ్లక్రింద ఆగుడులకు బ్రాహ్మణులుప్రతిష్టచేసినారు-పోలేరమ్మగుడిలో చెట్టుపెరిగి గాలికి ఆచెట్టుపడి శిలపగిలి గుడిపడితే క్రొత్తగా గుడికట్టిన్ని పాతపాటమ్మగుడి వాగుఅవతలవుంటే అక్కడినుంచి తెచ్చికట్టి సంప్రోక్షణచేయించినారు-ప్రోలేలమ్మపాటపాటమ్మకు మాదిగ మాల తురకలు లింగధారులు కంసాలీలు తప్ప కడమవర్ణములవారు బోనములుచెల్లిస్తారు- కంసాలీలుసంప్రోక్షణచేసినదరిమిలా కొలుపులుజరిగినవి-అప్పుడుబ్రాహ్మణులు కోమట్లు కొందరుశూద్రులు బోనాలుతీసుకపోలేదు. కంసాలీలుప్రతిష్టచేసినదేవత మాకుపూజార్హములుకావని తీసుకపోవడములేదు. అదివరకు మేముబ్రాహ్మణులము బోనములుతీసుకపోయేదే. కంసాలీలయిండ్లలో యేజాతివారు భోజనముచేయరు. వెనుక బ్రాహ్మణప్రతిష్టజరిగినప్పుడు నేను రాయిడివీరయ్య తొండపినుంచి వీరభద్రయ్యను తీసుకవచ్చి చేయించినాము. Cross. వాడి నాపెత్తండ్రికుమారుడు. వాదితాలూకుపౌరోహితము నేనుచేయడంలేదు. మాకు పౌరోహిత్యంయినాములేదు. మావూళ్లో శూద్రులయిండ్లలో పౌరోహితం నేను యితర్లుచేస్తాము. స్ఫోటకముదేవతఎవరో నాకు తెలియదు. మావూళ్లో జాడ్యములుయేవివచ్చినా యీపోలేలమ్మపాతపాటమ్మలకు కొలుపులుచేస్తారు. పాతపాటమ్మగుడిపట్టుస్థలము యెవరిదో నాకు తెలియదు. అది పట్టాభూమిలోవున్నది గ్రామకంఠములోవున్నది చెప్పలేను. పాతపాటమ్మను అక్కడ ఎ

లేమరక చెప్పవచ్చిరి
యీ మన రథకృత్ప్రతిష్ఠ యిష్టముగామిర్॥

ప్పుడు పెట్టినది నాకు తెలియదు. నేనుఎరిగిన తరువాత కంసాలీలుచేసినప్రతిష్టకుపూర్వము 4,5యేండ్లక్రిందజరిగినది. అంతకుపూర్వము అక్కడ వూరికె శిలలు పెట్టినారో ప్రాణప్రతిష్ఠచేసి పెట్టినారో నాకు తెలియదు. ప్రతివాదులనుపిలుపించకపూర్వము వారినిపిలుపించి సంప్రోక్షణచేస్తామని చెప్పలేదు. సంప్రోక్షణరోజు బ్రాహ్మణులందరము వద్దని చేయకూడదని చెప్పినాము. కరణము కొందరుకాపులు మేము చేయిస్తామన్నారు. అంతట మేమువచ్చినాము. ప్రతిష్టజరుగబోయేముందు వాది కొందరుబ్రాహ్మణులతో ముందువెళ్లినాడు. దరిమిలా నేనువెళ్లినాను. ప్రతిష్టజరిగేటప్పుడు నాకు తెలియదు. ప్రతివాదులుప్రతిష్ట చేయించినరోజే ప్రతిష్టచేయిస్తారని తెలిసినది. నేను మేజస్ట్రీటుకోర్టులో సాక్షినిగాను. ప్రతివాదులుచేసినప్రాణప్రతిష్టకు గ్రామములో అంతా చందావేసుకున్నారేమో స్వయముగా తెలియదు. యీచందాలలో మేము యేమిజోక్యము కలుగచేసుకోలేదు. తిరుగ ఎందుకుప్రతిష్టచేయించవలసివచ్చినది నాకు తెలియదు. ప్రతివాదులుప్రతిష్టచేసినదరిమిలా 2,3సార్లు కొల్పులుజరిగినవి. మొదట 7,8యేండ్లక్రిందట బ్రాహ్మణులుకొల్పులుచేసినతరువాత ఒకసారికొల్పులుచేసినట్టు జ్ఞాపకము. ప్రతివాదులప్రతిష్టకుముందు 5,6మాసములక్రింద కొల్పుజరిగినట్టుజ్ఞాపకము. ప్రతివాదులుప్రతిష్టచేయకముందు ప్రతికొలుపుకు మేము బోనముచెల్లించేది. దరిమిలాచెల్లించుటలేదు. మేముబోనముచెల్లించుటలేదు. గనుక దేవాలయములదగ్గరకు వెళ్లుటలేదు. అప్పుడు ఎవరెవరుబోనముచెల్లించినది చూడలేదు. విశ్వబ్రాహ్మణులు తక్కినజాతులవారియిండ్లలో భోజనముచేయరు. మొదటిసంప్రోక్షణకుకూడా నేనుతిరిగి చందాలువసూలుచేయలేదు. మేముఎప్పుడు చందాలుయిచ్చేదిలేదు. శివాలయములలోకి కంసలబత్తులు రారు......జానపాటిచినఅప్పయ్యవాఙ్మూలు.

The 1st day of September 1911 కూరపాటివెంకయ్య

నాది జానపాడు. మావూళ్లో పోలేరమ్మ పాతపాటమ్మగుడులువున్నవి. ఎంటిలో కంసలబత్తులచేత షుమారు 4 యేండ్లక్రిందప్రతిష్టచేయించినారు. మావూరిబత్తులు 2,5 ప్రతివాదులు 1 ప్రతివాదినితెచ్చి ప్రతిష్ఠలుచేయించినారు. మునసపు కరణముగూడా కమ్మక్కచేసినారుఅదివరకు లింగధారిఅయనవచ్చి చేయించినాడు. వెనుకకొల్పులకు బ్రాహ్మలు కరణాలు కోమట్లు సంసార్లు అంతాకొల్చినారు. కంసలబత్తులు రాలేదు. బత్తులుప్రతిష్ఠచేసినతరువాత కొల్పులుజరిగినవి. ఆకొల్పులకు నేనువెళ్ళలేదు.

బ్రాహ్మణులు కోమట్లు వెళ్ళలేదు. కంసలబత్తులచేత ప్రతిష్టచేయించినారని వెళ్ళలేదు. నేను కమ్మకులస్తుడను. కంసలబత్తుల అన్నముతురకలుతప్ప యెవరు తినరు. ఆ రాఘ్యని తెచ్చి ప్రతిష్టచేయించినప్పుడు అరకకు రు 1-0-0, రు 0-8-0 లు వేసికొని రు 200-0-0 లు ఖర్చుఅయినది. కంసలివారు ప్రతిష్టచేసినప్పుడు ఖర్చు మునసభ్ పెద్దకాపు పెట్టుకున్నారు. నేను యేమి యివ్వలేను. ప్రతివాదులను కంసలబత్తులు వడ్లబత్తులు, కమ్మరబత్తులు అని పిలుస్తాము.

క్రాసు—జానపాటి వెంకటప్పయ్య వానిఅన్న, వానిఅన్నమీదవచ్చిన సత్తురూపాయల కేసులో నేను ఆయనతరపు సాక్ష్యముపలకలేను. నాకు, నామాయకు, జరిగిన వ్యాజ్యములో వెంకటప్పయ్య నాతరపున పనిచేయలేను. అయనకు నేను పాలము యివ్వలేదు. రావెల రామచంద్రయ్య వెంకటప్పయ్యమీదతెచ్చిన ఫోర్జరికేసులో నేను సాక్ష్యము చెప్పలేను. వడ్లమూడి కోటయ్యకు వెంకటప్పయ్యకు జరిగినక్రిమినల్ కేసులో సాక్ష్యముపలుకలేను. 2 వ ప్రతిష్టకు యెల్లావైకము వసూలుచేసినది. నాకు తెలియదు. ప్రతిష్టచేసినవోటికి తోలుమారు పోయినాను. రెండవసారి పోలేదు. ప్రతిష్టచేయపోతే వద్దనిచెప్పటమునకు పోయినాను. మేముచేయించేది అంతే అంటే వెళ్ళివచ్చినాము. నేనువెళ్ళినది పాతపాటమ్మ దేవాలయము దగ్గరకు ప్రతిష్టచేయకముందు 10 రోజులక్రింద వీరిని తెచ్చి ప్రతిష్టచేస్తారని తెలిసినది. స్ఫోటకపుదేవతకు మేము పోలేరమ్మ పోసినదని చెప్పుతాము. నేను మొదటిసారి వెళ్లివచ్చేవరకు విగ్రహములను బావిలో స్నానముచేయిస్తున్నారు. బత్తులు చేయించేటప్పుడు బ్రాహ్మణులు చేసినదేగదా. మళ్లియెందుకుచేయించవలసివచ్చినదనిఅంటే బ్రాహ్మణులుచేయడంబాగాలేదు. బత్తులచేతచేయిస్తాము అని అన్నారు. దేవతక్రిందవేసిన బంగారువిళ్ళవిషయమై యేమితగాదాలురాలేదు. కుమ్మరవాడు ఒకడు గుడ్లోవుంటాడు. గొల్లవాడు అలంకారములు చేసి పూజచేస్తాడు. బోనాలు తీసుకపోయి నైవేద్యములు పెట్టి అక్కడపెట్టితే పనిపాటలవాండ్లు తీసుకుంటారు. మొదటికొల్పులు అయినతర్వాత తిరిగిప్రతివాదులుచేసేవరకు మధ్యసంప్రోక్షణజరుగలేదు. మామూలుగా పోలేరమ్మగుడికి పాతపాటమ్మగుడికి గొల్లవాడు పూజచేయడం అలంకారముచేయడం.

మొదటికొల్పులకు బ్రాహ్మణులు నైవేద్యాలుతెచ్చి దణ్ణములుపెట్టి పనిపాటలవాండ్ల గుడ్డలలో వేస్తారు. ఒక్కొక్కతెగవారు ఒక్కొక్కమాటు నైవేద్యం తీసుకొనిపోతారు. కంసాలీలయిండ్లలో యేజాతివారు భోజనముచేయగా నేను చూడలేదు.

మావూళ్ళో జాగపాటి పురుషోత్తం, చినప్పయ్య, సుబ్బయ్య, పౌరోహితం చేస్తారు. చాకలి, మంగలి, కుమ్మరి యిండ్లలో యీ బ్రాహ్మలే చేయించడం, చేయించినందుకు మేము యేమైనయిస్తాము. వాడితండ్రి మాయిండ్లలో పౌరోహిత్యం చేయించేది. ప్రతివాదులు మాయిండ్లలో భోజనముచేయరు......కూరపాటి పెదవెంకయ్య నిశాని...

......1-9-1911......కొత్త కోటయ్య...జావపాడు.

నేను కోమటిని. నేను ప్రతివాదులను యెరుగుదును. వారిని మేము కంసలబత్తులు అని పిలుస్తాము. కంసాలియిండ్లలో మాకులమువారము భోజనముచేయము.

క్రాసు. బ్రాహ్మణయిండ్లలోను కరణములయిండ్లలోను తప్ప మాకులమువారము యితరయిండ్లలో భోజనముచేయము. కంసలయిండ్లలో మాకులములో యెవరైనభోజనముచేస్తే మేము మాయింటికి రానియ్యము. కరణాలుఅనగా నియోగులు.........

కొత్త కోటయ్య వ్రాలు...

...1-9-1911.. తాడువాయి కోటయ్య, తెలగ, జావపాడు.

ప్రతివాదులు కంసలకులస్తులు. ప్రతివాదుల కులస్తులయిండ్లలో భోజనము చేయము, అట్లా భోజనము యెవరైనా చేస్తే మేము వారిని మాకులములోనికి రానివ్వము.

క్రాసు. ప్రతివాదులు మాయిండ్లలో భోజనము చేయరు. మంచినీళ్లుతాగరు. యితరవూళ్ళసంగతి నాకు తెలియదు...తాడువాయి కోటయ్యనిశాని...

...1-9-1911...గొబ్బి నాగన్న...యర్రగొల్ల, జావపాడు.

ప్రతివాదులు కంసాలివారు. మేము వారియిండ్లలో భోజనముచేయము. నీళ్లు తాగము. మాకులములో యెవరైన వారికులములో భోజనముచేస్తే మాకులములోకి రానివ్వము.

క్రాసు. యితరవూళ్ళ మామూలుసంగతి నాకు తెలియదు. కంసాలీలలోమాలో యెవరికివారమే యెక్కువ...గొబ్బి నాగన్న నిశాని...

...1-9-1911...బొమ్మిరెడ్డి వీరాస్వామి...చాకలి...(మున్సీభుగారి) నౌకరి...గుంటూరు.

నేను చాకలివాడను. ప్రతివాదులు కంసాలీలు. మేము కంసాలీలయిండ్లలో భోజనముచేయము. ప్రతివాదుల కులమువారియిండ్లలో యెవరయినా భోజనముచేస్తే మాకులములోనికి రానివ్వము. క్రాసు,—మేము చాకలిజాతికిపుట్టినవాండ్లము. మాలో కంసాలివారిలో యెవరికులమునకు వారికియెక్కువ. మాకంటె బ్రాహ్మణులు యెక్కువ. కంసాలీలు మాకంటె యెక్కువజాతిఅనిచెప్పలేను...బొమ్మిరెడ్డి వీరాస్వామి నిశాని...

తే॥ కాని పైసాత్మ్యమునకె నాగ్లేనుదినము
లగుచు విసుగెత్తియుంట ధర్మాధికారి
హెచ్చువిషయంబులడుగుట కిష్టపడక
తొందరించెను మాకెటు తోఁపకుండ॥ 100

ఉ॥ ఈవిధిఁ దొందరించుటను నేత్రు కిలాదులయిండ్ల భోజనుల్
జీవన మన్నముల్ గ్రహాణసేయని యావిషయంబె వచ్చెఁగా
నీ విదితంబుకాదుకను నేకొ మతికొందఱు సప్రతిష్ఠలన్
వావిరినడ్డగించుటయుఁ బాపలుగొల్పుటయుం దదర్చులన్. 101

క॥ రథకారుల యన్నమునీ
శృధములునుంగొననియట్టి యువ్విషయంబా
* యధికారి సేవకాదులు
ప్రధితంబుగఁ జెప్పిరంతఁ బ్రశ్నముసేయన్॥ 102

---

*...1-9-1911...కావూరి సుబ్బడు,...యానాది...(మున్సీభుగారి) గుర్రపునౌకరు...నెల్లూరు. హాలుముకాం గుంటూరు.

నేను కంసాలిజాతినియెరుగుదును. వారు వడ్లపని కమ్మరపని బంగారపుపని చేస్తారు. కంసాలివారియిండ్లలో మేము భోజనముచేయము. మాలో యెవరయినా కంసాలివారియిండ్లలో భోజనముచేస్తే వారిని మాకులములోనికి రానివ్వము.

క్రాసు—దక్కలవాడు మాలవాడు మేము యితరజాతివాండ్లను పెండ్లిచేసుకోము. మేము యానాదులకు పుట్టినవాండ్లమే. దక్కలవాండ్లు బ్రాహ్మణ యిండ్లలో తినరు...కావూరు సుబ్బడు నిశాని...

...1-9-1911...అన్నంగి నారాయుడు...మంగలి...అంకిరెడ్డిపాలెము.

నేను కంసాలిజాతిని యెరుగుదును వారు బంగారపుపనివగైరా చేస్తారు. మేము వారిఅన్నము తినము మాజాతిలో యెవరైన కంసాలజాతిఅన్నముతింటే మాజాతిలోనికి రానివ్వము.

క్రాసు—మాకులము మొదట యెట్లాపుట్టినది చెప్పలేను. నేనుయెరిగినంతలెక్క మంగలిలు కంసాలీలయిండ్లలో భోజనము చేయరు...అన్నంగి నారాయుడు నిశాని...

ఆ॥ దివసషట్కమిట్లు తవిలి విచారించి
వాయిదావిధించె న్యాయకర్త
అది కలాదజనుల కనుకూలమయ్యెంబో
పెక్కుపనులు చక్కఁబెట్టుకొనఁగ॥ 103

గద్య

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తకవితాసాహిత్య నిధానహారితసగోత్రోద్భవ లక్ష్మీనారాయణ పేరమాంబికాతనూభవ గర్భశుక్తిముక్తాయమాన విద్వత్సభావిష్కృతావధానవిధాన జానపాటిపట్టాభిరామాభిధానవిలిఖితం బగు స్వర్ణకార వ్యవహారమందుఁ ద్వితీయభాగము.

సరా:—ఇంతవఱకు ప్రచురింపఁబడిన సాక్ష్యములు తెనుఁగున వ్రాయఁబడియుండుటచేఁ గోర్టులోని నకళ్లననుసరించి ప్రచురింపఁబడినవి. వ్యాకరణశుద్ధములు కాకుండుట కిదియే కారణము, ఇఁక మీఁదవచ్చెడిసాక్ష్యము లింగ్లీషున వ్రాయఁబడి యుండుటచే వానిఁ దెనుగుచేసికొని వ్యాకరణశుద్ధముగాఁ బ్రచురింపఁబడుచుండును.

...6-11-1911...ఇంకొల్లు రంగనాయికి...బోగముది...గుంటూరు.

నేను గమసాలవలము నెఱుఁగుదును. వాండ్రునగలుచేతురు. కొంతమంది వడ్రంగము కొంతమంది కమ్మరముచేతురు. వాండ్రయిండ్లలో మేము భోజనముచేయము.

క్రాసు—నాకు భూములున్నవి. నేను వైదికుల నెఱుఁగుదును వాండ్రుమా యిండ్లకువచ్చి తద్దినములప్పుడు సంభావనతీసుకొందురు. నే నెఱిఁగినంతవరకు మాకులమువారు కమసాలవాండ్రయిండ్లలో భోజనముచేయరు...

...6-11-1911...గొట్టెముక్కల ముత్తాయ...మాల...గుంటూరు.

నేను గమసాల కమ్మర వడ్రంగుల నెఱుఁగుదును. వారియిండ్లలో మాకులస్థులు భోజనముచేయరు ఎవరైన వారియిండ్లలో భోజనముచేసినట్టయితే మాకులమునుండి వెలివేతుము.

క్రాసు—డక్కలవాండ్రు మాదిగలకంటె హీనజాతివారు. వాండ్రు బ్రాహ్మణుల గృహములందు భోజనముచేయునది లేనిది నాకుఁదెలియదు...

శ్రీసోమేశ్వరాయనమః.

స్వర్ణకారవ్యవహారము.

తృతీయభాగము.

శ్లో॥ కావేరీవిరజాతోయం వైకుంఠంరంగమందిరం
సవాసుదేవోరంగేశః ప్రత్యక్షంపరమంపద

కం॥ శ్రీరంగనాయకులపద। మాహాత్మ్యగ నాకసేవ్యమగుఁబూర్వమునం
దారంగనివలన మదీ। యారంభోద్వర్ధనంబు లైయుండవొకో 1

ఆ॥ ఆలకించి పై వ్యయప్రయాసములెల్లఁ
ఇంతవఱకు ధనముఁగూర్చి నాకుఁ
బంపియుండినట్టి బ్రాహ్మణకోడూరి
బ్రాహ్మణులకుఁ జేతుఁ బ్రణతిశతము 2

కం॥ అట్లే సాయమొనర్చిరి ముట్లూరుచమళ్లమూడి మొదలగు నాయా
చోట్లవసించెడిద్విజులును। సెట్లును, నవ్వారికెల్ల శ్రీ వర్ధిలుతన్ 3

కం॥ పడరానిపాట్లుపడి యొ।
క్కడకోచని యేమొచేసి కడు మొనగాండ్రం
గడియుంచిరిసాక్ష్యము లై।
నడిగని ప్రతివాదులైన స్వర్ణాపహరుల్॥ 4

కం॥ మేమాదినివాక్రుచ్చిన। యామాటలకెల్ల ఖండనాంశంబులఁదా
మేమేమోకుదిరిచికొని। వేమా అద్దాని వల్లెవేసిరి సరిగన్ 5

ఆ॥ మంచివైదినాలు మాసంబువాయిదా
న్యాయకర్తచేత నీయఁబడఁగ
కమ్మ రెడ్డి వెలమ కమసాలి మాలలన్
సంఘటించుకొనిరి సాక్ష్యమునకు 6

తే॥ వచ్చెఁ గ్రమముగ వాయిదా,చొచ్చిరపుడు
ధర్మసభ వారలంద అధర్మమూని

ఆది మూడవ ప్రతివాదియైన నంది
గామ ♦కాశీపతికి బోను ధామమయ్యె 7

కం॥ అందఱు ప్రతివాదులలో ముందరఁ జెప్పఁగొనఁదగిన మొనగాఁడీతం
డందునఁ గాదె వకీల్లాదాలం దజ్జను నే గ్రహించె తలిసాక్ష్యముకై 8

తే॥ అనిన ననకున్న నితరులు తనను బ్రాహ్మ
ణుండటంచును ననుకొనె నోటినిండ
§నేను బ్రాహ్మణుఁడ నటంచు నేర్పరియయి
స్వకుచమర్దనసామ్యంబు సార్థకముగ 9

కం॥ జననముకమసాలిగ, ము
ధ్యను విశ్వబ్రాహ్మణుఁడుగ నయ్యెను, ప్రకృతం
బున బ్రాహ్మణుఁడుగ మాఱెను
కన ముందిఁక నెవ్వరగునొకా యీతఁ డహహా 10

...1911వ సంవత్సరము 6వ నవంబరు...ప్రతివాది తరఫు 1వ సాక్షి......

నా పేరు నందిగామ ♦కాశీపతి (2వ ప్రతివాది) §నేను బ్రాహ్మణుఁడను-మాకు యాజనకర్మమున్నది. మా కులములో యాజ్ఞికము చేయించఁగలవా రున్నారు. వారు మాయిండ్లలో యాజ్ఞికము చేయింతురు. మాకు షోడశకర్మలు ఉన్నవి. వారి ♦వైదికుఁడు. వైదికులవృత్తి బిచ్చమెత్తుట. ఇతరకులము వారు కొందఱు మాయిండ్లలో భోజనము చేతురు. మా గ్రామములోఁ బాతపాటమ్మ పోలేరమ్మ యను గ్రామదేవతలున్నవి. మా కులము వారే యీ దేవతలకుఁ బ్రతిష్ఠ చేసినట్లు చెప్పుదురు. పోలేరమ్మను మా గ్రామములోఁ గ్రొత్తగాఁ బ్రతిష్ఠ చేసినారు- నందిగామ తాలూకా వోలేటిలక్ష్మయ్య యనునతఁడు ప్రతిష్ఠ చేసినాఁడు. నాకు మంత్రములు రావు- నేను బ్రతిష్ఠ చేయలేదు. గ్రామదేవతలకు బ్రాహ్మణులు బోనములు చెల్లింపరు. వైదికులుకూడ బోనములు చెల్లించుటకై వెళ్ళరు. గ్రామదేవతల యుత్సవములకు శూద్రులయొద్ద నుంచి చందాలు వసూలు చేతురు. అర్చకులు కుమ్మరులు గొల్లలు. 1వ ప్రతివాది ప్రతిష్ఠ చేసిన తర్వాత గ్రామములో శూద్రులందఱు దేవతలకు బోనములు చెల్లించుచున్నారు. వాదియున్నడు బోనము చెల్లింపలేము.

కం॥ ♦వైదికులఁట సంకరులఁట
§భూదేవులలో యింక నెవరొ పుడమి నియోగుల్
తాఁ దెలిసికొనఁగ లేదఁట
ఈధోరణి బాగుగ వినుఁడీ సుజ్ఞజనుల్! 11

చం॥ ఇతని స్వభావసిద్ధమయి యేర్పడు ధోరణికా దిదంతయుఁ గ
ఋతుమతికిన్ వితంతువున కేలవివాహము సేయరాదటం
చతిశయవాదముల్సలుపు చంబుధియానము సేసి పర్ణవుం
జ్యాతిన్ గరించు ప్రాజ్ఞుఁడగు నొక్క నియోగివకీలు బోధయా 12

తే॥ వారికంతగ బోధించి వైదికులను
సంకరులఁగను జేయనే చాలెఁగాని
మఱి నియోగుల నేని బ్రాహ్మణులఁ జేయఁ
జాలకయపోయెఁ బాపమా చతురతముఁడు 13

ఉ॥ పుట్టిన నాఁటి నుండియును బూతికిఁగ నొక్కడె యూరనుండ యి
ప్పట్టున నాత్మపక్షమున బాగుగ సాక్ష్యము చెప్పవచ్చుచు
న్నట్టిఁడు *రంగయాహ్వయుఁడు, నాతఁడు బ్రాహ్మణుఁడో నొ కాదొ యీ
దట్టుఁ దెలుంగఁడంట, మతిదార్ఢ్యమటన్న నిటుండనాఁగదా 14

ఆ॥ ఏవమనక ¶శూద్రులే తెంచి భుజియింతు
రంట తెనదునింట నన్నమిడిన

గ్రామ - పూజచేయుటకు నే నా దేవతల యాలయములకుఁ బోను- ♦వైదికులు బ్రాహ్మణులు కారు- వారు సంకరులని నేను విన్నాను- వైదికులు గాక యితరు లెవరు బ్రాహ్మణులు గాఁ బిలువఁబడుదురో చెప్పలేను. §నియోగులు బ్రాహ్మణులగుదురో కారో నాకుఁ దెలియదు- మా కరణము *రంగయ్య బ్రాహ్మణుఁడగునో కాదో నాకుఁ దెలియదు- వైదికులు కరణములు మాయిండ్లలో భోజనము చేయరు. క్షత్రియులు మాయిండ్లలో భోజనము చేయుదురేమో నాకుఁ దెలియదు- వైశ్యులు మాయిండ్లలో భోజనము చేయరు. ¶శూద్రులు మాయిండ్లలో భోజనము చేతురు. శూద్రులలోఁ దెగభేదము నేను చెప్పలేను- తెన్నా కృష్ణయ్య యను రెడ్డి మాయింటిలో భోజనము చేయును- అతఁడు నా సా

కాని *జననమాదిగా నొక్క రెడ్డికే
పెట్టఁగలిగెనంట బీదయగుట॥ 15

తే॥ వైదికుల్ బ్రాహ్మణులుగారు, వారివృత్తి
ముష్టియెత్తుట యనిపించి మురిసినట్టి
వారిచాతుర్యమే కడు వర్ణ్యమగును
గాని యింత తెగింపంగఁగలఁడె యితఁడు॥ 16

---

*కాఁడు, అతఁడుగాక మఱియే శూద్రుఁడును మాయింటిలో భోజనముచేయుట నేను జూచుట తటస్థింపలేదు. మాపలపువారిలో నికను నే యితరులయిండ్లలోను శూద్రులు భోజనముచేయఁగా నేనుఁజూడలేదు, నేను *స్థితిగతులుగలవాఁడను గాకపోవుటచే శూద్రులకంటెఁ దక్కువజాతివారి కెన్నడును నన్నము పెట్టలేదు-పందిటివారిపాలెములోఁ గొందఱు కుమ్మరులును జాకలులును మాజాతివారియింటిలో భోజనముచేయఁగాఁ జూచినాను-వారి పేరులుచెప్పలేను. 2,8 సంవత్సరములక్రిందట మాబావమఱదియింటిలో వివాహములోఁ జూచినాను-మావృత్తి శిల్పము-మేము విగ్రహములఁజేతుము. ముహూర్తములు పెట్టి యిండ్లుకట్టుదుము. బంగారపుఁబని చేతుము-కొందఱు చదువుకొన్నవారు పౌరోహిత్యముచేతురు. శాస్త్రములలో మాకులమును గూర్చి పండితులవల్ల నేమిగాఁజెప్పఁబడినది నాకుఁదెలియదు. మాకుల మంతయు నొకటే. మాకులములోఁ దెగలులేవు. నేమవ్రాసిన దస్తావేజులలో విశ్వబ్రాహ్మణుఁడనని వ్రాసికొన్నాను. మాకులమువారందఱు ప్రతిష్ఠలుచేయించుచున్నారుకాఁబట్టి మాకుఁ బ్రతిష్ఠాధికారముకలదని చెప్పుచున్నాను. మాకులములోఁ గొందఱికి దహనకర్మముకలదు. మాగ్రామములో నెవరును మాకులములో దహనకర్మముచేయరు. వైదికులు బిచ్చమెత్తుట చూచుచున్నానుగాఁబట్టి వారు భిక్షాటనముచేత జీవింతురని చెప్పుచున్నాను, ఇతరకులమువారుకూడబిచ్చమెత్తుటచూచినాను. మాగ్రామదేవతల మొదట నెవరుప్రతిష్ఠించినారోనాకెవరును జెప్పలేదు. అనఁగాఁ బెద్దలుచెప్పలేదని యర్థము-మేము-చేసిన ప్రతిష్ఠకుఁబూర్వము వైదికులవల్లఁ బ్రతిష్ఠజరిగినది. 1వప్రతివాది ప్రతిష్ఠచేసినప్పు డాలయములో నేను లేను-1వప్రతివాది యేమిచేయించినది నాకుఁదెలియదు. సిరిపురగ్రు, ఓంకారమనువతినిని నే నెఱుఁగుదును. అ

మ॥ *ప్రవర చెప్పఁగ లేకపోయెను బ్రాహ్మణుండను నేనటం
చెవరునే వనరాదు, మున్నిపు హేళనం బొనరించిన
ట్లవనిదేవులలోన నొందఱొ యట్టివా రక్కల రొక్కట
దివసమేఁ దగ సంధ్యవార్చినఁ దేలెడిం బ్రవరాదులుర్॥ 17

సీ॥ ఆచమనం బేని యాచరింపక హేలఁ
గూర్చుండి తినువారు కొంతమంది
చొక్కాలువిడువకే యెక్కడో కూర్చుండి
కుడిచియేగెడువారు కొంతమంది
బూట్సుకాళులతోన సీట్సుపైదయచేసి
కోరి మిాల్గొనువారుకొంతమంది
అదియిదియేమంచు నన్యజాతులయిండ్లఁ
గూడ మెసపువారు కొంతమంది
గాఁగ సర్వముర్ జగన్నాథమైపోవఁ
జొచ్చెఁ గలిమహత్త్వ మెచ్చియిపుడు
ఇల్లుగాలుపట్ల నెగిరి వాసాల్దూయు
లలిని సంధ్యమాట దలఁపనేల 18

ఆ॥ కడుపుచించికొనినఁ గాళ్లపైఁబడఁగల
దేలదీనిగూర్చి యిపుడుచర్చ
ఎత్తికొన్నదాని నెక్కింపవలె గడ్డ
కనెడినూక్తి చెపుదు నవలికథను 19

తినిది మాకులమే. శాస్త్రములలో వైదిక లార్వాశిసంతతివారని చెప్పఁబడినట్లు వినియున్నాను. ఆంజనేయశాస్త్రి నాకుఁ జెప్పినాఁడు- అట్లేగ్రంథములలోఁ జెప్పఁబడియున్నదో యతఁడు నాకుఁజెప్పలేదు. నాది సుపర్ణసగోత్రము-మాగోత్రములు ఋషుల ద్వారముగవచ్చినవే. మాపూర్వికులు విశ్వావసు తార్క్ష్య సుపర్ణులనువారివలన వచ్చినారు. *మాగోత్రప్రవర చెప్పలేను-సంధ్యావందనమంత్రములు నాకు రావు. నాకుఁ గొన్ని పద్యములు వచ్చును.

తే॥ ♦కేశవాది చతుర్వింశ కృష్ణనామ
ములనె చెప్పంగలేని యీ ముగ్ధసఖుని
వదలి చవిచూపుదును బ్రతివాదికులవు
టొల్లమాలినపండితు నుక్తిసరణి 20

కం॥ *నానార్థరత్నమాలం। దానును నకోర్టులోన దాఖలుచేసెఁ
దాన రథకారశబ్దం। బేనుడివిన నీచజాతినే వివరించెన్ 21

తే॥ ఏమియుపయోగకారియో యెఱుఁగ నేను
తమ కులౌన్నత్యముం దెల్పఁ దన్నిఘంటు
వదియెదొర కేను మునుమున్న యాతనికిని
ప్రథమకబళాన మక్షికాపాతమటుల 22

కం॥ ↓రథకారాహ్వయపూరువ। కథకం బై యుండునట్టి కౌముదినుడికెఁ
రథకారుఁ డొకఁడుదక్కన్ పృథివిసురార్థంబు చెప్ప బేలలుగలరే

♦24 నామములలో నన్నియు నాకుతావు. నాయుపనయనమప్పుడు నరసింగుచంద్రశేఖర య్యయను మాకులపుబ్రాహ్మణుఁడు యాజ్ఞికము చేయించినాఁడు.

క్రాసు-నేను శైవుండను. శైవులందఱు చనిపోయినవారిని పాతి పెట్టుదురు... నందిగామ కాశీపతిశాస్త్రులు......

...1911వ సంవత్సరము 6వ నవంబరు...2వ సాక్షి...నాపేరు వెలవర్తి శ్రీయాంజనేయశాస్త్రి...రథకారశబ్దమునకు రథము చేయువాఁడని యర్థము-ఈగ్రంథము

*నానార్థరత్నమాల-ఇది నిఘంటువు-దీనినందఱును సాధారణముగా నుపయోగించుకొందురు. 246వ పేజీ 118వ శ్లోకము. సిద్ధాంతకౌముది పాణినికృతమగు వ్యాకరణము-దీని 826వ పేజీలో ↓రథకారశబ్దమున కర్థము బ్రాహ్మణుఁడని చెప్పఁబడియున్నది.

---

* నానార్థరత్నమాల 246వ పేజీ

శ్లో॥ రథకార స్తక్షణిస్యాన్మాహిష్యాత్కరణీభవే

సిద్ధాంతకౌముది 826వ పేజి

సంజ్ఞాయాంచ ౬॥౨॥౭౭॥ అణంతేపరే తంతువాయోనామ క్రిమిః- అకృఞఇ త్యేక- ↓రథకారో నామ బ్రాహ్మణః॥

గుంటూరు టవున్ హాయిస్కూలు తెలుఁగుపండితులగు శిష్టా సోమయాశాస్త్రి

కం॥ విశ్వబ్రాహ్మణశబ్దము। విశ్వంబున బ్రాహ్మణులకె వినియోగింత్రం
టీశ్వరముఖజుల్! మీరిఁక। విశ్వబ్రాహ్మణపదంబె పెట్టికొనుండీ 24

తే॥ వైదికుల్ బ్రాహ్మణులు కారు వసుధ ననుచు
కాశిపతి యూరకే చెప్పెఁగాని యితఁడు
♦శాస్త్రములనుండె నట్లనె, చదువుఁడింక
సరవి వైదికులార! తచ్ఛాస్త్రములను 25

ఉ॥ భోగముదంట యూర్వశియు, పుట్టినవాఁడట యవ్వశిష్ఠుఁ డా
భోగిని స్త్రీప్రకారముగఁ బూర్వమునందున *వజ్రసూచిలో

నేను 2వ ప్రతివాది నెఱుఁగుదును. అతఁడు బ్రాహ్మణుఁడు. సామాన్యముగా ↓విశ్వబ్రాహ్మణశబ్దము బ్రాహ్మణుల కుపయోగింతురు. వాదికులము నాకుఁ దెలియదు- వైదికులను నేనెఱుఁగుదును-కొన్ని ♦శాస్త్రములలో వైదికులు బ్రాహ్మణులుకారని వ్రాయఁబడియున్నది-*వజ్రసూచికోపనిషత్తులో వశిష్ఠుఁ డూర్వశికుమారుఁడని చెప్పఁబడియున్నది. ఈయూర్వశి సంకరజాతీయురాలైన భోగస్త్రీ వైదికులందఱికిని వశిష్ఠుని

గారి యభిప్రాయము.

మొత్తమున సంజ్ఞదేలుచుండఁగా ఉత్తరపదము, అణ్ణంతమైనదగుచునుండఁగా మొదటిపదము, ఆద్యుదాత్తస్వరముకలదియగును. పరముగానున్న అణ్ణుకృఞ్ధాతువు మీఁదఁజేసినదికాకుండవలయును. తంతువాయః, అనునదికృఞ్ధాతువుపైఁజేసిన అణ్ణంతము పరముగాఁగలదికాదు గావున ఆద్యుదాత్తమై "సాలెపురుగు" అనుసంజ్ఞార్థకమయ్యెను-రథకారశబ్దముకిక్రియావిశేషనియుక్త బ్రాహ్మణునకు సంజ్ఞయైనను, కృఞ్ధాతువుపైఁజేసిన అణ్ విశిష్టరూపము (కార) పరముగాఁగలదిగాన, ఆద్యుదాత్తముకాదని భావము- సంజ్ఞాయాంచ, అనుసూత్రముచే రథకారశబ్దము వ్యక్తివిశేషమునకు సంజ్ఞయగుచుండఁగా జాతివాచకరథకారశబ్దమని భ్రమించుట యొప్పదు. గోబ్రాహ్మణ ప్రముఖపదములు జాతివాచకములు-ఇవి సంజ్ఞావాచకములంకాపు-కాము-ధేనువు, కృష్ణశర్మ, ఇత్యాదికములు సంజ్ఞలుగనుక, ఇచ్చట రథకారశబ్దము సంజ్ఞయేకాని జాతికాదు. సముదాయములవాచి జాతియగుంగాని సంజ్ఞకాదు-కనుక జాతివాచకరథకారుండ్రు తెలదనుట శోచనీయము.

భాగుగఁ జెప్పఁబడ్డదఁట, వైదికులెల్లరు తద్వశిష్ఠ గో
త్రాగతులై చెలంగిరట, అందునఁగారఁట వారు బ్రాహ్మణుల్
ఆ॥ అవ్వశిష్ఠమౌని యల యూర్వశీపుత్రుఁ
డగుట యట్టులుండ గ్రీనతనిభార్య
చాల హీనజాతిసతి యక్షమాలయుం
చుండెనఁట మనూక్తి ఖండితముగ 27
శా॥ ఏతాదృక్షుసతీపతుల్గనిన వాఁడేకాన తచ్ఛక్తి త
జ్జాతుండైన పరాశరుండు మఱి తజ్జాతుండు వ్యాసుండు తా
మేటిజ్ఞూచిన కాని బ్రాహ్మణులుగా నెన్నంబడంబోరఁట
ఖ్యాతిన్ వారలగోత్రముల్గలుగువారాకంట భూదేవతల్
శా॥ ఏతద్గోత్రజు లొక్క వైదికులెయం చీతండు వాక్రుచ్చె నో
ద్వైతారాధ్యనియోగివైష్ణవముఖుల్! తద్గోత్రముల్ వీడుఁడీ
ప్రీతి స్వీడకయున్న మీరలును ధాత్రి న్బ్రాహ్మణుల్గాకయే
భూతోత్పాటుగ నాచు సంకరులు మీ మానంబు గోల్పోయెదర్
తే॥ బ్రహ్మకొడుకై వశిష్ఠుండు ప్రథమమందు
*చాలకాలమునకు నిమిశాపనిహతి
నూర్వశీదర్శనస్ఖలితోరు మౌని
తేజముపఁజేసి కలశానఁ దిరుగఁబుట్టె 30

రొక్కరియు వశిష్ఠసంతతివారియొక్కరియు గోత్రములైయున్నవి కాఁబట్టి వైదికులు బ్రాహ్మణులుకారని నేను జెప్పుచున్నాను-వశిష్ఠునిభార్య చాలహీనజాతిది. ఈసంగతి మనుస్మృతి 9వ యధ్యాయము 23వ శ్లోకమందున్నది. ఆమెపే రక్షమాల. శక్తి పరా

* మత్స్యపురాణము- గోత్రానువర్ణనము, 201వఅధ్యా- శ్లో॥ వశిష్ఠస్తుమహాతేజా నిమేః పూర్వపురోహితః॥౧॥...తంగత్వా పార్థివశ్రేష్ఠో నిమిర్వచనమబ్రవీత్॥ ౨॥భగవన్! యష్టుమిచ్ఛామి తన్మాం యాజయ మాచిరం। తమువాచమహాతేజా వశిష్ఠః!పార్థివోత్తమం॥౩॥కంచిత్కాలం ప్రతీక్షస్వ తవయజ్ఞైస్సుసత్తమైః। క్రాంతోస్మిరాజన్ వి శ్రమ్య యాజయిష్యామి తేనృప!॥౪॥ఏవముక్తః ప్రత్యువాచ వశిష్ఠంనృపసత్తమః ...సో హం సంభృతసంభారో భవన్మూలముపాగతః॥౧౨॥వచేద్యాజయసేమాంత్వ మన్యంయాస్యామియాజకం। ఏవముక్తస్తదాతేన నిమినా బ్రాహ్మణోత్తమః॥౧౩॥శశాపతంనిమిం

క్రోధాద్విదేహస్త్వంభవిష్యసి...నిమిస్తం ప్రత్యువాచాథ ధర్మకార్యరతస్యమే॥౧౫॥ విఘ్నంకరోషి నాన్యేన యాజనంచ తథేచ్ఛసి। శాపందదాసియస్మాత్త్వం విదేహోథ భవిష్యసి ॥౧౬॥ ఏవముక్తేతుతౌజాతౌ విదేహౌ ద్విజపార్థివౌ... ఏతస్మిన్నేవకాలేతు మిత్రశ్చ వరుణస్తథా॥౨౩॥ బదర్యాశ్రమమాసాద్య తపస్తేపతు రవ్యయం।తపస్యతోస్తయోరేవం కదాచిన్మాధవేఋతౌ ॥౨౪॥...ఊర్వశీతువరారోహా పర్వతీ కుసుమోచ్చయం॥౨౫॥సుసూక్ష్మరక్తవసనా తయోర్దృష్టిపథంగతా। తాందృష్ట్వేందుముఖీంసుభ్రూం నీలనీరజలోచనాం ॥౨౬॥ ఉభౌతు చుక్షుభుర్దేవౌ తద్రూపపరిమోహితౌ।తపస్యతోస్తయోర్వీర్య మస్ఖలచ్చ మృగాసనే॥౨౭॥ స్కన్నం రేతస్తతో దృష్ట్వా శాపభీతౌ పరస్పరం।చక్రతుఃకలశేశుక్రం తోయపూర్ణే మనోరమే॥౨౮॥ తస్మాదృషివరౌజాతౌ తేజసాప్రతిమౌభువి।వశిష్ఠశ్చాప్యగస్త్యశ్చ మిత్రావరుణయో ర్ద్వయోః॥౨౯

దేవీభాగవతము షష్ఠస్కంధము.

క॥ అనఁటతరవర్తనుం డుత్తముఁడిక్ష్వాకుతనుజుండు ధర్మాత్ముఁడు భూరమణశిరోభూషణమన। నిమియనునొకచక్రవర్తి నెగడు నృపాలా॥౩౭౯॥... వ॥ పదంపడి యొక్కయెడ నానృపతివరుండు దీర్ఘకాలంబగు నొకజన్నంబు సేయఁదలంచి...కుల గురుండగు వశిష్ఠుంగాంచి యిట్లనియె ॥౩౮౦॥ తే॥ ఐదువేలవత్సరములయ్యంబనర్థి।గుతిచి జన్నంబొనర్చెదగురువరేణ్య!సకలయజ్ఞసంభారంబుసంగ్రహించి।నాఁడఁజేయింపుమనన్నృపువకతఁడనియె ॥౩౮౧॥ వ॥ అంబామఖంబొనర్ప నుద్యుక్తుండై పాకశాసనుండింతకు మున్న నీవలెనన్నుం బ్రార్థించె నాజన్నంబును బంచశతవర్షాత్మకంబదాని నెఱవేర్చి పిదపనీజన్నంబున కరుదెంచువాఁడ నంతదనుకఁ దాళుమనుడు నిమి యిట్లను ॥౩౮౨॥ కం॥ మునులఁబిలిచితిజన్నం।బ్మునకున్ సంభారమెల్లఁ బూరించితిమా యినకులమునకున్ గురుఁడవు।ననువంచనచేసి యరుగన్యాయమె నీకున్॥ ౩౮౩॥ వ॥ ధన లోభమ్మునం జేసినీవిట్లొనరింపఁ దగదనిమాటిమాటికినివారితుండయ్యు వశిష్ఠుండు గణియింపక సురపతి మఖమ్మునకుంజనియె ॥ ౩౮౪॥ ఉ॥ పిమ్మట వైమనస్యమున వేగ మెలర్ప నిమిప్రభుండు సాత్సమ్మతు గౌతముంగురు పదమ్ముననిల్పితు పారభూధ్రపా।రవ్యమ్మున శేవికిన్ మిగులసమ్మతి గాఁగ మఖంబొనర్చి పే।మమ్మున నెల్లఋత్విజాలమాన్యులఁజేసెన పారదక్షిణన్॥ ౩౮౫ ॥వ॥ ఇంతకుమున్న వశిష్ఠుండింద్రమఖంబు సంపూర్ణంబొనరించి తత్కృత పూజలందనిసి యజ్ఞదీక్షామధ్యమ్మున నిమింగనవచ్చిన నిద్రావశుండై

ఆ॥ కాన వజ్రసూచిఁ గన్పట్టు నూర్వశి శబ్దనిష్ఠమైన సప్తమికిని
అరసి చూడ నర్థ మధికరణత్వంబు కాదు పండితప్రకాండులార! ॥
క॥ సతిస ప్తమి చేసిన "దాత్సతియటనుండంగ" ననుచు స్పష్టార్థంబై
ఇతరప్రమాణములతో । వ్యతిరేకింపక కుదిరెడి నంతయు సరిగన్ ॥ 32

దర్శనంబొసంగ నాయె! దానం గోపించి వశిష్ఠుండు ॥౩౫౬॥ చం॥ కులగురు సంధ్యజేంచి మదిఁ గొంకక పేళ్లకు నిక్ వరించినా। యలఘుపదమ్ము నన్ని లిపి యాగ మొనర్చుచు నంతఁ బోకయి। వ్యలనినుఁ జూడ రాఁగనిటు వంచనఁ జేసితి నీదు దేహమిా। యిలఁబడెడిన్ విదేహగతి నిప్పుడ చెందుము శాపమిచ్చితిన్ ॥ ౩౫౭ ॥ వ॥ అనునమ్మౌని వచనమ్ములకుఁ దలఁకి భృత్యులు నృపుని లేపిన నతండు నుజను దెంచి శాపంబిచ్చుటయె తెలింగినవాఁడు గావున గురు నిట్లను ॥ ౩౫౮॥ ... క౦॥ నీదోసము నాయందా। పాదించి శపించి తింత పాపపుఁ గోపం। బూదిన నీ దేహమును ను। నాదశ యఘుటిల్లు నిదియ న్యాయమ్ముగుటన్ ॥ ౩౬౦॥ వ॥ ఇట్లిరువురును బరస్పర శాపోపహతులై రి పదంపడి వసిష్ఠుండు ......వరుణాలయమ్ము నకరిగి దేహత్యాగంబొనరించి జీవాంశమ్మున మిత్రావరుణుల యొందుఁ బ్రవేశించె నంత గొండొక కాలమ్మునకు ॥౩౬౪॥ శం॥ అచ్చటికిని గొఫూర్వ శీ యచ్చపలాక్షిఁ గనివారలతికాముకులై యచ్చరకిట్లని రెంతయు బొచ్చెముననుఁ గానికూర్మి బొసఁగి యొసంగన్ ॥౩౬౫॥ చం। చెలి! నినుఁ జూచి మామనము చిక్కనుజిక్కరవింటి జోదు కో। ల్తలకుఁ దలంకు మాన్చి దయ దాపఁక యిచ్చకువచ్చినట్లు మా। ములమముఁ గూడి కేళికలఁ జొక్కకుమా వుడు వారియందు నిశ్చలమతియై యొసంగె నటఁ జాబిలిలోచన కూర్మి పెంపునన్ ॥౩౬౬। మత్తకోకిల॥। నారి తేజము కుంభమం దు నవారణన్ బడె నంతలో। జారుదేహులు మానులిర్వురు పుంభవించిరి దాన న వ్వారిలోఁ బ్రథముం డగస్తి ప్రభావశాలి వసిష్ఠుఁడున్। ధారుణీశ! ద్వితీయుఁ డెంతయు దైవపాక మెఱుంగుమీ ॥౩౬౭॥

భాగవతము-నవమస్కంధము-13వయధ్యాయము

శ్లో॥ నిమి రిక్ష్వాకుతనయో వశిష్ఠ మవృతర్త్విజం। ఆరభ్యసత్రం సోప్యాహశక్రే ణ ప్రాగ్వృతోస్మిభో ॥౧॥ తం నిర్వర్త్యాగ మిష్యామి తావన్మాం ప్రతిపాలయ। తూష్ణీమాసీ ద్గృహపతిస్సోపీంద్రస్యాకరోన్మఖం ॥౨॥ నిమిశ్చలమిదం విద్వాన్ స త్రమారభ తాత్మవాన్ ఋత్విగ్భిరపరైస్తావ న్నాగమద్యావతా గురుః ॥౩॥ శిష్యవ్యతిక్రమం వీక్ష్య నిర్వర్త్య గురు రాగతః అశపత్పతతాం దేహో నిమేః పండితమానినః ॥౪॥ నిమిః ప్రతిదదౌ శాపం గురవే

ఆ॥ వజ్రసూచినుండు వాక్యంబు మాదిరి। నుండె భాగవతపు టుక్తి గూడ
ఎట్లు వ్రాసినారొ యిం తక్షించుఁ డొకమాఱు। దానికర్థమచటఁ దద్జ్ఞజనులు
చ॥ గ్రీమనువు వసిష్ఠసంగతిని మాన్యతనొందెను నక్షమాలయం
చనియెను గాని హీనయగు నామెను గూడి యశుద్ధుఁ డయ్యె నా
యనయని పల్కియుండఁ, డదియర్థము గామినొ నైమె దురూహనో
మన కమసాలి పండితుఁడు మాటికి వాదములాడఁ జొచ్చెరున్ ॥34
చ॥ ఇతఁ డనురీతి హీనతమ యే యగుఁ గాక తదక్షమాల, యా
యతివకుఁ గాదు శక్తి యుదయంబు యుంట, యతండరుంధతీ
సుతుఁ డనుచుం బురాణములఁ జూపకు, నామె యిామె యంచు నే
కృతియు వచించియుండ, దిఁక నెవ్విధి సంకరుఁ డాతఁ డయ్యెడిన్ । 35
చ॥ ఒదవును గాక యవ్విధి న యూర్వశియందు వసిష్ఠుజన్మ, మ
య్యదియు ద్వితీయమయ్యెడిని, నంతకుమున్ ప్రథమంపుజన్మమం
దుదయము నొందె శక్తి యన నొప్పదె, యంబుల శిద్ధియే నియున్
గుదిరెడిచో విరోధ మదికూడ వచింతురు గాక తక్షకుల్ ॥ 36
తే॥ అపుడు విప్రుఁ డొకఁడు శక్తి యతనిపుత్రుఁ
డౌ పరాశరుఁ డాతనియాత్మజుండు

ధర్మవర్తినే॥ తవాపిపతతాం దేహో లోభా ద్ధర్మమజానతః ॥౫॥ ఇత్యుత్ససర్జస్వం దేహం నిమి రధ్యాత్మకోవిదః। మిత్రావరుణయోర్జజ్ఞే హ్యుర్వశ్యాం ప్రపితామహః ॥౬॥

శ్రీధరీయవ్యాఖ్య

ఇతీతి॥ ఊర్వశీదర్శనాత్ స్కన్నం రేతస్తాభ్యాం కుంభే నిషిక్తం, తస్మా త్ప్రపితామహో వసిష్ఠః జజ్ఞేతదా హ మిత్రావరుణయోరితి...

శ్రీమనుస్మృతి 9వయధ్యాయము

శ్లో॥ అక్షమాలా వశిష్ఠేన సంయుక్తాధమయోనిజా। సారంగీ మందపాలేన జగామాభ్యర్హణీయతాం ॥ ౨౩॥

తా॥ వసిష్ఠపరిణీతయై నికృష్టయోనిజాతయగు నక్షమాలాఖ్యయు మందపాలుడను ఋషిచే గూడుకొని చటకయు పూజ్యతనుబొందిరి.

మత్స్యపురాణము 201వఅధ్యాయము

శ్లో॥ వసిష్ఠస్తాపయేమేధ...అరుంధతీం వరారోహాంతస్యాం శక్తిమజీజనత్ ॥30॥

వ్యాసుఁడును, గాన వారలయన్వయజు లిఁ
కేల విప్రులుగారఁట యెంచఁగవలె 37

తే॥ అరయ వాసిష్ఠగోత్రముల్ ధర *నియోగి
శైవ వైష్ణవ మధ్వాది సకలమహిసు
రులకునుండెఁ బ్రకృతంబు రూఢముగను
వైదికుల కొక్కరికె యంచు వదర నేల 38

చం॥ మఱియును నూర్వశీరమణి మాన్యయె దైవతకాంత యాటచే
సురలకు జాతిభేదములు చూపడ నెచ్చట నేని, యూర్వశీ
దరగఁ వేశ్యయైన మఱి తక్కిన యా పురుహూతముఖ్యు లె
వ్వరొ వచియింపఁగాఁగలమె వాస్తవమున్మన మెంచిచూచినన్ 39

కం॥ లేవు జరామరణంబులు। §లేవీ వర్ణాశ్రమములు లే వీఁక నెన్నఁగా
కావునఁ బావనతములౌ। దేవతలకు వంక లెన్నఁ దేలునె మనకున్

---

*ఆంధ్రకవులచరిత్రము- 2వ భాగము 108వ పేజీ

శా॥ శ్రీలన్మించి సమస్తధీకలనచేఁ జెన్నొందు నార్వేలవం
శాలంకారకవుల్ వశిష్ఠమునిగోత్రుల్ బుధుల్ దీనర
క్షాశీలం బొగడొంది,రందు వెలసెన్ సన్మాని భావప్ప ది
గ్జాలోద్వేలవిశాలకీర్తుల సుధీసందోహమందారమై

180 పేజీ- రాజలింగకవి

ఈకవి శైవుఁడగుట స్పష్టమగుచున్నది- ఇతఁడు వశిష్ఠగోత్రుఁడు...

3వ భాగము 147వ పేజీ.

గణపవరపు వేంకటకవి—ఇతఁడు...నియోగిబ్రాహ్మణుఁడు...వశిష్ఠగోత్రుఁడు

204వ పేజీ- కానాలనరసింహకవి

ఈతడు...నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు వాశిష్ఠగోత్రుఁడు,

§భగవద్గీత - చతుర్థాధ్యాయము.

శ్లో॥ క్షిప్రంహిమానుషేలోకే సిద్ధిర్భవతి కర్మజా॥ ॥౧౨॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మవిభాగశః...

శం॥ భా॥ హి యస్మాత్ మానుషేలోకే. మనుష్యలోకే... వర్ణాశ్రమాది కర్మాధికారఇతి విశేషః తేషాం వర్ణాశ్రమాద్యధికారిణాం. కర్మిణాం ఫలసిద్ధిః క్షిప్రం

కం॥ పతినియమము లేకుండిన
యతివలగుట వేశ్యలనుదు రంతియె కానీ
క్షితిఁగల వేశ్యలవలెఁ ద
త్సతులను హీనలని చెప్పఁజాలరు విబుధుల్ 41

కం॥ వేశ్యాసంభోగంబును। గాశ్యపిఁ గలుషప్రదంబుగాఁ జూచుజనం
బీశ్యంక్షిగొల్చి యాస్వ। ర్వేశ్యాసంభోగమునకు వెడలదె దివికిన్

కం॥ ఉర్విన్వేశ్యాజనముల। పేర్విని నన్గూరమేగు పెదపెద్దలు తార్
సర్వక్రతువు లొనర్చియు। నూర్వశ్యాద్యప్సరసల నొందఁదనరే 43

కం॥*నారాయణుఁడనుఋషివరు। నూరువునంజననమందె నూర్వశి, తాద్వ
క్కన్యారవరాత్మజదాసఁగుల నేరంగం గలదె శక్తి యెవ్వారలకున్ 44

క॥ సర్వంసహా వేశ్యారతి
గుర్వఘముం గతఁలకును గూర్చుచునుండున్
స్వర్వేశ్య పుణ్యకార్యపు
నిర్వాహము లేక దొరక నేరదు సరిగన్॥ 45

క॥ దేవరహస్యములవి మన
మేవిధిగం జెప్ప లేము హేయములనుచున్
గావున దుర్వాదంబులఁ
బోవిడుచుచు సత్పథంబుఁ బూనుఁడు కుమతుల్ 46

భవతి,కర్మజా కర్మణా జాతా ॥౧౨॥ మానుషఏవలోకే వర్ణాశ్రమాదికర్మాధికారో నాన్యేషులోకేష్వితినియమః కింనిమిత్తఇతి...చాతుర్వర్ణ్యమితి" చత్వారఏవవర్ణాశ్చాతుర్వర్ణ్యం మయేశ్వరేణ సృష్టముత్పాదితం, గుణకర్మవిభాగశః గుణవిభాగశః కర్మవిభాగశశ్చ... తచ్చేదం చాతుర్వర్ణ్యం నాన్యేషులోకేషు- అతోమానుషేలోక ఇతి విశేషణం......

భాగవతము-ద్వితీయస్కంధము

కం॥ *నారాయణుఁ డప్పుడుదన। యూరువు వెసఁజీర నందు నుదయించెను బెం
పారంగ నూర్వశీముఖ। నారీజనకోటి దివిజనారులు మెచ్చన్॥ 181

కం॥ ఊరువులందుజనించిన। కారణమున నూర్వశియని ఘనతకు నెక్కెన్
బోరల రూపవిలాసవి। హారములకు నోడిరంత నమరీజనముల్॥ 182

సీ॥ మొదట ♦ బ్రహ్మప్రాణమునఁబుట్టి § బ్రహ్మర్షి
వర్యుఁడై జగమున వన్నెకెక్కి
కాలాంతరమునఁదా ఘటమునం బ్రభవించి
* యిక్ష్వాకు కులగురుండే యయి మాన
విష్ణ్వవతారమై వెలసిన శ్రీరాము
బహుశాస్త్రవనములకుఁ జాత్రుఁడయ్యె
¶ బ్రహ్మదులీలేని బ్రహ్మర్షిపట్టాను
గృపను విశ్వామిత్రఋషి. కొసంగె॥

భాగవతము -తృతీయస్కంధము.

సీ॥ ♦ అరవిందసంభవు నంగుష్ఠమునదక్షుఁ డూరువుగలనను నారదుండు
నాభిఁ బులహుఁడు గర్ణములఁ బులస్త్యుఁడు త్వక్కున భృగువు హస్తమునఁ గ్రతువు
నాస్యంబువలన నయ్యంగిరసుఁడు ప్రాణమున వశిష్ఠుఁడు మనమున మరీచి
గన్నుల నత్రియుఁ గాఁ బుత్రదశకంబు గలిగిరి,

§ భాస్కరరామాయణము-బాలకాండము.

వ॥ ...వశిష్ఠమునివరుండు బ్రహ్మతేజోమూర్తి వెలుఁగు నపుడు శరధి విశ్వామిత్రుండు బ్రహ్మాస్త్రంబుసంధించి...

కం॥ బ్రహ్మాదులు మదిఁబొగడఁగ। బ్రహ్మాండము విస్ఫులింగపంక్తులనిగుడన్
బ్రహ్మర్షి వరునిమీఁదను బ్రహ్మాస్త్రముమంటలెగయ బలువడి నేసెన్

మ॥ అటులేయంగఁ జటచ్చటప్రకటఘోషాభీలకీలచ్ఛటా
స్ఫుటధూమావళుల విస్ఫులింగచయవిస్ఫూర్తుల్వెలుంగన్ విశం
కటవేగంబున బ్రహ్మదండమును వీఁకం దాటిరాఁ బట్టి యు
ద్భటరోషంబునఁజేర్చిమింగె ముని యా బ్రహ్మాస్త్రమున్ వీఁకఁడై॥

కం॥ * మాకులగురుఁడువసిష్ఠుఁడు। గైకొనికావింప నెల్లకార్యంబులకున్
మాకుంగలవాఁ డనవుడుఁ। గాకుత్స్థునిమాటకలలెఁగౌశికుఁ కెలమిన్॥

వ॥ అప్పుడు జనకుంజూచి దశరథు నన్వయక్రమంబు వసిష్ఠుండు చెప్పునిట్లను ?

కం॥ ¶। సురలునుగంధర్వులు మునివరులుం బరమేష్ఠికడకు వాంఛంజని యా
సరసిజసంభవునకు నా। దరమునఁబ్రణమిల్లి యాపితామహుతోడన్

శా॥ బ్రహ్మంబైనతపంబు కౌశికుఁ డొనర్పంజొచ్చె, నమ్మానికిన్ బ్రహ్మర్షిత్వముస్సైన

గీ॥ నిజతపోదీప్తి నెదియేని నిర్వహింప
శక్తుఁడై బ్రాహ్మ్యమాహాత్మ్యసరణిఁజూపె
అట్టి లోకాతిగప్రభావాఢ్యుఁడౌ వ
శిష్ఠునిం దోషియంటి విసీ కలాద! 47

సీ॥ వర్ణాశ్రమాచారవర్తనల్ దిగఁద్రావు
కలి యుగాధీశుఁడై క్రాలనయ్యె
ధర్మసూక్ష్మంబును దగ గ్రహింపఁగలేని
ధీరులు ధర్మాధికారులైరి
పాశ్చాత్యనృపవేష భాషావలంబులై
వర్తించువా దేశవాసులైరి
స్వకులాభిమానమ్ము చాలినంతగలేక
వెనుకంజవేయువా ర్విప్రులైరి॥

గీ॥ కాన నేమన్న సాఁగెడికాలమయ్యె
స్వర్ణకృ చ్చర్మకృన్ముఖ్య జనులకెల్ల
ఏల సంకరులనకుందు రింకవారు
బ్రాహ్మణులమనిమిడికెడి వైదికులను 48

తే॥ బ్రాహ్మ్యమన్నను దలనొప్పి బ్రాహ్మణులకు
నొందఁజూచుచునున్న వా రొరులుదాని

బ్రహ్మపదమైన స్వేగ నీవుండినన్ బ్రహ్మాండంబులు తత్తపోగ్నిశిఖలన్ భస్మంబు
లౌ నావుడువ్బ్రహ్మణ్యుండగు బ్రహ్మ సంయమినిలింప స్తోమముల్గొల్వఁగన్

మ॥ చనుదెంచి భవత్తపోమహిమ విశ్వామిత్ర ! బ్రహ్మర్షివై తనిశంబుం దపమింక నేల
యున బ్రహ్మంజూచి బ్రహ్మాత్మజుండును బ్రహ్మర్షియు నైన పుణ్యుఁడు వసిష్ఠుం
డిచ్ఛ నిక్కంబుగానను బ్రహ్మర్షిపదుండవైతనక నే నమ్మన్ జగద్రక్షకా!

మ॥ అనుడున్ బ్రహ్మయు సర్వదేవతలుఁ గామ్యంబొంద రప్పింపఁ జయ్యన నేతెంచి
తపోమహత్త్వము నవంధ్యబొంద బ్రహర్షివై తనుమానింపకు మన్నఁ గౌశికుఁడు
నెయ్యంబొప్ప భక్తిన్ వసిష్ఠునిబూజించెఁ బ్రియంబుతోఁజనిరి తోష్టోవంత
ర్యామితారకుల్

బ్రాహ్మణుండయిపుట్టుటే ప్రథమకష్ట
మందు వైదికుఁడై పుట్టుటధమమిపుడు 49

ఆ॥ ♦ హారితుఁ డంబరీషుఁ డా యౌవనాశ్వుండు
క్షత్రియాన్వవాయజాతులంట
హారితగోత్రమంద యావిర్భవించుట
వలనఁగానఁ టేను బ్రాహ్మణుండ

తే॥ అవనియం దుండెదరుగాక యంబరీష
యౌవనాశ్వాదు లా క్షత్రియాన్వయముల
బ్రాహ్మణులలోన నాపేర్లఁబరఁగువార
లెందుకనియుండఁగూడదో యిద్ది చెపుఁడు 51

ఆ॥ § హారితగోత్రమునకు నాంగిరసుండెయాఁ
బ్రథమఋషియతండు బ్రాహ్మణుండు
ఒక్కగోత్రమునకు నుభయకులస్థులు
నెట్లుప్రవరులౌదు రిదియుఁజెపుఁడు 52

ఆ॥ హారితాంబరీష యౌవనాశ్వాదులకరయ నాదిపురుషుఁడాంగిరసుఁడు
క్షేత్ర మొక్క వేళ క్షాత్రంబ యైనను బ్రహ్మఋషులె వారుపరిగణింప 53

క॥*క్షత్రస్త్రీగర్భజులౌపుత్రులె పెక్కండ్రు ఋషులుపూర్వయుగములఁ

కర వ్యాస, ♦ అంబరీష యౌవనాశ్వులు బ్రాహ్మణులనుఁబుట్టలేదు- వైదికులగోత్రముల
ఋషులసంతతిలోనుంచి వచ్చినవికాఁబట్టి యెంతమాత్రము బ్రాహ్మణులుకారు.

§ ఆశ్వలాయనశ్రౌతసూత్రే,ఉత్తరషట్కే షష్ఠాధ్యాయే, ఏకాదశీకండికా,
హారితకుత్స పింగ శంఖ దర్భ హైమ గవా నాం.ఆంగిరసాంబరీషయౌవనాశ్వేతి'।
నిర్ణయసింధౌ గోత్రప్రవరనిర్ణయః 287వ పేజీ
అథ కేవలాంగిరసః- హారితానాం ఆంగిర సాంబరీష యౌవనాశ్వేతి,

* భాగవతము - నవమస్కంధము.

వ॥ విను మయ్యంబరీషునకు విరూపుండును కేతుమంతుండును శంభుండును ననువారు ముగ్గురుకొడుకులందుఁ గేతుమంతుండును శంభుండును ననువారు హరింగూర్చి తపంబుసేయువారై వనంబునకుంజనిరి. విరూపునికిఁ బృషదశ్వుండును బృషదశ్వునకు రథీతరుండును గలిగి రమ్మహాత్మునికి సంతతిలేకున్న నంగిరసుఁడను మునీంద్రుం డతనిభార్యయందు బ్రహ్మతేజోనిధులయిన కొడుకులంగలిగించె వారలు

క్షత్రబ్రాహ్మణులవుదే। మాత్రముభిద లేకయున్న మాటనిజంబౌ॥

తే॥ * జహ్నుమునివంశమందెటా జననమంది
గాధి రాజర్షిభావంబు గాంచినాఁడు
కలిగి యాగాధితనుజాతిగర్భమందె
అల్లజమదగ్ని బ్రహ్మర్షియైనవాఁడు॥ 55

ఆ॥ † అట్టిగాధితనయుఁడయ్యె విశ్వామిత్రుఁ
డయ్యె బ్రహ్మఋషిగ నహహా!వినుఁడు
మునివచఃప్రభావ మొగిని బ్రాహ్మణుఁ జేసె
వీతహవ్యనామ భూతలేశు॥ 56

తే॥ సూర్యచంద్రాన్వయులెకద చూచుకొనినఁ
బుడమి క్షత్రియు లందఱుం బూర్వమందు

ఆపస్తంబ శ్రౌతసూత్రము ౨౪౦ పుటలో రథకారుఁడు వర్షాకాలమున దాధాన ము చేయువలసినట్టు చెప్పఁబడియున్నది. హారితఋషి క్షత్రియకులస్థుఁడు. వాదిది హారితసగోత్రము. హారితుఁడు క్షత్రియుఁడన్న సంగతి యేగ్రంథములోనున్నది చెప్పఁజాలను.

రథీతరగోత్రులు నాంగిరసులను బ్రాహ్మణులునై యితరులందుముఖ్యులయి ప్రవర్తిల్లి రని చెప్పి శుకుండిట్లనియె, 54

* భారతము, అనుశాసనిక పర్వము.

సీ॥ జాహ్నవీదేవికి జనకుఁడై వెలసిన జహ్నునికులమున సంభవించె
గాధినాఁ బ్రకటభూకాంతుఁ, డాతనిపుత్రియగుసత్యవతి దన కాలిగాఁగ
నిమ్మనియర్థించె నమ్మహీశ్వరు ఋచికుండనుముని భృగుకులవరేణ్యుఁడు

......గీ॥ గాధి యమ్మునిపుత్రు శీఘ్రమునఁ బెండ్లిచేసి...... వ॥ సత్యవతీపుత్రపౌత్రులైన జమదగ్నిపరశురాములు ....

† వ॥ ......గాధిభార్యకుజనియించి విశ్వామిత్రుండు, కం॥ నరనాథుండై యుండియు ......సద్బ్రాహ్మణతాస్ఫురణంబుఁబడసె,......గీ॥ వీతహవ్యుఁడును మహాతపస్సందీప్తుఁ। డైన యమ్మునీంద్రు నప్రతర్క్యభంగిభాషణముల బ్రాహ్మణుండై కృత్స్న।మదసమాఖ్యుఁ గాంచె మహితయశుని॥ వ॥ తత్పుత్రపౌత్రక్రమంబున......మహాద్విజులుజన్మించి రిట్లు విద్యామాత్రకశ్రేణివంతంబగు మునివంశంబునకు మూలంబై యవ్వీతహవ్యుండు భవ్యకీర్తివడసె॥ ......

* ఎవ్వరానూర్యచంద్రము లెంచిచూడ
కశ్యపాత్రిమునీశ్వరుల్ గన్నసుతులె॥ 57

ఆ॥ బ్రహ్మబీజమునకుఁ బ్రభవించికొందఱు
నురుతపోమహాత్తునుండి కొంద
ఱట్లు పలుదెఱఁగుల నైరి బ్రాహ్మణులుగాఁ
బూర్వమందుఋషులు భూతలమున॥ 58

కం॥ † పుట్టిరి తిర్యగ్యోనుల
పుట్టి రయోనులనుగూడ, పుట్టుకతోనే
దిట్టలయి కొట్టిరఘముల
నిట్టివియని చెప్పఁగలమె ఋషిచరితంబుల్॥ 59

ఉ॥ కాన యుగాంతరీయమగు గాథకుదింపినఁ దేలది ప్రజ్ఞా
జ్ఞానసగోచరంబది, యమానుషమైనమహాత్తుకల్మి నా
రున్నానులుగాఁగమాఱుటకు మంచిపథంబొకటుండెనప్పు, త
ద్దీప్తిథివంశజుల్ ధరణిదేవులుగారన నోరెటాడెడిన్॥ 60

తే॥ ‡ అంగిరోగోత్రజాతుల నాగమంబె
బ్రాహ్మణీప్రజలోపలంబరి గణించె
కేవలాంగిరసులమైన మావిభూతి
కెవ్వరేమేని మొఱఁగనిం డేమిలోటు॥ 61

* భాగవతము నవమస్కంధము.

సీ॥ ఆకశ్యపునికి దక్షాత్మజ యదితికిఁ గొమరుఁడై చీఁకటిగొంగవాఁడమె
......సీ॥ ...అత్రి కడగంటిమాడ్కులఁ గలువలఱేఁగడేఁడుదయించి...

† అష్టోత్తరశతోపనిషత్తులు 3వ౦రా వపేజి.

......ఋష్యశృంగో మృగ్యాః, కౌశికః కుశాత్, జాంబుకో జంబుకాత్ వాల్మీకో వల్మీకాత్, ...శశపృష్ఠాద్గౌతమః......

‡ కృష్ణయజుర్బ్రాహ్మణము 10వపుట

శ్రు॥ భృగూణాంత్వాంగిరసాంవ్రత ప్రతే। వతేనాదధామీతి భృగ్వంగిరసా మాద ధ్యాత్, ఆదిత్యానాంత్వా దేవానాం వ్రతపతే! వ్రతేనాదధామి త్యనాస్యా

ఆ॥ హరితగోత్రమందు నావిర్భవంబాది। యుర్వి నేనయొకఁడ నుండలేదు
అగుదు నేనుగూడనందఱితోపాటు। బ్రాహ్మణుఁడనో లేకపంచముఁడనో॥

కం॥ * సాగనసనాతనాదులు మానులటంచనెడిసూక్తి మాకిష్టమెయూ
మానము లేదెటఁ దత్సం। తానము వీరలదియనుచుఁ దథ్యముగాఁగన్।

* సానగ సనాతన నాహభూన ప్రత్న సుపర్ణులను రిగురు ఋషులు-ప్రతివాదులజాతికిఁ బూర్వికులు-వీరు బ్రాహ్మణులు-మాగోత్రఋషులందఱును వీరిసాంప్రదాయము. ఈరిగురు పంచముఖబ్రహ్మ రిముఖములనుండి పుట్టినారు. ఈసంగతి నాగరఖండము 114వపుటలోనున్నది. ఈనాగరఖండము స్కాందపురాణములో నొకభాగము. దీని 88వపుటలో సానగుఁడు మనువని చెప్పఁబడియున్నది. (కోర్టువారి రిమార్కు-) (ఈపుస్తకము తాటియాకులదైనందున నాక్షేపించుచున్నారు. నాగరఖండము స్కాందములో నొకభాగమని యుభయవాదులు నొప్పుకొన్నందున నిజమైననాగరఖండము నిప్పుడుదాఖల్ చేసినపుస్తకము నొక్కటేయని రుజువుచేయువరకుమీద నొప్పుకొనుచున్నారు)

బ్రాహ్మణీనాం ప్రజానాం,

వి॥భా॥ ......హేవ్రతపతే! కర్మస్వామిన్! అగ్నే భృగూణా మంగిరసాంచ సంబంధినాం వ్రతేన కర్మవిశేషేణ నిమిత్తభూతేన త్వామాదధా మీహాయతనేస్థాపయామీతి మంత్రార్థః ......గోత్రాంతరగతానాంబ్రాహ్మణానా మాదిత్యా ఏవ దేవతాః......

నాగరఖండము

శ్లో॥ * మనుః పూర్వముఖోద్భూతం మనో యామ్యముఖోద్భవం।
పశ్చిమాదుద్భవంత్వష్టా శిల్పికా శ్చోత్తరాననే॥
ఊర్ధ్వంచ తతః సంభూతంపంచగర్భమునీశ్వరం।
పరశివేవిశ్వకర్మా పుత్రస్తైవమీశ్వరం॥
తద్విదామహాసామానా కుమార్యవిశ్వకర్మణః।
మను ర్మయశ్చ త్వష్టాచ శిల్పీ త్వష్టా తథైవచ॥

శ్లో॥ ఏతేషాంగోత్రమావక్షే శృణుషణ్ముఖ! తత్వతః।
మనూ సానగగోత్రస్య మయా స్సనాతనగోత్రకం।
త్వష్టా భువనసగోత్రస్య శిల్పి ప్రత్నసగోత్రజౌ।
తక్షా స్సుపర్ణసగోత్రస్తు పంచగోత్ర ప్రకీర్తితః॥

క॥ తాఘువుడు బ్రాహ్మణులుగాఁ
బ్రేమించిరో యవుడుకూడి పెట్టుకొనినవో
నీమానులగోత్రంబులు
భూమీసురగోత్రయుతులై పూర్వము వీరల్॥ 64

శా॥ ఆధానాంతముకర్మమున్నయటులా యామ్నాయరాజంబునన్
బోధింపంబడియుండెఁగానఁ దొలుతన్ భూదేవులాత్మీయగో
త్రాధానంబొనరించివీరలకుఁ దా మార్త్విజ్యముల్సేయఁగన్
మేధాయుక్తిమెలంగఁజొచ్చిరిలపై మిన్నాగులకింతయున్॥ 65

తే॥ ఆశ్వలాయన బోధాయనాదిసూక్త
ప్రవరఖండంబులందొక్క బ్రాహ్మణులను
గూర్చియే చెప్పఁబడియుండె గోత్రములు,త
దితరగోత్రంబు లట వివరింపఁబడవు 66

క॥ * కాని పురోహితగోత్రాల్
పూనందగు క్షత్రవైశ్యపూరుషులనుచున్
గానంగఁబడెడిఁ దత్త
న్మానీశప్రోక్తములగు మతగ్రంథములన్ 67

ఆ॥ అగువశిష్ఠగోత్రుఁ డల్ల శ్రీరాముండు
ధౌమ్యగోత్రుఁడగును ధర్మరాజు
గౌతమర్షి గోత్రకలితుండు జనకుండు
గర్గగోత్రుఁడరయఁ గంసహరుఁడు 68

ఉ॥ వర్తిలుచుండె నీక్రమమె వైశ్యులకున్ మును, పెందువల్లనో
వర్తనమందుఁ బ్రస్తుతము వారలకుం గనుపట్టదద్ది, యే
యార్తికొ పాలుపడ్డయవు డద్దియు వైదికకర్మమట్టులన్
బూర్తిగ మాఱియుండెనన బోలెడి యోజన చేసిచూడఁగన్ 69

---

* నిర్ణయసింధువు తృతీయపరిచ్ఛేదము గోత్రప్రవరనిర్ణయము
క్షత్రియవైశ్యయోస్తు పురోహితగోత్రప్రవరా వేదేతి. సర్వసిద్ధాంత.

ఉ॥ క్షత్రియవైశ్యజాతులకుఁ జక్కవిధించిరి భూమిదేవతా
గోత్రము లార్యు లట్టుమును, కొంచెపుజాతియటంచు నాత్మ నే
మాత్రము లెక్కలేకొ యెటొ మానిరి వీరికిఁ జెప్ప నేదియున్
ధాత్రి నసంత రార్యతతి తక్కమమేకొనె వీరిపట్లనున్ 70

తే॥ బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్రవర్ణజనులు
కద క్రమాభ్యర్చనీయులుగాఁగనుందు
వారితరువాతసంకరుల్, వారిపిదప
వరుస సంకీర్ణసంకరవర్ణజనులు 71

తే॥ ఉండెసంకరవర్ణంబు లుర్విమీఁద
నెన్నియో, వానిప్రస్తావమేలయిపుడు
మన కలాదులవర్ణంబుమాత్ర మరయ
సత్యముగ నగుసంకీర్ణసంకరంబు 72

శా॥ తాంబూలాదికమిచ్చుపట్లసభలం దత్ఫక్కిగైకొంచు లో
కంబాదిన్ ద్విజుఁగౌరవించుచును నిక్కర్మారు నంత్యుంగఁజే
యం బుట్టెం గలహంబు, లప్డు ద్విజులే యాథార్థ్యనిర్ణాయకుల్
గం జేరీర్ష్యజనించెవీరలకు వీఁకన్ బ్రాహ్మణశ్రేణిపై॥ 73

తే॥ అటులనీర్ష్యజనించుట నందుమీఁద
విశ్వకర్మకుఁ దమకును వెలయునట్టి
శిల్పసామ్యంబుగైకొని క్షితిని విశ్వ
కర్మకులజులమని చెప్పఁగాఁగడఁగుచు 74

తే॥ భువిఁ బ్రచారములోనున్న పూర్వధర్మ
ములకు వ్యతిరేకముగ నేమొ మొదలువెట్టి
జగడముల్ పెంపుచేసిరి సక్రమముగ
బ్రాహ్మణాదులతోడ నీ బత్తులకట॥ 75

సీ॥ విశ్వసృష్టిస్థితివిలయకృత్తగు పరా
త్పరుఁడు మా విశ్వకర్మయెయటంచు

ఆవిశ్వకర్మాఖ్యుఁడౌ విరాట్పురుషుండు
వదనపంచకమున వరలుననుచు
మనుమయత్వష్ట్రాది ఘనులు తన్ముఖపంచ
కమునుండి యుత్పత్తిగాంచిరనుచు
సానగాద్యభిధానులైన మునీంద్రులు
మనుమయత్వష్ట్రాదిఘనులెయనుచు
వారె గోత్రర్షులైమాకు మీఱిరనుచు
అందువలనను మేము బ్రాహ్మణులమనుచు
వివదమానులుతామయి వేగఁ దప్పు
తడకలల్లిరి యెన్నియో కడకువారు॥ 76

తే॥ అట్టితడకలలోనిదే యరసిచూడ
వీరినాగరఖండ మోవిజ్ఞులార!
కల్లగానట్టినాగరఖండమిపుడు
వేఱ నాగరలిపి నచ్చువేయఁబడియె॥ 77

శా॥ దానన్ వీరలుచూపుశ్లోక మొకటేన్ దైవాఱ దాగ్రంథమే
మానంబయ్యెడిఁగాని తప్పుతడకల్ మానంబుగా నెంతయున్
నేనెప్డేనియుఁ దెన్నుఁజేసి మృదువాణిం దత్పురాణస్థితా
ఖ్యానంబుం బ్రకటింతు వీరినుడువుల్ కల్లగ నెంచన్ జనుల్॥ 78

శా॥ * లోపంబేర్పడివృత్తియందు రథముల్యానత్నంబుగం జేయు నా
బాపల్ మున్నగుమూఁడుజాతులజనుల్ వర్షర్తులం జేయనౌఁ
బాపారణ్యకుశారవహాచుమిగులన్ భాసిల్లునాధానముం
చాపస్తంబుఁడుచెప్పియుంటనిజమే యా శ్రౌతసూత్రంబులన్॥ 79

* ఆపస్తంబశ్రౌతసూత్రము 240వపుటలో మొదటిమూఁడుకులములలో రథముచేయువారియాధానమునకు మతిరొకలకుమని చెప్పఁబడియున్నది.

* ఆపస్తంబశ్రౌతసూత్రము, అష్టమపటలము.

సూ॥ వసంతో బ్రాహ్మణస్య......వర్షారథకారస్య,

తే॥ వసుధ సంకీర్ణసంకరవర్ణజాతు
లైనరథకారజనుల కాధానమును
నేని యధికారమొసఁగుట కిష్టపడక
యమ్మునీశుండు వాక్రుచ్చె నవ్విధమున॥ 80

కం॥ సంకీర్ణసంకరంబగుపంకపురథకారకులమె వర్షర్తులలో
సంకల్పింపందగు నిశ్శంకగనాధానమనుచు శబరునిమతమా॥ 81

తే॥ శబరుఁడన్నను సామాన్యజనుఁడు కాఁడు
శంకరాచార్యులే తానుసలిపినట్టి
సూత్రభాష్యంబునందుఁ దత్సూరినుడిని
గ్రహణచేసెఁ బ్రమాణంబుగాఁగమున్ను॥ 82

వ్యా॥ ఆధానకాలఇతి శేషః-కిమత్రరథకారఇతి ద్విజాతిభ్యోన్యజాతీయ స్యాంతరప్రభవస్యగ్రహణం నేత్యాహ,
సూ॥ యేత్రయాణాంవర్ణానా మేతత్కర్మకుర్యు స్తేషా మేషకాలః,
వ్యా॥ త్రిషువర్ణేష్వంతర్భూతాఏవ స్వవృత్తికర్శితా యే రథంకుర్వంతి తేషా మయమాధానకాలః,
* మీమాంసాదర్శనె షష్ఠాధ్యాయే ప్రథమపాదే చాతుర్వర్ణాతిరిక్తస్య రథకారస్యాధానే ధికారాధికరణం

సూ॥ వచనాద్రథకార స్యాధానేస్య సర్వశేషత్వాత్
శాబరభాష్యం॥ ఆధానేశ్రూయతే వర్షాసురథకార ఆదధీతఇతి, తత్రసందేహః కిం త్రైవర్ణికానా మన్యతమో రథకారః, ఆహోస్విత్, అత్రైవర్ణికఇతి, కింప్రాప్తం?రథకారస్యత్రైవర్ణిక స్యాధానమేతత్......నాస్తిత్రైవర్ణికో రథకారః,ప్రతిషిద్ధంహి తస్యశిల్పోపజీవిత్వం

సూ॥ సౌధన్వనాస్తు హీనత్వాత్, మంత్రవర్ణాన్యుదీయేరన్

శా॥భా॥ నతు సర్వఏవాత్రైవర్ణికో రథకారః,సౌధన్వనాఇత్యేష జాతివచన శబ్దః సౌధన్వనామ జాతిరభిధీయతే,హీనాస్తు......త్రైవర్ణికేభ్యః- జాత్యంతరం ...తేషా మిదమాధానం కథమవగమ్యతే? ప్రసిద్ధేర్మంత్రవర్ణాచ్చ మంత్రవర్ణోహిభవతి సౌధన్వనా ఋభవ స్సూరచక్షుషఇతి-ఋభూణాంత్వేతి రథకారస్యాధానమంత్రః-తస్మాత్ సౌధన్వనాఋభవఇతి-ఋభవశ్చ రథకారాః-అపిచ నేమింనయంతిఋభవోయథాఇతి యే నేమింనయంతి తే ఋభవ అభ్యుచ్యంతే-రథకారాశ్చ నేమింనయంతి-తస్మాదత్రైవర్ణికానాం-ఏతదాధానమితి,

కం॥ * శ్రుతి నాధానపుమంత్ర। ప్రతతికిభాష్యంబుచేయుపట్లను నిల్లే
నుతిపాత్రుండగు విద్వ।త్పతి విద్యారణ్యయతియుఁ బదపడివ్రాసెన్॥
కం॥ కరణీమాహిష్యుల కు। ర్వర జననంబందినట్టి రథకారులకే
పరఁగెఁడి నాధానంబని। పరమునులుం జాలమంది వ్రాక్రుచ్చిరిమున్
ఆ॥ ఇంతమందిభాష మేకీభవింపంగ నొకసియాశయమున కొప్పుటెట్లు?
మొదలు బ్రాహ్మణత్వముంబొందినంగదఅతఁనుడిప్రమాణమగుటకేని॥
కం॥ అందులకై యత్యధకా। నందంబునఁజూపఁబడియె నాగరఖండం
బందెనదినిప్రమాణత। యెందికఁదద్బ్రాహ్మణత్వమేపాఱెడినో॥86
కం॥ † బ్రహ్మాండపురాణంబున। బ్రహ్మకుముఖపంచకంబుపరఁగుటయుం ద
ద్బ్రహ్మముఖపంచకంబున బ్రాహ్మణఋషులుదయమగుటబద్ధపునుడియూ

---

† బ్రహ్మాండపురాణము 12వపుటలోఁబంచముఖబ్రహ్మ ఐముఖములనుండి ఐగురు ఋషులుపుట్టినారని చెప్పఁబడియున్నది. ఆపంచముఖబ్రహ్మయే నిజమైనబ్రహ్మ (ఈ పురాణముకూడఁ దాటియాకులపుస్తకము, అందున నిజమైనబ్రహ్మాండపురాణము నిది యు నొక్కటేయనిచూపెడిపరతుమీఁద దాఖల్ చేసికొనుటయైనది)

---

* కృష్ణయజుర్బ్రాహ్మణము 1వఅష్టకము 1వప్రకరణము 34వఅనువాకము

శ్రు॥......ఋభూణాంత్వా దేవానాం వ్రతపతే॥। వ్రతేనాదధామీతి రథకారస్య వి॥ భా॥ యస్యపురుషస్య యాభిమానినీదేవతా తామనతిక్ర మ్యాధానం......రథకారేనా మానులోమజః, సంకీర్ణ జాతిః తస్య ఋభవో,దేవతాః ఏతైర్మంత్రై ర్యథాదేవత మాధానం సంపద్యతే, అత్ర మీమాంసావ్యష్టాధ్యాయస్య ప్రథమపాదే చింతితం, శ్లో॥ విప్రాదిరేవరథకృ ద న్యోవాద్యోస్తుయోగతః రూఢేర్వర్ణాంతరంత స్యాధానే వర్షరుచ్యతే॥ అధానేశ్రూయతే వర్షాసు రథకార ఆదధీతఇతి తత్ర రథంకరో తీతివ్యుత్పత్యా త్రైవర్ణికో రథకార ఇతిచే న్నైవం, సంకీర్ణజాతివిశేషే రూఢత్వాత్ వైశ్యాయాం క్షత్రియాదుత్పన్నో మాహిష్యః శూద్రాయాం వైశ్యాదుత్పన్నా కరణీ - తస్యాం కరణ్యాం మాహిష్యాదుత్పన్నో రథకారః-తథాచ యాజ్ఞవల్క్యః శ్లో॥ మాహిష్యేణ కరణ్యాంతు రథకారః ప్రజాయతఇతి,తస్యచ రథకార స్యాధానకాలో వర్షర్తు.॥

క॥ అచ్చుపడియున్నదదియు వి
యచ్చరలిపి, దానఁగూడ నలరారవు వీ
రిచ్చెడి ప్రమాణవచనము
లెచ్చో స్వబ్రాహ్మణత్వ మిఁకఁ జూపెదరో॥ 88
క॥ జనమంచివంశజులలో
ఘనులగు శేషాద్రిశర్మగారద్దానిన్
దెనిఁగించియున్నవారలు
గొనిచదివినఁదెలియు వీరిగుట్టెల్లరకున్॥ 89
ఆ॥ *పలువురిట్లులేవొకలపు బ్రహ్మాండపు। రాణమందటంచు వ్రాయుచుం
డ్రుకానియవ్వియెల్లఁగనఁబడవద్దానఁ। గల్లలైనయట్టికారణమున॥ 90
ఆ॥ కాటిమూకులందుఁ దాము బ్రహ్మాండపు
రాణమనుచునేము వ్రాసికొని ప్ర

---

*ఆంధ్రబ్రహ్మాండపురాణము సంపాదకీయభూమిక రెండవపుట.

కొందఱలసులు స్వేచ్ఛగాఁ గొన్నికథలనుగల్పించి యవి ప్రమాణములుగ బరిగ్రహింపఁదగినవని నిర్ధారణచేయుటకు నివి బ్రహ్మాండపురాణములోనివేయని చెప్పుచుందురు-ఎన్నియో స్థలపురాణములు, ఎన్నియో వ్రతములు, ఎన్నియో గాథలు, ఎన్నియో రాఁబోవువృత్తాంతములు దీనియందున్నట్లు చెప్పుచుందురు-ఇట్లుచెప్పునట్టివారిఁ గొంచెము చదువుకొనినవారేకాఁబట్టి యెచ్చటనైనం జూడనిది చెప్పసాహసింతురా యని కొందఱునమ్మెదరు-నేను భగవద్దివ్యక్షేత్రదర్శనాసక్తమతినై చిదంబరక్షేత్రము నకుంబోయి యాభగవద్దివ్యక్షేత్రమునుజూచి యాస్థలమాహాత్మ్యమునుజదివి తెనిఁగించిన మేలని నిశ్చయించితిని-తరువాత నొక్కమహాత్ముఁ డాక్షేత్రమాహాత్మ్యమునువివరించి యిది బ్రహ్మాండపురాణములోనిదని చెప్పెను-వేలొకపండితశిరోమణి నాయుం దనురాగముకలవారగుటవలననే ఆమాట కల్లయనియు నాపురాణమును జూచినపిదపఁ దెనిగించవలసినదనియు హెచ్చరించిరి-బొంబాయికివ్రాసి నూతనముగా ముద్రింపఁబడియున్న నీపురాణమునుదెప్పించి చదివితిని-ఆ గాథ దీనియందు గనఁబడలేదు.బ్రహ్మాండపురాణ మనంతమని కొందఱుచెప్పుచుందురు-దీనిసంఖ్య పండ్రెండువేలు-దీనిని స్వాంతముగాఁజదివితిని-ఇందు సర్వాసందర్భములైన గాథలులేవు.

మూణముగనుదాని మనవారుదాఖలు
చేయఁ దీసికొనిరొ న్యాయకర్త॥ 91

తే॥ *బ్రాహ్మణోత్పత్తిమార్తాండఫక్కినింక
నారయఁగ వలె ధీరు లత్యాదరమున
అచ్చుపడియుండెనది సంస్కృతాక్షరముల
బొంబయిం, గాని డేటందు బోధపడదు॥ 92

క॥ †హరికృష్ణుండను పేరున। వరలెడివిద్వాంసుఁడంట వ్రాసినదది, యాహరి
కృష్ణుం డౌత్కలభూ। సురుఁడఁట, య వ్వారెయంట క్షోణిని శ్రేష్ఠుల్॥

క॥ తత్తద్గ్రంథములంగల। మొత్తపుసారమునుదీసి ముద్దుగఁదనవిద్వత్తబ

*బ్రాహ్మణోత్పత్తిమార్తాండమున62వ పుటలోఁ బాంచాలబ్రాహ్మణులయుత్పత్తి చెప్పఁబడియున్నది- ౫గురుఋషులు బ్రాహ్మణులైనట్లున్నది. ఈ ౫గురుఋషులు చెప్పబడియుండఁబట్టియు మాపూర్వికులుకూడ నీ౫గురుఋషులే కాఁబట్టియు మాజ్ఞాతివారికి వీరే ఋషులైనట్లు చెప్పుచున్నాను (కోర్టువారిరిమార్కు) (ఈ బ్రాహ్మణోత్పత్తిమార్తాండముకూడ దాఖల్ చేయఁగూడదని యాక్షేపించిరి. ఇది బొంబయిలో సంస్కృతమున ముద్రింపఁబడినగ్రంథము- ఇది యీతగాడా కనుకూలించునిమిత్తమై చేయఁబడినదని తెలుపఁదలఁచను. ఎంతవఱకు ప్రమాణగ్రంథమో ముందాలోచింపఁబడును ప్రకృతము దాఖల్ మాత్రము చేసికోఁబడినది)

*బ్రాహ్మణోత్పత్తిమార్తాండము పాంచాలబ్రాహ్మణోత్పత్తి ప్రకరణము లైంగేశైవాగమే,

శ్లో॥ బ్రాహ్మణానాంచజన్మైవ శివవక్త్రాచ్చజాయతే। పంచవక్త్రసముత్పన్నాః పంచభిః కర్మభిర్ద్విజాః। మనుర్మయ స్తథా త్వష్టా శిల్పికశ్చ తథైవచ। దైవజ్ఞః పంచమశ్చైవ బ్రాహ్మణాః పంచకీర్తితాః॥ మనుస్సంహారకర్తాచ మయోవై లోకపాలకః త్వష్టాచోత్పత్తికర్తాచ శిల్పికో గృహకారకః॥౪॥ దైవజ్ఞస్సర్వభూషాదికర్తావై హితకామ్యయా, లోకానాంపంచ పాంచాలాః అభూవన్ శివవక్త్రతః॥౫॥

†బ్రాహ్మణోత్పత్తిమార్తాండము ౧ వపుట

శ్లో॥ శ్రీగౌతమకులోత్పన్నో జ్యోతిర్విద్వేంకటాత్మజః హరికృష్ణఃకరోమ్యత్ర బ్రాహ్మణోత్పత్తినిర్ణయం॥

యల్పుడఁజేయుచు। న త్తీరున వ్రాసెనంటయతఁడరయుఁడింకన్॥ 94

ఆ॥ ఉండిరంటవిప్రు లుర్వి నెన్నదిరెండు
తెలుఁగులుగను, వారితీరులెల్ల
బోధపఱచుటకును బూనెనఁటీతండు
సొంతకవనమందుఁ జొన్పికొనుచు॥ 95

క॥ తనశ్లోకము లేవో పురా
తనపుణ్ శ్లోకంబు లేవో తద్గ్రంథమునన్
గనుగొన నశక్యమయ్యెడి
ఘనులకు నేని కలగూరగంపయియుండన్॥ 96

క॥ కొందఱు బ్రాహ్మణులుగ మఱి
కొందఱు నుపబ్రాహ్మణులుగఁ గూరిచె నా భూ
బృందారకవర్యుండట
సందేహమువలవదింక సన్మనురులారా!॥ 97

క॥ *పాంచాలబ్రాహ్మణులని। యంచు నుపబ్రాహ్మణజనమందేవిరిన్
వంచించివ్రాసెనతఁడది। కొంచుంజనుదెంచిరెందుకోర్టుక హాహా॥ 98

తే॥ విశ్వశబ్దాదులైమున్ను వెలసియుండి
మగుడఁ బాంచాలశబ్దాదులగుదురోటు
విశ్వపాంచాలశబ్దార్థవేత్తలార!
ఏమిసంబంధమీరెంటి కెఱుఁగఁజెప్పుఁడు॥ 99

క॥ †బ్రాహ్మణులుగానివారలు
బ్రాహ్మణులము మేమటంచుఁ బైఁబడ విశ్వ
బ్రాహ్మణతంగొనిరఁట త
ద్బ్రాహ్మణులకుఁ దమకు భేదభావముఁజూపన్॥ 100

*బ్రాహ్మణోత్పత్తిమార్తాండము ౪వ పుట

శ్లో॥ ఉపబ్రాహ్మణనామ్నావై పాంచాలాశ్చ తతఃపరం

†కమసాలులు మదరాసు ప్రెసిడెన్సీ సెన్సెసునూపరింటెండెంటునకుఁబంపినమహజరర్జీ ...నిస్సందేహముగాను, యేకగ్రీవముగాను అర్జీదారులు నిజమైనబ్రాహ్మణులని

క౦॥ బ్రాహ్మణులు కానివారలు। బ్రాహ్మణులమటంచు వచ్చిపైఁబడ
సత్యబ్రాహ్మణతం గైకొనఁద। ద్బ్రాహ్మణులకుఁ దమకు భిన్నత ద్దేలవోకో॥

తే॥ ఏలయెక్కుదు తాటిచెట్టెట్లటన్న
దూడగడ్డికి నన్నట్టి దుడుకుప్రోలె
నేదియో చెప్ప నది విశ్వసించుటకును
భువిని విద్వత్త శూన్యమైపోయినదియొ॥ 102

క౦॥ విశ్వబ్రాహ్మణశబ్దం
బశ్వప్లుతమట్లు వ్యర్థమగుననియుచున్
శశ్వత్ఖండన చేయ న
విశ్వాస్యపుఫక్కి యొకటి వెదకికొని రిటుల్। 103

క౦॥ పాంచాలదేశసంభవు। లంచుండిన నొక్కవేళ ననఁదగునేమో
పాంచాలబ్రాహ్మణులని। యొంచన్ హరికృష్ణుఁడటుల నెటఁజెప్పఁడుగా॥

క౦॥ మనుమయముఖులైదుగురున్। ఘనులును బాంచాలనామకబ్రాహ్మ
ణులంచని చెప్పినతండచ్చటఁ। గనఁ బాంచాలతకు నేమి కారణముండున్॥

తే॥ *పరులు కొందఱు తా రుపబ్రాహ్మణులను
మనుమయాదులఁ గొల్తురంచని యోగాని
మనుమయాదిక వంశసంభవులెయగును
రాయుపబ్రాహ్మణులటంచు ననఁడతండు॥ 106

తెలియపరచుచున్నవి-"విశ్వ"అను పదము అర్జితాయులయొక్క వర్ణము ప్రస్తుతకాలములో బ్రాహ్మణులమని చెప్పుకొనెడివారివర్ణమునుండ భేదము తెలుపుటకు ఉపసర్గిగానుంపబడెను

*బ్రాహ్మణోత్పత్తిమార్తాండము పాంచాలబ్రాహ్మణోత్పత్తిప్రకరణము

శ్లో॥ స్వాయంభువస్య షట్పుత్రా జ్యేష్ఠోధర్వా ప్రకీర్తితః సామవేదో యజుర్వేదః క్రమా దృగ్వేదఏవచ॥౩౫॥ వేదవ్యాసః పంచమోథ ప్రియవ్రతఉదీరితః। ఏతే వ ణుమ్మఖ్యవిప్రాశ్చ తూపవిప్రా సథోశుభిః॥౩౬॥ ఆద్యశ్శిల్పాయనశ్చైవ। గౌరవాయనఏవచ। కాయస్థాయన ఆఖ్యాత స్తతో దై మాగధాయనః॥౩౭॥ బ్రాహ్మణానాం శిఖాసూత్రం ముఖ్యానాంపరికీర్తితం తథాచైవోపవిప్రాణాం విహితంచవిరించినా॥౩౮॥
... శిల్పాయనస్యయేపుత్రా స్తేషు జ్యేష్ఠశ్చ లోహకృత్ సూత్రధారః ప్రస్తరారి

క౦॥ పూర్వోత్తరసందర్భాల్। తార్వేతకికొనంగ లేక తత్సభదానిన్
ముర్వ్వనదాఖల్చేసినఁ। బేర్వాసింగాంతురటవె పృథ్విం బత్తుల్॥ 107

క౦॥ హరికృష్ణువాక్కు మొదటికి
సరియగుమానంబుగాదు, సకలపురాణాల్
పరికించి వ్రాసి నాడన
నరసితి, మయ్యదియు ననృతమై కనుపట్టెన్॥ 108

తే॥ ఆది "లైంగే శివాగమే" యనుచుఁ గానఁ
బడెడిఁ బాంచాలబ్రాహ్మణప్రకరణమున
నరయ "లింగపురాణశివాగమోక్తు
లవ్వి" యనియగుఁ బ్రాజ్ఞుల కర్థమచట॥ 109

క॥ లింగపురాణమునందీ। సంగతియే కానఁబడదు సరిగఁ బఠింపన్
దొంగప్రమాణములనకేటు। లంగీకార్యంబులౌను హరికృష్ణునుడుల్

క॥ మంచిదియంగీకార్యమె। యంచు వచించుదము గాక హరికృష్ణునుడిన్
పాంచాలబ్రాహ్మణతకు। నంచితమైనట్టి హేతువగుపడదచటన్॥

క॥ అగుపడక పోవుఁగాక ది। తగ విశ్వబ్రాహ్మణులుగఁ దాముండుచు నె
ట్లుగఁ బాంచాలబ్రాహ్మణు। లగుదురు మన వాగు మరల నాలోచింపన్

స్తామ్రకారస్సువర్ణకః ॥౩౯॥ ....శిల్పవేదశ్చ శిల్పానాం పంచానాం పరికీర్తితః అధ్యయనం చతత్రైవ సంహితాపంచకం స్మృతం॥ ౪౧॥ శిల్పాయనసుతో జ్యేష్ఠో మనోశ్శిష్యత్వమేత్యవై। ప్రహారసంహితామాద్యాం ధాతువేదస్యలోహకృత్ ॥౪౨॥ సూత్రధారో ద్వితీయోథ మయశ్శిష్యత్వమాదరాత్ సంహితాం సూత్రధారాఖ్యా మపఠత్సూక్తమేవచ ॥౪౩॥ శిల్పాయనసుతి స్త్వష్టా శిల్పేశ్శిష్యత్వమాదరాత్ స్వశైలసంహితాం తస్మాత్ప్రపాఠభృగునందన ॥౪౪॥ అథతామ్రకరశ్శిష్య శ్శిల్పకస్యాథవత్సరా। శిల్పాయనసుతస్తుర్య స్త్వపఠత్తామ్రసంహితాం ॥౪౫॥ నాడింధమోథశిష్యోభూ ద్దైవజ్ఞస్యైవ పంచమః। సుతశ్శిల్పాయనస్యైవ ప్రపాఠస్వర్ణసంహితాం ॥౪౬॥ పాంచాలా మానవా ఏతే ఏతేషాం సంతతి స్తథా ॥౪౮॥ మృత్యులోకేచ తేసర్వే ఉపబ్రాహ్మణసంజ్ఞకాః అథైషాం దేవతాః పంచ విశ్వకర్మముఖోద్భవాః ॥౪౯॥ మను ర్మయస్తథా త్వష్టా శిల్పకశ్చ తథైవచ దైవజ్ఞః పంచమః ప్రోక్త స్స్వర్ణస్థా యజ్ఞపోషకాః ॥౫౦॥

తే॥ మేకమెడఁ జన్నులట్లు మన్మిత్రతతికి
విశ్వపాంచాలతల్ రెంపు వెలయుఁగాక
అప్పుపబ్రాహ్మణత్వంబె యందుఁగాని
వాస్తవబ్రాహ్మణత్వంబు వచ్చుటరిది॥ 113

తే॥ వ్రాసిబ్రాహ్మణభేదముల్ వరుసనతఁడు
కోర్కెఁబతితులకును గుండగోళకులకు
నడుమఁ జేర్చెను పాంచాలనామకులను
అతఁ తాత్పర్యమేమానో యరయుఁడింక॥ 114

తే॥ మాదిబ్రాహ్మణవర్ణమ్ము మాటవీరు
మొదలుపెట్టిరి బహుకాలమునకుమున్నె
కానఁ దల్లిఖితంబులో కారిక లెవ్వ
దొరకి హరికృష్ణుఁ డచ్చోట దూర్పవచ్చు॥ 115

తే॥ బ్రాహ్మణోత్పత్తిమార్తాండఫక్కియెల్ల
నీవిధంబుగ నేయుండు నెంచిచూడ
పుక్కిటిపురాణములు దానఁ బుట్లుపుట్లు
కలవుగాని ప్రమాణవాక్యములు లేవు॥ 116

తే॥ సంకరబ్రాహ్మణులటంచు సాహసించి
వ్రాయఁజాలక యనె నుపబ్రాహ్మణులని
కాని యటు తాదృశపురాణకారుఁడైన
నతనిభావంబు బ్రాహ్మణులనుచుఁగాదు॥ 117

కం॥ *ప్రాగుక్తసానగాదులు। యాగంబులలోన నెపుడొ యార్త్విజ్యంబున్
బాగుగ నొనర్చిరనియన। సాఁగెఁ మనస్వర్ణకారశాస్త్రివినుండీ॥ 118

*పైనిఁజెప్పబడిన ౫గురుఋషులును కృష్ణయజుర్వేదము ౪౺వపుటలో యాగములయందు ఆర్త్విజ్యముచేయువారని చెప్పఁబడియున్నది.

*కృష్ణయజుర్వేదము ౪వకాండవము ౩వప్రపాఠము ౩వఅనువాకము
మూ॥ ప్రాచీదిశాం వసంతఋతూనా మగ్నిర్దేవతా... సానగఋషిః
వి॥ భా॥ హేఇష్టకే దిశాంమధ్యే యాప్రాచీ సా త్వమసి-ఋతూనాంమధ్యేయో వసం

ఉ॥ ఇంతకుమున్ బురాణములనిచ్చెఁ బ్రమాణముగాఁగ, నవ్విధా
వంతయునిల్వదయ్యె,నిపుడాతఁడు కృష్ణయజుస్సులోని కా
క్కింతప్రవేశమున్ నలిపె,నివ్విధశ్రుతుల్,మనతప్పటూహలా
ప్రాంతమువోనదక్షములు,భాష్యము తేల్చుఁ దదర్థమంతయున్॥ 119

కం॥ చయనంబున నొకక్రియన। య్యాయిదిశలందిష్టకములనమరుచుపట్లన్ని
యమమునను మంత్రంబయియున్నది యతఁడు చూపునయ్యది చూడన్

కం॥ ఆయాయిదెసలనుంచుచు నాయిటికల "సానగాదులై తిరిమీ" రం
చాయజమానుండనినటు। లేయర్థం, బుండదంతకెక్కువ యుచటన్॥

కం॥ చదివినవి పంచకావ్యాల్
చదివించినగురులు బ్రహ్మజాతులుకాగం
చెదిరెనో వదరన్ మొదలిడె
నెదకిఁక నిగమార్థసారమెటు లెక్కెడినో॥ 122

చ॥ అఱమఱలేకటుల్ శ్రుతికపార్థము చెప్పినఁ గోర్టువారి కా
పరిచితిలేనిహేతువున భర్త్సనసేయక యూరకున్న వా
రెఱుఁగని వారికెల్లరకు నందలియర్థము విప్పిచెప్పి యా
పురుషుని బైసునుం గడిగిపోయక పండితు లూరకుందురే॥ 123

తే॥ *పిలువ రహభూనుఁ ద్వష్టయన్ పేర నెవరు

*అహభూనఋషియే త్వష్టయని పిలువఁబడును. అహభూనునకు విశ్వరూపాచార్యుఁడను కొడుకుండెను. అతఁడు దేవతలకుఁ బురోహితుఁడు- కృష్ణయజుర్వేదము ౯౭వపుటలో నిట్లు చెప్పఁబడియున్నది.

తస్త్రద్రూపాసి-దేవతానాంమధ్యే యోగ్నిస్తద్రూపాసి...ఋషీణాంమధ్యే యస్సానగాఖ్యఋషి స్తద్రూపాసి,
మూ॥ దక్షిణాదిశాం గ్రీష్మఋతూనా మింద్రోదేవతా...సనాతనఋషిః
ప్రతీచీదిశాం...అహభూనఋషిః
ఉదీచీదిశాం...ప్రత్నఋషిః
ఊర్ధ్వాదిశాం...సుపర్ణఋషిః
*కృష్ణయజుర్వేదము ౯౭వపుట
మూ॥ విశ్వరూపోవై త్వాష్ట్రః పురోహితో దేవానా మాసీత్,

పిలుతురో పిల్వరో దాని నిలుఁవుడట్లు
*విశ్వరూపునితండ్రియై వెలయుత్వష్ట
యదితినందనుఁడౌఁగాని యతఁడుగాఁడు॥ 124

సీ॥ పంచవక్త్రంబులఁ బరఁగెడియాతఁడె
భావింప నాస్త్రవబ్రహ్మయనియు
విశ్వసృష్టిస్థితి విలయాదికములెల్ల
నాతనినుండియే యైనవనియు
బ్రాహ్మణులైనట్టి త్వష్ట్రాదులేన్గురు
ప్పురుషువక్త్రములందుఁ బుట్టిరనియు
తమజాతివారికిఁ దత్వష్ట్రముఖ్యులే
యెుగి మూలపురుషులై యుండిరనియు
చెప్పుకొనుచుందువీరలకేప్పుడేని।విబుధగురుభాగినేయుఁడౌవిశ్వకర్మగాని
యవ్విశ్వరూపుఁడుగానిమరల।నెట్లుసంబంధులగుదురో యెఱుఁగఁబడను॥

†విష్ణుపురాణము నారదపుటలోవిశ్వకర్మ బృహస్పతి చెల్లెలికుమారుఁడని చెప్పఁబడినది. ‡భాగవతములోఁద్వష్టమనుమఁడు త్వాష్ట్రుఁడనియు దేవేంద్రుఁడు విశ్వరూపాచార్యుని బురోహితునిగానుండుమని ప్రార్థించెననియు నతఁడు బ్రాహ్మణుఁడనియు వర్ణించియున్నాఁడు.

*భాగవతము షష్ఠస్కంధము

వ॥ ...అదితివంశంబును విదితంబుగావినిపించెద సావధానుండవయి వినుము, వివస్వంతుండును నర్యముండును బూషుండును ద్వష్టయు సవితయు భగుండును ధాతయు విధాతయు వరుణుండును మిత్రుండును శక్రుండును నురుక్రముండును నను మనువులు జన్మించిరందు...త్వష్టకు దైత్యానుజయైన రచనయనుకన్యకకు నధికబలాఢ్యుండగు విశ్వరూపుండు పుట్టె

†విష్ణుపురాణము ౧వఅం ౧౫వఅధ్యాయము

శ్లో॥ బృహస్పతేస్తుభగినీ వరస్త్రీ బ్రహ్మచా... విశ్వకర్మామహాభాగ స్తస్యాం జజ్ఞే ప్రజాపతిః,

‡భాగవతము షష్ఠస్కంధము

శ్లో॥ తద్విశ్వరూపం భజతాశువిప్రం తపస్వినం త్వాష్ట్ర ముధాత్మవంతం...వృణీమహే త్వోపాధ్యాయం బ్రహ్మిష్ఠం బ్రాహ్మణం గురుం,

తే॥ చెలఁగి యేమాటనే వీరు చెప్పనింక
నట్టి యెచటనో కల్పంబు పెట్టినటుల
నుండెడింగాని సంబంధ మొక్కయింత
గానఁగాఁబడ దది యేమికారణంబొ. 126

తే॥ అటు లసంబద్ధవాక్యంబు లాడువారి
నోరుమూయించె నల సుధన్వుండు మున్ను
మనదుపరిపాలకుల కట్టి మంచిబుద్ధి
పుట్టినంగాని వీరినో ర్మూతపడదు. 127

తే॥ విబుధగురుభాగినేయుఁడౌ విశ్వకర్మ
గాను దద్విశ్వరూపుండుగాను మరల
నాద్యుఁడౌవిశ్వకర్మయే యవతరించె
ననుచు మనవార లోకయుక్తి ననుసరింత్రు. 128

తే॥ అనుసరింతురుగాక యయ్యాద్యునకును
విశ్వకర్మాఖ్య రూఢమై వెలయవలదె
యెుగమున నేని యయ్యాఖ్య యుండనింక
యైదె యెట్లుంత మాతని కాననములు. 129

ఆ॥ * తలలువేయిగలిగి తనర నప్పూరుషుం
డన్నిటికి యుంత్రె యైదుతలలు
వాహ వావహావ్వ! వడ్రంగమున నిట్లు
లుండెనలయుఁజుండి యుర్విమీఁద. 130

ఆ॥ † ఐదుతలలవాఁడు హరుఁడుగా సీవెఱ్ఱి యేలపుట్టవీరి కెతనికిదిరి
వసుధమీఁద నిట్టివార లెకాఁబోలు।తలలుమార్చునట్టి ధన్యతములు.

* పురుషసూక్తము

శ్రు॥ సహస్రశీర్షాపురుషః, సహస్రాక్షః స్సహస్రపాత్

† శివాష్టోత్తరశతనామములు.

శ్లో॥ హవిర్యజ్ఞమయ స్సోమః పంచవక్త్ర స్సదాశివః,

ఆ॥ వేయితలలుగల్గువిశ్వమయుండునః। గాఁడువీరిజనికిఁగారణంబు
ఐదుతలలుగల్గునయ్యాశ్వరుండునః। గాఁడువీరిజనికిఁగారణంబు.
ఆ॥ తలలుమూఁడుగల్గుతద్విశ్వరూపుఁడునః। గాఁడువీరిజనికిఁగారణంబు
తలయొకండుగల్గుతద్విశ్వకర్మయును। గాఁడువీరిజనికిఁగారణంబు ॥
ఆ॥ అంతరాళవర్ణులైనమాహిష్యుఁడునః। గరణవీరిజనికిఁగారణంబు
తామ్రవాసికొన్నతాటాకుపొత్తాలఁ। గలదువీరికన్యకారణంబు॥
క॥ శ్రుతిఁగానిస్మృతులఁగానీ। యితిహాసములందుఁగానియీనానుడికిః
వ్యతిరేకంబుగనుండినఁ। బతితుఁడనైకలిసిపోదుఁబంచమజాతిః॥
ఆ॥ * స్వర్ణకారజాతి సర్వధా తద్విశ్వ
కర్మహేతుకంబు కాదుకాన
అతఁడు బ్రహ్మయొక్క యవతారమైనను
దండితనము రాదు దానికరయ॥ 136
తే॥ కాని యర్థంబుమాత్ర మక్కడఁగాదు
వారుచూపినయట్టి యావాక్యమునకు
వెలయు రెండవబ్రహ్మనా విశ్వకర్మ
యనుచుఁ దద్వ్యస్తవార్థంబు, కనుఁడు బుధులు ॥ 147
తే॥ † బ్రహ్మకుదయించినటువంటి వారలెల్ల
వసుధ షట్కర్మలం జేయవచ్చునంట

---

* విష్ణుపురాణములో విశ్వకర్మ బ్రహ్మవతారమని చెప్పఁబడియున్నది

† మనుస్మృతి ౧౦వయధ్యాయము 74వశ్లోకములో బ్రహ్మకుజన్మించిన వారందఱు షట్కర్మలుచేయవచ్చునని చెప్పఁబడియున్నది. అర్థము తెనుఁగులో వ్రాయఁబడియున్నది

---

* విష్ణుపురాణము చతుర్థాంశము ద్వితీయాధ్యాయము.

గద్య॥ తత్ర చాశేషశిల్పకల్పప్రణేతారం ధాతారమివాన్యం విశ్వకర్మాణ మాహూయ......॥3

† మనుస్మృతి ౧౦ వ యధ్యాయము.

శ్లో॥ బ్రాహ్మణా బ్రహ్మయోనిస్థా యేస్వకర్మణ్యవస్థితాః
తేసమ్యగుపజీవేయుః షట్కర్మాణి యథాక్రమం॥ 24

బ్రాహ్మణుల కొక్కరికిఁదక్కఁ బరులకున్న
కర్మషట్కంబునం దధికారపదవి॥ 138
తే॥ * మనువులకుఁ దప్పుదిద్దెడి ఘను వసిష్ఠు
నేమి తలక్రిందుచేయంగ నెంచి యితఁడు
చూపె మనుధర్మశాస్త్రమం దోపినన్ని
శ్లోకములు కోర్టులోనఁదా సాకిరియయి. 139

---

* 3 వయధ్యాయము 15,16,17వశ్లోకములలో బ్రాహ్మణపురుషునకును బ్రాహ్మణేతరస్త్రీకిని బుట్టినవారు బ్రాహ్మణులుకారనియు నీచులనియు నందువలనషట్కర్మలు చేయుట కధికారములేదనియుఁ జెప్పఁబడియున్నది.

† ఈయధ్యాయములోని19వశ్లోకమునందుఁ బ్రాయశ్చిత్తమువలన నట్టిసంకరులకు శుద్ధికలుగనేరదని చెప్పఁబడియున్నది.

‡ 11 వయధ్యాయము175వశ్లోకములో బ్రాహ్మణుఁడు బుద్ధిపూర్వకముగాఁ జండాలస్త్రీనివివాహమాడినయెడలఁ జండాలుఁడగునని చెప్పఁబడియున్నది

§ 1 వయధ్యాయము 93,94వశ్లోకములలో స్వయంభువగుబ్రహ్మ మొట్టమొదటఁ దనముఖమునుండి బ్రాహ్మణులఁబుట్టించెనని చెప్పఁబడియున్నది

---

* మనుస్మృతి తృతీయాధ్యాయము.

శ్లో॥ హీనజాతిస్త్రియం మోహా దుద్వహంతో ద్విజాతయః। కులాన్యేవ నయంత్యాశు ససంతానాని శూద్రతాం॥15॥ శూద్రావేదీ పతత్యత్రే రుతథ్యతనయస్యచ। శౌనకస్యసుతోత్పత్త్యా తదపత్యతయా భృగోః॥16॥ శూద్రాం శయనమారోప్య బ్రాహ్మణో యాత్యధోగతిం। జనయిత్వా సుతంతస్యాం బ్రాహ్మణ్యాదేవ హీయతే॥17॥
శ్లో॥ వృషలీఫేనపీతస్య నిశ్వాసోపహతస్యచ। తస్యాంచైవప్రసూతస్య నిష్కృతిర్నవిధీయతే॥ 19

‡ మనుస్మృతియేకాదశాధ్యాయము.

శ్లో॥ చండాలాదిస్త్రియోగత్వా భుక్త్వాచ ప్రతిగృహ్యచ। పతత్యజ్ఞానతోవిప్రో జ్ఞానాత్సామ్యంతుగచ్ఛతి॥ 175

§ మనుస్మృతిప్రథమాధ్యాయము.

శ్లో॥ ఉత్తమాంగోద్భవా జ్జ్యైష్ఠ్యా ద్బ్రహ్మణశ్చైవధారణాత్। సర్వస్యైవాస్యసర్గస్య ధర్మతోబ్రాహ్మణఃప్రభుః॥ 93॥ తంహిస్వయంభూస్స్వాదాస్యా త్తపస్తప్త్వాదితోసృజత్। హవ్యకవ్యాభివాహాయ సర్వస్యాస్యచగుప్తయే॥ 94॥

కం॥ ఈచూపినశ్లోకములా। ప్రాచీనుండోపియనుచుఁబల్కుచుడి, ము
న్నే చూపంబడెనందుకు। నాచే నన్నియునిదర్శనంబులు సరిగన్.
క॥ *గ్రామపురోహితు నెవరున్। భూమండలమునను శ్రాద్ధభోక్తను జేయన్
బ్రేమింపఁగూడదనియొక। ప్రామాణ్యము చూపెనిటేఁను పారులకరరే.
ఆ॥ కాంతు చేసినేను గ్రామపౌరోహిత్య
మాచరింతుననుచు నతనియూహ
అందుకనియెవిప్పె నకటయీపంచాంగ
మెందుకనుచుమీరు లెంచినారొ. 142
సీ॥ అలజగన్మయుఁడైన యయ్యాదిపురుషున
కేనువక్త్రిములుంట యెంతనిజము
బ్రహ్మకుఁ దర్వాతిబ్రహ్మయైన వసిష్ఠ
ఋషి దోషకలితుఁడా యెంతనిజము
బ్రాహ్మణశాఖలం బ్రథములో వైదిక
లే సంకరులుగావు యెంతనిజము
వెడచూపుచేఁ జూడఁబడెడి యీకమసాలు
లిలను బ్రాహ్మణులౌట యెంతనిజము
గీ॥ స్వర్ణకారశాస్త్రిపల్కినపల్కుల। వింతగాకయుంట యెంతనిజము
కష్టమనక నేను గ్రామపౌరోహిత్య। మాచరించుచుంట యెంతనిజము॥
తే॥ నిజముకాదో యగునో సెలిపితినిపుడద్ది
శ్రాద్ధభోక్తలుగను సలుపఁదగని
వారు మనుమతమున వర్తిల్లుచున్నారు
పెక్కుమంది వారిపేళ్లు వినుఁడు. 143

---

* 8 వ యధ్యాయము 151 వ శ్లోకములో గ్రామపురోహితుని శ్రాద్ధమందు భోక్తనుజేయఁగూడదని చెప్పఁబడియున్నది.

---

* మనుస్మృతి తృతీయాధ్యాయము.

శ్లో॥ ...... యాజయంతి చయేపూగా స్తాంశ్చ శ్రాద్ధేనభోజయేత్॥ 151

ఆ॥ * ఎవరు మగతనాన కెడమయియుండిరో
ఎవరు పతితులుగను నేర్చఁబడిరొ
హవ్యకవ్యములకు నటువంటి బ్రాహ్మణుల్
కడుననర్హులనుచు నుడివెమనువు. 144
క॥ కలుదాప్రువాఁడు గురుసతిఁ
గలిసిప్రవర్తించువాఁడు కాంచనహరుఁడున్
బలిమిన్ బ్రాహ్మణుగొంతుక
నులిమి యసుల్ తీయువాఁడునుం బతితు లిలన్॥ 145
ఆ॥ † యతియు బ్రహ్మచారి యనధీతవేదుండు
ధూర్తజనుఁడు కరము దుర్బలుండు
గ్రామయాజకుండు నేమింపఁదగరెప్డు
శ్రాద్ధభోక్తలుగను జనులచేత. 146
ఆ॥ ‡ ఇడి దుకాణమొకటి యెప్పుడద్దానిచే
జీవనంబొనర్చు క్షితిసురుండు
వైద్యుఁ డర్చకుఁడు పలలవిక్రేతయు
హవ్యకవ్యముల ననర్హు లరయ॥ 147
సీ॥ § గురుకార్యనిర్వాహకుఁడు గానివాఁడును
వడ్డిచేజీవించువాఁ డనగ్ని

---

* శ్లో॥ యే స్తేనపతితక్లీబా యేచ నాస్తికవృత్తయః। తాన్ హవ్యకవ్యయోర్విప్రా ననర్హాన్ మనురబ్రవీత్॥ 150

† శ్లో॥ జటిలం చానధీయానం దుర్బలం కితవం తథా। యాజయంతి చ యేపూగా స్తాంశ్చ శ్రాద్ధే నభోజయేత్॥ 151

‡ శ్లో॥ చికిత్సకాన్ దేవలకాన్ మాంసవిక్రయిణ స్తథా। విపణేనచజీవంతో వర్జ్యాస్స్యు ర్హవ్యకవ్యయోః॥ 152

§ శ్లో॥ ... ప్రతిరోద్ధా గురోశ్చైవ త్యక్తాగ్ని ర్వార్ధుషి స్తథా॥ 153

జీతంబుగొని విద్యఁజెప్పువాఁడును జీత
మొసఁగి విద్యల నేర్చుచుండువాఁడు
నిష్కారణంబుగ నిజపితృ మాతను
గురుని ద్యాగము సేయు క్రూరతముఁడు
కొంపలుగాల్చెడికూళ కుండాశియు
గరదుండు సోమవిక్రయిజనుండు
జూదమాడునట్టికుంఠ మిత్రద్రోహి
పుత్రునొద్దఁ జదువఁబూనువాఁడు
ఏతదాదిమనుజులెల్ల శ్రాద్ధార్హమై
పిలువఁదగరటంచుఁ బలికె మనువు. 148

కం॥ మనుమతము ననుసరించిన
మనకుఁ శ్రాద్ధములఁ దగినమనుజుఁడె దొరకం
డనివార్యవుఁ బద్ధతియిది
ఘనపారాశర్యమతమె కలికగ్రాహ్యంబా। 149

చ॥ అఘదమె గ్రామయాజకత యారయఁ గాని పరోపకారమౌ
స్వఘనతచూచుకొందు ద్విజసంఘమి యారకయున్న నెవ్వరీ
లఘుకృతినాచరించెద, రిలాసురకర్తృకమైనయాజనం
బు ఘటిలకున్న సాఁగుటెటు భూమిజనంబుల కర్మమార్గముల్

శా॥ పౌరోహిత్య మొకింత నింద్యమయినన్ బ్రహ్మత్వబీజంబు, లో
కారాధ్యుండయినట్టిబ్రాహ్మణున కాయర్థం బిలం దప్పదా
ధీరుల్ మున్ను వసిష్ఠముఖ్యులును దార్ దీనిన్ విడంజాల, రో
పారుల్ బొత్తిగఁ దీసివేయుకుఁడు మీ ర్వాపంబటంచీపనిన్॥

ఉ॥ పాపము పాచితంబునను బాపుకొనందగు, నెంచిచూడఁగా
నీపని యొకా ననన్యగతి, యింతకుమించిన హేతుశూన్యవున్

...భృతకాధ్యాపకో యశ్చ భృతకాధ్యాపితస్తథా...॥ 154॥ ...అకారణపరిత్యక్తా మాతాపిత్రోర్గురోస్తథా...157...అగారదాహీ గరదః కుండాశీ సోమవిక్రయీ...158...మిత్రధ్రుగ్ద్యూతవృత్తిశ్చ పుత్రాచార్యస్తథైవ చ॥160॥

పాపము లాచరించుటకుఁ బాల్పడఁగూడదు కాని దీన నే
లోపము రాదు బాపలకు,లోకుల కొనుపకారమింకనున్॥ 152

సీ॥ పరఖండములకేగి బ్యారిష్టరట్ లాలు
ప్యాసుకావుటకా దనన్యగతిక
మబల రజస్వలయౌమీఁద నుద్వాహ
మాచరించుటకా దనన్యగతిక
ముపగతపతికయౌనబలకుఁ బెండ్లిపై
నాసగొల్పుటకా దనన్యగతిక
ముడిగి వేదాభ్యాస మురుశిల్పముల నెల్ల
నభ్యసించుటకా దనన్యగతిక
మితరశరణమైన యిత్యాదికము సేయు
బ్రాహ్మణునకుఁదగును బాపభీతి
ఒండుదిక్కు లేకయుండు పౌరోహిత్య
మొనరుపన్ ద్విజాతికున్న భీతి॥ 153

ఉ॥ * వేదవిరుద్ధధర్మము లవిశ్వసనీయములంట,యెందుకీ
షోడ, యొపండెయుంగఁడిది,చూపెదు దానవియో యవే యగున్
వేదవిరుద్ధముల్,ధనదు ద్వేలని తాఁదన కన్ను పొడ్చుకోఁ
గాదె యిటుల్వచించుటలు,కానఁడు ముగ్ధత సీతఁ డక్కటా. 154

సీ॥ తాఁ గనం బఱచిన తద్వ్రజసూచియే
విఖ్యాతమైనట్టి వేదమసియు

* 12 వ యధ్యాయము 95 వ శ్లోకములో వేదవిరుద్ధములగు ధర్మశాస్త్రములు ప్రమాణముగా నంగీకరింపఁబడవని యున్నది. మేము షోడశకర్మలు చేయుచున్నాము. మేము వేదోక్తముగాఁ గర్మలు చేయుచున్నాము. మామూలుగా విశ్వబ్రాహ్మణులనిపిలువఁబడు మాబ్రాహ్మణులలో షోడశకర్మలు చేయించువా రున్నారు.

* మనుస్మృతి ద్వాదశాధ్యాయము
శ్లో॥ యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః। తాస్సర్వా నిష్ఫలాః ప్రేత్య తమోనిష్ఠా హి తాస్స్మృతాః॥95॥

దానిలోన వసిష్ఠమౌని యూర్వశి
కన్నకుమారుఁడంచున్నదనియు
ఘనపురాణములఁ దజ్జని యన్యథాయుంట
పరఁగ నాచేఁ జూపఁబడినదనియు
అందుచేతవసిష్ఠు నంత రాళునిఁజేయఁ
బూర్తిగా వీల్లాకపోయెననియు
చూచిచూచియితఁడు శ్రుతివిరుద్ధంబైన
స్మృతి ప్రమాణమనఁగఁ జెల్లదనుచుఁ
జెప్పునట్టియొక్క స్మృతివాక్యసాధించె
నెంతకష్టపడెనో యేమొకాని॥ 155

తే॥ * ఉత్తమంబగుశ్రుతిలోనె యూర్వశికి వ
సిష్ఠఋషి పుట్టలేదంచుఁ జెప్పఁబడియె
చదివియద్దాని రథకారజనములార!
మావసిష్ఠునిదిట్టుటల్ మానుడింక॥ 156

---

* ఋగ్వేదము ౫వయష్టకము ౩వయధ్యాయము ౨౨వవర్గము

శ్రు॥ ఉతాసి మైత్రావరుణో వసిష్ఠోర్వశ్యా బ్రహ్మన్ మనసోధి జాతః - ద్రప్సం స్కన్నం బ్రహ్మణా దైవ్యేన విశ్వేదేవాః పుష్కరే త్వాదదంత, ...సత్రేహజాతా విషితా నమోభిః కుంభే రేతః సిషిచతుస్సమానం - తతోహమాన ఉదియాయమధ్యాత్తతో జాత మృషిమాహు ర్వసిష్ఠం.

వి॥ భా॥ ఉతాపిచ హేవసిష్ఠ! మైత్రావరుణ! మిత్రావరుణయోః పుత్రోసి, హేబ్రహ్మన్! వసిష్ఠ! ఊర్వశ్యా అప్సరసో మనసో ఽధిజాయం పుత్రస్స్యాదితి ఈదృశా త్సంకల్పాత్ ద్రప్సం రేతః మిత్రావరుణయో రూర్వశీదర్శనాత్ స్కన్న మాసీత్ - తస్మా ద్ధిజాతోసి - తథాచవక్ష్యతే సత్రేహజాతావితిఋచి - ఏవంజాతం త్వాత్వాం దైవ్యేన దేవసంబంధినా బ్రహ్మణా వేదరాశినా అహం భువా యుక్తం పుష్కరే విశ్వేదేవా అదదంత అధారయంత - తథాచఅదితేర్మిత్రావరుణౌ జజ్ఞాతేఇతి ప్రకృత్య వక్ష్యతే...సత్రే బహుకర్తృకేయాగే హేతి పూరణః జాతౌ దీక్షితౌ మిత్రావరుణౌ ఇషితా ఇష్యేషితౌ స్వయమన్యైర్ద్రష్టః నమోభిః స్తుతిభిః కుంభే వాసతీవరే కలశే సమాన మేకమేవ రేతః సిషిచతుః అసించతాం, తతో వాసతీవరాత్కుంభాత్ మధ్యా దగస్త్యః మానః శమిప్రమాణః

తే॥ చెల్లఁగి యేమాటనే వీరుచెప్పవింపు
పట్టి యెచటనో కల్పంబు పెట్టినటుల
నుండెడిందాని సంబంధ మొక్కయింతి
గానఁగాఁబడ దది యేమికారణంబొ. 126

తే॥ అట్టు లసంబద్ధవాక్యంబు లాడువారి
నోరుముయించె నల సుధన్వుండు మున్ను
మనదుపరిపాలకుల కట్టి మంచిబుద్ధి
పుట్టినంగాని వీరినోర్మూతపడదు. 127

తే॥ విబుధగురుభాగినేయుఁడో విశ్వకర్మ
గాను దద్విశ్వరూపుండుగాను మరల
నాద్యుఁడౌవిశ్వకర్మయే యవతరించె
ననుచు మనవార లోకయుక్తి ననుసరింత్రు. 128

తే॥ అనుసరింతురుగాక యయ్యాద్యునకును
విశ్వకర్మాఖ్య రూఢమై వెలయవలదె
యోగమున నేని యయ్యాఖ్య యుండనిండు
మైదెమెట్లుంత నూతని కానసములు. 129

ఆ॥ * తలలువేయుగలిగి తనర నప్పూరుషుం
డన్ని నతికి యుంట మైదుతలలు
వాహవావహావ్వ! వడ్రంగమున నిట్టు
లుండశలయుఁజూడి యుర్విమీఁద 130

ఆ॥ † ఐదుతలలవాఁడు హరుఁడుగా నీవెత్తి యేలపుట్టవీరి కితనికిదిరి
వసుధమీఁద నిట్టివార లెకాఁబోలు! తలలుమార్చునట్టి ధన్యతములు.

---

* పురుషసూక్తము

శ్రు॥ సహస్రశీర్షాపురుషః, సహస్రాక్షస్సహస్రపాత్

† శివాష్టోత్తరశతనామములు.

శ్లో॥ హవిర్యజ్ఞమయస్సోమః పంచవక్త్రస్సదాశివః.

ఆ॥ వేయితలలుగల్గువిశ్వమయుండునుగా। గాంచువీరిజనికిం గారణంబు
ఐదుతలలుగల్గినయ్యీశ్వరుండునుగా। గాంచువీరిజనికిం గారణంబు.
ఆ॥ తలలుమూడుగల్గుతద్విశ్వరూపుండుగా। గాంచువీరిజనికిం గారణంబు
తలయొకండుగల్గుతద్విశ్వకర్మయుగా। గాంచువీరిజనికిం గారణంబు॥
ఆ॥ అంతరాళవర్ణులైనమాహిష్యుండుగా। గరణివీరిజనికిం గారణంబు
తామ్రవాసికొన్నతాటాకుపొత్తాలం। గలదువీరికన్యకారణంబు॥
క॥ శ్రుతిం గావిస్మృతులం గాసి। యితిహాసములందుం గానియీనానుడికిం
వ్యతిరేకంబుగనుండినం। బతితుండనైకలిసిపోదుం బంచమజాతిన్॥
ఆ॥ * స్వర్ణకారజాతి సర్వధా తద్విశ్వ
కర్మహేతుకంబు కాదుకాన
అతండు బ్రహ్మయొక్క యవతారమైనను
దండితనము రాదు దానికరయ॥ 136
తే॥ కాని యర్థంబుమాత్ర మక్కరణిగాదు
వారుచూపినయట్టి యావాక్యమునకు
వెలయు రెండవబ్రహ్మనా విశ్వకర్మ
యనున దద్వాస్తవార్థంబు, కనుండుబుధులు॥ 147
తే॥ † బ్రహ్మకుదయించినట్టివంటి వారలెల్ల
వసుధ షట్కర్మలం జేయవచ్చునంట

* విష్ణుపురాణములో విశ్వకర్మ బ్రహ్మవతారమని చెప్పఁబడియున్నది

† మనుస్మృతి ౧౦వయధ్యాయము 74వశ్లోకములో బ్రహ్మకుజన్మించినవారందఱు షట్కర్మలుచేయవచ్చునని చెప్పఁబడియున్నది. అర్థము తెనుఁగులో వ్రాయఁబడియున్నది

* విష్ణుపురాణము చతుర్థాంశము ద్వితీయాధ్యాయము.

గద్య॥ తత్ర చాశేషశిల్పకల్పప్రణేతారం ధాతారమివాన్యం విశ్వకర్మాణ మాహూయ......౪3

† మనుస్మృతి ౧౦ వ యధ్యాయము.

శ్లో॥ బ్రాహ్మణా బ్రహ్మయోనిస్థా యేస్వకర్మణ్యవస్థితాః
తేసమ్యగుపజీవేయుః షట్కర్మాణి యథాక్రమం॥ 74

బ్రాహ్మణుల కొక్కరికిందక్కం బరులకున్న
కర్మషట్కంబునం దధికారపదవి॥ 138
తే॥ * మనువులకుం దప్పదిద్దెడి ఘను వసిష్ఠు
నేమొ తలక్రిందుచేయంగ నెంచి యితండు
చూపె మనుధర్మశాస్త్రమం దోపినన్ని
శ్లోకములు కోర్టులోనందా సాకిరియయి. 139

* 3 వయధ్యాయము 15,16,17వశ్లోకములలో బ్రాహ్మణపురుషునకును బ్రాహ్మణేతరస్త్రీకిని బుట్టినవారు బ్రాహ్మణులుకారనియు నీచులనియు నందువలనషట్కర్మలు చేయుట కధికారములేదనియుం జెప్పఁబడియున్నది.

† ఈయధ్యాయములోని19వశ్లోకమునందుం బ్రాయశ్చిత్తమువలన నట్టిసంకరులకు శుద్ధికలుగనేరదని చెప్పఁబడియున్నది.

‡ 11 వయధ్యాయము175వశ్లోకములో బ్రాహ్మణుండు బుద్ధిపూర్వకముగాం జండాలస్త్రీనివివాహమాడినయెడలం జండాలుఁడగునని చెప్పఁబడియున్నది

§ 1 వయధ్యాయము 93,94వశ్లోకములలో స్వాయంభువగుబ్రహ్మ పుట్టమొదటం దనముఖమునుండి బ్రాహ్మణులంబుట్టించెనని చెప్పఁబడియున్నది

* మనుస్మృతి తృతీయాధ్యాయము.

శ్లో॥ హీనజాతిస్త్రియం మోహా దుద్వహంతో ద్విజాతయః। కులాన్యేవ నయంత్యాశు ససంతానాని శూద్రతాం॥15॥ శూద్రావేదీ పతత్యత్రే రుతథ్యతనయస్యచ। శౌనకస్య సుతోత్పత్త్యా తదపత్యతయా భృగోః॥16॥ శూద్రాం శయనమారోప్య బ్రాహ్మణో యాత్యధోగతిం। జనయిత్వా సుతంతస్యాం బ్రాహ్మణ్యాదేవ హీయతే॥17॥
శ్లో॥ వృషలీఫేనపీతస్య నిశ్వాసోపహతస్యచ। తస్యాం చైవప్రసూతస్య నిష్కృతి ర్నవిధీయతే॥ 19

‡ మనుస్మృతిరేకాదశాధ్యాయము.

శ్లో॥ చండాలాదిస్త్రియోగత్వా భుక్త్వాచ ప్రతిగృహ్యచ। పతత్యజ్ఞానతో విప్రో జ్ఞానాత్సామ్యంతుగచ్ఛతి॥ 175

§ మనుస్మృతిప్రథమాధ్యాయము.

శ్లో॥ ఉత్తమాంగోద్భవా జ్జ్యైష్ఠ్యా ద్బ్రాహ్మణశ్చైవధారణాత్। సర్వస్యైవాస్యసర్గస్య ధర్మతో బ్రాహ్మణః ప్రభుః॥93॥ తంహిస్వయంభూస్స్వాదాస్యా త్తపస్తప్త్వాదితోసృజత్। హవ్యకవ్యాభివాహ్యాయ సర్వస్యాస్యచగుప్తయే॥ 94॥

క॥ ఈచూపినశ్లోకముల౯ బ్రాచీనుండోష్టియను ఘుఁబల్కువుచుడి, ము
న్నే చూపంబడెనందుకు। నాచే నెన్నియొ నిదర్శనంబులు సర్గిగ౯.
క॥ *గ్రామపురోహితు నెవర౯ । భూమండలమందు శ్రాద్ధభోక్తను జేయ౯
బ్రేమింపఁగూడదనియొక। ప్రామాణ్యము చూపెనితఁడు పారులకరరే.
ఆ॥ కాంతుచేసి నేను గ్రామపౌరోహిత్య
మాచరింతుననుచు నతనియూహ
అందుకనియొవిప్పె నకటయీ పంచాంగ
మెందుకనుచుమీరు లెంచినారొ. 142
సీ॥ అలజగన్మయుఁడైన యయ్యాదిపురుషున
కేనువక్త్రిములుంట యెంతనిజము
బ్రహ్మకుఁ దర్వాతి బ్రహ్మయైన వసిష్ఠ
ఋషి దోషకలితుఁడౌ టెంతనిజము
బ్రాహ్మణశాఖలం బ్రథములౌ వైదికు
లే సంకరులుగాన్ట యెంతనిజము
వెడచూపుచేఁ జూడఁబడెనీ యూకమసాలు
లిలను బ్రాహ్మణులౌట యెంతనిజము
గీ॥ స్వర్ణకారశాస్త్రిపల్కినపల్కులు। వింతగాక యుంటయెంతనిజము
కష్టమనక నేను గ్రామపౌరోహిత్య। మాచరించుచుంటయెంతనిజము॥
తే॥ నిజముకాదో యగునో పలిపితినిపుడద్ది
శ్రాద్ధభోక్తలుగను సలుపఁదగని
వారు మనుమతమున వర్తిల్లుచున్నారు
పెక్కుమంది వారిపేళ్లు వినుఁడు. 143

* 8 వ యధ్యాయము 151 వ శ్లోకములో గ్రామపురోహితుని శ్రాద్ధమందు భోక్తను జేయఁగూడదని చెప్పఁబడియున్నది.

* మనుస్మృతి తృతీయాధ్యాయము.
శ్లో॥ ...... యాజయంతి చయేపూగా న్తాంశ్చ శ్రాద్ధేనభోజయేత్॥ 151

ఆ॥ * ఎవరు మగతనాన కెడమయియుంటిరో
ఎవరు పతితులుగను నేర్చఁబడిరో
హవ్యకవ్యములకు నటువంటి బ్రాహ్మణుల్
కడునసర్హులనుచు నుడివె మనువు. 144
క॥ కలుదావ్రువాఁడు గురుసతిఁ
గలిసి ప్రవర్తించువాఁడు కాంచనహరుఁడున్
బలిమిన్ బ్రాహ్మణుఁ గొంతుక
నులిమి యసుల్ తీయువాఁడునుం బతితు లిల౯॥ 145
ఆ॥ † యతియు బ్రహ్మచారి యనధీతవేదుండు
ధూర్తజనుఁడు కరము దుర్బలుండు
గ్రామయాజకుండు నేమింపఁదగ రెవ్వ
శ్రాద్ధభోక్తలుగను జనులచేత. 146
ఆ॥ ‡ ఇడి దుకాణమొకటి యెప్పుడద్దానిచే
జీవనంబొనర్చు శ్రేష్ఠుఁడుండు
వైద్యుఁ డర్చకుఁడు పలలవిక్రేతయు
హవ్యకవ్యముల ననర్హులరయ॥ 147
సీ॥ § గురుకార్యనిర్వాహకుఁడు గానివాఁడును
వడ్డిచేజీవించువాఁ డనగ్ని

* శ్లో॥ యే స్తేనపతితక్లీబా యేచ నాస్తికవృత్తయః। తాన్ హవ్యకవ్యయోర్విప్రా ననర్హాన్ మనురబ్రవీత్॥ 150
† శ్లో॥ జటిలం చానధీయానం దుర్బలం కితవం తథా। యాజయంతిచ యేపూగా స్తాంశ్చ శ్రాద్ధే నభోజయేత్॥ 151
‡ శ్లో॥ చికిత్సకాన్ దేవలకాన్ మాంసవిక్రయిణ స్తథా। విపణేనచజీవంతో వర్జ్యాస్స్యు ర్హవ్యకవ్యయోః॥ 152
§ శ్లో॥ ... ప్రతిరోద్ధా గురోశ్చైవ త్యక్తాగ్ని ర్వార్ధుషి స్తథా॥ 153

జీతంబుగొని విద్యఁ జెప్పువాఁడును జీత
మొసఁగి విద్యల నేర్చుచుండువాఁడు
నిష్కారణంబుగ నిజపితృమాతను
గురుని ద్యాగము సేయు క్రూరతముఁడు
కొంపలుగాల్చెడికూళ కుండాశియు
గరదుండు సోమవిక్రయిజనుండు
జూదమాడునట్టిశుంఠ మిత్రద్రోహి
పుత్రునొద్దఁ జదువఁబూనువాఁడు
ఏతదాదిమనుజులెల్ల శ్రాద్ధార్థమై
పిలువఁదగరటంచుఁ బలికె మనువు. 148

కం॥ మనుమతము ననుసరించిన
మనకుఁ శ్రాద్ధములఁ దగినమనుజుఁడె దొరకం
డనివార్యవుఁ బద్ధతియిది
ఘనపారాశర్యమతమె కలికర్హంబౌ.। 149

చ॥ అఘుదమె గ్రామయాజకత యారయఁ గాని పరోపకారమౌ
స్వఘనతచూచుకొంచు ద్విజసంఘమి యూరకయున్న నెవ్వరీ
లఘుకృతి నాచరించెద, రిలాసురకర్తృకమైన యాజనం
బు ఘటిలకున్న సాఁగుటెటు భూమిజనంబుల కర్మమార్గముల్.

శా॥ పౌరోహిత్య మొకింత నింద్యమయినన్ బ్రహ్మత్వబీజంబు, లో
కారాధ్యుండయినట్టిబ్రాహ్మణున కోయర్థం బిలం దప్పు, దా
ధీరుల్ మున్ను వసిష్ఠముఖ్యులును దార్ దీనిన్ విడంజాల, రో
పారుల్ బొట్టిగఁ దీసివేయకుఁడు మీ రాపంబటంచీపనిన్॥

ఉ॥ పాపము పాచితంబునను బాపుకొనందగు, నెంచిచూడఁగా
నీవని యొరా ననన్యగతి, యింతకుమించిన హేతుశూన్యవృ

...భృతకాధ్యాపకో యశ్చ భృతకాధ్యాపిత స్తథా...॥ 156(?)॥ ...అకారణపరిత్యక్తా మాతాపిత్రో ర్గురో స్తథా...157...అగారదాహీ గరదః కుండాశీ సోమవిక్రయీ...158...మిత్రధ్రు గ్ద్యూతవృత్తిశ్చ పుత్రాచార్య స్తథైవ చ॥160॥

పాపము లాచరించుటకుఁ జాల్పడఁగూడదు కాని దీన నే
లోపము రాదు పాపలకు, లోకుల కా నుపకారమింకనుర్॥ 152

సీ॥ పరఖండముల కేగి బ్యారిష్టరట్లాలు
ప్యాసుకావుటకా దనన్యగతిక
మబల రజస్వలయౌ మీఁద నుద్వాహ
మాచరించుటకా దనన్యగతిక
మపగతపతికయౌ నబలకుఁ బెండ్లిపై
నానఁగొల్పుటకా దనన్యగతిక
ముడిగి వేదాభ్యాస మురుశిల్పముల నెల్ల
నభ్యసించుటకా దనన్యగతిక
మితరశరణమైన యిత్యాదికము సేయు
బ్రాహ్మణునకుఁ దగును బాపభీతి
ఒండుదిక్కు లేకయుండు పౌరోహిత్య
మొనరుపన్ ద్విజాతి కున్న భీతి॥ 153

ఉ॥ * వేదవిరుద్ధధర్మము లవిశ్వసనీయము లంట, యెందుకీ
సోద్యె, యొకండెఱుంగఁడిది, చూపెడు దానివియో యవే యగున్
వేదవిరుద్ధముల్, తనదు ప్రేలని తాఁ దన కన్నుపొడ్చుకోఁ
గాదె యిటుల్ వచించుటలు, కానఁడు ముగ్ధతసేతఁ డక్కటా. 154

సీ॥ తాఁ గనంబఱచిన తద్వ్రజసూచియే
విఖ్యాతమైనట్టి వేదమనియు

* 12 వ యధ్యాయము 95 వ శ్లోకములో వేదవిరుద్ధములగు ధర్మశాస్త్రములు ప్రమాణముగా నంగీకరింపబడవని యున్నది. మేము షోడశకర్మలు చేయుచున్నాము. మేము వేదోక్తముగాఁ గర్మలు చేయుచున్నాము. మాయాలుగా విశ్వబ్రాహ్మణులనేకులు బ్రాహ్మణులలో షోడశకర్మలు చేయించువా రున్నారు.

* మనుస్మృతి ద్వాదశాధ్యాయము
శ్లో॥ యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః। సర్వాస్తా నిష్ఫలాః ప్రేత్య తమోనిష్ఠా హి తాః స్మృతాః॥95॥

దానిలోన వసిష్ఠమౌని యూర్వశి
కన్నకుమారుఁడం చున్నదనియు
ఘనపురాణములఁ దజ్జని యన్యథాయుంట
పరఁగ నాచేఁ జూపఁబడినదనియు
అందుచేత వసిష్ఠు నంతరాళునిఁ జేయఁ
బూర్తిగా వీల్గాకపోయెననియు
చూచిచూచియితఁడు శ్రుతివిరుద్ధంబైన
స్మృతి ప్రమాణమనఁగఁ జెల్లదనుచుఁ
జెప్పనట్టియొక్క స్మృతివాక్కుసాధించె
నెంతకష్టపడెనో యేమొ కాని॥ 155

తే॥ * ఉత్తమంబగు శ్రుతిలోనె యూర్వశికి వ
సిష్ఠఋషి పుట్టలేదంచుఁ జెప్పఁబడియె
చదివియద్దాని రథకారజనములార!
మావసిష్ఠునిదిట్టుటల్ మానుడింక॥ 156

---

* ఋగ్వేదము ౫వయష్టకము ౪వయధ్యాయము 22వవర్గము

శ్రు॥ ఉతాసి మైత్రావరుణో వసిష్ఠోర్వశ్యా బ్రహ్మన్మనసోధి జాతః - ద్రప్సం స్కన్నం బ్రహ్మణా దైవ్యేన విశ్వేదేవాః పుష్కరే త్వాదదంత... సత్రేహజాతా విషితా నమోభిః కుంభేరేత స్సిషిచతుస్సమానం - తతోహమాన ఉదియాయమధ్యాత్తతో జాత మృషిమాహు ర్వసిష్ఠం.

వి॥ భా॥ ఉతాపిచ హేవసిష్ఠ! మైత్రావరుణ! మిత్రావరుణయోః పుత్రోసి, హేబ్రహ్మన్! వసిష్ఠ! ఊర్వశ్యా అప్సరసో మనసో ఽమాయం పుత్రస్స్యాదితి ఈదృశా త్సంకల్పాత్ ద్రప్సం రేతః మిత్రావరుణయో రూర్వశీదర్శనాత్ స్కన్న మాసీత్ - తస్మా ద్ధిజాతోసి - తథాచవక్ష్యతే సత్రేహజాతావితిఋచి - ఏవంజాతం త్వాం దైవ్యేన దేవసంబంధినా బ్రహ్మణా వేదరాశినా అహంభువా యుక్తం పుష్కరే విశ్వేదేవా అదదంత అధారయంత - తథాచఆదిత్యౌ మిత్రావరుణౌ జజ్ఞాతేఇతి ప్రకృత్య వక్ష్యతే... సత్రే బహుకర్తృకేయాగే హేతి పూరణః జాతౌ దీక్షితౌ మిత్రావరుణౌ ఇషితౌ ఏషితౌ స్వయ మన్త్రైర్జపైః నమోభిః స్తుతిభిః కుంభే వాసతీవరే కలశే సమాన మేకమేవ రేత స్సిషిచతుః అసించతాం, తతో వాసతీవరాత్కుంభాత్ మధ్యాదగస్త్యః మానః కమి ప్రమాణః

*ఆ॥ కమ్మరులగ్రితి) గ్రామపౌరోహిత్య,మాచరింపరంట యూరవినుఁడు
ఇంతపెద్దయింటియాతనిజాతివా రెట్టులాచరింతు రట్టిచెయ్వు

శా॥ అందుం గొందఱు చేతురంట, యెవరో యాచేయునాచార్యు, లే
పందల్ వీరిఁ బురోహితత్వమునకై ప్రార్థించిరో, యందుకే
ముందీతండు ప్రమాణముల్ సలుప కేమో మూలిగెన్, సల్పి యీ
చందం బన్నియుఁ గల్లలాడుటకునై శంకించినాఁడేమొకో

పృథ్వీ॥ ప్రమాణమొనరించుచుం బలుకుకల్లకే పాపమై
ప్రమాణమొనరింప కప్రతిహతంబుగా నూఱస
త్యముల్ వలుక లేదొకో, యహహ! యెంతయాలోచనం
బు మానఘునిదా మదింబొడమె, మెచ్చఁగావచ్చుఁబో

చ॥ మునిసభ మంచివాఁడగుట మూర్ఖుఁడితండని యుత్తమాటయే
యనియెఁ "బ్రమాణముల్ సలుపనంచువచించిన నేఁడువానరా
లనుపఁగనౌనువైదునకు" నంచు, మఱొక్కరెయైనఁ దప్పకా
పని విధియించియే యవలఁబన్పుచునుండిరి యక్కలాదునిన్

§ శా॥ పౌరోహిత్యమటన్న నింద్యమనుచున్ బల్కారు నేమేమియో
మూరల్ సాఁచు, సమస్తకార్యములకున్ ముందుంపఁగంబడ్డవాఁ
డే రూఢంబుగ నాఁ బురోహితుఁ, డతండే పూజ్యుఁడాదిన్, గురు
త్వారూఢుండగు వానికృత్య మెటులో నాక్షేపణీయం బహో!

---

*బ్రాహ్మణులమైన మేము సామాన్యముగా గ్రామపౌరోహిత్యము చేయము. అచ్చటచ్చట నీ గ్రామపౌరోహిత్యము చేయువారు కూడఁ గలరు.

ఉదియాయ ప్రాదుర్బభూవ తత ఏవ కుంభాత్ వసిష్ఠమపి ఋషిం జాతమాహుః హేతిపూరణః.

§ గురుబాలప్రబోధిక 201వ పుట.

వ్యా॥ శాంతికపౌష్టికాదికర్మసు పురో ధీయత ఇతి పురోధాః॥ స॥పు॥ పురోహితశ్చేదు ధాఞ్ ధారణపోషణయోః, శాంతికపౌష్టికాదిక్రియలయందు ముందరనుంచఁబడువాఁడు.

*క॥ పరుఁగ్రామపురోధకు। నిరఁటఁ దాంబూలమాది, నేమెఱుఁగుననీ
కారుఁడు, పెండ్లిసదస్యుఁ। బ్రారంభమి యతనికిడినఁ బైనగుచుండున్

†ఆ॥ అతఁడుదాహరించు నైదుగురు బ్రహ్మర్షు। లన్యసతుల బెండ్లియాడ లేదఁ
టెప్పుడయ్యెఁ బెండ్లి యా ఋషీశ్వరులకు। నీకథావిధాన మెందుఁ గలదు

చ॥ ఇటికలఁ జేర్చునప్డికద యా ఋషిపంచకముం బ్రశంసవ
చ్చుట, యటఁ గాక వేఱొకటఁ జూపెనె యాతఁడు వారిపేళ్ళు, నే
మిటికిటు వ్యర్థజల్పనము, మెచ్చెదు వారెవరిట్లు చెప్పఁ, §దే
లుటులు వీరుతప్ప నితరుల్ తొలిబ్రహ్మకుఁ బుట్టరన్నటుల్

క॥ కడు వెతకి చూచినను నగు
పడదీ ఋషిపంచకంబు పరుల కికొకటన్
అడుగడుగున వచ్చి కనం
బడుచుండును వీరి కేమి ప్రతిబంధముకో

†క॥ ఇఁక గార్గేయాగమమని। కుకవిత్వప్రాభవమునఁ గొమరారెడి వే
ఱొక తాటాకుల పొత్తము। పెకలించిరి యొందొ కాని పెద్దరికముకై

---

*సభలలోఁ దాంబూలమిచ్చునప్పుడు గ్రామపురోహితులకు ముందుగా నిచ్చుట లేదు. వారియెడలఁ గనఁబఱచు నగౌరవ మిదియొక్కటి మాత్రమే.

†నే నిదివఱకుదాహరించిన యైదుగురు బ్రహ్మర్షులు బ్రాహ్మణకన్యకలఁ దప్ప నితరులఁ బెండ్లాడినట్లు కనఁబడదు.

§పైని జెప్పఁబడినవారు తప్ప మఱియే ఋషులును నాదిబ్రహ్మనుండి పుట్టలేదని తేలుచున్నది.

†గార్గేయాగమము 2వ పుటలో నాగమములు శిల్పులచేత నే యాచరింపఁబడవలెనని చెప్పబడియున్నది. ఆపుస్తకము ముఖ్యముగాఁ బ్రతిష్ఠలవిషయములో సంబంధించి యున్నది. 7వ పుటలో నావాహనమంత్రములు శిల్పులచేతనే యధ్యయనము చేయఁబడవలెనని చెప్పబడియున్నది. కోర్టువారి రిమార్కు (ఈగ్రంథము తాటియాకులది ఇదియు నాక్షేపింపఁబడినది. ఇది నిజమైనదేయని రుజావుచేయుపరతుమీఁద దాఖల్ చేసికోఁబడినది.)

---

†గార్గేయాగమము.

......యావత్కర్మకృతం వ శిల్పికర్తృవ మాచరేతు బ్రాహ్మణోవా శిల్పా

క॥ తప్పులు కుప్పలు కుప్పలు। యొప్పెచ్చుట నేని యొకటి యుండునొ లేదో
అప్పొత్తము గొప్పతనం। బిప్పాటిదె, యదియు బుధుల కేర్పడుఁ జదువన్

క॥ శిల్పి ప్రతిష్ఠాకృత్యము। నల్పుట కర్హుండటంచుఁ జాటెడిఁ గానీ
కల్పింపదు విప్రతియ। య్యల్పకులంబునకు, దీని నరయుఁడు ప్రాజ్ఞుల్

తే॥ నల్పుదురు కాన విగ్రహాల్ శ్రమను దామె
తత్ప్రతిష్ఠాధికారముం దముకె కలద
టన్న యొక్క దురూహమై నటుల వ్రాసి
కొనినవారలు తద్గ్రంథమునను వారు

క॥ ఇది వ్రాసికొనెడినాఁటికి
మది బ్రాహ్మ్యము మీఁది బుద్ధి మరలద యా దు
ర్మదులకు, మరలినచో నా
కొదవయును బూర్తిచేసికొనియే యుందుర్

ఆ॥ విగ్రహప్రతిష్ఠ వివరింప శిల్పిదే
కాని బ్రాహ్మణునిది కాదటంచు
శిల్పి బ్రాహ్మణుండు క్షితి నొక్కరుఁడు గామి
తెల్పియుండె నేతదీయకృతియె

*తే॥ శిల్పి యితఁడొక్కఁడే కాదు క్షితిని జూడ
సాలె చాకలి మంగలి చర్మకార
జనులుగూడను శిల్పులే, కనుక వారు
నాచరింపంగఁదగును బో యాప్రతిష్ఠ

ర్చుస్య అన్యైశ్చైవకృతాయది। అనేకపాపసంప్రాప్తం బింబస్యారిష్టకం తథా। పూర్వాచార్యాదిభిశ్చైవ శిల్పియా కురుతాం తథా। వినా శిల్పించియత్కార్యం నకుర్యా బ్రాహ్మణాదిభిః।......ప్రథమం శిల్పినాచైవ ఆశీర్వాదం విధీయతాం। అనంతరంచ విప్రాణాం ఆశీర్వాదం తథైవచ।...

*గురుబాలప్రబోధిక 254వ పుట

శ్లో॥ తక్షాచ తంతువాయశ్చ నాపితో రజకస్తథా। పంచమశ్చర్మకారశ్చ కారవ శ్శిల్పినోమతాః॥

ఆ॥ శిల్పులగుదుమన్న జిక్కదు బ్రాహ్మణ్యంబు చిక్కెనేని ప్రతిష్ఠ చెదరిపోవు
వీరు తెచ్చుకొనిన వింతగార్గేయాగ।మంబె గొంతుకురిగ మాటాఁడుదకు
కం॥ సకలస్మృతిరత్నంబులఁ। బ్రకటితమయ్యెం బ్రతిష్ఠ బ్రాహ్మణకృతిగా
ఇఁక మనగార్గేయాగమ। మొకఁడే శిల్పికి విధించుచున్నదిదానిన్
కం॥ అవనీస్థలిఁ బ్రథితములై। శివవిష్ణ్వాగమములెన్నొ చెల్వారఁగ ని
ష్ఠైవనికి సంగీకార్యం। బవు నీగార్గేయఫక్కి యప్రశుతమగుటన్
*చ॥ రథమును జేయువెల్లరును రమ్యముగా రథకారనాములై
పృథివిఁ జెలంగవచ్చునని ప్రీతి వచించియున్ను క్రమ్మఱన్
ప్రథమపు మూఁడు వర్ణములఁ బర్వెడివారల కేరికేనియున్
రథమును జేయఁ దత్పదము రాజిలునన్న ద్విరుక్తిగాదొకో
కం॥ ఇట్టి ద్విరుక్తి దురుక్తులె
పుట్టెడుగల వితనిసాత్యమునఁ గాని కనన్
గట్టి దొకమాటయేన్ గను
పట్టదు, శోధింపుఁడింక బాగుగ మీరల్
తే॥ "పృథివి రథకారులందురు రథముఁ జేయు
జనములను గాని యది యొక్క జాతి కా" ద
టంచు మును చెప్పి యామీఁద ననియె మరల
"ఉండె రథకారులను జాతి యొకటి,, యనుచు॥
♦క॥ రథకారజాతియొక్కటి। పృథివిం గలదంట గాని పేరునకుం ద
ద్రథకారజాతివారికి। రథకృతిసంబంధ మొక్కరవ లేదఁట చూ

క్రాను.

మాకుఁ బ్రమాణగ్రంథములు (శ్రుతులు స్మృతులు పురాణములు) *రథమును జేయు వారందఱు రథకారులని పిలువఁబడవచ్చును. అది యొకజాతి కాదు. ఆ పేరు వృత్తిని మాత్రమే తెలియఁజేయును. వృత్తివలన రథమును జేయువాని కెవనికైనను మొదటి మూఁడువర్ణములలో రథకారశబ్ద మన్వయించును.

♦రథకారులను జాతి యొకటి కలదు కాని వారికి రథముఁ జేయువృత్తితో సంబంధము లేదు.

*ఉ॥ సంకరజాతి కాని యది స్వచ్ఛము కాదఁట, యద్దియిప్పు డీ
వంకలఁ బ్రాణముల్గలిగి వర్తిలుచున్నదొ లేదొ స్వాత్మకున్
శంకయె యంట, యా యధమజాతి కుదీరితమైన వృత్తి యే
పొంకపుదో యెఱుంగఁడఁట, బొంకిన నీవిధి నుండనోఁగదా
♦క॥ కంచరి కమ్మరి కాసెయ। టంచుం గమసాలి యనుచు నాత్మీయులు పి
ల్పించుకొనుచుందురఁట, యవి యెంచంగన్ వృత్తిఁ బట్టి యేర్పడెనఁటగా
ఆ॥ మ్లేచ్ఛముఖ్యజనులు మెలఁగుచునున్న వార్
వీరివృత్తులందు వేడ్కనిపుడు
కాని వారి నెవరు కమసాలులను పేళ్ల
వాడుచుంటగనము వసుధలోన
ఉ॥ చెప్పులఁ జేరగాండ్రెవరొ చెప్పుడియిప్పుడు పట్టణంబులన్
గొప్పకులంబు వారకద, జనుల్ మఱివారిని జర్మకారులం
చిప్పుడు వాడుచుండిరొకొ, యెట్టిక వృత్తిని బట్టి యట్టి పే
ళ్లుప్పతిలున్ ధరిత్రిపయి నొక్కకులానకు మాత్ర మారయన్॥
§క॥ పంచాణపు గులమేయిల నెంచంగన్ లేదటంచు నితఁడు వచించెన్
ప్రాంచులు కొందఱు తార్వచి।యించిరి వీరిదె యటంచు నెఱుఁగం గతమున్

*ఆజాతి సంకరమైనది కాని యసలైనది కాదు. ఆ రథకారవర్ణ మిప్పుడు జీవించి యున్నదో లేదో నాకుఁ దెలియదు. రథకారజాతికి విధింపఁబడిన వృత్తి యేదియో నేను జెప్పలేను. మా బ్రాహ్మణజాతిలోఁ దక్షకులను వారు లేరు. ఎవరేపని చేయుదురో వారి నట్లు పిలుతురు.

♦మాలోనైనను బంగారపుఁ బని చేయువారిని గమసాలులని పిలుతురు. ఆ పేరు వృత్తివలన నుత్పన్నమైనది.

§పంచాణ యని పిలువఁబడు కులము లేదు.

§శబ్దరత్నాకరము 628 వ పుట

పంచాణంబు వాఁడు-ద్వ-వి.-శిల్పి

బ్రౌణ్యనిఘంటువు,

పంచాణము-Workmen, mechanics or handcraftsmen The united five castes of the carpenter, blacksmith, brazier, goldsmith and stone-cutter పంచాణమువాండ్లు people of these castes.

*తే॥ ప్రజల కుపయోగకరములౌ పనులనెల్ల
సలుపుచుండ్రిట యీతనిజాతివారు
అకట! యీనుడి కడు పరిహాసపాత్ర
మగుట గానఁడు నిజఘనతాతురతను॥ 185

సీ॥ కలధౌతమయములౌ కమనీయభూషల
హెచ్చుకూలికిఁ జేసియిచ్చుటయును
విషమదారుగణంబు వివిధరీతులఁ జెక్కి
ఘనరథగృహములం గట్టుటయును
కృష్యాదికంబైనక్రియకు సాధనములౌ
హాలకులిశాదులన్ సలుపుటయును
త్రప్వాయస్తపనీయరాజతపాత్రముల్
మదికినింపగులాగ మరుచుటయును
కఠినశిలలెల్ల బ్రద్దలుగా నొనర్చి
దేవతావిగ్రహంబులం దీర్చుటయును
ఆదిగాఁగల కొన్ని కార్యములె వీరి
వలన నగుఁగాని కానివి కల విఁకెన్నొ॥ 186

సీ॥ చీనిచీనాంబరాల్ చిత్రచిత్రముగ నే
యుట యొక లోకోపయోగికృతియె
మురికివో వసనముల్ కరము తెల్లగఁ జేసి
యొసఁగుట లోకోపయోగికృతియె
శోభరా మొగమున క్షురకర్మ మొనరించి
యేగుట లోకోపయోగికృతియె
బహువిధంబులుగాఁగఁ బాదరక్షలమర్చి
యుంచుట లోకోపయోగికృతియె

*మాపలమువారు మనుష్యుల కుపయోగకరములైనవృత్తులన్నిటి నవలంబింతురు.

పతదాదికంబు లెన్నియో కలవింక
క్షితిఁ బ్రజోపయోగికృతులు దలఁప
అవ్వియెల్లఁ దామె యాచరించినఁగదా
తా వచించుమాట తథ్యమగుట॥ 187

*క॥ తా బ్రాహ్మణుఁడై రథములఁ బ్రబలుగఁ జేయు వానికర్థము చెప్పెన్
స్త్రబగ రథకారో నామ బ్రాహ్మణయ నెడిచోటమది కెక్కుమిచేన్॥

†క॥ ఒక బ్రాహ్మణుఁ డావృత్తిని
బ్రకటంబుగఁ బూనినటులఁ బలుకుటకై పూ
ర్వీకు లది వాడిన వారఁట
ఇఁకఁ గౌముది యితనియొద్దనే చదువవలెన్॥ 189

§క॥ అబహిష్కృతశూద్రుండై ప్రబలునయస్కారుఁ డితఁడు పాణినిమతరీ
తిఁ బడాయి కొట్టుచేమో కబురులు చెప్పంగఁ బూనెఁ గానక దానిన్॥

@క॥ విశ్వబ్రహ్మోపనిష త్తీశ్వరుఁ డుంజూపఁజాలఁడిల సాధముగన్
విశ్వబ్రహ్మపదంబే విశ్వంబున లేకయుండ వెలయున దెటులన్ 191

*శివ రుద్రదస్తావేజా (సిద్ధాంతకౌముది)లో "రథకారో నామ బ్రాహ్మణః" యనునది వర్ణమువలన బ్రాహ్మణుఁడై వృత్తివలన రథకారుఁడైనవానికి సంబంధించినది.

†ఒక బ్రాహ్మణుఁ డావృత్తి నవలంబించినట్లు తెలియఁజేయుటకై యది వాడఁబడినది.

@మాప్రవరఖండవిశ్వబ్రహ్మోపనిషత్తునందు వివరింపఁబడియున్న దిమాప్రవరఖండకొఱకు నేను పురాణములలోఁ జూడలేదు. వైదికులగోత్రములను నేను సాంగముగాఁ జెప్పజాలను. వారు వసిష్ఠునియొక్కయు రాజఋషులయొక్కయు సంతతివారు. భరద్వాజకౌండిన్యప్రముఖగోత్రములవారు వైదికులు. పుస్తకావేశలేక భరద్వాజ గోత్రి ఋషుల మూలముఁ జెప్పలేను.

§సిద్ధాన్తకౌముదీ

"శూద్రాణామనిరవసితానామ్" ౨-౪-౧౦। అబహిష్కృతానాం, శూద్రాణాం ప్రాగ్వత్। "తక్షాయస్కారమ్" పాత్రాద్బహిష్కృతానాంతు, "చండాలమృతపాః"॥

తత్త్వబోధినీ,

- శూద్రాణామ్* త్రైవర్ణికేతరమనుష్యపర శ్శూద్రశబ్దో, నతు శూద్రత్వజాతిపరః। అనిరవసితానామితినిషేధాత్ * పాత్రాదితి* యైర్భుక్తే "భస్మనాశుధ్యతే కాంస్యమ్"

ఆ॥ ఉపనిషత్తు లెన్నొ యుండియుంట నిజంబె
కాని యిద్ధియుంట కల్లమాట
వ్రాసికొనినవారు వారె విశ్వబ్రహ్మ
యుపనిషత్తటంచుఁ గపటమతిని॥ 192

ఆ॥ ఉపనిషత్తులనఁగ నుర్వి వేదాంతముల్
వానిలోన నాత్మవస్తుతత్త్వ
ముండుఁగాని ప్రవరఖండ మెటుండెడి
స్వర్ణమపహరించుజాతిఁగూర్చి 193

ఆ॥ కుంభినీసురులకు గోత్రప్రవరనిర్ణ
యంబుచేసియుంచి రాదిమునులు
వర్తిలంగవలయు బ్రాహ్మణులైనచో
వీరి ప్రవరగోత్రవివర మందు 194

కం॥ విశ్వబ్రహ్మపదంబే। పశ్చాలపనంబు మూఢ్యవ్యర్థము గాఁగన్
విశ్వబ్రహ్మోపనిష। త్తే శ్వేతనుభవుండు చేసెనీజాతికిఁగా 195

ఆ॥ బ్రాహ్మణత్వమనెడిబ్రహ్మగహనుపట్టి। యేడిపించుచుంటనిట్లువీరె
పోగుచేసినారుపూనివిశ్వబ్రహ్మయుపనిషత్తటంచు మత్తచిత్త 196

తే॥ అచ్చువేయించి క్రొత్తగా నపుడె దాని
కోర్టునకుఁదెచ్చె నా కట్టుగొట్టుజనము
ప్రస్నుపేరైనఁ బ్రమరింపఁబకమి దాన
కడకుఁగ్రోసెను ధర్మాధికారి కినుక 197

*కం॥ లేకయె బ్రహ్మజ్ఞానం। బేకరణినొ బ్రాహ్మణుఁడగునీతని యున్నం
బేకులము వారుగూడను। నాకొనిభుజియింపరంటయుక్తమె మహా

ఇత్యాదిషట్కృత్యుక్తసంస్కారేణాపి। పాత్రసంశుద్ధ్యతి తేషామిత్యర్థః॥

---

*విశ్వబ్రాహ్మణులనిపాడఁబడు బ్రాహ్మణులే నిజమైన బ్రాహ్మలు- బ్రహ్మజ్ఞానము కలిగిన బ్రాహ్మణులితరు లుండవచ్చును. మాబ్రాహ్మణులు బ్రహ్మజ్ఞానములేకయు బ్రాహ్మణులని పిలువబడుదురు, ఏలయన, బ్రహ్మజ్ఞానము మానసపాపం క్తికిఁగాని సహా
ఙ గహాపఁగాని స ంబంధింపదు

ఆ॥ విశ్వపదము మొదటవెలయు బ్రాహ్మణపద
మెట్లు గ్రంథరాజి నెన్నఁబడదొ
వాస్తవముగ, నట్లుψ వైదికబ్రాహ్మణ
పదముకూడ నెన్నఁబడదయుంట॥ 199

ఆ॥ పడకపోవుఁగాక బ్రాహ్మణపదమున
కది విశేషణముగఁ గుదురఁగలదు
విశ్వపదము నట్టు లీశ్వరుఁడైనను
జేయఁగలఁడె తద్విశేషణముగ॥ 200

ఆ॥ § బ్రాహ్మణప్రసాదభక్షణమునకునై
యాసచేయుచుందు రఖిలజనులు
సత్యమైన బ్రహ్మజాతిప్రసాదంబు
మూలఁడైనఁగుమవఁ డేలొ కాని॥ 201

క॥ రాకుండి* మహాన్యాసము। పోకుండెశివాలయమ్ముపొంతకితఁడెటో
కాకుండిన నన్యాహ్నము పి। నాకిందాఁకుచు నెయంమున వసియించున్

క॥ కాన మహాన్యాసంబున్ రానిజనుల్! శివునిగుడికి రాకుఁడుమీరల్
హా! నిత్యాం బభిషేకము। మానుకొనన్ వలసె ముగ్ధమానవులింకన్

ఆ॥ ఇంతచదువుచదివి యిదమిత్థమని చెప్పఁ
గలసమర్థుఁ డేమికారణమున
నభ్యసింపకుండె నామహాన్యాసంబు
బోధపడదు నాదు బుద్ధికింత 204

ψ వైదికశబ్దము విశ్వబ్రాహ్మణశబ్దమువలెనే యేగ్రంథములయందును గాన్పింపదు.

§ ఇతరవర్ణస్థులు సామాన్యముగా మాయిండ్లలో భోజనముచేయరు. వైశ్యులు మాతో భుజింతురేమో నాకుఁ దెలియదు. శూద్రులుకొందఱు భుజింతురు- మావర్ణస్థుల యిండ్లలో నన్యకులజులు భుజించుచుండఁగా నేను జూడలేదు.

* మహాన్యాసము నేర్చుకొనందువలన నీ శివాలయములోనికిఁ బోవుటకుఁ బ్రయత్నించలేదు.

చం॥ ఋశివుగుడి కెచ్చటేనియును స్త్రీయులు పోవ్వరటంచుఁ గాఁడంట కా
ని వెదకి భట్టిప్రోలొకటి నేర్పునఁజూపెను, దాన స్త్రీయులే
శివునిప్రతిష్ఠ చేసిరఁట, నీవయొనర్చెదరంటయుంద, త్రా
వివరము భట్టిప్రోల్జనులె వే లిఖియింతురుగాక యాద్యతిఁ 205
కం॥ § విశ్వబ్రహ్మపదార్థము। విశ్వమయుండనుటఁ జేసి విశ్వజగతిపై
విశ్వబ్రహ్మోపనిష। త్తశ్వారూఢునివిధాన నగుపడునఁటగా॥ 206
మహాస్రగ్ధర
ఇగి యున్మత్తప్రలాపం బిఁక నగుటకునై యేమిసందేహమో మీర్
మదిలో రోజించుఁడార్యుల్! మతిమతి, యిటు లేమద్యపుంబోలి యాతం
డెడిరో వాక్రివ్వ న్యాయంబిడఁదగునథలో నిద్దితప్పంచనంగో
విదు లేలేరైరి, యాదృగ్విధసభ నిఁక నేఁటిక సత్యంబు తేలుఁ 207
ఆ॥ ఉర్విఁ బెక్కుకృతులనుండె* విశ్వబ్రహ్మ
పదమటంచు నితఁడు పలుకుఁగాని

---

‡మావర్ణములు దేవాలయములోనికిఁ బోవుచుండఁగా నేను జూడలేదు. భట్టిప్రోలులో విశ్వబ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠితమైన దేవాలయ మొకటికలదు. అర్చకుఁడు విశ్వబ్రాహ్మణుఁడే. అందఱును గుడిలోనికిఁ బోదురు. శాది సుపర్ణ సగోత్రము మూలఋషు లయిదుగురు. ఈపసుపర్ణ విశ్వజ్ఞ శాం తౌరసేవ సాంఖ్యాయనులు. విశ్వబ్రహ్మోపనిషత్తుఁ జూచి ఋషులయొక్క సాంప్రదాయము చెప్పఁగలను. ఉపనిషత్తులు నూటయెనిమిదికిఁ బైఁగాఁ గలవు సంఖ్యనిశ్చయింపఁబడలేదు. అవియన్నియు వేదముల నుండి సంగ్రహింపఁబడినవి విశ్వబ్రహ్మోపనిషత్తునం దన్ని వేదములనుండియు నెత్తివ్రాయఁబడినవి కలవు కొన్ని యుపనిషత్తులలో నెచ్చటినుండి సంగ్రహింపఁబడినవో వివరింపబడియున్నది మా మాతామహునిది సానగగోత్రము గోత్రఋషులపే ళ్లుపనిషత్తులయందును వేదములయందును బురాణములయందును గానుపించును. ఏపురాణములలో నే వేదములలో నేయుపనిషత్తులలోఁ గనుపించునో ప్రత్యేకముగాఁ జెప్పలేను. నేనందులను బరిశీలింపవలెను.

§విరాట్పురుషునకు విశ్వబ్రహ్మశబ్దము పర్యాయపదముగుటచే విశ్వబ్రహ్మోపనిషత్తెల్లయెడలను గనుపించవలెను. ఎందులో విశ్వబ్రహ్మోపనిషత్తునుగుఱించి నూచింపఁబడియున్నదో నాకు జ్ఞాపకములేదు.

*విశ్వబ్రహ్మపద మనేకపుస్తకములలో వాడఁబడియున్నది.

చూపఁడొక్కటేని శుద్ధమౌగ్రంథం బి
కెట్లు కల్లగాదో యిద్దిచెప్పుఁడు॥ ౨౦౮
కం॥ కాత్యాయనసూత్రంబుఁట। యత్యుత్తముఁడై నయితని, దాతమ వాఁడౌ
కాత్యాయనుఁడే మమ్ముల। స్తుత్యులుగఁ వ్రాసినాఁడు, చూడుఁడు దానిన్
సీ॥ తనదు నాగరఖండమున "మనుస్సానగ
గోత్రిన్య" యనుముక్కకుం బ్రథమము
మనువె సానగుఁడంచు ఘనతరార్థము చెప్పెఁ
బదుగురునవ్వ నీపండితుండు
ఆమీఁద విడఁదీసియడిగితి‡ "గోత్రిన్య"
యనుచోట వచియింపు మర్థమనుచు
అపుడు "గోత్రముయొక్క" యనియు "గోత్రమునకు"
ననియు వక్కాణించె నర్థమతఁడు
అది పరప్రతారణార్థమా నర్థమో
లేక యవిదితార్థమో కనుండు
ఈప్రలాపములకు నేవగింపనికోర్టి
కెట్లు నర్మసూత్మ మెఱుఁగఁగలదు॥ 210

౷మాది కాత్యాయనసూత్రము-కావలసినయెడల గోత్రిఖండమును జూపింపఁగలను-విశ్వరూపాచార్యులు బ్రాహ్మణుఁడు-ఆయనసంతతివారు మాకు బంధువులుకూడనైయున్నారు. భాగవతముకూడఁ బ్రమాణగ్రంథమే-

‡గోత్రిస్యయనఁగా గోత్రమునకనికాని గోత్రముయొక్కయనికాని యర్థము-2 వ మార్కుదస్తావేజు (వజ్రసూచికోపనిషత్తు) 848 వ పుటలో వసిష్ఠుఁ డూర్వశికి జన్మించినట్లు చెప్పఁబడినది-దేవీభాగవత మష్టాదశపురాణములలో నొకటికాదు బ్రహ్మకైవర్తపురాణ మష్టాదశపురాణములలో నొకటి-మత్స్యపురాణముకూడఁ బ్రమాణగ్రంథము-వసిష్ఠుని కతమాల గృహిణియైనట్లు మనుస్మృతియందుఁగలదు-మత్స్యపురాణమందు నారదున కరుంధతి సోదరియైనట్లుకలదు-విద్యారణ్యభాష్యము వేదములకుఁ బ్రమాణగ్రంథము-

క॥ ‡శిల్పము బ్రాహ్మణవృత్తిగఁ
దెల్పంబడ దెచటననియుఁ దిండికిలేమిన్
స్వల్పవుఁబనినే తమవారీ
కల్పనచేసికొనిరనియుఁ గడకితఁ డొప్పెన్॥ 211

చ॥ నిజము స్వజాతివృత్తులను నిందకపొట్టియనేరు లియ్యెడన్
గజిబిజియాచుఁ దుట్టతుదఁ గానిపనుల్ పొనరించుచున్న వా
రు జగతిఁ గాని శిల్పములె రూఢిగఁ గైకొనుచుంటలేదు, స
ర్వజనులు వీరిజాతి నదెవర్తనమందు మెలంగుటేలొకో॥ 212

సీ॥ భూములనార్జించి భూరికృషిక్రియ
నెందఱుబ్రతుక రీయిలను జనులు
హూణకలన్ నేర్చి యుద్యోగవిధులచే
నెందఱుబ్రతుక రీయిలను జనులు
క్రయవిక్రయక్రియాకరణ పారీణులై
యెందఱుబ్రతుక రీయిలను జనులు
వేదశాస్త్రపురాణవిఖ్యాతకలలచే
నెందఱుబ్రతుక రీయిలను జనులు

ఒక్క తమరె మొదటినుండియు శిల్పజీ
వనులుగాగ నున్నవారుగాసి
హెచ్చుకులము వాఁడు బిచ్చగాఁడొఁగాక
శిల్పమునకుదిగనె యల్పమనక 213

‡బ్రాహ్మణునకు శిల్పమువృత్తియనియెచ్చటను జెప్పఁబడియుండలేదు-సామాన్యముగా జీవనముకొఱకేర్పఱచుకొన్న పనులలో నిదియొకటి. మాజాతీయులలో నెక్కువమందిపనిపాటలవృత్తి నవలంబించుటలేదని నేను జెప్పలేను శివ మార్కుదస్తావేజు (బ్రాహ్మణోత్పత్తిమార్తాండము)లో శ్రుతులనుండి యు స్మృతులనుండియుఁ బురాణములనుండియు సంగ్రహించినవాక్యములుగలవు.

ఆ॥ §విప్రులీరలనుచు వెక్కిరించుచుచుండి
రితనిజాతివార లింతవఱకు
ఇతఁడువచ్చిమాకు ‡ విప్రధర్మమే
నిడక లాగుకొనె నిఁకేదిదిక్కు 214

క॥ ఈమాడ్కి సాక్ష్యమీతఁడు
ప్రామాణ్యవిదూరముగను బలుకు టటుండెన్
దా మనసువచ్చినట్టుల
నేమొయనర్థములఁ జాల నేకరువెట్టెన్ 215

క॥ ఇటువంటి వ్యర్థవాక్కుల
కెటులీయుదునుత్తరంబు, నిప్పటి కిన్నా
ళ్ళిటికిఁ బయినయ్యో నేత
త్కుటిలోక్తుల ఖండనంబుఁగూర్చిన పద్యాల్॥ 216

‡విప్రపదము మాకుఁగూడఁ జెల్లును. "రథకారో నామబ్రాహ్మణః" అనువాక్యముదాహరణముగా నీయఁబడినది. అది సంజ్ఞనుపయోగింపఁబడియున్నది. అక్కడ రూఢార్థముగా నుపయోగించినది కాదు. ఆపదమునకు యౌగికార్థముకూడ నుపయోగింపవచ్చును. అన్నిటిలోను రూఢార్థమే ముఖ్యమైయున్నది. కౌముదిలో యౌగికార్థమునందుపయోగింపఁబడినది. షట్కర్మలు వేదమంత్రములతో బ్రాహ్మణులే చేయవలెను. శ్లోకరూపములైన యితరమంత్రములతో నితరులీషట్కర్మలు చేయవచ్చును. అందులకిప్పు డాధార మేమియు గ్రంథరూపమైనది చెప్పలేను అదికమలాకర స్మృతిలోనున్నది. అగ్రతాంబూలము సభలలో బాగుగాఁ జదువుకొన్నవాండ్రకిత్తురు. పురోహితుఁడుకూడ సంస్కారియైననిత్తురు. సంస్కారియైనప్పటికి గ్రామపౌరోహిత్యము చేయువానికి మాత్రమీయరు. శైవసిద్ధాంతప్రకారము ఖననము ముఖ్యము. కలియుగములోఁ బరాశరస్మృ

§మాణాంపతి యప్పాకణ్ణాచారిగ్రాసిన విప్రమాయావేశవిభంజనమంత్రోపదేశము 11వపుట.

నానాగోత్రస్థులుగాను శ్రౌత్రశ్రౌత్రమతములుగలవారుకాను స్వకులాభిమానము గలవారుగాను మనుమయమున్నగు పంచబ్రహ్మజాతిస్థులయందమాయతిగలవారైనవిప్రనామధేయంబుధరించిన బాపలు శిల్పులచే భయపరుచబడినవారుగాను పాపకార్యధురంధరులుగాను కాలముగడుపుచున్నారు. ఓరాజపుత్రులారా! విప్రులచేగల్పింపబడిన మాయయనెడు పర్వతమునకు వజ్రాయుధతుల్యమగువచనమును శ్రవణించుదురుగాక.

ఆ॥ తిట్టె వైదికులను దిట్టెవాసిష్ఠుల
నింకఁ దిట్టెఘనుల నెవరెవరిని
న్నాఱుమాటలేల నోరికివచ్చిన
ట్లెల్ల మాటలాడె నేమిచెపుదు॥ 217

క॥ § తరువాతిసాక్షి మాయూర్
కరణమురంగయ్య, యతనికరణీకంబే
దురితమ్మున నోపోయియె
మొరలిడెడిం బ్రకృత, మేమిముచ్చటలింకన్॥ 218

క॥ ఐనను నేతత్సాక్ష్యము।లోనంగల తత్త్వమున్ విలోకించి జనం
బౌననఁగఁ బ్రథానాంశం।బేనిగనంబఱచుట వ్రాఁకృత్యంబనుచున్ 219

తి ముఖ్యముగా నవలంబింపఁదగినగ్రంథమైయున్నది. స్మృతు లనంతములు. బుక్కరాయనికి విద్యారణ్యులు మంత్రిగానున్న ట్లతనివిషయమైనచరిత్రలో నున్నది...వెలవర్తి ఆంజనేయశాస్త్రి వ్రాలు...

§ ...1911వ సం॥ 9వనవంబరు...ప్రతివాదులతరఫు 8వసాక్షి...జానపాటిరంగయ్య...జానపాడు............మాగ్రామములోఁ బాతపాటమ్మ పోలేరమ్మ లను రెండుదేవతలు కలవు. పాతపాటమ్మగుడి యున్నము చినవీరయ్య పట్టాభూమిలో నున్నది. ఆగుళ్ళలో విగ్రహరూపములేని రెండుశిల లుంచఁబడియుండెను. ప్రకృతము మాగ్రామపు రైతులు రెండువిగ్రహములను జేయించి తెచ్చిరి...పాతపాటమ్మగుడిపురాతనమైనదిగానుండి శిథిలమైనందునఁ గ్రొత్తగా మరమ్మతుచేయించఁబడెను. కుమ్మరివాఁడే పూజారి-దేవతలఁ గుమ్మరివాఁడును జాకలివాఁడును నలంకరింతురు. విశేషము స్వభు బొగ్గవరపుఁ బెదఅచ్చయ్యయు నున్నము చినవీరయ్యయు నీగుళ్ల పెత్తనదారులు. వారు చందా వసూలుచేసిరి. వైదికులుకాని నియోగులుకాని యీదేవతలఁ బూజింపరు. బ్రాహ్మణులు నైవేద్యమీయరు. బ్రాహ్మణులు తమయిండ్ల గోడలమీఁదఁ గుంకుమపసుపులతో నలంకరించి పూర్వోక్తదేవతాభావనతో నచటఁ బూజింతురు. పోలేరమ్మగుడియు నూతనముగాఁ గట్టఁబడెను. అదికూడ రైతులచేతనే కట్టఁబడెను. బ్రాహ్మణులు చందా యీయలేదు. వాది చందాయీయలేదు. వాదికాని వాదికుటుంబములోఁజేరిన మతియొకరుకాని యెప్పుడునీదేవతలఁ బూజించియుండలేదు. ఏడేండ్లక్రింద రైతులీరెండుదేవతలకు నారాధ్యునిచేతఁబ్రతిష్ఠచేయించిరి. యంత్రముకేసివిగ్రహముల క్రింద

క॥ ఏతద్వ్యవహారమున నాఁ।డీగతిఁ జూపుమున్నిడిన*సాక్ష్య మెటులుండెనో యి
ప్పేటను నుండెనో యా।యాతతభేదంబుమాత్రమగుపడుచిలలిన్ 220

ఉ॥ ఈగతిసాక్ష్యమున్న దువ నేర్పడియుండినయట్టిహేతువుల్
ప్రాగుదితంబులేయయి విరాజిలుచున్న వికాన నచ్చటన్

నుంచఁబడిన బంగారపుఱేకు పోయినది. అందువలన దేవతలసత్తా తొలఁగినదని గణాచారులు చెప్పిరి. అందుపై గ్రామస్థులు కమసాలికులస్థుఁడైన పోలేటి లక్ష్మయ్యచేత మరలఁ బ్రతిష్ఠచేయించిరి. 2,3,4,5ప్రతివాదులు ప్రతిష్ఠాసమయమున నచ్చటలేరు...1వప్రతివాది ప్రతిష్ఠచేయించినతరువాత దేవతల గ్రామస్థులు పూజించుచునేయున్నారు. ప్రతిసంవత్సరము వీలైనప్పుడెల్లఁ గొలుపులుచేయుచున్నారు. కడపటిప్రతిష్ఠతరువాత 4కొలుపులుజరిపిరి. ఇప్పటికి 2మాసములక్రిందఁ గడపటికొలుపుజరిపిరి. ప్రతివాదులు విశ్వబ్రాహ్మణులనికూడఁ బిలువఁబడుదురు. (క్రాసు)2,3సంవత్సరములనుండి కొంతమందిరయితులు ప్రతివాదులను విశ్వబ్రాహ్మణులని పిలుచుచున్నారు. ప్రతివాదులకులస్థులు కూడఁ దమలోఁదాము విశ్వబ్రాహ్మణులని పిలుచుకొందురు. ప్రతివాదులకులస్థులు కమసాలులనియు విశ్వబ్రాహ్మణులనియుఁ బిలువఁబడుచున్నారుకాని బ్రాహ్మణులనిపిలువఁబడుటలేదు. వాండ్రయిండ్లలో మేము భోజనముచేయము. ఇంక నెవరు తినునది నేనెఱుఁగను-ప్రతివాదులకులస్థులు, వ్యవసాయము వడ్రంగము కమసాలపని చేయుదురు-నాకుఁదెలిసిన 25 సంవత్సరములనుంచి గ్రామస్థులు గుళ్ళలోపలికిఁ బూజచేయుటకుఁ బోవుచున్నారు...బ్రాహ్మణులు బోనములుచెల్లింపరు...గ్రామనైవేద్యము కరణముచే జెల్లింపఁబడుచున్నది- నేను గుమ్మరివానికి బియ్యమిత్తును-వాఁ డన్నము వండి గుడికిఁదీసికొనిపోవును.

---

*...సబ్ మేజస్ట్రేటుకోర్టులో...ముద్దయిలతరఫు 1వ సాక్షి...జానపాటిరంగయ్య...

నాగ్రామంలో పోలేలమ్మపాతపాటెమ్మ...లవిగ్రహములుశిక్షకావడంవల్ల...1టో ముద్దాయితో ప్రతిష్టచేయించినారు......నేను బోనము చెల్లించినాను. తక్కిన బ్రాహ్మణులు యెవరు చెల్లించలేదు. కంసలబత్తునివల్ల ప్రతిష్టచేయించినారుకనుక మేము బోనము యివ్వడంలేదని 1, 3, 4, 5సాక్షులు అన్నారు. అందుపయిన నేను బోనము యివ్వడంలేదని 1, 3, 4, 5 సాక్షులు అన్నారు. అందుపయిన నేను 1, 3, 4, 5 సాక్షులను కంచలబత్తునివల్ల ప్రతిష్టచేయను మొదట వొప్పుకొని యిప్పుడు యెందుకు బోనముయివ్వరని అడిగినాను. యిందుకు 1, 3, 4, 5 సాక్షులు జవాబు యివ్వలేదు...

బాగుగఁ జూచుకొండనుచుఁ బౌరకరాజికివిన్నవించి యే
నేగుచునుంటి శీఘ్రముగ నింకొక * బుద్ధిమదగ్ర్య పాలికిన్॥ 221

క॥ సామాన్యుఁడుకాఁ డాతఁడు। శ్రీమంతుఁడు § నాలుగునూర్ల సిస్తేటేటన్
గామించికట్టునఁట. యిఁక। నేమాత్రమబద్ధమాడఁడే హేతువునన్॥ 222

ఆ॥ సిస్తు నూర్లకొలఁదిఁ జెల్లింపనేచూడుఁ
డప్పు వేలకొలఁదిఁ నలరదొక్క

కమసాలులు ప్రతిష్ఠచేసినందువలన బ్రాహ్మణులును వాదియూ నైవేద్యముతీసికొనివచ్చుట కిష్టపడలేదని నేను చెప్పినానేమో నాకు జ్ఞాపకములేదు-విశ్వబ్రాహ్మణులుప్రతిష్ఠచేయవచ్చునాయని వాదితోను మఱికొందఱితోను యోజించినాను-చేయవచ్చునని చెప్పినారు-నైవేద్యములవిషయమై వారి నడుగలేదు-క్రిమినల్ కోర్టులో నేను సాక్ష్యము చెప్పినాను-నాకుఁజదివివినిపించిన యీసాక్ష్యములోవలె విశ్వబ్రాహ్మణులు ప్రతిష్ఠచేయవచ్చునని యొప్పుకొనియు మరల బోనము లెందుకుఁజెల్లింపరని వాదినిగాని తక్కినబ్రాహ్మణులనుగాని నేనడుగలేదు-నాసాక్షికైఫియ్యతు చదివివినిపించినారు-నేను దస్కతుచేసినాను.

కోమట్లుకూడ వండిననైవేద్యము చెల్లింపలేదు-కొంతమంది బియ్యమునుమాత్రమిచ్చినారు-వారిపేరులు చెప్పలేను-బ్రాహ్మణులలో నెవరును జెల్లింపలేదు- 1 వ ప్రతివాదిప్రతిష్ఠచేయునప్పుడు వాది యున్నాఁడు-నాకుదెలిసియున్నంతవఱకింతకుఁబూర్వము విశ్వబ్రాహ్మణు లెప్పుడును బ్రతిష్ఠచేసియుండలేదు వాదియన్నకు నేను దురు పార్టీదారుఁడను వాదియన్న నామీఁద నొకక్రిమినల్ చార్జి తెచ్చినాఁడు. నేనుగూడ రిమేండులోనున్నాను మేమొకరిపైనొకర మితరవ్యవహారములుకూడ జరుపుకొనియున్నవారము. 1వ ప్రతివాది ప్రతిష్ఠజరుపునప్పు డతని కతఁడే యజమానుఁడుకాని యితరుఁడెవఁడును యజమానుఁడులేఁడు. (ఈప్రతిష్ఠవిషయమైజరిగిన) క్రిమినల్ కేసులో నున్నము చినవీరయ్యకూడ నొకముద్దయియే. గుండాలము త్రయ్యపైనొకరేఫ్ కేసువచ్చినది. నే నతనిపక్షమున సాక్షిని...

*...1911వ సం॥ 9వ నవంబరు...ప్రతివాదులతరఫు 4వ సాక్షి, ఉన్నము చినవీరయ్య...జానపాడు...

§... నేను రు 400-0-0ల సిస్తు కట్టుదును మాగ్రామములోని పాతపాటమ్మ పోలేరమ్మగుళ్ళను నేనెఱుఁగుదును.

సిస్తు నధికముగను జెల్లించినంతనే
కల్లవలుకఁడనుట పొల్లుమాట॥ 223

ఉ॥ * పుట్టుకతోనె శూద్రునకుఁ బుట్టు నసత్యముఖాఖిలంబులౌ
చెట్టగుణంబు, లవ్వి ద్విజసేవయొనర్పఁ గ్రమక్రమంబుగన్
గిట్టును, బ్రాహ్మణుండనినఁ గేవల నింద్యుఁగఁజూచునట్టివాఁ
డెట్టు లబద్ధమాడఁడిఁక నెక్కువసిస్తును గట్టుమాత్రనే॥ 224

ఆ॥ మున్ను † నందిగామ చెన్నమల్లిదేన
తలకుఁ దాఁ బ్రతిష్ఠనలిపెనంట
యితఁడు నింకనొక్కయీదృశుండునుమాత్ర
మెఱిఁగియుండిరంట యిద్దియగుట॥ 225

క॥ అఱువదిమూడేడులవాఁ
డెఱుఁగఁడు రథకృత్ప్రతిష్ఠ యీగ్రామమునన్

---

† నేను 16సంవత్సరములవయస్సుననుండఁగా నందిగామ చెన్నమల్లయ్యయను విశ్వబ్రాహ్మణుఁ డీరెండుదేవతల బ్రతిష్ఠించెను అప్పుడు పాతపాటమ్మకు గుడిలేదు. పోలేరమ్మకుమాత్రమొక చిన్నగుడి యుండెను. ఆదేవతలకుఁ గుమ్మరియు గొల్లయుఁ బూజారులు. బ్రాహ్మణు లాగుళ్లకుఁబోయి యాదేవతలఁబూజింపరు. 6 సంవత్సరముల క్రిందఁ బాతపాటమ్మకు మే మొక గుడికట్టించితిమి. మేము పోలేరమ్మగుడిని స్థలాంతరమున నేర్పఱచి క్రొత్తవిగ్రహములఁ బ్రతిష్ఠింపఁజేసితిమి. ఆవిగ్రహములు దగ్గిలోవిశ్వబ్రాహ్మణులచేఁ జేయఁబడియె. బ్రాహ్మణు లెప్పుడును జందా యిచ్చుటలేదు. విశ్వ

---

* భారతము, అనుశాసనిక పర్వము,

శ్లో॥ రాగో ద్వేషశ్చ మోహశ్చ పారుష్యంచ నృశంసతా। శాఠ్యంచదీర్ఘవైరత్వ మతిమాన మనార్జవం॥ అనృతం చాతివాదశ్చ పైశున్య మతిలోభితా విక్రుతిశ్చాప్యవిజ్ఞానం జనసే శూద్రమావిశత్॥ దృష్ట్వా పితామహశ్శూద్ర మభిభూతంచ తామసైః। ద్విజశుశ్రూషణంధర్మం శూద్రాణాంతు ప్రియుక్తవాన్॥ నశ్యంతితామసాభావా శూద్రస్య ద్విజభక్తితః॥ ద్విజశుశ్రూషయాశూద్రః పరంశ్రేయోధిగచ్ఛతి॥

అఱువదికి రెండుతక్కువ
* పురుషుండితఁ, డెటుల నెఱుఁగఁ బోలెడిఁ జూడన్॥ 226
క॥ డెబ్బదియైదేఁడులవయ
సచ్చిన † యేలూరిసర్వయాఖ్యుండును నీ
యబ్బురపుంబనియెఱుఁగం
డిబ్బుద్ధిమదగ్ర్యుఁ డెటుల నెఱుఁగఁగలిగెనో॥ 227
తే॥ చెన్నమల్లాఖ్యరథకారుచేఁ బ్రతిష్ఠ
నెవరు మాయూరిలోనఁ జేయింపలేదు
తలఁప మాయూరిపెత్తనదారులపుడు
బ్రహ్మవిద్వేషమున నిట్లు ప్రబలలేరు॥ 228
తే॥ వత్సరగ్రాసములనిచ్చి వారలపుడు
తిన్నఁగన్ బ్రాహ్మణుల మన్నియున్నవారు
కాని యధునాతనులవలెఁ గాఱులఱచి
స్వర్ణకారులకుఁ బూజనల్ సలుపలేదు॥ 229
ఉ॥ కాయయుఁగాని కూరయునుగాని ద్విజాతులకీయకుండఁ దా
రేయెడనేన్ భుజించుటకు నీహయొనర్చినవారు కారు వార్
వేయివచింపనేల మును విప్రకృతుల్ సవరించి పైన నా
త్మీయముచక్కఁ బెట్టుకొనుధీయుతు లప్పటివార్నిజంబుగన్॥ 230

బ్రాహ్మణులుకూడ నీయరు. పాతపాటమ్మగుడి నా పట్టాభూమిలో నున్నది.

* ...సబ్ మేజస్ట్రీటు కోర్టులో...ముద్దయితరఫు 2వసాక్షి...జానపాటి జానికి రామయ్య...జానపాడు...వయస్సు 58సంవత్సరాలుఁ ది10-10-06

...ఇదివరకు కంసలవులస్తుడు ప్రతిష్టలు యెప్పుడు చెయ్యలేదు. కొన్ని గ్రామాదులలో కంసలబత్తులవల్ల ప్రతిష్టలు చేయించినారని చెప్పి 1టో ముద్దాయితో నా గ్రామంలో రెండునెలల క్రిందట పోలేరమ్మ పాతపాటెమ్మను పునహ ప్రతిష్ట చేయించినారు ....

†...3వసాక్షి...యేలూరి సరవయ్య...జానపాడు...వయస్సు70 సంవత్సరాలు ది10-10 06

...యిదివరకు నా గ్రామంలో కంసలవాడితో ప్రతిష్టలు చేయించలేదు...

తే॥ కాన నప్పుడు కమసాలియైన చెన్న
మల్లయ ప్రతిష్ఠయొనరించు టెల్లఁ గల్ల
లలిని గమసాలులం బెద్దలంబొనర్పఁ
బలికె నున్న మువీరయ్య పాపమనక॥ 231
ఉ॥ * తాను విలేజిమున్సిఫును దద్గణకుండును ధర్మకర్తలై
పూని కలాదయాజనము పూర్తినొనర్చినవారు చాలదే
దీనిప్రసక్తిలేక పృథివీసురయాజనముల్గలట్టికో
లానను నేరొచేసిరని లాఘవపూర్ణనుడు లేల పల్కఁగన్॥ 232
తే॥ గుళ్లుకట్టించియో లేక మళ్లుమాన్య
ములునొసంగియొ కాని యీముగ్గురైరి
ధర్మకర్తలు నేఁటికి, దానఁ జేసి
స్వర్ణకారప్రతిష్ఠకున్ సమయమబ్బె॥ 233
ఉ॥ ఏను † బురోహితుండనని యీరథకారునకుం బ్రతిష్ఠలో
మానెడువడ్లగింజలును మాసిన రెండు కొలాయగుడ్డలున్
రా నరవాలొసంగుమని రద్దియొనర్చితినంట, యయ్యెడన్
దాను దసట్టివాగలును దానికి నొప్పకపోయిరంట, హా॥ 234
సీ॥ బుద్ధివచ్చినదాది పోయిదేశాంతరాల్
సత్పండితులకొద్దఁ జదివినాఁడ
చదివి గీర్వాణాంధ్రసాహిత్యంబడసి యా
పయి ద్విభాషాకవి నయినవాఁడ

* ఆదేవాలయపుంబనులను నేను జక్కఁబెట్టుచుందును. గ్రామమున్సిఫు కరణముకూడ ధర్మకర్తలైయుందురు. మేము 1వప్రతివాదిచేఁ బ్రతిష్ఠ చేయించితిమి. అప్పుడు తగవు లేదు. ప్రతిష్ఠాకాలమున వాదికూడ నున్నాఁడు.

† పురోహితుఁడనని వడ్లు వస్త్రములు మొదలైనవానిలో నర్థభాగమడిగెను. 1వ ప్రతివాది యీయకపోయెను - మేమును రైతులును భాగమిచ్చుటకు సమ్మతింపలేదు. అటుపైని వివాదము లంకురించెను.

ఐ కృతుల్ పొసగించు చవధానవిద్యతో
దేశదేశంబులు తిరిగినాఁడ
తిరిగి సత్సభలలో మరియాదలంబొంది
స్థిరయశోధనము నార్జించినాఁడ
గీ॥ పిత్ర్యమునఁగూడ మద్భ్రాత ప్రీతినిడిన
యంతతోడను పరితృప్తి నందినాఁడ
ఇట్టినామీఁద నిటువంటిచెట్టమాట
చెప్పినాఁడీతఁ డేక నేమిచేయువాఁడ॥ 235

కం॥ పట్టుదలమనుజుఁ డీతఁడు। చెట్టయొమంచియొపొసఁగఁ జిత్తంబునఁదా
మొట్టమొదలెంచెనేఁ బది। తట్టలయనృతంబులాడు దానికొఱకుఁగాఁ
క॥ రథకారాళిస్నేహము। పృథివీసురవైర మితనిపెడత్రోవకునై
పృథుకారణంబులయ్యెను ప్రథమం, బదినిల్ప నిట్టిపాట్లంబడియెన్॥

తే॥ తానుబట్టినకుందేటి కౌను మూఁడె
కాళ్ళటం చీతఁ డూరిలో ఘనతకెక్క
నెదురుతాఁకెను మద్భ్రాత యీతనికిని
ఏర్పడెం బార్టియంతనీయిర్వురకును॥ 38

తే॥ పెద్దకాఁపాటఁ గరణముం బెక్కురైతు
లితనిపార్టీని చేరిరి, యితనియొక్క
చిన్నతల్లికుమారుఁడై యున్నకతన
గ్రామమున్సిఫు నితడు నైక్యంబెకనిరి॥ 239

(కాను) నాసహోదరులిద్దఱును నాతోఁగలసియేయున్నారు. క్రిమినల్ చార్జిలో రైతులందఱును జేర్పఁబడిరి. నాకిప్పుడు 58 సంవత్సరములవయస్సు-ధాతకఱవు నాఁటికి నేను 18, లేక 20 సంవత్సరముల వయస్సువాఁడను-నేను బందరుగాలివాన యెఱుఁగుదును-మొందట నందిగామ చెన్నమల్లయ్యచేసినప్రతిష్ఠ ధాతకు 1,2 సంవత్సరములు ముందుగాని వెనుకఁగాని యైయుండును అప్పుడు పీఁటలమీఁద నెవరుకూర్చున్నది నాకు జ్ఞాపకము లేదు. ప్రతిష్ఠాదిక్రియలు 5 దినములు జరిగెను. ఏదిన మేమేమిజరిగెనో యావివరము జ్ఞాపకములేదు. పాతపాటమ్మగుడియెప్పుడు నిప్పుడున్నచోటనే యున్నది-పాతపాటమ్మగుడి కాగ్నేయభాగమున మేమునిప్పుచెల్లించు

శా॥ క్రిందన్ మీఁదును నాచు నెన్నటికిఁ బార్టిం జంపుకోకుండ నా
చందం బీజనుఁ డన్మదగ్రజునితో సాధింపఁగంజూచు చీ
సందర్భాన ద్విజాతులందఱికినిన్ సంబంధమున్నట్టి యీ
క్రందుం జేసినవాఁడుచూడుఁడుఁబుధుల్! కార్పణ్య మేపారఁగన్॥ 240

తే॥ బ్రాహ్మణుండైన మద్భ్రాతపైని పగను
బ్రాహ్మణుల కందఱకుఁ జేసెఁ బరిభవంబు
ఆయనకుఁ దోడునై వ్యవహారమునకుఁ
డిగితిఁగావున సాక్ష్య మీతీరు చెప్పె॥ 241

తే॥ స్వర్ణకారులఁ బెద్దలంజలిపి తగవు
లాడుచుండినవాఁడౌట నన్న మెపుడు
వారివసతులఁబోలె * నావసతియందుఁ
గూడఁ దినలేదటని దబ్బఱాడె నితఁడు॥ 242

శా॥ నాతోఁబుట్టున కీమహాశయున కన్యాయంబుగాఁ గయ్య మీ
రీతిన్ సాగిననాఁటినుండియె తినన్ లేదంతి నేకాని ము.
న్నీతం డేశుభవాసరంబునను మాయింటం బసాపడ్డ వా
డే తత్కాలమునందు మాకుఁ దమ కుండెంగానమిత్రత్వముల్॥ 243

చున్న యూరిబావిక్రి కలదు-బియ్యము బట్టలను గుఱించి తగవువచ్చినపుడు బ్రాహ్మణులందఱును కొందఱువిశ్వబ్రాహ్మణులును నుండిరి-వారి కేమిపదార్థములువచ్చినది నాకు జ్ఞాపకములేదు-నేను 2 వ ప్రతివాదిని జూడలేదు. కంకణము నెవరును గట్టుకోలేదు-అది యనవసరముగాఁ దలఁపఁబడెను-ఆరాధ్యబ్రాహ్మణుఁ డీయాజనమునుజరిపినప్పుడెవ్వరేని కంకణముకట్టుకొన్న సంగతి నాకు జ్ఞాపకములేదు-తరువాత నొకసంవత్సరమున విగ్రహములు యంత్రములు లేకయేయుండెను- 1 వ ప్రతివాదిగ్రామము మాగ్రామమునకు 48 మైళ్ళదూరములో నున్నది-ఆయనకుఁ జుట్టమైన 5 వ ప్రతివాది యాయనను పిల్చుకొనివచ్చెను-1 వ ప్రతివాది ప్రతిష్ఠచేయుటకు గాను గ్రామస్థులనెక్కువసొమ్ముకోరినప్పుడు తక్కువసొమ్మునకే చేయవలసినదిగా వాది సిఫారసుచేసెను- 9 సంవత్సరములక్రింద వాదియన్న నామీఁదను మఱికొందఱిమీఁదను క్రిమినల్ కేసొకటి తెచ్చెను

* వాదియింటిలోఁగాని ప్రతివాదులయిండ్లలోఁగాని యెన్నఁడును భోజనము చేయవలసినంతయవసరము నాకుఁగలుగలేదు...

క॥ * కుమ్మరి యైదవసాక్షి। కమ్మరిపక్షంబుఁ గమ్మ కాఁపుజనుల మూ
లమ్మున నిది యొచెప్పెను, నమ్మఁగ నెటువీలుపడెడిన్యాయము లేమిన్
క॥ ‡ ఇత్తురఁట ద్విజులు బియ్యము। తత్తండులములను వండి తా నైవేద్యం
బెత్తునఁట దేవతలకుఁ, జొత్తెంచరఁ టచ్చటికిని క్షోణిసురవర్యుల్ ॥ 245
కం॥ † మ్రొక్కను సైతము మ్రొక్కరఁ। టొక్కాలమునందుఁగూడ నీ దేవతకున్
మ్రొక్క నకూడని దేవత। కెక్కారణమునను బియ్యమిత్తురు తలఁపన్ ॥ 246
ఉ॥ పాలులుమాత్రి మన్న మిడఁ బాల్పడరంచువచించి వెంటనే
బేరులు తెత్తురన్న మని చెప్పెపెలోఁబడెవీఁడు, విప్రులే
దారిని బోవ వైశ్యులదె దారిని బోదురటన్న జ్ఞానమీ
వీరనికున్నఁ జెప్పఁడిటు వీఁడిడియై ప్రతివాదులార్వ్యఁగన్ ॥ 247
కం॥ అన్నమె నైవేద్యంబిడు
చున్న వణిక్కులజు లూరకుంటరుఁ గతమే
మున్నదొ మదికిం దోఁపదు
మొన్నటి రథకృత్ప్రతిష్ఠ మొదలుగ మరలన్ 248

*...1911వ సం॥ 9వ నవంబరు...ప్రతివాదులతరపు 5వసాక్షి...పారెళ్ళ వీరన్న...జానపాడు...

...నేను గుమ్మరిని-నేను బాతిపాటమ్మ పోలేరమ్మల కర్చకుఁడను

‡ బ్రాహ్మణులు మాకు బియ్యమిత్తురు. మేము వానిని వండి దేవతలకు సమర్పింతుము. బ్రాహ్మణులా దేవాలయములకు రారు.

† మ్రొక్కులుకూడఁ జెల్లింపరు. వాదియు వాదివంశస్థులు నెప్పుడును మ్రొక్కులు చెల్లించియుండలేదు (క్రాసు)...బ్రాహ్మణు లెప్పుడు నన్నము నైవేద్యము పెట్టరు. వారియిండ్లకుఁబోయి మేము బియ్యము కూరలు మొదలైనవి కొనితెత్తుము 1వ ప్రతివాది ప్రతిష్ఠచేయుటకుఁ బూర్వము కొందఱుకోమట్లు వండిన యన్నము తీసికొనివచ్చుచుండిరి. విశ్వబ్రాహ్మణులును బియ్యము మొదలగు వస్తువులు నైవేద్యములకుగాను మాకిచ్చుట వాడుకయైయున్నది. నేను మొదటిప్రతిష్ఠకుఁ బిలువఁబడితిని. మేము రెండుకుటుంబములవారము పూజారులుగానుందుము అక్కడిపను లుభయులచేతను జేయఁబడుచుండును ఉభయులము నైవేద్యములు పంచుకొందుము. నేనును నంకశేనుపూజారియును నక్కడిపనులు చేయుచుందుము.

ఉ॥ ఎంతగనూఁటిపోసినను నీతనికిం బెదకాఁపబద్ధముల్
కొంత నిజంబె పల్కఁబడెఁ గుంఠితమాట మనీష, వైశ్యుల
త్యంతవుభక్తి బూర్వమున నన్న మొసంగుటయుం గలాదుచే
వింత ప్రతిష్ఠచేయఁబడు వెంటనె మానుటయున్ నిజంబులే 249
ఆ॥ అట్లు బ్రాహ్మణులును నన్నమున్ నైవేద్య
మిచ్చుచుండి ప్రకృత మీప్రతిష్ఠ
యైనదాది మాని, రద్ది యొక్కటె వీసి
సాక్ష్యమందుఁగల యసత్య మరయ॥ 250
కం॥ అధికారులగుచు గ్రామపు
నధికారులె యెన్నొ కల్లలాడఁగ వీఁడా
యధికారులకుం లోఁబడి
యధమతనొకయనృతమాడ నది తప్పేమా॥ 251
సీ॥ ?ఒకటవప్రతివాది "యున్నవారు ప్రతిష్ఠ
యానెడఁ బ్రతివాదులంద" అనియె
రెండవప్రతివాది ఖండించె నద్దాని
"నే నందు లే"నన్న దానితోనె
పెద్దకాఁపతనపై ప్రేమాతిశయము చేఁ
బోషించెనద్దానిఁ బూర్ణముగను
అతని ప్రేరణమీఁద నరుదెంచి పూజారి
యాతనివాక్యమే యనువదించె

3, 4, 5 ప్రతివాదులు యంత్రము వేసి ప్రతిష్ఠచేయునప్పు డుండిరి...

?...మేజస్ట్రీటుకోర్టులో...1వముద్దయి...వోలేటిలక్ష్మయ్య...............
...6,7,2,3,4,5,8,9,10ముద్దాయిలు నాతో వుండి ప్రతిష్టచేయను సహాయ్యము చేసినారు...

"ఒక్క యొకటవ ప్రతివాదిదక్క నవుడు
తక్కు ప్రతివాదు లెవరునుం దనర,, రనుచుఁ
గరణ మందరిపైఁగూడఁ గరుణఁజూపె
దేని నమ్మంగవలె వీనిలోనఁ జెపుఁడు॥ 252

ఉ॥ *చాకలివాఁ డనంతరపుసాకిరి, ముందుకుముందె వీఁడుతా
†నీ కమసాలియిండ్ల భుజియింతుననెన్, భుజియించుఁగాక.యీ
వాకున నేమిలాభములువాటిలు నీ కమసాలివారికిన్
చాకలితిన్నమాత్రమున భూసురులయ్యెదరొక్కొ వీరిలన్ 253

క॥ చాకలికింపగునన్నం। బేకరణిం గుమ్మరికిని నిష్టముకాదో
ఆకరణినిష్టమైనన్ జాకలివలెనుడువఁడేల సాక్ష్యము వాఁడున్ 254

క॥ గ్రామాధికారి సాయము। తో ముందుగ బోధపఱచితోడ్తేఁబడు నీ
గ్రామపుఁజాకలివాఁడిటు। లేమేనివచించుఁగాక యేమగుదానన్ 255

క॥ ధర్మాధికారిచేతను। నిర్మర్మతఁబిల్వఁబడిన నిజరజకుఁడుతాఁ
గర్మారాన్నముతిననని। మార్మనలుటచాలదొక్కొ మనవారలకున్

*...1911వసం॥9నవంబరు...ప్రతివాదులతరఫురివసాక్షి...తుమ్మపూడి పకీరుగాఁడు...చాకలి...జానపాడు

†ప్రతివాదులకులస్థుల నే నెఱుఁగుదును. నేను వారియిండ్లలో భోజనముచేతును. (గ్రాము)నైవేద్యములలో నాకు భాగముగలదు. కొన్ని వేళలలోఁ గరణము వండినయన్నముకూడఁ దీసికొనివచ్చును. 5,6సంవత్సరములనుంచి నే నా గుళ్ళలోనికిఁ బోవుచుండుటలేదు. బ్రాహ్మణులు వండినయన్నము తీసికొని వచ్చుసంగతి నాకుఁ దెలియదు. నేనది చూడలేదు. కరణముబోనము వేఁటయు గుడికిఁ బంపఁబడుచుండును. కరణముతల్లి 9,10సంవత్సరములక్రింద నన్నమును దీసికొని వచ్చుచుండెను. ఆమె యిప్పుడు చాల ముసలిది. మాతండ్రికాలమునుండియు నేను బ్రతివాదులయిండ్లలోఁ దినుచుంటిని నేను వెలివేయఁబడలేదు...

చ॥ ధరణిసురాళి బోనములఁ దాఁ గొనిపోవు టెఱుంగఁడంట, యీ
కరణముతల్లి బోనమును గైకొనిరాఁ బొడఁగాంచెనంట వీఁ
డరయఁడు దీనియందుఁగల యర్థము పాఠకులార! మీర, లీ
కరణము కాఁడె బ్రాహ్మణుఁడు, కాఁడన నాతఁడు కోపగింపఁడే॥

ఆ॥ కుంభకారకునకె కొలుతునుబియ్యమం
చనివచించెఁ గరణమయ్య తాను
కరణమట్లె కుంభకారుఁడున్ వచియించె
రజకుఁ డేతదుక్తి రద్దుపఱచె॥ 258

క॥ కనుగొనుఁ డీసాక్ష్యంబుల నెనయుపరస్పరవిరోధ,మిఁకబ్రాహ్మణులే
యనువున నన్నముగొనిపో రని రుజువయ్యెనొ।వచింపుఁడార్యజనంబుల్॥

ఆ॥ (1) తాండ్రసూరయాభిధానుఁడై కొండూర
నుండెనంటయెవరొ యొక్క వెలమ
యీకలాదులకును నేడవసాక్షిగా
వచ్చె, వీరి నెటుల మెచ్చినాఁడొ॥ 260

తే॥ (2) ఎపుడొ తక్కెళ్లపాటివీరేశలింగ
మనెడికమసాలి తమయూర నొనరిచెనఁట
లలితకున్ గంగకుం బ్రతిష్ఠలను, వాని
నర్చనము సేతురఁట బ్రాహ్మణాదిజనులు॥ 261

క॥ నిజమేయని యెంచుదమది
యజమానుఁడుగాఁగనుండి యటఁ గంకణమున్॥

(1)..1911వసం॥10వనవంబరు..7వసాక్షి..తాండ్రసూరయ్య..వెలమ..కొండూరు,

(2) మానుకొండలో గ్రామస్థు లొకదేవత ప్రతిష్ఠచేయించిరి. అచ్చట నామీన ళ్లునివ్యవసాయపుఁబనులు నాచేతఁ జేయింపఁబడవలసివచ్చెను. ఆప్రతిష్ఠనుదక్కెళ్ళపాటి వీరేశలింగమను నొక విశ్వబ్రాహ్మణుఁడు చేసెను-అచట నాగ్రామదేవతకుబ్రాహ్మణులన్నము నివేదనమునకుఁ దేరు. ఆదేవతపేరు లలితాంబ-ఆదేవాలయములో నేటేట నుత్సవములు జరుపుటలేదు. ఆలలితాంబాదేవత వీరేశలింగముచేతఁ బ్రతిష్ఠింపఁబడినది. ఆదేవతను బ్రాహ్మణులును బూజింతురు గంగమ్మయను గ్రామదేవతకుమాత్రము బ్రాహ్మణులు నివేదనము చేయుటలేదు

(1) నిజహస్తంబునఁదాల్చిన
సుజనుఁడు లేఁడంటయెవరు, చోద్యము కాదే॥ 262

కం॥ ఒక్కఁడు యజమానుండై
నిక్కముగం దద్విధులను నేర్చిన మఱియిం
కొక్కని నాచార్యుఁగఁ గొని
చక్కఁగ నెఱవేర్పవలయు సత్క్రియలెల్లన్॥ 263

తే॥ ఇలఁ బ్రతిష్ఠాది సత్కర్మలెల్ల నిటుల
జరుగవలసినవై యుండ నెఱుఁగను యజ
మానుఁడున్ లేక కంకణమూనఁబడక
యీప్రతిష్ఠలుజరుపుట కెనఁగు కతము॥ 264

కం॥ విశ్వబ్రాహ్మణులమనుచు। శశ్వద్వాదములు సలుపుస్వర్ణహారులవో
(2) ఈశ్వరిప్రతిష్ఠలిట్టులెయీశ్వాచరితంబులగుచు నలరఁగఁబోలున్॥ 265

కం॥ ప్రతివాదుల నెఱుఁగండఁట
ప్రతివాదులనంగ నెవరు? ప్రతిగ్రామమునం

(1) అచ్చటఁ బ్రతిష్ఠచేయునప్పుడు యజమానుఁడుగాఁ గంకణముకట్టుకొనికూర్చున్నవారెవరును లేరు. విశ్వబ్రాహ్మణునకుఁ బ్రతిష్ఠాధికారము కలదని యూహించెదను. కొండూరిలో రాములవారను పేరుతో నొకవిగ్రహము స్థాపింపఁబడియున్నది. ఒకవిశ్వబ్రాహ్మణుఁ డర్చకుఁడైయున్నాఁడు. బ్రాహ్మణాది సర్వజాతులవారిచే హారతి యీయఁబడుచున్నది. అందఱును బంక్తిగాఁ దీరియున్నప్పు డొకవిశ్వబ్రాహ్మణుఁడు చావవిగ్రహామునయెదుట హారతిఁబట్టుకొని యుండును. (క్రాసు) నేను జానపాడెఱుగను. నాది బెజవాడ తాలూకా. నాగ్రామమునకు మానుకొండ రెండుమైళ్ళదూరములో నున్నది. మేము కమసాలులయిండ్లలో భుజింపము. విశ్వబ్రాహ్మణులు కమసాలులనికూడఁ బిలువఁబడుదురు. వారిలోఁ గొంద జీనాంగదార్లనికూడఁ బిలువఁబడుదురు. కొంద అగసాలులనఁబడుదురు. వారి కన్నివృత్తులును గలవు. వారిలోఁ గొందఱుపురోహితులుగానున్నారు. మాకు వైదికులే పురోహితులు. విశ్వబ్రాహ్మణులు తమకుమాత్రమే తాము పురోహితులని తలఁచెదను. మే మెవరికిని గాళ్లుకడుగము. లలితాంబప్రతిష్ఠ 4,5 సంవత్సరములకుఁ బూర్వమైయుండును. తూముజయరాముఁ డిప్పు డిక్కడనే యున్నాఁడు. ఆయన వీరేశలింగముప్రతిష్ఠయప్పు డున్నాఁడు.

(2) నేనుప్రతివాదుల నెఱుఁగను. నాసమ నింటికంటించినారు. ఇంతకుముందే సమనుతీసికొన్నాను. ఆవిగ్రహమును వీరేశలింగము చేసినాఁడు.

దతివాదంబులొనర్చెడి
పతితులు కమసాలులెల్లఁ బ్రతివాదులె కా॥ 266

ఉ॥ కావున వీరిలో నెవరుకావలెనంచు బలాత్కరించి యీ
దేవయఁ దోడితెచ్చి యిట దించిరొ, వక్కణముం బొనర్చెఁదా
నీవిధి, బ్రహ్మజాతిపయి నేవముగల్గి మెలంగువారిలో
నీవగ కాఁ డొకండనుట కేవిధమా విచికిత్స లేదుగా॥ 267

తే॥ వచ్చె నమ్మానుకొండనివాసియైన
(1) తూముజయరాముఁ డితనికిఁదోడుగాఁగ
(2) ఇద్దఱిది పార మొక్కటే, యిరువు రొక్క
గురువునొద్దనె పాఠంబు జరుపఁబోలు॥ 268

ఆవిగ్రహమును విశ్వబ్రాహ్మణులు నీటిలో స్నానముచేయించినారు విగ్రహము మీఁద వడ్లుపోసినారు విగ్రహము నూరేగించి తీసికొనివచ్చి యంత్రములతో స్నానము చేయించినారు ఒకయతీశ్వరుఁడు చేయవలసినపద్ధతులను జెప్పుచు నక్కడఁ గూర్చున్నాఁడు-ఆయన కొకమతములేదు ఊరేగింపై వచ్చినతర్వాత విఘ్నేశ్వరపూజయుఁ బుణ్యాహవాచనమును జరుపఁబడినవి-ఏదిముందుచేసినారో తెలియదు వైదికులువచ్చినప్పటికినివా రేమియు జోక్యముకలిగించుకొనలేదు మాగ్రామములో 6,7 వైదికుయిండ్లును 6నియోగులయిండ్లును నున్నవి. 5,6 విశ్వబ్రాహ్మణులయిండ్లున్నవి. వీరేశలింగ మన్యగ్రామస్థుఁడు-బ్రాహ్మణాది సర్వమతములవారును దేవతకుఁ గొబ్బరకాయలు కొట్టినారు. అప్పుడు సంతర్పణ యేమియు జరుపలేదు ప్రతిష్ఠయైనతర్వాత రెండుత్సవములు జరిగినవి-శూద్రు లన్నముఁబంపినారు- మేము వెలమలము-దాసీజనద్వారమునఁ బంపినాము-బ్రాహ్మణులును వైశ్యులును నన్నము తీసికొనిపోరు కొండూరు మానుకొండలలో మాత్రమే యీయుత్సవమును జూచినాను రాములవారిపూజచేయుటకుఁగా నేర్పఱుపఁబడిన స్తంభము నాపినతండ్రి వేయించినదే-అక్కడ నొక గుడి కూడ నున్నది.

(1) 1911వ సం॥ 10వనవంబరు...8వసాక్షి...తూముజయరాముఁడు...మానుకొండ,

(2) మాగ్రామములో బాలాంబయనుదేవత విశ్వబ్రాహ్మణులచే స్థాపింపఁబడినది. ఆప్రతిష్ఠ తక్కెళ్లపాటి వీరేశలింగమువల్లజరిగినది. బోనములు శూద్రులుమాత్రమే యర్పించినారు-

తే॥ ఇతఁడు మాయూరి పెదకాఁపు నించుకంత
(1) హెచ్చుతగ్గుగ సదృశులే యెంచిచూడ
అతనికన్నను నితనికి శతమెఱుంట
సిస్తుగోఁ దక్కువ, యిఁకేమిచెప్పవలెను॥ 269

శా॥ ఆ మాయూరికిఁ బెద్దకాఁపయిన బ్రహ్మద్వేషిచారిత్రముల్
వేమారు ల్వివరించియుంటి వెనుకన్ నేఁగానఁ దత్తుల్యుఁడే
యీమర్త్యుంఁడును, బ్రాహ్మణుం బిలువకే యేవో పనుల్చేసెనం
చామాన్యోండజను ల్వచింపవిని యత్యానందముం బొందితిన్॥

తే॥ "స్వర్ణకృద్యాజనంబుతో నవన మొకటి
నలుపుచున్నాఁడఁ గూడదన్ శాస్త్రమున్నఁ
జెప్పఁడం"చని మాబోంట్లఁ జీరినట్టి
కందినీలాచలాఖ్యుని బంటుగితఁడు॥ 271

తే॥ బొమ్మిరెడ్యన్వయంబునం బుట్టినట్టి
(2) సూర్యనారాయణుని నుతుల్చేయుఁడింక
(3) రెడ్డితెగ యెల్లఁ గమసాలియిడ్డయన్న
మారగించిన దైహోయె నతనికతన॥ 272

సీ॥ అల కొండవీడు మున్ బలురాజధానిగా
బహుకాల మేలిన ప్రభులు రెడ్లు
గద్వాల మొదలుగాఁ గలచోట్లఁ బ్రకృతంబు
ధార్మికులౌ జమీందార్లు రెడ్లు

(1) నేను రూ800 లసిస్తు చెల్లింతును. (కాపు) ఆప్రతిష్ఠ సుమారు 8సం॥ లక్రిందట నైయున్నది నేను బ్రతివాదుల నెఱుఁగను ఆవిగ్రహము నీటిలో స్నానము చేయింపఁబడినది వడ్లు దానిమీఁదఁబోసి యూరేగింపుచేసి మంత్రములు చెప్పిన తర్వాతఁ గొబ్బెరకాయలు కొట్టినతర్వాత గుడిలో స్థాపనచేయఁబడినది...

(2) ... 1911 వ సం॥ 10వ నవంబరు ... 9వ సాక్షి ... బొమ్మిరెడ్డి సూర్యనారాయణ ... రెడ్డి ... ముత్యాలంపాడు,

(3) మాగ్రామములో విశ్వబ్రాహ్మణులున్నారు మాకులపురెడ్లు వాండ్రయిండ్లలో భోజనముచేతురుకాని వాండ్రు మాయిండ్లలో భోజనముచేయరు

ఆంధ్రభూమండలి నతిభాగ్యవంతులై
క్రాలుచుండినయట్టి ఘనులు రెడ్లు
భూదేవగురుదేవ పూజనావరమతిన్
జరియించు సచ్ఛూద్రజనులు రెడ్లు
అట్టిరెడ్లకె యీమూర్ఖుఁ డపయశంబు
దెచ్చె "నగసాలియన్నంబు తిందు"రనుచు
దోమకొండన్ వసించెడి దొరలెవిన్నఁ
నేమియేం జేయుచుండిరి యీనృశంసు. 273

కం॥ వడ్రంగియిడినయన్నము షడ్రసయుతమనుచు, రెడ్లు సాపడినట్లే
వడ్రింగి యితనియూరున బోడ్రాయిప్రతిష్ఠ సలుపఁబోలెడిఁ జూడన్

ఆ॥ బొడ్డురాయి యేడఁ బూజించుటది యేడ
తత్ప్రతిష్ఠ యేడ, త్వష్ట యేడ
వినవినన్ మఱింత వింతయైకనుపట్టె
స్వర్ణకారులతరపు సాక్ష్యసరణి. 275

ఆ॥ కాఁపుపెత్తనంబు గలయూర నొకవేళ
నగునుగాక యేతదాదికములు
పదుగురుండినట్టి బల్గ్రామమున మాత్ర
మిట్టిపనులుజరుగ వెప్పటికిని. 276

కం॥ పాడూరిలోన మంచపుఁగో డేటులంబోతరాజో కుగ్రామమునన్
ఱేఁడగుమూర్ఖజనుండటు వాఁ డేపనిసేయ నెవరు వలదనువారల్

(1) మాయూరిలో బొడ్రాయి యనుగ్రామదేవతను సుమారు 10 యేండ్లక్రింద బెజ్జంకి రామాచార్యులను విశ్వబ్రాహ్మణునిచేఁ బ్రతిష్ఠచేయఁబడినది. మూడేండ్లక్రింద మాసాబత్తుల సుబ్బయాచారిచేఁ బ్రతిష్ఠచేయఁబడినది (కాపు) మొదటిప్రతిష్ఠవలన 9,10 సంవత్సరములుమాత్రమే దేవతకు మహత్తయుండును గావున రెండవప్రతిష్ఠ చేయవలసివచ్చినది. దీనఁగూడ 9యేండ్లవఱకే మహాత్త్వముండును అంతకుఁబూర్వ మెవరు ప్రతిష్ఠచేసినది నాకుఁదెలియదు. బొడ్రాయియను గ్రామదేవతకుఁ బ్రతిసంవత్సర ముత్సవము చేయఁబడుచుండును అన్నము నైవేద్యము పెట్టుచుందురు. ముత్యాలమ్మయను మఱియొక గ్రామదేవతకూడఁ గలదు. బెజ్జంకి రామయాచార్యులది రాజమహేంద్రవరము నేను నాకులములోనే యున్నాను.

క॥ తిందురుస్వర్ణకృదన్నం । బందఱురెడ్లునటంచును బ్రథమమున్
(1) బొందంబడెఁగాన్చేసిన । నెందుం దినుపట్లఁ జూచియెఱుఁగనటంచున్॥
క॥ వచ్చెం దదుపరి గొల్లఁడు మెచ్చెన్ రథకారజనుల మేటులటంచున్
(2)ఇచ్చెన్ హైన్యముద్విజులకు
హెచ్చెన్ దౌష్ట్యముమఱింత యేమని చెపుదున్॥ 279
క॥ తినఁడట వైదికగృహముల
(3) మనునఁట తిని స్వర్ణకారమందిరములనే
మును పెన్నఁడేని యిట్టివి
వినియుంటిరొ లేదొ వినుఁడు విశ్వజనంబుల్॥ 280
క॥ ఎఱిఁగియొ యెఱుఁగకొ యందఱు
(4) ధర మమ్మునె బ్రాహ్మణులుగఁ దలఁచిరిమును, పీ
నెఱిగొల్లచెప్పె, నిజమగు
వరబ్రాహ్మణులనఁగ వడ్లవారేచుండీ॥ 281
క॥ అనుఁ డనకుండుఁ కుమీర
లనులార! సువర్ణకారు సద్బ్రాహ్మణుఁడం
చనె గొల్లవాఁడు, చాలును
ఘనులును బ్రాహ్మణులు నైరి కమసాలు లిఁకన్॥ 282
క॥ ప్రతివాదసారమారయ । క్షితిదేవులు గ్రామశక్తిసేవింపరటం
చతిమూర్ఖ్యంబునమరలన్ । బ్రతివాఁడునుదద్విరుద్ధభాష లెనుడువున్॥

(1) మాకులపువాండ్రు విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనము చేయఁగా నేను జూడలేదు.

(2) ....1911 వ సం॥ 10 వ నవంబరు ....10 వ సాక్షి......
బండారు సిద్దప్ప.......గొల్ల.........తుమ్మలకుంట.

(3) మేము విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనము చేతుము-మాకులపువాండ్రు వారియిండ్లలో భోజనము చేతురు-మేము వైదికులయిండ్లలో భోజనము చేయము-బ్రాహ్మణులు గ్రామదేవతకు బోనము పెట్టరు.

(4) (క్రాసు) విశ్వబ్రాహ్మణులు కమసాలిబత్తులు-మాగురువు విశ్వబ్రాహ్మణుఁడు-నిజమైన బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులే-మాకుఁ బురోహితులు లేరు-పెండ్లిండ్లలో బ్రాహ్మణులుగాని విశ్వబ్రాహ్మణులుగాని మాయిండ్లలో మంత్రములు చెప్పరు.

క॥ (1)కరణాల్బోనాలిత్తురు । మఱివైదికులీయర నెడిమాటయెయది, యా
కరణాల్బ్రాహ్మణులనియెడి । యెఱుకే లేదరసిచూడహీనాత్ములకున్॥
తే॥(2) ఇంకఁ దక్కెళ్లపాటి వీరేశలింగ
మయ్య, యయగాదె, యాచార్య, లతనిదైన
సాక్ష్యముం జూపుచున్నాఁడ సరిగఁజూడుఁ
డార్యవరులార! యద్దాని నాదరమున॥ 285
క॥ ఆచార్యుండఁటయాతఁ । డాచార్యత్వంబదేరికర్మమొయెఱుఁగం
డాచార్యులగీచార్యుల । రాచరికము వారుగూడ రద్దుపఱుపరే॥ 286
క॥ (3) ఏఁబది యఱువదివఱకు బ
రాబఁగం జేసెనంట రా ప్రతిమలుగా
నీబుద్ధిమంతుఁ, డపి తా
నే బాగుగఁ బ్రాణమిచ్చి నిలిపెనఁ టరగే!॥ 287
తే॥ ఇల్లుగాలిచిరమ్మన్న నేగి యూరె
కాల్చివచ్చినరీతి నికాసెయతఁడు
విగ్రహావుఁ జేత తన కులవృత్తిగాఁగ
ఆప్రతిష్ఠలకును సిద్ధమయ్యెనవుర॥ 288
ఆ॥ బ్రహ్మవిష్ణుభర్గ ప్రాణప్రతిష్ఠలన్
(4) జేసెనంట యితఁడు శ్రేష్ఠుఁడగుచు
తండ్రినాఁటినుండి తనవృత్తి యదియయ్యె

(1) గ్రామదేవతలకు వైశ్యులును గరణములును బోనములు తెత్తురు వైదికులు బోనములు తేఁగా నేను జూడలేదు కమసాలులుకూడ బోనములు తీసికొనిపోవుదురు నైవేద్యము మాకిచ్చిన మేము తినెదము...

(2) ...1911వ సం॥ 11వ నవంబరు...11వసాక్షి...తక్కెళ్లపాటి వీరేశలింగాచార్యులు...కొప్పెరపాడు

(3) నేను దేవాలయములు విగ్రహములు ప్రతిష్ఠలు చేయుదును ప్రతిష్ఠకుముందే నేను విగ్రహములఁజేతును అది నావృత్తి నేను 50, 60 విగ్రహములను జేసి ప్రతిష్ఠచేసియుందును.

(4) మాతండ్రికూడ నీవృత్తినే యవలంబించెను మేమన్ని దేవతలను జేతుము త్రిమూర్తులఁగూడఁ బ్రతిష్ఠింతుము.

యుండెనంట యేతదాసక్తి వినుఁడు॥ 289

చం॥ చెలఁగునుగాక విగ్రహము చేసెడిపట్ల నితండు చెప్ప నీ
లలి, యది యేరువద్దనిరి, లాఘవ మంతకుమించి చెప్పఁగా
దలఁచిన, నీతఁ డన్నిటికిఁ దానెఘనుండఁట, పెక్కు లేలపీ
రిలపయి సృష్టికర్తలము నేమెయటంచు వచించుచుండ్రుగా. 290

తే॥ ఆప్రతిష్ఠను దమకుండు హక్కు గూర్చి
యాతఁడుంజూపె గార్గేయునాగమంబె
నేను బూర్వంబె తెలిపితి దానివితము
చదువఁ డొకమాఱు మరల నాస్థలమునందె. 291

తే॥ అతఁడు గార్గేయునాగమమనుటె కాక
(2) మయుమతాగమమని చెప్పె మఱియునొకటి
ఎన్ని పేళ్లని పెట్టనిం డింతకద్ది
క్రొత్తవౌ తాటికమ్మల పొత్తమొకఁడె. 292

కం॥ వేదములఁట శాస్త్రములఁట। యాదొడ్డగు నాగమంబు, లల రెదరెన్నో
(3) వేదాల్చదివిన వారలు। రాదీ వేదంబు మాసి రాట్టుల కేని॥ 293

---

(1) ఆవశ్యకములగు వేదమంత్రములను బఠింతము విగ్రహమున కుపయుక్తములగు రూపవర్ణనలతోఁ బ్రారంభమై మంత్రసంస్కారములను బ్రతిష్ఠయును జేయుటతో సమాప్తియగును విగ్రహములు చేయుటకుఁ బూర్వము విఘ్నాయకుని మేము పూజింపవలెను. ఈవినాయకపూజ కొండవద్ద శిలానిశ్చయమునకుఁ బూర్వముకూడఁ జేయవలెను ఈనిశ్చయమైనరాతిని శిల్పాలయము (మేము పనిచేయుచోటు) లోఁ దొమ్మిదిమాసములంతము అవయవము లన్నియు గర్భస్థశిశువునకువలె మేము చెక్కుదుము 7వ నెలలో జీవకళాన్యాసము గావింతుము విగ్రహముపూర్తియైనపిదపఁ బ్రతిష్ఠ చేయుటకుఁ బూర్వము ద్వాదశసంస్కారములు చేతుము. ద్వాదశసంస్కారములకుఁ బఠింపవలసిన వేదమంత్రములుగలవు ప్రతిష్ఠ చేయు శిల్పిబ్రాహ్మణుఁడే.

(2) గార్గేయాగమ మయమతాగమములలో నిట్లు చెప్పఁబడియున్నది

(3) ఈగ్రంథములు వేదములును ధర్మశాస్త్రములును నైయున్నవి 18వ దస్తావేజు (గార్గేయాగమము) 2వ పేజీలో ద్వాదశసంస్కారములఁగూర్చి చెప్పఁబడియున్నది పిండటి 14 పుటలలోఁ బరశివ విశ్వనిర్ణయగుణమునుగూర్చి చెప్పను 2వ పుటలోఁ బ్రారంభమందు శిల్పులు ప్రతిష్ఠోత్సవము నిర్వహింపవలసినదని చెప్పఁబడియున్నది.

ఆ॥ (1) కానఁడే మొయితఁడు తాను విశ్వబ్రహ్మ
యుపనిషత్తు నచ్చువేసియుంట
కాంచియున్న గోత్రఖండకై బ్రహ్మాండ
పుం బురాణమునకుఁ బోఁడుపోఁడు॥ 294

క॥ (2) అది ముద్రితమయియే యు
న్నదియంచ నేఁగాని యందుసం దా సని
ట్టిది కలదొ లేదొ చూడం
డదిచదివెడి తెలివిలేని యాహేతువునన్॥ 295

తే॥ తాము లిఖియించికొనినట్టి తాళపత్ర
ములను దమగోత్రఖండంబు చెలఁగుతన
నచ్చుపడియున్న యద్దానియందుఁగూడ
నుండెనని యనుకొనేఁగాని యున్నె యద్ది॥ 296

మ॥ (3) రావినూతల చీమకుర్తులు రాణనొప్పెడియూళ్లు,భూ
దేవు లెందఱో గిట్టివాం డ్రటఁ దేలియుండిరి,వారె యా
దేవయం బిలిపించి యీశుప్రతిష్ఠనే సలిపించిరం
టేవిచారవిదూరమానుడి యెట్లునమ్మఁగఁ బోలదే॥ 297

క॥ అద్దంకిగ్రామ మంతకుఁ
బెద్దది,యాయూరిలోని పృథ్వీదేవు
ల్లొద్దులొకొ యీలింగము
విద్దెకె భ్రమియించి యిట్టివిధి కొప్పటకున్॥ 298

---

(1) షాగోత్రకాండ బ్రహ్మాండపురాణాంతర్గతము-మాబుషు లహాభూన త్వష్ట విశ్వరూపులు(క్రాను) బ్రహ్మాండపురాణములోఁ జాల నధ్యాయములున్నవి-అది యెవరు చేసినారో నాకు జ్ఞాపకములేదు-పురాణములు పదునెన్మిది- వానిపేరులు గాని వానిచేసినవాని పేరులు గాని నేను జెప్పలేను-బ్రహ్మాండపురాణముకూడఁ బదునెన్నిదింటిలో నిదేయని నాకు జ్ఞాపకము.

(2) అది యచ్చుపడియున్నది. నేనుగోత్రఖండమునకు మాత్రము సమాచారము చేసినాను-అది తెలుఁగక్షరములలోనున్నది.

(3) రావినూతల చీమకుర్తి యద్దంకులలోను నేను మఱచిపోయిన మఱికొన్ని యూళ్ళలోను మొత్తమున కాలుగుళ్ళలో ప్రతిష్ఠ చేసినాను.

క॥ (1) తా యాజకుఁడుగ నుండిన
యాయా దేవాలయముల నర్చకులును నా
స్తీయులుగారఁట, యితరులె
యాయర్చకతంగ్రహించిరంట వినుండీ॥ 299

తే॥ ఎంచిచూడ శివార్చకు ల్పాంచరాత్రు
లలరుచుండురు శివకేశవార్చకులుగ
వారికర్మంబె పగిలెనా? వర్ధకిప్రతి
ష్ఠతార్చల కర్చన ల్సేయుటకును॥ 300

క॥ ద్వైతాద్వైతప్రముఖులచేతఁ బ్రతిష్ఠితములైన శిలలె విశిష్టా
ద్వైతులగు పాంచరాత్రులచేతను నర్చింపఁబడవు క్షితి నెందేనిన్
తామె ప్రతిష్ఠల్పొనరిచి
యేమాసవుఁగూడ నంటనీయక పూజ
ల్నేమంబునఁగావించు న
సామాన్యులు పాంచరాత్రజనములు తలఁపన్॥ 302

తే॥ పాంచరాత్రాగమంబునఁ బరఁగదొక్క
(2)యరయ విష్ణుప్రతిష్ఠల నాచరింపఁ
దగినవా రెవ్వరైనది, దానిలోన
శిల్పి యొండొకనర్హుఁడో చెప్పఁబడియె॥ 303

భుజంగప్రయాతము.

శివబ్రాహ్మణుల్గూడఁ జేయంగఁబోరి
యవాచ్యుల్ప్రతిష్ఠించు నవ్వానిపూజల్

(4) ఈ దేవాలయములలో నర్చకులు మాధ్వులువాండ్రు కారు.

(1) విష్ణుతిలకము సప్తమాధ్యాయము, 168 వ పుట

శ్లో॥ యజమానో గురుం సమ్యగర్చయే దంపతీ శుభే। కర్మార్చాదిషు బేరేషు నిర్మితేషు యథావిధి॥ తత్ర న్యాస పీఠికాయాం కారయిత్వాథ శిల్పిభిః। ఉన్మీలయిత్వా నేత్రాణి శిల్పినశ్చ ధనాదిభిః॥ తోషయిత్వా తతో బ్రహ్మన్! ధాన్యాన్నంతర్వహేరబ్జజ! మార్జనాలేపనాద్యైశ్చ శోధయిత్వా సమంతతః। ప్రజ్వాలితైర్దర్భపుంజైః పర్యగ్నికరణం చరేత్.

వివాదిన్ జయింబొంద వీక్షించి తాఁనే
మహోపత్క్రనీతం డిటు ల్కల్లకూటల్॥ 304

క॥ పెదగొట్టిపాటిలో శివుఁ
(1) డదురుగనిల్పితినటుండుఁ గూసెనితం డ
య్యాది కేశవలమ్రుప, సందియ
మొదవినఁ జనుపురుగాక యుత్తర కూవలన్॥ 305

తే॥ ఈదుమూడిననైన రమేట్ప్రతిష్ఠ
యితనియూరనునైన పోలేల్ప్రతిష్ఠ
(2) మానుకొండనునైన యుమాప్రతిష్ఠ
యాదిగాఁగలవన్నియు నల్లె వృషలు॥ 306

క॥ (3) అందరు బ్రాహ్మణులనియో
యందఱుమమునను చుదుపు నావాక్యంబున్
జిందమె చెప్పెడినీతని
యందఱిజెంతియును, నేల యధికారిక్రులతోన్॥ 307

తే॥ (4) అంతకంటెను నాశ్చర్యమైన యింక
నొక్కవాక్యంబుగల దద్దియున్ వినుండు
ఇతఁడు కమసాలియను పేరె యింతవఱకు
తానువినలేదఁటిది యొంతనూన్నృతంబొ॥ 308

(1) పెదగొట్టిపాటిలో నేను శివప్రతిష్ఠ చేసినాను. ఈదుమూడిలోను మాగ్రామములోను విష్ణుప్రతిష్ఠ చేసినాను. రావినూతలలోఁగూడ విష్ణుప్రతిష్ఠ చేసినాను. మత్తివారిపాలెములోను మాగ్రామములోను పోలేరమ్మప్రతిష్ఠ చేసినాను.

(2) మానుకొండలో లలితాంబప్రతిష్ఠ చేసినాను. పూనూరులోఁ జింతలమ్మ యంకమ్మల ప్రతిష్ఠలు చేసినాను. పోతారులంకలోఁ బోతరాజుప్రతిష్ఠ చేసినాను.

(3) మము నెప్పుడును బ్రాహ్మణులనియే పిలుతురు. బజారులోఁ దెలియనివాండ్రు మాత్రము విశ్వబ్రాహ్మణులని పిలుతురు.

(4) నే నిదివఱకు కమసాలియను పేరు వినలేదు. అది యొకవృత్తి పేరు గార్గేయాగమము గార్గేయమహర్షి చేసినాఁడు మయమతాగమము మయవిశ్వకర్మ చేసినాఁడు

ఉ॥ (1) ఆగమమంచు నేకృతిని హాజరుపెట్టెను కోర్టు కడ్డితా
బాగుగ నొక్క యీరుభవబాలునిచేత లిఖింపఁజేసెనం
టాగుణవంతుఁ, డందెకల దాత్మగరిష్ఠతయెల్ల నెందుకో
వాఁగెడు బ్రాహ్మణుండనని వ్యర్థముగం బదిమంది నవ్వఁగన్ ॥309

ఆ॥ (2) అంజనీతనూజు నాలయుపుంబని
మేలనంగఁజేయు మేస్త్రికిద్ది
వ్రాసియిడితినంచు వైశ్యుఁ డప్పు త్తాంవుఁ
దుదలిఖించె, దానిఁజదువుకొనుఁడు॥ 310

తే॥ తన్ను బ్రాహ్మణుఁడనుటయే తథ్యమైన
శంకరుని దాను విల్పులే సత్యమైన
బాగుగఁ బ్రతిష్ఠసల్పిన బ్రాహ్మణునకు
వ్రాసియిచ్చితినని యేలవ్రాయఁ డతఁడు॥ 311

ఉ॥ అంత విలేజిమున్సిభు సమాగతుఁడై వచియించె సాక్ష్య, మా
(3) వంతయుఁగాన రాదుభిద యాతనివాక్కులఁ బెద్దకాఁపు బ

---

(4) 18వ మార్కు. దస్తావేజు (గార్గేయాగమము) ఒక ప్రాతబొక్కునుండి వ్రాయఁబడ్డది 5, 6 సంవత్సరములక్రింద నేనొక కోమటిచేత వ్రాయించినాను కావలె నంటేఁ జినిగిపోయిన ప్రాతతాటాకులపుస్తకముదాఖలుచేతును... తక్కెళ్లపాటి వీరేశలింగాచారి వ్రాలు...

(5) గార్గేయాగమముచివర

ప్రమాదినామసంవత్సర శ్రావణ శు ౧౨ బుధవారంవర్కు గుంటూరుతాలూకా యిలాకాలోచేరిన గొట్టిపాటిలో శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంపని పూర్తిఁ జేయించిన మేస్త్రి సంగనోల్ తాలూకాయిలాకా కొప్పెరపాటికాపురస్థుడైన తక్కెళ్లపాటి వీరేశలింగాచార్కు...వ్రాసియివ్వడమైనది.

1911 వ సం॥ 13 వ నవంబరు.....ప్రతివాదులతరపు 12 వ సాక్షి...... బొగ్గవరపుఁ బెదయచ్చయ్య- విలేజిమున్సిభు......జానపాడు.

మా గ్రామములోఁ బాతపాటమ్మ పోలేరమ్మ గుళ్లున్నవి. 40 సం॥ క్రిందఁ జెన్నమల్లను విశ్వబ్రాహ్మణునిచేఁ బ్రతిష్ఠచేయఁబడెను. రెండుగుళ్లలో స్థాపనకు మాయన్న కంకణముకట్టుకొనెను. బ్రాహ్మణులు దేవతలకు భోజనము పంపరు. చివరప్రతిష్ఠకు 1 వ ప్రతివాదిని పిలిపించినాము. ప్రతిష్ఠయైనతర్వాత బియ్యము పప్పు గుడ్డలు పంచుకొనుటలోఁ గలహముజరిగెను. వాదియు 1 వ ప్రతివాదియు వివాదపడిరి.

ల్వింతగు వాక్కులం, గనుక వేరుగఁ జర్చయొనర్పఁ గాని యొ
క్కింతకుమాత్రి ముత్తరము నిచ్చుచునుంటి బుధు ల్కనుండిఁకన్

ఆ॥ కాఋలఱచెనితఁడు గ్రామపౌరోహిత్య
(1) మేను జేయుననియు నా నియోగ
మునను నే నొచేసి కొనివచ్చి యీసొమ్ము
నాకునిత్తురనియు న్యాయ మురివి॥ 313

ఆ॥ ఏనచేతుఁగాక యితరుఁడేచేయించి
వచ్చు సొమ్మునాకు నిచ్చుఁగాక
అంత పాపకార్యమనుచుఁ జింతిలఁగాని
మిథ్యవైచిరనుచు మిడుకుచుంటి॥ 314

తే॥ కవిత విద్వత్తయొకయింత ఘనతయొసఁగ
బ్రదుకుచుంటిని నేను మర్యాదతోఁ ని
జనులుకొందఱు నింద్యమంచనుచుఁదలఁచు
గ్రామయాజనముననుండి కాదుకాదు॥ 315

ఉ॥ పాఋలమీఁదిద్వేషమున బత్తునినొక్కరుఁ దోడితెచ్చి పో
లేరమకుం బ్రతిష్ఠసలిపించిన కాఁపులకొంప లేనియుర్
దూరముచేసి నాపనికిఁదోడ్పడ కాథ్యపురోధలైనవార్
వేఋగనున్న వారు కడువేడుక మాకొటికన్ నిజంబుగన్॥ 316

(క్రాసు) మొదటిప్రతిష్ఠ ధాతసం॥మఁ బూర్వమైయుండును. నాకు బాగుగాజ్ఞాపకములేదు. నా కప్పటి కిరువదిసం॥ల ప్రాయము. అప్పుడుప్రతిష్ఠచేయించినది. జానపాటిగ్రామస్థుఁడు. అతఁడు మాగ్రామములోఁ బ్రతిష్ఠయేకాని పౌరోహిత్యము చేయఁడు. 2 వ ప్రతివాది యుపనయనము వివాహము నెవరుచేయించినది నాకుఁదెలియదు. నే నక్కడికి కేగలేదు. మాకులమునకు వైదికులు పౌరోహిత్యముచేయుదురు. ఆరాధ్యుఁడుచేసిన మొదటిప్రతిష్ఠ చెడిపోయినందువలన మరల విశ్వబ్రాహ్మణుని బిలువవలసివచ్చెను వైదికబ్రాహ్మణులు ప్రతిష్ఠప్పుడేమియు జోక్యముకలిగించుకొనలేదు. మావలె వారుకూడ నక్కడనేయుండి భాగముకావలెనని కోరినారు. అందుకే మే మాటంకము పరచినాము

(3) వాది పౌరోహిత్యముచేయఁడు ఏజంట్లుద్వారమున జరుపును.

చ॥ కనుకనె పెక్కు ధాన్యముల గాదెలు నింపఁగ వారు బోవఁగన్
జనములకున్ వడ్డికిన్ ధనముఁ జాలి మెలంగుచునున్న వారు వా
రిని ధరియింప సర్వ పితృదేవఋ ధాతిథిపూజనల్పనే
యొనరి సగౌరవార్జనము లుంటిని నేను యథోచితంబుగన్॥ 317

ఆ॥ నాదు జీవనంబు కాదు ముహాత్ముటికి
నార్యులార! గ్రామయాజనంబు
అదియవృత్తిగలుగు నవ్వైదికులకు నే
నచటభాగమడుగు టనవసరము॥ 318

ఉ॥ బత్తు ప్రతిష్ఠకొప్పి యట భక్తి నమూర్తిని బొందుదక్క ను
న్మత్తులపోలె నుండిన యమాయికవర్యులు పాలుకోపమై
యొత్తెఱఁగాడు దుర్జగడ, మీనుడి యొవ్విధినమ్మనౌను, ధీ
రోత్తములార! లెస్స మది యోజనచేసి జవాబొసంగుఁడీ॥ 319

తే॥ ఏమిసంబంధముండెడి నెంచిచూడ
నల ప్రతిష్ఠకు గ్రామాశ్రయంబునకును
అట్లు సంబంధశూన్యమైనట్టిపనిని
భాగమేరీతిఁగోరెడి బ్రాహ్మణాళి॥ 320

తే॥ కడఁగి రెుద్దినెనన గాటఁగట్టివేయుఁ
డనెడిధర్మాధికారులైనట్టికతన

నాకొమారుఁడు క్రిమినల్కేసులో నొకముద్దాయి-ఉన్న మంచినవీరయ్య నాపినతల్లి కొడుకు-మెజస్ట్రేటు కేసులో నతఁడుకూడ నొకముద్దాయి-మాయూరిలోఁ గరణాలకు బ్రాహ్మణులకుఁ బార్టీలున్నవి-నేను గరణముపక్షమున నున్నాను-నేను నతఁడు స్నేహముగానే యున్నాము-గుండాలముత్తయ్య యాడుదానిని జెఱిచినకేసులో నే నతనిపక్షమున సాక్షిని-కరణముగూడ సాక్షి-వాదియన్నయు మఱికొందఱు నొకదొంగతనము మఱుఁగుపఱిచినట్లుగా నాపై రిపోర్టుచేసినారు నన్ను-సస్పెండు చేసినారు-ఫిర్యాది తన సామ్మేమియుఁ బోలేదని చెప్పినది రెండవసారి ప్రతిష్ఠకు యజమానుఁడులేడు కావునఁ గంకణ మెవరును గట్టుకొనలేదు-2 వ ప్రతివాది ప్రతిష్ఠప్పుడు గ్రామములో లేఁడు-కోమట్లు భోజనముతీసికొని పోదురు-బ్రాహ్మణులు వైష్ణవులున్నచో భిక్షయు నితర

పన్ని యీమాలికం జెరపట్టి వార
లాటలాడఁగఁ జొచ్చి రన్యాయవృత్తిని॥ 321

క॥ గుండాలముత్తయాఖ్యుఁడు ఖండించుచు నదెం చెవరుసగన్ సాక్షిగనై
(1) వెండి విమర్శింపఁగఁ దగు॥ దండిమదు ల్గానరావు తత్సాక్ష్యమునన్॥

క॥ మునిసీభు పెద్దకాఁపును బనిఁగొనిమును పాడినట్టిపాటయె యీతం
డును బాడె, కమ్మతెగయొ ల్లను నొక్కటిగాక భిన్నలక్షణమగు॥

ఆ॥ ఎవతో యాడుదంట, యీతఁ డేమో చేసె
నంట, యద్ది కేసు నయ్యెనంట
ఇటు విలేజిమున్సి భీతకుమున్నె తా
ననియెఁ దనదుసాక్ష్యమునను గనుఁడు॥ 324

క॥ కరణము మున్సిఫు పెదకాఁ
పురపడిఁ బ్రేరేప నితఁడు హుమ్మనుచుం దా
నరుదెంచి పలికె సాక్ష్యము
గురుతర్క వహించి కాదు కుకలాదులపై॥ 325

క॥ తక్కినవారికిమాత్రము
తెక్కసమొకదుండెఁగాని విప్రజనులపై
నక్కమసాలులమీఁదను
నక్కట! గౌరవముగలదె యాలోచింపన్॥ 326

ఉ॥ ఏ మగఁనన్న బాసిఁ గరె మీసునఁ గాదను టే ప్రధాన మా
సాములు, కంతెకాని కమసాలులపైని గురుత్వమున్నదే

వస్తువులు కుమ్మరవానికిత్తురు-నేను విశ్వబ్రాహ్మణులయిండ్లలోఁగాని వైదికులయిండ్లలోఁగాని భోజనముచేయను-మాగురువులు వైష్ణవులు-నేను వారియిండ్లలోఁ దినుదును-

(1)...1918 వ సం॥ 13 వ నవంబరు...ప్రతివాదులతరఫు 18 వ సాక్షి...గుండాల ముత్తయ్య...కమ్మ...జానపాడు

పాతపాటమ్మపేరేరమ్మగుళ్లు నే నెఱుఁగుదును. బ్రాహ్మణులు భోజనముతీసికొని పోరు. కడపటిప్రతిష్ఠప్పుడు నేనున్నాను. ప్రతిష్ఠయైన తర్వాత బ్రాహ్మణులకు విశ్వబ్రాహ్మణులకుఁ దగవువచ్చెను. కరణము కమ్మవారు విశ్వబ్రాహ్మణులపక్షమున

ఆ మన స్వర్ణకారులకున్నైనను విప్రులు గౌరవింపరగ
ఘామమె కాని కాఁపు లెటుపల్కిన మానమె భూషణంబగున్॥ 327

ఉ॥ మానముఁబూనకున్న యెడ మాటలతోనిడ రుత్తరంబువార్
గానఁ దదంతికంబునను గౌరవకాంక్ష దొలంగియుండి మా
పైని సవారిచేయుదురు బాపలమేమని, యోయియన్న మా
త్రానను మండిపోదు, రవురా! కమసాలులనంగఁ దిట్టుదుర్॥ 328

ఆ॥ ఈప్రతిష్ఠయైన యిటువెన్క నవ్వారి
యాము మఱియొకింత యతిశయిల్లె
పదుగురేగువీధిఁ బండి మంచములపై
దిగరు చేవ్రుఁడేగుదేరుఁగాక॥ 329

క॥ (1) నల్లూరినాగయాఖ్యుం
డుల్లాసముపుట్టి సాక్ష్య మొయ్యనఁజెప్పన్
మెల్లగరా నపుడచ్చటి
కెల్లరు కొనియాడిరతని నిక్కమసాలుల్॥ 330

సహాయముగవచ్చినారు. తగవు బియ్యమునకును గొర్రెగుడ్డలకును-వైదికులు బియ్యము గుడ్డలలో భాగముకావలెనన్నారు.

(కాపు) నేనుగుళ్లవద్దఁబనులుచేయింతును. నేనెఱిఁగినంతవరకు బ్రాహ్మణుతెన్నడును బోనము చెల్లించుటలేదు. కోమట్లప్పుడప్పుడు బోనము తెచ్చుచుందురు. కోమట్లలో నెవరువచ్చినది యెవరు రానిది చెప్పఁజాలను నాకువ్యక్తికలిగినది మొదలు బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులు బోనము తీసికొనిపోకుండుట యెఱుఁగుదును కరణము తల్లి బోనము తీసికొనిపోవుటయెఱుఁగను రెండవప్రతివాది ప్రతిష్టప్పుడులేఁడు. నామీఁది క్రిమినల్ కేసులోఁ గరణము మునిసీభు నాతరపుసాక్షులు. వాదియన్నకు నాకు స్నేహము.

(1) ...1918 వ సం॥ 18 వ నవంబరు...14 వ సాక్షి...నల్లూరి నాగయ్య... కమ్మ...గారపాడు

ఆ॥ 1 గారపాటిలోన గంగాధరుండను
నొక్కదేవతాఖ్యుఁ డుండెనంట
అచట స్వర్ణకారు లభిషేకపుఁగ్రియ
స్వీయహస్తములనె చేతురంట॥ 331

క॥ 2 ఏవంవిధుఁడగుశివునకు నావైదికజనులుకూడనభిషేకంబుల్
గావించిపోవుచుంద్రఁట,యావిధమితఁడుండి కాంచునఁటయయ్యెడలన్

చ॥ 3 నలుబది యేండ్లనుండియును నాగయ తద్రథకారమందిరం
బుల భుజియించుచయ్యెనఁట పూతుఁడు, తజ్జనుసాక్ష్యమందునన్
గలయఖిలోక్తులందునను గట్టివిమార్గ్వషయంబు, లందునన్
దొలుతటిరెండు మిధ్యలనితోఁచెడు నుండుఁ డొకింత పాఠకుల్!

తే॥ స్వర్ణకారులయన్నంబు స్వచ్ఛమనుచుఁ
గుడుచుఁగాకితఁ డేమగుంగుడిచినంత
తమఁ గులభ్రష్టులౌజనుల్ చర్మకార
వేశ్మములఁగూడఁ దినుటకు విశ్వసింత్రు॥ 334

(1) మాగ్రామములో విశ్వబ్రాహ్మణులు గంగాధరస్వామిగుడిలో నభిషేకము చేయుదురు.

(2) వైదికులుకూడఁ జేయుదురు.

(3) నేను విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనముచేయుదును. నేను వారియిండ్లలో 40 సం॥లనుండి భోజనముచేయుచున్నాను.

బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులు గ్రామదేవతకు బోనముతీసికొని రారు. గంగాధరస్వామియర్చకుఁడు తంబళవాఁడు-ప్రతివత్సరము కార్తీకమాసములోఁ గొమ్మూరి పిచ్చావధాను లభిషేకముచేయఁగాఁ జూచినాను- కోమట్లుకూడ బోనము తీసికొని రారు-బోనమిత్తునని మొక్కుకొన్నప్పు డేమిచేయుదురో తెలియదు-ఒకకేసులోఁ గొమ్మూరి వెంకటసుబ్బయ్య నాతరపుసాక్షి- అతఁడు విశ్వబ్రాహ్మణుఁడు

నల్లూరి నాగయ్య నిశాని.

తే॥ * తక్కువిషయద్వయంబు తద్గ్రామకరణ
మైతనర్చెడి యజ్ఞనారాయణాఖ్యుఁ
డన్నతను వ్రాసిపంపిన యట్టిజాబు
కలదు చూడుఁడు జనవరుల్! కనుఁడు దాని॥ 335

తే॥ వేయిరూపాయలిచ్చిన వ్రాయుఁడతఁడ
బద్ధమెన్నటికిని, నట్లు వ్రాయునేని
తినును బత్తుఁ యన్న మీ జనుఁడటంచు
నేల వ్రాయును బ్రతివాదిహితముగాను॥ 336

* బ్రహ్మశ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిగారిసన్నిధికి-విన్నపములు రాచకొండ యజ్ఞనారాయణ అనేకనమస్కారములు.

మా గ్రామశివాలయపుత్పత్తి తెలియపర్చమని కోరితిరి-పూర్వం యీ దేవాలయం రాచకొండ కృష్ణసోమయాజులవారివల్ల కట్టించబడినది-అనంతరం కొంతకాలమునకు అలయ షికస్తు అయినది-అప్పట్లో సోమయాజులగారికి అయిదుగురుకుమాళ్ళు అయి-వకరిమాట వకరికి పడక మా గ్రామకంసాలి కొమ్మారి అందెలును ధర్మకర్తగా యేర్పర్చి తాము యజమానులుగావుండి అందులకృత్యములు తమరే జర్పుచూ వుండిరి-యీ ప్రకారం సుమారు 16 సంవత్సరములక్రిందట ధ్వజస్తంభం వేశేవర్కు రాచకొండ వారే అచ్చట ప్రతిష్టవగైరాలకాలమందున్ను నవరాత్రులలో పారువేటకాలమందున్ను సంకల్పంవగైరాలుజర్గించి కార్యనిర్వాహణ చేయుచుండిరి-దరిమిలా తాము బ్రాహ్మణులమని వృథావ్యాజంకల్గజేసుకుని షుమారు 12 సంవత్సరములక్రిందట శివాలయములోను ధారాపాత్రప్రతిష్టచేయుకాలమందు గ్రామములోని బ్రాహ్మణులను బిల్వకుండా తామే సంకల్పాదులు అర్చకుడిద్వారా చేయించి మంత్రములు వారివల్లజర్పబడెను-అదిలగాయతు బ్రాహ్మణులము ఆ గ్రామశివాలయంలోకి వెళ్లడములేదు-అకంసాలీలు అభిషేకాదులు లింగమునకు చేయడంలేదు-విడిగావుండి మంత్రములుచెపుతారు-అర్చకుడు లింగమునకు అభిషేకంచేస్తాడు...మా గ్రామకాపరస్తుడు నల్లూరి నాగన్న తానుగంసాలీలయిండ్లల్లో భోజనంచేస్తాడన్న వాడుక గలదు...

కం॥ 1 మువ్వాపాపారాయని।దవ్వలిసాక్ష్యం,బతం డునటుపూర్వపువాఁ
డెవ్విధిగననిన వాఁడో।యవ్విధిన నేఁడిందురథకమ్మదన్నంబనుచున్ 337

కం॥ 2 తమయిండ్ల శుభాశుభక
ర్మములం జేయింప వేదమంత్రంబుల నే
కమసాలులసమ్ముఖమునఁ
గ్రమముగ నేర్చుకొనుచున్న ఘనుఁడితఁ డహహా॥ 338

తే॥ కమ్మవారు శుభాశుభకర్మములకు
ద్విజులఁ బిల్వరు కాఁబోలుఁ బృథివినింక
ఇంతమొనగాఁడు తమలోన యేర్పడంగ
నన్యుఁ బిలుచుట కిఁక నేమియవసరంబు॥ 339

ఆ॥ మంత్రములను గఱచుమాత్రాన నర్హుండు
కాఁడు కాఁడు యాజకత్వమునకు
ఉండవలయుఁ దప్పకుండ బ్రాహ్మణ్యంబు
యాజకత్వమునకు నానవడిన॥ 340

కం॥ వేదమునదివిన నాదుము
భూదేవుల మని తలంపఁబోలద యెవ్వరున్
వేదాక్షరపువిచారణ
మాదిగ తనమబ్బఁగలదు మహి శూద్రునకున్॥ 341

(1) ... 1911వ సం॥ 13 వ నవంబరు...15 వ సాక్షి ... మువ్వా పాపారాయుఁడు...కమ్మ...తాడిపత్రి

మా గ్రామములో విశ్వబ్రాహ్మణులు బ్రహ్మేశ్వరలింగమును స్థాపనచేసినారు-ప్రాతలింగము స్థానభ్రష్టమైనందున విశ్వబ్రాహ్మణులు తిరిగి ప్రతిష్టచేసినారు-బ్రాహ్మణులను గోమట్లును దేవుని బూజింతురు-బ్రాహ్మణులును గోమట్లును గ్రామదేవతకు బోనము తీసికొనిపోరు-నేను విశ్వబ్రాహ్మణులయిండ్లలో భోజనముచేయుదును-రు 50 ల సిస్తుచెల్లింతును

(2) క్రాసు-నేను కర్మలుచేయించుటకుఁగాను సంస్కృతమంత్రములు నేర్చుకొనుచున్నాను.

మాలిని॥ అదితెలియమినాతం డట్లువాక్రుచ్చెఁ గ్రిన్నన్
1 బదపదయిసెఁ బోచంపల్లిబస్వయ్యనెన్నన్
కుదిరెనితనికెట్లో గొప్పవార్బత్తులంచున్
మదిగుదురుటచేతన్ మాన్యులంజేసెవారిన్॥ 342

శా॥ 2 విశ్వబ్రాహ్మణు లేమటంచునెకదా విద్వేషుఁజంచుం, టటుల్
విశ్వబ్రాహ్మణులంచెకాక మఱియున్ విజ్ఞుండునుంబో లేదా
విశ్వబ్రహ్మలు విశ్వకర్మలనియున్ వీడంచునున్నట్టివాఁ
డైశ్వర్యంబరుదెంచెఁబో యికఁ గరం బా స్వర్ణకారాళికిన్॥ 343

క॥ 3 కుడుచునఁట రథకృదన్నము
కుడువండఁట వైదికులది, కుడువక పోనీ
పడిపోయెనె యేబానిసె
కొడుకులొ కుడువమిని వైదికుల బ్రాహ్మ్యమిలన్॥ 344

ఆ॥ 4 రుక్మకారజనులె రూఢి బ్రాహ్మణులంచు
సంత్యజుండు వచ్చెసాక్ష్యమునకు
బత్తులకును దుదకు బ్రాహ్మణ్యమిప్పింప
శరణమయ్యె సంత్యజాతివాఁడు॥ 345

(1) 16వ సాక్షి...పోచంపల్లి బసవయ్య...మంగలి ...గుంటూరు.

(2) ప్రతివాదులు విశ్వకర్మలనియు విశ్వబ్రహ్మలనియు విశ్వబ్రాహ్మణులనియుఁ బిలువఁబడుదురు. అమ్మగ్గరును నొక్కటే తెగవారు.

(3) నేను విశ్వబ్రాహ్మణుల యిండ్లలో భోజనము చేయుదును వైదికుల యిండ్లలో. భోజనము చేయను

(4)...17వ సాక్షి...మందపాటి పరశురాముఁడు...మాదిగ...గుంటూరు

నేను విశ్వబ్రాహ్మణుల నెఱుఁగుదును-వారియిండ్లలో భోజనము చేయుదును వైదికుల యిండ్లలో భోజనము చేయను-మాకులపువాండ్రు విశ్వబ్రాహ్మణులను బ్రాహ్మణులుగా నెంతురు-(కాని) విశ్వబ్రాహ్మణులు మాగురువులు మా పెద్దలు యావత్ప్రపంచమునకును విశ్వబ్రాహ్మణులే సృష్టికర్తలని చెప్పినందున నేను వారిని నిజమైనబ్రాహ్మణులుగా నెంచితిని. విశ్వబ్రాహ్మణులు శిల్పులని నెంతును-నే నియోగుల యిండ్లలోఁగూడఁ దినను.

క॥ ఏతచ్ఛండాలుండును మాతావునఁగుడువఁడంట, మంచిదెయిదిత
త్ప్రీతిదమైనపదార్థము మాతావునదొరకకునికిమానఁగఁబోలున్

ఆ॥ గొడ్డుమాంసమేడఁ గొనితెచ్చిపెట్టున
వ్వానికొఱకుఁగాను వైదికాళి
వాసి కిష్టమైన వస్తువులిడుచోటఁ
దిందునని, నీకేని తెలిసికొనుఁడు॥ 347

శా॥ నాపక్షంబున సంత్యజుండుపలికెన్ నాడింధమాన్నంబు మే
మాపత్కాలమునందునేని తినమం, చద్దానికిన్ మాఱుగా
నీపాపిష్ఠునిదోడితెచ్చి యకటా! యీరీతిఁగూయించినార్
పాపాండంచను దిక్కులేమి నట దుర్బుద్ధిన్ విపక్షప్రజల్॥ 348

ఆ॥ క్షత్రవైశ్యజనులుమాత్రము సాక్ష్యాన
కెందుదొరకరైరి యింతెకాని
చాలమట్టు కొరులుసాధితులైనవా
రధికమా వ్యయప్రయాసములను॥ 349

కం॥ సాధితులైనప్పటికిని। బాధించెనుగొంతమందిఁ బ్రతివాద్యన్నం
బేధర్మమెట్టులున్నను। నాధర్మమ్మొకటివిడువరైరవ్వారల్॥ 350

కం॥ పదునేడ్గురుసాక్షులలో। మొదలిర్వురుస్వర్ణకారులె, మిగమోడకమె
న్మిదిమందితినమియంచని। రెదితెలియనిమూఢులేద్వ రేడ్పురితుదకున్॥

కం॥ ఒకమంగలి యొకచాకలి
యొకమాదిగ యొక్కరెడ్డి యొకగొల్లఁడు క
మ్మకులజు లిరువురు తెలిరి
యొకమోటమి వారికూడు భుజియించుటకున్॥ 352

కం॥ మాదిగమంగలిగొల్లలె
వైదికవేశ్మములఁదినక వదలినవారల్
పీదులఁబాఱఁగవైచిన
యేదోతినువారలిండ్లనెటుతిందరయన్॥ 353

కం॥ ఏతప్పుడుసాక్ష్యంబును। పాతకులై దివసషట్కపర్యంతంబుల్
బీతింజెప్పించిరియిటు, లాతతయత్నంబుతోడ నాప్రతివాదుల్॥

శా॥ ఏచండాలుఁడొవచ్చి స్వర్ణహరుకూ డేఁడిందునంచుం ద్రిలో
కాచార్యుండననొప్పు వైదికు పవిత్రాన్నంబె నేనొల్లనం
చాచండాళ్రక మకీర్తికై పలుకుఁగాకా, కోర్టువమున్సిభు లో
కాచారంబునుగుర్తెఱుంగఁడొకొ యీయన్యాయ మూహింపఁగన్

కం॥ తనయంతటఁదాఁబిలిచిన
తనసేవకు లెటులఁజెప్పిదాటుకొనిరొ యీ
యనమదికిఁదెలియుటయె చా
లునుబో వ్యవహార మెట్టులో తీరిచినన్॥ 356

తే॥ ఏదిమెట్లుండినం బ్రతివాదులందు
నొండొరుల నైకమత్యంబు మెండు నుండు
వచ్చె మావాఁడు సాక్షిగా వారిదెసను
వారిలో నాకు నిజఁడేనివచ్చెనొక్క॥ 357

చ॥ కనుకని మూఁడుసంఘమిటు గన్యతగోల్పడఁజూచుచుంటయున్
దినమొక ఇంతవారలటు దీప్తివహించుచునుంటయున్ ఘటిం
చెనుమహి, నల్పసారములె చేరుచునొక్కట దుర్జయంబులౌ
నని వచియింపరే విబుధు లయ్యయిగ్రంథములందు బాగుగన్॥ 358

సీ॥ పింజగోచీలును బెడతలనువిభూతి
యెన్నఁడుపెట్టినా రిట్లువీరు
దర్భలంజేపట్టి తద్దినాల్పెట్టింప
నెన్నఁడు వెడలినా రిట్లువీరు
ఆచార్యబిరుదంబు లవలీలధరియించి
యెన్నఁడుమించినా రిట్లువీరు
ఒకరికొక్కరుజాబు లొగి వేదమూర్తులం
చెన్నఁడువ్రాసినా రిట్లువీరు

గీ॥ మూఁడుదినముల కొకసారి కూడిసభల
నెన్నఁడొనరించుచున్నవా రిట్లువీరు
ఇన్నియునుసాగుచుండుట కున్నకతము
తలఁప నవ్వారి యైకమత్యంబెచుండి॥ 359

ఆ॥ ఎంతయైకకంత్య మేర్పడియున్నను
సాధ్యకృతులెయగును సాధితములు
కొండకుం దగిల్చి కొండొకనాగలి
నెందతేనిలాగుఁ డేమిఫలము॥ 360

సీ॥ కుండలాల్ దగిలించుకొన్నంతమాత్రానఁ
బ్రాప్తింప దెన్నడున్ బ్రాహ్మ్య మిలను
కమసాలియనఁ గఱవఁగన్ వచ్చుమాత్రానఁ
బ్రాప్తింపదెన్నడున్ బ్రాహ్మ్యమిలను
ఏము బ్రాహ్మణులమం చెగిరినమాత్రానఁ
బ్రాప్తింపదెన్నడున్ బ్రాహ్మ్యమిలను
వేదాలుసదువంగ వెడలినమాత్రానఁ
బ్రాప్తింపదెన్నడున్ బ్రాహ్మ్యమిలను
గీ॥ బ్రాహ్మణర్షిపరంపరాప్రాప్తమైన
యన్వయంబున జనియించి యాదినుండి
బ్రాహ్మణులుగను వాడఁగఁబడినఁదప్ప
వాదులాడిన బ్రాహ్మ్యంబు వచ్చునొక్కొ॥ 361

క॥ ఈరీతి నుభయసాక్షుల
నాఱా ర్పండ్రెండుదినము లామున్సిభ్ గార్
కోరి విచారణయొనరిచి
చీరి యుభయవాదులను వచించెను నిట్టుల్॥ 362

క॥ "శ్రుతులున్ స్మృతులు పురాణము
లితిహాసము లాగమములు నిట దాఖలుచే

సిటి రీర, లందునం బరి
చితి యంతగ లేదు నాకుఁ జెప్పఁగ నదియుఁన్॥ 363

తే॥ కాన నుభయకులస్థుఁడుం గాని ప్రాజ్ఞుఁ
డొక్కరుఁడు మధ్యవర్తిగా నుండెనేని
గ్రంథములలోని సారంబు గ్రహణమగుడుఁ
బలుకు నిష్పక్షపాతియై కలవిధంబు॥ 364

క॥ కోరుకొనుఁ డెవనినేనియు
మీ” రనివచియించుటయును మేమంటిమి, “మా
పాఱులుదప్ప మఱొక్కరు
నేరుతురే శ్రుతులలోని నిజ మెఱుఁగుటకున్॥ 365

తే॥ కాన మాదృష్టి కెవ్వఁడుం గానరాఁడు
బ్రాహ్మణేతరులందంచుఁ బలుకుటయును
బెద్దయుంబ్రొద్దు” చింతించి పెద్దకమ్మ
నొకనిజెప్పిరి ప్రతివాదు “లుండె” ననుచు॥ 366

తే॥ తుమ్మపూడియఁ బ్రాయున్న కమ్మకాఁపు
దాతఁ డమరము వర్ణించె నంత కొంత
అంతమాత్ర శ్రుతిస్మృతు లవగతంబు
లగునొకో యిందుఁ దీర్మాన మొగిసినలుప॥ 367

ఉ॥ ఈయనఁదోడి తెచ్చుటకొ యెందులకో యొకవాయిదాయిడన్
న్యాయసభాధికారి, యపుడా మును చెప్పినతుమ్మపూడిక
మ్మాయనపేరు నెత్తికొన “కక్కజుఁడీతఁ” డటంచు నింకనొ
క్కాయనపేరు చెప్పుచును హాజరు పెట్టిరి యొక్కపత్రికన్॥ 368

తే॥ అద్ది యొకపల్లెలోన నయ్యద్భుతుండు
తగనొనర్పఁగ నదొ యవధాన మపుడు
ఘనతఁ దత్రత్యజనులచేఁ బనుపఁబడిన
యట్టి యాహ్వానపత్రిక యరసిచూడ॥ 369

కం॥ పేరేలనామకంబగు।నూరన్ వసియించునట్టియొకసాలెయు మ
న్నారను పేరిటివాఁడును।నై రాజిలునతఁడు సంస్కృతాంధ్రపరిచితిన్

ఆ॥ సంస్కృతాంధ్రములను సాహిత్యమొకరీతి
నున్నవాఁడె యాతఁ డుండుఁగాక
అంతమాత్రముననె యఖిలశ్రుతిస్మృతు
లవగతంబు లెట్టులగును దలఁప॥ 371

క॥ మీమాంసాదికశాస్త్ర ప్రామాణ్యనిబద్ధమైన త్రయిభాష్యంబే
సామాన్యసాహితీమ ద్ధీమజ్జనములకుఁ దేటతెల్లంబగుఁగా॥ 372

క॥ గురుముఖమున నెఱుఁగన్ వలె
మఱి శాస్త్రజ్ఞానశూన్యమానవు లది, యా
గురువులు ద్విజులకుఁదప్పన్
సరిగన్ బోధింప రెంతసచ్ఛూద్రులకున్ 373

క॥ బోధింత్రుగాక యెవరో।బాధకమది యుభయులకును బాపదవాటన్
శోధింపశూద్రజనులకు।సాధింపఁగఁదగినవిద్య చాలఁగలదిలన్॥ 374

క॥ కాన శ్రుతిస్మృతు లెయ్యెడ
నేని పఠింపంగఁజనద యిల శూద్రులకున్
మానములున్నవి పెక్కులు
కానంబడరెవుడు నవ్వి కలచినశూద్రుల్॥ 375

క॥ కాఁబట్టి రాజమన్నార్।నే బాసననింత కైతసెప్పినమాత్రన్
తాబుద్ధిఁబోనువఁగలఁడొకొ।యాబాడబవేద్యమైనయామ్నాయమునన్।

క॥ వడుగైనదాది యెవ్వరి
నడవడి తనతోను యాఘనప్రజ్ఞులకే
కడువళమగుగాక తిరుగన్
బడుశ్రుతి, వళమగునె సాలెపాండితి కెపుడున్॥ 377

ఆ॥ తంతువులనుగూర్చి తగవస్త్రములనేయు
ప్రజ్ఞగలుగునెడల బ్రాహ్మణులకు
తంతువాయుఁడైన తద్రాజమన్నారు

కవి వచించు ప్రశ్నలుగలవిధంబు॥ 378

క॥ కమసాలెలకున్నాతెలుగుగ్రంథములసంబంధము దేంగాపుర వాసల్
సమశీలుకోసి కొనినా। తమితానందంబుకొందె న్యాయాధిపుడున్॥ 379

తే॥ బ్రాహ్మణేతరులను బెద్దపండితులగు
వారలున్నారలనిపించు వాంఛదగిలి
రాజమన్నారుకవిగారి రాకగూర్చి
సమ్మతించెను మున్సిభు చాల నవుడు॥ 380

క॥ ఒప్పకొనకుండినను మే। మప్పుడుధర్మాధికారియామన్నారున్
రప్పించితనదుకోర్టుకు గొప్పగగౌరవము నూపెఁ గోవిదబుద్ధిన్

ఆ॥ కుర్చిపగిలిపోను గూర్చుండుటే కాని
యితఁడు చేసినది మఱేమి లేదు
రామకృష్ణయజ్వసామియాప్యమున నయ్యె
విధిటిక్రిందనుండుదీప మతఁడు॥ 382

క॥ మునిసీఫుగారుమాత్రము
ఘనప్రశ్నములేవోయడిగి కడు సంతసమం
దినవాఁడు తనకుఁదామ్రధి
పనివడఁబిలిపించినవుడు పాడియె యదియున్॥ 383

తే॥ తమ్ము బ్రాహ్మణులనికాని దండివార
లనియుసుండగాఁ ఘూకమున్న నాత్మహితము
త్రై తవేవ్రెంధువనినయంతమాత్ర
సంతసంపడెఁ గమసాలిజనముకూడ॥ 384

మ॥ ఇరువత్తుంబులదాఖలైనకృతులం దేమూల నేమున్నదో
సరిగంజూడఁడు, చెప్పఁగందగిన యాసారాంశముంజెప్పఁ డ
క్కఱలేనట్టిఁడు పిల్లఁగ్రాఁబకుటప్తేకా కక్కటా। యాయఁ జే
సిరి యాసాలెమనిషికిన్ మఱియు వాచేఁ గోర్టువార్తక్కట్టుల్॥ 385

తే॥ "ఏ సెకండ్లాసురైల్బండి నెక్కివచ్చి
నాఁడ" నని రాజమన్నారు సలుబధింటి

దనుకఁ దనకైన కర్చులీష్టును లిఖించి
యిచ్చె మున్సిభుగారికిఁ గేసునందు॥ 386

క॥ ఆలీష్టు సరిగ నమ్మం। జాలక క్లార్కేమిరో పరిసంగింపఁటయ్యున్
హేలమెయిన్ మున్సిభ్ గార్। సాలెమనిషిన్ గుఱించిచయ్యనఁబలికెన్॥

క॥ "ఏతరగతిరైల్వేమీ। రేతెంచితిరో నిజంబె యెఱుఁగంజెవుడీ
అతతలాభముసొందుట। కై తలపకుఁడిందె, యేమియగు నద్దానన్"॥

క॥ అనుడు "సెకండ్క్లాసైరిల్బం। డిని నే రాలేదు కాని నేము స్వేండ్లా
డిన సీమంతిని చచ్చినఁ। బనివడి యుంకొక్కదానిఁ బరిణయమైతిన్॥

శా॥ ఆబాలామణి మత్సకాశమునఁ గావ్యాభ్యాసముం జేయుచున్
దాఁ బాతాల్ పడిపోవునన్న మతిచేతన్ వెంట రాఁగోర నే
నాబింబాధరిఁగూడివచ్చితిని నాహ్లాదంబుసందిల్లఁ, గా
రాబుంబాణిగృహీతిఁ బాసి తిరుగన్ రాదెయ్యెడంబూరుషుల్॥ 390

తే॥ ముద్దుకోపులియది, నేను ముసలివాఁడ
కావునం దెచ్చుకొంటి మొక్కరుని బైని
వంటమొదలైన పైపనుల్ వాఁడొనర్చి
చెలికి వాఁడు సహాయంబు సేయుచుండు॥ 391

తే॥ చిన్నవయసుదియది, నేను బెద్దవాఁడ
నట్లగుట నడువంగలేమఁడుఁగుగూడ
బండికావలెఁ బురిలోనిపైనముకై
కాన నిచ్చితి నిట్టునేఁ గర్చులీష్టు॥ 392

ఉ॥ కోకిలవాణి జంకకొంకకొంచెముకూడ సభాముఖంబునన్
శ్లోకము పద్యమున్ మిగుల సుష్టువుగం బఠియించి యర్థమున్
వాకొను శ్రోత్రపేయముగ, నట్టిది కాదిది, చిత్తగించుఁడో
గైకొనివత్తునిచ్చటికిఁ గంజదళాక్షి" నటంచుఁ బల్కుడున్ 393

శా॥ ముక్కులప్రేళ్ళుపెట్టుకొని మోములుత్రిప్పి హసించి రందఱున్
"జక్కరబూసు పాండితిప్రశంసను నిప్పడియేల" యంచు నా
మొక్కవచెప్పినట్టి హ్యుమమెల్ల నుశీర్వక న్యాయకర్త పెన్

మక్కువ నీయఁజేసెఁ బదునాలుగుముద్రలు పద్మసాలెకున్ । 394

క॥ "నీచామహత్త్వ" మనునా వాచావైఖరికి నాదువ్యవహారంబే
కాచాలినదృష్టాంతము । ప్రాచీనులవాక్కుకాదు వ్యర్థం బెవుడున్

సీ॥ భూసురత్వముగూర్చి పోట్లాడువారిందు
సంకీర్ణసంకర స్వర్ణహారులు
వారిబ్రాహ్మణులంచు వచ్చిచెప్పినదిందుఁ
బుల్కసాంబష్టాది పుణ్యజనులు
వారిపక్షపు న్యాయవాదిశేఖరులిందుఁ
బరఖండగాములౌ ప్రౌఢతములు
మధ్యవర్తిగవచ్చి మాట్లాడినతఁడిందుఁ
బండితంమన్యుఁడౌ పద్మసాలె
గీ॥ చివరఁ దీర్మానమొనరించు ప్రవరుఁడిందు
బ్రాహ్మమత సుప్రవిష్టుఁడౌ ప్రాజ్ఞమూర్తి
ఇట్టి వ్యవహారమున్ మనమెన్న డేని
యీక్షణము చేసియుంటిమే యిద్ధరిత్రి॥ 396

క॥ వ్యవహారము తుదకెటులో । యవుఁగాక విచారమేలయిద్దానను,ద
త్ప్రవరర్షివాక్పరంపర । యవితథమనఁదగు నిదర్శనాగ్ర్యంబయ్యెన్ ।

క॥ ఈరీతివిచారణయు స్వీకారింగును ముగియుటయును నెన్నాళులకో
తీరుపరివాయిదాయిడెఁ । దీరుపునుఁజెప్పుటకును దిగమానంబుల్॥

• గద్య •

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణా కటాక్ష సంప్రాప్తకవితా
సాహిత్య విధాన హారితసగోత్రోద్భవ లక్ష్మీ నారాయణ
పేరమాంబికా గర్భశుక్తిముక్తాయమానవిద్వత్సభా
విష్కృతావధాన విధాన జానపాటి పట్టాభి
రామాభిధాన విరిఖితంబగు స్వర్ణకార
వ్యవహారంబునందుఁ
దృతీయభాగము

శ్రీ సోమేశ్వరాయనమః

స్వర్ణకారవ్యవహారము.

చతుర్థభాగము.

క॥ రంగపతి! రంగనాయక! రంగేశ్వర! రంగధామ! రంగనివాసా!
రంగ! యనువారిపాపము। కంగారై పోవుగాక కస్తురిరంగా!
(కస్తురిరంగశతకము)

మ॥ అల మన్నార్కృవిక్రీయఁ జేసినవ్యయం బర్పింపనేఁబడ్డ బా
ములకుం జింతిలి కొన్నిరూపికలఁదా మూర్వారముల్ పంపె న
వ్వాల నవ్వారికులాబ్ధిచంద్రముఁడు సుబ్రహ్మణ్యశాస్త్రిల్, తదం
ఘ్రులకున్ మ్రొక్కి యుపక్రమింతు నికఁ దీర్పుల్లగ్గులనిభ్భాగమున్

క॥ మాన్యతయుంబుదనుకన్ । జేసిమదిన్ యోజనంబు సిద్ధాంతితమై
* భాసిలుస్వాభిప్రాయము। వ్రాసెన్ మున్సిఫుగారు వరుసన్ గనుఁడీ

---

* గుంటూరు రడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫుకోర్టులో

మహారాజరాజశ్రీ కనకపల్లి రంగశాయకులు నాయఁడు గారు, బియేబియల్
అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫు
1912 సంవత్సరము మార్చి 30వ తేది శనివారము
అ॥ నెం 26 వు 1911

జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు:— వాది

1 వోలేటి లక్ష్మయ్య 2 నందిగాము కాశీపతి 3 సిరిపురపు భిక్షాపతి 4 నందిగాము చినబ్రహ్మము 5 జొజ్జూరి మల్లయ్య, } ప్రతివాదులు

1912 వ సం॥ 20 వ ఫిబ్రవరి మంగళవారమున వాదితరఫుప్లీడరులగు మహారాజశ్రీ రంగావఝ్ఝుల హనుమయ్య కాకాని పుండరీకాక్షుఁడు గార్లయొక్కయు 2, 3, 4, 5 ప్రతివాదులప్లీడరులగు,ఉన్నవ లక్ష్మీనారాయణ, వి. అంకమ్మనాయఁడు, కే. డి. సామియెల్ గార్లయొక్కయు సమక్షమున నీదావా హియరింగునకు రాఁబడుటయు నది మొదలుకొని యాలోచననిమిత్తముంచి యీరోజున దీర్పుచెప్పబడినది. వ్యవహారమధ్యమున 1 ప్రతివాది చచ్చిపోయినాఁడు.

కం॥ ఈతీరువునం గలిగిన। నీతులకుం జాలవరకు నిగ్రహజవా
బే తాసిడియెఁ జడ్జియు। జాతురుగా నంమముందుసుజ్ఞజనంబుల్

జడ్జిమెంటు.

(1) పాలేరమ్మ పాతపాటమ్మల యాలయములలోఁ బ్రాణప్రతిష్ఠచేయుటకధికారము తనకును దనకులపుబ్రాహ్మణులకునే కలదనియుఁ బ్రతివాదులకును దద్వర్గపు వారికిని లేదనియు నిర్ధారణసేయుటకును బ్రతివాదులుగాని తత్సంఘమువారుగాని యికమీఁదటఁ బ్రాణప్రతిష్ఠగాని మఱి యేవిధమయినసంస్కారముగాని చేయకుండ నుత్తరువిచ్చుటకును దిరిగి వాదిసంఘపుబ్రాహ్మణులు ప్రతిష్ఠచేయుటకుఁ గావలసిన రు 190లు ప్రతివాదులనుండి తమకిప్పించుటకును వాదిచే నీదావా తేఁబడినది.

(2) వాది బ్రాహ్మణుఁడై తద్బ్రాహ్మణులకుమట్టుకే యాగుళ్లలో విగ్రహప్రతిష్ఠచేయుట కధికారముకలిగియుండి యీదావాకుఁబూర్వము నాలుగుసంవత్సరముల నాఁడు వాదియు నితరబ్రాహ్మణులును వైశ్యులసాహాయ్యముతో జాపపాటిలో నదివఱకుండినవిగ్రహములు ప్రాతవై పూజానర్హతను బొందియుండినందువలనఁ దిరిగి ప్రతిష్ఠించియుండఁగా సంకీర్ణసంకరులగుటచే యాజనకర్మములోఁ జేరిన ప్రతిష్ఠచేయుట కధికారములేని ప్రతివాదులు 1906 వ సం॥ జూలై 22వ తారీఖున శూద్రుల తోట్పాటుతో సంప్రోక్షణమును వంకపెట్టుకొని విగ్రహముల నంటుపఱచి యుత్తములైన మూఁడుజాతులవారికిని బూజానర్హములఁ జేయుటమూలమున వాదికిని నుత్తములైన మూఁడుజాతులవారికిని బ్రస్తుతపువిగ్రహములఁ ద్రోసివేసి పునఃప్రతిష్ఠచేయవలసినంత యవసరముగలిగి యందులకు రు 190 లు కర్చుపెట్టవలసివచ్చి యీజరిగినపని ప్రతివాదులకొంటెతనమువలనగనుక వా రాసొమ్మియ్యవలసియుండుటయు వాదియుఁ దత్సంఘములోని యితరబ్రాహ్మణులును బునఃప్రతిష్ఠచేసినతర్వాతఁ బ్రతివాదులు మరల నపవిత్రపఱుపకుండురీతి నొక యుత్తరువుకూడ నవసరమయియుండుటయు నీదావా తెచ్చుటకుఁ గారణములుగాఁ జూపబడినవి.

(3) వాదితోపాటిగ్రామములోని బ్రాహ్మణులందఱు నీప్రతిష్ఠవిషయమయి యిష్టములేనివారు కారుకావున వారందఱిపక్షమున నీయనయొక్కఁడే దావాతెచ్చుటకు వీలులేదనియు నీరెండుగ్రామదేవతల బ్రాహ్మణులకుఁ బూజానర్హములఁజేయవలెననికాక విగ్రహములు ప్రాతవై పూర్తిగా శిథిలములైనందువలన

కం॥ ఆయన వదలినవిషయము
లాయాభాగములఁ గొన్ని యలరిచుఁగానన్
న్యాయస్మృతిననుసరించుచుఁ
జేయవలె విమర్శను మనచే నగుదనుకన్ 4

* చం॥ శిలలు పురాతనంబులయి చేద్పడియుండఁగ నూతనంబులన్
నిలిపితి మంతెకాని కడునిష్ఠఁ బ్రతిష్ఠయొనర్ప లేదటం
చల ప్రతివాదులందఱును నాన్సరులోన లిఖింపఁ జేసిరిన్
సలిపినటుల్ ప్రతిష్ఠ తమ సాక్షులచేఁ బలికించి రియ్యెడన్ 5

---

* మేము నూతన విగ్రహముల స్థాపించినారమేకాని ప్రతిష్ఠచేయలేదనియు మేము యాజనములోఁ జేరిన ప్రతిష్ఠాదికర్మలు చేయుట కర్హులమనియు నిప్పుడు తిరిగి ప్రతిష్ఠచేయవలసిన యవసరమే లేదనియుఁ బ్రతిష్ఠచేసినను దావామొత్తము చాల హెచ్చువగనున్నదనియు వాది యేవిధమైనపరిహారమునకు నర్హుడుకాఁడనియుఁ బ్రతివాదులు పోరాడుచున్నారు.

(4) వాది ప్రాతసివిల్ప్రొసీజరుకోడు 30 వ సెక్షనుప్రకారము దావా తెచ్చుట కుత్తరువునిమిత్తము పిటీషనిచ్చినాఁడు-అది నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగారు కొట్టివేసిరి-ఈకోర్టుకు, ట్రాన్స్ఫరైనతర్వాతఁ బ్రతివాదులు ముందుగా నిల్వనేరదను దానినిగుఱించి«యీప్రస్తుతపుదావా యొకటవయార్డరు 8 వ రూలుప్రకారము కోర్టువారి యుత్తరవులేకుండ నిల్వదగినదేనా?»యను సారాంశ మెత్తుకొనిరి-మఱునాఁడీసారాంశమునుగూర్చి కొంతవఱకు వాదింపఁబడినతర్వాత వాది సంఘముతరఫున దావాతెచ్చుట కుత్తర్వునుగోరుచు 1 వ యార్డరు 8 వ రూలుప్రకారము పిటీషనుపెట్టినాఁడు. 1911 వ సం॥ అగస్టు 28 వ తారీఖున నీయబడిన యుత్తరువులోని కారణములనుబట్టి యది కొట్టివేయఁబడియె-ఆదినముననే వాది తనయొకనిచేతనే ప్లైంటు దాఖలుచేయఁబడినట్లు సవరింపవలసినదని మఱియొక పిటీషను పెట్టెను-1911 వ సం॥ అగస్టు 24 వ తేది యుత్తరువులోని కారణములనుబట్టి యాప్లైంటు సవరింపఁబడియె-నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగా రేర్పాటుచేసిన మొదటిసారాంశము మార్పునుబొందింపఁబడియె-విచారణకున్న సారాంశములు.

ఉ॥ ఇంతటిభేదముండినను సంచుకయేనది యెత్తుకొక్క యు
త్యంతము వారివాదముల నాత్మను నమ్ముట యెట్టిక్రమమో
నుంత వివేకమున్న మనుజుల్ గుఱుతింపక పోవ, రీతికే
యింతయబద్ధమున్న నిక నెంతగనుండెడి న్యాయ్యమంతటన్॥ 6

---

(1) ఈదావాగుళ్ళలో వాదికులమువారుమాత్రమే ప్రతిష్ఠచేయు నధికారము కలిగియున్నారా ?

(2) ప్రతివాదులు 1906వ సంవత్సరములోఁ బ్రతిష్ఠచేయుటమూలమున నపవిత్రకార్యముచేసినారా ?

(3) వాది తానుగోరిన యుత్తరువునకును నష్టమునకును నర్హుఁడేనా ?

(4) వాదిపక్షమున 14 మందియుఁ బ్రతివాదులపక్షమున 17 మందియు విచారింపఁబడిరి. విచారింపఁబడినయంశముల రుజువుచేయుటకై సంస్కృతగ్రంథములు ప్రమాణములుగా నీయఁబడినవి. అవి క్రిందఁ జెప్పఁబడును. ఈదావా తీర్మానము కాకముందే మొదటిప్రతివాది కాలధర్మము నొందెను. వాది తక్కినప్రతివాదులమీఁదమాత్రము చర్యజరిపినాఁడు.

(6) మొదటిసారాంశము—ఈసారాంశములోని ముఖ్యాంశములమాత్రమే చెప్పిన బాగుగా నుండెడిని. ప్రతివాదులు విగ్రహములఁ దాఁకినందువల్ల నపవిత్రములై బ్రాహ్మణులకుఁ బూజానర్హములైనవని తిరిగి పవిత్రములఁజేయుటకుఁగాను వాది యొక్కఁడే సొంతవహదాతో నీదావా నడపినాఁడు. తాను విగ్రహములఁ బరిశుద్ధములఁగాను బూజార్హములఁగాను జేయు నధికారముగల హైందవసంఘములో నొకఁడైనందువలన నిపుడు తననిమిత్తమును దక్కిన బ్రాహ్మణవైశ్యాదులనిమిత్తమును జాల ధనమువ్యయపడిచేయు ప్రతిష్ఠ వ్యర్థమగును గావునఁ బ్రతివాదులు విగ్రహముల ముట్టుకొనుటచే నంటుపడిచినట్లు నిర్ధారణచేయవలసినదనియు నందువలననే పునఃప్రతిష్ఠకుఁ గావలసినద్రవ్యము వారివలన నిప్పింపవలసినదనియు వారు మరల గుళ్ళలో సంబంధము కలుగఁజేసికొనకుండులాగున నాజ్ఞాపింపవలసినదనియు వాది చెప్పెను. ఆయన బ్రాహ్మణుఁడననియు బ్రాహ్మణులకుమాత్రమే ప్రతిష్ఠాధికారము కలదనియు సంకీర్ణసంకరులైనప్రతివాదులకు మతగ్రంథములుచెప్పెడిప్రకారము గుళ్ళలోఁ బ్రతిష్ఠచేయుటకధికారము లేదనియు వారు తాఁకినమాత్రాన మైలసోఁకునని యు నక్రమముగాను నశాస్త్రీయముగాను వారు ప్రతిష్ఠచేయుటవలన

ప్రస్తుతపువిగ్రహము లపూజ్యములైనవనియుఁ బునఃప్రతిష్ఠకు వ్యయములనిప్పించుచుఁ దాను బూజచేయునట్లు చేయవలసినదనియుఁ బ్రతివాదు లందులో సంబంధము కలుగఁజేసికొనకుండ నాజ్ఞాపింపవలసినదనియుఁ జెప్పుకొనును.

(7) ప్రతివాదులు ప్రస్తుతపు విగ్రహములఁ బ్రతిష్ఠించినామని యొప్పుకొనుచు హైందవులందఱికిని బూజ్యములగుటకై విగ్రహములఁ బ్రతిష్ఠించు నధికారము తమకున్నదనియు సంకీర్ణసంకరులము కామనియు నందువలన మైలసోఁకదనికిఁ బునఃప్రతిష్ఠయనవసరమనియు వాదించుచున్నారు.

(8) వాదిచెప్పెడిరీతిని బ్రతివాదులు ప్రతిష్ఠాధికారములేనికులమువారై వారు తాఁకినమాత్రమున దేవతాశిల లపవిత్రములయ్యెడివో నీగుళ్లలోనిశిల లపూజ్యములైనవనియాయన యాక్షేపించుట యుక్తమే. అప్పు డెవరికర్చునకైననేమి తిరిగిప్రతిష్ఠ చేయఁదలచినచోఁ బ్రతివాదులు మరల నాదేవతాశిలల నపవిత్రములఁజేయకుండులాగున నాజ్ఞను బొందుట కర్హుఁడు. ఈసారాంశములో మనమువిచారింపవలసినది ప్రస్తుతపువిగ్రహములు పూజానర్హములైనవా యను నంశము.

(9) ఈసారాంశముక్రింద నాలోచింపవలసిన యంశములు

(ఎ) గ్రామదేవతలైన పోలేరమ్మ పాతపాటమ్మలు హైందవులందఱికిని బూజ్యములగురీతిని స్థాపించు నధికారముగలవా రేకులమువారు?

(బి) ఆకులమునకు హైందవులందఱును సామాన్యముగా వ్యవహరించుకొను పేరు చాలునా? లేక ప్రతిష్ఠచేయుటకుఁగా వాకులమువారి కితరగుణము లేమైన నుండవలయునా?

(సి) ప్రతివాదు లట్టికులమునకుఁ జేరియుండలేదా? వారియందుఁ బ్రతిష్ఠచేయుటకుఁదగినగుణములు లేవా?

హైందవులకుఁ బ్రమాణములైనసంస్కృతగ్రంథములఁజూచియీప్రశ్నలకుజవాబుచెప్పవలసియుండును. పార్టీలు తెచ్చినగ్రంథములు లోకాచారమునకును యుక్తిశాస్త్రమునకును విరుద్ధములుగానున్నప్పటికి హైందవసిద్ధాంతమునకు విరుద్ధముగానుండనంతవఱకు నేను వాని ననుసరించితీరవలయును. ఆగ్రంథములకుఁ బరస్పరవిరోధముకలిగినప్పుడుమాత్రము మతసంబంధమని వారివారి నమ్మకములకే విడిచిపెట్టవలసినప్పటికిఁ గేవలహేతువాదములకే సంబంధపెట్టుటకంటె నాయున్న యుత్కృష్టజ్ఞానముతో రెంటిలో నేదిసమంజసమో దానినే తీసికొనవలసియుండును. పాశ్చాత్యులత్రోవను యుక్తిశాస్త్రి

* తే॥ బ్రాహ్మణుఁడని పేర్కొనంబడెడిపదము
యాజనమె వృత్తిగాఁగల యార్యజనులఁ
దెలియఁజేయు నటంచని తెలియ కెవ్వ
రొప్పికొనిరో రికార్థమం దుండదెచట॥ 7

కం॥ జీవికయగు బ్రాహ్మణునకు। భావింపక యాజనంబు, పదమునకర్థం
బావిధమునఁజెప్పఁజన। రేవారు నొకింత జ్ఞానమే యుండినచోన్॥ 8

నుగుణ్యము గా న్యాయమును బరిశీలింపవలసిన హిందూదేశములోని న్యాయసభలకుఁ శాస్త్రీలు వచ్చినప్పుడు వారి సమ్మకముల ప్రకారము పోవుటకు వీలులేదు మతవిషయములోఁ దర్కముపయోగించుటకు వీలులేదని యొకస్త్రీడకు చెప్పినట్లు నాకు జ్ఞాపకమున్నదికాని యైనను న్యాయకర్తకు యుక్తియుక్త మగునా కాదా యని విచారించుట ముఖ్యగుణము గనుక నాగుణమును నేను నిల్పుకొందును.

(10) మతగ్రంథములను వానివాని తారతమ్యానుసారము తరగతులుగా నేర్పఱచుట యవసరము. 1 శ్రుతులు. 2 స్మృతులు. 3 పురాణములు. 4 ఇతిహాసములు. వీనిలోఁ బరస్పరభేదము కలిగినప్పుడు క్రిందితరగతి పైతరగతికి లోఁబడియుండవలె.

(11) మతసంబంధములైన పనులు బ్రాహ్మణులు చేయవలెననియు నవిషట్కర్మలనియు నవి యాచరించుటకు బ్రాహ్మణులమట్టుకే యధికారముకలదనియు వాది చెప్పుచున్నాఁడు. ఆయాఱుకర్మలలో నొకటి యాజనము. యాజనమనఁగా విగ్రహముల స్థాపన చేసి మనుష్యులయొక్క ప్రార్థనలకుఁ బ్రతీకారము చేయుటకై ప్రాణము పోయుటయై యున్న యది. ఈప్రతిష్ఠ యెవరు చేయవలసినదియు నేవిధముగాఁ జేయవలసినదియు నాగమములలోఁ బూర్తిగాఁ జెప్పఁబడియున్నదని ప్రతివాదులు చెప్పుచున్నారు. అదికూడ యాజనములోనిభాగమే యైయున్నది. యాజనాధికారముగలవారు ప్రతిష్ఠాధికారముకూడఁ గలవారైయున్నారు. ఏయాగమములు ప్రస్తుతోపయోగములో వేనిఁ బ్రమాణములుగాఁ దీసికొనవలయునో యందువిషయమై వాదిప్రతివాదులు భిన్నాభిప్రాయులై యున్నవారు. ప్రస్తుతము విచారింపవలసినవిషయము యాజనకర్మ మేకులము వారు చేయవలెననునది.

* (12) బ్రాహ్మణశబ్దము యాజనమేవృత్తిగాఁగలవారిని దెలియఁజేయునని వాదులొప్పుకొనుచున్నవారు. బ్రాహ్మణశబ్ద మెవరియందు సార్థకమగునో యది తేల్చుటమాత్రము కష్టము. మను ధర్మశాస్త్రములో బ్రాహ్మణేతరుల కెవరికిని

§ తే॥ బ్రహ్మకులమునందుఁ బ్రభవమందిన వాఁడు
బ్రహ్మమందు నిష్ఠఁబరగు వాఁడు
బ్రాహ్మణుండనంగఁబడు ననుచు నమరంపు
వ్యాఖ్య తెలియఁజేయు నరయుఁడందు॥ 9

తే॥ చాల దిదికూడ బ్రాహ్మణశబ్దమునకు
బాగుగా నర్థముం దెల్పఁ బ్రాజ్ఞులార!
కాంచుఁడొక మాఱు మరల నిగ్రంథమందె
మీఱు బ్రాహ్మణశబ్దవిచార మీదు॥ 10

యాజనకర్మాధికారము లేదని చెప్పఁబడియున్నది. వాది తాను బ్రాహ్మణుఁడననియుఁ బ్రతివాదులు కారనియుఁ జెప్పుచున్నాఁడు. ప్రతిష్ఠాధికారముకలవారని ధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణు లెవరని చెప్పవలె?

(13) బ్రాహ్మణశబ్దము తనకులమువారికే వర్తించుననియుఁ దానును దనకులము వారు మాత్రమే బ్రాహ్మణులనియు మనుధర్మశాస్త్రమందుఁ జెప్పబడిన బ్రాహ్మణులు తమరేయనియుఁ గాకపోయినచోఁ దముపూర్వులు బ్రహ్మణశబ్దముచే వ్యవహరింపఁబడరనియుఁ బ్రతివాదులు బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడక మఱియొకరీతి వ్యవహరింపఁబడుచున్నందున వారిని బ్రాహ్మణులఁగా నెంచుటకు వీలులేదనియు వాది చెప్పెడిని. మనుష్యుఁడు తాను వ్యవహరింపఁబడుదానినిబట్టి గాక తన నిజస్థితినిబట్టి విచారింపఁబడవలసియుండును గావున వాది సామాన్యముగా బ్రాహ్మఁణుడుగా వ్యవహరింపఁబడినను వాస్తవమునకుఁ గాఁడని చెప్పుచుఁ బీటరనిపిలువఁబడువాఁడు మొదట జానయినను దాఁ జెప్పుకొను దానినిబట్టి లోకము పీటరని పిలువకతప్పదని దృష్టాంతప్రదర్శనపురస్సరంబుగఁ బ్రతివాదులు వాదించుచున్నవారు. ఈవివాదముయొక్క పర్యవసానమిట్లు నామాటలతోఁ జెప్పనయ్యెను.

(14) వివాదపర్యవసాన మేమిటన? మనుస్మృతిలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణుఁడు బ్రాహ్మణకులములో జాతమాత్రుఁడేనా లేక బ్రాహ్మణుడు చేయవలసినకర్మల కుండవలసిన గుణములు కలిగియున్నవాఁడా యనునది. వాదిప్రతివాదు లుభయు

---

§ గురుబాలప్రబోధిక ద్వితీయకాండము బ్రహ్మవర్గము
బ్రహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్త్వాత్ బ్రాహ్మణః బ్రహ్మమందునిష్ఠగలవాడు
బ్రహ్మణః కులే భవత్వాద్వా బ్రాహ్మణః బ్రహ్మకులమందుఁ బుట్టినవాఁడు.

* కం॥ తత్తత్కృతికరణార్హులు। తత్తద్గుణములు గలట్టి ధన్యులె కానీ
రిత్తగు బ్రహ్మణలాదిక। మిత్తఱిఁగలవారు కాక యెన్నఁగననుచున్॥

కం॥ దృష్టాంతపూర్వకంబుగ। స్పష్టంబుగ వ్రాయఁబడిన జడ్జిమెంటును గ
గ్గష్టమనక పఠియించిన। దుష్టులుగాకుండ రెవరుఁ దోడ్తో మనలోన్॥

కం॥ గుణములె ప్రధానమై త
ద్గుణయుక్తులె కొన్ని క్రియలకుం జాలెడి చో
గుణగణమును నటులె క్రియా
గణము నె సృష్టింపవలయుఁ గద ప్రథమమునన్ 13

ఆ॥ అట్లు కాక బ్రాహ్మణాదివర్ణంబుల
నెందు కేరుపఱిచె నీశ్వరుండు
వేరుపడినకులము లేమి ప్రయోజన
మాచరించినట్టు లరసిచూడ॥ 14

లను మనుష్యులని యెంచఁబడుటకు సమానాధికారము గలిగి యున్న వారు. ఒక పనిచేయుటకు వానికిఁ బ్రత్యేక మధికారముండి ప్రతివాదులకు లేక పోవుట యనునది యా పనిచేయుటకుఁదగిన యోగ్యత వానియం దుండియుండుటవలననై యుండవలె. మనుష్యుని సత్తననుసరించి విధులేర్పడినవి కాని విధులు ముందేర్పడి యందునిమిత్తమై యా మనుష్యుఁడు సృష్టింపఁబడలేదు-భగవంతుఁడు సృష్ట్యాదిని విధుల ముందేర్పఱిచి యందునిమిత్తమైన మనుష్యులఁ దరువాత నేర్పఱిచినాఁడన్నను నట్లు చేయుటయందుఁ దనకుఁగల యుద్దేశమునను సరించియే చేసియుండవలె. * అట్లేర్పడినమనుష్యు లా యుద్దేశిత మైన పనుల కవసరమగు యోగ్యతలు గలిగియుండవలెను-స్థూలాకార మందఱికి నొకవిధము గానే యుండును గావున నీగుణములు మానసికములును నీతికిని మతమునకును సంబంధించినవిగాఁగా నుండవలయును-పూజార్హములగు విగ్రహాదులకు సంబంధించి యుండవలసిన మతవిషయములో మనస్సును నాత్మనే చూడవలయును గాని చర్మచక్షుర్గోచరమగు స్థూలాకరమును జూడఁగూడదు- ఈ హేతువులనుబట్టి బ్రాహ్మణశబ్దము గుణవద్వాచకమగుఁగాని జాతివాచకము కానేరదు- బ్రాహ్మణత్వ వ్యవహార మాత్రము బ్రాహ్మణశబ్దము సార్థకము కాదు- ఈప్రకారము మతసంబంధ కార్యముల నెరవేర్చుట కుండవలసినగుణములును మతవిషయమగు నధికారమును నొకప్రత్యే

యమే యేర్పఱిచినయెడల నట్టియోగ్యతలు గలిగియున్న మనుష్యులను బ్రాహ్మణులని పిలిచినట్లుగానే విశ్వబ్రాహ్మణులని పిలిచినను బిలువవచ్చును, కంసాలులని పిలిచినను బిలువవచ్చును. గులాబిపువ్వు నే పేరు చే వాడినను వాడవచ్చును గాని యది యట్టి సువాసనమాత్రమే కలిగియుండవలె.

(15) వాదిపక్షమునఁ బ్రథమసాక్షిగా విచారింపఁబడిన పండితుఁడు (మల్లాది రామకృష్ణసోమయాజులు గారు) షట్కర్మలు చేయువారే బ్రాహ్మణులని చెప్పును గాని యవి యెవరు చేసినను వారు బ్రాహ్మణులగుదురని మాత్ర మొప్పుకొనఁడు. ఆయన బ్రాహ్మణశబ్దమున కర్థము లోకులచేత బ్రాహ్మణుఁడని యెంచఁబడుచు నట్లు పిలువఁబడువాఁడన్ని చెప్పుచున్నవాఁడు. కర్మ లేవియుఁ జేయక పోయినప్పటికి బ్రాహ్మణసంతతివాఁడైనచో నతఁడుగూడ బ్రాహ్మణుఁడే యనియుఁ జెప్పెడిని. ఈయర్థము ప్రకృతము మేము బ్రాహ్మణులమని గంతులు వేయువారి కుపకరింపవలెనను నుద్దేశముతోఁ జెప్పఁబడినదికాని సరియైనదికాదు. వాస్తవార్థప్రకారముండవలసిన విధ్యుక్తములకు లోపము దెచ్చుచున్న యది. వాస్తవార్థము విచారించిన నందులకు నిరంతరశేషములును సంపూర్ణములును నగు కొన్ని గుణము లవసరమై యున్నవి. అవి యొకమనుజునియొక్కగాని యొకసంఘముయొక్కగాని యభిప్రాయమునో లేక స్వేచ్ఛనో యనుసరించినవిమాత్రము కావు. ఒకవల యాకారమును వారివారిపనుల నిమిత్త మెంతమంది చతురపుబొమ్మ యని చెప్పినను నట్లు కానేరదు. బ్రాహ్మణశబ్దముయొక్క నిజమైనయర్థము పోయి ప్రకృత మొకసంఘము వారిని తెలియఁజేయుట కుపయోగింపఁబడుచుండవచ్చును. కాని జనసంఘముయొక్క పరమార్థసాధనమున కొక విగ్రహాకృతితోఁ జేయఁబడిన యచేతనపు రాతిలోపలికి దేవత నావాహనించి ప్రాణప్రతిష్ఠ చేయుటకుఁ దగినయధికారమును యోగ్యతయుఁ గలమనుష్యుల నిర్ధారణచేయుటవిషయమైన శ్రమమును దగ్గించుటకు సహాయకారి కాదు.

(16) బ్రాహ్మణులు సృష్టికర్తయొక్క నోటినుండియు నితరు లితరావయవముల నుండియుఁ బుట్టినారని చెప్పు హైందవపురాణములలోకి దిగుట నాకవసరముగఁ దోచుచున్నది. వాదితరపు 2వసాక్షి (శిష్టా సీతారామశాస్త్రి) కృతయుగములో స్త్రీలు లేరని యు మనుష్యులందఱు నొక్కటే జాతివారనియుఁ దెల్లని దేహములు గలవారనియుఁ గొన్ని గ్రంథములలో నుండినట్లు చెప్పుచున్నాఁడు.

* తే॥ సత్యశీలాదిగుణముల చయముతోనె
బ్రాహ్మణత్వంబు సాధింపఁ బాటుపడెడి
తెరువరికి లభించెఁబో భారతమున
నుండు నజగరోపాఖ్యాన మొండు దుదకు॥ 15

చ॥ అజగరరూపుఁడైన నహుషాఖ్యునిఁగూర్చి ధర్మజుండు మున్

ఆయన చెప్పినట్లు త్రేతాయుగములోనే జాతులేర్పడిన స్పష్ట్యాదినవి యాచారం ఖండింపఁబడియుండవు. కృతయుగములోఁ గర్మలతో నవసరములేక ప్రతిమనుష్యుఁడును దేవుని భక్తిశ్రద్ధలతోఁ బూజసేయుట సామాన్యధర్మమై యట్లు ప్రతివానిచేతను జేయఁబడుచున్న యెడల నట్టిసంఘము మరల హీనజాతులలోకి వచ్చుటకుఁ గారణము లేదు. అసలు ఘనత యాత్మనుబట్టి యుండుననియు నెవఁడు ప్రార్థనవల్ల నోరు చెవులు లేని రాయిని ప్రాణముగలదానినిగాఁ జేసి మనుష్యులకు వరములిచ్చులాగొనరించునో వాఁడు మాంసము నెముకలతో నిర్మింపఁబడిన తనతండ్రికన్న నేదియో విశేషము కలిగి యుండవలెననియు జనులు వాదుకొందురు. వాదిపక్షపు 3వ సాక్షి (చెళ్లపిళ్ల వెంకట శాస్త్రిగారు) అందఱును మొదట శూద్రులై క్రమముగా వైశ్యులుగను క్షత్రియులుగను బ్రాహ్మణులుగను మాఱిరని కొన్నిగ్రంథములలోనుండినట్లు చెప్పెడిని. వాది తనపండితసాక్ష్యమునకుఁ దా బద్ధుఁడై యుండవలయును. శూద్రకులమునుండి బ్రాహ్మణకులమునకుఁ బ్రమోషనగుట కాధ్యాత్మికమార్గమున నడచుకొనుచు నంతటితోనే తృప్తిచెందక యుండవలయును.

* మహాభారతము వనపర్వములో సత్యము దానము క్షమ శీలము తపస్సు దయ మొదలగు గుణము లెవనికిఁ గలిగియుండునో వాఁడు బ్రాహ్మణుఁడని చెప్పఁబడియున్నది. "ఈగుణములు శూద్రునియం దుండవా" యని యజగరుఁడు ధర్మరాజు నడుగఁగా "నటువంటిశూద్రుఁడు శూద్రుఁడు గాక బ్రాహ్మణుఁడే" యగుననియు "నాగుణములులేనివాఁడు శూద్రుఁ" డనియు నాయన యుత్తరముచెప్పెను. "కులముతో నవసరమే లేదనియు గుణమే కావలసినదనియుఁ దెలివిగలవారు చెప్పుదు" రని ధర్మరాజు వాక్రుచ్చియున్నవాఁడు.

"నిజమును శాంతి మున్నగు ననింద్యగుణంబులుగల్గువాఁడెయ
గ్రజుఁ"డని చెప్పియుండెననికా మనమున్నిభుగాఁగ భారతం
బుఁ జదివి తాఁ గ్రహించినది బుద్ధిసుసూక్ష్మత వెల్లడింపుచున్॥ 16

తే॥ "సుగుణసంపత్తిగలిగిన శూద్రజనుఁడు
బ్రాహ్మణసమానుఁడంచునున్ బ్రాహ్మణుండు
సుగుణసంపద లేకున్న శూద్రసముఁ" డ
టంచు నేకాని తద్భావ మన్యమగునె॥ 17

క॥ సత్యాదికసద్గుణముల। నిత్యానుష్ఠానబుద్ధి నెగడఁగఁ బ్రజకున్
సత్యరతుఁడైన ధర్మజుఁ డత్యుక్తిగఁ దావచించెనటు నహుషునితోన్

క॥ దేనికి శ్రైష్ఠ్యంబీయఁగ। మానసమున నెంత్రో బుధులు మఱి మతిదానిన్
బూనినుతియింత్రు కానీ। దానియవశ్యాచరణమెతన్మతముచటన్॥ 19

(1) క॥ సవనమున వపాహోమం। బవశ్యకరణీయమనుటకై "యాదివిజ
ప్రవరుండు గుండెఁజీల్చి। యవితథమున గ్రవేల్చె" ననదె యామ్నాయంబున్

( ) తే॥ "ఎవఁడు పుండరీకాక్షుఁ దానెద స్మరించు
వాఁడు బహిరంతరంబుల వరలుశుచిత"
ననుచు స్మృతివాక్యముండినయంతమాత్ర
నితరశౌచంబు మానెనే యిలజనంబు॥ 21

తే॥ పుండరీకాక్షు జను లెదం బూజసేయ
నచట నెటుచెప్పిరో మును లతిశయోక్తి
సత్యశీలాదివృత్తంబు జనులుపూన
ధర్మజుం డట్లు లత్యుక్తి తావచించె॥ 22

ఉ॥ అంతియెకాని శూద్రజనుఁడా సుగుణంబులు గల్గినంతనే

---

(1) వేదాంతపరిభాష, ఆగమపరిచ్ఛేదము, యోగ్యతానిరూపణము
శ్రు॥ "సప్రజాపతి రాత్మనోవపా ముదఖిదత్" యిత్యాదావపి తాత్పర్యవిషయీభూత తూబర (శృంగహీన) పశుప్రాశస్త్యాబాధో యోగ్యతా.

(2) స్మృతి॥ శ్లో॥ అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా
యస్స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః

వింతగ బ్రాహ్మణుండగుచు వెలిగెడినంచనికాని బ్రాహ్మణుం
డంతటిలోనె శూద్రజనుఁ డయ్యెడునంచనికాని తేలదా
యంతకసూనుభావ మటుపైఁగలశ్లోకము లంబ బఠించినర్ 23

(1) గా నిసిభుగార్గ్హించినటు మాక్ నహుషుండు గ్రహించి శంకతోఁ
చిన మది ధర్మజుఁగుఱిచి చేసెను ప్రశ్నము "ధర్మరాజ! నీ
వనినవిధాన బ్రాహ్మణతయన్నది వృత్తమునుండియే లభిం
చిన వృథగా గ జాతుల సృజించినదెందుల కింక" నాపుడుర్ 24

కం॥ అతిసూక్ష్మశాస్త్రవిషయ ప్రతిపాదనపూర్వకము గఁబాండుతనూజరా
ట్సుతుఁడువచించెను మద్భాషితముల కెమహాపయుక్తి సేసెడిరీతిర్ 25

(2) "సకలజాతులపురుషుల సంగమమున । సకలజాతుల స్త్రీలును
సంతుగనుడు । వర్ణసంకర మైపోయె వసుధ గాన
జాతి దుర్జ్ఞేయమని యార్య! నాతలంపు 26

(3) మహిని వాగాదికము లట్లు మైథునమును సర్వసాధారణంబయి పర్వి
యుండ నెపుడుఁగామాంధమైయుండు నీజనంబు సులభసాధ్యంపుఁ
బని కేలచారకయుండు 27

(4) ఇచట "యేయజామహే" యను శ్రుతివాక్య
మగుఁ దగు ప్రమాణ మహికులేంద్ర!

---

(1) మహాభారతము

అరణ్యపర్వాంతర్గ తాజగరపర్వము – ఆశీత్యధికశతతమాధ్యాయము

సర్పఉవాచ – శ్లో॥ యదితే వృత్తతో రాజన్! బ్రాహ్మణః ప్రసమీక్షితః వృథా జాతి స్తదాయుష్మన్! కృతిర్యావ న్నవిద్యతే॥

(2) యుధిష్ఠిరఉవాచ – శ్లో॥ జాతిరత్ర మహాసర్ప! మనుష్యత్వే మహామతే! సంకరా త్సర్వవర్ణానాం దుష్పరీక్ష్యేతి మేమతిః॥ సర్వే సర్వా స్వపత్యాని జనయంతి సదా నరాః॥

(3) శ్లో॥ వాఙ్మైథున మథో జన్మ మరణంచ సమం నృణాం॥ వ్యాఖ్య – వాగాదీనామివ మైథునస్యాపి సాధారణ్యాత్ జాతి ర్దుర్జ్ఞేయా – తథాచ శ్రుతిః "నచైతద్విద్మో బ్రాహ్మణాస్స్మో వయ మబ్రాహ్మణావా" ఇతి బ్రాహ్మణ్యే సంశయ ముపన్యస్యతి.

(4) శ్లో॥ ఇద మార్షం ప్రమాణంచ యేయజామహ ఇత్యపి॥ వ్యా॥ నను జాత్యనిశ్చయే

సవనములను హోతృజనముచే నయ్యాది
యుచ్చరింపఁబడుచు నుండు నెపుడు॥ 28

క॥ ఏమేము బ్రాహ్మణులమైనా మో లేకన్యులమయినా మొయరయుచో
నామే మియజించుచున్నా "మనుచుఁదదర్థమగును నాగకులేంద్రా

క॥ యజమానులయిన జనములు
నిజజననం బెవరివలన నెగడినయదియుర్
నిజమెఱుఁగక యీమంత్రం
బుఁ జదివి హోమము సేయఁబూనుదు రచటర్॥ 30

(1) ఆ॥ కాన బ్రాహ్మ్యగతమునకు ము శీలంబ యూఁ
దత్త్వదర్శిజనుల తలఁపువలన
మనువుమాత్ర మన్యమును వచియించె నీ
వి యయమందు వినుము విషధరేంద్ర!॥ 31

(2) ఆ॥ "జననమందుఁ బొడము సకలవిఘ్నంబులో
దోసఁగులెల్ల నవలఁ దొలఁగిపోవ
జాతకర్మ మనుచు సరవి నాభిచ్ఛేద
మునకుఁ బూర్వ మొకటి యొనరుపనగు॥ 32

(3) క॥ సావిత్రీనామకయా
దేవతనే తల్లిగాఁగఁ దెలియఁగఁదగు న
ష్టావిధముగ నాచార్యుగ
భావనచేసికొనవలయుఁ బదపడి తండ్రిన్ 33

కథం బ్రాహ్మణోహ మిత్యా ద్యభిమానపురస్సరం యాగాదౌ ప్రవర్తతే త్యాశం క్యాహ, ఇదమార్ష మితి॥ అత్ర "యేయజామహ" ఇత్యనేనచ "యే వయం స్మో బ్రాహ్మణాః అన్యేవా తే వయం యజామహ" ఇతి బ్రాహ్మణ్యే అనవధారణం దర్శితం మంత్రలింగమపి "యఏవాస్మి ససన్ యజ" ఇతి......

(1) శ్లో॥ తస్మా చ్ఛీలం ప్రధానేష్టం విదు ర్యే తత్త్వదర్శినః॥

(2) శ్లో॥ ప్రాఙ్నాభివర్ధనా త్పుంసో జాతకర్మ విధీయతే॥ వ్యా॥ కర్తైవ బ్రాహ్మణ్యహేతు రిత్యాహ ప్రాగితి॥ నాభివర్ధనాత్ నాళచ్ఛేదనాత్॥

((3 శ్లో॥ తదాస్యమాతా సావిత్రీ పితా త్వాచార్యఉచ్యతే॥

(1) క॥ ఉపనయనం బగుదాఁకను
విప్రులన్ శూద్రసముఁడగుచు వెలయును ద్విజుఁ, డా
యుపనయనం బగుమీఁదనె
జపతపములుఁ మొదలుగాఁగఁ జలుపఁగఁ దగెడిన్ ” ॥ 34

క॥ అని ఈగతిస్వాయంభువ। మనువాక్యా ద్యోక్తకర్మమార్గమె బ్రాహ్మం
బునకు నిదానంబనుచును జనులమనస్సంశయంబుసమయిం చెలఁగిన్ ॥

తే॥ ఎపుడు వేదోక్తకర్మవిహీనులగుచు బ్రాహ్మణక్షత్రవిట్కులప్రభవులుం
దో యపుడుశూద్రసమానులై యలరఁగల రతత్స్వధర్మపరిత్యాదక్షులెల్ల

(4) తే॥ వేదనోదితమైనట్టి వృత్తమెల్ల
నెచట లోపించి స్వేచ్ఛమై నేగఁబడునో
అచట బలమైన సాంకర్యమమరియుండె
ననుచు నూహింపగందగు నహీకులేంద్ర! ॥

(5) ఉ॥ కాన త్రయీరహస్యము సుఖంబుగఁ దెల్పఁగ నేరుపడ్డ యా
మానవధర్మశాస్త్రమున మంచిగమించ వచించురీతిగన్
దానదయానృశంస్యజప తథ్యపురోగమమైనయట్టిదై
యేను మొదల్ వచించినది యింతకు సంస్కృతవృత్తమయ్యెడున్।

---

(1) శ్లో॥ తావ చ్ఛూద్రసమో హ్యేష యావద్వేదేన జాయతే

(2) శ్లో॥ తస్మి న్నేవం మతిద్వైధే మను స్స్వాయంభు వో౽బ్రవీత్॥ వ్యా॥ ద్వైధే జాతే సంశయేసతి

(3) శ్లో॥ కృతకృత్యాః పున ర్వర్ణా యది వృత్తం నవిద్యతే॥ వ్యా॥ వృత్తం వైదికసంస్కారో యది నవిద్యతే తర్హి సర్వాః ప్రజాః కృతకృత్యాః శూద్రతుల్యాః తథా చస్మృతిః- “నశూద్రే పాతకం కించి న్నచ సంస్కారమర్హ” తీతి తేషాం సంస్కారానర్హత్వ నిష్పాపత్వాభిధానా త్కృతకృత్యత్వం దర్శయతి తద్వత్ త్రైవర్ణికా అపి స్యురిత్యర్థః॥

(4) శ్లో॥ సంకర స్తత్ర నాగేంద్ర! బలవాన్ ప్రసమీక్షితః॥ వ్యా॥ అత్ర వృత్తాభావే॥

[5] శ్లో॥ యత్రేదానీం మహాసర్ప! సంస్కృతంవృత్త మిష్యతే । తం బ్రాహ్మణ మహం పూర్వముక్తవాన్ భుజగోత్తమ !

ఆ॥ జాతకర్మముఖ్య సంస్కారములచేత
నెవఁడు శుద్ధుఁడగుచు నెసఁగియుండు
వాని సత్య శీల దానాది వృత్తంబె
సంస్కృతం బటండ్రు క్షమను బుధులు॥ 39

అ॥ అట్లుజాతకర్మమాదిసంస్కారము।ల్సత్యశీలములునుసరిగఁగల్గి
యుండినట్టివాఁడెయుత్తమబ్రాహ్మణుం। డిదియయార్య! నాదుహృద్గతంబు॥

క॥ ఆసంస్కారము లెల్లన్। జేసికొనన్ శూద్రునకును జెల్లదయెపుడున్
ఆసంస్కారవిహీనున। కేసుగుణంబు లున్నఁగాఁడయిలవిప్రుఁడుగన్,,

చ॥ అనివచియించెఁ బాండుసుతుఁ, డంతటియర్థము గల్గియున్నవౌ
ఘనతరభారతోక్తులకుఁ గానివి పోనివి యేవొ వ్రాసి యా
మునిసిభుగారు బ్రాహ్మణులమొత్తము చిత్తము నొవ్వఁజేసినా
రనవసరంపుచాత్రితయని యావల జెడ్జి రిమార్కు చేయఁగన్॥ 42

సీ॥ ప్రతివాదిపండితు పటిమపరీక్షింతమా
వ్యర్థమౌ సాక్ష్యంపుఁ బ్రతివచనమున
తన్న్యాయవాదుల దర్శిమగన్గొందమా
స్వర్ణకృద్బ్రాహ్మణ్య సాధనమున
మధ్యవర్తిమనీషి మహిమయోజింతమా
స్వప్రియపాండితీ స్థాపనమున
స్వీయమౌ విద్యావిశేషంబు నెంతమా
వర్ణసాంకర్యంపు వాదనమున
ఇట్టిసాధనసంపత్తి పెట్టుకొనియె
అమ్మహాభారతీయ రహస్యములను
ప్రకటనముసేసి ప్రస్తుత బ్రాహ్మణులను
దిగువఁద్రోచిన మున్సిభుం బొగడవలదె॥ 43

కం॥ ప్రాశస్త్యద్యోతనమున।కై శాస్త్రము లర్థవాద మనుస్మృతిసేయన్
లేశంపుజ్ఞానమునను బ్రవేశించిరి బ్రాహ్మమతులు పెడవాదములన్॥

ఆ॥ అగ్నిహోత్రతత్పరాయణుఁడు బ్రాహ్మణుండు
నటంచు గాల్చుఁగాక యగ్ని లాగ
అగ్నిహోత్ర తత్పరానుకు-ముద్దాండ్రు
యగ్నిహోత్రిమాద్రోయవనిజనులు॥ 45

క॥ రాజపురోహితుఁడౌ జను। రాజగనే చెప్పికొందు రిభసముఁ బ్రజ
లాజనమానుండౌనో। రాజౌయగునో నిజమెఱుఁగ రాదాఁకామనకున్॥

కం॥ ఆవిధసత్యాదికసం। భావితుఁడౌశూద్రజనుఁడు బ్రాహ్మణసముఁడై
తా వెలయఁజాలుఁగానీ। కేవలబ్రాహ్మణుఁడుగాఁడు క్షితి నెన్నటికిన్॥ 47

ఆ॥ ఆప్రకారముగనె యవి లేని బ్రాహ్మణుం
డగును శూద్రతులితుఁ డంతెకాని
బ్రాహ్మణుం డనంగఁబడక కేవలశూద్రుఁ
డనఁగఁబడఁడు నిశ్చయంబుగాను॥ 48

సీ॥ ఋతుమతీసతిపెండ్లి శ్రుతిచోదితంబంచుఁ
గోర్కె మైఁ దాఁ జేసికొన్న నాఁడు
విధవా వివాహంబు విధిబోధితంబంచు
నన్నాతిఁ గవగూడి యున్న నాఁడు
జాతిభేదములుంట నీతిగాదని యెల్ల
తెగలవారిం గూడి తిన్న నాఁడు
ఉదధియానము సేసి హూణసంఘముతోడ
నుచితంపుగోష్ఠితో నున్న నాఁడు
మఱియు నిటువంటి వేయైన దురితములకు
సాహసంబు నథిష్ఠించి చన్న నాఁడు
వీనికృత్యంబు లెల్లరున్ విన్న నాఁడు
కాఁడు బ్రాహ్మణుఁ, డందాఁక కాకపోఁడు॥ 49

కం॥ ఇత్యాద్యత్యంతైనః। కృత్యంబులు భూమిసురుని గ్రిందికిలాగున్
నిత్యానుష్ఠితసుతపః। సత్యాదులు పైకిలాగఁ జాలవు శూద్రున్॥ 50

తే॥ చెట్టుకొనగొమ్మనుండినయట్టి పండు క్రిందికిం బడు నేదేని క్రిందువలన
క్రిందనుండినపండు నేచందమునను
మీఁదికిం జేర్ప నెవరికిం గాదు తరము॥ 51

ఆ॥ పండు పగులవలయుఁ బండులోపలి విత్తు
వలన మఱొకచెట్టు మొలవవలయు
పెద్దపెరుఁగవలయుఁ బెరిఁగి కాయవలయుఁ
గాసి యచట నుండఁ గాంచవలయు॥ 52

ఆ॥ అంతకార్యమైన యటువెన్కఁబై కేగు। నంతెగాని యింకనట్లుగాక
భూమినున్నపండు భూరుహశాఖపై। కేరహిరయంబ చేరఁగలదు

క॥ ఈచొప్పున నేర్గవలె। నీచుఁడు పైజాతి, కుత్తనీతులవలనన్
నాచెప్పిన పైసామ్యమె। వేచేకూరెడిని నేల? విస్మృతియింకన్॥ 54

క॥ ముందున్ వెనుకం గాంచక। యెందో యొకముక్కఁ గాంచి యే మున్స్రభీ
చందమునఁ బ్రాసె, భారత। మందే యీవిషయ మెల్లనలరెడిఁగనుగోన్॥

*ఉ॥ "శూద్రుఁడు సత్వనిష్ఠుఁడయి శోభిలెనేని భవాంతరంబునన్
శూద్రతవీడి వైశ్యుఁడయి చొచ్చి క్రమంబుగ క్షత్రదేహమున్
క్షుద్రత వాఁగం దుదకు క్షోణిసురుండగు" నంచు నున్న స
చ్ఛాద్రుని ధర్మవాక్యమును జూడుఁడు భారతమందు యుండెడున్॥

తే॥ "బ్రాహ్మణత్వంబు కడుదుర్లభం బనేక
జన్మములఁ బొంది తిరుగంగ సంభవించు
నపుడుగనునది" యనియున్నయట్టి భీష్మ
పలుకులం గూడఁ జూడుఁ డభ్భారతమున॥ 57

క॥ ధర్మజ్ఞుండై మిక్కిలి, పేర్మోసియుఁ గౌశికాఖ్యపృథ్వీసురునకున్
ధర్మోపదేశియగునా। ధర్మవ్యాధునకు బోయతన మేమిటికో॥ 58

ఆ॥ ఎంతతపము నర్చెనింద్రుని నుద్దేశించి। బ్రాహ్మణత్వమునకుఁ బాపమమ్మ
తంగుఁ, డంతయైనఁ దత్సిద్ధియయ్యెనే। యతనికకట! వ్యర్థమయ్యెఁగాక॥

* భారతము-అరణ్యపర్వము-ధర్మవ్యాధుఁడు కౌశికునకుఁ జెప్పుట.

వ॥ సత్త్వగుణనిబద్ధుండగు నేని శూద్రుండైనను జనాంతరంబున వైశ్యత్వంబు నొం
ది క్రమంబున రాజ భూసురభోగంబులు భజించి భవవిముక్తుండగు.

తే॥ * ఉండఁదగినన్ని గుణములు నున్నవాఁడు
జ్ఞాని సుఖదుఃఖములను సమానదృష్టి
నిష్పరిగ్రహుఁ డటువంటినీతిశాలి
యెట్లుకుయ్యెడెనోచూడుఁ డింద్రునొద్ద॥ 60

క॥ బ్రాహ్మణికడుపునఁ బుట్టియు
బ్రాహ్మణకర్మములశుద్ధిపఱుపఁగఁబడియున్
బ్రాహ్మణవీర్యుఁడుగామిని
బ్రాహ్మణ్యముఁబడయకతఁడుపరిభవమందెన్॥ 61

ఆ॥ విదురసంజయులకు విప్రుఁడున్ సరికాఁడు
నుడువఁబడిరె బ్రాహ్మణులుగ వారు
జనకుఁ డెంతజ్ఞాని, క్షత్రియత్వవ్యవ
హార మతనిఁ బాసి యరిగినదియె। 62

క॥ వేయేలనహుషుఁడడిగిన। యాయాప్రశ్నంబులకునుననుకూలముగన్
వేయుత్తరంబొసంగిన। యాయమనందనుఁడుమాత్రమలఁతియెతలఁపన్॥

క॥ తనుదానపోలుఁగాకే। మనవచ్చునజాతశత్రునతిశాంతతయున్
ఘనసత్యశీలములునే। జనులకువర్తిల్లెఁ జెప్పుఁడుసౌజన్యనిధుల్॥ 64

సీ॥ అతని సత్యంబున "కాచార్యసుతుఁ డీల్గె"
ననుట కొప్పకయుంటె యలఘుసాక్షి
అతని దయామతి కల సుయోధను కట్లు
విడిపించిపుచ్చుటే వింతసాక్షి
అతని శాంతాత్మత కతివ దుశ్శాసనుం
డీడ్వ నూరకయుంటె హెచ్చుసాక్షి
అతని దానంబున కరివచ్చి "శర" ణన్నఁ
బ్రేమచూపించుటే పెద్దసాక్షి
అట్టిసత్యశీలుఁ డట్టిదయాశాలి అట్టిశాంతమూర్తియట్టిదాత

* భారతము-అనుశాసనికపర్వము, ఇంద్రమతంగసంవాదము. భీష్మః॥మతంగో నామ నామ్నా వై సర్వైస్సముదితో గుణైః ...మాతంగః॥ ఏకారామో హ్యహం శక్ర! నిర్ద్వం

బ్రాహ్మణుండటంచుఁబలుకంగఁబడక యే
యేలక్షత్రియుఁడుగనెంచఁబడెనో

క॥ ఈయీ కారణములచే
నా యమనందనునిభావ మటుగాకయ యీ
నా యనినట్టులె యయ్యెడు
ధీయుతు లరయుండు సరిగఁ దెలియంబడెడిన్॥ 66

తే॥ వర్ణభేదములేక కేవలగుణముల
వలననే బ్రాహ్మణత్వాదు లలవడునను
వాదమున కించుకేనియు భారతంబు
సాధకముగాదు వ్యర్థప్రశంసతప్ప॥ 67

క॥ జాతివ్యవస్థయంతయు। నాతతముగ భారతంబునం దేయుండెన్
గీతలుపుట్టుటకుంగల। హేతువెద్దోయరయుఁడార్యులింతకుమొదటన్

ఆ॥ జ్ఞానబోధ యంతగాఁ జేసి కృష్ణుండు
కడకు నెదివిధించెఁ గవ్వడికిని
"క్షత్రియుండవీవు సంగరక్రియ వీడఁ
దగ" దటంచునే కదా తలంప॥ 69

క॥ జ్ఞానముగల్గకపూర్వము
తానైనన్ క్షత్రియుండుతదనంతరమం
దైనమఱిబ్రాహ్మణుఁడుకా
కానరుఁ డెటులయ్యెక్షత్రియత్వయుతుండే॥ 70

క॥ ఏజాతికిఁ జేరినజనుఁ
డాజాతికిదగినధర్మమతినిష్ఠ మెయిన్
దాజరుపనగునునైదవ
ప్రాఁజదువగుభారతంపుఁబద్ధతిఁజూడన్॥ '1

క॥ హైందవ పురాణములయం
దుం దిగు టనవసరమనుచుఁ దుద కమ్మున్నిభ్

దో॥ నిష్పరిగ్రహా।అహింసాదమ మాస్థాయ కథం సాక్షాని విపరీతాం॥

హైందవమహాగ్రంథం బే
యెందులకో ప్రమాణముగను నీ కైకొనుటల్॥ 72
తే॥ "సృష్టికృ ద్వక్త్రబాహాదిసీమలందు
బ్రాహ్మణాదికవర్ణముల్ ప్రభవమగుట
తక్క హైందవుల పురాణతతిని బరఁగి
* పరఁగకుండెనుగాఁ బోలు భారతమున 73
ఆ॥ వర్ణసంకరంపువాదంబునకుసాధ కంబటంచుఁగొనియెఁగానిదాని
వాస్తవముగనదియువర్ణవ్యవస్థాపనమునకే సుసాధనంబుచూడ 74
ఆ॥ కాదుబ్రాహ్మ్యమునకుఁ గతము కేవలశీల
మే యటన్నవాద మింతెకాని
శీలముం బరిత్యజించి యుండుఁ డటన్న
బోధగా దిదంత భూసురులకు॥ 75
ఆ॥ మునిసి భనినలాగె మన కవశ్యంభావ్య
మైనయట్టిశీల మవలఁద్రోచి
"మేము బ్రాహ్మణులము మేముబ్రాహ్మణుల"మం
చెగురులాట కరము తగనిచేత॥ 76
కం॥ అబ్రాహ్మణులకు బ్రాహ్మ్యం
బబ్రాహ్మ్యముబ్రాహ్మణులకునలవడునను శే
సెబ్రినుడికానితీర్పరి
దబ్రముమఱియేమియుండదనోక్తులలోన్॥ 77
శా॥ జాతిబ్రాహ్మ్యము కల్గుమాత్రి మనకున్ స్వర్గంబు రాఁబోవ, దా
జాతిబ్రాహ్మ్యము సార్థకంపడుటకై సత్యానృశంస్యాదికా॥
న్వీతంబౌ నిగమోక్తధర్మ మెపుడున్ నిర్వర్తనీయంబు, త
ద్రీతిన్ వర్తిలమే నపార్థమగు భూదేవత్వ మిాక్షింపుఁడీ॥ 78

* భారతము శాంతిపర్వము జనకపరాశరసంవాదము.
తే॥ పద్మభవ ముఖబాహూరు పాదసంభ వములుగాన భూసుర రాజ వైశ్య శూద్ర
భావములు తారతమ్యసంప్రాప్తినొందె జననదేశగుణంబుల మనుజనాథ!

ఉ॥ బ్రహ్మ ముఖాంబుజాతమునఁ బ్రప్రథమంబునఁ గల్గినట్టి యా
బ్రాహ్మణజాతివారమయి భాసిలుచుండియు నాత్మనిష్ఠమా
బ్రాహ్మణధర్మముం గర మపార్థము సేసితిమేని నిజంబుగన్
బ్రాహ్మణనామధారుల మపాత్రులమున్ మన మాదు మారయన్
కం॥ నూటికిఁదొంబదిమందియు సూటిగమనలోననట్లుచూపడుటనెకా
గూటింప మొదలువెట్టిరి సాటిజనుల్ మనలనిట్లు భూసురులారా! 80
ఉ॥ ఎల్లజగానకున్ గురుల,మెల్లకలల్ మనపెట్టెసొమ్ము,ల
ల్లెల్లజనంబులందుఁ గడు హేయులమై ప్రథమంబునుండియున్
మెల్లగ స్వీయధర్మములమీఁద నుపేక్ష వహించుచుంటనే
యొల్లమిఁజూపుచుండిరిటు లోకులు, ద్విజాతులు! మేలుకాంచుఁడీ॥
క॥ బ్రాహ్మణతాసామ్రాజ్యము।బ్రహ్మ మొదల్ మనకొసంగెఁబరిపాలింపన్
బ్రహ్మయొసంగినపదమో। బ్రాహ్మణజనులార! నిల్పఁబాల్గొంబడుఁడీ
క॥ పృథివీదేవులమయ్యును
ప్రథమము మనమే యధర్మపరులమయిన దు
ష్పథమగును "యథారాజా
తథాప్రజా" యనెడిరీతిఁ దక్కజనంబున్॥ 83
తే॥ విభునిచేత స్వధర్మంబుఁ విడువఁబడిన
నవనిసామ్రాజ్యమే జనులపహరింత్రు
బ్రాహ్మణత్వంపు సామ్రాజ్య పదవిమాత్ర
ముంత్రె మనము స్వధర్మంబు లుజ్జగింప॥ 84
ఉ॥ క్షత్రియవైశ్యశూద్రులును బ్రాహ్మసురులేయయి పూర్వ మందుఁ ద
ద్ధాత్రిసుపర్వధర్మములఁ దప్పిచరించుటచేతనే యిటుల్
క్షత్రియవైశ్యశూద్రతలు దాల్చినవారఁట, న్యాయక యీ
చిత్రపుఁ బూర్వపక్షమును జేసెను, నేమివచింత మిచ్చటన్॥ 85
క॥ § ముందరబ్రాహ్మణులై యా।యందఱున్ వారివారియాచరణముచేఁ
గ్రిందికి దిగుటలు భారత।మందేయుండెనఁటదియు యథార్థంబేయా

§ మహాభారతశాంతిపర్వము 180 వ యధ్యాయములోఁ బ్రపంచమంత్రయ్యు

ఆ॥ ఉండుఁగాక దాని నొప్పదు వేదంబు
అందునాల్గుజాతు లాదియంద
పుట్టినటులఁ జెప్పు బురుషసూక్తంబుదా
"బ్రాహ్మణోస్య" యనెడి పదముచేత॥ 87

కం॥ ఇతిహాసము భారతమన
శ్రుతికిన్ స్మృతికిని బురాణసూక్తికినిం గ్రిం
ది తరగతిం జేరినయది
యితిహాసము, కావున నది యెటు చెల్లనగున్॥ 88

క॥ ఈయంశంబుంగూరిచి నాయాశయమున్న విధమున నెతన చేతన్
వ్రాయఁబడియుంటఁ దీర్పున న్యాయాధిపుఁ డిందుబద్ధుఁడై యుండఁదగున్

చ॥ వెనుక నతండు చెళ్లపిళ వెంకటశాస్త్రులవారిసాక్ష్యమం
దున నెదొ యొక్కవాక్కు పెడత్రోవగలట్టిదియుండ "వాడి యీ
తనదగు ప్రాజ్ఞసాక్ష్యమునఁ దాఁ గడు బద్ధుఁడుగాఁగ నుండనా"
నని లిఖియించె, నెట్టులిపుఁ డాతఁడు బద్ధుఁడుగాక యుండెడిన్॥ 90

క॥ నాపక్షంబునవచ్చిన యేపండితుసాక్ష్యమునకొ యే బాధ్యుఁడఁగా
స్వోపన్యస్తంబగునుడి కేపగిదింగాఁడు బాధ్యుఁడీ తీర్పరియున్॥ 91

క॥ పండితుపలుకులఁగానీ
పాండిత్యవిహీనజనుని పలుకులఁగానీ
యుండఁదగు శాస్త్రసమ్మతి
ఉండదనినాఁ డవి గ్రహింపకుండుదురు బుధుల్॥ 92

మ॥ అవుఁగా కాయన పండితుండు, మఱి నాకై సాక్ష్యముం జెప్పఁగా
కెవియుం జూపకయే ప్రమాణములఁ దా "నెల్లర్ మొదల్ శూద్రులై
అవలన్ వైశ్యులు క్షత్రియుల్ ద్విజులుగా నై రొజ" నన్నం దదు
క్తి వృథా నన్నెటు బద్ధుఁ జేసెడిని శాస్త్రీయంబు గాకుండుటన్॥ 93

మొదట బ్రాహ్మణులనియుఁ దర్వాత వారువారుచేయుపనులనుబట్టి యనేకజాతులవారుగా విభజింపఁబడిరనియు భృగుమహర్షి చెప్పెడిని. బ్రాహ్మణునకు గొప్పతనము నిచ్చునది పుట్టుకయే కాదు పైనిజెప్పిన గుణములుకలిగియున్న వాఁడే బ్రాహ్మణుఁడు

క॥ ఆమాడ్కిం జెప్పంబడు ప్రామాణ్యము లేనినుడు లెబాధిం చెడిచో
ప్రామాణ్యవిచారణకై యేమనుచున్ దిగినవాఁడొ యీమున్సిభుదాన్॥

మ॥ నుడివెన్ వెంకటశాస్త్రి శాస్త్రహితముల్ నూ, అందులో నిద్ది యొ
క్కఁడె యిట్లుండెను, నుండుఁగాక, యొకవాక్యమ్మేమి బాధించు, నె
క్కుడువాక్యమ్ములు శాస్త్రదూరములు వాకుచ్చెంగ, శిష్టాన్వవా
యుఁడు మున్సీఫివె సత్ప్రమాణములుగా నెయ్యన్ గ్రహింపంగఁదాన్

క॥ *శాస్త్రనిబద్ధములఁటయా
శాస్త్రులువచియించునట్టిసంగతు లెల్లన్
శాస్త్రజ్ఞానంబుండుట
శాస్త్రిలప్రౌఢిమ నెఱుంగజాలెను మున్సిఫ్॥ 96

(17) గుణములనుబట్టికాక పూర్వికులనుబట్టియే బ్రాహ్మణత్వమును నిర్ణయింపవలయుననెడిది వాది వాదమైయున్నయది. ఇందువిషయమై యుభయపక్షములందును ననుకూలముగాను బ్రతికూలముగాను సాక్ష్యము చెప్పఁబడినది. నేను జేసెడివాదమునకు సాక్ష్యముతోఁ బనియేలేదు. వాదియుఁ బ్రతివాదులును బుట్టుకనుబట్టి వారిహక్కును నిల్పుకొనవలెనని యత్నించినారుగనుక వారివాదములనుగూర్చి యించుక హెచ్చరించుట యవసరమైయుండవచ్చును. మొదట ప్రతివాదికి దన్నుఁ బ్రస్తుతపు వాదములో నున్న శాస్త్రోక్త బ్రాహ్మణుఁడుగా జెప్పుకొనుట యభిమతమైయున్నది. వాది తిరిగి బ్రాహ్మణులచేఁ బ్రతిష్ఠింపఁజేయుటకుఁగాను గర్చులనుగోరుటవలన వారియుత్పత్తికూడ నాలోచింపవలసియుండును. ప్రతివాదులు నాలుగవకులముకంటెఁ దక్కువవారై యాజ్ఞవల్క్యస్మృతిలో సంకీర్ణసంకరులుగాఁ బేర్కొనఁబడిన రథకారజాతివారని వాది చెప్పుచున్నాఁడు. సూతసంహితలో రథకారులు సంకీర్ణ సంకరులనియు వారివృత్తి వడ్రంగము కమ్మరము బంగారపుఁబని యనియుఁ జెప్పఁబడియున్నది. ప్రతివాదికులస్థులావృత్తులచే జీవించుచుండుటచే రథకారులని చెప్పఁబడువారు వారేయని వాది వాదించుచున్నాఁడు. పుట్టుకవల్ల బ్రాహ్మణుఁడును బండితుఁడును నగు వాదితరఫు 2 వ సాక్షి (శిష్టా సీతారామశాస్త్రి) సామాన్యముగాఁ గమసాలులనియెంచఁబడు ప్రతివాదికులస్థులు యొగ్గిబిటుయీ (యాజ్ఞవల్క్యస్మృతి) లో బేర్కొనబడిన రథకారజాతివారని చెప్పుటకుఁ బ్రమాణ మేమియు లేదని చెప్పెడిని.

* ఆయన సాక్ష్యములోని సంగతులు శాస్త్రప్రమాణములని చెప్పుటకు వీలుగానున్నవి.

తే॥ ‡శాస్త్రిగారిదైనసాక్ష్యమాక్షేపింపఁ
జాలకుండిరంటసరిగ నెవరు
అరయనతనిసాక్ష్యమందునాక్షేపావ 97
కాశముండదంట లేశమైన॥

ఉ॥ నోరికివచ్చినట్టులుగ నూతననాగరికాళికిం బ్రియం
బౌరహి నెవ్వియో నుడువు నాతనిసాక్ష్యమె ప్రస్తుతంబునన్
గౌరవపాత్రమయ్యె, కలికాల మహత్త్వముగాక యన్యమౌ
కారణముండఁబోవ దిటుగా వుటకుం దలపోసి చూడఁగన్॥ 98

ఆ॥ నెగడ రాజకీయనిర్బంధ మొకయింత
మూఁగవలసివచ్చె నంతె కాని
కాకయున్న శాస్త్రిగారివాక్యంబులు
ఖండితంబు లెట్లుగాకయుండు॥ 99

క॥ సరియగు విమర్శకత్వము
వరలఁగనీ యవ్విధమున వరలక పోనీ
నరపతిసంబంధ్యధికృతి
పరఁగుట నెదిర్రాయఁ జెల్లుభాగ్యం బుండెన్॥ 100

క॥ కనుకనె న్యాయాధిపుఁ డీటు
మన సీతారామశాస్త్రిమాటల నెల్లన్
ఘనవేదపు మాటలఁగా
పనిగొనితా వ్రాసినాఁడు బళియన జనముల్॥ 101

ఆ॥ తనదు హృదయమునకు ధర్మ్యంబులనితోఁచి
వ్రాసెనాతఁడటుల, వ్రాయఁగాక
చదివి కలరికార్డు సత్యముల్ గ్రహియింప
నెవరు కొట్టినార లిప్డు మనను॥ 102

‡ ఆయనసాక్ష్యము నెవరు సాక్షేపింపలేదు. వాదిచేఁగూడ సాక్షేపింపఁబడుటకు వీలులేదు ఈవిషయమై చెప్పఁబడిన గ్రంథములన్నియు నుదాహరించుటకువీలు కాదు. మొట్టమొదట 'భగవంతుఁడైన యాదినారాయణమూర్తి చతుర్ముఖములుగల బ్రహ్మగాఁ బుట్టినాఁడనియు నానాజాతులవారిని సృష్టించినాఁడనియు నీసాక్షి

క॥ ఇందు విమర్శింపఁగఁదగు సందర్భంబులవిమర్శసలిపియయుంటిన్
డెందమునఁ జొన్పి పఠింపుఁడు సందేహమువీడఁగలదు మహీసురులారా!॥

* తే॥ బ్రహ్మసంతతియైనట్టి బ్రాహ్మణులకు
బ్రహ్మసుతులందు నొక్కఁడై పరఁగు విశ్వ
కర్మసంతతివారైన కనకకారులు
జ్ఞాతులయ్యెదరంట యీకతవినుండు॥ 104

క॥ సీతారామబుధోక్తుల నేతీర్ఖండించియుండు నెఱుఁగ నరుకదా
ఆతీరునుడులసారం బీతీరు గ్రహింపఁబడియె నీతీర్పరిచేన్॥ 105

ఆ॥ కనకకారు లొకరెకాదుచూ జ్ఞాతులు
ప్రథములైనయట్టి బ్రాహ్మణులకు
బ్రహ్మసృష్టమౌ ప్రపంచంబు సర్వంబు
నగును జ్ఞాతివర్గ మరసిచూడ॥ 106

క॥ కొందఱుసాక్షాద్బ్రహ్మకుఁ గొందఱుతద్బ్రహ్మసుతులకుంగల్గుటచే
నందఱిదిబ్రహ్మవంశమె యందఱునున్ జ్ఞాతిజనులె యన్యోన్యంబున్

మఱియు నీసాక్షి విశ్వకర్మయను నామ మాయననామములలో నొకటియై యున్నదనియు విశ్వకర్మ కుమారుఁడు త్వష్టయను పేరుగలవాఁడనియుఁ ద్వష్టయనఁగాఁ జిత్తరువులువ్రాయువాఁడని యర్థమనియు వడ్రింగమనువృత్తిని వాడుకలోకిఁ దెచ్చుటచే నాతనికా పేరు వచ్చినదనియుఁ జేతిసంబంధమైనపనులతో జీవించెడి యన్నితెగలవారును విశ్వకర్మచేతనే సృష్టింపఁబడిరనియు నాదిమూర్తిగాక మఱియొక విశ్వకర్మ యున్నాఁడనియు నతఁడు కమసాలులను సృష్టించియుండవచ్చుననియు నీవిశ్వకర్మ సృష్ట్యాదిని దనక్రింద నుపనాయకులుగానుండి పనిచేయుటకుఁ జతుర్ముఖబ్రహ్మచే సృజింపఁబడిన నవబ్రహ్మలలో నొకఁడనియుఁ జెప్పుచున్నవాఁడు.

* కనుక నవబ్రహ్మలలో నొకఁడైన విశ్వకర్మవంశమువారు చతుర్ముఖబ్రహ్మ యొక్క వంశమువారే. ఈకారణమునుబట్టి వాదికులమువారును బ్రతివాదులకులమువారును దాయాదులయియున్నారు. కనుక వివాదమున కేమియుఁ గారణముండఁగూడదు.

తే॥ ఇతరజనముల బాంధవ్య మెట్టులున్న
బ్రాహ్మణక్షత్రవిట్ఛూద్రవర్ణ మనుజు
లెల్లరున్ బ్రహ్మ కేకద యేరుపడిరి
వదనబాహూరుపదములవలననుండి॥ 108

ఉ॥ ఆవిధి బ్రహ్మకుం గొడుకులయ్యెడు వర్ణచతుష్టయప్రజల్
కేవల మన్నదమ్ములను కీర్తివహింపక హెచ్చుతగ్గులన్
భూవలయంబునన్ మెలఁగఁబోలు నె విప్రులు హేమకారకుల్
భావము లైక్యమందఁ దగుబంధుతమైఁ జరియించుచుంటకున్॥ 109

శా॥ సీతారామమనీషిసాక్ష్యమును వీక్షింపంగ నొక్కండునున్
ఖ్యాతగ్రంథపుసూక్తి గన్పడదు, సత్యం బిట్టులుండంగఁ ద
త్సీతారామబుధప్రదర్శితకృతుల్ శిష్టప్రమాణంబులం
చేతీర్మన్నిభు కొన్నిగ్రంథములపై రెత్తంగ నుంకించెనో॥ 110

§ తే॥ పురుషసూక్తాదులం దెవ్వొ పుటలఁ గూడఁ
బేరుకొనియెను శాకప్రీతిగాఁగ
అబ్బుధోక్తులఁ బురుషసూక్తాదులందుఁ
గల దిటంచునుఁ దాఁ జూపఁగలుగునొక్కొ॥ 111

§ వాదితరఫు 2వ సాక్షి (శిష్టాసీతారామశాస్త్రి) చెప్పినసంగతులకుఁ బురుషసూక్తము 14వ పుటయు విష్ణుపురాణము సప్తమాధ్యాయములో 286వ పుటయు భాగవతము సప్తమస్కంధములో 201 పుటయుఁ గాశీఖండము 622వ పుటయుఁ బ్రమాణములు. ప్రతివాదులు రథకారులుకూడ బ్రాహ్మణులని చెప్పుటకుఁ గృష్ణయజుర్బ్రాహ్మణము 10వ పుటయు నాపస్తంబశ్రౌతసూత్రము 240 వ పుటయుఁ బ్రమాణముగాఁ జూపినారు. ప్రస్తుతపుఁగసుసాలులు రథకారులని నిశ్చయించుటకుఁ దగినయాధార మేమియు లేదుగనుక నీవాదమున నేవిధమైనలాభమును లేదు. వారు విశ్వబ్రాహ్మణులమనియుఁ దరువాత బ్రాహ్మణులమనియుఁ జెప్పుకొనుటకుఁ గ్రమముగాఁ జేయుప్రయత్నములు దీనికిఁ గొంచెమైనను సహాయముచేయవు. ఏమియు నర్థములేని పదముల కిట్లర్థము చెప్పుట వారి యనాలోచనమును బక్షపాతమునే సూచనచేయును.

తే॥ బ్రహ్మవదనాదికావయవములనుండి
భూమిదేవపురోగముల్ పుట్టిరనెడి
గ్రంథముల్ తన కనవసరంబులుకద
పురుషసూక్తంబు నెట నవసరముకాదు॥ 112

తే॥ అప్రమాణంపువాదంబు నాచరించి
బళిర! శిష్టాన్వయుఁడు స్తోత్రపాత్రుఁడయ్యె
• నప్రమాణంపువాదంబునలిపికూడ
నయ్యె మల్లాదివంశ్యుఁ డనాదృతుండు॥ 113

క॥ సత్యంబు జనవిరుద్ధ మసత్యమె జనరంజకంబు జగతిని, గాదేన్
మత్యమరాచార్యుండని స్తుత్యతగన్నట్టిబుధుఁడు దూషితుఁడగునే॥

సీ॥ గర్తపురిం గూడఁ గాలూఁదవచ్చిన
స్త్రీపునరుద్వాహ మాపినాఁడు
దొడ్డయుర్లాంసభఁ దొంగిచూడఁగవచ్చు
తరుణీవివాహముం దఱిమినాఁడు
వెయిపండితులంగల్గు వేపర్లసభ విశి
ష్టాద్వైతవాదంబు నాఁగినాఁడు

(18) తుచ్ఛవంశజాలైన బుషులు వాదికిని వాదితులమువారికిని బ్రవరులై యున్నమాత్రమున వారిని సంతరులఁగాఁ జేయఁజాలరు. ఆబుుషులు పారమార్థికఘనతగలవారగుటవలన వారిని స్వగోత్రప్రవరులఁగా నవలంబించిరో లేక తత్సంతతివారే వీరగుదురో తెలియదు.

• గొప్పపండితుఁడైన వాదితరఫు మొదటిసాక్షి (మల్లాదిరామకృష్ణసోమయాజులుగారు) యీదావాలో వాదికంటె నెక్కువశ్రద్ధవహించి తనకులమందుండెడి దురభిమానమును వెల్లడిపఱచుచు నకస్మాత్తుగాఁ దోఁచెడితలఁపులుగల తెలివితో బ్రాహ్మణేతరుఁడుకూడఁ దపస్సువల్ల బ్రాహ్మణుఁడుకావచ్చునని సామాన్యముగా బ్రాహ్మణులుగాఁ జెప్పఁబడెడి విశ్వామిత్రుఁడు మొదలయినవారుండుటచే నిరాకరింపలేక యొప్పుకొన్నాఁడు.

తగు నుపన్యాసకతాశక్తి నీపాటి
గానరాఁడనుకీర్తి గాంచినాఁడు
ధర్మసంస్థాపనమునందు దక్షమైన
యట్టి యత్యద్భుతప్రజ్ఞ యమరియున్న
రామకృష్ణమనీషి తీర్పరికినిట్లు
దురభిమానయుతుండుగాఁ దోఁచె నకట! ॥

క॥ ఇక్కేసుననాకం బెను। నెక్కువశ్రద్ధన్ వహించె నీపండితుఁడన్
వెక్కసమున న్యాయాధిపుఁ। డక్కటకట! దురభిమానమారోపించెన్

ఉ॥ ధర్మమునాశ మొందుటకుఁ దా నెదఁ గోసి మనీషియాట దు
ష్కర్మ్మలొనర్చువాదముల ఖండన సేసి సనాతనంపుఁ ద
ద్ధర్మమునిల్పఁ బాటుపడెఁ, దాదృశుఁడైన మహానుభావుపై
మర్మవిభేదకంబులగుమాటలు వ్రాయఁ గలం బెటాడెనో॥ 117

క॥ నేనొక్కండ నెవాదిని। గానిందునధర్మదృష్టిగల యెల్లరకున్
దీనవివాదంబున్నది। కాన నెయిటువచ్చియజ్ఞకష్టంపడియెన్॥ 118

వసిష్ఠుఁడు వ్యాసుఁడు విశ్వామిత్రుఁడు మొదలయినవారు మొదట నపవిత్రుల నియుఁ దరువాతఁ దపమువల్ల విముక్తిఁ జెందినారనియుఁ దెలియుచున్నది. వాదితరఫు 8వ సాక్షి (చెళ్లపిళ్ళ వెంకటశాస్త్రిగారు) ప్రతివాఁదును బుట్టుకవల్ల శూద్రుఁడనియు నుపనయన కర్మమువలన బ్రాహ్మణుఁడగుచున్నాఁడనియు బ్రాహ్మణులైన తలిదండ్రులకుఁ బుట్టినయాఁడుపిల్ల బ్రాహ్మణునిభార్యయగునంతవఱకు శూద్రదిగానే యుండునని యుఁ జెప్పుచున్నాఁడు. మార్పునకుఁ జేయవలసినకర్మలు రాజైనవిశ్వామిత్రుని బ్రాహ్మణఋషినిగా మార్చిన బహుశతవత్సరాచరితతపస్సుతో సామ్యముగలవిగానే యుండ వలెను. క్షత్రియాదీతరవర్ణజులఁ బ్రాహ్మణులఁగాఁ జేయుటకుఁ గావలసిన తపస్సు లేకయే సామాన్యముగా నిప్పుడుచేయు నుపనయనము మొదలగు నితరసులభకర్మలు శూద్రబాలకుని బ్రాహ్మణునిగా మార్చుననియనుకొనుట గింజలోనుండెడి పప్పును గనుగొనక పై బెరడును బొగడినట్లుండును. ఈచెప్పిన నాసంగతు లంతసకారణములని యొప్పుకొనరుకాని యావిధమైన మార్పుకలుగునని యొప్పుకొనుటవలనఁ బుట్టుకవల్లఁ గలుగు హెచ్చు సత్యముకానట్లు కనఁబడెడిని.

క॥ ధర్మము నెడలంగలిగిన। ధర్మాధిపునత్యనిష్టత నెచాటెడినీ
తీర్మానముపరికింపఁగఁ। గర్మవశంబునను నాకుఁగా నేర్పడియెన్॥

ఇది వాదికే యనుకూలమైనయంశము వాదిపూర్వులొకప్పు డపవిత్రులైనప్పటికి వారిపారమార్థికగుణములు పవిత్రముచేసినవనియు వాదికిఁ బారమార్థికగుణము లేవైన నున్నను లేకున్నను దేహసంబంధమయిన యపవిత్రత యేమియుఁ బొందలేదనియు నాయభిప్రాయము. ప్రతివాదులుచెప్పెడి గోత్రములనుబట్టిన యసంబద్ధత నంగీకరించుటకు వీలులేదు.

(19) ప్రతిష్ఠచేయుటకుఁ బారమార్థికగుణములచే నేసంఘమువా రర్హులని విచారించుటకు నటించిన నటింపునంతయు నటించి యిఁక నాచారమునుబట్టియు నాచారము మతసంబంధమయిన కట్టుబాటుగా నేర్పడుటనుగుఱించియు విచారించెద. పూర్వకాలమునుండి మతసంబంధమైనకర్మలు బ్రాహ్మణులుమాత్రమే చేయించుచున్నారు. పూర్వికులు దేవునితో సంభాషణాదిసంబంధము గలుగఁజేసికొనుటకుఁదగిన యాధ్యాత్మికగుణములుగలిగియున్నందువలన నాయాకర్మలు చేయించుటకు నియోగింపఁబడియుందురుగాని తద్వంశజులుకూడఁ బూర్వికులకు నిజమైన ప్రతినిధులుకారు. జాతిభేదములేని తెగలలోవలెనే పౌరోహిత్యమునకుఁ దగినవారి నేర్పఱచుకొనుట యట్టి పదవికుండవలసిన యోగ్యతలననుసరించి యుండునెడలఁ బ్రథమమం దుండునట్లేర్పఱుపఁబడిన యాయోగ్యత కొంతవరకైనను నిలుపఁబడునని యూహింపవచ్చును. కాని హిందూదేశములోవలె వంశపారంపర్యమునుబట్టి యఏర్పఱుపఁబడుచున్నందువలనఁ బ్రత్యేకముగాఁ బురోహితుఁ డొకసంఘమువాఁడుగా నేర్పడి యట్టిసంఘము విధివిహితమన్నట్లు స్థిరమయిపోయినది. అట్లు స్థిరపడిపోయినసంఘమునకు వెల్పలనున్న యేమంచిభూతమును దానిలోపలికిఁ జొరఁజాలదు. ఇట్లు క్రమక్రమముగా వంశపరంపరాగతమయిన యాసంఘమందలి మంచియంతయుఁ బోయి మన కపేక్షింపఁదగని మడ్డిమాత్రమే శేషించియుండెను. ప్రథమమునఁ బురోహితకృత్యమునకై యేర్పఱుపఁబడిన యధ్యాత్మికగుణము లెన్నఁడో మఱచిపోయి తన్మూలమున లౌకికలాభములు పడయుటకుమాత్రమే శ్రద్ధాళువులైయుండుట ప్రస్తుతపుఁబురోహితసంఘమువారి స్థితియైయున్నది. కావున మహాభారతములో బ్రాహ్మణశబ్దమునకున్నయర్థమును మఱచిపోవలసివచ్చినది. సత్య మసత్యమునకు దాన మాత్మంభరిత్వమునకు క్షమ యీర్ష్యకు మంచినడత యహంకారమునకు నుపకార మపకారమునకు వైరాగ్య మత్యాశకు దయ క్రూరత్వమునకుఁ గ్రమముగా స్థలమునిచ్చుచున్నవి.

తే॥ ఎన్ని మెలికలుతిరిగినఁ గన్నమునకు
నాగ మల్లనఁజనుక్రియ నాకులంపు
నారలే యూదిమండియు బ్రాహ్మణులుగఁ
దలఁప బడుచుం శిరంబొప్పె ధర్మనేత॥ 120

ప్రథమము జనసామాన్యమున నైహికసాధనమునకై యేర్పడిన పురోహితసంఘమునకే ప్రస్తుతబ్రాహ్మణులు చెందియున్నట్లు లంగీకరించెడి యాచార మెన్నఁదగినది కాదు. అటువంటియాచార మంగీకరింపఁదగినదని యేశాస్త్రప్రమాణమును జూపలేదు. దేవతాప్రతిష్ఠలు సర్వజనసంబంధమయినవనియు నైహికపురోవృద్ధి కేర్పడలేదనియుఁ జెప్పుటకు వీలుకాదు. ఒకసంఘమువారే గురువులుగా నంగీకరించుటనాచారమునకు నేనంత ప్రామాణ్యమీయను. శ్రుతిస్మృత్యాదులకున్నంత ప్రామాణ్యమాచారమునకు గూడ నున్నదని యీకోర్టులో నొప్పుకొనుట కధికారమున్నదాయని సందేహము.

(20) ఈవిషయమై శాస్త్రులయొక్క సాహాయ్యముతో దీర్పుచెప్పుటకు వీలులేదను నాయభిప్రాయమువలన వాదియొక్కయుఁ బ్రతివాదులయొక్కయుఁ గులముల హెచ్చుతగ్గులఁదేల్చుట కుభయవాదులు దాఖల్ చేసిన గ్రంథముల విచారించుట యనవసరము. గ్రంథములు బ్రాహ్మణుఁ డెట్లుగానుండవలసినదియు నేమేమిపనులంజేయవలసినదియుఁ దెలియఁజేయును. ఇందు మనమువిచారింపవలసినది యిప్పుడు బ్రాహ్మణులమనిచెప్పుకొనువారు శాస్త్రప్రకారముండవలసినరీతిగా నుండుచున్నారా? నిజమైన బ్రాహ్మణులుచేయఁదగినకర్మలు చేయుటకుఁ దగియున్నారా? యనునదియై యున్నది. ఎన్నిశాస్త్రములుపరిశీలించినను నీప్రశ్నములకు జవాబొసంగుట కష్టము. ప్రస్తుతము బ్రాహ్మణులను పేరుమట్టుకు నిలిచి యాబ్రాహ్మణధర్మములు త్వరితముగ నశించుచున్నవి.

(21) జనులు వాడుకలోఁబెట్టుకొనిన బ్రాహ్మణాదిశబ్దముల వాస్తవార్థము విచారింపక ప్రస్తుతవ్యవహ్రియమాణమగు నర్థమునుబట్టియే విచారించినచో వాదిని బ్రాహ్మణుఁడనిచెప్పుటకు నాకేమియు సందేహములేదు. ప్రతివాదులు మేముబ్రాహ్మణులమనిచెప్పుకొనుటకును వీలులేదు. హైందవులుమనస్సులలోఁ బారమార్థికగుణముల విషయమై యనేకము లనుకొనినప్పటికి సర్వసంఘమతసంబంధకార్యములకును వాదికులమువారిని బ్రాహ్మణులుగా నెంచుచున్నారు.

* ఉ॥ ఒప్పనుగాని యాది తమకొక్కరెపారము సేసివిద్యవా
రప్పటినుండికూడభువి నజ్ఞులపై నధికారమూనుటన్
గొప్పతనంబునొందుటకుఁ గోరికసేయక యన్యులైనవా
రొప్పి స్వహీనపుంగతికి నుండినవారలటంచు వ్రాసెడిన్॥ 121

§ చ॥ పలుకుఁబడింగడించి కడు బ్రాహ్మణు లెన్నొతరాలనుండియున్
బలిమిని హీనజాతి కిటు పాఁగఁద్రోలిరి కాని స్వర్ణకా
రులఁ బ్రథమంబు వారలును రూఢిగఁ గుంభినిదేవులంతవా
రలె యయి యున్నవారలని వ్రాసెను మున్సబుగారు చూడుఁడీ॥ 122

క॥ ఉండుట నాధానంబును
కొండొకకర్మంబు వారుగూడను ఘనులై
యుండిరని భ్రాంతిపడియెడు
మెండుగ నీతం, డిదేటిమేధయొ యెఱుఁగన్॥ 123

ఆచారము బలవత్తరమగుటవలన స్వయముగా నియత్సాహులును నాచారమందు బట్టుదలగలవారును నైన హైందవులు దాని నుల్లంఘించుటకు ధైర్యసాహసములు లేక యుండిరి- ఎన్నియో తరములనుండి వాదికులమువారదేవిధముగా నేడిక తక్కినమూడు కులములవారికంటె నెక్కువయని యెన్నఁబడుచున్నారు.

* తెలివిలేమిచేఁ దక్కినకులముల కీకులముతో సరితూఁగవలెననెడి యుద్దేశము కలుగనేలేదు- ఈగురుమతమువారు విద్య తమసొమ్ముచేసికొనిరి. తెలివి యజ్ఞానము మీఁద నధికారము చెలాయింపకమానదు- ఇంగ్లీషువిద్యవల్ల స్వాతంత్ర్యమునుగురించియు మర్యాదనుగురించియు నూహలుపుట్టినపిమ్మట నే తక్కినకులములవారు తమస్థితికిని భూసురులమని గ్రంథములలో వ్రాసికొనుచున్న బ్రాహ్మణులయొక్కస్థితికిని గల తారతమ్యమునుగూర్చి యాలోచించుట కారంభించిరి.

§ ప్రతివాదులు పెక్కుతరములనుండి సంఘములోఁ జాల నీచస్థానమునకుఁ ద్రోసివేయఁబడియుండిరి- ఆస్థానమునుండి వా రిప్పుడు తలయెత్తుటకువీలులేనంత ప్రాబల్యము (పలుకుఁబడి) బ్రాహ్మణులకుఁ గలిగిపోయినది.

• శాస్త్రప్రకారము వారుచెప్పుకొను పుట్టుకనుబట్టియే యొకవిధముగా నిప్పుడు వారికిచ్చెడిమర్యాద యీయఁదగినదికాదని సూచించుచున్నది- షోడశకర్మలుం గలిగి వేదశిక్షితులగు నాధానముగూడఁ జేయవచ్చునను సంగతినిబట్టిచూడ వారు మొట్టమొదట బ్రాహ్మణులకంటెఁ దక్కువవారు గాకయుండవచ్చును.

క॥ ఆధానంబున్నంత నెయ్యాధట్టుల బ్రాహ్మణులుగ నెంచెడియెడలన్
బాధించుఁదన్నిపాదుఁడు నేధరణిన్ బ్రాహ్మణుండ నెటుగాననుచున్॥

తే॥ వానికింగూడ రౌద్రాభిధానమైన
యాగమొక్కటివిధియించె నాగమంబు
ఒక్క యాధానికేవచ్చి యుర్విసురత
రౌద్రయాగికి నేరీతి రాకయుండు॥ 125

* ఉ॥ లేకయ యేప్రమాణమును లేఖిని చేతఁ జెలంగెనంచు నీ
పోకడ సొంతయూహమెయిఁ బోయినవాఁడఁట, వ్యాస లేఖనల్
కైకొనునప్డు వ్రాయఁదగు గ్రంథమునంతయు జెడ్జిమెంటులో
వాకొనసొన్కొ జనులవాడుక చొప్పున నేగకుండఁదాన్॥ 126

ఇప్పుడు సంఘములో హీనమైనస్థానమును బొందియున్న మాటమాత్రము నిరాకరించుటకు వీలులేదు-ప్రతివాదుల ప్లీడరు వాదించినవిధముగా బౌద్ధులకాలములో శిల్పాద్యన్యవిద్యలయందే గణ్యతయుండుటవలన శిల్పములయందే శ్రద్ధవహించి పారమార్థిక వృత్తుల నభ్యసింపక పోవుటచే బ్రాహ్మణులయొక్క కోపమునకుఁ బాత్రులైయుండవచ్చును-అట్లు వారికోపమునకుఁ బాత్రులైనందువలననో లేక యప్పటినుండియే మేము బ్రాహ్మణులమని చెప్ప మొదలుపెట్టినందువలననో యెందుకెప్పటికిని నధోగతినే యుండవలసివచ్చినదో, చెప్పుటకు వీలుకాదు-ఆయనచెప్పెడిసంగతులు యుక్తములైనవే కావచ్చును. బ్రాహ్మణకులమునకుఁ జెందియున్న వైదికులును నియోగులును బోట్లాడుకొని చిరకాల మొకరియందొకరు ఈసూయకలిగియుండుటయు నందొకరెక్కువబలమునువహించి రెండవవారి నణఁగఁద్రొక్కవలెనని నిరాదరణచేసిన కొంతకాలమున కణఁగఁద్రొక్కివేయఁబడిన సంఘమువారియొక్క ఘనత మఱుగుచేయఁబడినది కావచ్చును-ఈవిధమైనసంగతులు హైందవప్రభువులు రాజ్యముచేయుచు బ్రాహ్మణుల కున్నతస్థానములిచ్చినకాలములో జరుగుటకు వీలుగానుండెను.

* ఒక యూహవలనఁ జెప్పునదియే కాని చరిత్రాది ప్రమాణసిద్ధమైనది కాదు గనక నిది యుపయోగించుటకు వీలులేదు-జనాభిప్రాయమునుబట్టి వాదిని బ్రాహ్మణునిగా నెంచవలెను-ప్రతివాదుల నటుల నెంచుటకు వీలులేదు.

ఉ॥ * ఈయనిమాట వాస్తవమో యెనొక దమ్మిడిగూడ నిందుఁ జం
దా, యది యెప్పుడేర్పడెనొ తాతలనాఁడు, ద్విజాతులొక్కరే
నీయరు, కాన నేను నదియేవిధి నీయకయుంటి, నంతెకా
నీ యిడకున్నమాత్రమున నేను దదర్చకు నేగఁజెల్లదే॥ 127

ఆ॥ సంఘమెల్లఁ జేరి చందాలు వేయున
ష్డగ్రవర్ణమనెడి యాదరమున
వదలియుండఁబోలు వాస్తవమరయుచో
బ్రథమకాలమందు బ్రాహ్మణులను॥ 128

ఆ॥ § పాతపాటియమ్మపదము తెలుఁగొటఁ
బొత్తములను లేకపోవుఁగాక

(22) ఈదావావిషయములో నీతీర్పు చాలదు. ప్రతివాదులు బ్రాహ్మణులుగా నెంచఁబడకపోయినప్పటికీ దావాగుళ్ళలోఁ బ్రతిష్ఠచేయఁదగుదురా తగరా యనునంశము విచారింపవలసియుండును. సాక్షులీవిషయమై వాఙ్మూలములో నేలాగున్నట్లు చెప్పినారో విమర్శించెద. వాదితరఫు 2 వ సాక్షి (శిష్టాసీతారామశాస్త్రి) బ్రాహ్మణేతరులుకూడఁ గొన్నిచోట్లఁ బ్రాణప్రతిష్ఠచేయుదురనియు నట్టిగుళ్ళలోఁ బ్రాణప్రతిష్ఠచేయువారును నంతకంటెఁదక్కువకులమువారును బూజఁజేయుదురనియుఁ జెప్పినాఁడు. శాస్త్రములలో శిల్పులనిచెప్పఁబడెడి విశ్వబ్రాహ్మణులు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతులు నాలిగింటికన్న హెచ్చో సమానమో చెప్పలేకపోయెను. ఆయనచెప్పినప్రకారము చాలకాలముక్రిందటనే గ్రామదేవతలపూజలు బ్రాహ్మణులు మానుకొనిరి. హీనజాతులవాండ్రు పశువులను బలులిచ్చుటవలనను నాబలులు తమ రీయఁగూడదుగనుకను బ్రాహ్మణులు పూజచేయుట మానుకొనిరి. వాదికూడ నీదావాగుళ్లు ప్రథమమం దెవ్వరుకట్టినారో విగ్రహముల నెవరుప్రతిష్ఠచేసినారో తనకుఁ దెలియదని చెప్పును.

* ఈప్రతిష్ఠకుఁగూడ బ్రాహ్మణు లెవరును జందాయీయలేదు. వాదికూడ నొకదమ్మిడైనను నీయలేదు. నైవేద్యములు మొదలైనవితీసికొనునది కుమ్మరులు. వారు శూద్రులలోఁ దక్కువజాతివారు. బ్రాహ్మణులు నైవేద్యములలోఁగాని యితరలాభములలోఁగాని భాగమనుభవింపరు.

§ పాతపాటమ్మ నూతనముగా స్థాపనచేయఁబడినది. ఆదేవతల పేళ్లు మతగ్రంథములలో నెక్కడను గనఁబడవు-

అంతమాత్రముననె యామె దేవతగాక
దయ్యమనఁగఁబడుచుఁ ద్యాజ్యయగునె॥ 129

ఆ॥ గ్రామదైవతంబెకాని యూపాతపా
టమ యపూజ్యమైన యన్యగాదు
గ్రామము ల్ధరిత్రిఁ గలవు పెక్కులుగాన
నూరికొక్కనామ ముంచఁబడియె॥ 130

ఆ॥* ప్రకృతియొక్కకలలె పరికింప గ్రామదే
వతలు, వాని మానినరులుగూడఁ
గొలిచియుండి, రట్టిగొప్పదేవతలనే
దయ్యములుగననుట తప్పు తప్పు॥ 131

ఆ॥ దయ్యమన్న జను లతజ్ఞులై చులకన
గానుజూతు రంతెకాని తలఁప
దైవశబ్దభవమె దయ్యంపుశబ్దంబు
దాన దయ్యమన్న దైవతంబె॥ 132

ఆ॥ అట్టిదైవతంబు లార్యులయవిగాక
నార్యజనుల వెట్టులగును దలఁప
వానిఁగొలిచియున్న వరమును లార్యులే
కారొ భూమిసురులెకారొ తారు 133

• అవి కలరా స్ఫోటకము మొదలైన తెవుళ్ళ దేవతలమహిమవల్లఁ గలుగుచున్నవనియు వీనిని దృప్తిచెందించిన నాతెవుళ్లు పోవుననియుఁ దలంచుచు నేమియుఁ దెలియక మూర్ఖులైన గ్రామ్యులయొక్క దయ్యములై యున్నవి. బహువిధముల నీదేవతలార్యులవికాక ప్రథమమందుండిన యనార్యజనులవయి యుండవచ్చును. వాదితరఫు 6 వ సాక్షి గుడిలోఁబూజ గొల్లవాఁడుచేయునని చెప్పెను.

దేవీభాగవతము-నవమస్కంధము-ప్రథమాధ్యాయము.

* యాయాశ్చ గ్రామదేవ్యస్స్యు స్తాస్సర్వాః ప్రకృతేఃకలాః......పుష్పధూపాదిభిర్భక్త్యా పూజితా మునిభిస్సదా।కలా యాయా స్సముద్భూతాః పూజితా స్తాశ్చ భారతే॥ ౧౫౭॥ పూజితా గ్రామదేవ్యశ్చ గ్రామేచ నగరే మునే!

ఆ॥ గ్రామదైవతములఁ గామించి మునిజను
ల్గొలిచినటుపురాణములనుగలదు
తొల్లిసుపర్వుఁడైనచారుదత్తాఖ్యుండు
గొలిచినటుచరిత్రకూడఁదెలుపు॥

చ॥ పశుబలులీయఁగాఁబడెడి పాపపుదేవతలంచునెంచి యే
దిశనొ త్యజింత్రుగాక మహిదేవులు వాసిని, దానసేమి, యీ
దిశఁగల బల్లెలం బురుల క్షేమదనీకముసైత మాత్మగు
క్ప్రశ్నమనగోరి యష్టపుడు భక్తిని గొల్చుచునుంట సత్యమా॥ 135

శా॥ ఈమధ్యంగడ స్ఫోటకామయముచే నెంతే ప్రజానష్టిగా
క్షేమన్నాగరికాళికూడఁ గడుభక్తిం దాము పోలేరమ
క్షేమాభ్యర్థనపూర్వకంబుగను గొల్చెం జాల గుంటూరిలో
శ్రీమించంగను భక్ష్యభోజ్యములనుం జేయించి యర్పింపుచున్॥ 136

క॥ అంతటిగుంటూర్పురిని।యంతటినాగరికజను లెయర్చింపంగన్
జింతిలుదుగ్రామదేవత।చెంతకుద్విజులేగిపూజచేయరనుటకున్॥

ఆ॥ చదివిఇంగిలీషుస్వాతంత్ర్యమూనంగ।జూచువారికెదియుఁదోఁచితీరు
భూమిసురులతోడఁబోలుటకై ప్రజ।వాంఛసేతఋతఁడువ్రాయడొక్కొ॥

చ॥ కొలుతురొ లేదొ వేఁకొకటఁ గుంభినిదేవులు గ్రామదేవతన్
నిలుపుఁడు, జానపాడునను నేమముతోడుత నాదినుండియున్
గొలుచుచునున్న వార్కడ కనుంగొన, నేమిటికింక నిగతిన్
గలుసుట పూజచేయరని కేవలమిధ్య యథార్థమట్టులన్॥ 139

క॥ *కరణముసాక్ష్యంబాఖుఁడ।ధరణీసురవరులు గ్రామదైవతపూజ
ల్జరుపమికిన్గు ప్రమాణము।పరిశీలకుఁడైనతీరుపరికరయంగన్

* ప్రతివాదులతరపు 3 వ సాక్షి యాయూరికరణమును బ్రాహ్మణుడును నయియున్నాఁడు- ఆయన 1 వ ప్రతివాదిచేఁ బ్రతిష్ఠజరుపఁబడకపూర్వ 'మాగుళ్ల లో 2 విగ్రహాకారములేని రాళ్లున్నవనియుఁ గొన్నిరోజులక్రింద గ్రామపురైతులువానిని విగ్రహములఁగాఁ జేయించినారనియుఁ జందాలు బ్రాహ్మణేతరులయొద్దనే వసూలుచేయఁబడినవేనియు వైదికులుగాని నియోగ్యులుగాని గ్రామదేవతలను బూజింపరనియు వారింటియొద్దనే గోడలకుఁ బసపును గుంకుమయుఁ బెట్టి పూజింతురనియు వానినితరబ్రాహ్మణులను విశ్వబ్రాహ్మణులు ప్రతిష్ఠచేయవచ్చునాయని యడిగినాననియు దానికి వారొప్పుకొన్నారనియు 1 వ ప్రతివాది ప్రతిష్ఠజరిగించినపుడు వాడి యున్నాఁడనియుఁ జెప్పెను-

శా॥ మేజస్ట్రేటు సమక్షమందునను నిమ్మెదిన్యమర్త్యాళితోఁ
బూజల్ చేయును గ్రామదేవి కనుచుం బూర్వంబునా క్రుచ్చి యీ
రో జీరీతివచించినందులకునై రుష్టుండు కాకుంటెకా
కోజం గైకొనె సత్ప్రమాణముగ నీయుద్యోగి తద్వాక్యముల్॥ 141

క॥ తప్పక ప్రాసిక్యూషను
తప్పుడుసాక్ష్యంబుకిందఁ దాజరుపందగన్
గొప్పప్రమాణముగాఁగొనె
నప్పారులు గ్రామదేవి నర్చింపమికిన్॥ 142

ఆ॥ ఎదివచించెఁదొల్లి నితఁడు మేజస్ట్రేటు
చెంత నద్ది నేను జెప్పలేద
టంచు నిటవచించె నంతకంటెను దప్పు
సాక్ష్య మేమియుండు జనులు! చెప్పుఁడు॥ 143

క॥ చదివి వినిపించి నాఁడఁట
కద మేజస్ట్రేటుగారు కరణంబునకున్
అది యతని చెవులఁబడమికి
నెదియో కలయట్టిహేతు వెఱుఁగఁగవలదే॥ 144

మ॥ కనులం గారముచల్లినట్లు తనదౌ కైఫీతె తా నీయలే
దను ధన్యాత్ముని తప్పుసాక్ష్యమెయిటుల్ యాథార్థ్యమంచన్న యీ
మునిసిఫ్ తీరు పదెంత న్యాయమగునున్ ముంజేతగ్రాల్ కంకణం
బున కద్దంపుఁబనేమియంచు మహి సద్బుద్ధుల్ ప్రశంసింపరే॥ 155

తే॥ ఇట్టికరణముసాక్ష్యమే యెడఁదనమ్మి
ద్విజులుకొల్వరు తద్గ్రామదేవినంచు
నిక్కమయినట్టి వ్యాజ్యెంబు నెట్టివేయఁ
గలుగు నాదుమనఃక్షోభ దెలుపవశమె॥ 146

● మొదటిప్రతివాది ప్రతిష్ఠచేయుట కేమైన ననిష్టమున్నయెడల వాది యచటికి రాకపోవలసినవాఁడే.

*ఆ॥ క్రమముఁబెద్దచేసెఁ గరణానకన్న మా
యూరి పెద్దకాఁపుగారి నితఁడు
సిస్తు నాల్గునూర్లు చెల్లింతునని చెప్ప
నుబ్బి మోతుబరిగ నొగి గ్రహించె॥ 147

ఆ॥ సిస్తు నాల్గునూర్లు చెల్లింతుననుమాట
మొదటి యనృత మరయ మోతుబరిది
అతనితండ్రి లెపుడొ యవిభక్తులుగనున్న
నాఁడు కట్టిరంట నాల్గునూర్లు॥ 148

ఉ॥ అల్ల విలేజమున్సి ఖడినట్టి రసీదులఁగాంచియో యెటో
తెల్లముఁజేసికోఁదగిన దీనిని ద్వేషముఁబూని చెప్పు నీ
కిల్లరినోటిమాటలకె గట్టియొనర్చి తదుక్తమైన యా
యెల్లప్రవృత్తి సత్యమనియెంచుట చాలఁబ్రమాద మారయన్॥

ఉ॥ సిస్తు మఱింతయిత్తునని చెప్పినయట్టి మనుష్యునెల్లనున్
విస్తృతసత్యవాక్యునిగ వేగ్రహియించిన సత్యదూరమా
ప్రస్తుతకాలమం దెవరుపాల్పడకుండెద రిట్టిచేఁతకున్
దుస్తరమింక వ్యాజ్యెములతోఁ బ్రజ న్యాయమువొంది రాకకున్

* 4వ సాక్షి (పెద్దకాఁపు) తాను జిన్నవాఁడైయుండఁగాఁ బ్రతివాదికులము వాఁడగు నంబిగామ చెన్నమల్లయ్య ప్రతిష్ఠజరిపినాఁడనియుఁ బూజకు బ్రాహ్మణులెవ్వరు నేగరనియు గొల్లవాఁడును గుమ్మరివాఁడును బూజారులనియు నీగుల్లు శూద్రుల దేవళము విశ్వబ్రాహ్మణులకుఁగూడ నీపూజతో సంబంధములేదనియుఁ బ్రతిష్ఠచేయు సమయమందు వివాదమేలేదనియు వాదికూడ నున్నాఁడనియు నీవివాదము దేవతకర్పించిన వడ్లు గుడ్డలు పంచుకొనునప్పుడు ప్రారంభమైనదనియు వాది గ్రామపురోహితుఁడగుటచే సగపాలుకావలెననెననియు నాయన భాగార్హుఁడుకానందునఁ బ్రతిష్ఠచేసిన మొదటిప్రతివాదికే యంతయుఁ జెందవలెనని గ్రామస్థులు చెప్పిరనియు జనులందఱికిఁ జాలఁ గష్టముగ నుండకుండుటకుఁ గొద్దికట్నముతీసికొనవలసినదని 1వ ప్రతివాదికి వాది సిఫారసుచేసెననియుఁ జెప్పెను. ఈనాలుగవసాక్షి సర్కారునకు నాలుగు వందలరూపాయలు సిస్తు చెల్లించును.

ఆ॥ కూడుగుడ్డలేని కుమతి నేఁజెల్లింతు
వేయిసిస్తటన్న న్యాయకర్త
యాతఁడిచ్చుసాక్ష్య మా నిజంబన్నచో
నంతమొందకున్నె న్యాయమవని॥ 151

ఉ॥ తాద్రృశతథ్యవాక్యనని తజ్జ్ఞుఁడు మోతుబరీగ నెంచి యిం
కేదివచించినన్ నిజమె యీరితమైనదటంచు నమ్మచున్
వాది పురోహితుండగుట నచ్చి ప్రతిష్ఠకులబ్ధమైన వ
స్త్రాదులఁ గోరి యీయమిని వ్యాఖ్యము దెచ్చెనటంచు వ్రాయునే॥

క॥ నను నీరీతిఁ బురోహితుఁ
గను భావనచేసి తనదుకలమున కెంతో
పనికల్పన చేసికొనియెఁ
దనయశ మాసూర్యచంద్రతారము గాఁగన్ 153

క॥ ఘటమున్ భిన్నముఁ జేసియొ
పటముం జించియొ మఱొక్కపని యొనరిచియో
పటుమతి ఖ్యాతుఁడు కావలె
నెటులయినంగాని పురుషుఁ డిమ్మహిలోనన్ 154

క॥ కవినగుటెకాక పత్రిక
నవసంవత్సరములాది నడపెడినాపై
నవినీతుల మాటలువిని
యెవ్రాయుటఁగాదె యీతఁ డిటు నతికెక్కన్॥ 156

ఆ॥ దాయలైనయట్టి మాయూరియవరజు
లనుటకున్ విచారమంద నేను
న్యాయకర్తయైన యీయన వ్రాఁతకే
చింత యింతగాను జేయవలసె॥ 157

5సాక్షి పూజారి-ఉమ్మరి-బ్రాహ్మణు లపుడపుడు బియ్యమునిత్తురనియు నవి మేము వండి గుడిలో నైవేద్యము పెట్టుదుమనియుఁ గొలుపులప్పు డింటింటికిం బోయి బియ్యముగాని యన్నముగాని యడుగుదుమనియు జనులందఱు దేవతకుఁ దమమీఁదఁ గోపమురాకుండుటకై యిత్తురనియుఁ జెప్పెను.

సీ॥ విద్వత్కవియన్న విశ్వాసమున నాథ్య
లర్పించు భూరివర్షాశనములు
మతిమంతులప్పు కృతులు వధానముల్
జరిపించి యొనరించు సత్కృతులును
ఆత్మీయపత్రికయందునఁ బ్రచురింపఁ
గాఁబడుచుండు సద్గ్రంథములును
స్వసమార్జితంబౌచుఁ బరిమితంబైయున్న
మాన్యంబులం బండు ధాన్యములును
నస్మదీయదేహయాత్ర కాధారముల్
గాఁగ నీచు లెవరొ గ్రామయాజ
కుండనగుచు నెంచొ కోరితిఁ బొలన్న
ధర్మనేత నమ్మఁదగునె యకట॥ 158

క॥ న్యాయస్థానమునందున
న్యాయాధిపుఁడగుచునుండి న్యాయవిమర్శల్
చేయఁగఁబూనినయప్పుడు
న్యాయం బెదో యెఱుఁగకున్న నవ్వరె ప్రాజ్ఞుల్

సీ॥ ఎవఁడు మద్భ్రాతకు నెంతొకాలమునుండి
పరమశత్రుండయి పరఁగుచుండె
ఎవఁడీప్రతిష్ఠకు నెకవ్యవసాయమై
ముద్దయిగాఁ జేరె మొట్టమొదట

7వసాక్షి యితరగ్రామస్థుఁడు. పశుబలులీయఁబడక బ్రాహ్మణులుకూడఁ బూజించు లలితాంబ కొక విశ్వబ్రాహ్మణుఁడు ప్రతిష్ఠ చేసినాఁడనియుఁ దద్గ్రామములోనే పశుబలులీయఁబడుచు బ్రాహ్మణులుపూజచేయనటువంటి గంగమ్మయను మఱియొక దేవత గలదనియు బ్రాహ్మణులుకూడ హారతియిచ్చునటువంటి రాములవారిస్తంభమునకు విశ్వబ్రాహ్మణుఁ డర్చకుఁడుగా నున్నాఁడనియుఁ జెప్పెడిని-ఈసాక్షికి వాన పాటిలోని పార్టీ వైషమ్య మేమియులేదు.

ఎవ్వఁడు కమసాలియిండ్ల సాపడ నేమి
తప్పంచుఁ గోర్టులోఁ దగవులాడె •
ఎవ్వఁ డెన్నఁడుకూడ నేవైదికులయిండ్లఁ
దిన లేదటనె ద్విజద్వేషమూని
అట్టివానిసాక్ష్య మాపెట్టితలగుడ్డ
యాప్రగల్భవాక్కు లాకళంక
గాంచి నమ్మి నన్ను గ్రామయాజకుఁగాఁగ
వ్రాయు టెంతగర్హ్య వర్త్మ మకట॥ 160

8వసాక్షి యింకొకగ్రామమువాఁడు- లలితాంబప్రతిష్ఠచేసిన విశ్వబ్రాహ్మణుఁ చేతనే మఱియొక ప్రతిష్ఠ జరుపఁబడినట్లు చెప్పుచున్నాఁడు. ఈయన మోతుబరి సర్కారుకు రు 300 లు సిస్తుకట్టును. 9వసాక్షి మఱియొక గ్రామమువాఁడు. పదిసం॥ లక్రిందట బెజ్జంకి రామయ్యాచార్యులనువిశ్వబ్రాహ్మణుడు బొడ్రాయి యనుదేవతకుఁ బ్రతిష్ఠచేసెననియు 9,10 సంవత్సరములు పూజజరిగినతర్వాతఁ దత్ప్రతిష్ఠమహిమ యంతరించినందునఁ దిరిగి యాదేవతకు మాసాబత్తుల సుబ్బయాచారి ప్రతిష్ఠ చేసెననియుఁ జెప్పెడిని. 11వ సాక్షి లలితాంబను ప్రతిష్ఠచేసినవాఁడే. ఆయన సావృత్తి విగ్రహముల ప్రతిష్ఠ చేయుటయేయనియు సాతండ్రికూడ నదియవృత్తి నవలంబించెననియు నన్ని దేవులను దేవతలను బ్రహ్మవిష్ణు మహేశ్వరులసహితము నేను బ్రతిష్ఠించుచున్నాననియు నిప్పటికి 50,60 ప్రతిష్ఠలు చేసినాననియుఁ జెప్పెడిని. మొట్టమొదట రాయియేర్పఱచుకొనుటతో నారంభమై యారాతికి దేవతాశక్తి యిచ్చుటతో నంత్యమవువని ప్రతిష్ఠచేయవలసిన విధమును జెప్పుచున్నాఁడు. కడుపులోఁ బిండమువృద్ధియైనరీతిగా విగ్రహముయొక్క యవయవములు చేయవలెననియు విగ్రహముచేయుటలోఁగూడఁ బిండమునకవయవములేర్పడుకాల మెంతయో యంతకాలము(అనఁగా 9 నెలలు) పట్టుననియు 7వ నెలలో రాతికిఁ బ్రాణముపోయునటువంటి జీవకళాన్యాసమనుకర్మముజరుపఁబడుననియు గార్గేయాగమము 2వ పుటలోఁ జక్కగాఁ జెప్పఁబడిన 12 సంస్కారములు తద్విగ్రహమును గుడిలోస్థాపనచేయుటకుఁబూర్వము జరుపఁబడుననియు నిదిశిల్పులుమాత్రమే చేయవలెననియు నే నాజాతిలోనివాఁడననియుఁ దన్ను నిజముగా బ్రాహ్మణుఁడనియే వాడవలెననియు జనులందఱును దెలియక విశ్వబ్రాహ్మణుఁడని యందురనియు జెప్పును.

* తే॥ ఇంకఁ దక్కుళ్ళపాటి వీరేశలింగ
మఱువది ప్రతిష్ఠలం దాను జరిపియుంట
సత్యమేయౌట, మేము తత్సాక్షిఁ గ్రాసు
లోనఁ బడఁగొట్ట లేదంట దేవనేని॥ 161
కం॥ మేమెఱుఁగనట్టి తత్త
ద్గ్రామములఁ బ్రతిష్ఠ లెపుడో కావించితినం
చేమోనుడువఁగ వానిని
నేమని క్రాస్ చేయవలెనొ యెఱుకపడదుగా॥ 162
కం॥ ఎవరచటధర్మకర్తలు
ఎవరెవరపు డుండిరనుచు నీమొదలగు నె
య్యవొకద యడుగఁగవలయుట
యెవ్వ వానికి బదులుచెప్పఁడేమి యడిగిరర్॥ 163
కం॥ ఏయల్లయలో యచ్చట।నాయెడవసియించగనుచునతఁడువచించుఞ్
వ్రాయునుదానుందీర్పున।నీయవిసత్యము లెయనుచు నేమగుదానఞ్॥
తే॥ అంతియేకాని యాయుల్లయలనుదాను
కోర్టుతగఫున రప్పింపఁ గోరునొక్కొ
అటుల రప్పించియరసినయపుడె సత్య
మెల్ల నావిష్కృతంబగు నెంచిచూడ॥ 165
తే॥ అట్లు సాధారణముగ న్యాయానికారు
లొనరుపరటంచు మేమును నూరకుంటి
మతఁడు చెప్పినవన్నియు నసృతములని
ఋజువుచేసెదనిప్పుడు ప్రజలు! వినుఁడు॥ 166
మత్తకోకిల॥ గొట్టిపాటి శివప్రతిష్ఠను గోరి తానె యొనర్చియు

* అతనియొక్క యాత్మస్తుతి సంతృప్తులను గుఱించి యతనిని క్షమింపవచ్చునో లేదో యది యటుంచిన నతఁడు చెప్పిన గ్రామములలో నతఁడుచేసినప్రతిష్ఠలు నిజమైయుండునా-అన్ని దేవతల పేళ్లును జెప్పుచున్నాఁడు. క్రాసులో నతఁడుచేసినప్రతిష్ఠలవిషయమై సాకేమియు సందేహము కనఁబడలేదు

న్నట్టులాతఁడు చెప్పియుండఁడె,యాప్రతిష్టకుఁబంపఁబ
డ్డట్టియా * శుభలేఖయెల్లను నాదరించిపఠింపఁ ను
న్నట్టిసత్యము తెల్లమయ్యెడి నార్యులార! పఠింపుఁడీ॥ 167

కం॥ అది యనృతంబని తేలును
గద యీ యాహ్వానపత్రికం గాంచినపై
కొదవవియు నిట్టివేయని
మది నెందుకుఁదలఁపఁదగదు మన మింక నిఁకన్॥ 168

ఉ॥ దానిఁగ టించి యుద్యమము తప్పక సల్ప లభింపకుండ,దాఁ
గాని సమీపవర్తులగుగ్రామము లయ్యావి గాకయున్కి నె

12వ సాక్షి దావాగ్రామపురైతు-40 సంవత్సరములక్రిందటఁ దనయన్న చెన్నపల్లను విశ్వబ్రాహ్మణునిచేఁ బ్రతిష్ఠజరిపించినట్టును వాదికిని బ్రతివాదికిని వివాదము ప్రతివాది పతిష్ఠచేయునప్పుడువచ్చిన పైవస్తువులు పంచుకొనుటలో వచ్చినట్టును జెప్పుచున్న వాఁడు-గ్రామములోనుండు పార్టీదారులలో నితఁ డొకఁడు

---

* శ్రీవిశ్వేశ్వ ప్రతిష్ఠాహ్వానపత్రిక. *

శ్రీమ దఖిలమహీమండల మండనాయమానులును సకలవిద్వద్గణ గణనీయ గుణధురీణులును నగు శ్రీ———గారిసముఖమునకు-శ్రీవిశ్వేశ్వరపదపరాగాను రేణుపూజాధురంధరుండును శ్రీహరిహరగురుప్రియశిష్య సేవకుండును శ్రీమ త్ప్రత్తిపాటిపురమండలీతిలకంబగు గొట్టిపాడుయనుపురవరంబుననివసించియున్న పచ్చల వెంకటదాసయ్య విన్నవించుకొను విధేయవిజ్ఞాపనము-శ్రీమ త్ప్రనపాటి మృత్యుంజయ అయ్యావార్లగారిచే నేను శ్రీమ త్కామికాగమోక్త ప్రకారముగాను శ్రీవిశ్వేశ్వర వీరభద్రాది ప్రతిష్ఠలను జరిగించుటకు శ్రీ దుర్ముఖినామసంవత్సర ఫాల్గుణశు 2 బుధవారము రోజున పెద్దలవల్ల సుముహూర్తము నిశ్చయింపబడి జరగబోవుచున్నది. తమరు సహకుటుంబ బంధు మిత్ర సపరివారముతో తమ స్వకార్యములయొక్క తీరికలను విచారింపక యిచ్చటికి వచ్చి శ్రీ శివప్రతిష్ఠలను సాధుసజ్జనుల మనఃప్రీతిగా దర్శించి నన్ను బ్రహ్మానందాప్తుని పొందింపవలయునని మిక్కిలిప్రార్థించుచున్నాఁడను-సుజనవిధేయుఁడు, పచ్చల వెంకటదాసయ్య.

గుంటూరు శ్రీధర్మసంరక్షిణీ ముద్రాక్షరశాలలో ముద్రింపబడియె

ష్ఠే నటకేగి యారయుటకే సమకూరదు,సత్యనిష్ఠమా
మానవకోటికే యొకటిమాత్రము చాలవొకో త్తలంపఁగన్ 169

క॥ పదుమూడవసాక్షికిని బదిరెండవసాక్షికట్లుపార్టీక్రోధం
బుదయింపకుంటవారిసెనుసదయుండై న్యాయకర్త జడ్జిగాంటునఁదాన్

కం॥ ఆవిధిఁబార్టీక్రోధముఁబోవిడువక చెప్పినట్టిపూరుషుసాక్ష్యం
బేవిధిగనమ్మనౌనో!ధీవిలసితులార! చెప్పుఁడు తేటపడంగన్

*ఉ॥ విగ్రహపూజ సేయుమని వేదము వాకొనదంట,యాతఁ డ
వ్యగ్రత వేదమంతయును నధ్యయనంబొనరించినట్టి ద
ర్భాగ్రమనీషుఁడౌట నిటు వ్యాఖ్యయొనర్చెడి,నింతపాటి ధీ
నాగ్రణి యున్న వాఁడె భువి నగ్రజులందు నొకండునేనియున్॥ 172

మ॥ ప్రతిమారాధన వేదమొప్పదను నప్రామాణ్యమాత్రాంత యీ
మతిమంతుండు లిఖించె† వేదములెపో మానంబు లద్దాని,కు
న్నతులౌ పండితు లెందఱో సలిపియున్నా రేతదర్థంబు మేల్
కృతులం గావున వానిఁజూడుముజనంబీయంతయున్ జ్ఞాతమా॥ 173

◆ 13వ సాక్షి యతనితో నేకీభవించినాఁడు. కాని తగాదావిషయములతో నంత పార్టీయుద్రేకమును కనఁబఱుపలేదు. 14వ సాక్షి యీ (గుంటూరు) తాలూకాలోని గారపాడను గ్రామములో గంగాధరస్వామిగుడిలో నభిషేకములు విశ్వబ్రాహ్మణులు చేయుదురని చెప్పును. 15వ సాక్షి తాడిపఱ్ఱుగ్రామములో విశ్వబ్రాహ్మణులచే బ్రహ్మేశ్వరలింగప్రతిష్ఠచేయఁబడినట్టు చెప్పెడిని. పై యుదాహరణములన్నియు విగ్రహములను బ్రతిష్ఠచేయునపుడు విశ్వబ్రాహ్మణులకుఁగూడ సంబంధమున్నట్టు ఋజువు చేయును.

*23 ప్రస్తుతాంశముమీఁద గ్రంథములను విచారించిచూచెద.ప్రతిష్ఠను గుఱించి చెప్పునవి యాగమములేయనుట నిర్వివాదము. వేదములు విగ్రహారాధన నొప్పుకొనవు గనుక వానిలో నాగమములను గుఱ్తించిన ప్రశంసలేదు.

---

† శ్రు॥ తైత్తిరీయకాణ్వసంహితా చతుర్థకాండము
సురూపాం ప్రతిమాం విష్ణోః ప్రసన్నవదనేక్షణాం
తామర్చయేత్తాం ప్రణమేత్తాం యజేత్తాం విచింతయేత్॥

*క॥ వేదమునవిగ్రహార్చన। లేదనునందాకనె యవలీలనెఱింగియుం
కేదియుఁ దెలిసికొనుటకున। నాదరముంజూపెనంటయమ్మున్నిభుదాన్,

తే॥ అదియెకారణమున నిప్పుడాగమాదు
లందలివిశేషములఁ దనకుం దెలుపఁగ
రాజమన్నారుకవిగారి రాజసభకుఁ
బ్రీతిఁ బిలిపించెనంట పేరేలనుండి॥ 176

క॥ ఈయనపిలిపించునుగా। కాయనయరుదెంచుఁగాక యరుదెంచినపైఁ
— జేయఁబడినట్టి కార్యం। బేయదియుంగానరాదొకించుకయేని॥

---

*కాని యాగమములు నీప్రస్తవిషయముచెప్పు గ్రంథములఁ జదువకనే నింతవఱకు నిరాదరముగాఁజూచినయంశము నిప్పుడు తెలిసికొనవలెనని బుద్ధి గలిగినందున బ్రాహ్మణుఁడును విశ్వబ్రాహ్మణుఁడునుగాక గొప్పపండితుఁడైన కాండూరి రాజమన్నారుగారిని గోర్టులో మధ్యవర్తిగా నేర్పఱచి యాగ్రంథములలోని విశేషముల నాకుఁ దెయఁజెప్పుటకై పేరేలనుండి పిలిపించితిని.

యజుర్వేదీయ మైత్రాయణసంహితా తృతీయకాండ ప్రథమప్రశ్నము.

శ్రు॥ పాషాణ లోహ మణి మృణ్మయ విగ్రహేషు పూజా పునర్భోగకరీముముక్షోః.

ఋక్సంహితా సప్తమాష్టకము

శ్రు॥ అదో యద్దారుః ప్లవతే సింధోరపారే, అపారుషం త దారభస్వ.

రామతాపిన్యుపనిషత్తులోని శివునిగూర్చిన రామవచనము

శ్రు। అవిముక్తే తవక్షేత్రే సర్వేషాం ముక్తిసిద్ధయే। అహం సన్నిహితస్తత్ర పాషాణప్రతిమాదిషు..........చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాశరీరిణః ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా.

ఋగ్వేదము

శ్రు॥ తవశ్రియే మరుతో మర్జయంత రుద్ర యత్తే జనిమ చారు చిత్రం
వ్యా. హేరుద్ర! తే, మరుతః, బ్రహ్మవిష్ణ్వాదిదేవాః, తవ, చారు, మనోహరం, చిత్రం అద్భుతం, యత్, జనిమ, లింగం, అస్తి, తత్, శ్రియే, ఐశ్వర్యాయ, మర్జయంతః, పూజయంతః, ఆసన్నితిశేషః.

షరా—ఇత్యాదులు పెక్కులున్నవి. గ్రంథవిస్తరభీతిచే వదలితి.

ఆ॥ సప్రమాణమైన సాక్ష్య మీయఁగలేదు
కోర్టువకీలుమీఁని కొంచెమేని
కోర్టువారివలనఁ గొని యధికారంబు
మఱి రిపోర్టునేని జరుప లేదు। 178

*ఆ॥ అర్చలంగుఱించి యడుగ మున్నిభుగారు
చెప్పె నవియె రెండు చివర కతఁడు
నోటుచేసికొనుచు నుడివినయవ్వాని
తీరుపున లిఖించెఁ దీసుపరియు॥ 179

క॥ పంచప్రశ్నాగమమున। మించెడినట్టియతఁడు చెప్పుమేల్విషయంబుల్
మంచిదొ చెడ్డదొయయ్యది। కాంచుదమన లేదుతత్ప్రకాశమునంగుర్

క॥ కోరుకొనెననియునది మా। న్నా రిరుపార్టీలు తద్ఘన గ్రంథముదే

---

*ఆయన పూజనీయములయిన యర్చారూపములు శాక్తములు దైవ్యములు పైశాచములు మానవములునని నాలుగువిధములనియు మనుష్యులకు మానవములతో సంబంధమనియు నవి యభిమానములు సామాన్యములు ప్రకృతములని తిరిగి మూడువిధములుగా విభజింపఁబడెననియు నైశ్వర్యముగలమనుష్యులచే స్థాపింపబడునవియభిమానవిగ్రహములనియు సామాన్యజనులచే స్థాపనచేయింపఁబడునవి సామాన్యవిగ్రహములనియు నవాయపుదినములలో స్థాపనచేయఁబడునవి ప్రకృతవిగ్రహములనియుఁ బ్రకృతములు జనులను రోగములద్వారమున బాధించుచు బలులను గోరునవియగుట నీచదేవతలనఁబడుననియు జెప్పుచుఁ బంచప్రశ్నాగమమను గ్రంథమును గోరుకొనెను గాని యుభయవాదులును దానిని దేలేకపోయిరి-నిర్ణయసింధువులో బ్రహ్మను బ్రాహ్మణులుమాత్రమే స్థాపనచేయవలెననియు విష్ణువును నాల్గుజాతులవారును మాతృదేవతల నెవరైనను స్థాపనచేయవచ్చుననియుఁ జెప్పఁబడియున్నది.-గ్రామదేవతలను దేవతలనితలఁచెడిచో నిర్ణయసింధువులో నెవరయినను స్థాపింపవచ్చునని చెప్పఁబడిన మాతృదేవతలు కావలెను. లేనిచో నవి శాస్త్రములలోనివి కావు. శూద్రులు దర్చకులుగా నున్నటువంటి విగ్రహముల బ్రాహ్మణుఁడు పూజచేయనే కూడదు. దావాగుళ్లలో గొల్ల కుమ్మరు లర్చకులుగా నున్నారు. వాది బ్రాహ్మణుఁడుగనుక యీదేవతలను బూజచేయుటకు వీలులేదు.

నేరక పోయిరనియు నీ! తీరున లిఖియించినాఁడు తీర్పరికనుఁడీ॥

తే॥ గొప్పపండితుఁడని తన్నుఁ గోర్టువారు
మించు వేడుకతోఁ బిలిపించినపుడు
గ్రంథసామగ్రితోడనే కదలిరాక
యేలరావలె నూరకే యితఁడు మొదలు॥ 182

కం॥ వచ్చియ వాకు చెవాకులు! చెచ్చెర నెవొ చెప్పి యెందొ చెలగున టన్నన్
దెచ్చెడి వారెవరయ్యాది! యెచ్చట నేన్ గలదొ లేదొ యింతకు నదియున్॥

*తే॥ శూద్రుఁ డర్చకుఁడుగ నున్న చోట బ్రాహ్మ
ణుఁడు పూజింపఁగూడదం చుండుఁగాక

---

* శైవధర్మము 76వ పుటలో శూద్రుఁడర్చకుఁడుగాఁ గలిగినటువంటి శివుని గాని విష్ణునిగాని పూజచేసిన బ్రాహ్మణునికి ముక్తిలేదని చెప్పఁబడియున్నది.

(24) బ్రాహ్మణు లెప్పుడును భగవంతుని ప్రక్కనుండి భక్తులాభగవంతుని దయకుఁ బాత్రులగులాగు సిఫారసుచేయుటకుఁగల పవిత్రత యెట్టిదైనను గాగ్రేయాగమములో విగ్రహములు చేయుట మొదలుకొని గుళ్ళలో స్థాపనచేయునంతవఱకు కడుపులోఁ బిండమెన్ని విధములుగా మాఱునో యన్ని దశలీ విగ్రహముకూడ ననుభవింపవలసి యుండునని చెప్పఁబడినందునఁ బ్రతిష్ఠప్పుడు మాన్యస్థానార్హుఁడు శిల్పాచార్యుఁడని చెప్పఁబడినట్లును నెపుడును విడనాడకుండ నుండవలసివచ్చి యతఁడు లేకుండ గడపుకొనుటకు వీలులేనట్లును గనఁబడెడిని. ప్రతివాదుల సాక్ష్యములోఁ జెప్పఁబడిన ప్రతిష్ఠలుచేయఁబడినచోట్లు ప్రతిష్ఠాసంబంధములోఁ బ్రతివాదులకుఁగల యధికారమును స్థిరపఱచును. ఎల్లవిగ్రహములను స్థాపనచేయుటకు హక్కు కలిగినవారు శిల్పాచార్యులే నాయను విషయమును గుఱించి నాయొక్క నిశ్చయాభిప్రాయము నీయనక్కఱలేదు. ప్రతివాదులు తాముగూడ శిల్పాచార్యుల తెగలోనివారమని చెప్పుకొనుట కేమియు నభ్యంతరమున్నట్లు కనఁబడదు. ఈదావాలో బ్రాహ్మణులవిషయమై కావలసియున్నది. వాది బ్రాహ్మణుఁడనని వాదించుచున్నాఁడు. నిర్ణయసింధువులో శూద్రుఁడర్చకుఁడుగాఁ గలిగినటువంటి విగ్రహములను బ్రాహ్మణులు పూజించిన నరకమును బొందుదురని చెప్పఁబడియున్నది. వాది యటువంటి నరకమును గోరుకొనక పోవచ్చును. సాక్ష్యమునుబట్టి తెలియుచున్న సామాన్యముగ జరుగు క్షుద్రదేవతలఁబూజచేయుట కానికి జంతువుల బలియిచ్చుట బ్రాహ్మణులయొక్క యనిష్టమును బుజావుచేయుచున్నవి

అద్ది శివ కేశవులవిషయం బెకాని
గ్రామదేవతవిషయమై కాదు కాదు॥ 184

ప్రస్తుతపుదేవతలు శివుఁడుగాని విష్ణువుగాని యయిన నాయుద్దేశ మేలాగున్నప్పటికిఁ బోలేరమ్మ పాతపాటమ్మ మొదలగు గ్రామదేవతల ప్రతిష్ఠ వాదియు వాదికులమువారును మాత్రమే చేయవలెనని లేదని నేను జెప్పవచ్చును-కనుక మొదటిసారాంశము వాదికననుకూలముగాఁ దేలినది.

(25) 2 వసారాంశము-మొదటిసారాంశపువాదములో వాడుకనుబట్టియు ,, శ్లోకయాగమమునుబట్టియుఁ బ్రతివాదికులమువారికిఁ బ్రతిష్ఠాసమయములో నెక్కువ ముఖ్యమైన భాగముండుటనుబట్టియుఁ బ్రకృతదేవతలుగాక యింకొక యెక్కువదేవుఁడయినప్పటికి మైలపడనేరఁడు. కనుక యీ దావాదేవతలవిషయమై చెప్పనవసరములేదు-అవి మయిలపడనేలేదు-రెండవసారాంశముకూడ వాదికననుకూలముగానే తీర్మానించితిని.

(26) మూడవసారాంశము. వాది నష్ట మెట్లడుగుచున్నాఁడో నాకుఁ దెలియదు. గ్రామదేవతలను బూజచేయుట కర్హతయున్నదని యనుకొనినప్పటికి సహస్రసంఖ్యాకజనులలో వాదియు నొకఁడు. దావా బ్రాహ్మణసంఘముపక్షమునఁ దీసికొనివచ్చినవాఁడు కాఁడు. సంఘముపక్షమునఁ దీసికొనివచ్చి తరువాత దా నొక్కఁడే దావా నడపినాఁడు. ద్విజసంఘముతరఫున దావానడపుట కుత్తరువిచ్చినట్లు ంచినప్పటికి లెక్కకెక్కువయిన ముఖ్యసంఘమును వదలిపెట్టినాఁడు. పూజచేయువారిలో నధికసంఖ్యాకులు శూద్రజాతిలోనుండిరి. వారిపక్షమునఁగూడ నేజంటుగానుండుట కేర్పఱచుకొలేదు. ఆప్రతిష్ఠకు వారు తృప్తిఁ జెందియుండిరి. ఇప్పటికి యినను దమ్ము నెమ్మదిగానుంచిరచో ననేకవందనము లొనరింతురు. ఎవరివల్లను నధికారముఁ బొందిన యేజంటుకాఁడుగనుక హైందవసంఘమునకుఁగా నాయన కేమియు నష్టముకట్టియిచ్చుటకు వీలులేదు-ఆయన యింకొకప్రతిష్ఠ చేయఁబూనుకొనుట కేమియు విధిలేదు-తానా పూజలో సంబంధముగలిగించుకొనుటకు వీలులేదుగనుక తనకుఁగలిగిన పారమార్థికనష్టమునకుఁగాను బ్రతిఫలము కోరవలసియుండఁగాఁ దిరిగి ప్రతిష్ఠచేయుటకుఁ గావలసిన ద్రవ్యమిప్పించుమని కోరినాఁడు-పారమార్థికనష్టమునుగోరినను దానికి సమానముగాఁ జెప్పఁదగిన ప్రాపంచికవస్తువు లేమియు నుండనేరవుగనుక పారమార్థికనష్టము ద్రవ్యరూపముగా నిర్ధారణచేయుటకు వీలులేదు.

*చం॥ శిలలు పురాతనంబులయి చేడ్పడియుండఁగ నూత్నవిగ్రహాల్
నిలిపితిమంచు నాన్నరున నిక్కము వారలె తెల్పియుండఁగన్
దొలిప్రతివాది కొక్కనికె తోరపుజోక్యముగాసి తక్కినా
రలకుఁ బ్రతిష్ఠ లేదనుచు వ్రాసిన మున్సిఫుగారి నెన్నఁ దా॥ 185
†క॥ మతవిద్వేషముఁ బెంచెడి
మతితో నే నుంటిననెడి మాట యనృతమా
ఇతరులవ్రాఁత లనృతమని
మతిఁదోఁచినఁ బ్రతిలిఖించుమాట నిజముసూ॥ 186

కాబట్టి నష్టమును గుఱించినదావాకూడ నిల్వఁదగినదికాదు. విశ్వబ్రాహ్మణులు సంబంధముపుచ్చుకొనుటవలన దేవతాశిల లపరిశుద్ధములైనవనికాని ముం దపరిశుద్ధము లగునని కాని ఋజువుకాలేదుగనుక యింజక్షన్ గూడ నిప్పించుటకు వీలులేదు. ఈసారాంశముకూడ వాదికి విరుద్ధముగాఁ దీర్మానించితిని

(27) ఈదావాయందొక విచిత్రమున్నది. 1వ ప్రతివాది యీప్రతిష్ఠచేయుటకుఁ బిలువఁబడిన యన్యగ్రామవాసి. గ్రామస్థులు సొమ్మునిచ్చి యేర్పఱచుకొన్న యేజంటు. వాది ప్రత్యేక మాయనమీఁద వ్యాజ్యము దెచ్చుటకుఁ గారణములేదు. ఏమేనియున్నను నాయన చచ్చినందువలన సంక్షేపించుకొనవలసియుండెను గాని తరువాతఁ గూడ వాజ్యమును నడపఁగూడదు.

* 2 మొదలు 5 వఱకైన ప్రతివాదులకీప్రతిష్ఠతో నేమియు సంబంధము కలిగియున్నట్లు తోఁపదు. వారు ప్రతివాది సంఘమునకుఁ జేరియుండుటయేతప్ప నితరకారణ మేమియు లేదు. వారిలో నెవరైన నక్కడ నుండినారనుటకుఁగూడ సందేహమే. కొంతమంది యక్కడ లేమనికూడఁ జెప్పుచున్నారు. వారిమీఁద వ్యాజ్యమునకుఁ గారణము లేనట్లు తీర్మానించుచున్నాను. వాదికీవ్యాజ్యము జరిగింపవలెనని యభిప్రాయమున్నదిగనుక యిందు ముఖ్యముగాఁ బ్రతివాదులుగాఁ జేర్పఁదగినవారు దీనికిఁ జందావేసి ప్రతిష్ఠ యేర్పాటుచేసిన తన గ్రామపువారయియున్నారు

† ఆయన నిశ్చయముగాఁ జాలకాలమునుంచి యుభయవాదులయొక్క మనస్సులను గలంచెడి బ్రాహ్మణులెక్కువ విశ్వబ్రాహ్మణులెక్కువ యనెడి వాదము ద్వారముననైన గోపమును బుట్టించువిషయమై పోరాడవలెనను నుద్దేశముతో నున్నవాఁడు.

తే॥ బ్రాహ్మణుల మేమెయనుచు నీబత్తు లెలమి
వాదములుచేయ నయ్యది వలదటంటి
ఉత్తవాదులెకాక మాయూరిలోఁ బ్ర
తిష్ఠయే సేయ వ్యాజ్యంబు తెచ్చియుంటి॥ 187
ఉ॥ + వ్యాజ్యము తేకమున్నె రహి వారి ప్రబోధిని సాఁగుచుండ్ జగ
త్పూజ్యతఁగన్న బ్రాహ్మణుల దూషణసేయఁ గ్రుధగ్నిమంటలో
నాజ్యమువోసినట్లగుడు నప్పుడునిల్పితి నేను బత్రికన్
ద్వ్యాజ్య భవద్దురూహయని త్వాష్ట్రజనాళిగుఱించి తెల్పుచున్॥
తే॥ వరుస యిదికాని నే మతవైరములను
మెండుసేసెసితలఁపుతో నుండ లేదు
తథ్యమెఱఁగింపవలెనన్న తలఁపెకాని
యొరుల దూషింపవలెనన్న యూహకాదు॥ 189
తే॥ ఏను స్వయముగ లిఖియించు నెల్లవిషయ
ములను నొకటేని యనృతంబు గలిగెనేని
తల్లిత్రోడను మర్యాదఁ దప్పినట్లు
బ్రహ్మహత్యకుఁగూడఁ బాల్పడినయటు॥ 190
తే॥ వ్రాసవిశ్రమములఁగూర్చుపట్లనుండు
వృద్ధిసంకోచములకేమి విడువుఁడద్ది
ఎఱఁగి యయథార్థవిషయంబు నేనువ్రాయ
సాహసింపనుజనులార! సత్యమిద్ది॥ 191
తే॥ కలగ్రుణంబులనెల్లను గప్పిపుచ్చి
లేనిదోసఁగులఁజూపిరతులీలమెఱుని
ప్రాజ్ఞులయ్యు నసూయాప్రభావమునను
నవనిజనములు తెలుచు మహాత్ములందు॥ 192
*క॥ చీదఱపుట్టించినదఁట! నాదగు వ్యవహారమకట! న్యాయమేగునకున్

+ ఆత్మఘనతను దెలుపుకొనుటకుఁగా నుభయవాదులు నభినవసరస్వతీప్రబోధినుల ద్వారమునఁ గ్రోధమును వెళ్ళఁగ్రక్కుచున్నవారు.

* ఈదావా చీదఱపుట్టించునటువంటిది కర్చులతోఁ ద్రోసివేయుటయైనది.

నాదురదృష్టము చేయఁగ । బ్రాదుర్భవమయ్యెనతనిపాలిటికది యుష్ట॥
తే॥ స్వర్ణకృద్వాదములును దత్సాక్ష్యములును
వానిపైఁ జేయఁబడిన తీర్మానములును

1912 సంవత్సరం మార్చి 30 వ తేది ఫబ్లీకు కోర్టులో నీతీర్పు చెప్పఁబడినది.

సి. రంగనాయకులు,
అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫ్

విచారింపఁబడిన సాక్షులు.

వాదితరఫు

1 వల్లాది రామకృష్ణశాస్త్రి సోమయాజులు 2 శిష్టా సీతారామశాస్త్రి 3 చెళ వెంకటశాస్త్రి 4 జానపాటి పట్టాభిరామశాస్త్రి (వాది) 5 జానపాటి చినప్పం కూరపాటి వెంకయ్య 7 కొత్త కోటయ్య 8 తాడువాయి కోటయ్య 9 గొబ్బి నాగన్న 10 బొమ్మిరెడ్డి వీరాస్వామి 11 కాపూరి సుబ్బఁడు 12 అన్నంగి నారాయఁడు 13 ఇంకొల్లు రంగనాయకి 14 గొట్టిముక్కల ముత్తాయు.

ప్రదివాదులతరఫు.

1 నందిగామ కాశీపతి 2 ఎలవర్తి యాంజనేయశాస్త్రి 3 జానపాటి రంగయ్య 4 ఉన్నము చినవీరయ్య 5 పారెళ్ళ వీరన్న 6 తుమ్మపూడి పకీరుగాఁడు 7 తాంద్ర సూరయ్య 8 తూము జయరాముఁడు 9 బొమ్మిరెడ్డి సూర్యనారాయణ 10 బండారు సిద్దప్ప 11 తక్కెళ్ళపాటి వీరేశలింగాచార్యులు 12 భార్గవరపుఁ బెదయచ్చయ్య 13 గుండాల ముత్తయ్య 14 నల్లూరి నాగయ్య 15 మువ్వా పాపారాయఁడు 16 పోచంపల్లి బసవయ్య 17 మందపాటి పరశురాముఁడు.

డాఖలయిన దస్తావేజులు.

వాదితరఫు.

ఏ. మనుధర్మశాస్త్రము పేజీ, 37, 487, 581, 85, 585, 589, మరియు 90
బి. పరాశరధర్మశాస్త్రము (పేజీ 31)
సి. నిర్ణయసింధువు (పేజీ 192 మరి 213)
డి. జైమినీయన్యాయమాలావిస్తరము (పేజీ 310)
ఇ. విజ్ఞానేశ్వరీయము (పేజీ 14 మరి 15)
యఫ్. అష్టాదశస్మృతి (పేజీ 22 మరి 23)
యఫ్ (1) సూతసంహిత (పేజీ 50)

నాకుఁ బుట్టించె జీదఱ్ఱయీకతమున
నింక సంక్షేపమొనరింతు నీపరిశంస

జి. విష్ణుస్మృతి (పేజీ 10)
హెచ్. మార్కండేయపురాణము (పేజీ 53)
జే. గురుబాలప్రబోధిక (పేజీ 255 మరియు 256)
కే. నారదస్మృతి (పేజీ 62)
యల్. వైద్యనాథదీక్షితీయము (పేజీ 52)
యమ్. వాచస్పత్యము (వాల్యుము 5 పేజీ 4791)
యన్. ఆంధ్రమహాభారతము (వాల్యుము 1 పేజీ 60 మరియు 185)
ఓ. 10-10-6 వ తేది ప్రతివాదులతరఫు 3 వ సాక్షికైఫియ్యతు, గుర్జాలసబ్ మేజస్ట్రేటుగారియెదుట, నెం 190/06 రు కేసులో నిచ్చినది.
పి. మత్స్యపురాణము (పేజీ 323, 329, మరియు 330)
క్యు. బ్రహ్మాండమహాపురాణము (పేజీ 93 మరియు 94)
ఆర్. మీమాంసాదర్శనము (పేజీ 686 మరియు 588)
యస్. దేవీభాగవతము (పేజీ 547)
టి. విష్ణుతిలకము (పేజీ 165)
యు. 2-10-06 వ తేది గురిజాలసబ్ మేజస్ట్రేటు కోర్టుఫయిల్ నెం 160/06 రు కేసులో మొదటప్రతివాది కైఫియ్యతు.

ప్రతివాదులతరఫు.

1 పురుషసూక్తభాష్యము (పేజీ 13. 14 మరియు 19)
2 వజ్రసూచికోపనిషత్తు (343, 748 మరియు 749)
3 కృష్ణయజుర్వేదము (పేజీ 85 మరియు 93) తైత్తిరీయసంహిత
4 కృష్ణయజుర్వేదము (పేజీ 10) బ్రాహ్మణభాగము)
5 నానార్థరత్నమాల (పేజీ 246)
6 సిద్ధాంతకౌముది (పేజీ 326)
7 ఆపస్తంబశ్రౌతసూత్రము (పేజీ 240)
8 బ్రాహ్మణోత్పత్తిమార్తాండము (పేజీ 562)

చం॥ మునిసభగారితీరుపున మోదము నాకుఘటింపసుంట నా
యనపయినున్న న్యాయపతియాంతికమందు నపేలుచేయుంద

9 కృష్ణయజుర్వేదము (తైత్తిరీయసంహిత) 8వ యధ్యాయము 4 వ కాండము పేజీ 41 (ఏ) డిటో డిటో పేజీ 92, 1 వ భాగము 5 వ యధ్యాయము 2 కాండము

10 విష్ణుపురాణము (పేజీ 94 మరియు 286)

11 భాగవతము (పేజీ 201, 490 మరియు 491)

12 మనుస్మృతి (పేజీ 77, 376, మరియు 550)

13 గార్గేయాగమము (పేజీ 2, 8, 15, 16, 29, 30, 32 మరియు 38)

14 కపిలగీత (3 వ యధ్యాయము పేజీ 24)

15 విశ్వబ్రహ్మోపనిషత్తు (పేజీ 2, మరియు 3)

16 నిరుక్తము (ఉత్తరషట్కి) పేజీ 310 మరియు 316)

17 ఋగ్వేదసంహిత (పేజీ 464 మరియు 467 (ప్రథమాష్టకము)

17 (ఏ) ఋగ్వేదము(ద్వితీయాష్టకము) పేజీ 221, 223 మరియు 225)

17 (బి) డిటో (తృతీయాష్టకము) పేజీ 138 మరియు 169)

17 (సి) డిటో (చతుర్థాష్టకము) పేజీ 356)

17 (డి) డిటో (అష్టమాష్టకము) పేజీ 35)

18 ఐతరేయబ్రాహ్మణము (పేజీ 764)

19 అగ్నిపురాణము (పేజీ 52, 53, మరియు 57)

20 వాల్మీకిరామాయణము (పేజీ 34)

21 కాశీఖండము (పేజీ 622)

22 శైవధర్మము (పేజీ 76)

23 నిర్ణయసింధువు (పేజీ 240 మరియు 241)

24 నాగరఖండము (పేజీ 14, 17, 18, 26, 27 మరియు 31)

24 (ఏ) డిటో తెలుఁగు

25 సంస్కృతశబ్దార్థకల్పతరువు (పేజీ 602)

సి. రంగనాయకులు,

అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫ్.

ధ్యనుఁడు విమర్శఁజేసి కుతుకంబునసిచ్చిన * తీరుమానముఁ
వినిచి యనంతరంబునను విశ్రమముం గయికోఁ దలంచితిఁ॥

గుంటూరు టెంపొరరీ సబ్ జడ్జివారికోర్టులో మహారాజశ్రీ ఏ. సాంబమూర్తిఅయ్యరు,
అవర్గలు బి.ఏ బి యల్ సబ్ జడ్జి

1915వ సంవత్సరము 25వ సెప్టంబరు శనివారము.

1915వ సంవత్సరము, నెం 4రు అప్పీలు

గుంటూరు జిల్లాకోర్టు ఫయిల్ 12వ సంవత్సరము, నెం 324గు అప్పీలు

జానపాటి పట్టాభిరామశాస్త్రి — అప్పిలెంటు.

1 నందిగామ కాశీపతి
2 సిరిపురము భిక్షాపతి
3 నందిగామ చినబ్రహ్మము
4 జుజ్జూరు మల్లయ్య
} రెస్పాండెంట్లు.

గుంటూరుఅడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫ్ కోర్టుఫయిల్ 1911వ సం॥ నెం26రు అసలుదావాలో 30-3-1912వ తేదిని కోర్టువారిచేఁ జేయఁబడిన డిక్రీమీఁది యప్పీలు.

అసలు, నెం26/1911రులోని పార్టీలు

వాది-జానపాటి పట్టాభిరామశాస్త్రి

ప్రతివాదులు- వోలేటి లక్ష్మయ్యవగైరాలు

1915వ సం॥ అగష్టు6, 31వ తేదీల నప్పిలెంటుతరఫు ప్లీడరు రంగావఝ్ఝుల హనుమయ్య, రెస్పాండెంట్లతరఫు ప్లీడరు మాడభూషి వెంకటనరసింహాచార్యులుగార్లచే హీరింగుచేయఁబడి యీరోజువఱకు ఆలోచననిమిత్తము వాయిదా వేయఁబడి కోర్టువారిచే నీరోజునఁ జేయఁబడిన తీర్మానము.

1. గుంటూరుఅడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫ్ కోర్టు, నెం26రు డిక్రీమీఁద నిదిఅప్పీలుఅయినది.

2. జాతిచే బ్రాహ్మణుఁడైన యీవాది దావాగ్రామములోనుండిన 2 గ్రామదేవతలైన పోలేరమ్మ పాతపాటమ్మలకుఁ బ్రాణప్రతిష్ఠచేయునధికారము తనకును తనజాతివారికినిమాత్రమే కలదని నిర్ధారణచేయుట కీదావా తెచ్చినాఁడు. వాది యింకను ప్రతివాదులు బ్రాహ్మణులుకారనియు దావాదేవతలకుఁ బ్రతిష్ఠచేయునధికారము లేదనియు 1906వ సం॥లోఁ బ్రతిష్ఠజరిగించు విగ్రహములు బ్రాహ్మణుల కపూజ్యములు చేసిరనియుఁ జెప్పుచు నికనెప్పుడును నిట్టిపనిచేయకుండఁ గోర్టువారి యింజక్షన్ గోరుచున్నాఁడు.

సీ॥ ఏఁ బుట్టిపెరిఁగిన దేసంఘమందో యా
సంఘంబె బ్రాహ్మణజాతిమనియు

తిరిగి విగ్రహములఁ బూర్వపద్ధతిని బూజార్హములుగాఁ జేయుటకై జరుగవలసిన సంప్రోక్షణకయ్యెడికర్చు రు 190 లు నిప్పించవలసినదనియుఁ గోరుచున్నాఁడు. ప్రతివాదులు తద్గ్రామములోని యితరబ్రాహ్మణులతరఫునఁగూడ నీవాది దావా చేయలేదనియు నందువలన బ్రాహ్మణులందఱితరఫున నీదావా నడపుటకు వీలువేదనియు దావాలోఁ జెప్పబడిన దేవతలకు బ్రాహ్మణవర్ణ పూజ చేయఁబడుటలేదనియుఁ దమ రాదేవతాశిలలకు సంప్రోక్షణ చేయలేదనియుఁ బ్రతిష్ఠచేయుటకుఁ దమతెగవారి కధికారముకలదనియు నష్టము చాల హెచ్చుగా వేసిరనియు నది యిప్పించవలసిన యవసరము లేదనియుఁ జెప్పిరి. ఈదావాలో నాన్సరు దాఖలుచేసినతర్వాత బ్రాహ్మణులందఱితరఫునఁ దనను బనిచేయనీయవలసినదని వాది పిటీషన్ బెట్టినాఁడు. ఆపిటీషన్ ప్రతివాదులాక్షేపించిరి. అందుపైఁ ద్రోసివేయఁబడినది. అందుపైని దావాయాలయములోఁ దానుగూడఁ బూజచేయువాఁడై యైనందున స్వంతహక్కులోనే దావానడపుటకు వాది కోరినాఁడు. క్రిందికోర్టువారు దావా యొరులఁ గష్టపెట్టనుద్దేశించి వేసినదిగా నెంచి త్రోసివేసిరి. మఱియు వాది యితరులైన యెవరితరఫునను దావా లేక స్వయముగానే తెచ్చినందునను దన కాముష్మికనష్టముకలిగియుండఁగా నట్టినష్ట మిప్పించుఁడని కోరనందునను నష్టముకూడ నిప్పించుటకు వీలులేదని తీర్మానించిరి. డిక్లరేషన్ విషయములోను నింజక్షన్ విషయములోను గోర్టువారుచేసిన తీర్మానముమీఁదనే వాది యప్పీలు దాఖలుచేసినాఁడు.

(3.) తీర్మానించవలసినవిషయము. లేవనఁగా

దావా దేవతాశిలల ప్రతిష్ఠచేయుటకు బ్రాహ్మణులకుమాత్రమే యధికారముకలదా?

2. 1916వ సంవత్సరములోఁ బ్రతివాదు లట్టిప్రతిష్ఠ చేసినారా? అట్లుచేసినయెడలఁ దద్దేవతలఁ బూజించువారిలో నొకఁడైనవాదికి స్వంతహక్కుతో దావా తెచ్చుటకుఁ గారణమైన యపవిత్రపుఁబనిని జేసినారా?

3 వాదికి నింజక్షన్ డిక్లరేషను నీయఁదగియున్నదా?

కలహకారణులైన కమసాలిజనులది
సంకీర్ణ సంకర జాతియనియు

(4) ఆన్సరులోఁ బ్రతివాదులు వాది బ్రాహ్మణుఁడు కాఁడని చెప్పియుండలేదు. శ్రుతిస్మృతిపురాణేతిహాసాదుల నుభయవాదులుం బ్రమాణముగా నంగీకరించుచున్నారు. ఈప్రమాణములనుబట్టి యాజనము బ్రాహ్మణునకువిధింపఁబడినకర్మలలో నొకటియైయున్నది. ప్రస్తుతపుదేవాలయములలో విగ్రహములకుఁ బ్రాణప్రతిష్ఠచేయుకర్మము యాజనములోఁ జేరినదియనియు నుభయవాదులు నొప్పుకొనుచున్నారు. ప్రతివాదులు బ్రాహ్మణులు కానందునఁ బ్రతిష్ఠాధికారములేదని వాది చెప్పుచున్నాఁడు. విగ్రహములను గుఱించియు నట్టిసమయములందుఁ జేయు కర్మలంగుఱించియుఁ జెప్పెడి యాగమములు ప్రమాణములు కావని యెవరును గట్టిగా వాదించియుండలేదు. తమకుఁ బ్రతిష్ఠాధికారముకలదనిచెప్పుటకై ప్రతివాదు లాగమములే ప్రమాణములని చెప్పుచున్నారు. ఆగమములుచెప్పురీతిని బ్రతివాదులు ప్రాణప్రతిష్ఠ చేయవచ్చునాయనునదిప్రశ్నయైయున్నయది. ప్రతివాదులు మొదట వాది బ్రాహ్మణుఁడని యొప్పుకొన్నను నీవిషయమైజరిగిన విచారణలో నుభయవాదులకు నుద్రేక మెక్కువయగుడు వాదితన పక్షమున 8 మొదలు 14వఱకు సాక్షులను విచారించినప్పుడు ప్రతివాదులు మరల వాది బ్రాహ్మణుఁడు కాఁడని చెప్పఁదలంచినట్లు కనఁబడుచున్నది. ప్రతివాదులతరఫు 10,16 17 సాక్షులు వైదికబ్రాహ్మణునియింటిలో మేము భోజనముచేయమనియు నట్లుచేసినచో మమ్ముఁ గులమునుండి బహిష్కరింతురనియుఁ జెప్పునటులఁ గొన్నిప్రశ్నలడుటకుఁ గ్రిందికోర్టువా రొప్పుకొనినట్లు కనఁబడుచున్నది. సంఘసంస్కారి శిరోమణిమతముకంటెఁగూడ నీసాక్ష్యములో హెచ్చుపోకడపోయినట్లు నాకుఁ గనఁబడుచున్నది. కాఁబట్టి పైనిజెప్పిన మూజుమానిసాక్ష్య మెక్కువ యుద్రేకముకలదిగానున్నందువలనను నిజమునకుఁ జాల దూరముగానున్నందువలనను దీనినిబట్టి నిశ్చయించుటకు వీలులేదు. అనేకసహస్రసంవత్సరములక్రిందటి గ్రంథములలోఁ జెప్పఁబడినవియు బ్రాహ్మణులకుండఁదగినవియు నగు ధర్మములవిషయమై క్రిందికోర్టువారు ప్రమాణములను జర్చించి యట్టిప్రమాణములలోఁ జెప్పఁబడినధర్మము లిప్పటిబ్రాహ్మణులందు లేవని కనిపెట్టిరి. అది యెట్లున్నను నీవ్యాజ్యములో, గోర్టువారు నిర్ణయింపవలసినవిషయము ప్రతివాదులు బ్రాహ్మణులగుదురా కానియెడల విగ్రహస్థాపనచేసి ప్రతిష్ఠచేయుట కధికారమున్నదా యనునదియైయున్నది.

ఆజాతివారల కర్చాప్రతిష్ఠలో
లేశమే నధికృతి లేదటనియు
వారు మద్గ్రామదేవతలఁ బ్రతిష్ఠింప
నస్మదర్చకు భంగమయ్యెననియు
వాని మరలఁ బ్రతిష్ఠింపవలయుననియు
ఇందులకునగువ్యయము నిప్పించుఁడనియు
ఎన్నఁడిటుచేయనటు లాజ్ఞ యీయుఁడనియు
నాదువ్యాజ్యంబునందుండు వాదమిదియ॥ 196

ప్రతివాదులు తాము విశ్వకర్మబ్రాహ్మణులో విశ్వబ్రాహ్మణులో యగుదుమని చెప్పుదురు. కాని బ్రాహ్మణవిభాగమున్న యేగ్రంథమందును విశ్వ (కర్మ) బ్రాహ్మణులు కనఁబడరు. ప్రతివాదులు జన్మమాత్రముననే వాడిని బ్రాహ్మణుఁడని పిల్చుటకు వీలులేదని చెప్పుచు వెంటనే మేము విశ్వకర్మసంతతివారముగనుక బ్రాహ్మణులమని చెప్పుదురు. పుట్టుకనుబట్టి యొకఁడొక్కజాతివాఁడగునా కాదాయని విశేషముగాఁ జర్చింపవలసిన యవసరము లేదు-ఏలయనిన? ఈవిషయము ప్రమాణగ్రంథములలో స్పష్టముగా నున్నది. వాదుకనుబట్టియు నాచారమునుబట్టియు నదియే సంగతి తేలుచున్నది. ఇందువిషయమై యేదేని ప్రమాణము కావలసియున్నయెడల నే నీక్రింది ప్రమాణములఁ గనబఱచుచున్నవాఁడను.

మనుః సర్వవర్ణేషు తుల్యాసు పత్నీ ష్వక్షతయోనిషు
ఆనులోమ్యేనసంభూతాః। జాత్యా జ్ఞేయాః తఏవహి॥

అన్ని జాతులవారికిని వర్తించెడి విధి యేమనఁగా నవివాహితలుగానున్న యాఁడువాండ్రు తమజాతివారిని బెండ్లిచేసికొన్నందువలనఁ బుట్టినవారానులోమ్యధర్మమును బట్టి తలిదండ్రులజాతివారే యగుచున్నారు-అవివాహితయనఁగా మొద లోకపురుషునిచేత ననుభవింపఁబడని ప్రజోత్పాదకస్థానముగలది.

అనార్య మార్యకర్మాణాం ఆర్యం చానార్యకర్మిణం
సంప్రధార్యాబ్రవీద్ధాతా నసమౌ నసమావితి॥

బ్రాహ్మణేతరకర్మలుచేయుబ్రాహ్మణుఁడును బ్రాహ్మణకర్మలుచేయు బ్రాహ్మణేతరుఁడును సమానులుకారని బ్రహ్మదేవుఁడు చెప్పియున్నాఁడు. ఈవిషయములో వాదిపక్షపు 1 వ సాక్షి (మల్లాది రామకృష్ణశాస్త్రిసోమయాజులవారి) సాక్ష్యము చూడవలసినది.

సీ॥ ఏఁబుట్టి పెరిఁగిన దేసంఘమందో యా
సంఘంబె బ్రాహ్మణజాతమనియు

వైశేష్యాత్ ప్రకృతిశ్రైష్ఠ్యాత్ నియమస్యచధారణాత్,
సంస్కారస్యవిశేషాచ్చ వర్ణానాం బ్రాహ్మణః ప్రభుః

జాతులవిషయమై చర్చించునపుడీ పైశ్లోకము చెప్పఁబడినది. తన వర్ణోత్కృష్టతవలనను ప్రకృతి (సత్వరజస్తమోగుణములయొక్క కూడిక) యొక్క యాధిక్యమునను నియమములజరుపుటవలనను గర్భాధానపుంసవనాది సంస్కారములవలనను బ్రాహ్మణుఁడు హెచ్చుగాఁ జూడఁబడుచున్నాఁడని దీనియర్థము

గీత॥ బ్రాహ్మంకర్మ స్వభావజం

బ్రాహ్మణులు పుట్టుకలోనే ప్రకృతిలో నవసరమైన మేళనము కలిగియున్నవారు.

ఆపస్తంబః॥ బ్రాహ్మణః జన్మతశ్శ్రేయాన్
బ్రాహ్మణుఁడు పుట్టుకవలననే యితరజాతులవారికన్న శ్రేష్ఠుఁడు.

దేవలః॥ బ్రాహ్మణ్యాం బ్రాహ్మణాజ్జాతః సంస్కృతో బ్రాహ్మణోభవేత్
బ్రాహ్మణపురుషునకు యథావిధిగా వివాహితయైన బ్రాహ్మణస్త్రీయందుఁబుట్టి గర్భములో నున్నప్పుడును బుట్టినతర్వాతను గావలసిన సంస్కారము లైనవాఁడు బ్రాహ్మణుఁడగును.

మనుః॥ ఉత్పత్తిరేవవిప్రస్య, మూర్తిః ధర్మస్యశాశ్వతీ
సహిధర్మార్థముత్పన్నో బ్రహ్మభూయాయకల్పతే

బ్రాహ్మణునివిషయములో బుట్టుకయేధర్మముయొక్క శాశ్వతమైన యాకారమైయున్నది. ఏలయన ధర్మాచరణమునకును మోక్షార్థమును నతఁడు పుట్టినాఁడు

మనుః॥ బ్రాహ్మణా బ్రహ్మయోనిస్థాః యేస్వకర్మణ్యవస్థితాః।
తే సమ్యగుపజీవేయుః, షట్కర్మాణి యథాక్రమం॥

బ్రాహ్మణునివలన బ్రాహ్మణస్త్రీయందుఁబుట్టి బ్రాహ్మణధర్మముల నడుపుచుండువాఁడు జీవికకు నిర్ణయింపఁబడిన షట్కర్మలు చేసికొని జీవింపవచ్చును.

మనుః॥ శూద్రాయాం బ్రాహ్మణాజ్జాతః, శ్రేయసాచేత్ప్రజాయతే
అశ్రేయాం శ్రేయసీంజాతిం గచ్ఛత్యాసప్తమాద్యుగాత్,

శూద్రస్త్రీయందు బ్రాహ్మణునివలనఁ బుట్టిన పురుషుఁడు సత్కర్మలుచేసినట్లయినఁ బుట్టుకవలనఁ దక్కువకులపువాఁడైనను నేడుతరములలో నుత్కృష్టజాతిని బొందవచ్చును.

కలహకారణములైన కమసాలివారిది
సంకీర్ణ సంకర జాతియనియు

(5) ఉభయవాదులును దాఖల్ చేసినపుస్తకములలోఁ గొన్ని ప్రమాణముల నియుఁ గొన్ని యీవ్యాజ్యెముతో సంబంధములేనివియు వినియుండనివియు ననియుఁ గొన్ని యిటీవల బ్రాహ్మణులమని చెప్పుకొనువారిచేఁ గల్పింపఁబడినవనియుఁ జెప్పుదురు. ఐతే, ప్రమాణములైన గ్రంథములందుమాత్ర మీప్రతివాదులు పుట్టుకవలనగాని వృత్తివలనఁగానికర్మలవలనఁగాని రథకారులనికాని లేక శిల్పులనికాని వాడఁబడియున్నది. లోకములో మనుష్యులందఱును భ్రాతృభావముతో నుండవలసినదిగాను దేవుని దండ్రిఁగాఁజూడవలసినదిగాను జెప్పెడి వేదాంతశాస్త్రము ప్రస్తుత మీకేసులోనిసాక్షుల వివాదాంశమునకు సంబంధించినదికాదు కాఁబట్టి యీలోకములో మనుష్యజాతి పలువర్ణములుగా విభాగింపఁబడియున్నదను దానిమీఁద నే యీకేసు తీర్మానముచేయవలసియుండును. విశ్వకర్మశబ్దము యోగమందు రూఢియందును నుపయోగింపవచ్చును. ప్రతివాదులుదాఖల్ చేసిన ప్రమాణగ్రంథములలోని యెగ్జిబిటు 3, 4, 17 (కృష్ణయజుర్వేదము ఋగ్వేదము) లలోఁ జెప్పఁబడినటువంటియుఁ బ్రతివాదులులచేఁ దమ మూలపురుషుఁడుగాఁ జెప్పుకొనఁబడునట్టియు విశ్వకర్మపరాత్పరుఁడుగాని శిల్పి కాఁడని తెలియవచ్చెడిని. సామాన్యముగా నలుగురూహించుప్రకారము కులమనునదిమతసంబంధమైనదియు సంఘసంబంధమైనదియు నైయున్నది. వాడుకనుబట్టియుఁ బేరునుబట్టియు బ్రాహ్మణుఁ డెవఁడైనదియు నొకమనుష్యుఁ డేకులమునకుసంబంధించినవాఁడైనదియుఁ జెప్పుట కేలాటిసందేహము నుండదు. మునిసిభుగారు చాల శ్రమపడివ్రాసినప్రకారము ప్రస్తుతకాలపుబ్రాహ్మణులకుఁ బూర్వగ్రంథములలోఁ జెప్పఁబడినప్రకారము తమపూర్వికులకుండిన పరిశుద్ధత మొదలైనగుణములు లేకపోవచ్చును. అయితే, ఈకాలపున్యాయస్థానము లీ కాలమున సంఘమున్నపద్ధతినిబట్టి న్యాయ్యమైనతీర్మానము చేయవలసియున్నది. కావునఁ బూర్వకాలపుగుణగణములనుబట్టి బ్రాహ్మణత్వమును దీర్మానించుట యసంభావ్యము. పైనిజెప్పినప్రమాణములవలన బ్రాహ్మణునకును బ్రాహ్మణికిని బుట్టినందువలననే బ్రాహ్మణుఁడగుచున్నవాఁడు. అయితే, అతని బ్రాహ్మణత్వ మతఁడుచేయు కర్మలవలనఁగాని పారిశుద్ధ్యమువలనఁగాని హెచ్చుదశకుఁగాని తగ్గుదశకుఁగాని వచ్చినప్పటికి స్వాభావికమైన బ్రాహ్మణత్వమునుగుఱించి యెన్నఁడును నాక్షేపణ చేయఁబడినట్లు కనఁబడదు

ఆజాతివారికి హరహరాదిష్టత్వ
లేశమే నధికృతి లేదటనియు

పురాణములలో నొకటిరెండువిషయములలోఁ గర్మాచరణ పారిశుద్ధ్యముల వలన బ్రాహ్మణేతరులు బ్రాహ్మణులైనట్లగుపడినను నీకాలమం దట్టికర్మలును బారిశుద్ధ్యమును బ్రాహ్మణేతరుల బ్రాహ్మణులఁగా మార్పఁజాలవు. ఐనను గొన్నిచోట్ల బ్రాహ్మణేతరుఁడు తర్వాతరాఁబోవుజన్మమున బ్రాహ్మణ్యమును బొందుటకుఁగాను ముందనేకజన్మములందుఁ గర్మలవలనను బారిశుద్ధ్యమువలనను దనయోగ్యత నధికపఱచుకొనినట్లుదాహరణము లున్నవి. మహాభారతములో గొప్పపేరుపొందిన విదురుఁడు బ్రాహ్మణునకుండవలసిన సల్లక్షణము లుండియు బ్రాహ్మణస్త్రీకిఁ బుట్టనందువలన బ్రాహ్మణుఁడని యనిపించుకొనట్లు కనఁబడెడిని. ఈసందర్భములోఁ గ్రిందఁజూపఁబడుప్రమాణములు కొంతవఱకు సంబంధించునని తోఁచెడిని. అవి తక్కువజాతిజనులు హెచ్చుజాతికి సప్రమాణముగాఁ జెప్పఁబడినకర్మలు చేయుట కర్హులు కారనియు నట్లు చేయుటవలన నెక్కువకులములోఁ జేరరనియుఁ దెలియఁజేయును.

అనార్య మార్యకర్మాణం ఆర్యం చానార్యకర్మిణం।
సంప్రధార్యాబ్రవీద్ధాతా నసమౌ నసమావితి॥
శూద్రాయాం బ్రాహ్మణాజ్జాత శ్శ్రేయసాచేత్ప్రజాయతే।
అశ్రేయాం శ్రేయసీంజాతిం గచ్ఛ త్యాసప్తమాద్యుగాత్।
జీవేదేతేనరాజన్యః। సర్వేణాప్యనయంగతః।
నత్వేవజ్యాయసీంవృత్తి మభిమన్యేత కర్హిచిత్॥
యోలోభా దధమో జాత్యా। జీవే దుత్కృష్టకర్మభిః।
తంరాజా నిర్ధనంకృత్వా। క్షిప్రమేవ ప్రవాసయేత్॥
వరం స్వధర్మో విగుణో। నపారక్య స్స్వనుష్ఠితః।
పరధర్మేణజీవన్హి సద్యఃపతతి జాతితః॥

రథకారులలో నొకతెగయైన ప్రతివాదులు యాజనములో నొకభాగమైనయొకవిధంపు సాధానము తమకుఁగూడ నిర్ణయింపఁబడినమాత్రమునఁ దమనుగూడ బ్రాహ్మణులఁగాఁ జెప్పుకొనఁగూడదు. ఈవిషయములో మనము చక్కఁగా నాలోచించిన, ఇ, యఫ్, జి, యల్, యమ్, (విజ్ఞానేశ్వరీయము, అష్టాదశస్మృతులు, సూతసంహిత, వైద్యనాథదీక్షితీయము, వాచస్పత్యము) లవలన రథకారు లెవరైనది తెలియుచున్నది. వారు కరణజాతిస్త్రీలయందు మాహిష్యజాతిపురుషులకుఁ బుట్టినసంతతివారు. వైశ్యస్త్రీయందు క్షత్రియపురుషునకుఁ బుట్టినవారు మాహిష్యులు. శూద్రస్త్రీయందు వైశ్యపురుషునకుఁ బుట్టినవారు కరణులు.

బ్రాహ్మణుల్ పూజించు ప్రతిమాదికములకుఁ
గొలఁది వారిప్రతిష్ఠ కూడదనియు

ఉపనయమును నాధానమును జెప్పఁబడినప్పటికి జాతినిగనుగొనుటకు వృత్తిగాధారమయినయెడల యల్ మార్కు దస్తావేజు (వైద్యనాథదీక్షితీయము) వలన రథకారులు బంగారునగలు చేయువారనియు వ్యవసాయపుఁ బనిముట్లును బాత్రలును జేయువారనియుఁ గనఁబడుచున్నది. ద్విజులకేర్పడియున్న కొన్నిమంత్రము లుచ్చరించుటకు వీరి కధికారము లేదని, అర్ మార్కు దస్తావేజు (మీమాంసాదర్శము)వలనఁగనఁబడుచున్నది. 6 వ మార్కుదస్తావేజు (సిద్ధాంతకౌముది) వలన రథకారులు బ్రాహ్మణులని కనఁబడదు. ఐతే, ఒకబ్రాహ్మణ్ణునిపేరు రథకారుఁడని కనఁబడును. 8వ మార్కుదస్తావేజు(కృష్ణయజుర్వేదము) లోనుదహరింపఁబడిన విశ్వరూపాచార్యునితండ్రియైన త్వష్టయనునతఁడు కశ్యపుని ద్వాదశపుత్రులలో నొకఁడుగాని 8,9, 15 దస్తావేజు బ్రాహ్మణోత్పత్తిమార్తాండము కృష్ణయజుర్వేదము తైత్తిరీయసంహిత విశ్వబ్రహ్మోపనిషత్తు లలోనుదహరింపఁబడిన త్వష్టకాఁడు. ఇదిగాక 2వ మార్కుదస్తావేజు వజ్రసూచికోపనిషత్తు లోనన్ని జాతులవారును నుత్తమస్థితికి వచ్చుటకుఁ దపస్సుగాని మానసికప్రార్థనగాని చేయవలసినట్లు చెప్పఁబడియున్నది, 15వ మార్కుదస్తావేజయిన విశ్వబ్రహ్మోపనిషత్తనునది వాడుకలోనున్న నూటయెనిమిదియుపనిషత్తులలోఁ గనబడదు. అయితే, 1008యుపనిషత్తులనిచెప్పువానిలో నుండునేమో నేను జెప్పఁజాలను. చిత్రముగా నీ 15వ మార్కుదస్తావేజు(విశ్వబ్రహ్మోపనిషత్తు) లో నితరప్రామాణికోపనిషత్తులలోవలెఁగాక గోత్రఖండముమాత్రమున్నయది. 13వ మార్కు దస్తావేజు గార్గేయాగమము ఫ్రాన్కుగా వ్రాసినదికాని ప్రామాణికగ్రంథముగాని కాదు. ఇందులోఁగూడ విశ్వకర్మ బ్రాహ్మణులుగాని రథకారులుగాని బ్రాహ్మణలని చెప్పియుండలేదు. బ్రాహ్మణ శాఖలలో విశ్వకర్మ బ్రాహ్మణులుకూడఁ జేరియున్నారని యెక్కడను బ్రమాణమును గనపఱుప లేదు. 19వ మార్కుదస్తావేజు (వాల్మీకిరామాయణము) క్రమముగా నర్థముచేయలేదు దానిలోఁ బ్రమాణముగానెత్తుకొన్న భాగ మీక్రిందివిధముగానున్నయది.

ఇష్టకాశ్చ యథాన్యాయం కారితాశ్చ ప్రమాణతః।
చితోగ్నిర్బ్రాహ్మణైస్తత్ర కుశలైః శిల్పకర్మణి॥

కొన్నికర్మలుచేయుటకుఁగాను బ్రాహ్మణులు క్షేత్రగణితమును జిత్రరువునువ్రాయుటను గొంతవఱకు నేర్చియుండవలసియున్నది.

సప్రమాణంబుగా వీనిఁ జాల మంచి
గానె తీర్మాన మొనరించెఁగాని జడ్జి
తుద కొకించుక క్రిందుమీఁదుగనొనర్చె
ప్రకృతనిర్ధార్య మతిసూక్ష్మభాగ మగుట॥ 197

పైఁజెప్పినదానిలో నావిషయములోఁ గుశలులైనబ్రాహ్మణులవిషయమై చెప్పబడియున్నది. శిల్పులు బ్రాహ్మణులని దానియర్థముకాదు. "శిల్పకర్మణి" యనుదానిలో సప్తమి "బ్రాహ్మణైః" యనుదానిలోఁ దృతీయ యుపయోగించినందున నిజముగా శిల్పులు బ్రాహ్మణులని దీనిలో నర్థముచేయనట్లు కనఁబడును. దీనివ్యాఖ్యానములో శిల్పకర్మణియనుదానికి శుల్బకర్మణియని పాఠాంతర మున్నట్లు కనఁబడును. శుల్బశాస్త్రములోఁ గుశలురని యర్థము. కాఁబట్టి 19వ దస్తావేజు (వాల్మీకిరామాయణము)లో శిల్పులు బ్రాహ్మణులని యర్థముచెప్పుట కుపచరింపదు. 24వ మార్కు దస్తావేజు (శాటియారుల నాగరఖండము)ను నిప్పుడు దాఖల్ చేసిన డబ్లియుమార్కుదస్తావేజైన యచ్చుపుస్తకము [సంస్కృతాక్షరములలోనున్న నిజమైననాగరఖండము]ను ననేకభాగములలో సరిపోయినట్లు కనఁబడదు.

[6] మనుష్యులు నాలుగుజాతులుగా విభాగింపఁబడినారనియు వానిలోనుండు భేదములు కొంచెమించుమించుఁగాఁ బుటుకతోనే వచ్చుచున్నవనియు హైందవులు నమ్ముచున్నారు. ఇంతవరకు నీహిందూదేశములోనుండుమానవుల నాయాజాతులక్రింద విభజించుట కెట్టికష్టమును గనఁబడదు. ఇతరయుగములలోమాదిరిగా నీకలియుగము [అనాయాగ్రస్తమైన కాలము]లో నొకహీనజాతివాఁ డంతకంటెనుత్కృష్టజాతికివచ్చుటకు వలు లేదనికూడ హైందవులు నమ్ముచున్నారు. బ్రాహ్మణుఁడు తనయిష్టమైనవృత్తినవలంబించుటకుఁ బ్రమాణమున్నదికాని యేజాతివాఁడైనను వృత్తిమార్చుటవలనఁ బైజాతిలోఁగాని క్రిందిజాతిలోనికిఁగాని పోనేరఁడు. క్రమముగానో యక్రమముగానో బ్రాహ్మణులు సంఘములోఁ బ్రథములుగానున్నారని యొప్పుకోకతప్పదు. సంఘములో నుత్కృష్టుఁడైయున్నంతమాత్రమున జాతి మాఱఁబోదు. వారిస్థితిమాత్రము మాఱవచ్చును. అట్టిప్రశ్నలవాదాంశగానప్పు డనేకకాలమునుండివచ్చుచున్న బ్రాహ్మణోత్కృష్టతపైని సులభముగాఁ దప్పులెన్నుట కోర్టువారుచేయు తీర్మానములో నప్రస్తుతము జరులగుచున్నాగుఁ ఘులే, జాతిని నిర్ణయించునవిగాఁ దిసికొనినయెడల హైందవధర్మశాస్త్రము నవులునకుఁ దెచ్చుటకుఁగాని వివిధజాతులలోవచ్చుతగవులు తీర్చుటకుంగాని యసంభవము.

సీ॥ * ప్రకృతదేవాలయాల్ బ్రాహ్మణజనులచే
భక్తిమైఁ గట్టింపఁబడియెననియొ
తద్గ్రామదేవతాద్వయమున కవ్వార
లాగి క్షేత్రపాత్రంబు లొసఁగిరనియొ
ఆ దేవతావిగ్రహములదైన ప్రతిష్ఠ
శాస్త్రోక్తవిధముగా సలిపిరనియొ
దేవతాకృతిరాను దీర్పించి విగ్రహాల్
నేర్పుమై గుడులందు నిలిపిరనియొ
వానికొఱకుఁగాను వసుధామరుల్ సొమ్ము
ప్రీతితోడఁ గర్చుపెట్టిరనియొ
నేరుబుజువుచేయ నేరనైతివటంచు
క్రోసివైచెజడ్జి తుద కపీలు॥ 198

క॥ చందాలు వేసికొని జనులందఱుఁగట్టించియుండిరా యాలయముల్
చందాబ్రాహ్మణులిడమికి నుందే తెల్పితి నిదానముం గనుఁడచటన్

క॥ కులములకన్నిటికిం గురు
వులగుటఁ జందాలుతప్పె భూమిసురులకున్

ఈకేసులోఁ బైనిజెప్పినవిధముగా నే నభిప్రాయపడుటవలన వాది తాను బ్రాహ్మణుఁడనని చెప్పు నర్థములోఁగాని ప్రామాణికగ్రంథములుచేయు నర్థములోఁగాని బ్రాహ్మణు లెవరాయనువిషయములో సకలహైందవులు నొప్పుకొనురీతిగాఁగాని ప్రతివాదులు బ్రాహ్మణులని నేనొప్పుకోను. సంఘములోనున్న యితరజాతులవారి హక్కులతోఁ జోక్యము పుచ్చుకోనంత కాలము ప్రతివాదులు తమ నే పేరుతోఁ బిలుచుకొన్నను నా క్షేపము లేదు.

* (7) వాది దావాకు సంబంధించిన దేవాలయములు బ్రాహ్మణులు కట్టించినారని కాని బ్రాహ్మణులచే వాని కీనాములీయఁబడినవని కాని వానిలో విగ్రహముల బ్రాహ్మణులుస్థాపించినారని కాని వారు ప్రతిష్ఠ చేసినారని కాని యందు నిమిత్తమై కర్చుపెట్టినారని కాని స్థిరపఱచుకోలేదు. దావాయాలయములలోనుండు శిలలు నూతనముగా నేర్పఱుపఁబడినవై యున్నయవి.

ఇలఁ జందాయిడనట్టిరె
అలఘుతదారంభములను నగ్రేసరులున్॥ 200

క॥ మునిసభుకడఁ గరణముకడ
పనిపాటలవాండ్రకడను బ్రాహ్మణులకడన్
గొన కేయూరను జందాల్
జను లందఱెఱింగినట్టి చరితమె యిదియున్॥ 201

తే॥ అట్టిచందాలొసంగని యామునిసభు
కరణముల్ బ్రాహ్మణులె యగ్రగణ్యులచట
కనుక బ్రాహ్మణు లేమియుం గర్చుపెట్టి
గుడులుకట్టింపకుం డొక్క కొదవగాదు॥ 202

క॥ పదిమందితనయు లొకనికి
నుదయింపఁగ నంద అగుదురొక్కొ యుద్యోగుల్
ఎదియు గడింపనివానికిఁ
బదపదమని భాగమిడక పంపఁగవశమే॥ 203

క॥ భీమార్జునసంపాదితమౌ మహికంతటికి నేలయధికృతుఁడయ్యెన్
దాముసుధర్మజుఁడటుచందా మేమిడక యెప్రధానతంగాంతుమటన్

ఆ॥ ఈయకుంటనిజమె యీదేవతలకు బ్రా
హ్మణజనంబు తాము మాన్యములను
అంతమాత్రముననె యవ్వారిస్వాతంత్ర్య
మునకు నేమిలోపమో యెఱుంగ॥ 205

ఆ॥ ఈయకుండ్రగాక యీబ్రాహ్మణులు వాని
నిచ్చినారె యితరు లెవ్వరేని
కాన నందఱికిని గలదుపో స్వాతంత్ర్య
మచటి మంచిచెడ్డ లరయుటకును॥ 206

ఆ॥ ఎవ్వరే నినాములిడిధర్మకర్తలై యుందురేన్ స్వతంత్రులొరులుకారు
ఎల్లరున్ స్వతంత్రులే మాన్యములేని యీవిధంపుగ్రామదేవతలకు

ఆ॥ గ్రామజనులకెల్లఁ గలుగుటసంబంధ
మలరె గ్రామదేవతలుగ నవ్వి
గ్రామదేవతాఖ్య గలదె యాశివకేశ
వాదులకును నెందు నరసిచూడ॥ 208

క॥ స్థాపనమునకుఁబ్రతిష్ఠకు। నేపాటి యుభిన్న భావములుఁగనుగానీ
బాపలప్రతిష్ఠకుంగల। దాపార్టి సాక్ష్యమొకరమూధారంబై॥ 209

ఆ॥ అందతెలుఁగుమీఁదనైనప్రతిష్ఠ లీ। రెండు, వాసిలోన నొండు భూమి
సురులెచేసినారుపెగ ప్రతిష్ఠ కే।యి వివాదమంకురించుటాయె॥

క॥ కాఫునఁబైయంశంబులు। నీసిద్ధమునబులు చేయనేనరయంగన్
గేవలసాక్ష్యముకొనఁజను। డీవిధపుఁగేసునందు నన్నడుజడ్జీల్॥ 210

ఆ॥ *గ్రామదైవతములఁ బ్రాహ్మణుల్ పూజింప
రనుచు జడ్జికూడ మునిసిభటులె
తలఁచుచున్నవాఁడు, దానిని గుఱియించి
వ్రాసియుంటి మున్నె వాస్తవంబు॥ 211

క॥ §పూజయు నైవేద్యముఁ బ్రతి
రోజును సిగుడులలో జరుగవను మఱియుం
డోజంగలిగను సందియు
మీజడ్జిగారికకట! యేమనువాఁడన్॥ 212

క॥ఎన్నియొమహాస్థలంబులె।యున్న విగ్రహంమీఁదఁబూజయున్ నైవేద్యం
బెన్నఁడొయొకనాఁడగునవ। వన్నియుద్విజులేగఁదగనియవియగునొక్కో

ఆ॥ అనుదినంబునేగి యర్చించి నైవేద్య
మిచ్చునట్టివార లెవరులేక

* ఆవిగ్రహములు బ్రాహ్మణులు సామాన్యముగాఁ బూజచేయని గ్రామదేవతల
పేర నేర్పఱుపఁబడినవై యున్నయవి.

§ దావా దేవాలయములలోఁ బ్రత్యహమునుబూజానైవేద్యములులేవు ఇపుడుండు
విగ్రహములఁజేయుటకుఁగాని స్థాపించుటకుగాని బ్రాహ్మణులు కొంతపైకము కర్చుపెట్టి
నటువాది ఋజువుచేయలేదు.

ఆంజనేయుఁడుండెనస్మదీయగ్రామమునెనె, యతనిఁగొల్వఁజనరెద్విజులు॥

సీ॥ తద్ధనూమంతుని ధామమ్మేఁ దమచేత
భక్తిమైఁ గట్టింపఁబడినదనియొ
తద్రామదూతకుఁ దమచేతనే క్షేత్ర
పాత్రంబు లొసఁగంగఁ బడినవనియొ
తద్దేవతాశిల తమవారిచేతనే
పరఁగఁ బ్రతిష్ఠింపఁబడియెననియొ
తన్నిమిత్తముగాను దమచేత నొకకొంత
పైకంబు వ్యయపెట్టఁ బడియెననియొ
బ్రాహ్మణాళి ఋజువుపఱుపఁజాలరుకాన
స్వర్ణకారముఖ్యజనములార!
ముట్టుకొనుఁడు మీకుఁ దట్టె ప్రతిష్ఠింపుఁ
డీకఁ దదాంజనేయు నేమిభయము॥ 215

తే॥ * నీచజాతికి వృత్తిగా నిర్ణయించె
భద్రకాళ్యర్చనము స్మృతి బాగుగాను
గాన కుమ్మరి పూజారిగావుటకును
నర్హుఁడే గ్రామదేవతయాలయమున॥ 216

తే॥ సంకరుండగువాఁడుపూజారిగాఁగ
నుండు దేవత నర్చింప యోగ్యమగునె
తన్మసురుండని శంకింపఁ జాలఁదప్పు
శాస్త్రవిహితంపుఁబనిగాన సలుపుటొప్పు॥ 217

* గొల్లవాఁడును గుమ్మరవాఁడును, ననఁగా శూద్రులీదేవాలయములలోఁ బూజా
రులని యుభయవాదులు నొప్పుకొన్నదే. అందువలన నీదేవాలయములలోఁ బ్రాహ్మణులు
పోయి పూజించునాచారము లేదు.

వైద్యనాథదీక్షితీయము.

శ్లో॥ బ్రాహ్మణా చ్ఛూద్రకన్యాయాం జాతః పారశవస్తథా
భద్రకాళ్యర్చనం తస్య వృత్తం వాద్యంచ వర్తయే॥

* క॥ కలివర్జంబులఁ జేరుట
నిలిచె దదాచారమిపుడు నిశ్చయమునకున్
తొలియుగములఁ బాకంబును
సలిపినవార్ శూద్రులె ద్విజసదనంబులలోన్॥ 218
క॥ శూద్రుఁడువండినయన్నమె భద్రదముగ మెసవినట్టిబ్రాహ్మణజనముల్
శూద్రార్చకదేవత కేమాద్రిం బూజింపదగరు ప్రమదిఁ బరికింపన్॥
తే॥ ప్రథములగు బ్రాహ్మణులయిండ్లఁ బాకములను
ఆచరించినవార్ శూద్రులగుటవలన
కాదె సచ్ఛూద్రులైయున్న కాఁపులిపుడు
కుమ్మరుల్ వండు నన్నంబు గుడుచుచుంట 220
ఉ॥ కుమ్మరివండునన్నము గుడ్చుట తప్పెటుగాకయుండెనో
కమ్మల కాపరికారమున క్ష్మాసురకోటికిఁగూడ నియ్యెడన్
కుమ్మరియర్చకత్వమునఁ గూడి రహించెడి గ్రామదేవతన్
సమ్మతితోడఁ గొల్చుటయు శాస్త్రహితంబయగున్ నిజంబుగన్॥
ఆ॥ భగవదాజ్ఞయగుచుఁ బరఁగు శ్రుతిస్మృతుల్
పలికినటుల మనము సలుపవలయు
కాని యల్పశంక కల్పించుకొని స్వేచ్ఛ
చనుట నరకమునకుఁ జనుటయగును 222
క॥ •విద్యాహీనులపూజకె హృద్యత నేర్పడియెనంటయీ దైవతముల్
విద్యాహీనులుకారొకొ యద్యతనప్రజలు పెక్కురవనీస్థలిలోన్॥223

•పామరులయొక్కయు విద్యావిహీనులయొక్కయుఁ బూజనిమిత్త మేర్పడిన యీగ్రామదేవతల స్థితి యెపుడేని కఱవుగాని జాడ్యములుగాని వచ్చినప్పుడే బైటికివచ్చును.

*పరాశరమాధవీయము 24వ పుట.

...కన్యానా మసవర్ణానాం వివాహశ్చ ద్విజాతిభిః...ద్విజస్యాబ్ధౌతు నిర్యాణం శోధితస్యాపి సంగ్రహః...బ్రాహ్మణాదిషు శూద్రస్య పచనాదిక్రియాపిచ...ఏతానిలోక సప్త్యర్థం కలే రాదౌ మహాత్మభిః నివర్తితాని కర్మాణివ్యవస్థాపూర్వకం బుధైః

తే॥ వేదశాస్త్రపురాణముల్ వెక్కిరించి
కాని వెవ్వియొ వ్రాయుటే కాదు విద్య
వేదశాస్త్రపురాణోక్తవిధు లెఱింగి
ఆ ప్రకారము వర్తించు టగును గాని
ఉ॥ సత్యమెఱుంగ జేయఁగల జ్ఞానమె వాస్తవమైనవిద్య,యా
సత్యము బ్రహ్మ,మన్యమగు సర్వము మిథ్యయ,యిట్టిలోకమున్
సత్యముగాఁ దలంచి ప్రజ సంసృతిమోహములోనఁజిక్కి తా
నిత్యము సంచరించునొకో నిక్కపువిద్యయె నేర్చియున్నచోన్॥225
తే॥ బ్రహ్మమే సత్య మితరప్రపంచమెల్ల
కల్లయనుపాటిజ్ఞానంబు గలుగుఁగాక
సతము మాయాతిరస్కృతమతులుగాక
ఉంటమాత్రము దుర్లభం బుర్విపైని 226
క॥ దారసుతాదులయందున్ దీరనిమోహముననుండిధీమజ్జనమున్
వారలయారోగ్యంబును గూరిచి వెయిదేవరలనుగొల్చెడిఁగానన్॥ 227
తే॥ జాడ్యములచేత నవ్వారు పీడ్యమాను
లైనయెడ గ్రామదేవత యర్చనంబు
తప్ప కొనరించుచుందురు ధరణిదేవు
లైననేమి మఱెవ్వరో యైననేమి॥ 225
*ఉ॥ ఎన్నఁడొ యాదికాలమున నీగుడు లెవ్వరుకట్టజేసిరో
నిన్నటివారి కేమెఱుక నే నది గట్టిగఁజెప్ప,నట్టిచో
ఎన్నుచు దీనిఁగూడ నొక హేతువుగాఁగ నపీలు త్రోసివై
చెన్నరవర్యులార!సబుజెడ్జియు నేమివచింతు మీకికన్॥ 228

యస్ మారుపుదస్తావేజు(దేవీభాగవతము)లో జీవహింస చేయఁగూడదని యెట్టి ప్రమాణమును లేనప్పటికి వాదియొక్క 2వసాక్షి(శిష్టాసీతారామశాస్త్రి)చెప్పినప్రకారముగాను ప్రతివాదులర్,14సాక్షులు చెప్పినప్రకారముగాను నీగ్రామదేవతలయొద్ద జీవహింస చేయుటవలన బ్రాహ్మణులు పూజచేయుట మానినట్లు కనఁబడెడిని.

*ప్రథమమం దీదేవాలయములు కట్టించినవారియొక్కయు నీవిగ్రహములఁబ్రతిష్ఠించినవారలయొక్కయుఁ బేళ్లు చెప్పలేనని వాదియే యొప్పుకొనుచున్నవాఁడు.

తే॥ ఉండుఁ బ్రాచీనపుంగుడి యొక్క యూర
ఎవరుకట్టించిరో దాని నెవ్వరెఱుఁగ
రటఁ బ్రవేశించి చండాలు డంటుకొనిన
లేశమేనటఁ గార్యంబు లేకయున్న॥ 230

క॥ * శివకేశవుల ప్రతిష్ఠలు
అవనీసురజనమె చేయనగునఁట కానీ
ఎవరేని చేయఁదగునఁట
అవలీలఁ గ్రామదేవతార్చ ప్రతిష్ఠన్॥ 231

ఆ॥ మాతృకాప్రతిష్ఠ మహి నందఱకుఁ గార్య
మగునఁ గాక, దాన హానిలేదు
తత్ప్రతిష్ఠితములు తన్న్యానులకుఁదప్ప
తదధికులకుఁ గొల్వఁదగకయుంట॥ 232

ఆ॥ గ్రామదేవతలను బ్రాహ్మణుల్ పూజింపఁ గూడదన్న వెఱ్ఱివీడు నెడల
నిశ్చయంబుగాను నిర్ణయసింధూక్తి ప్రస్తుతాంశమునకుఁ బనికిరాదు॥

ఐతే, నిజముగా నట్టిపేరుతోఁ బిల్వఁదగిన కట్టడ ముండుటవలన నీవిగ్రహములున్న స్థలమునకు దేవాలయమను పెద్దపేరు వచ్చినదని చెప్పుటలేదు. విగ్రహము లక్కడనున్న మాత్రముననే దేవాలయమని చెప్పుచున్నవారు. ఎవరేని యొకవిగ్రహము పూజించుటకై ప్రతిష్ఠచేసినప్పు డట్టివిగ్రహ మట్లు ప్రతిష్ఠచేసినజాతివారిచేఁగాని యంతకుఁ దక్కువజాతివారిచేఁగాని పూజింపఁదగునని వాదిపక్షపు రెండవసాక్షి (శిష్టా సీతారామశాస్త్రి) చెప్పియున్నాఁడు. ఇది యిట్లుండుటం జేసియు 1వ ప్రతివాది యనేకస్థలముల నిట్టిప్రతిష్ఠలు చేసినట్లు సాక్ష్యముండుటం జేసియు నీప్రతిష్ఠ చేయించిన జాతివారుగాని యంతకుఁ దక్కువజాతివారుగాని పూజచేయుట కీవిగ్రహములఁ బ్రతిష్ఠించినట్లు కనఁబడెడిని.

* శివునియొక్కయు విష్ణువుయొక్కయుఁ బ్రతిష్ఠ లొకజాతివారికే (బ్రాహ్మణులకే) చెప్పఁబడినను వాదితరఫు సిమార్కును బ్రతివాదులతరఫు 28 వ మార్కును నైన దస్తావేజు (నిర్ణయసింధువు) ప్రకారము మాతృకాదేవతల నెవరైనను స్థాపింపవచ్చునని యున్నయది.

ఆ॥ గ్రామదైవతములఁ గామింప రర్చింప
ధరణిదేవులన్న తలఁపుతోడ
జెడ్జిగారు నిల్చి చేసిరి తీర్మాన
మిచటి ధర్మసూక్ష్మ మెఱుఁగఁబడక॥ 234

కం॥ విప్రులు వికర్మగతులై రప్రాజ్ఞతనూనుసీచు లైరిమహాత్ముల్
సుప్రథితమైనధర్మం బప్రామాణికవిమర్శ నడవింగలరే॥ 235

సీ॥ బ్రహ్మవిద్వేషంబు ప్రబలిపోయె జగాన
కాసాగి రెల్లరుఁ క్ష్మాసుపర్వు
లర్థతత్పరులు ధర్మాధికారముమాని
రై రూళ్ళఁ దీర్పరు లల్పమతులు
దుష్టుల కందఱుం దోడ్పడఁ జొచ్చిరి
శిష్టుల దెస కేరుఁ జేరరైరి
కల్లలేజనరంజకంబులై రహిమించె
జనవిరుద్ధంబయ్యె సత్యవాక్కు

పైజాతివాఁడైన వాది యీప్రతిష్ఠవలన నేమియు నష్టముపొందినట్లు కనుబడుపలేదు. గ్రామదేవతలు బ్రాహ్మణులచేతనే ప్రతిష్ఠింపఁబడవలసినట్లు ప్రమాణమును లేదు. సాక్ష్యమును లేదు. ఇంకను 28మార్కు దస్తావేజు (నిర్ణయసింధువు)లో దీనికి విరుద్ధముగనే యున్నది. వాదిచేఁ గనఁబఱుపఁబడిన ప్రమాణములనుబట్టికూడ విగ్రహములనుజేయు రథకారులు లేక శిల్పులను వారు ప్రాణప్రతిష్ఠకుఁబూర్వము కొంతకర్మము చేయవలసినట్టుగాఁ గన్పడెడిని. ఈకేసువిషయమై పైని నేనభిప్రాయపడినదానినిబట్టియు రికార్డులోనుండు సాక్ష్యమునుబట్టియుఁ జూడఁగా నైహికాముష్మికసంబంధమైన యెట్టినష్టమును బ్రాహ్మణుఁడైనవాది పొందలేదనియు వ్యాజ్యమునకుఁ గారణ మేర్పడలేదనియు నష్టమిప్పింపఁదగిన యేయపకారమును బొందలేదనియు నేను మనస్పూర్తిగా జెప్పుచున్నవాఁడను. ఇతరుల నష్టపెట్టుటకైనను గాకపోయినను నీదావా మంచిసలహాలతోఁ జేయఁబడలేదని నాయభిప్రాయము. పైతీర్మానమునుబట్టి యీయప్పీలు ఖర్చులతోఁ ద్రోసివేసితిని.

25-9-15 ఎ. సాంబమూర్తి అయ్యరు-సబ్ జడ్జి.

పిన్న పెద్దవివేకంబు సున్నయయ్యె
గురువు దైవంబు ననుమాట మఱవఁబడియె
నందియన నంది పందినాఁ బందియయ్యె
పదుగు రొక గుంపుగం జేరి పలికినంత॥ 236

ఉ॥ కొంపలుగాల్చనీ యొరుల కుత్తుకలొత్తెదమంచుఁ జాటనీ
కెంపుఘటిల్ల నేత్రములఁ గేకలు వేయుచు నోళ్లఁ దిట్టనీ
లంపులమారులై యధికలాభములొందుచు సంచరింపనీ
తెంపువహింపనీ యెవరుఁ దీర్పఁగడంగరు తద్దురాత్ములన్॥ 237

చ॥ కుజనుని జోలికేగఁ దమకొంపల నెక్కడ నిప్పుపెట్టునో
గజిబిజిగానటంచుఁ బ్రజ కాతరులై కర మేరికేని యా
కుజనుఁడు కీడుసేయఁ గనికూడ వచింపరు సాక్ష్య మక్కటా!
నిజమిఁక నేడనున్నయది నీతిపరుల్ కడుఁ దక్కువై రిలన్॥ 238

ఉ॥ కల్లలు పల్కియో యొరుల కాళులనొత్తియొ ముళ్లువిప్పియో
పిల్లలనమ్మియో మఱియు బీదజనంబు దివాలుదీసియో
అల్లరిచేసియో యెటో ధనార్జనసేయుటె ముఖ్యధర్మమం
చెల్లరు నేర్చికోఁగడఁగి రీ కలికాలమహాత్మ్య మేమనన్॥ 239

క॥ కావుననీతీర్మానము కావింపంబడె యుగానుకారముగాఁగన్
యావద్ధర్మముమాఱగ నీవిషయముఁగూర్చిచింత యేటికిఁ జేయన్

ఆ॥ ధర్మనిష్ఠగలదు ధర్మాధికారుల
కైనఁ బ్రస్తుతాంశ మధికసూక్ష్మ
మందువలన నిట్టులయ్యెఁగాని యొకింత
యును స్వభావదౌష్ట్య ముండఁబోదు 241

ఉత్సాహము॥ ఉగ్గుబాలతోనె మనుజు లొగి నసత్యనిష్ఠులై
సిగ్గువీడి కోర్టులెక్కి చెప్పఁ దప్పుసాక్ష్యముల్
పగ్గెగలిగినట్టి తీరుపరులు నేమిచేయుదుర్
లగ్గు లెటుఘటిల్లు సాధులకు ధరిత్రి నియ్యెడన్॥ 242

తే॥ ఇప్పటికినైన నష్టమిప్పింపఁదగిన
యంతతీర నాకుఁ గల్గలేదనితలంచి
ఈయఁజేయకపోయె,గానీ తలంప
నుడువఁ డగసాలులన్ బ్రాహ్మణులుగ జడ్జి॥ 243

చ॥ వ్యవహృతి త్రోసివేయఁబడి వాది జితుండయిపోయెనన్న వై
భవము మఱేమిలేదు ప్రతివాదిజనంబుల కెంచిచూచుచో
అవనిసురత్వముంగుఱిచి యన్వహముం బడుపాట్లు వ్యర్థమై
అనమతిఁగూర్చుటం దమరె వైరి జితుల్ పలుమాట లేటికిన్॥ 244

క॥ ఈవిషయముస్పష్టంబడెఁ గావలసినదేమినాకు,గ్రామపుదైవా
లాహారికెపూజ్యములై కైవల్యపదంబొసంగుఁగాపుతఁద్వరలోన్॥245

తే॥ శక్తియున్నను లేకున్న శ్రద్ధమెయిని
ధర్మమున్ నిల్పయత్నంబుఁ దగ నొనర్పఁ
బాపములనుండి విడువంగఁబడి యుమేశుఁ
జేరుననుచుఁ బురాణముల్ చెప్పుకతన॥ 246

చ॥ అగుదుము మేము బ్రాహ్మణుల మంచగసాలులు వాదులాడఁగా
దగదని రాయిగుద్ది యది ధాతుణి శాశ్వతమౌచుఁ దాఁ జెలం
గఁగ నొకతీర్పుమూలమున గట్టియొనర్చినవాఁడుఁ గాని నేఁ
బగఁగొనికాద యేరిపయిఁబద్మదళాక్షుఁ డెఱుంగు నంతయున్॥247

ఉ॥ కొందఱు మెచ్చ కీపనిని గోవిదులయ్యు వృథాప్రయత్నమం
చందురఁ,టందుఁగాక విధియాట నొనర్చితి నేను దీని,నీ
చందము మత్కృతంబయిన సర్వము పుణ్యచరిత్రమౌచుఁదా
నందఱచేత గేయమగునట్టుల గ్రంథముగా లిఖించితిన్॥ 248

ఉ॥ ఎందఱచేత వ్రాయఁబడి యెన్నిచరిత్రము లుండ పృథ్విపై
నందఱనుం బఠింపరవి యందఱుఁ బారముసేయకుండ, రా
చందము నాదుగ్రంథమును సత్యరతుల్ పఠియింత్రు కొంద,ఱే
రందఱుమెప్పులన్ వడయునట్లు లిఖింపఁగలారు చూడగన్॥ 249

సీ॥ పద్యముం బఠియించు ప్రౌఢి యుండఁగవలె
నున్న సర్వజ్ఞాన మొనరఁగవలె
నొనర రసజ్ఞతయును గల్గఁగావలె
గలిగిన సువిమర్శకతఁ గనవలె,
గనిన శ్రుతిస్మృతులను నెఱుంగఁగవలెఁ
నెఱిఁగి యారీతిగా నేగఁగవలె
నేగి పెరల కది యెఱిఁగింపఁగావలె
నెఱిఁగించియు నసూయఁ దఱుమఁగవలె
ఇన్నిరకముల సుగుణంబు లున్నవారు
పాఠ మొనరించి యిద్దాని బళియటండ్రు
ఆడలేకను మద్దెల యోడటన్న
భంగి గుణహీను లేమేని బల్కనిండు॥ 250

క॥ ఏరోటికినాపాటయె।యారంభముచే తధర్మమనికాసియిటుల్
సారెకు నేనులిఖించుట।యారయనేనెవఁడ నెవ్వరన్యులుమఱియున్॥

ఉ॥ ఒక్కఁడెయయ్యు విశ్వమయుఁ డూరకయుండఁగలేక భూమికల్
పెక్కులు దాల్చి దేనిపని ప్రీతిని దాన నొనర్పనేనటం
చిక్కరణిం బొనర్చెడిని నీఘనభూమికయందు, నట్టులే
తక్కినవానియందుననను దజ్జగదాత్మ చరించుఁగావుతన్॥ 252

గద్య.

ఇది శ్రీమజ్జగద్గురు గురుకరుణాకటాక్షసంప్రాప్తకవితా
సాహిత్యనిధానహారితసగోత్రోద్భవ లక్ష్మినారాయణ
పేరమాంబికాగర్భశుక్తి ముక్తాయమాన విద్వత్సభా
నిష్కృతావధానవిధాన జానపాటిపట్టాభి
రామాభిధాన విలిఖితంబగు స్వర్ణకార
వ్యవహారంబునందుఁ
జతుర్థభాగము
సమాప్తము.

తప్పొప్పులపట్టిక.

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
2	25	సుడి	ఁజూడి
4	8	దర్మతిక	దుర్మతిక
8	18	సుడీ	జూడీ
16	3	పెఱుంగ	పెరుంగ
18	21	కాపు	కాఁపు
19	2	నిష్టమగు	లిష్టమగు
	6	తోడ్కొనిరా	తోడ్కొనిరాఁ
20	5	కాపుల	కాఁపుల
	17	గాపులు	గాఁపులు
28	21	తీసుకొని	తీసికొని
24	18	యప్రతిష్ఠ	యాప్రతిష్ఠ
29	7	కాఁపువై	కాఁపవై
	19	కర్మనిట్లు	కర్మమిట్లు
32	7	యాతనిది	యాతమిది
35	14	డిట్టగ	దిట్టక
	24	మొండిఫాడ	మొండివాఁడ
36	15	మాయుర్కమ్మలు	మాయూర్కమ్మలు
37	7	వర్ణమే	వర్ణమె
	13	లిట్టలే	లిట్టులే
	16	కిష్ఠుల	కిష్టుల।
	20	గ్రామణిముఖ్యుల్	గ్రామణ్యాదుల్
	21	లప్రతిష్ఠ	లాప్రతిష్ఠ
	24	పోఁడటన్నధీక	పోఁడటంచు నేక
38	19	పల్యంజనేయ	పల్యాంజనేయ
39	9	యాత్మలోన	యాత్మలో
43	8	దట,	దట్టె
44	2	గావుతనేరా	గాకమఱేరా
	3	పండల	మందుల
		బఖ్యము	మానము
45	6	యప్రతిష్ఠ	యాప్రతిష్ఠ
	11	యప్రతిష్ఠలు	యాప్రతిష్ఠలు
	12	నహీసురల్	మహీసురల్
47	11	నరకవీథులఁగూరుచుండ	నూరకవీథిఁగూర్చుండ
	18	నరసయాహ్వ	సరవయాహ్వ
48	12	త్పరుషుఁ	త్పురుషుఁ
	16	దావనం	దావనం
52	3	ట్లొనరించు	ట్లొనరుచు
	7	దార్ఢ్యమున	ధార్ఢ్యమున
	16	పెలుచన్	వెలుచన్
	20	బోవలె	బోవవలె
53	5	నే	నేఁ
	15	దదితర	దదితర
	23	కోర్టువారు	గోర్టువారు
	24	తోచి	తోఁచి
54	3	యెదిరియు	యెదిరియు
	14	కించ	కించి
	16	కర్చుపెట్టు	కర్చుపెట్టి
	24	వర్ణోచిత	వర్ణోచిత

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
55	6	వ్యాజ్యము	వ్యాజ్యెము
	12	నంజనేయ	సాంజనేయ
56	15	బ్రతిష్ఠనకగు	బ్రితిష్ఠలకగు
57	11	తలంపుతోడ	తలంపుతోడ
58	7	పిర్యాదు	ఫిర్యాదు
59	23	అవున్న	అట్లావున్న
60	15	కమసాల	కమసాలి
61	1 4	షైలునఁ	షైలునఁ
62	2	ఘాతుకులు	ఘాతకులు
63	1	ప్రియత్నించిరి	ప్రయతించిరి
	11	విధిట్లాస్మృతః	విధిస్మృతః
	17	అప్పకణ్వావా చారి	అప్పకణ్వాచారి
65	2	వర్గంబుల	వర్ణంబుల
	15	వగడఁగ	వడఁగ
66	8	చదునవుకు	చదువునకు
	17	సంపోృక్షుణ్వ	సంప్రోక్షుణ
	18	నపహరించిన	కపహరించిన
67	4	ద్వేవమునుండె	ద్వేవముండె
68	6	బజ్జినీ	పజ్జినీ
70	5	దిగంతరాళుకై	దిగంతరాళుకై
72	15	నంతర్లాపికా	నంతర్లాపిగా
74	16	పెని	పెను
75	4	పొనరించ్చిన	పొనరించిన
	5	వినబడని	వినఁబడని
	6	పయిక్కి,	పయికిఁ
	11	గఁడచి	గడచి
	24	గుజు	బుజు
76	21	కంసాలుల	కమసాలుల
78	!	బోతులను	బోతులకు
	8	ఘాంత	ఘాఁత
78	4	పతులవాృతలు	పత్రులవ్రాఁతలు
	7	మసిబూసుకొనె	మసిఁబూసికొనె
	10	శంకేతిత	సంకేతిత
79	6	బుట్టుట	పుట్టుట
80	15	కాలహాలను	కాలవాలము
	22	పృద్ధికి	వృద్ధికి
81	8	మేల్లోలుపునే	మేల్కొఁ ఆపనే
82	11	పవితృతమైన	పవిత్రితమైన
	14	కమసాల	కమసాలి
	15	కాబోలు	కాఁబోలు
	16	బైటబడు	బైటఁబడు
	19	సుప్రశిద్ధ	సుప్రసిద్ధ
83	4	ననుగూర్చి	ననుఁగూర్చి
	6	గలిగినగదా	గలిగినఁగదా
	11	ఉన్నత్తును	ఉన్మత్తును
	25	పనిశేయు	పనిఁజేయు
84	16	ఖ్యానం	ఖ్యాన
	19	ఇతస్యా	ఇత్యస్యా
	21	రక్షిత్తైః	రక్షిత్తై
		సమాసె	సమాశే
	23	స్ధల	స్థల
	26	వక్షిశేవక్షి	వక్షిశేవక్షి
85	8	త్యా	రిత్యా
		విశ్యే	విశ్వ
85	18	వష్టాషి	వష్ఠాషి
85	20	శచ	నచ
	24	రీర	శరీర
86	7	నిరత్యాది	నిరతత్వాది
	18	పర్వతాతి	పర్వతాది
87	17	బ్రాహణత్వా	బ్రాహ్మణత్వా
	19	షట్కర్మాంతత	షట్కర్మాంతర్గత

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
87	21	ధేయం	డేయం
88	8	బ్రాహ్మణత్వస్య	బ్రాహ్మణత్వస్య
	23	శౌనిక	శౌనక
	24	స్వారంత్రేణ	స్వాతంత్ర్యేణ
		రీర	శరీర
	26	విధివత్సంత్కృతవిధివత్సంస్కృత	
89	21	చ్ఛతుర్ముఖ	చ్చతుర్ముఖ
	22	న్నివన్నో	నివ్వన్నో
	32	త్యుక్తవతి	త్యుక్తవతీ
91	23	ణువకు	ణునకు
	28	దేవోస్యాత్ర	దేవోస్యాత్క
93	28	స్త్రీకి	స్త్రీకి
95	20	చరంబు	చరణంబు
96	18	కాతనూభవగర్భ	కాగర్భ
98	16	గాకితంబుక్	గాకితంబులక్
101	5	బేధ	భేద
102	7	స్కాంధ	స్కాంద
104	15	రద	రథ
	23	యజ్ఞ	యజ్ఞ
106	11	మంటేసే	ముంటేసే
107	26	రైత్యర్ధః	ర్తేత్యర్థః
108	4	సార్యుల్	నెపుడుక్
109	22	అనుణ్ణోమ	అనులోమ
	26	వైశ్య	దైవ్యశ్య
110	23	భృగుణాం	భృగూణాం
112	5	వాశ్పయోధరీ	వాష్పధారీ
	12	జరువుకున్న	జరుపుకున్న
115	15	శేసి	శేని
116	8	సత్సంపదు	త్సంపదు
	23	హృత్గతం	హృద్గతం
119	6	ఖావ్య	ఖావ్య
119	19	యదునున	యదనున
	20	దదవరసంబు	దవశసరంబు
118	6	పోవు	పోవు
	16	హాతు	పేతు
119	6	సద్గుణ	సద్గణ
	20	నేకాతు	నేకాక్షి
120	17	చెప్పి	చెప్పి
	19	దాన్య	ధాన్య
	22	నల్పిన	నిల్పిన
125	17	అప్పటికి	అప్పటికి
127	1	చండాలి	చాండాలి
128	21	దెవతల	దేవతల
135	26	త్సన్నిధిం	త్వత్సన్నిధిం
137	8	కొల్ప	కొల్పి
142	20	పోయిన	పోయిన
	22	పోలేరు	పోలేదు
144	25	చేయించివారు	చేయించినారు
147	7	నప్రతిష్ఠలక్	నాప్రతిష్ఠలక్
148	7	పేరమాంబికా తనూభవ	పేరమాంబికా
	18	కమసాల	కమసాలి
148	21	తీసుకొందురు	తీసికొందురు
		కులకు	కులస్థ
150	5	అనిన	అన్న
		తనను	తన్ను
151	7	షర్ణ	వర్ణ
	18	తసదు	తనదు
152	11	భోజనము	భోజనము
154	1	చతుర్వింశ	కములయిన
	11	పూరుష	భూసుర
		నుడికి	నుడికి

పుట.	పంక్తి	తప్పు	ఒప్పు.
156	7	తచ్ఛక్తి	తచ్ఛక్తి
	9	మేతీర్జూచిన	మేతీర్చూచిన
158	1	సూర్యశి	సూర్యశీ
	19	వారితేజము	వారితేజము
	28	గరాఃత	రాగతః
161	9	ఋషిపరు	ఋషివరు
162	15	తెజోమూర్తి	తేజోమూర్తి
	24	కలలె	కలరె
165	2	పంకముండె	వంకమండె
	4	తనుజాత	తనుజాత
	8	మునివచః	భృగువచః
	20	నరుమహీశ్వరు	నృహీశ్వరు
166	4	మహాత్తు	మహాత్త
	12	మహాత్తుకల్కి	మహాత్తకల్కి
	20	దక్షాత్మజ	దక్షాత్మజ
167	8	సాగన	సానగ
	9	మనవని.	మనువని
169	4	నసంతరా	వనంతరా
	8	సఃకరపర్ణ	సంకరవర్ణ
	10	ప్రస్తాప	ప్రస్తావ
	12	సంకిర్ణ	సంకీర్ణ
170	21	సాధాస	సాధాన
	24	లకుమని	కాలమని
171	24	వాత్రైవర్ణికో	వాత్రైవర్ణికో
	25	హీనాస్తు	హీనాస్తు
172	4	పరమునులుం	వరమునులుం
	19	వ్యస్తాధ్యాయస్య	వస్తాధ్యాయస్య
176	25	స్తతో	స్తతో
177	5	ప్రాసినాడన	ప్రాసినాండన
	19	మనో	మనో

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
183	15	దర్పకుఁడు	దర్పకుండు
185	13	ఒడు	ఒండు
186	17	పుష్కరే	పుష్కరే
	20	పుత్రోసి	పుత్రోసి
	23	ధధిజాతోసి	దధిజాతోసి
	26	పర్యతే	పర్యతే
188	28	కర్తవ్య	కర్తవ్య
190	19	గలనదంట	గలదంట
	25	వర్గములలో	వర్ణములలో
193	28	శూద్రకబో	శూద్రకబ్దో
	29	అనివరసితానా	అనిరవసితానా
194	23	పాత్రసంశుధ్యతి	పాత్రంనశుధ్యతి
	27	ద్వాహాకు	ద్వాహామునకు
198	3	తమవారీ	తనువార్
200	20	సలంరిరంతురు	నటంకరింతురు
	24	పశుపులతో	పసుపులతో
	27	యుండిలేదు	యుండలేదు
201	5	సత్తా	సత్త
	26	అందుపయిననేను	అందుపయిన
201	27	బోనము యివ్వడం లేదని 1, 3, 4, 5, సాక్షులుఅన్నాడు అందుపయిననేను. నేను	
203	7	చెన్నమల్లిదేవ	చెన్నమల్లీదేవ
206	21	నాతోఁ	కాతోఁ
207	18	కెమి	కేమి
	22	మునవిగ్రహాములు	మువిగ్రహాములు
210	11	తోముందుగ	తోముందుగ
215	13	పూజనావర	పూజనాదర

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
215	9	కం॥	।కం॥
216	2	గాస్చేసిన	గ్రాస్చేసిన
218	16	బతింతము	బతింగొనము
219	24	నెన్నిదింటి	నెన్నిదింటి
222	5	అంజనీ	అంజనా
223	28	ఏజంట్లు	ఏజంట్లు
224	2	వడ్డికిజా	వడ్డికీజా
	4	వగౌరవా	సగౌరవా
225	6	మగు	మగునే
229	8	ద్వ్యజులఁ	ద్విజులఁ
230	12	నైకమత్యంబు	కైకమత్యంబు
233	11	గఅవఁ	గొట్టఁ
236	20	వేవోరెండునని	వేవోరెండుచెప్పి
239	5	రైలైవ	రైలైవ
	11	బింబాధరి	బింబాధర
241	19	కొంతవఱను	కొంతవఱకు
	21	కారణము	కారణ
242	25	ప్రతిష్టాధికారము	ప్రతిష్ఠాధికారము
243	10	కర్పునకైన	కర్పునసైన
243	3	మీాదు	మీారు
	14	లాబ్రహ్మణ	లాబ్రాహ్మణ
246	2	బ్రహ్మణలాదికకాక	బ్రాహ్మణతాదికకార
	23	చతురో	చతుర్థో
	24	స్తూలాకార	స్థూలాకార
	25	మాత్రము	మాత్రమున
247	8	లోలచేత	లోకులచేత
	10	పకృతము	ప్రకృతము
248	1	గుములు	గుణముల

పుట.	పంక్తి	తప్పు.	ఒప్పు.
248	17	సంతటిలోనే	సంతటిక్కోనే
250	3	బ్రాహ్మత	బ్రాహ్మంత
251	8	హలోవబు	హలోవంబు
251	9	బ్రాహ్మ్యగతమునకు	బ్రాహ్మ్యమునకుఁగతము
	12	వియమందు	విషయమందు
253	18	స్వప్రియ	స్వపిప్రియా
254	2	నట	నంట
	19	హూాసంఘ	హూణసంఘ
	22	సాహసబు	సాహసంబు
255	26	జనాంతరం	జన్మాంతరం
258	9	శిల	శీల
259	28	న్యాయకయా	న్యాయకర్తయా
262	14	వరలఁగని	వరలఁగనీ
266	21	తపన్సతో	తపస్సుతో
267	9	నటించి	నటుంచి
268	8	దేకతా	దేవతా
270	1	బ్రాహ్మణలు	బ్రాహ్మణులు
271	25	వా	వారు
278	24	నవియు	ననియు
280	12	పతిష్ఠ	ప్రతిష్ఠ
	19	శ్రిమత్పినపాటి	శ్రీమత్పినపాటి
	20	శ్రవిశ్వేశ్వర	శ్రీవిశ్వేశ్వర
	21	శ్రిదుర్ముఖి	శ్రీదుర్ముఖి
281	18	తాడిషల్లు	తాడిపట్టు
	26	ష్ణాణః	విష్ణోః
286	17	వాజ్యమును	వ్యాజ్యమును
287	16	యటు	యట్లు
289	22	వ్రజనూచి	వజ్రసూచి
292	6	వేదనియు	లేదనియు
	17	లేదని	లేదని

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు
294	24	కర్మాణాం	కర్మాణం
		కర్మణం	కర్మిణాం
	25	ద్ధాతా	ధ్ధాతా
	26	బ్రాహ్మ	బ్రాహ్మ
295	3	త్రైస్త్వాత్	త్రైస్త్వాత్
	6	యాధిక్యమున	యాధిక్యమువ
296	14	ప్రతివాదులుల	ప్రతివాదుల
297	20	రోలాభా	రోలాభా
		కర్మః	కర్మభిః
298	20	పూ_గా	పూర్తిగా
	26	ఇట కాళ్ళ	ఇష్ట కాళ్ళ
	27	శిల్ప	శ్శిల్ప
299	16	బుటుక	బుట్టుక
303	26	వైధ్యబాధ	వైద్యబాధ
304	1	వర్జంబుల	వర్జ్యంబుల
	27	సత్యర్థం	గుప్తర్థం

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
305	3	పురాణోక	పురాణోక్త
	19	కట్ట	కట్టఁ
	23	మారుకు	మారుక
		భాగవతము	భాగవతము
	26	బ్రాహణులు	బ్రాహ్మణులు
307	9	ధర్మాధికాశము	ధర్మాధికారము
		మాని	నూని
	15	కనుబఱు	కనఁబఱు
		మనస్తృప్తిగా	మనస్తృప్తిగాఁ
	25	హాలతో	హాతో
309	9	స్పష్టంబడె	స్పష్టంపడె
	15	వాగులాడఁ	గావాదులాడఁగాఁ
310	13	చేత	చేఁత
	16	సొనర్పనే	నొనర్పనా
	23	నిమక్కృతా	విమక్కృతా

———:O:———

పండితాభిప్రాయములు.

... ... అయ్యా! తాము వ్రాసిన స్వర్ణకారవ్యవహారమను గ్రంథమును స్థాలీపులాకన్యాయముగ, చూచితిమి. కవితా పరిపాకము సహృదయహృదయానందకరమై యున్నది. ఇయ్యది శ్రుతిస్మృతిపురాణేతిహాసాది ప్రమాణోపబృంహితమై బ్రాహ్మణేతర బ్రాహ్మణతాభిమానగాఢధ్వాంతచండభాస్కరమై గన్పట్టుచున్న యది.

ఉ॥ చూచితిమయ్య శిల్పకుల చోద్యపుఁబోకడ పొత్తమందు, శా
స్త్రోచితయుక్తియుక్తి భవదుక్తులు దుర్మతులు దివాదముల్
బీచమడంపఁజాలఁగల పెంపునహింసఁ ముచుకుంచె మోదముల్
దోఁచ మనంబున నికపిధూర్వహా! సజ్జనమాన్య! మిత్రమా !

కొప్పరగ్రామం సిద్ధాంతులు. } చింతలపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి.
చింతలపాటి సూర్యనారాయణశాస్త్రి.

——

ఉ॥ ఒక్కెడ వేదశాస్త్రనిచయోదితసూక్తులు నొక్కచోట నా
తెక్కలికాంధ్ర బత్తుల శ్రుతిస్మృతిదూషితదోషవాక్కు లొం
డొక్కెడ నెక్కసక్కెయపునుక్తులు గేవలయుక్తు లొక్కచో
నెక్కువసప్రమాణముగ నీకృతియందుఁ బ్రకాశమొందెడిన్ ॥

మ॥ చరితంబా! యఘనాశనంబు, గవితా! సాహిత్యయుక్తంబు, వై
ఖరియా కమ్రము, పాకమా! మధురసాకాంతంబు, సారాంశమా
ధరణీనిర్జరవర్ణనిర్ణయము, సిద్ధాంతంబ శూద్రాదిధ
ర్మరహస్యంబును దెల్పు మీకృతి నుతిన్ మాబోంట్లశక్తుల్గదా ॥

ఉ॥ మంచిపనిన్ రచించి బుధమాన్యతఁజెందితిగీర లాంధ్రదే
శాంచితవిప్రపక్షమున న్యాయసభన్ శ్రమకోర్చి బత్తులన్
వంచనఁజేసి బ్రాహ్మణ భవస్థితధర్మములెల్ల నిల్పి ధ
ర్మంచర" యన్ నుడిన్ దవిలి రాజిలుచుంటిరి ధార్మికావళిన్ ॥

ఉ॥ ఇందులువిప్రులుండి తమకేమియు సాయముఁజేయలేనివా
రుందురుగాక! యిందులకు నూహిరియాడని యంతకష్టముల్
చెందినమిమ్ము మీకృతి నిసీయసనువారిలనుందురే? సుధీ
బృందకులాబ్ధిసోమ! యిపుడను గృతజ్ఞులమేము మిత్రమా॥

చివుకుల అప్పయ్యశాస్త్రి,
శికిందాబాదు.

ఉ॥ బత్తుల మొండివాద మణఁపన్ ద్విజులందఱియందు మేటివై
యత్తఱి న్యాయగోష్ఠి శ్రీమలంది జయంబనుమాట వారికే
హత్తిన జన్నిగట్టుల కనాదిగనుండెడి ధర్మజాల మా
యత్తముఁజేసి నిల్పితి వనర్థవిధానవివాదఖండనన్॥

చ॥ తమకృతినుండుపద్దెములఁ దప్పఁబఠించితి వాహ్వారే విశే
షముగను శ్లేషలన్ జొనిపి సల్పినవానిని గొన్ని గంథపా
ఠమునొనరించియుంటి నిఁకఁడక్కరులెల్లరు డింక వేయ నా
గమనిగమాదిసూక్తులఁ బ్రకాశముఁజేసితి రోసుధీమణీ॥

చ॥ కలియుగమందు ధర్మమునకై పలుపాటులనొందు మానవుల్
గలుగరటంచుఁ గోవిదనికాయము పల్కుచునుండు; నైన మీ
ర లిడుమలొంది ధర్మమును రక్షణసల్పి కృతిన్ రచించుటల్
దలఁచినఁ జిత్రమయ్యెడిఁ గృతజ్ఞుల మిందుల కోధరాసురా॥

శ్రీరస్తు

18—12—1917

అయ్యా! నమస్కారములు.

తమరు వ్రాసిన స్వర్ణకారవ్యవహారము మంజుకవిత్వయుక్తంబై యథార్థకథాబోధకంబై యుక్తప్రమాణవిశేషవిశిష్టంబై యొప్పుచున్న యది. చిత్తగింపుఁడు.

శిష్టా హనుమచ్ఛాస్త్రి,
టవున్ హైస్కూలు తెలుగుపండితుఁడు,
గుంటూరు.

అయ్యా!

తమరు విరచించిన యీ స్వర్ణకారవ్యవహారమను పొత్తము వేదశాస్త్రప్రామాణ్యము నంగీకరించువారికిఁ గొన్ని ధర్మసంశయములను దీర్చుచున్నది. శాస్త్రీయధర్మరహస్యముల నెఱుఁగని యీకాలపుజనులకుఁ గొన్ని ధర్మసూక్ష్మములఁ దెలుపుచుండుటచే దేశోపకారమున కనుకూలమగుచున్నది. కావున నట్టియాస్తికులెల్లరీపొత్తమును జదివి యిప్పుడు స్వర్ణకారులెల్లయెడలఁ దమనే బ్రాహ్మణులని చెప్పుకొనుచు మతవిషయక శాస్త్రప్రవేశములేని బ్రాహ్మణులమోల వేయుచుండు ప్రశ్నములకు సమాధానములు చెప్పఁగలవారు కాఁగలరని నేను నమ్ముచున్నాను పైనుదాహరింపఁబడెడు ప్రశ్నములకీ పుస్తకములో (161) (156) (179) (175) (155) (171) (166) (179) (297) పుటలలోఁ జక్కగ సమాధానములు వ్రాయఁబడినవి.

(1) ప్రశ్నము:—వశిష్ఠుఁ డూర్వశికొడుకు కదా? ఆయన యక్షమాలను బెండ్లాడెను. అట్టివానిసంతతిలోని శక్తిపరాశరాది గోత్రములలోనివారు బ్రాహ్మణులెట్లగుదురు?

(1) ఉత్తరము:—దేవతలలో జాతిలేదు కావున నూర్వశి నీచజాతిస్త్రీయనుటకు వీలులేదు. 161 ఊర్వశి యెవరైనను వశిష్ఠుఁ డూర్వశికడుపునఁ బుట్టలేదు. మొదట బ్రహ్మకే పుట్టినవశిష్ఠుఁడు నిమిరాజుయొక్క శాపముచే మృతుఁడై మిత్రావరుణు లొకపరి యూర్వశిని జూచినప్పుడు స్ఖలనమైన వారి రేతస్సు నొకకలశమందుంచఁగా మరల నవతారమెత్తెను. 156

(2) ప్రశ్నము:—సానగ సనాతన అహభూన ప్రత్న సుపర్ణులను ఋషులైదుగురును మాపూర్వులు. వీరు విశ్వకర్మయొక్క ముఖపంచకమునుండి పుట్టిరి. అహభూనుఁడే త్వష్ట. విశ్వకర్మ బ్రహ్మావతారము.

(2) ఉత్తరము:—వీరిపూర్వులీఋషులైన ట్లెక్కడను లేదు, స్కందపురాణాన్తర్గత నాగరఖండములోఁ గలదనియు 175 బ్రాహ్మణోత్పత్తి-మార్తాండమను పొత్తములోఁ గలదనియు బ్రహ్మాండపురాణములోఁ గలదనియు నా పొత్తములను దాటియాకులలో లిఖితములు

చేసి చూపుచున్నారు. అచ్చుపడిన స్కాందపురాణములోఁగాని బ్రహ్మాండపురాణములోఁగాని యీయంశములు లేవు. బ్రాహ్మణోత్పత్తిమార్తాండమనునది యిటీవల హరికృష్ణుఁడనునొకఁడు వ్రాసె. దానిలో వీరిని బ్రాహ్మణులలో నొకనీచమైన తెగగా నొప్పుకొనెను. గాని యిది యసంబద్ధమై ప్రమాణముగాఁ దోఁచుట లేదు. బృహస్పతి మేనల్లుఁడైన విశ్వకర్మ కైదు మొగములు లేవు. పరాత్పరుడయిన విశ్వకర్మకు సహస్రముఖములు చెప్పఁబడెను. త్వష్ట అతిదికొడుకు. బ్రహ్మముఖజుఁ డెట్లగును.

(3) ప్రశ్నము:—రథకారో నామ బ్రాహ్మణః అని కాముడిలోనున్నది కావున రథకారులని శాస్త్రములలో బిల్వఁబడు మేము బ్రాహ్మణుల మేలకాము ?

(3) ఉత్తరము:—అది యచ్చట సంజ్ఞ. రథకారజాతి నది సెప్ప లేదు.

(4) ప్రశ్నము:—బ్రాహ్మణులకును బ్రాహ్మణేతర స్త్రీలకును బుట్టినఋషుల వంశములలోనివారు బ్రాహ్మణులగుటెట్లు? సానగారులు బ్రాహ్మణేతరాంగనలఁ బెండ్లాడలేదు. వీ రార్త్విజ్యముఁ జేయువారని శ్రుతియున్నది.

(4) ఉత్తరము:—ఋషులకిది యన్వయించదు. వారప్రమేయప్రభావులు. వారి రేతస్సు స్త్రీగర్భప్రవేశములో నక్కఱలేక యే శిశువుగా మాఱుచుండెడిది. ఇప్పుడట్టిశక్తులుకలవా? సానగాదుల పెండ్లిప్రస్తావ మెచ్చటను లేనేలేదుకదా. ఆశ్రుతి కార్త్విజ్యము చేయువారని యర్థముకాదు,

(5) ప్రశ్నము:—మా కుపనయనాదులుకలవు. ఆధానమును మా కాపస్తంబుఁ డేవిధించెను. 2 విశ్వబ్రహ్మోపనిషత్తులో మాప్రవరలున్నవి.

(5) ఉత్తరము:—యజ్ఞపాత్రాదులు దేవతావిగ్రహాదులును జేయుటకు వీరికాధానమువలనఁ గర్మలీఁబడినవి. అంతమాత్రమున బ్రాహ్మణులుకారు. ప్రసిద్ధోపనిషత్తులలో నిది లేదు.

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి శతావధాని,
తెనాలి సంస్కృతసాహిత్యోపాధ్యాయుఁడు.

ఉ॥ శ్రావ్యములైన యుక్తులఁ బ్రశస్తములై తగు శాస్త్రచర్చలన్
సవ్యము వెల్లడించి తగసాలెలతత్త్వము నీదు స్వర్ణకా
రవ్యవహారమం, దిహపరంబుల గెల్చితివయ్య, గాన నీ
వవ్యయకీర్తిఁగాంచి విబుధాదరపాత్రమవైతి మిత్రమా॥

కాశీ కృష్ణాచార్యులు, శతావధాని-గుంటూరు.

అయ్యా పట్టాభిరామశాస్త్రిలుగారూ!

మీరురచించిన స్వర్ణకారవ్యవహారమును మీపత్రికయందే ప్రతిమాసమును జదువుచుండెడివారము. ఇటీవల మీరంపిన పుస్తకమునుగూడ స్థాలీపులాకన్యాయమునఁ జదివితిమి. కవిత్వముత్తరోత్తరము రసవంతమైయుంటయేకాక ప్రతివిషయమునకును దగుప్రమాణములచే నలంకరింపఁబడియుండుటచేఁ బ్రతిపక్షిదుర్విలంఘమై యొప్పుచున్నయది. ఈశైలిగలపొత్తములు మునుపిటు రచించుట కవసరముకలుగలేదు. కల్గినను వానిని వ్యాపింపఁ జేయుటకు వీలుకలుగునదికాదు. ప్రస్తుతము ముద్రాయంత్రసాహాయ్యముంటచే దీనిని సర్వజనసుగమముచేయ వీలిచ్చినది. పూర్వమిట్లు వర్ణాశ్రమాచారములను దప్పి నికృష్టు లుత్కృష్టులుగను నుత్కృష్టులు నికృష్టులుగను మాఱు నూహాలే లేవు. ఇప్పుడు యుగస్వభావముచేఁ గల్గినవి. కావున నేఁటివారి కిట్టిరచన యవసరమైనది. దీని విషయమున మీరొనర్చిన పరిశ్రమము మీపాండిత్యమునేకాక వ్యవహారజ్ఞతనుగూడ స్ఫుటపఱచుచున్నది. ఇంతే మాయభిప్రాయము.

చిత్తగింపుఁడు
తిరుపతి వెంకటేశ్వరులు.

మ॥ బళిరే! నీపదగుంభనంబు వహవా! పాండిత్యమున్ బాపురే!
అలఘుప్రోదిత భావమాధురిమ యయ్యారే! సుశాస్త్రోక్తి సం
దళితస్వర్ణకృదగ్రజత్వము పసందౌ సెబాస్ మేలటం
చిలవిద్వాంసులు మెచ్చునీకృతికి నెంతేనో శుభంబయ్యెడిన్॥

మఱియు నీప్రబంధంబున సరసపద్యంబులుండుటయేకాక నిగమాగమనిగతప్రమాణములచే దుష్పథప్రవిష్టకలాదబ్రాహ్మణత్వఖండనంబుగలిగి సమస్తసరససజ్జనానందకరంబై యఖిలబ్రాహ్మణోపకారకంబౌట నేను మిగుల నానందించినాఁడను.

ఇట్లు
దొంతిసంస్థానవాసి,
పాలవర్ఘుల వెంకటపౌండరీకయాజి.

ఆర్యా! నమస్కారములు.

తమపత్రికారత్నంబునఁబ్రచురించిన సర్ణకారవ్యవహారమును సాంతముగాఁ బఠించితి. తమగ్రంథపరిశీలనము శ్లాఘాపాత్రము. స్మృతివిమర్శనము సమంజసముగానున్నది. దీర్ఘదృష్టితో బరిశీలించి నిష్పక్షపాతబుద్ధితో వ్రాయఁబడిన యీగ్రంథము కుమతిభయంకరమై సరసజనహృదయంగమమై కువాదకులిశప్రాయమై లలి వెలయుచున్నది. ఈగ్రంథము చిరంతనస్థితిని గాంచి తమకు నిష్కళంకయశోదాయకము కాఁగలదని నమ్ముచున్నాను. అందందు నీష త్పరుషవచనయుతమైనను మొత్తముమీఁద సమంజసముగ నున్నదనుట కెంతమాత్రము సందేహములేదు. తమ రీకముం దిట్లే స్మృతివిషయములఁ జర్చించి లోకమున కుపకారము గావింతురుగాకయని వారక కోరుచున్నాను.

చిత్తగింపుఁడు,
విధేయుఁడు-జనమంచి శేషాద్రిశర్మ,కడప.

శ్లో॥ నసామాన్యో విప్రస్సురగురురసా వాగ్వ్యవహృతౌ
శ్రుతిస్మృత్యా ద్యర్థ ప్రకటనవిధౌ వ్యాససదృశః
ప్రతిక్షే పే[illegible]ణాం పరశుధరరామా దనవరః
వి[illegible]కే ప్రాజ్ఞ స్త్వవ విసదృశా మీక్ష్య మహిమాం.

శ్లో॥ గీతాసు గీతార్థ మృతం విధాతుం సంకీర్ణ కై శ్శాస్త్రపథి ప్రమృష్టే
పట్టాభిరామాభిధ విప్రయోపి జజ్ఞే హరి ర్విప్రవిధావనే భ[illegible]

నల్లాన్ చక్రవర్తి రాఘవాచార్యః, గుమ్మడదల.

END OF
TITLE